# సమాజశాస్త్రం

## సమాజశాస్త్ర సూత్రాలు

## ఖండికలు I - XIII

B R A O U

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0300

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్
1994

## రచయితల బృందం

సంపాదకుడు
డా. జి. విశ్వనాథం

సహసంపాదకుడు
డా. (శ్రీమతి) విద్యావతి

రచయితలు

డా. కె. రాధాకృష్ణమూర్తి

డా. యు. తాతాజీ

డా. కె. నర్సింహారెడ్డి

డా. (శ్రీమతి) కమలారావ్

శ్రీమతి. పద్మ వేణుగోపాల్

డా. (కుమారి) సునంద పాండె

శ్రీమతి. విజయతిలకం

ముఖచిత్రం
చంద్ర

CM-0300
31-3-97

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

హైదరాబాదు.

ప్రథమ ప్రచురణ 1985

ద్వితీయ ప్రచురణ 1986

ఐదోవ ముద్రణ – 1993–94

Dr. B R A O U. LIBRARY
Acc. No. CM-0300
Dt. 31-3-97
301
సమాజశా
B R A O U

© 1990 డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించుకోదలచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో భాగం.

పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు: డైరెక్టరు, డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,
జూబ్లి హిల్స్, రోడ్ నెంబర్. 46, హైదరాబాద్

ముద్రణ: ఫ్లావోగ్రాఫర్స్, 6-8-300, పి.ఎ.లేన్, హైదరాబాద్ - 1, ఫోను: 203390, 202717

# పుస్తక పరిచయం

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం బి.ఏ. ద్వితీయసంవత్సర పాఠ్య ప్రణాళికలో పొందుపరిచిన సామాజికశాస్త్రసూత్రాలను గూర్చి ఈ పుస్తకం వివరిస్తుంది. అధ్యయన సౌలభ్యం కోసం పాఠ్య ప్రణాళికను ఖండాలుగా, ఈ ఖండాలను వివిధ భాగాలుగా విభజింపబడ్డాయి. సాధారణంగా ప్రతి ఖండం ఒక ప్రత్యేక విషయ అధ్యయనాన్ని కలిగి ఉంటుంది. విద్యార్థులకు ఎలాంటి కష్టంలేకుండా భాగాలను చదివి, అర్థం చేసుకునే నిమిత్తం విషయానుసారంగా నిపుణులచే తయారుచేయబడ్డాయి. ప్రతి భాగం విషయసూచికతో ఆరంభమై దాని ఉద్దేశాలు, లక్ష్యాలు, పరిచయంతో కొనసాగుతుంది. మీ అవగాహనను పరీక్షించుకోవడానికి అవసరమైన చోట్ల చిన్నచిన్న ప్రశ్నలను అడిగాం. పూర్తి విషయాంశాలపై మీ గ్రహణశక్తిని పరిశీలించుకోడానికి భాగం చివర నమూనా పరీక్ష ప్రశ్నలను ఇచ్చాం. విద్యార్థికి సాధారణంగా పరిచయం లేనటువంటి సాంకేతిక పదజాలాన్ని ప్రతిభాగం చివరన "పదకోశం" అనే శీర్షిక క్రింద పొందుపరచబడ్డాయి.

ప్రపంచ నలుమూలలలోను సమాజాలు సంక్షిప్తదశ గుండా ప్రయాణిస్తున్నాయి. నేడు మనం ఎదుర్కొంటున్న సమస్యలలో సమాజాలు నేడు మనకు కనిపించే విధంగా అవి ఎలా ఆకృతిని సంతరించుకున్నాయి? సమాజాలు అవిచ్ఛిన్నంగా కొనసాగుటకు దోహదం చేసిన ప్రమాణాలు, విలువలు ఏమిటి? సమాజంలో సంఘర్షణలకు గల కారణాలేమిటి? సమాజాలలో సామాజికీకరణ ప్రవృత్తి ఎలా చోటు చేసుకుంటుంది? అనే ప్రశ్నలకూ, కొన్ని ఇతర సమస్యలకు సమాధానం రాబట్టడానికి ఈ సంపుటంలో ప్రయత్నం చేయబడింది.

ఈ పుస్తకంలోని మొదటి రెండు ఖండాల్లో సామాజిక దృక్పథాన్ని, నిర్వచనాన్ని, స్వభావాన్ని, ఇతర సామాజిక శాస్త్రాలతో దాని సంబంధాన్ని, శాస్త్రీయ పద్ధతులను, గురించి వివరించబడ్డాయి. సామాజిక స్వభావం, సామాజిక పరస్పర చర్యలు దాని వివిధ రూపాలను, సముదాయాల వర్గాలు, సమూహాల లక్షణాలు, వాటిలో రకాలు మొదలైన వాటిని వరుసగా మూడు, నాలుగు, ఐదు ఖండాలలో చర్చించబడ్డాయి. సామాజికీకరణ ప్రక్రియ, వ్యక్తిత్వం ఏర్పడడం, సామాజికీకరణ సిద్ధాంతాలు ఆరవ ఖండంలో పేర్కొనబడ్డాయి. మూడో విభాగంలో సామాజిక వర్గీకరణ దాని లక్షణాలుగురించి, వర్గం, హోదా, అధికారం, కులవ్యవస్థల గురించి కూడా సంక్షిప్తంగా ఏడవ ఖండంలో పేర్కొనడం జరిగింది.

విశేష గుణాత్మకతని, ప్రాధాన్యతను సంతరించుకున్న సమాజశాస్త్ర సూత్రాలు, భారతదేశం సమాజాన్ని, అందులో ఉండే సమస్యలను అర్థం చేసుకోవడానికి ఈ భాగాలు తోడ్పడగలవని విశ్వ విద్యాలయం ఆశిస్తోంది.

సాంఘిక వ్యవస్థల గురించి నాల్గో విభాగంలో వివరించబడ్డాయి. ముఖ్యంగా, కుటుంబం, ఆర్థిక, రాజకీయ, మత విద్యా వ్యవస్థల గురించి అధ్యయనం చేయడం జరుగుతుంది. ఈ భాగం ఆఖరి ఖండంలో మటుకు సామాజిక నియంత్రణ, దీని అర్థం, సంస్థల గురించి తెలుసుకుంటాం.

విశిష్ట గుణాత్మకతని, ప్రాధాన్యతని కలిగిన సామాజిక శాస్త్రం ముఖ్య సమస్యలను విద్యార్థులు అర్థం చేసుకోవడానికి ఈ భాగాలు తోడ్పడగలవని విశ్వవిద్యాలయం ఆశిస్తోంది.

B R A O U

BRAOU

# విషయ సూచిక


| భాగం సంఖ్య | భాగం పేరు | పేజి నెంబరు |
|---|---|---|
| 1. | సమాజశాస్త్ర నిర్వచనం, స్వభావం, పరిధి. | ... 1 |
| 2. | సమాజశాస్త్రం - ఇతర శాస్త్రాలతో సంబంధం. | ... 11 |
| 3. | సమాజశాస్త్ర మూలం, అభివృద్ధి. | ... 22 |
| 4. | శాస్త్రీయ పద్ధతి స్వభావం. | ... 35 |
| 5. | దత్తాంశ సేకరణ పద్ధతులు , శాంప్లింగ్ ప్రక్రియ. | ... 44 |
| 6. | మానవ సమాజం స్వరూపం - మానవ, మానవేతర సమాజాల మధ్య భేదాలు. | ... 57 |
| 7. | సమాజ వ్యవస్థ - సామాజిక సూత్రాలు, విలువలు, అంతస్తులు, సంస్థలు, సంస్థీకరణ ప్రక్రియ. | ... 67 |
| 8. | సాంఘిక సంబంధాలు, వార్తాప్రసారం, ప్రతీకాత్మక పరస్పర చర్యల స్వభావం. | ... 78 |
| 9. | పరస్పర చర్యల్లో రకాలు, అనుబంధమైన, అనంబంధమైన ప్రక్రియలు. | ... 88 |
| 10. | సాంఘిక సమూహాల నిర్వచనం, విధులు. | ... 103 |
| 11. | సమూహాలు - ప్రధాన సమూహాల వర్గీకరణ | ... 111 |
| 12. | సంఘం నిర్వచనం, లక్షణాలు. | ... 121 |
| 13 | సంఘం రకాలు - గిరిజన (జానపద) గ్రామీణ. | ... 128 |
| 14 | పట్టణ సంఘం. | ... 137 |
| 15. | సాంఘికీకరణ ప్రక్రియ, మూర్తిమత్వం రూపకల్పనలో సమాజం, వ్యక్తి. | ... 149 |
| 16. | సాంఘికీకరణ సిద్ధాంతాలు. | ... 157 |
| 17. | సాంఘికీకరణ సాధనాలు. | ... 167 |
| 18. | అంతస్తు, హోదా, ఆరోపించిన అంతస్తు, సాధించిన అంతస్తు, సాంఘిక స్తరీకరణ దాని లక్షణాలు. | ... 175 |
| 19. | సంస్థాన వ్యవస్థ - సామాన్య లక్షణాలు. | ... 187 |
| 20. | సాంఘిక వర్గాలు - జీవితావకాశాలు, జీవనసరళులు. | ... 199 |
| 21. | కులవ్యవస్థ - వర్ణం, జాతి. | ... 208 |
| 22. | సామాజిక గతిశీలత అర్థం, రకాలు, కారణాలు. | ... 217 |
| 23. | వివాహం, కుటుంబం, బంధుత్వం, రకాలు, లక్షణాలు | ... 229 |
| 24. | వివాహం, కుటుంబం, బంధుత్వం, లక్షణాలు, విధులు | ... 247 |
| 25. | సాంకేతిక ఆర్థిక కృషి, ఆర్థిక రంగ తరహాలు. | ... 257 |
| 26. | ఒక సంస్థగా ఆస్తి, వారసత్వపు తరహాలు. | ... 270 |
| 27. | రాజకీయ వ్యవస్థ, సమాజం - సమాజ వ్యవస్థ రూపాలు. | ... 281 |
| 28. | రాజకీయాల, సాంఘిక ప్రాతిపదిక. | ... 290 |
| 29. | మత లక్షణాలు, రూపాలు, విధులు. | ... 301 |
| 30. | విద్యా సంస్థలు - విధులు. | ... 314 |
| 31. | సామాజిక నియంత్రణ, అర్థం, నిర్వచనం, సాధనాలు. | ... 323 |


BRAOU

BRAOU

# భాగం 1 : సామాజిక దృక్పథం

ఖండిక 1 : సమాజశాస్త్ర, నిర్వచనం, స్వభావం, పరిధి.

ఖండిక 2 : సమాజ శాస్త్రం - ఇతర శాస్త్రాలతో సంబంధం.

BRAOU

BRAOU

# భాగం-1 : సమాజశాస్త్రం, నిర్వచనం, స్వభావం, పరిధి

విషయక్రమం

1.0 ఉద్దేశాలు, లక్ష్యాలు
1.1 పరిచయం.
1.2 సమాజశాస్త్ర నిర్వచనం.
1.2.1 సామాజిక పరస్పరచర్య.
1.2.2 సామాజిక సంబంధాలు.
1.3 సమాజశాస్త్ర స్వభావం.
1.3.1 విషయాలను గురించిన విజ్ఞానం సమాజశాస్త్రం.
1.3.2 ఇది అనుభవవేద్యమైనది.
1.3.3 సమాజశాస్త్రం ప్రధానంగా ఉన్నదాన్ని గురించిన అధ్యయనమేగాని ఎట్లా ఉండాలి అనేదాన్ని గురించిన అధ్యయనం గాదు.
1.3.4 ఇది సంచితమైనది.
1.3.5 ఇది నైతికమైనది.
1.3.6 సామాజిక దృక్పథం.
1.4 సమాజశాస్త్ర పరిధి.
1.5 సారాంశం.
1.6 పదకోశం.
1.7 చదవదగిన గ్రంథాలు.
1.8 నమూనా ప్రశ్నలు.

## 1.0 ఉద్దేశాలు లక్ష్యాలు

సమాజశాస్త్ర స్వభావం, పరిధిని వివరించడం ఈ భాగంలోని ముఖ్య ఉద్దేశం. ఈ భాగం చదివిన తర్వాత మీరు :

- సమాజశాస్త్రాన్ని నిర్వచించగలరు.
- సమాజశాస్త్ర స్వభావాన్ని చర్చించగలరు.
- సమాజశాస్త్ర పరిధి వివరించగలరు.

## 1.1 పరిచయం

మానవుడు సంఘజీవి. పరస్పరచర్యద్వారా జీవిస్తాడు. ఈ భాగంలో మనం సమాజ శాస్త్రమంటే ఏమిటే అనే అంశాన్ని గురించి తెలుసుకుందాం.

BRAOU

## 1.2 సమాజశాస్త్ర నిర్వచనం

సమాజశాస్త్రానికి సంబంధించిన నిర్వచనాలు చాలా ఉన్నాయి. అన్ని నిర్వచనాలు మానవ పరస్పరచర్యలను, సంబంధాలను ప్రధానంగా పేర్కొంటున్నాయి. కింది నిర్వచనాలను పరిశీలిద్దాం.

"మానవ పరస్పర చర్యలకు, సంఘాలకు, సంబంధించిన సాధారణ సూత్రాలను, నియమాలను తెలుసుకొనుటకు మరియు మానవ సమూహాలకు, సమాజాలకు సంబంధించిన రూపము, విషయము, నిర్మితిని, స్వభావాలను సమాజశాస్త్రం విశదపరుస్తుంది. "

**- రాబర్ట్ బియర్ స్టెడ్**

" సమాజ శాస్త్రాన్ని మానవ సంబంధాలను గురించిన శాస్త్రీయ విజ్ఞాన భాగంగా నిర్వచించవచ్చు. ఉదాహరణకు ప్రాథమికంగా జైవిక ప్రాణి అయిన మానవుడితోగాని, అతని చరిత్రతో గాని, అతడు సాధించిన విజయాలతో గాని దీనికి సంబంధంలేదు. మానవుల పరస్పర ప్రతి చర్యలకు సంబంధించిన మానవ ప్రవర్తనను పరిశీలించేది సమాజశాస్త్రం."

**- జాన్. ఎఫ్. క్యూబర్.**

"స్థూలార్థంలో వ్యక్తుల కలయిక ఆధారంగా ఏర్పడే పరస్పరచర్యల అధ్యయనంగా సమాజశాస్త్రాన్ని పేర్కొన వచ్చును. "

**- గిల్లిన్ అండ్ గిల్లిన్**

"సాంఘిక సమూహాలకు సంబంధించిన శాస్త్రీయ అధ్యయనమే సమాజ శాస్త్రం. అంటే సాంఘిక సమూహాల అంతర్గత వ్యవస్థ ( organization), సమూహాల మధ్య సంబంధాలను కొనసాగించే లేదా మార్చే ప్రక్రియలను అధ్యయనం చేసే శాస్త్రము."

**- హెచ్. ఎమ్. జాన్సన్**

వ్యక్తుల పరస్పర ప్రతిచర్యల తీరు, విభిన్న సామాజిక సమూహాల్లో వివిధ రకాల సామాజిక సంబంధాల స్థాపనలతో సంబంధించిన శాస్త్రం సమాజశాస్త్రం.

సామాజిక పరస్పరచర్యలు సమూహాల్లోనే - చిన్నవైనా, పెద్దవైనా ఏర్పడతాయి కాబట్టి సమాజశాస్త్రం ప్రధానంగా వ్యక్తి సామూహిక జీవితాన్ని పరిశీలిస్తుంది. సామాజిక సంబంధాల వివిధ రూపాలను సృష్టించడం, పునః సృష్టిచేయడం వ్యక్తి విలక్షణ సామర్థ్యాలు. అందువల్లనే తోటి మానవులకు దూరంగా ఏకాకిగా, తాను చరించడానికి ఏ ఒక్కరూ లేని సందర్భంలో కాకుండా, సామాజిక క్రమంలో జీవించడం అతనికి సాధ్యపడుతున్నది. మానవుడు వివిధరీతుల ప్రతిస్పందించడం, విభిన్న సామాజిక సమూహాల్లో భిన్నరకాల సామాజిక సంబంధాలను స్థాపించడం వంటి విలక్షణ సామర్థ్యాల వల్లనే సమాజశాస్త్రం ప్రత్యేకశాస్త్ర విభాగంగా రూపొందుతున్నది.

పై నిర్వచనాల్లో ' పరస్పర చర్య ', సామాజిక సంబంధం అనే రెండు కీలక పదాలున్నాయి. మొదట ఈ రెండుపదాల అర్థాన్ని తెలుసుకొంటే గానీ నిర్వచనాల అర్థం సుబోధకం గాదు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

1. సమాజశాస్త్రాన్ని నిర్వచించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

BRAOU

### 1.2.1 పరస్పర చర్య

" మానవులు ఇతర మానవుల చర్యలకు ప్రతిస్పందించిన సమయంలో ఏర్పడే ప్రక్రియ మానవ పరస్పరచర్య ". ఉదాహరణకు ఇద్దరు వ్యక్తులు తీవ్రమైన వాదనలోకి దిగినప్పుడు, వాళ్ళు ఒకరితో ఒకరు పరస్పరచర్య జరుపుకొంటారు. ఒక ప్రదర్శన సందర్భంలో పోలీసుల ప్రదర్శకుల మధ్య ఘర్షణను పరస్పర ప్రతిచర్యగా చెప్పవచ్చు.

ఇద్దరు వ్యక్తులు అభిముఖంగా లేనప్పుడు కూడా ఈచర్య ఏర్పడవచ్చు. మనం ఒక గ్రంథాన్ని చదువుతూ, గ్రంథ రచయిత చెప్పిన అర్థాన్ని గ్రహిస్తున్నప్పుడు పరస్పరచర్య చోటుచేసుకొంటుంది. రంగస్థలం లేదా తెరమీద హాస్యగాడి చర్యకు నవ్వడం కూడా పరస్పరచర్యే. ఆ విధంగా మానవులు ఒకరివల్ల వేరొకరు ప్రతిస్పందించినప్పుడు, ప్రేరితులై నప్పుడు మానవ పరస్పర చర్యలు ఏర్పడుతుంటాయి.

వ్యక్తులు, తమ ప్రవర్తనకు అంశాన్ని, అర్థాన్ని ఇస్తున్నప్పుడు, ఇతరుల చర్యలను కూడా పరిగణిస్తారు. ఉపాధ్యాయుడు తానిచ్చిన అభ్యాసాన్ని గురించి విద్యార్థిని అడిగినప్పుడు, తండ్రి ఇంటికివస్తూనే బిడ్డ అభివాదన తెలిపినప్పుడు, లేదా వివాహితులైన అక్కా చెల్లెళ్ళు చాలాకాలం తరవాత ఒకరినొకరు కలుసుకొన్నప్పుడు, ఇట్లాంటిది ఏర్పడుతుంది. ఈ ఉదాహరణలన్నీ మానవులు ఒకరివల్లఒకరు ప్రతిస్పందించినవుడు, ప్రేరితులైనప్పుడు ఏర్పడే పరస్పర చర్యలను ప్రతిబింబిస్తున్నాయి.

### 1.2.2 సామాజిక సంబంధాలు

వ్యక్తులు క్రమబద్ధంగా, నిర్దిష్టమైన పద్ధతిలో పరస్పరచర్య జరుపుకొంటున్నప్పుడు సామాజిక సంబంధాలు ఏర్పడతాయి. వ్యక్తులు ఒకరితో ఒకరు పరస్పరచర్య జరిపేటప్పుడు ఈ సంబంధాలు వెల్లడవుతాయి. ఉదాహరణకు, స్త్రీ, పురుష సంబంధాలు, స్నేహితులమధ్య, సోదరులమధ్య, వ్యాపార భాగస్వాముల మధ్య సంబంధాలు. " వివిధ సంబంధాల సమూహాన్ని ఒకటిగా తీసుకొంటే సామాజిక నిర్మితి ఏర్పడుతుంది. ఉదాహరణకు కుటుంబం లేదా ఏదైన సామాజిక సమూహం.

మరొక దృష్టితో చూసినప్పుడు సమాజశాస్త్రం రాజకీయ, ఆర్థిక,విద్యాసంబంధమైన, మతపరమైన, కుటుంబపరమైన, తదితర సంస్థలగురించి అధ్యయనంచేస్తుంది. కొంత ఉన్నతస్థాయిలో అసంఖ్యాకమైన వ్యక్తులు, సమూహాలు, సంస్థలతో కూడిన సమాజ అధ్యయనమని సమాజశాస్త్రాన్ని పరిగణించవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

**2.** పరస్పరచర్య అంటే ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 1.3 సమాజ శాస్త్ర స్వభావం

కింద పేర్కొన్న లక్షణాలరూపంలో సమాజశాస్త్ర స్వభావాన్ని గ్రహించవచ్చు.

**1.3.1** "విషయాలను గురించిన విజ్ఞానం సమాజశాస్త్రం, విషయాలనెట్లా చెయ్యాలనే విజ్ఞానం మాత్రం కాదు."

సమాజశాస్త్రం ప్రధానంగా, మానవ సంబంధాలు ఎట్లా నిర్మితమైనాయనే అధ్యయనానికి సంబంధించిన శాస్త్రం. మానవ ప్రవర్తనను గురించి స్పష్టమైన సిద్ధాంతాలను అభివృద్ధి చేయడం దాని అంతిమలక్ష్యం. ఈ విజ్ఞానాన్ని ఇతరులు ఫలప్రదంగా ఉపయోగించుకొంటారు. ఈసందర్భంలో సామా

BRAOU

జిక సమస్యలను పరిష్కరించడంలో సమాజశాస్త్రజ్ఞులే ఈ విజ్ఞానాన్ని ఉపయోగించడంలేదనే అంశాన్ని గుర్తించాలి. ఈ అంశానికి దృష్టాంతంగా బాలనేరత్వ దృగ్విషయాన్ని పరిశీలిద్దాం. ఇది విచలనానికి ఉదాహరణ. " సాంఘిక కట్టుబాటుమార్గంనుంచి లేదా స్థాయినుంచి ప్రముఖంగా వేరవుతున్న ప్రవర్తన విచలిత ప్రవర్తన" ఒక ప్రత్యేకమైన వయస్సులో సాధారణంగా 16 నుంచి 18 సంవత్సరాల వయస్సులోని వ్యక్తులు చేసే వ్యక్తికి లేదా సమాజానికి హానికరమని పరిగణించిన సమాజ వ్యతిరేక చర్యలను బాలనేరత్వ చర్యలుగా వర్గీకరించినారు. సమాజశాస్త్రజ్ఞులు బాలనేరక్రమాన్ని పరిశీలించి చివరగా కొన్ని సిద్ధాంతాలను రూపొందించారు. ఈ సిద్ధాంతాలు, దారిద్ర్యం అల్పవర్గ సంస్కృతి, కుటుంబ అవ్యవస్థలవంటి వివిధ అంశాలతో బాలనేరానికి సంబంధం ఉన్నదని చూపుతున్నాయి. అయిన బాలనేర స్వభావాన్ని ఎట్లా అరికట్టాలనే సమస్యతోగాని దాన్ని ఎట్లా తగ్గించాలనే విషయంతోగానీ సమాజ శాస్త్రానికి సంబంధంలేదు. ఈ విషయాలను ఇతరులకు వదిలి పెట్టడం జరిగింది.

సంఘ సంక్షేమ కార్యకర్తలు, బాలల న్యాయస్థానాలు, న్యాయాధికారులు, ఉపాధ్యాయులు, మనో రోగ చికిత్సా శాస్త్రజ్ఞులు, తల్లితండ్రులు, ఇంకా ఇతర ప్రజలు బాలనేర స్వభావాన్ని తగ్గించడానికి లేదా అరికట్టడానికి సామాజిక సమాచారాన్ని ఆచరణలో పెట్టవచ్చు. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. దీనికి ఆచరణాత్మక విలువ ఉన్నప్పటికీ బాలనేర స్వభావాన్ని తగ్గించడానికి లేదా అరికట్టడానికి ఈ విజ్ఞానం ఎంతవరకు ఉపయోగపడుతుందనే విషయాన్ని పరిశీలించాల్సి ఉంటుంది.

## 1.3.2 " ఇది అనుభవవేద్యమైనది. సామాజిక విజ్ఞానం సాక్ష్యాధారమైనది." ఈ అర్థంలో ఇది శాస్త్రం.

సమాజశాస్త్ర నివేదికలు, అనుభవైక ప్రపంచ పరిశీలనలు, వివరణలమీద ఆధారపడతాయి. ఉదాహరణకు, ఈ దృష్టికి గోచరమైన విస్తృత సంఘటనలకు ఉపయుక్తమైన సామాజిక పరిసరాన్ని సమకూరుస్తున్న మురికివాడల్లోనే అధిక భాగం బాలనేరస్తులను కనుక్కోవడం జరిగింది. ఈ మురికివాడలకు అల్పాదాయం, సరియైన ఇళ్ళు లేకపోవడం, అత్యల్ప విద్యాస్థాయి, పెద్ద కుటుంబాలు మొదలైన లక్షణాలు ఉంటాయి. గడిచిన నాలుగు దశాబ్దాలకు పైగా పైన పేర్కొన్న అంశాలతోనే బాలనేరానికి సంబంధం ఉన్నదని వాదించడానికి సమాజశాస్త్రజ్ఞులు దృఢమైన సాక్ష్యాన్ని పోగుచేశారు.

శాస్త్రజ్ఞులు తమ పరిశోధనలో విషయపర దృష్టితోనే ఆలోచించడానికి ప్రయత్నిస్తారు. వారిపని, ఇతర శాస్త్రజ్ఞుల సరినిరూపణకు లోబడి ఉంటుంది. అంటే శాస్త్రీయ పరిజ్ఞానం నిర్ణీత అంశంపైన పరిశోధనచేస్తున్న శాస్త్రజ్ఞుడు, ప్రచురితమైన పరిశోధన అంశాలను చదివే శాస్త్రజ్ఞుల విమర్శనాత్మక పరీక్షకు నిరంతరం గురిఅవుతుంది. సమాజశాస్త్రం సత్యాన్వేషణ చేస్తుంది కాబట్టి, మానవ ప్రవర్తన అధ్యయనానికి శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తున్నది. ఒక రచయిత చెప్పినట్లు, కొంతమంది సమాజ శాస్త్రజ్ఞులు సామాజిక నివేదికను సాక్ష్యాధారంతో సత్యమని చెప్పినప్పటికి అది వాస్తవంకాదు.

సామాజిక సామాన్యీకరణాలు ఊహాకల్పన లేదా ఊహించడం మీద ఆధారపడి ఉండవు. అవి నిర్దిష్టమైన దత్తాంశాల మీద ఆధారపడి ఉంటాయి. "శాస్త్రీయ ఆవిష్కరణలుగా ప్రకటించేముందు" వాటిని పరీక్షించడం జరుగుతుంది. కింది ఉదాహరణలో ఈ అంశాన్ని విశదపరచవచ్చు. పోలెండు ప్రజలు ఎడమచేతి చిన్నవ్రేలి గోటి కిందఉన్న తెల్లని మచ్చను, ఆసన్నమైన మృత్యువుకు హెచ్చరికగా విశ్వసిస్తారు. ఆ మచ్చకు, మృత్యువుకు సంబంధమున్నట్లుగా ఏ విధమైన సాక్ష్యం లేదు కాబట్టిదీన్ని శాస్త్రీయ సిద్ధాంతంగా అంగీకరించరు.

విశ్వసనీయమైన దత్తాంశాలను సేకరించేక్రమంలో సమాజశాస్త్రం కూడా, ప్రకృతి శాస్త్రాల మాదిరిగా కొన్ని ప్రత్యేకమైన సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తుంది. (ఈ విషయాన్ని తరువాత చర్చించడం జరుగుతుంది). ఉదాహరణకు ఖగోళశాస్త్రజ్ఞుడు దూరదర్శినిని, జీవశాస్త్రజ్ఞుడు సూక్ష్మదర్శినిని, వైద్యుడు స్టెతస్కోపును వాడుతున్నారు. ఈ సాధనాలు ఆ శాస్త్రజ్ఞుల పరిశీలనల ఖచ్చితత్వాన్ని పెంచుతున్నాయి. సమాజ శాస్త్రజ్ఞులు సహభాగ పరిశీలన, ఇంటర్వ్యూ, (ముఖాముఖి పద్ధతులు) ప్రశ్నావళి, నమూనా Sample మొదలైనటువంటి వివిధ దత్తాంశసేకరణ విధానాలను ఉపయోగిస్తున్నారు.

BRAOU

ఆవిధంగా ప్రకృతి శాస్త్రజ్ఞులలాగానే సమాజ శాస్త్రజ్ఞులు కూడా, సంఘటనను నిర్ధారించే అంశాలను కనుక్కోవడంలో అభిరుచిని వ్యక్తంచేస్తున్నారు. ఉదాహరణకు సమాజ శాస్త్రజ్ఞులు బాలనేరానికి సంబంధించిన సాధారణ కారణాలను తెలుసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ దృష్టితోచూస్తె సమాజ శాస్త్రాన్ని, వ్యవస్థీకృతమైన, సరినిరూపణ అయిన విజ్ఞాన భాగమైన శాస్త్రంగా చెప్పవచ్చును.

**1.3.3 "సమాజశాస్త్రం ప్రధానంగా ఉన్నదాన్ని గురించిన అధ్యయనమేగాని ఎట్లా ఉండాలి అనేదాన్ని గురించిన అధ్యయనంగాదు."**

సమాజశాస్త్ర ప్రధానలక్ష్యం, మానవులను గురించి, వారి పరస్పర సంబంధాలను గురించి పరిశోధించడంమేనని ఇదివరకే తెలుసుకొన్నాం. సమాజ శాస్త్రజ్ఞులు, మానవ సామాజిక ప్రవర్తనను గురించి నిర్దిష్టమైన విజ్ఞానాన్ని ఆపేక్షిస్తారు. ఇతరమైన వస్తువులమధ్య ప్రజల అభిమానాలను ప్రాధాన్యతలను వారు పరీక్షిస్తారు. వీటిని అధ్యయనంచేస్తున్నప్పుడు సమాజ శాస్త్రజ్ఞులు విషయపరంగాను, శాస్త్రీయంగాను, నిష్పాక్షికంగాను ఉండడానికి ప్రయత్నిస్తారు. ఏమైనప్పటికి, సమాజ శాస్త్రజ్ఞుడికి, ఒక వ్యక్తిగా లేదా పౌరుడుగా సొంత అభిప్రాయాలు ఉంటాయి. ఉదాహరణకు అతడు కమ్యూనిష్టుకావచ్చు, సామ్యవాదానికి లేదా తీవ్రవాదులకు దృఢమైన మద్దతుదారు కావచ్చు. అయినా అతని అభిమానాలుగానీ అభీష్టాలుగానీ సమాజ శాస్త్రజ్ఞుడుగా అతడు చేస్తున్న పనిని ఏ విధంగానూ ప్రభావితం చేయకూడదు. అతడు నిష్పాక్షికుడనడంలో ఏవిధమైన వ్యక్తిగత ప్రత్యేకతలు లేకుండా సాక్ష్యం వెల్లడిస్తున్న దాన్నే అంగీకరిస్తాడు. ఉదాహరణకు, చిన్నసమాజాల్లో (ఆదిమ సమాజాలు) మానవ శాస్త్రజ్ఞులు సహభాగ పరిశీలకులుగా పనిచేస్తూ, ప్రజల సాంస్కృతిక రీతులను గమనిస్తూ అధ్యయనం చేస్తారు. ఏవిధమైన వ్యక్తిగత అభిమానాలు గాని సొంత పాక్షికతలు గాని లేని బయటి వ్యక్తిగా అతడు తటస్థ పరిశీలకుడుగా ఉంటాడు. నిష్పాక్షికంగా అతడు సమాజాన్ని విశ్లేషిస్తాడు.

అందువల్లనే మానవ విలువలకు సంబంధించిన తటస్థగుణాన్నే శాస్త్రజ్ఞులు ప్రత్యేకంగా పేర్కొంటారు. అంటే శాస్త్రజ్ఞుడిలాగే సమాజశాస్త్రజ్ఞుడు కూడా వ్యక్తిగత విలువ తీర్పును ఇవ్వకూడదు. అతడు అధ్యయనంచేస్తున్న విశ్వాసాల, విలువల 'ఒప్పు' లేదా 'తప్పు' ఆధారంగా తీర్పును ఇవ్వకూడదు. సమాజ శాస్త్రజ్ఞులు పరిశీలకులుగా తమ పరిశీలనలను నివేదించడంలో నిష్పాక్షిక విలువలతో నైతికంగా తటస్థంగా ఉండడానికి గట్టిగా ప్రయత్నించాలి.

**1.3.4 "ఇది సంచితమైనది అంటే సామాజిక సిద్ధాంతాలు ఒకదాని మీద ఒకటి ఆధారపడి నిర్మితమవుతాయి. కొత్త సిద్ధాంతాలు పాత సిద్ధాంతాలను సవరిస్తాయి, విస్తరింపజేస్తాయి, సంస్కరిస్తాయి."**

BRAOU

" పరిశీలించదగిన చర్యలమధ్య గల కార్యకారణ, యాదృచ్ఛిక సంబంధాలను వివరించడానికి సిద్ధాంతం ప్రయత్నిస్తుంది.". ప్రకృతి శాస్త్రజ్ఞుల మాదిరిగానే దత్తాంశాల సహాయంతో సామాజికదృష్టికి గోచరించిన విషయాలని వివరించడానికి సమాజశాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తారు.

ఉదాహరణకు విచలన సిద్ధాంతాలు, కొన్ని ప్రత్యేక జైవిక లక్షణాలుగల వ్యక్తులు ఇతరవ్యక్తులకంటే అధికంగా విచలనకు ఉన్ముఖు లవుతారని వాదిస్తాయి. అంటే కొన్ని జన్యుపరంగా వారసత్వంగావచ్చే లక్షణాలు, ఆ వ్యక్తుల విచలనానికి కారణమని వివరిస్తాయి. ఈ దృక్పధం జైవిక విచలన సిద్ధాంతాలను కొట్టివేస్తున్న వారికి అనుకూలంగా లేదు. విచలిత ప్రవర్తనను ఇంకో రూపం వివరించవచ్చు. ఉదాహరణకు, చిన్న తరగతులలో ఉన్న పిల్లలు విచలిత చర్యలలో పాల్గొన్నంత ఎక్కువగా పెద్ద తరగతులలోని పిల్లలు పాల్గొరని వారు సూచించినారు. ఈ విధంగా సిద్ధాంతాలు నిర్మితమయినాయి. అయినప్పటికి పరిగణనలో ఉన్న దృగ్విషయాల (దృష్టికి గోచరించిన విషయాల ) అన్వేషణకు ప్రయోజన కారిగా ఉన్నంత వరకు మాత్రమే వాటిని అంగీకరించడంవల్ల వాటికి పరిసమాప్తిలేదు. ఒక కొత్త సాక్ష్యం అమల్లో ఉన్న సిద్ధాంతాలను తప్పగా రుజువుపరిస్తే నూతన సిద్ధాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆ విధంగా నూతన వాస్తవాలు ఒక సిద్ధాంతానికి సరిపోనప్పుడు సమాజ శాస్త్రజ్ఞులు కొత్త సిద్ధాంతాలను అభివృద్ధిపరుస్తారు. యివియని

వివిధ సామాజిక సమూహాల్లో రూపొందిన విభిన్న సామాజిక సంబంధాల తీరులతో సామాజిక శాస్త్ర సంబంధాన్ని సిమ్మెల్ (Simmel)స్పష్టం చేశాడు. ఆర్థిక, మత, రాజనీతి, నైతిక కళారంగాల వంటి విభిన్న సామాజిక జీవన క్షేత్రాల్లో కనుక్కొన్న పోటి, అధీనత, పదవీ పరంపర వ్యవస్థాపన, శ్రమవిభజనలతో కూడుకొన్న సామాజిక సంబంధాలను సమాజశాస్త్రం అధ్యయనం చేస్తున్నది. ఈ సామాజిక సంబంధాల విభిన్నరూపాలను, ఇతర శాస్త్ర విభాగాలకు స్పష్టంచేయడం సమాజశాస్త్ర విధి, అందువల్ల సమాజశాస్త్రం ఇతర సామాజిక శాస్త్రాల మధ్య సంబంధం ఇట్లా ఉంటుంది. ఇతర శాస్త్రాలతోపాటు సమాజశాస్త్రం కూడా ఒ కే రకమైన విషయాన్ని పరిశీలిస్తున్నప్పటికీ సమాజశాస్త్ర దృక్పథం మిగిలిన వాటికి భిన్నంగా ఉంటుంది.

జర్మన్ సమాజశాస్త్రజ్ఞుడైన మాక్స్‌వేబర్ (Maxweber) సామాజిక ప్రవర్తనను అన్వయించడం, అర్థం చేసుకోవడం సమాజశాస్త్ర ధ్యేయమనే అభిప్రాయాన్ని వివరించినాడు. ప్రజల ప్రవర్తన వల్ల నిర్ధారితమయ్యే కార్య కలాపమే సామాజిక ప్రవర్తన. ఒక భౌతిక విషయ ప్రవర్తనను ఉద్దేశించి ప్రారంభించిన చర్య సామాజికం కాదని ఆయన పేర్కొన్నాడు. అంటే అన్ని పరస్పర చర్యలు సామాజికం కాదు. ఉదాహరణకు, ఇద్దరు సైకిలుతొక్కే వ్యక్తులు ఒకరితో ఒకరు ఢీ కొనడం ఏవిధమైన ఉద్దేశపూర్వకమైన ప్రవర్తన ఫలితంకాదు. ఆసంఘటన తరువాత వారు పరస్పరం మాట్లాడుకొనే పద్ధతి సామాజిక ప్రవర్తన అవుతుంది. సామాజిక న్యాయాలు అనుభవేద్యంగా (శాస్త్రీయంగా) వ్యవస్థాపితమైన సంభావ్యతలు. సమాజశాస్త్రాన్ని, మానవ ప్రవర్తనకు విశ్వవ్యాప్త క్రమబద్ధమైన న్యాయాల వ్యవస్థాపనకోసం ప్రయత్నిస్తున్న అధ్యయనంకంటే విషయగతమైన మానవసమాజాధ్యయనం అని అనడం సబబు. ఇది సాధారణ భావనా అలవాట్లు, ప్రవర్తన, భావన రూపంలో మానవ సామాజిక జీవన అవగాహనను సమకూరుస్తున్నది. అట్లాంటి సాధారణ అలవాట్ల నుంచి వేరైన అలవాట్లను సమాజశాస్త్రం వివరిస్తుంది.

సమాజం ఆర్థిక, విద్యా, రాజకీయ, కుటుంబ వ్యవస్థలతో కూడి వుంటుంది. ఇవి సామాజిక నిర్మాణంలో పరస్పరం సంబంధాలుగల, పరస్పర అల్లుకొన్న ప్రముఖమైన భాగాలు. సమాజం మొత్తాన్ని, ఒక ప్రాణి వ్యవహరించే తీరులోనే చూడవచ్చు. ఏదైనా ఒక భాగంలో ఒక మార్పు ఏర్పడితే, అది ఏదో ఒక విధంగా ఇతర భాగాలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి సమాజాన్ని మొత్తం అధ్యయనం చేయడం ముఖ్యం. సమాజంలోని రెండు భిన్నభాగాల మధ్య పరస్పర చర్య స్వభావాన్ని అర్థం చేస్తుకోవలసి ఉంటుంది.

సమాజంలోని మానవుని అధ్యయనం చేయడానికి ప్రముఖమైన వివిధ సామాజిక జీవన కారకాలు విభిన్న సమ్యగ్దృష్టిని సమకూరుస్తున్నాయి. ఉదాహరణకు, రాజనీతి శాస్త్ర విద్యార్థి ప్రభుత్వాన్ని అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. మొత్తం సమాజంలో రాజ్యాన్ని గుర్తిస్తున్నాడు. అదేవిధంగా ఆర్థిక శాస్త్రవేత్త మనిషి తన జీవితాన్ని గడిపే విధానాలతో అంటే సమాజానికి చెందిన జనభా, పంపిణీ, సంపద వినియోగాలను పరిశీలిస్తున్నాడు. చరిత్ర కారుడు, ప్రత్యేకంగా ప్రజల మతం, నైతిక విశ్వాసాల రూపంలో గతాన్ని పునర్నిర్మించడానికి ప్రయత్నిస్తాడు. సామాజిక సమ్యగ్దృష్టి, సాధారణ మానవ పరస్పరచర్యకు ప్రాముఖ్యాన్నిచ్చే సామాజిక అర్థాలమీద కేంద్రీకరిస్తుంది. సమాజ శాస్త్రజ్ఞులు సామాజిక ప్రవర్తనకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న శాస్త్రీయ వివరణలలో దైనందిన మానవ కార్యకలాపాలను లోతుగా అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తారు. ఉదాహరణకు, సామాజికంగా సృష్టించిన అసమానతల రూపంలో సమాజ స్తరీకరణాన్ని( Social stratification) సమాజ శాస్త్రజ్ఞులు అధ్యయనం చేస్తారు. ఈ అసమానతలు, క్రమబద్ధమైన సామాజిక సమూహాలను, సమూహంలోని సభ్యులకున్న అధికార, ప్రతిష్ట, సంపదల ప్రకారం ఒక దానిమీద ఒకటి క్రమనిర్ణయమైన సామాజిక సమూహాలను సూచిస్తున్నాయి. సమాజశాస్త్రజ్ఞులు విద్యా సముపార్జన, వృత్తికర ఆదాయ పరిమాణం, కుటుంబ చరిత్ర, కుల గుర్తింపు మొదలైనటువంటి ప్రముఖమైన అంశాలను అధ్యయనం చేయడం ద్వారా ఈ సమూహాలలోని మానవ సమూహ ప్రవర్తనను విశ్లేషించడానికి ప్రయత్నిస్తారు. అట్లాంటి ప్రత్యేకతలు, ప్రవర్తనా తీరులలో ముఖ్యమైన వైవిధ్యాలకు దారితీస్తాయి.



B R A O U

కాబట్టి సమాజశాస్త్ర విజ్ఞానం, ఒక వ్యక్తి తన జీవితాన్ని ప్రభావితాన్ని చేస్తున్న సామాజిక సమగ్రరూపాన్ని అర్థం చేసుకొనే సామర్థ్యాన్నీ, సమాజంలో జీవిస్తున్న ప్రజల సామాజిక జీవితంలోకి అంతర్దృష్టిని చొప్పించే ప్రయోజనాన్నీ కలిగిస్తున్నది.

మానవసమాజ అధ్యయనానికి చెందిన మానవవిజ్ఞాన ప్రత్యేక శాఖగా 19 వ శతాబ్దంలో సమాజశాస్త్రం ఆవిర్భవించింది. ఒకప్పుడు సమాజఅధ్యయనం, మానవ జీవితానికి చెందిన సొష్టవమైన, సుదీర్ఘమైన విజ్ఞాన సంప్రదాయంమీద ఆధారపడి ఉండేది. మానవప్రవర్తనకు చెందిన అధ్యయనం ఎక్కువభాగం, క్రమబద్ధమైన శాస్త్రీయ పరిశోధనలమీదనే ఆధారపడి ఉంది. సామాజిక సంబంధాలను గురించి క్రమబద్ధమైన అధ్యయం చేయడానికి ఈనాడు సామాజిక జీవశాస్త్రజ్ఞులకు ఉండేటటువంటి పరిశోధనాపద్ధతులు, గతంలో లేవు. సమాజశాస్త్రం శాస్త్రీయంగా పరిశోధనచేసి సేకరించిన వాస్తవాల ఆధారంగానే శాస్త్రీయ విజ్ఞాన విభాగాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తుంది. సమాజ శాస్త్రాభివృద్ధి అంతా మానవసమాజాన్ని మానవ ప్రవర్తనలను అవగాహన చేసుకోవడం పైనే ప్రధానంగా ఆధారపడి ఉంటుంది.

సమాజ శాస్త్రజ్ఞులకు ప్రధానంగా సమాజం, సమూహాలు, సముదాయాల అధ్యయనం తోనే సంబంధం ఉంటుంది. దీన్ని ఈ విధంగా స్పష్టంచేయవచ్చు. వ్యక్తులులేని సమూహాలు లేనప్పటికీ మనం వ్యక్తులగురించి మాట్లాడటంలేదు. మనం ఒక విద్యాసంస్థను ఉదాహరణగా తీసుకొందాం. ఆ సంస్థ ప్రత్యేకమైన కాలాల్లో ప్రత్యేకమైనపనులను తమకు నిర్దేశించినట్లుగా చేసే అసంఖ్యాకమైన ప్రజలతోనిండి ఉంటుంది. ప్రతిదినం, వారు కేటాయించిన సమయం ప్రకారం తరగతులకు, ప్రయోగశాలలకు, గ్రంథాలయాలకు హాజరవుతారు. వారు పనితో ముందుకు సాగుతారు. వారి కార్యకలాపాలను బట్టి కొందర్ని ఉపాధ్యాయులుగా, కొందర్ని విద్యార్థులుగా గుర్తించవచ్చు. అట్లాగాక అంటే వ్యక్తుల వారిగా గాకుండా క్రమబద్ధమైన లేదా నమూనా పద్ధతిలో పనుల నిర్వహణలో నిమగ్నమైన వ్యవస్థీకృత సమూహంగా సంస్థ ఉందనుకొందాం. అవిధంగా క్రమబద్ధమైన తీరులో పనుల నిర్వహణ, ప్రమాణాలు, ప్రవర్తన నియమావళులమీద ఆధారపడి ఉంటుంది. ఇందులో పాల్గొంటున్నవారు తమ నుంచి ఏం ఆశిస్తున్నారో, ఇతరులనుంచి తాము ఏమాశిస్తున్నామో తెలుసుకోవలసి ఉంటుంది. విభిన్న ప్రవర్తనా రీతులవల్ల ఉపాధ్యాయుడు, విద్యార్థి గుర్తింపబడతారు. ఈ ప్రవర్తన నమూనాలు వ్యక్తుల గుణాన్ని నిర్దేశిస్తాయి. అట్లాంటి నమూనాలు వ్యక్తి, వ్యక్తిగతమైన లక్షణంవల్లగాక, సామాజిక సంబంధాలను నెలకొల్పుకోవడంలో ఒకరితోఒకరి పరస్పర చర్యవల్ల తలెత్తుతాయి. కాబట్టి సమాజశాస్త్రజ్ఞుడికి సామాజిక సంబంధం అంటే, పరస్పర అపేక్షితాలఆధారంగా వ్యక్తుల చర్యలకు అర్థాన్నిచ్చే వ్యక్తులమధ్య పరస్పరచర్యే అని అర్థం. ఈ పరస్పరచర్య ప్రక్రియ క్రమబద్ధం అవుతుంది. ఉదాహరణకు, ఒకవిద్యార్థి కళాశాల నిర్ధారించిన నియమనిబంధనలననుసరించి ప్రవర్తించడం నేర్చుకోవడంతోపాటు తన ఉపాధ్యాయుడినుంచి కొన్ని ప్రతిస్పందనలను అపేక్షిస్తాడు. సామాజిక సంబంధాలను వ్యవస్థీకృత సమూహాల నమూనాలను స్థాపించే అట్లాంటి ప్రవర్తనా నియమావళులనే సమాజశాస్త్రం పరిశోధిస్తుంది.

BRAOU

## 1.5 సారాంశం

సమాజశాస్త్రం, సామాజిక సంబంధాలగురించి అధ్యయనం చేస్తున్నందువల్ల, ప్రధానంగా మానవుల పరస్పరచర్యలలో కన్పించే విభిన్న రీతులున్న వివిధ సామాజిక సంబంధాలలో అభిరుచికలిగి ఉంది. ఉదాహరణకు, స్త్రీ, పురుషులమధ్య సంబంధాలు, చుట్టాలు పక్కాలు, స్నేహితులతో సంబంధాలు, వ్యాపార భాగస్వాములమధ్య సంబంధాలు, యజమాని ఉద్యోగులమధ్య సంబంధాలు మొదలైనవి. ఒక కుటుంబం లేదా ఏదైనా ఒక సామాజిక సమూహం లాంటి సామాజిక సంబంధాల సముదాయం ఉన్న సామాజిక స్వరూప అధ్యయనం మీద సమాజశాస్త్రజ్ఞులు దృష్టిని కేంద్రీకరిస్తారు. కాబట్టి కుటుంబం, రాజకీయ, విద్యాసంబంధమైన, ఆర్థిక, మతపరమైన సంస్థలలాంటి సామాజిక సంస్థ అధ్యయనంగా సమాజశాస్త్రాన్ని నిర్వచించవచ్చు. స్థూల దృష్టితో, ఒకేరాశిగా వ్యవస్థీకృతమైన వివిధ సమూహాలు, సంస్థలు ఉన్న సామాజిక నిర్మితుల రూపంలో చేసే సమాజ అధ్యయనంగా సమాజశాస్త్రాన్ని నిర్వచించవచ్చు.

నిర్దిష్టంగా చెప్పాలంటే ఒక వ్యక్తికి తన వైయక్తిక జీవితంతోపాటు సామాజిక జీవితంలో ఇతరులతో సహసంబంధాలుంటాయి. అంటే అతడు తన సొంతజీవితాన్ని గడుపుతూ అదే సమయంలో సమూహాలు, సంస్థలు, సంఘాలు, సముదాయాలు, సమాజాలవంటి అనేక ఇతర సామాజిక ప్రమాణాల సంబంధాలలోకి ప్రవేశించడం ద్వారా సామూహిక జీవితంలో పాల్గొంటున్నాడు. ఇది సామాజిక క్రమాన్ని సూచిస్తున్నది. దీన్ని శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనంచేయడం అవసరం.

## 1.6 పదకోశం

పరస్పరచర్య : మానవులు ఇతర మానవుల చర్యలకు ప్రతిస్పందించిన సమయంలో ఏర్పడే ప్రక్రియ మానవ పరస్పర చర్య.

సామాజిక సంబంధాలు : వ్యక్తులు క్రమబద్ధంగా నిర్దిష్టమైన పద్ధతిలో పరస్పర చర్య జరుపుకొంటున్నప్పుడు ఏర్పడే సంబంధాలను సామాజిక సంబంధాలంటారు.

## 1.7 చదవదగిన గ్రంథాలు.


1. Paul B. Hurton and Chester L. Hunt : Sociology
2. MacIver and Page. : Society
3. Ritchie P. Lowry and Robert P. Rankin : Sociology - The Science of Society
4. Kingsley Davis : Human Society
5. Harlambos : Sociology - Themes and perspectives
6. R. N. Sharma : Principles of Sociology?
7. Alex Inkles : What is Sociology ?
8. Ian Robertson : Sociology
9. Bottomore T.B. : Sociology - a guide to problems and literature.
10. Gisbert : Fundamentals of Sociology
11. Harry M. Johnson : Sociology - A Systematic Introduction
12. Robert L. Sutherland and Woodward : Introductory Sociology


## 1.8 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సమాజశాస్త్రాన్ని నిర్వచించి దాని స్వభావాన్ని వివరించండి.
2. సమాజశాస్త్రం సంచితమైంది, నైతికమైంది కాదు వివరించండి.
3. సమాజశాస్త్ర పరిధిని వివరించండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సామాజిక దృక్పథం అంటే ఏమిటి?
2. సామాజిక పరస్పరచర్య, సామాజిక సంబందాలు అనే రెండు కీలక పదాలను వివరించండి.

BRAOU

# భాగం-2 : సమాజశాస్త్రం - ఇతర శాస్త్రాలతో సంబంధం

విషయక్రమం

2.0 లక్ష్యాలు, ఉద్దేశాలు.
2.1 పరిచయం.
2.2 వివిధ సామాజిక శాస్త్రాల క్షేత్రాలు.
2.3 సమాజశాస్త్రం - ఇతర శాస్త్రాలతో సంబంధం.
2.3.1 సమాజశాస్త్రం - మానవశాస్త్రం.
2.3.2 సమాజశాస్త్రం - మనోవిజ్ఞానశాస్త్రం.
2.3.3 సమాజశాస్త్రం - రాజనీతిశాస్త్రం.
2.3.4 సమాజశాస్త్రం - అర్థశాస్త్రం.
2.3.5 సమాజశాస్త్రం - చరిత్ర.
2.4 సారాంశం.
2.5 పదకోశం.
2.6 చదవదగిన గ్రంథాలు.
2.7 నమూనా ప్రశ్నలు.

## 2.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఈ భాగం ఉద్దేశం - సమాజశాస్త్రానికి ఇతర సామాజిక శాస్త్రాలైన సామాజిక మానవశాస్త్రం, మనోవిజ్ఞానశాస్త్రం, రాజనీతిశాస్త్రం, చరిత్రల మధ్య ఉన్న సంబంధాన్ని చర్చించడం. అంతేగాక మానవ సంబంధాలు, సామాజిక ప్రవర్తనల అధ్యయనంలో సామాజికశాస్త్రాలు పరస్పరం ఎట్లా విభేదిస్తాయో వివరించడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు వివిధ

- సామాజికశాస్త్రాల క్షేత్రాలను గుర్తించగలరు.
- సమాజశాస్త్రనికి ఇతర శాస్త్రాలైన సామాజిక మానవ శాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రం, రాజనీతిశాస్త్రం, చరిత్రలమధ్య ఉన్న సంబంధాన్ని వివరించగలరు.

## 2.1 పరిచయం

ఒకకాలంలో సామాజిక శాస్త్రాలు తత్వశాస్త్రంలో భాగంగాఉండేవి. ఈ సామాజిక శాస్త్రాలను, మతపరమైన నైతిక, ఆర్థిక, రాజనీతి సిద్ధాంతాలరూపంలో స్పష్టంగా నిర్వచించలేదు. తరువాత ఆ శాస్త్రాలు, తమతమ క్షేత్రాలలో పరిశోధనకు సంబంధించిన శాస్త్రీయ పద్ధతులను అవలంబించినప్పుడు అవి మాతృశాస్త్రం నుంచి వేరైనాయి. అయితే గత కొన్ని శతాబ్దాలుగా స్వాభావిక, సామాజిక, దృగ్విషయాన్ని గురించిన విజ్ఞానం ఎంతో పెరిగిపోయింది. దాన్ని ఉపయోగించుకోవడం ఏ ఒక్క శాస్త్రంవల్లా అయ్యేపనికాదు. పర్యవసానంగా అసంఖ్యాకమైన శాస్త్రవిషయాలు ఉద్భవించాయి. ప్రత్యేకంగా గత రెండు శతాబ్దాలలో ఒక్కొక్క ప్రత్యేక జీవన క్షేత్రాన్ని ఒక్కొక్క శాస్త్ర విషయం పరిశీలిస్తోంది. బియర్ స్టెడ్ పేర్కొన్నట్లు " పరిపాలనా సౌలభ్యం కోసం శాస్త్రాలను రెండు



B R A O U

ఒక ఆర్థికయూనిట్‌గా ఉంటుంది. బంధుత్వబంధాల మీద ఆధారపడిన సామాజిక సంబంధాలకు సమాజసభ్యులు కట్టుబడి ఉంటారు. వీరు దెయ్యాలు, భూతాలను పూజిస్తారు. అలౌకికత్వంలోని నమ్మకం మీద మతం ఆధారపడి ఉంటుంది. పైన పేర్కొన్న వన్నీ గిరిజన సమాజానికిచెందిన లక్షణాలు. గిరిజన ప్రజలు సమాజాలుగా ఏర్పడేపద్ధతి ఇది. ఆవిధంగా 'సామాజిక మానవశాస్త్రం' "సామాజిక వ్యవస్థాపన, సంబంధాల అధ్యయన"మని చెప్పవచ్చు.

పద్ధతి క్రమానుసారంగా, మానవశాస్త్రజ్ఞులు ఆ సమాజాలను నిర్వహణ మొత్తంగా చూస్తారు. ఈ శాస్త్రజ్ఞులు, సహభాగ పరిశీలన ద్వారాగానీ సహభాగేతర పరిశీలనద్వారాగానీ దత్తాంశాన్ని సేకరిస్తారు. మానవశాస్త్రజ్ఞులు, సమాచార సేకరణకోసం సహభాగ పరిశీలనా పద్ధతిని చాలా ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ పరిశీలనకు సంస్కృతిని అధ్యయనం చేస్తున్న ప్రజలతో దీర్ఘకాల సన్నిహిత సంబంధం ఉంటుంది. ఆ ప్రజల కళ, సాహిత్యం, భౌతిక సంపదలు, సంస్కృతులను అధ్యయనం చేయడానికి మానవశాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తారు. ఆ ప్రజల విలువల మీద, అభిమానాలమీద తీర్పునిచ్చే విషయంలో మానవశాస్త్రజ్ఞుడు ఆసక్తి చూపడు. కాబట్టి ఈ సమాజాలను వస్తుపరంగానే పరిశీలించడం, పరిగణించడం జరుగుతుంది.

ఏమైనప్పటికీ, ఇటీవలి కాలాల్లో సాంఘిక మానవశాస్త్రజ్ఞులు గిరిజనేతర సమాజాలను కూడా అధ్యయనం చేయడం ప్రారంభించారు. ఉదాహరణకు, చాలామంది భారతీయ మానవ శాస్త్ర జ్ఞులు భారతీయగ్రామాలను, కుల వ్యవస్థను, మతాన్ని, బంధుత్వ సమూహాలను అధ్యయనం చేస్తున్నారు. మానవ శాస్త్రజ్ఞులు, సమాజ శాస్త్రజ్ఞులు, ఇద్దరూ కూడా ఒకే వస్తువుకు సంబంధించిన అధ్యయనంలో పాల్గొనవచ్చునని ఈ విషయం తెలియజేస్తుంది.

సాధారణంగా సమాజశాస్త్రానికి సాధారణ సమాజాల అధ్యయనంలో కంటే సంశ్లిష్టసమాజాల అధ్యయనంలోనే ఆసక్తి ఉంటుంది. సాధారణ సమాజాలంటే చదవడం, రాయడం వచ్చిన సభ్యులున్న సమాజం. సంశ్లిష్ట సమాజాలను అధ్యయనం చేస్తున్న సమాజశాస్త్రజ్ఞులు, ఆ సమాజాల ఆర్థిక వ్యవస్థ, మతం, భాష, సాహిత్యాలను అధ్యయనం చేయరు. అయితే పైన పేర్కొన్న దృగ్విషయం ఏర్పడే మేరకు ఆ సమాజాల సామాజిక వ్యవస్థాపనను, సామాజిక స్వరూపాలను సరిగ్గా అధ్యయనం చేస్తారు.

గత కొన్ని దశాబ్దాగా గిరిజన సమాజాల్లో కూడా మార్పులొస్తున్నాయి. ఈ మార్పులను కూడా సమాజశాస్త్రజ్ఞులు అధ్యయనం చేస్తున్నారు. పశ్చిమ దేశాల భావనల, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల ప్రభావాల వల్ల గిరిజన సమాజాలు మారడం ప్రారంభించాయి. సామాజిక, రాజకీయ ఉద్యమాల వల్ల దెబ్బతిన్నప్పుడు, అభివృద్ధి చెందడానికి ఈ సమాజాల వ్యవస్థాపన ప్రారంభమైంది. ఈ పరిస్థితి అభివృద్ధి చెందిన సమాజాల్లో సమాజశాస్త్రజ్ఞుడే అధ్యయనం చేసిన సమస్యల వంటి సమస్యల అధ్యయనంలో సామాజిక మానవ శాస్త్రజ్ఞుడి ప్రమేయాన్ని కల్పించింది కాబట్టే ఆదిమ సమాజాలు మానవ శాస్త్రజ్ఞుడికి సంబంధించిన ప్రధాన అధ్యయనాంశంగా లేవు. ఈ నాడు ఆ శాస్త్రజ్ఞుల అధ్యయనానికి ఆధునిక సమాజాలు కేంద్రాలైనాయి.

ప్రాథమిక దశలో లేని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందని సమాజాలకు భారతదేశం ఒక చక్కని ఉదాహరణ. సమాజశాస్త్రం, మానవ శాస్త్రాల మధ్య తేడాలను తగ్గించడం ద్వారా సమాజశాస్త్రజ్ఞులు, మానవశాస్త్రజ్ఞులు, కులవ్యవస్థ, గ్రామీణసముదాయాల లేదా సమాజం మీద పారిశ్రామికీకరణ ప్రభావం వంటి విషయాల మీద సామాజిక పరిశోధన సాధించవచ్చు. మానవ శాస్త్రం ఇటీవల, సామాజిక సమస్యల మీద, పరిపాలన మీద దృష్టిని కేంద్రీకరిస్తున్నది. ఇది సమాజానికి సంబంధించిన సాధారణ శాస్త్రంలో, విలువలు లేదా చిన్న సముదాయాల అధ్యయనంలో విశేష కృషి చేస్తున్న సమాజశాస్త్రానికి చెందిన ఒక శాఖగా మారవచ్చు.

BRAOU

మీ అవగాహనను పరీక్షించుకోండి.

5. సామాజిక మానవ శాస్త్రాన్ని నిర్వచించండి.

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

## 2.3.2 మనోవిజ్ఞాన శాస్త్రం

మనోవిజ్ఞాన శాస్త్రాన్ని ప్రవర్తన శాస్త్రంగా నిర్వచించారు. ఇది ప్రధానంగా వ్యక్తికి సంబంధించిన శాస్త్రం. వ్యక్తి ప్రజ్ఞ, ఆలోచన, అభ్యసనం, జ్ఞాపకముంచుకోవడం, నిర్ణయం చేయడం మొదలైన విషయాలను అధ్యయనం చేయడంలో ఈ శాస్త్రం ఆసక్తి చూపుతుంది. అంటే వ్యక్తి మానసిక విధానం, అతని ప్రేరణలు, జ్ఞాపకశక్తి అతని నరాలవ్యవస్థ, ఉద్రేక పూరితమైన అతని ప్రతిస్పందనలు, భావనలు, భయాలు, అతని మానసిక క్రమ, క్రమ రాహిత్యాలను మనోవిజ్ఞాన శాస్త్రం పరిశీలిస్తుంది.

"మనోవిజ్ఞాన శాస్త్రం దానంతటది ప్రవర్తనశాస్త్రంగా పరిగణింపబడుతున్నది." "మనోవిజ్ఞాన శాస్త్రం, సమాజం లేదా సమూహాలను అధ్యయనం చేయడం కంటే వ్యక్తినే ప్రధానంగా అధ్యయనం చేస్తుంది. " మిగిలిన సామాజిక శాస్త్రాలకంటే ఎక్కువగా మనోవిజ్ఞాన శాస్త్రానికి ప్రయోగశాల ప్రయోగాల మీద, క్లినికల్ విధానాల మీద గురుత్వం ఉంది. మనోవిజ్ఞాన శాస్త్రానికి , జీవితానికి సంబంధించిన సాధారణశాస్త్రమూ బుద్ధి క్రమ పరిణామం ద్వారా గడువు కాల వ్యవధిలో జీవి సర్దుబాటును అధ్యయనం చేస్తున్న శాస్త్రం అయిన జీవశాస్త్రంతో సన్నిహిత సంబంధం ఉంది. జీవశాస్త్రం నుంచి ఉత్పన్నమైన కొన్ని వాస్తవాలు, మానవ కుటుంబానికి చెందిన కొన్ని విశ్వవ్యాప్త లక్షణాలను వివరించడానికి సహాయ పడతాయి. ఇంతకు ముందే అనుకొన్నట్లు మనోవిజ్ఞాన శాస్త్రం సామాజిక సంబంధాలతో వ్యక్తుల సహభాగతతో సన్నిహిత సంబంధమున్న ప్రాథమిక ప్రవర్తనారీతులను పరిశీలిస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి విచలిత మార్గాలలో చరించడానికి ప్రేరేపించే వైయక్తిక కారాణాలకు సంబంధించిన లక్షణాల రూపంలో బాలనేర దృగ్విషయాన్ని వివరించడానికి మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుడు ప్రయత్నిస్తాడు. ఒక వ్యక్తి నివసించే, అభ్యసించే సామాజిక వాతావరణాన్ని పరిశీలించడం ద్వారా ఇదే దృగ్విషయాన్ని సమాజ శాస్త్రజ్ఞుడు అధ్యయనం చేస్తాడు. ఈ అధ్యయనంలో మురికివాడల్లో నివసించడం అల్పాదాయం, తక్కువస్థాయి విద్య, నిమ్న సంస్కృతులు, తక్కువహోదా, అసభ్య ప్రవర్తన, తరుచుగా సమూహ కార్యకలాపాలలో పాల్గొనడం మొదలైనటువంటి సామాజిక అంశాలను సమాజశాస్త్రజ్ఞుడు పరిశీలిస్తాడు.

సాంఘిక మనోవిజ్ఞాన శాస్త్రం , మనోవిజ్ఞాన సమాజశాస్త్రాల మధ్య వారధిగా పని చేస్తుంది. దీనికి ప్రధానంగా వ్యక్తిపట్ల, అతడు తన సామాజిక సమూహాల్లో సామూహికంగా ఇతర వ్యక్తులతో ప్రవర్తించే విధానంపట్ల ఆసక్తి ఉంటుంది. మూర్తిమత్వం ఏర్పడడంలో ఒక వ్యక్తి గురి అయ్యే సామాజిక, సాంస్కృతిక ప్రభావాలను అధ్యయనం చేయడం సాంఘిక మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల ప్రధాన ఆసక్తి. ఆవిధంగా సాంఘిక మనోవిజ్ఞానశాస్త్రం సమూహాన్ని ఉన్నది ఉన్నట్లుగా తీసుకొంటుంది. వ్యక్తి సమూహంలో ఎట్లా సభ్యుడవతాడనీ, అతనిమీద ఆసమాజ ప్రభావం ఎట్లా ఉంటుందనే విషయాలను పరిశీలిస్తుంది. ఉదాహరణకు బాలాపచారం ఒక ప్రత్యేక ప్రవర్తనా తీరును సూచిస్తుంది. చట్టాన్ని ధిక్కరించే లేదా హానికరంగా ప్రవర్తించే చిన్నవయసువాడిని బాల నేరస్తుడంటారు. మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుడు బాలనేర ప్రవర్తనకు సంబంధించిన కారణాలను అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తాడు. నేరస్తుడు ఉన్న సమూహాల సామాజిక వాతావరణాన్ని అతడు అధ్యయనం చేస్తాడు. ఆవిధంగా సాంఘిక మనోవిజ్ఞానశాస్త్రం సమాజ శాస్త్రాల మధ్య సన్నిహిత సంబంధం ఉంటుంది. 'సామాజికీకరణం' సాంఘిక మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల కృషిమీద ఆధారపడి ఉన్నందువల్ల సమాజ శాస్త్రజ్ఞులు, 'ఆత్మభావన'మూర్తిమత్వం వంటి మౌలిక భావనలను చర్చించి విశ్లేషించారు. 'ఆత్మభావన' రూపంలో 'మూర్తిమత్వం' రూపుదిద్దుకొంటుంది. శిశువుకు ఇతరులతో ఉన్న వ్యవహార సంబంధం వల్ల

BRAOU

Dr. BRAOU LIBRARY
Acc. No:
Class No: em 0300
301
సమీక్ష

'ఆత్మభావన' వృద్ధిపొందుతుంది. అతని చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గురించిన భావనల మౌలికరీతులు వృద్ధిపొందే ప్రథమదశలో 'మూర్తిమత్వం' నిర్ధారితమవుతుంది. శత్రుత్వం, విశ్వాసయోగ్యత, ప్రేమ, భయం, అనుమానాల దృష్ట్యా, సామాజిక వాతావరణాన్ని వ్యక్తి ఎట్లా పరిశీలిస్తాడో ఈ శాస్త్రం తెలుపుతుంది.

అట్లాగాకుండా సమాజశాస్త్రం, వ్యక్తిపట్ల, అతని మూర్తిమత్వంపట్ల, ప్రవర్తనపట్ల ప్రధానమైన ఆసక్తి చూపదు. అయితే వ్యక్తులు సభ్యులుగా ఉన్న సమూహాల స్వభావం ఆ వ్యక్తులు నివశిస్తున్న సమాజాల స్వభావంతో సంబంధం పెట్టుకొని ఉంటుంది. వాస్తవానికి సమాజ శాస్త్రజ్ఞుడు "ఆత్మభావన" అభివృద్ధిని సామాజిక పరస్పర చర్యఫలితాంశంగా భావించి అధ్యయనం చేస్తున్నాడు. అంటే ప్రవర్తన చోటు చేసుకొనే సామాజిక రీతులు, స్వరూపాలతో అతడికి ప్రధానంగా సంబంధం ఉంటుంది. కాబట్టి సాంఘిక మనోవిజ్ఞాన శాస్త్రాన్ని, సామాజిక జీవనానికి సంబంధించిన మనోవైజ్ఞానిక విషయాలను పరిశీస్తున్న సాధారణ మనోవిజ్ఞాన శాస్త్ర భాగంగా చెప్పవచ్చు. వ్యక్తులను కొంత వరకు ప్రభావితం చేసే సామాజిక సందర్భాల్లో మానసికదృగ్విషయమంతా ఏర్పడుతుంది. కాబట్టి వాస్తవానికి మనోవిజ్ఞాన శాస్త్రం సామాజిక దృగ్విషయ అధ్యయనంగా ఉంటుంది.

సామాజిక సమ్యగ్దృష్టికి సాంఘిక మనోవిజ్ఞాన శాస్త్రంతో కొన్ని పరిస్థితులలో ప్రవర్తించే ప్రత్యేక వ్యక్తుల మూర్తి మత్వంతో ప్రవర్తనలను పరిగణనలోకి తీసుకొనే సామాజిక ప్రక్రియల అధ్యయనంతో సంబంధం ఉంటుంది. ఇది సామాజిక ప్రక్రియలను నిర్ధారిస్తుంది. ఉదాహరణకు కఠినమైన, అసహనమైన మూర్తి మత్వాలు గల అమెరికా దేశస్థులు ఇతరులకు వ్యతిరేకంగా ఉంటారు. ఇతర దేశాలతో అమెరికా సంబంధాలను బలపరిచే విదేశీ విధానానికి అనుకూలురు కారు.

సమాజాల్లో స్త్రీ, పురుషుల పరస్పర సంబంధాలను పరిశీలించడం ద్వారా వివిధ రకాల సమాజాల్లో స్త్రీ, పురుషుల ప్రవర్తనను, ప్రేరణను వివరించడానికి సాంఘిక మనో విజ్ఞాన శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తారు. అదే విధంగా సమాజ శాస్త్రజ్ఞులు కూడా సమూహ పరిస్థితుల్లో వ్యక్తుల పరస్పర సంబంధాలను, పరస్పర చర్యలను అధ్యయనం చేయడంలో ఆసక్తి చూపుతారు.

సమాజ శాస్త్రజ్ఞులు, మనో విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఇద్దరూ కూడా ఒకేరకమైన పరిశోధనలో పాల్గొంటున్నప్పుడు, ఈ రెండు క్షేత్రాలను వేరు పరచడం కష్టమవుతుంది. కొంత మంది సాంఘిక మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు సమాజశాస్త్ర శాఖల్లో శిక్షణ పొందారు. సమాజ శాస్త్రజ్ఞులు కొంత మంది మనోవిజ్ఞాన శాస్త్ర పరిశోధనలో పాల్గొంటున్నారన్నది వాస్తవం.

B.R.A.O.U

### 2.3.3 సమాజ శాస్త్రం - రాజనీతి శాస్త్రం

సామాజిక శాస్త్రాలలో అత్యంత ప్రాచీనమైనది రాజనీతి శాస్త్రం. వ్యక్తులు, సమూహాలు అధికారాన్ని సంపాదించి, ఆ అధికారాన్ని ఇతరుల మీద చలాయించే ప్రక్రియ రాజనీతి శాస్త్రం. ప్రభుత్వానికి రాజకీయాలకు సంబంధించిన కార్యకలాపాలను రాజనీతి శాస్త్రం పరిశీలిస్తుంది. మానవులు, తమను తాము పాలించుకొనే లేదా పాలితమయ్యే విధానాన్ని ఇది పరిశీలిస్తుంది. ప్రభుత్వాలు పనిచేసే విధానాన్ని వివరించడానికి కూడా ప్రయత్నిస్తుంది. ప్రభుత్వ సాధారణ స్వరూపంతో ప్రత్యక్షంగా ప్రమేయమున్న సమూహాలను అధ్యయనం చేస్తుంది. రాజనీతి శాస్త్ర విద్యార్థులు ప్రభుత్వ వ్యవస్థలను, ఆ వ్యవస్థల నిర్వహణ విధానాన్ని అధ్యయనం చేస్తారు. ప్రభుత్వ పరమైన ఏజన్సీల విధులను లేదా స్థూలార్థంలో అధికార వినియోగాలను రాజనీతి శాస్త్రం పరిశీలిస్తుంది. ఉదాహరణకు, ఉద్యోగుల జీతాలను పెంచడానికి డైరెక్టర్ల బోర్డు నిర్ణయిస్తుంది. ఇది అధికార వినియోగలలో, సాధారణ సమూహాల ప్రత్యక్ష ప్రమేయానికి సంబంధించిన వ్యవహారం. ఈ శాస్త్రం, రాష్ట్రాధినేత అధికార వినియోగం, సామాన్య పౌరుడు ఓటు చేసే తీరు వంటి అంశాలను అధ్యయనం చేస్తుంది. ప్రభుత్వాన్ని ఎక్కువ సమర్థవంతం చేయడమనే విషయంతోనే దీనికి ప్రధానంగా సంబంధం ఉంటుంది.

రాజనీతిశాస్త్రం, రాజకీయాధికారం వినియోగమయ్యే క్రమబద్ధమయ్యే ప్రాథమిక సంస్థగా రాజ్యాన్ని పరిగణిస్తుంది. ఇది సమాజంలో పరస్పర విరుద్ధ అభిరుచులను సమాధాన పరచడానికి ప్రయత్నిస్తుంది.

సమష్టి ధ్యేయాలను సాధించడానికి ప్రయత్నిస్తుంది. రాజనీతి శాస్త్రం రాజ్యాంగ నిబంధనల పరంగా రాజ్యాన్ని అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తుంది. అంటే "రాజ్యాంగం నేపథ్యం"లో రాజ్యం ఏ విధంగా సృష్టించబడింది, ఎట్లా రూపొందింది అనే విషయాలను అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తుంది. "రాజ్యాంగం ఆధారమైన రాజ్యం" లేదా 'దేశం'. "సాధారణ భాష మాట్లాడే, సామాజిక క్రమానికి అవసరమని పరిగణించిన ప్రాథమిక ప్రవర్తన సూత్రాలున్న, ఒక ప్రాంతం లోపల నివశిస్తున్న, ఇతర ప్రాంతాల నుంచి సరిహద్దులతో వేరుపరిచిన ప్రజా సమూహాన్ని" సూచిస్తుంది. రాజకీయ వ్యవస్థను స్థాపించడానికి ఇది ఆధారాన్ని సమకూరుస్తుంది. ఇది రాజ్యాంగాలకు, విప్లవాలకు సంబంధించిన గర్భస్థానం. ఉదాహరణకు, ఒక ప్రత్యేకమైన సామాజిక పరిస్థితుల సముదాయం నుంచీ విప్లవం తలయెత్తుతుంది. సమాజానికి సంబంధించిన నాయకత్వంలోను, రాజకీయ సంస్థలోను మార్పు కోసం పోరాడే ప్రజలమధ్య అసమానతలకు సంబంధించి దృఢమైన స్పృహ ఉంటుంది. దారిద్ర్యం లేదా అధికారలేమిమాత్రమే విప్లవాలకు కారణంకాదు. పరిస్థితి మారాలని ప్రజలు విశ్వసించినప్పుడే విప్లవాలు చోటు చేసుకొంటాయి. కాబట్టి ఒక విప్లవాన్ని తీవ్రవాదుల చిన్న సమూహం నడిపించలేదు. అయితే అధిక సంఖ్యాక ప్రజల సమష్టి చర్య విప్లవాన్ని నడిపిస్తుంది. ఈ విధంగా సమాజం,' రాజ్యం' అనే దానికంటే రాజ్యాంగాల, విప్లవాల గర్భస్థానంగా పరిగణించబడింది. ఈ సమాజానికి సంబంధించిన మూలం, క్రమపరిణామాలను గురించి అధ్యయనం చేయడమే సమాజ శాస్త్రానికి సంబంధించిన విషయం. ఉదాహరణకు, మతం, ఆర్థికవ్యవస్థ, విద్య, కళలకు రాజ్యం విధులు సన్నిహితంగా అనుబంధమై ఉంటాయి. ఒక కాలంలో, ఒకే వ్యక్తి, అన్నిరాజ్యాంగాలకు సంబంధించిన ఎక్కువ భాగం కార్యకలాపాలను క్రమబద్ధంచేసి, అమలుపరిచేవాడు. అతడే కుటుంబానికి లేదా తెగకు నాయకుడు. మత, సాంస్కృతిక నాయకుడు. ముఖ్యవిద్యావేత్త కూడా.

రాజనీతిశాస్త్రం కూడా మానవ స్వభావానికి సంబంధించిన వాస్తవాలను పరిశీలిస్తుంది. ఇది సామాజిక మనస్సుకు సంబంధించిన ప్రేరణలను వివరిస్తుంది, దాని చర్యను అధ్యయనం చేస్తుంది. ఉదాహరణకు, రాజకీయ వ్యవహారాలకు సంబంధించి ప్రజల ప్రవర్తన, సామాజిక స్వరూపాల్లోవారి స్థానంమీద ఆధారపడిఉంటుంది. ఉదాహరణకు, ఓటింగ్‌లో పాల్గొనేరేటు స్త్రీలలోకంటే పురుషులలో ఎక్కువగా ఉందనుకొందాం. ఈ విషయ పరిశీలనకోసం రాజనీతి శాస్త్రజ్ఞులు, సమాజశాస్త్ర పద్ధతులను, వాదాలను అనుసరిస్తారు.

అంతేగాకుండా, రాజకీయమైన ప్రతి విషయానికి సామాజికంగా ఆధారాలుంటాయి. రాజకీయ వర్గాలు జనాభాకు సంబంధించిన భాష, సంస్కృతి, మత, ఆర్థిక సముదాయాలకు ఏ విధంగానూ భిన్నంకావు. ఇంకోవిధంగా చెప్పాలంటే రాజకీయవ్యవస్థ, వ్యవస్థ సభ్యుల విశ్వాసాలు, విలువలు, కట్టుబాట్లకు కట్టుబడిఉన్న సామాజిక వ్యవస్థకు చెందిన ఒకభాగం మాత్రమే. పైగా రాజకీయ సహభాగితను ప్రభావితం చేస్తున్న అంశాలు సాధారణంగా సామాజిక సహభాగితను ప్రభావితం చేస్తున్న అంశాలవంటివే. కాబట్టి రాజకీయ ప్రమేయం, సామాజిక సహభాగితకు సంబంధించిన ఒక సాధారణ రూపంమాత్రమే.

ప్రభుత్వ నిర్వహణ, సమష్టి అవసరానికి సంబంధించిన వ్యక్తీకరణగా తయారయింది. ఆ విధంగా చట్టాలను అమలుపరచడం ఒకవ్యక్తి ఇష్టంకాదు. వివిధవర్గాలకు, తరగతులకు, దేశమంతటికీ చెందిన ప్రజల అభీష్టం. రాజనీతిశాస్త్రం దానంతటది సాధారణ వ్యవస్థలలో వ్యక్తమవుతున్న అధికార అధ్యయనానికి ఎక్కువగా పరిమితమవుతుంది. ప్రభుత్వాంతర్గతమైన రాజకీయ విధానాలమీద ఇది దృష్టిని కేంద్రీకరిస్తున్నది. ప్రజలు, తమ సమాజాల్లోని క్రమాన్ని పాటించడానికి ప్రయత్నించడంతో ఏర్పడే పరస్పర చర్యను అధ్యయనం చేస్తున్నది.

రాజకీయ సమాజశాస్త్రం, అనేక ఆసక్తులలోను, పని తీరులోను రాజకీయ శాస్త్రంతో భాగం పంచుకొంటుంది. రాజకీయ సమాజశాస్త్రజ్ఞులు, రాజకీయ వ్యవస్థలకు సంబంధించిన సాధారణ విషయాలను అధ్యయనం చేయడం కంటే సామాజిక వ్యవస్థలో ప్రాథమికాంశంగా రాజకీయ ప్రవర్తనను అధ్యయనం చేయడంలో ఆసక్తి చూపుతున్నారు. ఉదాహరణకు, అల్పాదాయ, అల్ప సంఖ్యాక



B R A O U

వర్గాల ప్రజలు నిమోజికులు ఓ పంగ్‌లో తక్కువగా పాల్గొంటారని రాజకీయ సమాజ శాస్త్రజ్ఞులు చెప్పాన్నారు. ప్రజలు రాజకీయ ఉద్యమాల్లో ఎందుకు చేరుతున్నారు? లేదా రాజకీయ సమస్యలను ఎందుకు బలపరుస్తున్నారు? రాజకీయ సంస్థలకు ఇతర సంస్థలతో ఏ విధమైన సంబంధముంది? అనే విషయాలను గురించి తెలుసుకోవడానికి ఈ శాస్త్రజ్ఞులు, ఇష్టపడవచ్చు. సమాజ శాస్త్రజ్ఞులు ప్రభుత్వాన్ని ఇతర సంస్థలతో, పెద్ద సమాజానికి అనుబంధంతో అధ్యయనం చేస్తారు. రాజనీతి, సమాజశాస్త్రాలు, వాటి పద్ధతులు, విషయాలు, భావనల విషయంలో పరస్పరం సన్నిహితమైనాయి. వాటిని వేరు చేయడం కష్టమవుతుంది.

మీ అవగాహనను పరీక్షించుకోండి.

6. రాజనీతి శాస్త్రం దేన్ని గురించి అధ్యయనం చేస్తుంది.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 2.3.4 సమాజశాస్త్రం - అర్థశాస్త్రం

అర్థశాస్త్రం, మానవుడు తన జీవితాన్ని సాగించే విధానాలతో [illegible] వినియోగాలను పరిశీలిస్తుంది. ప్రతిసమాజంలోను ప్రజలు తమ కోరికలను తీర్చుకోవడానికి [illegible] విశిష్టమైన విధానాన్ని ఏర్పరచుకొంటారు. మానవుని కోరికలు అపరిమితమైనవి. వాటితో పోల్చినప్పుడు వనరులు ఎప్పుడూ కొరతగా ఉంటాయి. ఈ పరిమితమైన వనరులతో అపరిమితమైన కోరికలను సర్దుబాటు చేసుకోవడంలో సాధనోపాయాలను కనుక్కోవడానికి ప్రజలు అపేక్షిస్తారు. ఈ మౌలిక సమస్యలను గురించి ఆర్థికవేత్త పరిశీలిస్తాడు. ఆర్థికవేత్త, ఉత్పత్తి, వినియోగం, పంపిణీ, ఆర్థిక వస్తువుల మార్పిడికి సంబంధించిన విషయాలను దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తాడు.వస్తు సేవల ఉత్పత్తి, పంపిణీలతో ప్రజలకున్న సంబంధాన్ని గురించి అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తాడు. ధరలమీద సప్లయ్, డిమాండ్‌ల ప్రభావం, పెట్టుబడికి పొదుపు మొత్తాల విస్తృతి, ద్రవ్య చలామణి వేగంవంటి స్పష్టమైన ఆర్థిక చలాంకాల పరస్పర సంబంధాన్ని అర్థశాస్త్రం అధ్యయనం చేస్తుంది. ఈ విషయాలన్నీ అర్థశాస్త్ర సంబంధమైనవే. ఇతర శాస్త్ర విషయాలలో ఇవి కన్పించవు. వ్యక్తి ఆర్థిక ప్రవర్తన లేదా ప్రేరణపట్ల అర్థశాస్త్రం ఎక్కువ శ్రద్ధ వహించలేదు. అంటే, ప్రజలు పొదుపు [illegible] కొన్న పద్ధతిని లేదా వినియోగ విధానాన్ని, వినియోగదారులుగా ఉన్న వ్యక్తుల, [illegible] పద్ధతిపట్ల ఎక్కువ శ్రద్ధ వహించలేదు. సామాజిక వ్యవస్థలుగా వ్యాపార వ్యవస్థలను అధ్యయనం చేయడానికి తక్కువ శ్రద్ధ చూపినారు. పరిశ్రమ వ్యవస్థాపన, శ్రమవిభజన, సంస్థల స్వరూపం మొదలైనటువంటి ఆర్థిక స్వరూపాల అధ్యయనంలో ఆర్థిక వేత్తలు ఎక్కువ ఆసక్తిని చూపడంలేదు. అయితే ఆర్థిక సమాజశాస్త్రం దాదాపు అంతా కూడా ఆర్థిక స్వరూపానికి సంబంధించిన సమస్యలకు సంబంధించిందే.

దుర్ఖైమ్ (Durkheim) మంచి రచనలలో 'శ్రమవిభజన' అధ్యయనం ఒకటి. అతడు శ్రమవిభజనకు సంబంధించిన సామాజిక విధులను విశ్లేషించాడు. ఆధునిక, ప్రాథమిక సమాజాల [illegible] అధ్యయనానికి ప్రయత్నించినాడు. ఈ రెండు సమాజాలకు సంబంధించిన సాంఘిక దృఢత్వం శ్రమ విభజనకు సంబంధించిందే అని నిర్ధారించాడు. ప్రాథమిక సమాజంలోని యువకుల, వృద్ధుల మధ్య, స్త్రీ పురుషుల మధ్య ఉన్న సాధారణ శ్రమ విభజనే యాంత్రికమైన సాంఘిక దృఢత్వం అని చెప్పాన్నాడు. విధాయకమైన సాంఘిక దృఢత్వం ఆధునిక సమాజానికి చిహ్నం. సంక్లిష్ట శ్రమవిభజన ఆధునిక సమాజాల లక్షణం. సమాజాల్లోని సభ్యులను పరస్పరం దూరంగా ఉంచుతున్న, వారి మధ్య ఉన్న సాంఘిక దృఢత్వాన్ని బలహీనం చేస్తున్న అభివృద్ధి చెందిన సమాజాల్లోని 'శ్రమ ప్రత్యేకీకరణ'ను అతడు చర్చించాడు.

[illegible]

[illegible] (Karl Marx) [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] రోజుల్లో చరిత్రకారులు [illegible] సంఘటనలను ప్రభావితం చేసి ఉండవచ్చునని భావించే నిహితమైన సామాజిక శక్తులను పరిశోధించడానికి సామాజిక విశ్లేషణా పద్ధతులను అనుసరిస్తున్నారు. చరిత్రకారులు, శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం మాత్రమేగా కుండా వాటిని మానవ జీవితానికి సంబంధించిన భిన్నదృగ్విషయాల అధ్యయనానికి విస్తృతంగా ఉపయోగిస్తారు. సంఘటనలకు సంబంధించిన కేవల

వివరణతో చరిత్రకారుడు సంతృప్తిపడడు. గతాన్ని అవగాహన చేసుకొనే క్రమంలో ఆ సంఘటనలకు గల కారణాలను రుజువు చేస్తాడు. ఆవిధంగా విభిన్న సామాజిక విధానాలను అవగాహన చేసుకోవడానికి చరిత్ర అమూల్యమైన భౌతిక వనరుగా తయారైంది. విలక్షణ సంఘటనగా ప్రతి సంఘటనని చరిత్ర పరిశీలిస్తుంది.

సమాజశాస్త్రజ్ఞులు ఆలాకాకుండా గత రికార్డ్‌ను పరిశీలిస్తున్నప్పుడు వివిధ పరిస్థితులలో విభిన్న రకాల సామాజిక సంబంధాలను ఏర్పరుస్తున్న వివిధ పరిస్థితులలో మానవుని పరస్పర చర్య, సంఘీభావాల నుంచి ఉత్పన్నమైన సామాజిక విధానాలమీద తమ శ్రద్ధను కేంద్రీకరిస్తారు. విలక్షణ సంఘటనలను పరిశీలిస్తున్న చరిత్ర కారుడు అదే విధమైన సంఘటనల మధ్య తేడాలతో అక్రమితమవుతాడు. అయితే సమాజ శాస్త్రజ్ఞుడు భిన్న సంఘటనల మధ్య ఉండే సారూప్యతల మీద దృష్టి కేంద్రీకరిస్తాడు. ఉదాహరణకు, చరిత్రకారుడు రికార్డయిన కాలంలో తలఎత్తిన రష్యా విప్లవం, ఫ్రెంచి విప్లవం, అమెరికా విప్లవాల అధ్యయనంలో ఆసక్తి చూపుతాడు. సమాజ శాస్త్రజ్ఞుడు ఈ విప్లవాల్లో ఏ ఒక్కదాని మీద ప్రత్యేక ఆసక్తిని చూపడు. అయితే సామాజిక దృగ్విషయంగా, సామాజిక సమూహాల మధ్య ఏర్పడిన ఒక రకమైన వైరుధ్యంగా విప్లవం పట్ల ఆసక్తి చూపుతాడు. అన్ని విప్లవాలు సాగిన వివిధ దశలను అతడు వివరిస్తాడు. వివిధ రకాల విప్లవాల వివరణలను అందిస్తాడు.

చరిత్ర కారుడు, తరచు కొన్ని సమాచారాలను సేకరిస్తాడు. వీటిని చరిత్రకారుడు మాత్రమే సమకూర్చ గలడు. అయితే కొన్ని సందర్భాల్లో, అంతకు మునుపు సేకరించని సమాచార సేకరణ కోసం సమాజశాస్త్రజ్ఞుడు చరిత్రకారుడుగా మారవచ్చు. అయితే అతడు అన్ని సందర్భాల్లో ఆ విధంగా చేయలేడు. చరిత్రకారులు సాధారణంగా గతానికి, ప్రత్యేకించి సుదూర సంఘటనల అధ్యయనానికి పరిమితమవుతారు. సమాజశాస్త్రజ్ఞులు సామాన్యంగా సమీప గతంలోని ప్రస్తుత విషయంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. 'చరిత్ర తత్వవేత్తలు'గా పిలవబడే చరిత్రకారులు సంఘటనలకు సంబంధించిన కారణాలను సామాన్యంగా పరిశోధించరు. అయితే ఆ సంఘటనలు వాస్తవంగా ఎట్లా జరిగినాయో నిరూపించడానికి ప్రయత్నిస్తారు. సమాజ శాస్త్రజ్ఞులు, సంఘటనల మధ్య పరస్పర సంబంధాలను అధ్యయనం చేయడానికి ఒక విషయానికి సంబంధించిన అనుక్రమాన్ని తెలుసుకోవడానికి ఎక్కువ ఇష్టపడతారు.

సంక్షిప్తంగా, సంఘటనలకు సంబంధించిన వర్ణనాత్మక వివరణను చరిత్ర ఇస్తుందనీ, ఆ సంఘటనలను సమాజశాస్త్రం విశ్లేషిస్తుందనీ చెప్పవచ్చు. చరిత్రకారుడు విలక్షణమైన సంఘటనలను పరిశీలిస్తాడు. సమాజశాస్త్రజ్ఞుడు క్రమమైన నమూనాగా రూపొందిన సంఘటనలను పరిశీలిస్తాడు. మానవ సమాజంలో ఒకే ఒక్క మారు ఏర్పడిన సంఘటనకు సామాజిక ప్రాముఖ్యం ఉండదు. తరం నుంచి తరానికి, సమూహం నుంచి సమూహానికి తిరిగి ఏర్పడే సంఘటనల నమూనాలను ఆ సంఘటన ప్రదర్శిస్తే తప్ప దానికి సామాజిక ప్రాముఖ్యం ఉండదు.

ఈ తేడాలున్నప్పటికీ, చరిత్ర, సమాజశాస్త్రాల మధ్య సన్నిహిత సంబంధానికి ప్రముఖమైన ఆధారాలున్నాయి. కొంతమంది చరిత్రకారులు, మానవ సంబంధాలు, రీతులు, ప్రేరణలు ఆచారాలు, ముఖ్యమైన సాంప్రదాయిక సంస్థల మొదలైన విషయాలను వివరిస్తున్న సామాజిక చరిత్రను రాసినారు.

ఆ విధంగా సమాజశాస్త్రంతో కలుపుకొని అన్ని సామాజిక శాస్త్రాలు విస్తృతమైన విషయాలను పరిశీలిస్తున్నాయని చెప్పవచ్చు. సాధారణంగా వాటి మధ్య పరస్పర సంబంధం ఉంటుంది. అయితే వాటి అధ్యయన విషయం, అధ్యయన పద్ధతుల విషయంలో చెప్పకోదగిన అతివ్యాపకం కూడా ఉంటుంది. ప్రత్యేకమైన విధానాలు, సాధనాలు ఏమైనప్పటికీ సమాజశాస్త్రజ్ఞుడు తన అధ్యయన విషయానికి సంబంధించిన దత్తాంశాన్ని సేకరించడంలోనూ క్రమాన్ని ఏర్పరచుకోవడంలోనూ అన్వయించడంలోనూ శాస్త్రాల సాధారణ పద్ధతుల మీద ఆధారపడతాడు.

సమాజ శాస్త్రం, సామాజిక సంబంధాలను, వివరించే క్రమంలో వివిధ ఇతరశాస్త్ర విషయాల నుంచి గ్రహించిన ప్రమేయాలను సాధారణీకరణం చేయడంతోనూ సంశ్లేషించడంతోనూ ప్రారంభమైంది. తరువాత సామాజిక ప్రవర్తనకు సంబంధించిన అనేక సూత్రాలను సమాజశాస్త్రం అభివృద్ధి చేసింది.



BRAOU

ప్రత్యేకీకరణ జరిగిన దాని క్షేత్రాల్లో సామాజిక సంబంధాలను విశ్లేషించడానికి అనేక విధానాలను విస్తరించింది. ఆ విధంగా మానవుని సామాజిక సంబంధాల మొత్తాన్ని ప్రస్తావిస్తున్న అన్ని సంబంధాల తోను, సామాజిక ప్రవర్తన ఫలితరూపాలను సాధారణీకరణం చేసి విశ్లేషించే శాస్త్రంగా సమాజశాస్త్రం రూపొందింది.

## 2.4 సారాంశం

ఒక కాలంలో సామాజిక శాస్త్రాలు తత్వశాస్త్రంలో భాగంగా ఉండేవి. తరువాత ఆ శాస్త్రాలు, తమ తమ క్షేత్రాలలో పరిశోధనకు సంబంధించిన శాస్త్రీయ పద్ధతులను అవలంబించినప్పుడు మాతృశాస్త్రం నుంచి వేరైనాయి.

సామాజిక శాస్త్రాలు మానవ అధ్యయనానికి సంబంధించిన భిన్నపరిణామాలను గురించి చర్చిస్తాయి. సామాజిక శాస్త్రాలు మానవ ప్రవర్తనకు సంబంధించిన భిన్నరీతులను అధ్యయనంచేసే సంబంధిత శాస్త్ర విషయాల సముదాయం సామాజిక శాస్త్రాలు సామాజిక ప్రవర్తనను, దాని ఉత్పాదనలను అన్వేషించే పనిలో సామాన్యంగా భాగం పంచుకొంటాయి.

ఆ విధంగా సమాజశాస్త్రంతో కలుపుకొని అన్ని సామాజిక శాస్త్రాలు విస్తృతమైన విషయాలను పరిశీలిస్తున్నాయని చెప్పవచ్చు. సాధారణంగా వాటి మధ్య పరస్పర సంబంధం ఉంటుంది. అయితే వాటి అధ్యయన విషయం, అధ్యయన పద్ధతుల విషయంలో చెప్పకోదగిన అతివ్యాపకం కూడా ఉంటుంది.

## 2.5 పదకోశం

యాంత్రిక మైన సాంఘిక దృఢత్వం (Mechanical Solidarity) : ప్రాథమిక సమాజంలోని యువకుల వృద్ధుల మధ్య, స్త్రీ పురుషుల మధ్య ఉన్న సాధారణ శ్రమ విభజనే యాంత్రికమైన సాంఘిక దృఢత్వం.

విధాయకమైన సాంఘిక దృఢత్వం (Organic Solidarity) : విధాయకమైన సాంఘిక దృఢత్వం ఆధునిక సమాజానికి చిహ్నం సంశ్లిష్ట శ్రమవిభజన ఆధునిక సమాజాల లక్షణం.

## 2.6 చదవదగిన గ్రంథాలు


William F. Kenkel - Society in Action. Introduction to Sociology.

Metta Spencer & Alex Inkeles - Foundation of Modern Sociology

MacIver and Page - Society

R.N. Sharma - Introduction to Sociology


## 2.7 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సమాజశాస్త్రం, ఇతర సామాజిక శాస్త్రాల మధ్య ముఖ్యమైన భేదసామ్యాలను గుర్తించండి.
2. ఏవైనా రెండు సామాజిక శాస్త్రాలతో సమాజశాస్త్రాన్ని పోల్చండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. అర్థశాస్త్రం, సమాజశాస్త్రం మధ్య గల సంబంధం.



B R A O U

# భాగం-3 : సమాజశాస్త్రం మూలం, అభివృద్ధి

విషయక్రమం

3.0 లక్ష్యాలు, ఉద్దేశాలు.
3.1 పరిచయం.
3.2 సమాజశాస్త్ర ఆవిర్భావం.
3.3 పారిశ్రామిక విప్లవ ప్రభావం.
3.4 ఫ్రెంచి విప్లవ ప్రభావం.
3.5 సమాజశాస్త్రానికి మౌలికంగా కృషి చేసిన సమాజ శాస్త్రజ్ఞులు.
3.6 20వ శతాబ్దంలో సమాజశాస్త్రాభివృద్ధి.
3.7 సమాజశాస్త్రంలోని ప్రత్యేక క్షేత్రాలు.
3.7.1 సామాజిక పరిశీలన.
3.7.2 విద్యకు సంబంధించిన సమాజశాస్త్రం.
3.7.3 నగర సమాజశాస్త్రం.
3.7.4 రాజకీయ సమాజశాస్త్రం.
3.8 సారాంశం
3.9 పదకోశం
3.10 చదవదగిన గ్రంథాలు.
3.11 నమూనా ప్రశ్నలు.

## 3.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఈ భాగం ఉద్దేశం – ఫ్రెంచి విప్లవం, పారిశ్రామిక విప్లవాల వంటి చారిత్రక సంఘటనల కారణంగా స్థిరత్వానికి భయావహమైన పరిస్థితి ఏర్పడిన సాంప్రదాయిక సమాజాల రూపాంతరీకరణాన్ని అవగాహన చేసుకొనే ప్రయత్న ఫలితంగా సమాజశాస్త్రం ఎట్లా అభివృద్ధి చెందిందో వివరించడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- సమాజశాస్త్రం ఎట్లా ఆవిర్భవించిందో వివరించగలరు.
- పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి విప్లవం వల్ల కలిగిన మార్పులను వివరించగలరు.
- ఆగస్ట్ కోమ్టె, స్పెన్సర్, వార్డ్, కార్ల్‌మార్క్స్, దుర్ఖీమ్ వంటి సమాజ శాస్త్రజ్ఞులు సమాజశాస్త్రానికి చేసిన కృషిని వివరించగలరు.
- సమాజశాస్త్రంలోని ప్రత్యేక క్షేత్రాలను వివరించగలరు.

## 3.1 పరిచయం

సామాజిక శాస్త్రాలన్నీ ఒకప్పుడు చరిత్ర, తత్వశాస్త్రాలలో భాగమే, సామాజిక దర్శనం వివిధ శాస్త్రాలతో కూడుకొంది. పాశ్చాత్య నాగరికత అభివృద్ధి చెందడంతో, ప్రతిశాస్త్రం ప్రత్యేకమైన, స్వతంత్రమైన మార్గాన్ని అనుసరించడం ప్రారంభించింది. ప్రాచీన నాగరికతలలో తత్వవేత్తలు, మతాధిపతులు మానవ సంబంధాల మీద వ్యాఖ్యానించారు. నైతిక సూత్రాల ప్రకటనే వారి ఉద్దేశంగా

ఉంటూవస్తుంది. వ్యాఖ్యానాల మీద వారి పరిశీలనలు వ్యవస్థీకృతమైనవి కావు. వారి వ్యాఖ్యానాలు కారణ పరిణామాల సంబంధాలను చెప్పడానికి ఉద్దేశించినవి కావు. అయితే తత్వవేత్తలు విశ్వసించిందే నైతికప్రపంచాన్ని వెలుగులోకి తీసుకొని రావడానికి ఉద్దేశించినవి.

## 3.2 సమాజశాస్త్ర ఆవిర్భావం

గతచరిత్ర, మన సామాజిక చింతనకు అన్నింటికీ ఆధారాన్ని చేకూరుస్తుంది. ఇది మొత్తం మీద సమకాలీన నాగరికతకు సంబంధించిన అవగాహనను కూడా సమకూరుస్తుంది. సంస్థలు, వైఖరులు, అభిప్రాయాలు, సముదాయాలు ఇలా ఇతర సామాజిక రూపాలకు చెందిన కొన్నినిర్ధారిత అంశాలను, ప్రస్తుత పరిస్థితులను గతానికి సంబంధించిన భావనలు తెలియజేస్తాయి. సామాజిక దృగ్విషయాన్ని వర్ణించడంలో గ్రీకుల మొట్టమొదటి వారు. కాబట్టి చరిత్రకారులు తమ భావనా విశ్లేషణను గ్రీకులతో ప్రారంభిస్తారు. [illegible] శాస్త్రజ్ఞులు, మానవశాస్త్రజ్ఞులు, చరిత్రకారులు చేసిన పరిశోధనలు ప్రాచీన ప్రజలకు సంబంధించిన విజ్ఞానాన్ని పరిమితంగాను, విస్తృతంగాను చేసినాయి. వాస్తవానికి సమాజశాస్త్రజ్ఞులు, ప్రాచీన సంస్కృతులను, ప్రత్యేకించి సంక్లిష్ట రాజ్యాంగాలతోను, ఉన్నత శ్రేణి సామాజిక భావనను అపేక్షిస్తున్న వ్యవస్థలతోను సంబంధాల సముదాయంలో కొన్ని మిలియన్ల ప్రజల ప్రమేయమున్న గ్రీకు నాగరికతను విస్తృతాధ్యయనం చేయడంలో వారికి చారిత్రక విషయసామగ్రి ఎంతో సహాయపడింది. ప్రాథమిక, వ్యవస్థీకృత సమూహాలు రెండింటిలోనూ మానవ సంబంధాల వల్ల ఏర్పడిన సర్దుబాటు, నియంత్రణ, వ్యవస్థాపనలకు సంబంధించిన వివిధ సామాజిక సమస్యలను కూడా ఇది [illegible] సామాజికంగా అన్వయించు కొని, అర్థం చేసుకోవలసి ఉంటుంది. సామాజిక వాస్తవ వివేచనగా సామాజిక దృగ్విషయాన్ని గురించి ప్రత్యేకంగా సామాజిక సంబంధాలను - సాధారణీకరణం చేయడం మానవులు ప్రారంభించినప్పుడే సామాజిక భావన ఆరంభమైంది. శాస్త్రీయంగా వాటిని పరీక్షించడం జరిగింది.

19 వ శతాబ్దంలో నూతన సృజనాత్మకమైన సామాజికభావనతో సామాజిక శాస్త్రాలన్నీ ప్రత్యేకించి అధ్యయన క్షేత్రాలుగా రూపొందిన, ఆధునికీకరణ జరిగిన తరుణంలో సమాజశాస్త్రం ఆవిర్భవించింది. ఉదాహరణకు, ఫ్రాన్సు లో స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతం బాగా పాతుకొనే వరకు ఆర్థిక దృగ్విషయ అధ్యయనాన్ని ప్రత్యేక క్షేత్రంగా పరిగణించలేదు. అప్పుడు మాత్రమే ఆర్థిక వ్యవస్థ, రాజకీయం నుంచి వేరుగా ఉండాలని భావించారు. ఆర్థికవ్యవస్థను రాజకీయ ఆర్థిక వ్యవస్థలో భాగంగా కాకుండా ప్రత్యేకంగా అధ్యయనం చేయడానికి ప్రారంభించినారు.

తరువాత 'మానవశాస్త్రం' సమాజశాస్త్రం వంటి నూతన సామాజికశాస్త్రాలు సామాజిక జీవనాన్ని అధ్యయనం చేయడానికీ, అవగాహన చేసుకోవడానికీ ఒక నూతన దృక్పథాన్ని అభివృద్ధి చేయడంకంటే రాజకీయ, ఆర్థిక సంస్థలను అధ్యయనం చేయడం కోసం ప్రత్యేకంగా ఏర్పడినాయి. యూరోపియన్లు ఆదిమ మానవులపట్ల అధిక ఆసక్తిని చూపించినప్పుడు మానవశాస్త్రం అభివృద్ధి చెందింది. ఆ విధంగా ప్రపంచం మొత్తంమీద గిరిజన ప్రజల అధ్యయనంలో మానవశాస్త్రజ్ఞుడు నిపుణుడైనాడు. ఈ విధమైన ప్రత్యేకీకరణ మానవశాస్త్రజ్ఞుడిని సమాజ, మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల నుండి వేరు పరిచింది. మానవ శాస్త్రజ్ఞుడు మానవ సంస్కృతి మీద విశేషమైన కృషిచేశాడు. ఆదిమ మానవులను అధ్యయనం చేసి, వారి జీవన విధానాన్ని వివరించాడు. అందుచేత సామాజిక శాస్త్రంలో ప్రత్యేక కృషి చేయడానికి సంబంధించిన మానవ శాస్త్రజ్ఞుడే మొదటివాడు. అతడు పాశ్చాత్య, పాశ్చాత్యేతర (ఆదిమ) సంస్కృతుల తులనాత్మక అధ్యయనానికి ప్రయత్నించాడు. 19వ శతాబ్దంలోని కొన్ని చారిత్రక అభివృద్ధుల కారణంగా మానవశాస్త్రానికి విరుద్ధమైన నూతన సామాజిక శాస్త్రంగా సమాజశాస్త్రం ఆవిర్భవించింది. ఈ నూతన శాస్త్రవిషయం ఆవిర్భావానికి యూరోపులోని పారిశ్రామిక, ఫ్రెంచి విప్లవాలు నాంది. సమాజం తీవ్రమైన మార్పులకు లోనయ్యేటప్పుడు, వాటిని అవగాహన చేసుకోవడంలో గతానికి సంబంధించిన భావాలు ఏ విధంగాను ప్రయోజనకరంకావని మేధావులు భావించినప్పుడు సమాజాధ్యయనానికి ప్రత్యేకించిన దృక్పథంగా సమాజశాస్త్రం ఆవిర్భవించింది.

## 3.3 పారిశ్రామిక విప్లవ ప్రభావం

పారిశ్రామిక విప్లవం, యూరోపులోని ప్రజల సామాజిక ప్రపంచంలో అధిక విచ్ఛిత్తికి కారణమైంది. ఆ విప్లవం ఆ ప్రజల సామాజిక ప్రపంచంలో ఎన్నో మార్పులను తీసుకొని వచ్చింది. ఇది బంధుత్వాలతీరునే మార్చివేసింది. చివరికి ప్రజల సామాజిక జీవితాన్ని కూడా మార్చివేసింది. మానవసంబంధాల పాతరీతులను, దైనందిన జీవితంలోని నిత్యకార్యక్రమాలను పారిశ్రామిక విప్లవం విప్లవాత్మకంగా మార్చి, వాటికి విచ్ఛిత్తి కలిగించింది. గ్రామీణ ప్రజలు నగర కేంద్రలకు తరలిపోయి, రైతులు శ్రామికులుగా మారారు. గ్రామాలు నగరాలుగా మారిపోయాయి. ఈ పరిస్థితి భౌతిక, సామాజిక స్థాయిలు రెండింటిలోను మంచి జీవితం కోసం డిమాండును పెంచింది. అయితే సాధారణ వ్యక్తి పెరుగుదల వల్ల ప్రత్యేక వర్గాలు బాధపడి, భయపడ్డాయి. విద్యావంతులకు, ఇంకా అనేకమంది ఇతరులకు గొప్ప పారిశ్రామిక రూపాంతరీకరణం ఆశను, ఉత్సుకతను కలిగించింది. వారికి ఉజ్వలమైన ఉత్తమమైన సమాజాన్ని వాగ్దానం చేసింది. విప్లవం చివరికి యూరోపు అంతటాభావ సంక్షోభాన్ని తీసుకొని వచ్చింది. వారికి తమ జీవితాల్లోని అనూహ్యమైన మార్పును విశ్వసించడానికి, అవగాహన చేసుకోవడానికి కష్టమైంది. అంతేగాకుండా యూరోపు ప్రజలు, తమ మనుగడ స్వభావాన్ని, సమాజ స్వభావాన్ని అర్థంచేసుకోలేక పోయారు. ప్రపంచం మార్పుచెందుతుండటంమాత్రమే గాకుండా మార్పు క్రమసహితమైన సమాజానికి సంబంధించిన తాత్కాలిక విచ్ఛిత్తి కంటే నిరంతరమని గోచరించింది. సమాజం పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంచడం ఇంకెంతోకాలం శ్రేయస్కరం కాదని. "సమాజమంటే ఏంటి" "అది ఎలా మారుతుంది" "ప్రస్తుత అవసరాలను, డిమాండ్లను తీర్చడానికి దాన్ని ఎలా పునర్వ్యవస్థీకరించాలి" అనేటువంటిప్రశ్నలకు కొత్తసమాధానాలు కనుక్కోవడం అవసరమైందని వాళ్ళుతెలుసుకొన్నారు.

సామాజిక సమూహాల భావనే సమాజశాస్త్రానికి సంబంధించిన కేంద్రం. దీనికి ప్రధానంగా కుటుంబం, వర్గం, సముదాయం, అసోషియేషన్ మొదలైనటువంటి వాటితో సంబంధంఉంటుంది. ఈ సామాజిక చింతనాపరులు, ఈ సామాజిక సమూహాల అధ్యయనం పట్ల శ్రద్ధ వహిస్తారు. ఈ సమూహాల సమస్యలను సామాజిక శాస్త్రాలన్నింటిలో కంటే సమాజశాస్త్రానికి మాత్రమే ప్రాథమికమైనవిగా గుర్తిస్తారు. శతాబ్దాల తరబడి స్థిరంగా ఉన్న సమాజాలు, నూతన పరిశ్రమల వల్ల, సాంకేతిక విధానాల వల్ల, అవిశ్రాంతంగా తయారైనాయి. విప్లవం, చివరికి సామాజిక, భౌతిక వాతావరణాన్ని మార్చివేసింది. సమాజాలు తీవ్రమైన సామాజిక మార్పుకులోనైనాయి. అట్లాంటి పర్యవసనాలు, సామాజిక చింతనాపరులు తమ శ్రద్ధను సమాజానికి చెందిన సామాజిక మార్పు, సామాజిక పునర్వ్యవిష్థీకరణలవైపుకు మరలించేట్లు చేశాయి.

ఏమైనప్పటికీ, ఊహించనంత వేగంగా మార్పులు జరిగినందువల్ల, సందేహ నివృత్తి కోసం వాళ్ళు ఊహాధారాలుగా భావించిన వాటి విషయంలోనే అనుమానాలు తలఎత్తడం మొదలైంది. వాళ్ళ ఊహాతత్వం, సాంప్రదాయిక అధికారం, వారి ప్రశ్నలకు ఇంకెంతో కాలం సమాధానాలను సమకూర్చలేవని స్పష్టమయింది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి**

7. పారిశ్రామిక విప్లవం ప్రజల సామాజిక ప్రపంచంలో తెచ్చిన మార్పులేమిటి?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 3.4 ఫ్రెంచి విప్లవ ప్రభావం

18 వ శతాబ్దపు ఫ్రెంచి సమాజం, సాంప్రదాయిక అధికారం, తీవ్రమైన వర్గభేదాల లక్షణాలతో ఉండేది. బోధాత్మక కాలంవల్ల ఏర్పడిన పరిస్థితులే విప్లవానికి ముఖ్యకారణాలు. ఈ ప్రబోధాత్మక యుగం ఫ్రాన్సులోని సాంప్రదాయిక సమాజవిచ్ఛిత్తికి నూతన జీవితవిధానాలు ఏర్పడటానికి దారితీసింది. సామాన్య కుటుంబాలనుంచివచ్చిన కొన్ని మిలియన్ల యూరోపియన్లు మార్పును ఆహ్వానించారు. విప్లవ ప్రభావంవల్ల ప్రత్యేక సామాజిక వ్యవస్థగా చర్చి రద్దయింది. ఫాదరీలను పౌరులు అధికారుల్లాగా ఎన్నుకొన్నారు. చర్చికి సంబంధించిన మఠాలు, పాఠశాలలు, వృత్తిసంఘాలు ప్రాముఖ్యాన్ని కోల్పోయాయి. ఇంకా మతపరమైన ఇతర సామాజిక విషయాలెన్నో రద్దయినాయి. విద్యకుమునుపెన్నడూ లేనంతటి ప్రాముఖ్యాన్నిచ్చి రాజ్యానికి చెందిన విధిగా ప్రకటించారు. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు సమన్వయంచెంది ప్రభుత్వపరమైన ఏకస్వామ్యంగా తయారైనాయి. విద్యను ప్రజల ప్రధానావసరంగా పరిగణించడం జరిగింది. చక్కని విద్యను అందించే హామీ ఇవ్వడం జరిగింది. ఆస్తి వ్యక్తికి సంబంధించిందేగానీ కుటుంబానికి చెందిందికాదని ప్రకటించడంవల్ల ఆస్తివిషయంలో మార్పులు వచ్చాయి. తన పిల్లలమధ్య ఆస్తిని సమానంగా పంచడానికి తండ్రికి హక్కు సంక్రమించింది.

విప్లవం కారణంగా కుటుంబంకూడా ఎన్నో మార్పులకు గురైంది . పాత బంధుత్వ బంధాలు భగ్నమైనాయి. వాటి స్థానాలలో కుటుంబంలోపలె స్వేచ్ఛ, సమానతల భావాలు చోటుచేసుకొన్నాయి. వాస్తవానికి విప్లవం ధారుఢ్యాన్ని తీవ్రంగా బలహీనపరిచింది. రాజ్యానికి సంబంధించిన వాస్తవ యూనిట్‌గా వ్యక్తి తయారైనాడు. రాజ్యం, వ్యక్తి ఇద్దరూ పరస్పరం చేసుకొనే ఉన్నత సత్యాలుగా నిర్వహింపబడతారు. అయితే మత, వృత్తిసంఘ కుటుంబపరమైన సాంప్రదాయక బంధాలను బలహీనపరచడం జరిగింది.

అయితే విప్లవ ప్రభావం ఆశించినంత పురోగామిగాలేదు. ప్రత్యామ్నాయంగా సమాజ అవ్యవస్థకు, చర్చి అధికార పతనానికి, వ్యక్తి స్వేచ్ఛకు, ప్రాముఖ్యమిస్తున్న సన్నిహితంగా అల్లుకొన్న సముదాయం మొదలైన వాటికి దారితీసింది. సామాజిక జీవితానికి సంబంధించిన అల్లిక మొత్తం చెదిరిపోయింది. కొత్త జీవన పరిస్థితులకు తిరిగి సర్దుబాటు కావలసి వచ్చింది. దైన్యం, బాధలు విస్తృతంగా వ్యాపించాయి. ఇట్లాంటి పరిస్థితులు, సామాజిక, ఆర్థికపునర్నిర్మాణాలకోసం అసంఖ్యాకమైన ప్రతిపాదనల రూపకల్పనకు దారితీశాయి. పారిశ్రామిక విప్లవం ఫలితంగా, సాంఘిక సంస్కరణ పథకాలు, వాటిని, నడిపించడానికి ఒక సామాజిక శాస్త్రంకోసం ప్రతిపాదనలు ఏర్పడినాయి.

ఈ విధమైన చారిత్రక సందర్భంలో, విప్లవాత్మక మార్పుల ఫలితంగా తలఎత్తిన సామాజిక పరిస్థితులను పరిశీలించడానికి ఒక శాస్త్ర విషయంగా సమాజశాస్త్రం ఆవిర్భవించింది. సమాజంలోని క్రమరహితాలకు, ఉద్రేకాలకు, వైరుధ్యాలకు బౌద్ధిక ప్రతిస్పందనగా 19 వ శతాబ్దంలో సమాజశాస్త్రం ఒక ప్రత్యేకమైన నూతన శాస్త్ర విషయంగా ఉత్పన్నమైంది. ఈ విధమైన ప్రత్యేక పరిస్థితి అత్యంత శ్రద్ధను, పరిశీలనను ఆపేక్షించింది.

సాంప్రదాయిక, సామాజిక సమూహం మీద ఏర్పడిన విప్లవ ప్రభావం ఫ్రాన్సులో సమాజ శాస్త్రాభివృద్ధికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించింది. సమష్టి జీవనానికి సంబంధించిన భావనతోనూ అవ్యవస్థ సమస్యతోనూ సమాజశాస్త్రానికి సంబంధం ఉంటుంది. ఈ విధమైన క్రమరాహిత్యం కుటుంబం, వృత్తి సంఘం, చర్చి మొదలైనటువంటి వాటి భగ్నత వల్ల ఏర్పడింది. వాస్తవానికి విప్లవం సమూహాల ఐక్యతను బలహీనపరిచింది. అట్లాంటి వాదనలను ఎందరో రచయితలు వెల్లడించారు.

మానవులు సామాజిక ప్రపంచంలో జీవిస్తారు. ఈ ప్రపంచం నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది. నిర్దిష్టమైన నియమ, నిబంధనల సముదాయానికి లోబడి మానవులు సుఖంగా జీవిస్తున్నంత కాలం, శంకోరకమైన జీవితం కంటే తక్కువ సమస్యాత్మకంగా ఉంటుంది. అయితే పారిశ్రామికీకరణ, నగరీకరణ, అంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని, విజ్ఞాన శాస్త్రాలనూ ప్రవేశపెట్టడంవల్ల ఏర్పడిన పాశ్చాత్య

BRAGU

సమాజ చారిత్రక రూపాంతరీకరణం ప్రజలకొక సమస్యను కల్పించింది. చర్చి, కుటుంబం, ఆస్తి విషయాల్లో సాంప్రదాయిక జీవన విధానాన్ని సవాలు చేసింది. చర్చి ప్రత్యేక సామాజిక వ్యవస్థగా రూపొందినట్లయితే దాని సామాజిక అధికారం రాజ్యానికి సంబంధించిన సాధారణ వ్యవహారంలోకి విలీనమవుతుంది. ఇంతకు పూర్వం పితృ అధికారం చట్టంగా ఉండేది. ఈ మార్పువల్ల కుటుంబం గాకుండా వ్యక్తి ఆస్తికి సొంతదారుడయ్యాడు.

ఈ పరిస్థితిని అర్థం చేసుకోవడానికి, ఈ ప్రశ్నలకు సమాధానాలు సమకూర్చగల విజ్ఞాన విభాగం అవసరమైంది. మానవ అనుభవాలకు సంబంధించిన సామాజిక, భౌతిక విషయాలు రెండింటిని పరిశీలిస్తున్న అనుభవిక ప్రపంచంలోకి విచారణ పద్ధతి లక్షణం ఉన్న సామాజిక శాస్త్రమే ఆ విజ్ఞాన విభాగం.

ఆ విధంగా, పారిశ్రామికీకరణ ప్రభావంవల్ల యూరోపియన్ల పరిచిత సామాజిక జీవనం మారిపోయింది. పరిచితమైన గ్రామీణ, బంధుత్వ సామాజిక రూపాలపతనం ప్రారంభంతో సమాజం సంక్షోభాన్ని ఎదుర్కొంది. ' కోమ్టే ' ఈ సమస్య రాజకీయం కాదు, ఆర్థికమైంది కాదు, సామాజికం అని సూచించాడు. సామాజికం అంటే సమూహాల్లో మానవులను ఒకటిగా చేర్చే సామాజిక బంధాల విచ్ఛిత్తి ఫలితమే సంక్షోభమని అర్థం. ఈ విధమైన ప్రాథమిక బంధాలు సాధారణ సామాజిక జీవితంలో మానవులను ఒకటిగా చేస్తాయి. ఫ్రాన్సులో చర్చి, కుటుంబం, సముదాయాలనుంచి వ్యక్తిని వేరుపరిచిన ఫలితంగా అక్కడ మౌలిక క్రమరాహిత్యాలు తలఎత్తాయి. సమాజాన్ని పునర్నిర్మించే ఉద్దేశంతో కుటుంబం, చర్చి వంటి సమూహాల మీద 'కోమ్టే' తన దృష్టిని కేంద్రీకరించాడు. "చిన్న సామాజిక సమూహాలకు సంబంధించిన మొత్తం సముదాయంతోపాటు నైతిక పరిమితి, సంప్రదాయాల వంటి ప్రాథమిక సూత్రాల" పట్ల ఆయన శ్రద్ధ కనపరిచాడు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి**

8. ఫ్రెంచి విప్లవం తెచ్చిన మార్పులేమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 3.5 సమాజశాస్త్రానికి మౌలికంగా కృషి చేసిన సమాజశాస్త్రజ్ఞులు

సమాజశాస్త్రానికి మౌలికంగా కృషి చేసిన ఐదుగురు సమాజశాస్త్రజ్ఞులను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**అగస్ట్ కోమ్టే** ( Auguste Comte 1798 - 1857)

అగస్ట్ కోమ్టే (Auguste Comte) ఫ్రెంచి విప్లవం తరువాత జీవించాడు. ప్రకృతి శాస్త్రపద్ధతి క్రమాన్ని ఉపయోగిస్తూ మానవ సమాజాన్ని అధ్యయనం చేయడాన్ని ప్రతిపాదించిన ప్రథమ వ్యక్తి కోమ్టే . 'సమాజశాస్త్రానికి తండ్రిగా' ఈయనను పరిగణిస్తారు. ఈయన 'పాజిటివ్ ఫిలాసఫీ' మీద రాసిన ఆరు సంపుటాల గ్రంథం ఉత్తమమైందిగా ప్రసిద్ధి పొందింది. కోమ్టే సమాజ శాస్త్రీయ అధ్యయనానికి సమగ్రమైన దృక్పథాన్ని(approach) మొట్టమొదటగా అభివృద్ధి చేశాడు. ప్రకృతి శాస్త్రాలు అభివృద్ధి చేసిన పరిశోధన సాధనాలను సమాజశాస్త్రజ్ఞులు వాడుకోవచ్చునని ఈయన సూచించాడు. ఈయనకు జీవశాస్త్రంలో మంచి ప్రావీణ్యం ఉంది. ఈయన, మత పరమైన, అధిభౌతికమైన సతారాత్మక లేదా అనుభవికమైన మొదలైనటువంటి భిన్న అభివృద్ధి దశలలో ప్రకృతి శాస్త్రాలు ఎట్లా పరిణమించాయో పరిశీలించాడు. ఈయన ప్రకారం మానవ చరిత్రసైన్యం దశనుంచి శాసనాత్మక రూపానికి మారింది. ఆ దశనుంచి పారిశ్రామిక దశకు మారిపోయింది. చివరి దశను చేరినప్పుడు 'వాస్తవ శాస్త్రం సాధ్య'మని అతడు భావించాడు. సాధారణ( Casual) సంబంధాలను కనుక్కోవడానికి

BRAOU

... తాత్వికమైన ... ఉంటుంది. "భౌతిక దృగ్విషయం మాదిరిగా సకారాత్మక పద్ధతి (positive method) వినియోగించటం ద్వారా సామాజిక దృగ్విషయాన్ని వస్తుపరంగా అధ్యయనం చేయవచ్చు"నని కోమ్టే చెప్పాడు.

అతడి 'పాజిటివ్ ఫిలాసఫీ' అతని కాలంలోని సామాజిక, శాస్త్రీయ కార్యసాధనాల వ్యవస్థాపనను సూచిస్తుంది. 'కోమ్టే' ప్రకారం భౌతిక శాస్త్రాలలో నియుక్తమైన పద్ధతులవంటి పద్ధతులను వాడుతూ సమాజ, మానవుని చర్యల అధ్యయనంగా సమాజ శాస్త్రాన్ని దర్శించాలి. సమాజశాస్త్రం పాజిటివ్ పద్ధతిని అంటే సమాజస్వభావానికి, మానవ సంబంధాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అభివృద్ధి చేయటంలో పరిశీలన, తులనాత్మక (చారిత్రక తులనాత్మక) ప్రయోగాత్మక పద్ధతిని ఉపయోగించాలని ఆయన భావించాడు. ఇంకోవిధంగా చెప్పాలంటే, మొత్తంమీద సమాజాధ్యయనానికి ఒక నూతన ఆత్మాభివృద్ధికి ఆయనే మూలకారకుడు.

ఆయన సమాజశాస్త్ర విషయాన్ని సామాజిక నిశ్చలత, సామాజిక చలనం అనే రెండు భాగాలుగా విభజించినాడు. సామాజిక నిశ్చలత, క్రమపద్ధతి, స్థిరత్వ సమస్యను సూచిస్తుంది. ఇది సమాజాలు ఎలా? ఎందుకు? నిర్వహింపబడుతున్నాయి, నిలిచి ఉన్నాయనే పరిశీలనకు సంబంధించింది. సామాజిక చలనం సామాజిక మార్పును సూచిస్తుంది. అంటే సమాజాలు ఎలా మారుతాయి? మార్పుస్వభావాన్ని, మార్గాన్ని ఏది నిర్ధారిస్తుందనే సమస్యను ఈ విభాగం సూచిస్తుంది. అప్పటినుండి సమాజ శాస్త్రజ్ఞులు ఈ సమస్యలను అధ్యయనం చేయడానికి ప్రయత్నించారు.

## హెర్బర్ట్ స్పెన్సర్ ( Herbert Spencer 1820 - 1903)

ఈయన బ్రిటిష్ రచయిత. ఈయన సమాజశాస్త్రం ప్రాథమిక దశలో విశేష కృషి చేశాడు. ఈయన, ఆధునిక కాలంలోని గొప్ప ప్రజ్ఞావంతులైన మేధావుల్లో ఒకరు. సమాజ శాస్త్రంలోని సామాజిక నియంత్రణ, రాజకీయాలు, మతం, కుటుంబం, స్థిరీకరణం, సమూహాలు, సముదాయాలు, విజ్ఞాన సమాజశాస్త్రం మొదలైనటువంటి వివిధ విషయాలను స్పష్టంగా, వ్యవస్థీకృతంగా వివరించాడు. ఈయన ప్రత్యేక భాగాలతో ఉన్న, ప్రత్యేక విధులను నిర్వహిస్తున్న జీవిగా సమాజాన్ని చూస్తాడు.

డార్విన్ 'క్రమపరిణామ సిద్ధాంతం' వల్ల స్పెన్సర్ అధికంగా ప్రభావితుడైనాడు. 'కోమ్టే' కి వ్యతిరేకంగా 'స్పెన్సర్' సమాజదృక్పథం జైవిక పద్ధతిమీద ఆధారపడి ఉంది. జీవులలో జైవిక క్రమపరిణామం ఏర్పడే తీరులోనే సామాజిక మార్పు ఏర్పడుతుందని ఆయన వాదం. డార్విన్ ప్రతిపాదించిన 'స్వాభావిక ఎన్నిక' 'శక్తిమంతుడే జీవించడానికి అర్హుడు.' అనే భావాలను స్పెన్సర్ నొక్కిచెప్పాడు. ఆ భావాలను స్పెన్సర్ తన సామాజిక క్రమ పరిణామానానికి అన్వయించాడు. మానవ సమాజం సాధారణ దశనుంచి సంశ్లిష్టదశకు అభివృద్ధి చెందిందని ఆయన అభిప్రాయపడ్డాడు. ఈ విధమైన అభివృద్ధి లేదా క్రమపరిణామం నెమ్మదిగా ఉంటుందని క్రమానుసారమనీ ఆయన అభిప్రాయం. మానవ సమాజం ఆటవిక దశనుంచి 'నాగరిక దశ' కు పయనించింది. ఆదిమ సమాజంలోని మానవుడు ఆటవికుడు, అనాగరికుడు, సహచరులతో ఎప్పుడూ ఘర్షణపడేవాడు. అభివృద్ధి చెందిన మానవుడు శాంత స్వభావిఅయ్యాడు. సైనిక వాదాన్ని పారిశ్రామికవాదం తొలగించింది. స్వాభావికమైన మార్పు అభివృద్ధిలో ఫలితాన్ని సాధించి చివరికి సమాజంలో సంపూర్ణతను తెస్తుందనీ ఆయన భావించాడు.

## లెస్టర్ ఎఫ్. వార్డ్ ( Lester F. Ward 1841 - 1913)

ఈయన చాలా ఆకర్షణీయమైన సమాజశాస్త్ర వ్యవస్థను సృష్టించాడు. అమెరికాకు చెందిన సమాజ శాస్త్రజ్ఞులలో ఈయన అత్యంత ప్రాచీనుడు. వార్డ్ చెప్పినట్లుగా ఏ సమాజశాస్త్రజ్ఞుడు, శాస్త్రీయ విజ్ఞానభాగంతో సమాజశాస్త్ర విషయాన్ని చర్చించలేదు. సమాజశాస్త్ర విషయాన్ని మానవ కార్యసాధనగా పరిగణించాలని ఆయన అభిప్రాయపడ్డాడు. "మానవులేమిటి అనేదికాదు వాళ్ళు చేసేదేమిటి" అనేది ముఖ్యమని ఆయన అభిప్రాయం. సమాజశాస్త్రం, సమాజ నిర్వహణను పరిశీలిస్తుంది. కాని దాని స్వరూపాన్ని కాదు. ఇంతకుపూర్వపుశాస్త్రజ్ఞులందరికీ సామాజిక స్వరూప విశ్లేషణతో సంబంధం ఉన్నది. వార్డ్, సమాజశాస్త్రాన్ని శుద్ధ, అనువర్తిత సమాజ శాస్త్రాలనే రెండు విభాగాలుగా



BRAOU

విభజించాడు. శుద్ధ సమాజశాస్త్రం సిద్ధాంతపరమైంది. ఇది శాస్త్ర సూత్రాలను వివరించడానికి ప్రయత్నిస్తుంది. అనువర్తిత సమాజశాస్త్రం అట్లాగాకుండా ప్రయోగాత్మకమైంది. సామాజిక జీవనాభివృద్ధికి శుద్ధ సమాజశాస్త్రాన్ని ఎంతవరకు అనువర్తించ వచ్చుననే విషయాన్ని వివరిస్తుంది.

సామాజిక నిశ్చలత, సామాజిక చలనాల మధ్య తేడాలను కూడా వార్డ్ చూపాడు. సామాజిక నిశ్చలత సామాజిక క్రమాన్ని, వ్యవస్థాపనను పరిశీలిస్తుంది. అది సామాజిక స్వరూపాలను నిర్మిస్తుంది. సామాజిక చలనం, సామాజికాభివృద్ధిని లేదా సమాజ స్వరూపం లోని మార్పులను పరిశీలిస్తుంది.

### కార్ల్‌మార్క్స్ ( Karl Marx 1818 - 1883)

మార్క్స్, సమాజ శాస్త్రజ్ఞుడు కాకపోయినప్పటికీ ఆయన భావన సమాజశాస్త్రం మీద గొప్ప ప్రభావాన్ని కలిగించింది. ఆయన భావన సమాజశాస్త్రాభివృద్ధికి ఎంతో మేలు చేకూర్చింది. ఆయన ప్రజ్ఞావంతంగా, తత్వశాస్త్రం, అర్థశాస్త్రం, రాజనీతిశాస్త్రం, చరిత్ర వంటి విషయాల్లో రచనలు చేశాడు. ఆయన కృషి ఫలితాల్లో ' కమ్యూనిస్ట్ మానిఫెస్టో' ' దాస్ కాపిటల్" పావర్టీఆఫ్ ఫిలాసఫీ' మొదలైనవి ప్రధానమైనవి. ఆయన కృషి సామాజిక పరిశోధనకెంతో ప్రధానమైంది. అందువల్లనే లోతైన సామాజికాధ్యయనం చేసిన సామాజిక చింతనాపరులలో మార్క్స్ కూడా ఒకరు.

సమాజం ఎలా సంఘటితమవుతుంది? ఎలా మార్పుకు లోనవుతుంది? అనే విషయాలను గురించి మార్క్స్ పరిశీలించాడు. ఆర్థిక నిర్ధారణతా వాదాన్ని ఆయన బాగా విశ్వసించాడు. దాని ప్రకారం అంటే సమాజ ఆర్థికవ్యవస్థ, వర్గస్వరూపాన్ని సంస్థలను, సాంస్కృతిక విలువలను, విశ్వాసాలను నిర్ధారిస్తుంది. అన్ని వస్తువుల ఉత్పత్తి విధానం, వస్తువులను ఉత్పత్తిచేసే వ్యక్తులు, ఉత్పత్తి సొంతదారుల మధ్య సంబంధాల వల్ల సామాజిక ఏర్పాట్లు నిర్ధారితమవుతాయని ఆయన వాదించాడు.

సామాజిక వర్గాన్ని గురించిన మార్క్స్ ఉద్దేశాలు, స్తరీకరణ సమాజశాస్త్రానికి ప్రధానమైన కృషి ఫలితాలు. సంపదకు సంబంధించిన అసమాన పంపిణీ, వర్గనిర్ధారణలు సమాజఅంతర్నిహిత గుణాలుగా ఆయన గమనించాడు. ఆ గుణాలే సమాజంలో వైరుధ్యానికి(conflict) మూలం (sources). ఈ వైరుధ్యాల ఫలితమే విప్లవాత్మకమైన సామాజిక మార్పు. సామాజిక వైరుధ్య ఫలితమైన విప్లవం అనివార్యమని మార్క్స్ భావించాడు. ఆ విధంగా సమాజం లోపలే సృష్టింపబడిన అట్లాంటి పరిస్థితులనుంచి ఉద్భవించే నూతన సామాజిక స్వరూపాలను మనం చూడవచ్చు.

### ఎమైల్ డర్క్‌హైమ్ ( Emile Durkheim 1855 1919)

ఈయన, సమాజశాస్త్రాన్ని ఎక్కువగా ప్రభావితం చేసిన ఫ్రెంచి సమాజశాస్త్రజ్ఞుడు. డర్క్‌హైమ్ తన సమాజాధ్యయనంలో సమాజాలను మొత్తం యూనిట్లుగా అధ్యయనం చేయాలని నొక్కిచెప్పాడు. రాజకీయ, మత, కుటుంబ వ్యవస్థల వంటి సమాజభాగాల కంటే సమాజం ఎక్కువైందిగా ఆయన భావించాడు. సామాజిక అధ్యయనానికి వ్యక్తి కంటే సమూహం లేదా సమాజం ఆయనకు ప్రధానధ్యేయం. వ్యక్తి చర్య, అనుభూతి, ఆలోచన మొదలైనవి సమూహ ప్రతిక్షణలు, శాసనాలు, ఆచారాలకు ప్రతిరూపాలు.

ఆత్మహత్య రేట్లు ఒక సమూహం నుంచి మరొక సమూహానికి స్థిరంగా మారుతూ ఉంటాయని ఆయన చూపించాడు. ఆత్మహత్య చర్య, సామాజిక విధానాలకులోబడి ఉంటుందనీ ఏ ఒక్కరికి సంబంధించిన వైయక్తిక చర్య కాదనీ ఆయన నిరూపించాడు. ఆయన ముఖ్యంగా ఆనుభవిక దత్తాంశాన్ని స్వీకరించి, సమాజానికి సంబంధించిన శాస్త్రీయ, సామాజిక అధ్యయనానికి ఎంతో కృషి చేశాడు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి**

9. సమాజశాస్త్రానికి మౌలికంగా కృషి చేసిన సమాజ శాస్త్రజ్ఞులెవరు?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

BRAOU

## 3.6 20వ శతాబ్దంలో సమాజశాస్త్రాభివృద్ధి

సమాజశాస్త్రం, ప్రధానంగా అవ్యవస్థీకృతమైన సమాజ తక్షణావసరాలకు ప్రతిస్పందనంగా 19 వ శతాబ్దంలో ఆవిర్భవించినప్పటికీ అది 20 వ శతాబ్దంలో మాత్రమే అభివృద్ధి చెందింది. ఈ శతాబ్దంలోనే అది ప్రత్యేక సామాజిక శాస్త్ర విషయంగా వ్యవస్థాపితమైంది. ఈ శాస్త్రం, ఇతర శాస్త్రాలకు సాధారణమైన కొన్ని విధానాలను ఉపయోగించడంతో పాటు దత్తాంశ సేకరణ, విశ్లేషణలకు సంబంధించిన తన సొంత సాధనాలను, విధానాలను రూపొందించుకోవడం ద్వారా క్రమంగా అభివృద్ధి చెందింది. సమాజశాస్త్రం నూతన శాస్త్రమైనప్పటికి ఇటీవలి కాలాల్లో పలువురి దృష్టిని ఎక్కువగా ఆకర్షించింది. ప్రస్తుత ఆసక్తుల మేరకు సమాజశాస్త్రాన్ని "సమాజం దాని స్వరూపం, విధులు, విధానాలకు సంబంధించిన శాస్త్రీయ అధ్యయనంగా నిర్వచించవచ్చు". శాస్త్ర విషయానికి సంబంధించిన ఈ సమగ్రదృష్టితో, సామాజిక విషయానికి సంబంధించిన సాధారణ విషయాలను గుర్తించవచ్చు. సామాజిక విచారణకు సంబంధించి కొన్ని విశిష్ట క్షేత్రాలను గురించి సంక్షిప్తంగా చర్చించవచ్చు. సమాజశాస్త్రంలోని కొన్ని ప్రత్యేక విషయాలను పట్టికగా పేర్కొని, వాటిల్లో కొన్నింటిని చర్చిద్దాం. అవి రాజకీయ సమాజశాస్త్రం, గ్రామీణ సమాజ శాస్త్రం, నగర సమాజశాస్త్రం, సామాజిక గతిశీలత, పారిశ్రామిక సమాజశాస్త్రం,నేరశాస్త్రం విద్యకు సంబంధించిన సమాజశాస్త్రం, మత, సామాజిక జనాభా సమాజశాస్త్రం, కుటుంబ సమాజశాస్త్రం, సామాజిక ఉద్యమాలు కమ్యూనికేషన్‌లు, భారతీయ సామాజిక వ్యవస్థ ప్రణాళికా-అభివృద్ధి మొదలైనవి.

## 3.7 సమాజశాస్త్రంలోని ప్రత్యేక క్షేత్రాలు

### 3.7.1 సామాజిక గతిశీలత

20వ శతాబ్దంలో పాశ్చాత్య సమాజాల లక్షణం విపరీతమైన పరిశ్రమల పెరుగుదలగా కన్పిస్తుంది. ఈ విధమైన అభివృద్ధులతోపాటు పరిశ్రమలోనూ ప్రభుత్వంలోనూ ఉద్యోగి బృందం బాగా అభివృద్ధి చెందింది. సాధారణ వ్యవస్థాపనల్లో అసంఖ్యాకమైన ప్రజలు నియుక్తులైనారు. గ్రామీణ ప్రాంతాలనుంచి నగర ప్రాంతాలకు ప్రజలు వలస పోతున్నారు. ఈ విధమైన వృత్తుల్లోమార్పు తరతరానికి మారుతూ ఉండటాన్ని బట్టి చూస్తే పారిశ్రామిక సమాజం స్తబ్దంగా లేక బంధితంగా(closed) ఉండదని చెప్పవచ్చు. అంటే సమాజ వ్యవస్థలో మార్పులు ఏమీ ఉండవని చెప్పడానికి వీల్లేదు.

సామాజిక గతిశీలతను "సామాజికస్తరం లేదా సామాజిక ప్రతిష్ఠదృష్టితో వేరుపరిచిన సామాజికస్తరక్రమశ్రేణిలోని వ్యక్తి లేదా పరిచిత ఉద్యమానికి సంబంధించిన కారణాలు, పర్యవసానాల పరిశోధనగా" నిర్వచించవచ్చు.

సామాజిక గతిశీలత ముఖ్యమైన వివిధ విషయాలను అధ్యయనం చేస్తుంది.

1. 'తరాలమధ్య గతిశీలత' అంటే పరిశోధన సమయంలో తండ్రీకొడుకుల సామాజిక స్థితి మధ్య సంబంధాల అధ్యయనం.

2. 'తరాంతర గతిశీలత' అంటే ఒక వ్యక్తికి సంబంధించిన ప్రారంభ వ్యాసంగం, ఆ వ్యక్తి చేరుకొన్న గమ్యం వీటిమధ్య ఉన్న సంబంధాన్ని అధ్యయనం చేయడం.

"సామాజిక గతిశీలత పర్యవసానాలు" అనే విషయం సామాజికంగా చలనమైనప్పుడు వ్యక్తులకూ, వారి కుటుంబాలకూ ఏమి జరుగుతుందనే పరిశోధనతో ప్రమేయమై ఉంటుంది. సామాజిక గతిశీలతలోని ఎక్కువ భాగం అధ్యయనాలు, సామాజిక హోదా లేదా సామాజిక ప్రతిష్ఠవంటి అంశాలతో సన్నిహిత సంబంధం ఉన్న ఒకరకమైన వృత్తిపరమైన సూచిక (Index) ఆధారపడి ఉంటాయి.

BRAOU

### 3.7.2 విద్యకు సంబంధించిన సమాజశాస్త్రం

మానవ సమాజాలన్నిటిలోనూ విద్య ప్రాథమిక కార్యకలాపం. సమాజం మనుగడ యువతకిచ్చిన శిక్షణపైనవే ఆధారపడి ఉంటుంది. వారికి సమూహానికి సంబంధించిన మార్గాల్లో శిక్షణ ఇవ్వడంవల్ల, వారు సమాజ నిర్వాహక సభ్యులుగా తయారవుతారు. అంటే ఇది యువతకు "సాంస్కృతిక వారసత్వాన్ని" సంక్రమింపజేయడం. సమూహానికి చెందిన మార్గాల ప్రకారం, యువత నిర్వాహక ప్రామాణీకరణమవుతుంది. యువత అవసరాలు తీరే సాధనం ఇదే (వ్యవస్థీకృతమైన). సమాజ శాస్త్రజ్ఞుడి పరిధిలోకే వాళ్లు వస్తారు. ఏమైనప్పటికీ, సమాజ శాస్త్రజ్ఞుడికి ముఖ్యంగా బోధనాపద్ధతులు, లక్ష్యాలతో సంబంధం ఉంటుంది. అతడు విద్యా సంస్థల స్వభావాన్ని, విధులను విశ్లేషించడానికి ప్రయత్నిస్తాడు. అంతేగాక, సమాజానికి సంబంధించిన ఇతర కార్యకలాపాలతో వాటి సంబంధాన్ని అధ్యయనం చేస్తాడు.

సమూహానికి సంబంధించిన సామాజిక వారసత్వం ఒకతరం నుంచి మరొక తరానికి సంక్రమిస్తున్న ప్రక్రియే విద్య. ఇది శిశువును సామాజికీకరణంగా తయారుచేసే ప్రక్రియ. అంటే, శిశువు తాను జన్మించిన సమూహానికి చెందిన సమూహ ప్రవర్తన నియమావళిని నేర్చుకొంటుంది. "సంప్రదాయ సమాజాలను" ఆధునిక సమాజాలుగా మార్చే సాధనంగా విద్య ఉపయోగపడుతుంది. ఈ విషయంలో విద్య క్రమానుసార విద్యావ్యవస్థలో చోటు చేసుకొనే సామాజికీకరణాన్ని సూచిస్తుంది.

సమాజశాస్త్రజ్ఞులు, విద్యా సంస్థల సామాజిక ప్రాముఖ్యాన్ని గుర్తిస్తూనే వాటి సామాజిక విశ్లేషణలో శ్రద్ధ కనబరుస్తారు. ఇటీవల సంవత్సరాలలో కొంత మంది సమాజ శాస్త్రజ్ఞులకు విద్య ఒక ప్రధానమైన అభిరుచిగా మారింది. తత్ఫలితంగా ప్రస్తుతం విద్యకు సంబంధించిన సమాజశాస్త్రం, సమాజశాస్త్రానికి సంబంధించిన శాఖగా తయారైంది.

### 3.7.3 నగర సమాజశాస్త్రం

ఆధునిక ప్రపంచంలో అధిక ప్రాముఖ్యమైన ధోరణులలో నగరీకరణ ఒకటి. సమాజ జనాభా అధికాంశంగా గల గొప్ప నగరాల అభివృద్ధి ఇటీవల జరిగింది. ఇది ప్రపంచం మొత్తం మీద కన్పిస్తున్న దృగ్విషయం. నగరీకరణ పెద్ద ఎత్తున గడిచిన నూరుసంవత్సరాల కాలంలోనే కన్పిస్తోంది. 1850లో లండన్ నగరంలో ఒక మిలియన్ నివాసులు మాత్రమే ఉండేవారు. ఈనాడు ప్రపంచంలోని అన్ని పారిశ్రామిక సమాజాలు నగరీకరణ పొందినవే.

నగరాలు ఎట్లా అభివృద్ధి అయినాయని సమాజశాస్త్రజ్ఞులు పరిశోధించినారు. అమెరికాలోని నగరాభివృద్ధి తీరులలో కొన్ని మార్పులను పేర్కొన్నారు. నగరీకరణ విధానం, మానవ సముదాయాల స్వభావంలోనూ, సామాజిక జీవితానికి సంబంధించిన సాంప్రదాయిక రీతులలోను విప్లవాత్మక మార్పులు తెచ్చింది. నగర జీవితాని సంబంధించిన నిర్దిష్ట స్వభావాన్ని గుర్తించి దానికి సాంప్రదాయిక సముదాయాల జీవితంతో ఉన్న తారతమ్యాన్ని పరిశీలించడమే సమాజశాస్త్రజ్ఞుడి ధ్యేయం.

నగరాలలో నివసించే ప్రజలమీద నగర జీవిత ప్రభావం అధికంగా ఉంటున్నందువల్ల నగరాల అధ్యయనం ముఖ్యమైంది. నగరీకరణవల్ల, నగరాల్లో నివసించే జనాభాలో ప్రధాన భాగం మాత్రమే కాకుండా, మొత్తంసమాజంలో నగరసంస్కృతి, విలువలు కూడా ప్రాబల్యం గలవిగా తయారయినాయి.

### 3.7.4 రాజకీయ సమాజ శాస్త్రం

సామాజిక జీవనంలో రాజకీయాలు సహజ లక్షణం. రాజకీయాలు " ఎవడు, ఏమి, ఎప్పుడు, ఎలా పొందుతాడు" అనేవిషయాన్ని నిర్ణయించే ప్రక్రియ. రాజకీయ సంస్థల గుణం ప్రవర్తన ఒక సమాజం నుంచి మరొక సమాజానికి అధికంగా మారుతూ ఉంటుంది. కాని రాజకీయ ప్రక్రియ సార్వత్రికమైంది.

ఆధునిక రాజకీయ సమాజశాస్త్రానికి మాక్స్‌వెబర్ పునాదులు వేశాడు. అతడు అధికారాన్ని "ఒకవ్యక్తి లేదా కొంతమంది వ్యక్తులు ఒక సామూహిక చర్యలో, ఆ చర్యలో పాల్గొంటున్న ఇతరుల

BRAOU

ప్రతిఘటనకు వ్యతిరేకంగా అయినా తమ సొంత ఇష్టాన్ని చేసుకోవడానికి వారికి ఉన్న ఆవకాశం"గా నిర్వచించాడు. ఇతరులతో ప్రమేయం పెట్టుకోకుండా ఏ ఒక్క వ్యక్తి లేదా సమూహం అధికారాన్ని కాపాడుకోలేరని ఆయన అభిప్రాయపడ్డాడు. అందువల్ల అధికారం సామాజిక సంబంధాలకు చెందిన విషయం. రాజ్యం ఒక సంస్థ. దానికి నిర్ణీత ప్రాంతంలోపల న్యాయబద్ధంగా హింసను ప్రయోగించడానికి సంపూర్ణాధికారం ఉంటుందని ఆయన ప్రతిపాదించాడు. తన రాజకీయ విధానాలను అమలుపరచడానికీ, అవసరమైనప్పుడు బలాన్ని ఉపయోగించే హక్కు రాజ్యానికి మాత్రమే ఉంటుంది. ఉదాహరణకు, నేరస్థులను జైలుకు పంపించడానికిగానీ, మరణశిక్ష విధించడానికిగానీ రాజ్యానికి హక్కు ఉంటుంది.

ఓటు వేసే ప్రవర్తనను ప్రభావితం చేస్తున్న అంశాలను, రాజకీయ పక్షాల స్వరూపాన్ని, నగరాల స్వరూపాన్ని సమాజశాస్త్రజ్ఞులు అధ్యయనం చేశారు. సమాజ శాస్త్రజ్ఞులు, రాజకీయ వ్యవస్థలో కుటుంబం, తల్లిదండ్రుల పాత్రనుగురించి అధ్యయనం చేస్తారు. రాజకీయ ఉద్దేశాలు, ధోరణులు కుటుంబంలోనే ఏర్పాటౌతాయని పలువురు రచయితలు అభిప్రాయపడ్డారు. రాజకీయ ధోరణులు, పూర్వ బాల్యంలో అనుభవాలకు సంబంధించి ఉంటాయని కొంతమంది రచయితలు కనుక్కొన్నారు. రాజకీయధోరణులు కుటుంబంలో లోతుగా పాతుకొని ఉంటాయని వారు సూచించారు. ఉదాహరణకు, తల్లిదండ్రులు తమ పిల్లలకు కమ్యూనిజాన్ని సమర్థించమని బోధించవచ్చు.

సమాజశాస్త్రజ్ఞులు, రాజకీయ సామాజికీకరణ ఏజెంట్లలో ఒకటిగా పాఠశాలను అధ్యయనం చేశారు. అభ్యాస ప్రక్రియలో కొన్ని రాజకీయ ఉద్దేశాలను, ధోరణులను ఉపాధ్యాయుడి నుంచి ఇష్టాగోష్ఠిగా విద్యార్థులు పొందవచ్చు. ఉదాహరణకు, చరిత్ర, పౌరశాస్త్రం, బ్రిటిష్ రాజ్యాంగం.

**మీ పురోగతిని పరీక్షించుకోండి**

**10. సామాజిక గతిశీలతను నిర్వచించండి.**

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 3.8 సారాంశం

19వ శతాబ్దంలో నూతన స్వతంత్రమైన సామాజిక భావనతో సామాజిక శాస్త్రాలన్నీ ప్రత్యేకించి అధ్యయన క్షేత్రాలుగా రూపొందిన, ఆధునికీకరణ జరిగిన తరుణంలో సమాజశాస్త్రం ఆవిర్భవించింది. ఈ నూతన శాస్త్రవిషయావిర్భావానికి యూరోపులోని పారిశ్రామిక, ఫ్రెంచి విప్లవాలునాంది. సమాజం తీవ్రమైన మార్పులకు లోనయ్యేటప్పుడు, వాటిని అవగాహన చేసుకోవడంలో గతానికి సంబంధించిన భావాలు ఏ విధంగాను ప్రయోజనకరంకావని మేధావులు భావించినప్పుడు సమాజాధ్యయనానికి ప్రత్యేకించిన దృక్పథంగా సమాజశాస్త్రం ఆవిర్భవించింది. పారిశ్రామిక విప్లవం, యూరోపులోని ప్రజల సామాజిక ప్రపంచంలో అధిక విచ్ఛిత్తికి కారణమైంది. ఆ విప్లవం ప్రజల సామాజిక ప్రపంచంలో ఎన్నో మార్పులను తీసుకొని వచ్చింది. ఈ ప్రబోధాత్మక యుగం ఫ్రాన్సులోని సాంప్రదాయిక సమాజవిచ్ఛిత్తికి, నూతన జీవితవిధానాలు ఏర్పడడానికి దారితీసింది. రాజకీయ సమాజశాస్త్రం, గ్రామీణ సమాజశాస్త్రం, నగర సమాజశాస్త్రం, సామాజిక గతిశీలత, పారిశ్రామిక సమాజ శాస్త్రం, నేరశాస్త్రం, విద్యకు సంబంధించిన సమాజ శాస్త్రం, మొదలైనవి సమాజ శాస్త్రంలోని కొన్ని విశిష్ట క్షేత్రాలు.

## 3.9 పదకోశం

**సామాజిక గతిశీలత** : సామాజిక గతిశీలతను సామాజిక స్థిరం లేదా సామాజిక ప్రతిష్ఠ దృష్టితో వేరుపరిచిన సామాజిక స్థిరక్రమశ్రేణిలోని వ్యక్తి లేదా పరిచిత ఉద్యమానికి సంబంధించిన కారణాలు, పర్యవసానాల పరిశోధన.

BRAOU

| | | |
|---|---|---|
| సామాజిక నిశ్చలత | : | సామాజిక నిశ్చలత, క్రమ పద్ధతి, స్థిరత్వ సమస్యను సూచిస్తుంది. |
| సామాజిక చలనం | : | సామాజిక చలనం సామాజిక మార్పును సూచిస్తుంది. అంటే సమాజాలు ఎట్లా మారుతాయి. మార్పుస్వభావాన్ని, మార్గాన్ని ఏది నిర్ధారిస్తుందనే సమస్యను ఈ విభాగం సూచిస్తుంది. |

## 3.10 చదవదగిన గ్రంథాలు


1. Harry M. Johnson : Sociology- a Systematic Introduction
2. Robert L. Sutherland and Woodward. : Introductory Sociology
3. Paul B. Hurton & Chester L. Hunt : Sociology
4. Ritchie P. Lowry & Robert P. Rankin : Sociology - the Science of Society
5. Haralambos. M : Sociology - Themes and Perspectives
6. Robertson, I.A.N. : Sociology
7. Kingsley Davis : Human Society
8. Alex. Inkles : What is Sociology
9. Bottomore. T.B. : Sociology - a Guide to Problems and Literature
10. Gisbert : Fundamentals of Sociology


## 3.11 నమూనా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సమాజశాస్త్రాన్ని నిర్వచించి, దాని అర్థాన్ని వివరించండి.
2. సమాజశాస్త్ర సమ్యగ్దృష్టులతో దాని పరిధిని వివరించండి.
3. మానవ సమాజ ఆనుభవిక అధ్యయనంగా సమాజశాస్త్రాన్ని వివరించండి.
4. సమాజశాస్త్రం, ఇతర సామాజికశాస్త్రాల మధ్య ముఖ్యమైన భేదసామ్యాలను గుర్తించండి.
5. సమాజశాస్త్రాభివృద్ధిని సంక్షిప్తంగా వివరించండి.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సామాజిక పరస్పర చర్యలు, సామాజిక సంబంధాల రూపంలో సమాజశాస్త్రాన్ని వివరించండి.
2. సామాజిక జీవనంమీద పారిశ్రామిక విప్లవ ప్రభావాన్ని చర్చించండి.
3. అగస్ట్‌కోమ్టే ప్రకారం సమాజ శాస్త్రాధ్యయనానికి ఏది శాస్త్రీయదృక్పథం.
4. ఏవైనా రెండు సామాజిక శాస్త్రాలతో సమాజశాస్త్రాన్ని పోల్చండి.

BRAOU

# ఖండం 2 : శాస్త్రంగా సామాజిక శాస్త్రం

భాగం 4 : శాస్త్రీయ పద్ధతి స్వభావం

భాగం 5 : దత్తాంశ సేకరణ పద్ధతులు, సాంప్లింగ్ ప్రక్రియ

B R A O U

BRAOU

# భాగం-4 : శాస్త్రీయ పద్ధతి స్వభావం

## విషయక్రమం

4.0 లక్ష్యాలు, ఉద్దేశాలు.
4.1 పరిచయం.
4.2 శాస్త్రమంటే.
4.3 శాస్త్రాభివృద్ధి - సంక్షిప్త చరిత్ర.
4.4 శాస్త్రీయ పద్ధతి - నిర్వచనం.
4.5 శాస్త్రీయ పద్ధతి - లక్షణాలు.
4.5.1 శాస్త్రీయ పద్ధతి తార్కికమైంది.
4.5.2 శాస్త్రం నిర్ధారణ స్వభావం గలది.
4.5.3 శాస్త్రం సాధారణమైంది.
4.5.4 శాస్త్రం అనుభవికంగా సరినిరూపణ యోగ్యమైంది.
4.5.5 వస్తురూపత.
4.5.6 శాస్త్రం సవరణకు వీలుకల్పిస్తుంది.
4.5.7 సంభావ్యత మీద ఆధారపడిన భవిష్య నిర్ణయాలు.
4.6 సామాజిక దృగ్విషయ స్వభావం.
4.7 సామాజిక దృగ్విషయానికి శాస్త్రీయ పద్ధతిని అన్వయించడం.
4.8 సారాంశం.
4.9 పదకోశం.
4.10 చదవదగిన గ్రంథాలు.
4.11 నమూనా ప్రశ్నలు.

B R A O U

## 4.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఈ భాగం ఉద్దేశాలు 1. శాస్త్రం, శాస్త్రీయ పద్ధతి అర్థం, స్వభావాలను వివరించడం 2. శాస్త్రీయ పద్ధతికి సంబంధించిన అభివృద్ధి చరిత్రను సంక్షిప్తంగా వివరించి దాని లక్షణాలను తెలియజెప్పడం. సామాజిక దృగ్విషయ స్వభావాన్ని, సామాజిక ప్రవర్తనకు శాస్త్రీయ పద్ధతి సూత్రాలను అనువర్తించడానికి సంబంధించిన సాధనోపాయాలను పరిశీలించడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- శాస్త్రాన్ని, శాస్త్రీయ పద్ధతిని నిర్వచించగలరు.
- శాస్త్రీయ పద్ధతికి సంబంధించిన అభివృద్ధి చరిత్రను తెలియజెప్పగలరు
- శాస్త్రీయ పద్ధతి లక్షణాలను తెలియజెప్పగలరు.
- సామాజిక దృగ్విషయాల స్వభావాన్ని వివరించగలరు.
- సామాజిక దృగ్విషయానికి శాస్త్రీయ పద్ధతిని అన్వయించగలరు.

## 4.1 పరిచయం

ఈ భాగంలో మనము సమాజశాస్త్రం అంటే ఏమిటి. దాని అధ్యయన క్షేత్రం, ఇతర సమాజ శాస్త్రాలతో దాని సంబంధం గురించి తెలుసుకొన్నాం. ఒక వ్యక్తికి తన వైయక్తిక జీవితంతోపాటు సామాజిక జీవితంలో ఇతరులతో సహసంబంధాలుంటాయి. అంటే అతడు తన సొంత జీవితాన్ని గడుపుతూ అదే సమయంలో సమూహాలు, సంస్థలు, సంఘాలు, సముదాయాలు, సమాజాలవంటి అనేక ఇతర సామాజిక ప్రమాణాల సంబంధాలలోకి ప్రవేశించడం ద్వారా సామూహిక జీవితంలో పాల్గొంటున్నాడు. ఇది సామాజిక క్రమాన్ని సూచిస్తున్నది. దీన్ని శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయడం అవసరం.

## 4.2 శాస్త్రమంటే

'శాస్త్రం' అనేపదాన్ని తరచుగా అందరూ వాడుతున్నారు. అయితే ఆ పదానికున్న అర్థాలు విస్తారంగా భిన్నమవుతూ ఉన్నందువల్ల, శాస్త్రమంటే ఏమిటో ఖచ్చితంగా నిర్ధారించి చెప్పడం కష్టమవుతున్నది. ఏమైనప్పటికీ స్థూలంగా, వ్యవస్థీకృతమైన విజ్ఞానరాశిని శాస్త్రంగా నిర్వచించినారు. పరిసర ప్రపంచాన్ని అవగాహన చేసుకోవడమే శాస్త్రం ప్రధానోద్దేశం. మొత్తం ఆనుభవిక ప్రపంచానికి లేదా అనుభవ ప్రపంచానికి ఉపగమువద్దతే శాస్త్రం. ఇంకో విధంగా చెప్పాలంటే విశ్వసనీయ, శాస్త్రీయ, విజ్ఞాన సముపార్జనోద్దేశంతో, వస్తుపరంగా, తార్కికంగా, వ్యవస్థీకృతంగా దృగ్విషయాన్ని విశ్లేషణచేయడానికి రూపొందించినదే శాస్త్రం. బౌద్ధికమైన ప్రక్రియయే శాస్త్రం. అనుభవానికిచెందిన అవైయక్తికమైన వాస్తవాలను ఖచ్చితమైన, సాధారణమైన, సులభమైన, సరినిరూపణ చేయదగిన పదాలలో వివరించడం, భావానికి రూపం ఇవ్వడం శాస్త్రోద్దేశం.

శాస్త్రజ్ఞుడి పరిసర ప్రపంచంలోని కొన్ని విషయాలపట్ల అతనికి ఉన్న ఆసక్తికారణంగా శాస్త్రజ్ఞుడి పని ప్రారంభమవుతుంది. అతడు తన అధ్యయనవిషయానికి సంబంధించిన మొత్తం దృగ్విషయాన్ని గుర్తించడానికి ప్రయత్నిస్తాడు. అతడు కొంతకాలం కృషిఫలితంగా ఈ విజ్ఞానాన్ని సిద్ధాంతరూపంలో సమకూర్చుకొంటాడు. ఆవిధంగా పోగైనటువంటి సైద్ధాంతిక విజ్ఞానం ఆధారంగా శాస్త్రజ్ఞుడు సాధారణ సంబంధాల సముదాయంలోకి దృగ్విషయాన్ని పరస్పర సంబంధాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తూ, సిద్ధాంతాన్ని అభివృద్ధిచేస్తాడు. సిద్ధాంతాన్ని పరీక్షించడానికి శాస్త్రజ్ఞుడు కొన్ని నిర్దిష్టమైన భావనలను రూపొందిస్తాడు. వీటినే పరికల్పనలు అంటారు. ఈ పరికల్పనలు తరవాత కార్యవర్తనలలోకి మారతాయి. తరవాత అవసరమైన దత్తాంశసేకరణ జరుగుతుంది. అట్లా సేకరించిన దత్తాంశాన్ని, శాస్త్రీయవిశ్లేషణ చేయడం ద్వారా వచ్చిన ఫలితాలను, సిద్ధాంత, సైద్ధాంతిక భావనలు తప్పొఒప్పో నిర్ధారించడానికి వాడతారు. కాబట్టి ఏ శాస్త్రీయ కార్యకలాపంలో అయినా వర్ణన, క్రమబద్ధతల పరిశోధన, సిద్ధాంతాల, సూత్రాల రూపకల్పన అనేవి ప్రధానభాగాలు. సిద్ధాంతం, వాస్తవాలమధ్య ఉన్న చిక్కు సంబంధమే ఆధునిక శాస్త్రానికి ప్రాతిపదిక. నూతన వాస్తవాలు, నూతన సిద్ధాంతాల ఆవిర్భావంలోనే శాస్త్రాభివృద్ధిని చూడడం జరుగుతుంది. సిద్ధాంతం, శాస్త్రీయ ప్రక్రియలను నిర్దేశిస్తూ ఉండగా, సిద్ధాంతాభివృద్ధిలో వాస్తవాలు ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తాయి. వాస్తవాలవల్ల సిద్ధాంతాలు అర్థవంతమవుతాయి. శాస్త్రం-అది పరిశీలిస్తున్న విషయాలనుబట్టి గాక పరిశీలించే పద్ధతులవల్లనే దాన్ని శాస్త్రమంటారు. శాస్త్రాలన్నింటికి ఏకరూపత ఏర్పడేది అవి పరిశీలించే వస్తువులవల్లగాక పరిశీలనాపద్ధతులవల్లనే.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

11. శాస్త్రాన్ని నిర్వచించండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

12. శాస్త్రోద్దేశం అంటే ఏమిటి?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 4.3 శాస్త్రాభివృద్ధి-సంక్షిప్త చరిత్ర

అన్వేషించే మనసు ఎంత ప్రాచీనమైనదో పరిశోధన కూడా అంతే ప్రాచీనమైనది. మానవుని ప్రాచీన పరిశోధనాభిరుచిని విశ్వకార్యకర్తవరకు చెందిన పరిశీలనలోనే చూడడం జరిగింది. మానవుడు, తన జ్ఞానశక్తులను, విశిష్టమైన సామర్థ్యాలను ఉపయోగిస్తూ, విశ్వాన్ని అవగాహన చేసుకోవడానికి, అన్వేషించడానికి నిరంతర ప్రయత్నాలు చేయడం ద్వారా విశ్వానికి సంబంధించిన అర్థవంతమైన వివరణలను అభివృద్ధిపరచాడు. గతంలో శాస్త్రీయవిజ్ఞానం లేకపోవడం, మానవజాతి అలౌకికశక్తుల అస్థిత్వాన్ని నమ్మడానికి దారితీసింది. పౌరోహిత్యం, మతాధికారాలు అత్యున్నతంగా తయారయినాయి. ప్రతి సంఘటనను విధికి, దైవానికి ఆపాదించడం జరిగేది. శాస్త్రీయ పరిశోధనాభివృద్ధి మార్గంలో ఈగుడ్డినమ్మకం అడ్డు వచ్చింది. ఎప్పుడైనా, ఎక్కడైనా తర్కం హేతువులకు మతపరమైన అధికారం లేదా విశ్వాసంతో వైరుధ్యమేర్పడినప్పుడు వాటిని పూర్తిగా తిరస్కరించారని చారిత్రకాధారాలు చూపుతున్నాయి. ఇంతేకాక శాస్త్రీయ ఆలోచనను తార్కిక నిగమనాన్ని వదలడానికి తిరస్కరించిన వారిని, మతం ప్రతిపాదించిన సిద్ధంతాలను నమ్మనందుకు తీవ్రంగా శిక్షించడం జరిగేది.

తరువాత ఒకకాలంలో మతానికీ, మతపరమైన వివరణలకూ వ్యతిరేకత పెరిగిపోయింది. ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో గుడ్డి నమ్మకాలమీదకంటే వాస్తవాలమీద ఆధారపడడం ప్రారంభించారు. పాతవైన, తప్పుడునమ్మకాలకు సంబంధించిన సవాలు, తార్కిక ఆలోచనకు విశ్వాసాన్ని ఇవ్వడం, సాక్ష్యాధారంతో హేతువులు శాస్త్రీయ ఆలోచన, పరిశోధనలకు మార్గమేర్పరచాయి. అందువల్ల ఆలోచనను కూడా క్రమబద్ధంగా ఆలోచించడమే పరిశోధనాభివృద్ధి మొదటిమెట్టు. మానవుని మనసులో ఇది ఏర్పడినప్పుడే తర్కం, శాస్త్రాల చరిత్ర ప్రారంభమైంది.

యూరపులోని పునరుజ్జీవన ఉద్యమంలో శాస్త్రీయ విశ్లేషణ, పరిశోధనలు బాగా విస్తరించాయి. సామాజిక శాస్త్రాలలో పరిశోధనకు సంబంధించిన ప్రస్తుతగుణానికి రూపమిచ్చిన ఆధునికభావన పారిశ్రామిక విప్లవంతోనే ప్రారంభమైంది. ఆ విధంగా మధ్యకాలాల్లో పరిశోధనభావన, సామాజిక శాస్త్రీయపరిశీలనకు రూపుదిద్దింది. ఆధునిక యుగం దాన్ని సంపూర్ణమైన బౌద్ధిక ప్రక్రియగా అభివృద్ధి చేసింది.

## 4.4 శాస్త్రీయ పద్ధతి-నిర్వచనం

శాస్త్రం అవలంబించే పద్ధతిక్రమాన్ని శాస్త్రీయపద్ధతి అంటారు. శాస్త్రీయ పద్ధతిని అనువర్తించటంద్వారా సమస్యలకు బుద్ధిపరమైన, ఆచరణాత్మకమైన పరిష్కారాలను అన్వేషించడానికిచేసే ప్రయత్నమే శాస్త్రీయపరిశోధన. ఎన్‌సైక్లోపిడియా ఆఫ్ బ్రిటానికా ప్రకారం "శాస్త్రాల నిర్మాణానికి సహాయపడే వివిధ ప్రక్రియలను సూచిస్తున్న సమష్టిపదమే శాస్త్రీయ పద్ధతి. విస్తృతార్థంలో శాస్త్రీయ లేదా ఇతర నిష్పాక్షిక, వ్యవస్థీకృతమైన విజ్ఞానాన్ని పొందే పరిశీలనాపద్ధతి ఏదైనా శాస్త్రీయపద్ధతే". ఈ నిర్వచనం ప్రకారం వ్యవస్థీకృతమైన, నిష్పాక్షికమైన విజ్ఞాన సముపార్జనం శాస్త్రీయపద్ధతికి చెందిన విలక్షణమైన గుణం.

BRAOU

శాస్త్రీయపద్ధతి దత్తాంశ సేకరణ, విశ్లేషణ, అర్థాన్వయాలకు సంబంధించి కొన్ని పరికరాలు, మెలకువలతోకూడి ఉంటుంది. దృగ్విషయ క్లిష్టతలనుగురించి సంక్షిప్తమైన, ఖచ్చితమైన విజ్ఞానాన్ని పొందడానికి ఫలితాల పరిమాణాలనివ్వడంతో సంబంధం ఉంటుంది. దృగ్విషయం ఏర్పడడంలో క్రమ బద్ధత ఉంటుందనీ ఇది నమూనాలుగా ఏర్పడుతుందనీ శాస్త్రీయ పద్ధతి భావిస్తుంది. సహజప్రపంచంలో ఈనమూనాలను గురించి తెలుసుకోవడమే శాస్త్రోద్దేశం. విజ్ఞానం యదార్థం కావడానికి పరిశీలించిన, సరినిరూపణ యోగ్యమైన వాస్తవాల ఆధారంమీద అనుభవిక పరీక్షకు లోబడి ఉండే ప్రతిపాదనలతో ఉండాలని శాస్త్రీయపద్ధతి పూర్వభావన చేస్తుంది. శాస్త్రీయపద్ధతి వ్యక్తిగత అభిమానాలకు అతీతమైనది. ఇది ఏదిమంచిది, ఏది తప్పు, ఏది సక్రమం లేదా ఏది కోరదగింది అనేవిషయానికి సంబంధించిందికాదు. ఇవన్నీ తత్వవేత్తలకు సంబంధించిన విషయాలు. నైతిక మూల్యాంకనాలు అనుభవిక వివరణలకు భిన్నమైనవి. శాస్త్రీయ విచారణ విషయపరమైనదికాబట్టి తప్పనిసరిగా వ్యక్తిగత అభిమానాలకు అతీతంగా ఉండాలి. మౌలిక సామాజిక శాస్త్రమైన సమాజశాస్త్రం ఇతర అన్ని శాస్త్రాలమాదిరిగానే నూతన వాస్తవాలను అన్వేషించడానికి లేదా సామాజిక దృగ్విషయానికి సంబంధించిన పాత సిద్ధాంతాలను సరిరూపణ చేయడానికి శాస్త్రీయపద్ధతిని ఉపయోగిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

13. శాస్త్రీయ పద్ధతిని నిర్వచించండి.

..................................................................................................

..................................................................................................

..................................................................................................

## 4.5 శాస్త్రీయ పద్ధతి-లక్షణాలు

### 4.5.1 శాస్త్రీయ పద్ధతి తార్కికమైంది

శాస్త్రం మౌలికంగా హేతుబద్ధ కార్యకలాపం. శాస్త్రీయ వివరణలు అర్థవంతంగా ఉండాలి. శాస్త్రం తార్కిక హేతువుమీద ఆధారపడి ఉంటుంది. శాస్త్రం తర్కం ప్రకారం వస్తువుకు పరస్పరంగా రెండు ప్రత్యేకమైన గుణాలు ఉండడం అసాధ్యం. ఉదాహరణకు నాణాన్ని ఎగురవేయడం బొమ్మబొరుసూ రెండింటిలో ఫలితాన్ని ఇవ్వదు. అదే విధంగా ఒక నిర్ణీత సందర్భంలో రెండు పరస్పర ప్రత్యేకమైన ఫలితాలు ఏర్పడవు. ఉదాహరణకు ఉన్నత విద్య ఒక వ్యక్తిని ఒకే సమయంలో ధనవంతుడుగానూ బీదవాడుగానూ తయారుచేయలేదు. ఈ సాధారణ తార్కిక వివేకభావం శాస్త్రీయ పద్ధతికి ముఖ్యమైన రెండు భిన్న తార్కిక పద్ధతుల అభివృద్ధికి దారితీసింది. అవి 1. నిగమనతర్కం(Deductive logic) 2. ఆగమనతర్కం (Instinctive logic).

తర్కం ప్రారంభదశలలో నిగమన సిద్ధాంతాల రూపంలో ఉండేది. ఈ ప్రక్రియను గ్రీకులు అభివృద్ధి పరచారు. నిగమన పద్ధతి సాధారణీకరణాల నుంచి లేదా సాధారణం నుంచి ప్రత్యేకానికి లేదా ప్రత్యేకమైన సందర్భానికి సిద్ధాంతాన్ని అనువర్తించడం ద్వారా తీర్మానాలు సాధిస్తుంది. కాబట్టి మొత్తానికి ఏమైనా జరిగితే దానిభాగాలలో కూడా అది తప్పకుండా జరగాలి. ఇది నిగమన సిద్ధాంతానికి చెందిన ప్రధానతర్కం. సామాన్యంగా చూసే నిగమన తర్కానికి చెందిన సాంప్రదాయిక ఉదాహరణ కింది విధంగా ఉంటుంది. "మానవులందరూ మర్త్యులు, సోక్రటీస్ ఒక మనిషి అందువల్ల సోక్రటీస్ మర్త్యుడు". ఆగమనతర్కం అట్లాకాకుండా, పరిశీలించిన దత్తాంశం నుంచి ప్రారంభిస్తుంది. పరిశీలించిన వస్తువుల మధ్య సరిబంధాన్ని వివరిస్తున్న సాధారణీకరణను అభివృద్ధి చేస్తుంది. ఇంకో విధంగా చెప్పాలంటే ఆగమన హేతువు ప్రత్యేక సందర్భంతో ప్రారంభమై సాధారణ సూత్రాలను అభివృద్ధి చేస్తుంది. (అంటే వాస్తవాలనుంచి సిద్ధాంతాలకు). ఆగమన తర్కాన్ని ఉపయోగిస్తూ,



BRAOU

పరిశోధకుడు సోక్రటీస్ మర్త్యులుగా మర్త్యుడని గుర్తించుకోవడం ద్వారా ప్రారంభిస్తే అసంఖ్యాకమైన ఇతర మానవులను గమనిస్తున్నపుడు, పరిశీలించిన మర్త్యులందరూ మానవులేనని అప్పుడు అతడు గమనించవచ్చు. అందుచేత అందరు మానవులూ మర్త్యులని అనేదే అతని నిరూపణ.

నిగమన తర్కం ఒక పద్ధతిగా చాల పాతదైనప్పటికీ వివిధ శాస్త్ర పరిశోధనా సందర్భాలలో ఆగమన తర్క పద్ధతులను ఉపయోగించడం ఆధునిక విజ్ఞానశాస్త్ర ఆవిర్భావానికి దారితీసింది.

మీ అవగాహనను పరీక్షించుకొండి

14. నిగమన తర్కం ఆగమన తర్కం అంటే ఏమిటి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 4.5.2 శాస్త్రం నిర్ధారణ స్వభావం గలది

శాస్త్రీయ పద్ధతి, గుర్తించిన, హేతుబద్ధంగా వివరించిన కొన్ని కారణాల వల్ల సంఘటనలు జరుగుతాయనే ప్రమేయం మీద ఆధారపడి ఉంటుంది. అంటే హేతువు లేదా హేతువు సముదాయం లేకుండా ఏమీ జరగదని శాస్త్రజ్ఞుడు భావిస్తాడు. ఉదాహరణకు, ఒక మనిషికి జ్వరం వచ్చినప్పుడు, లేదా వర్షం పడుతున్నప్పుడు హేతుబద్ధమైన వివరణను కనుక్కోవడానికి శాస్త్రజ్ఞుడు ప్రయత్నిస్తాడు.

## 4.5.3 శాస్త్రం సాధారణమైంది

ప్రత్యేకమైన దానికంటే సాధారణమైనదేమిటో తెలుసుకోవడమే శాస్త్రధ్యేయం. ఉదాహరణకు, ఒక ప్రత్యేకమైన పార్టీకి అసంఖ్యాకంగా ప్రజలు ఎందుకు ఓటు చేశారనేదానికంటే ఒక ప్రత్యేకమైన వ్యక్తి ఆ పార్టీకి ఎందుకు ఓటువేశాడని వివరించడంలో శాస్త్రజ్ఞుడికి అభిరుచి తక్కువగా ఉంటుంది. అతడు ఓటుచేసే నిర్ణయాన్ని గురించి ఆలోచిస్తే ప్రతిఒక్క కారణాన్ని ఊహించదగిందిగా అన్వేషించి, అప్పుడు సాధారణంగా ఓటుచేసే ప్రవర్తనను వివరించవచ్చు. ఆవిధంగా సాధారణీకరణం అనేది శాస్త్రీయ అన్వేషణకు సంబంధించిన ముఖ్యమైన లక్షణం

## 4.5.4 శాస్త్రం అనుభవికంగా పరినిరూపణయోగ్యమైంది

శాస్త్రీయ సిద్ధాంతం నిరూపణలు, ఫలితాలను ఎక్కడైనా, ఎవరిచేతనైనా పరినిరూపణ చేయించవచ్చు. పరిశీలింపజేయవచ్చు. అందుచేత పరిశోధకుడు, ఏ పరిస్థితులలో సిద్ధాంతాన్ని రుజువుచేయవచ్చో లేదో పేర్కొనవలసి ఉంటుంది.

## 4.5.5 వస్తురూపత

పరిశీలించిన దృగ్విషయాన్ని గురించి అందరు వ్యక్తులూ ఒకే నిరూపణలకు రావలసి ఉంటుంది. దృగ్విషయాన్ని దాని వాస్తవరూపంలో పరిస్థితిమీద పరిశీలకుడి సొంత ఉద్దేశాల ప్రభావంలేకుండా పరిశీలించినప్పుడు, అట్లాంటి పరిశీలనను వస్తుపరతగా చెప్పవచ్చు. శాస్త్రీయ పద్ధతి, శాస్త్రజ్ఞుడి ఆత్మాశ్రయ పరిగణను ఏ విధంగానూ అనుమతించదు. శాస్త్రజ్ఞుడు ఒక మానవుడుగా తన ఆలోచనను తన సొంతభావాలు, అంతర్బుద్ధి, విలువల ప్రభావానికి దూరంగా ఉంచాలి. శాస్త్రజ్ఞుడు బాహ్యారూపాలు, ఆదర్శాలు, సిద్ధాంతాలు లేదా సిద్ధాంత సంప్రదాయాల ప్రభావానికి లొంగిపోకూడదు. సత్యాన్వేషణే అతని ప్రాథమిక కర్తవ్యం.



BRAOU

### 4.5.6 శాస్త్రం సవరణకు వీలుకల్పిస్తుంది

శాస్త్రీయ సిద్ధాంతాలు, వాటి సాపేక్ష వాస్తవవిలువ ఆధారంగాకాక, అవి ఎంతమేరకు అంగీకృతమైనాయో, చుట్టూఉన్న దృగ్విషయాన్ని అర్థంచేసుకోవడంలో ఎంతవరకు ప్రయోజనకరంగా ఉన్నాయో అనేవాటినిబట్టి నిర్ణయింపబడతాయి. శాస్త్రీయ సూత్రాలు గతి శీలమైనవి. భిన్నరీతులలో ఆమోదంపొందినవి, పొందనివి, పరివర్తన చెందినవి, సంశోధితమైనవి. గతానికి చెందిన లెక్కలేనన్ని శాస్త్రీయ సిద్ధాంతాలు తరవాత సరికాదనిరుజువై కొత్త సిద్ధాంతాలద్వారా ప్రతిస్థాపితమైనాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న సిద్ధాంతాలు మంచివేకావచ్చు చివరికి ప్రతిస్థాపితంకావచ్చు. కాబట్టి శాస్త్రం, ప్రజల పరిశీలనకోసం బహి ర్గతంచేసిన పద్ధతిక్రమం గల భావోటమైన సంస్థాపర ప్రక్రియ అని చెప్పవచ్చు. శాస్త్రంలో విమర్శచాలా ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నది. అల్లాంటి విమర్శద్వారానే శాస్త్రం అభివృద్ధి చెందింది. కాలానుగుణంగా శాస్త్రీయపద్ధతి అభివృద్ధి చెందింది.

### 4.5.7 సంభావ్యతమీద ఆధారపడిన భవిష్యనిర్ణయాలు

శాస్త్రీయమైన ఆలోచన ఉన్నటువంటి వ్యక్తి, దృగ్విషయాన్ని గురించి భవిష్య నిర్ణయాలను, వాటి ఆవర్తన పరిశీలన లేదా మాటిమాటికి వ్యవస్థాపితమైన వాటిధోరణి కొన్ని స్థిరఫలితాల రూపంలో తనధోరణిని తెలియజేస్తున్న సంభావ్యతమీద ఆధారపడి పనిచేయవలసి ఉంటుంది. శాస్త్రీయ నిరీక్షితలు, వాస్తవాలమధ్య క్రమాన్ని గురించి వ్యవస్థాపితమైన విజ్ఞానంపై ఆధారపడతాయి. అయితే ఈ నిరీక్షితలు ఎల్లప్పుడూ నిజంకావని దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి**

15. శాస్త్రీయ పద్ధతి లక్షణాలను పేర్కొనండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 4.6 సామాజిక దృగ్విషయ స్వభావం

సాధారణంగా సామాజిక శాస్త్రాల-ప్రత్యేకంగా సమాజశాస్త్రానికి సంబంధించిన శాస్త్రీయస్థాయి ఇంకా వివాదాస్పదంగానే ఉంది. శాస్త్రీయపద్ధతిని ఉపయోగిస్తూ మానవ ప్రవర్తనను అధ్యయనంచేయవచ్చా? అనే మౌలికప్రశ్న తలఎత్తింది. సామాజిక శాస్త్రాల విషయంలో, శాస్త్రీయ శాస్త్రవిభాగాలవలె, సామాజిక శాస్త్రజ్ఞులు భాషను, సంస్కారాలను, భౌతిక, జైవిక శాస్త్రాల పద్ధతులను అవలంబించినారు. ఇది ప్రయోగశాలను నెలకొల్పడు. పరిమాణాత్మక పేరుతో గణిత, సాంఖ్యక పద్ధతులను అనువర్తింపజేయడం, భౌతిక, జైవిక శాస్త్రాలనుంచి సిద్ధాంతాలను నమూనాలను అవలంబించడంవంటి అనేక రూపాలలో జరిగింది.

మానవులకు అదనంగా ప్రత్యేకంగా ప్రసాదిత గుణమైన మానవుల మస్తిష్కాలమధ్య లేదా మస్తిష్కాంతర పరస్పర చర్యల ఫలితమైన సామాజిక దృగ్విషయంలో సహజ శాస్త్రజ్ఞుల ప్రాథమిక సంబంధం ఉంటుంది. అందువల్లనే సామాజిక దృగ్విషయాన్ని 'సూపర్ ఆర్గానిక్ ఫినామినా' అని అంటారు. మానవ సమాజం దాని పరిణామక్రమంలో సరళతనుంచి సంశ్లిష్టతకు, ఏకజాతీయతనుంచి బహుజాతీయతకు మారిపోయింది. కాబట్టి సామాజిక దృగ్విషయ స్వభావం ఇతర దృగ్విషయాలకంటే ఎక్కువ గతిశీలమైనది, సంశ్లిష్టమైనది. సముదాయంలో ఆధునిక సమాజ మానవప్రవర్తన, భౌతిక, సాంస్కృతిక, సామాజిక, మనోవైజ్ఞానిక, ఆర్థిక కారణాలవల్ల ప్రభావితమయింది. ఆధునిక సమాజాలు వాటినిగురించి సాధారణీకరించడం కష్టమయ్యేమేరకు అవి విభిన్నమూ త్వరితమూ అయినాయి. ఇంకా



BRAOU

సామాజిక దృగ్విషయం భౌతిక, జైవిక దృగ్విషయాల మాదిరికాకుండా చాలా క్రమరహితంగానూ ఊహించరానిదిగానూ ఉంటుంది. ప్రాణిగా ఒకవ్యక్తి మార్పుకు లోనవుతూ ఉంటాడు. అట్లే అతని ప్రవర్తన కూడా మారుతూ ఉంటుంది. ఈవిధంగా మారుతున్న మానవ ప్రవర్తన కారణంగా భవిష్యత్తుకు సంబంధించిన భాగాలను మాత్రమే అధ్యయనం చేయడానికి లేదా మానవ సమాజాల భవిష్యత్తును గురించి భవిష్యనిర్ణయాలు చేయడం సమాజ శాస్త్రజ్ఞులకు కష్టమవుతుంది. మానవ ప్రవర్తన, వ్యక్తిగత విలువలు, వైఖరులు నమ్మకాలవల్ల స్థిరంగా ప్రభావితమవుతూ ఉంటుంది. కాబట్టి సామాజిక దృగ్విషయం కూడా స్వాభావికంగా వస్త్వాశ్రయమే. సమాజశాస్త్రజ్ఞులు మానవులను ప్రయోగశాలలో ఉంచి, ప్రయోగాలకు గురిచేయలేరు కాబట్టి సామాజిక దృగ్విషయం ప్రయోగాత్మక పరిశోధనకు అనుకూలమైంది కాదు.

అయినప్పటికీ శాస్త్రజ్ఞులు అందులోనూ ముఖ్యంగా సామాజిక శాస్త్రజ్ఞులు కర్బన (organic), అకర్బన (inorganic) దృగ్విషయాల మాదిరిగానే మానవసామాజిక ప్రవర్తనను శాస్త్రీయ పరిశోధనకు గురి చేయవచ్చుననే దృఢమైన ఉద్దేశంతో ఉన్నారు. సమాజ శాస్త్రజ్ఞుడు, ఇతర శాస్త్రజ్ఞుల మాదిరిగానే సామాజిక దృగ్విషయంలో సైతం క్రమాన్ని, క్రమబద్ధతను అన్వేషించడానికి ప్రయత్నిస్తాడు. జాగరూకతగల పరిశీలన, సంబంధాల అన్వేషణ, నమూనాలను, సిద్ధాంతాలను ఏర్పరచుకోవడం ద్వారా సజశాస్త్రజ్ఞుడు దీన్ని నిర్వహిస్తాడు.

## 4.7 సామాజిక దృగ్విషయానికి శాస్త్రీయ పద్ధతిని అన్వయించడం

సామాజిక ప్రవర్తనకు సంబంధించిన హేతుబద్ధ అవగాహన సమాజశాస్త్రం లక్ష్యంగా ఉంటుంది. సమాజశాస్త్రజ్ఞుడు, సొంతంగా హేతుబద్ధమైన వ్యక్తి అయితే సామాజిక ప్రవర్తనను, సామాజిక ప్రవర్తనల వాస్తవరూపాలను హేతుబద్ధంగా, తార్కికంగా అర్థం చేసుకొని అధ్యయనం చేస్తాడు. సమాజశాస్త్రజ్ఞులు కూడా కారణం లేకుండా సంఘటనలు ఏర్పడవని భావిస్తారు. ఉదాహరణకు ఒక సాధారణ మానవుడు తాను మామూలుగా ఒక అభ్యర్థికి ఓటు వేయాలని నిర్ణయించుకొన్నాను కాబట్టి అలా ఓటు వేశానని చెప్పవచ్చు. అయితే సమాజ శాస్త్రజ్ఞుడు ఆ వ్యక్తి ఓటు చేసే ముందు ఏర్పడిన వివిధ రకాల సంఘటనలు ఓటును ప్రభావితం చేసి ఉంటాయని వాదించవచ్చు. ఒక ప్రత్యేకమైన అభ్యర్థికి లేదా పార్టీకి ఓటు చేయాలనే నిర్ణయం మీద ఓటరు కులం, మతం ఇత్యాది కారణాలు ఆరోపితమై ఉంటాయి. ఈ కారణాలను ఓటరు ఒప్పుకోలేకపోవచ్చు. సామాజిక దృగ్విషయంలోని ప్రతి సంఘటన, పూర్వ వర్తన నిర్ధారణలను, ఫలితంగా ఏర్పడిన పర్యవసానాలను కలిగి ఉంటుంది. మొత్తం సంఘటనల తీరులను సహసంబంధాలను పరిశీలించడం, అవగాహన చేసుకోవడం సమాజశాస్త్రశాస్త్రోద్దేశం. సామాజిక సిద్ధాంత ప్రయోజనం, దాని సాధారణీకరణ సామర్థ్యంవల్ల అధికమయింది. ఎంత ఎక్కువ దృగ్విషయ పరిధిని అది వివరిస్తే అది అంత ఉపయోగకరంగా ఉంటుంది. అనిశ్చితంగా ఏ సిద్ధాంతమైనా అనంతకాలం నిలువలేదు. ఇది సామాజిక సిద్ధాంతానికి సంబంధించి కూడా వాస్తవమే. అందువల్లనే సామాజిక సిద్ధాంతాలు సవరణలకు గురౌతాయి. నూతన పరిశీలనలవల్ల, సాక్ష్యాలవల్ల పాత సిద్ధాంతాలు సరిపోవని లేదా సరికావని రుజువైతే, వాటిని సవరించడం లేదా ప్రతిస్థాపించడం కూడా జరుగుతుంది. ఆ విధంగా సామాజిక సిద్ధాంతాలు ఒక దాని మీద ఒకటి నిర్మితమవుతాయి. కొత్త సిద్ధాంతాలు పాత వాటిని సవరిస్తాయి, విస్తరింపజేస్తాయి, సంస్కరిస్తాయి. ఏ సందర్భంలోనైనా సామాజిక పరిశీలన దీర్ఘకాలపు పరీక్షకు తట్టుకోగలదని ఆశించకూడదు. సమాజ శాస్త్రజ్ఞుడు కూడా, ఒక నిర్దిష్ట ప్రతిపాదనను ఒప్పు లేదా తప్పుగా పరిగణించకూడదు. దాన్ని నిరూపించే మార్గాల కింద అనుభవిక పరిస్థితులను వివరించగలిగి ఉండాలి. సమాజశాస్త్రజ్ఞుడు తన విచారణను సుసంగతమైన దృగ్విషయాన్ని ఎందుకు మదింపు చేయడమే దానికి ప్రాథమిక హేతువు లేదు. సమష్టి సామాజిక ప్రవర్తనను కూడా క్రమబద్ధంగా మదింపు చేయవచ్చు. ఉదాహరణకు, రాజనీతి శాస్త్రజ్ఞుడు మొత్తం నియోజక వర్గాల ఓటింగ్ ప్రవర్తనను నిర్ధారించగలడు. అదే విధంగా మతత్వం, దురభిమానం, అధికార తత్వాలవంటి ఇతర సామాజిక చలాంకాలను కూడా మదింపు చేయవచ్చు. భౌతికశాస్త్ర విషయాలకు సంబంధించి, అవి సామాజిక శాస్త్రాలకంటే ఎక్కువ సక్రమమైనవనే ఆలోచనా ధోరణి ఉంది. ఉదాహరణకు ఒక బరువైన వస్తువు విడుదలైన ప్రతిసారీ

BRAOU

భూమిపై నపడుతూ ఉంటుంది. అయితే మానవుడు ఒక ఎన్నికలో ఒక అభ్యర్థికి ఓటు చేసి తరవాత ఎన్నికలో అతనికి వ్యతిరేకంగా చేయవచ్చు. అదే విధంగా మత విశ్వాసం ఉన్న వ్యక్తులు అందరూ అన్నివేళలా దేవాలయాన్ని సందర్శించలేకపోవచ్చు. ఈ ఉదాహరణలు సాధారణంగా వాస్తవాలే అయినా, పరిశీలన యోగ్యమైన సామాజిక కట్టుబాట్ల అస్తిత్వం ఈ నిరూపణను నిరాకరిస్తుంది. ఉదాహరణకు, ఒక ప్రత్యేక రాజకీయ పార్టీకి చెందిన ప్రజలందరూ ఇతరులకంటే పార్టీ నియమించిన అభ్యర్థికి ఓటు చేయడానికి ఎక్కువ ఇష్టపడతారు. సామాజిక శాస్త్రాలు సైద్ధాంతికమైనవి. అవి, విషయంలో సాధారణ సంబంధాలను వివరించడానికి ప్రయత్నించే తార్కిక సంబంధమైన ప్రతిపాదనల సంగ్రహ సంక్లిష్ట పరిశీలనలను సంక్షిప్త పరచడానికి ప్రయత్నిస్తాయి. సామాజిక శాస్త్రాలు నైతికపర మైనవికావు. ఉదాహరణకు సమాజశాస్త్రజ్ఞులు ఒక ప్రత్యేకమైన సామాజిక చర్యలు తప్పో, ఒప్పో చర్చించరు. కానివాటిని కేవలం వివరించడానికి మాత్రమే ప్రయత్నిస్తారు.

చివరగా, సామాజిక పరిశోధనాపద్ధతులన్నీ శాస్త్రానికి సంబంధించిన సాధారణ లక్షణాలకు అధీనమై ఉంటాయని తెలుసుకోవడం ముఖ్యం. చాలా విధాలుగా, ఈ రోజుల్లోని సమాజ శాస్త్రజ్ఞులు ఉపయోగిస్తున్న నియంత్రణ చేసిన ప్రయోగం, తమ పరిశోధనకు సంబంధించిన శాస్త్రీయ లక్షణాన్ని నిర్ధారిస్తున్నది. అదే విధంగా సమాజశాస్త్రజ్ఞులు వాడుతున్న విషయపరిశీలన, నిర్ణీత సామాజిక పరిస్థితికి సంబంధించిన చాలా అంశాల సమగ్రవివరణను సూచిస్తుంది. సహభాగ పరిశీలనలో పరిశోధకుడు అధ్యయనం చేస్తున్న సంఘటన లేదా సమూహంలో సభ్యుడు కావడానికి ప్రయత్నిస్తూ, దానికి సంబంధించిన గరిష్ఠ సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తాడు. పరిశోధకుడు స్వయంగా వాస్తవిక సామాజిక సంఘటనతో ప్రమేయమేర్పరచుకోవడంవల్ల అతడు ఇంకోవిధంగా సాధ్యంగాని రీతిలో ఎంతోగొప్ప విజ్ఞానాన్ని సంపాదించేస్థితిలో ఉంటాడు. అదేవిధంగా సామాజిక పరిశోధకులు, సామాజిక ప్రవర్తనను పరిశీలించడంలోనూ, అవగాహన చేసుకోవడంలోనూ తమకు సహాయపడే శాస్త్రీయ పరిశోధనాపద్ధతులపై ఆధారపడతారు. ఆవిధంగా ఈ శాస్త్రాలు పరిశీలన, హేతువులమీద ఆధారపడిన అనుభవికమైనవి. అలౌకిక ప్రకటనలమీద ఆధారపడినవికావు. అందువల్ల వాటి ఫలితాలు ఊహాకల్పితాలుకావు. శాస్త్రజ్ఞులు, తమ పరిశోధన తొలిదశలో ఊహాకల్పన చేసేవారు. అయితే వాళ్ళు తమ ఊహాకల్పనలకు శాస్త్రీయ అన్వేషణలుగా ప్రకటించేముందు వాటిని వాస్తవపరీక్షకు గురిచేసేవారు. అందువల్ల సమాజ శాస్త్రాభివృద్ధి అవకాశాల గురించి సామాజిక శాస్త్రజ్ఞులు సందేహపడాల్సిన అవసరంలేదు. అయితే పరిమితమైన దత్తాంశాలకు వర్తించే ప్రత్యేక సిద్ధాంతాలను రూపొందించడానికి విస్తృత ప్రయోజనమున్న సాధారణ సిద్ధాంతాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్నారు.

## 4.8 సారాంశం

ఈ భాగంలో మనం శాస్త్రమంటే ఏమిటి, సామాజిక దృగ్విషయానికి శాస్త్రీయ పద్ధతిని అనువర్తించడాన్ని తెలుసుకున్నాము.

వ్యవస్థీకృతమైన విజ్ఞానరాశిని శాస్త్రంగా నిర్వచించినారు. శాస్త్రాల నిర్మాణానికి సహాయపడే వివిధ ప్రక్రియలను సూచిస్తున్న సమష్టిపదమే శాస్త్రీయపద్ధతి. విస్తృతార్థంలో శాస్త్రీయ లేదా ఇతర నిష్పాక్షిక, వ్యవస్థీకృతమైన విజ్ఞానాన్ని పొందే పరిశీలనాపద్ధతి ఏదైనా శాస్త్రీయ పద్ధతే. శాస్త్రం తార్కిక హేతువు మీద ఆధారపడి ఉంటుంది. ఈ తార్కిక వివేకభావం శాస్త్రీయ పద్ధతికి ముఖ్యమైన రెండు భిన్న తార్కికపద్ధతుల అభివృద్ధికి దారి తీసిం ది. అవి, నిగమనతర్కం, ఆగమనతర్కం. నిగమన పద్ధతి సాధారణీకరణాల నుంచి లేదా సాధారణం నుంచి ప్రత్యేకానికి లేదా ప్రత్యేకమైన సందర్భానికి సిద్ధాంతాన్ని అనువర్తించడం ద్వారా తీర్మానాలు సాధిస్తుంది. ఆగమనతర్కం అట్లాకాకుండా, పరిశీలించిన దత్తాంశం నుంచి ప్రారంభిస్తుంది. పరిశీలించిన వస్తువుల మధ్య సంబంధాన్ని వివరిస్తున్న సాధారణీకరణను అభివృద్ధి చేస్తుంది. ఇంకో విధంగా చెప్పాలంటే ఆగమన హేతువు ప్రత్యేక సందర్భంతో ప్రారంభమై సాధారణ సూత్రాలను అభివృద్ధి చేస్తుంది. మానవులకు అదనంగా ప్రత్యేకంగా ప్రసాదిత గణమైన మానవుల మస్తిష్కాలమధ్య లేదా మస్తిష్కాంతర పరస్పర చర్యల ఫలితమైన సామాజిక దృగ్విషయంతో సమాజ శాస్త్రజ్ఞుల ప్రాథమిక సంబంధం ఉంటుంది. సామాజిక ప్రవర్తనకు సంబంధించిన హేతుబద్ధ అవగాహన సమాజశాస్త్రం లక్ష్యంగా ఉంటుంది.

B R A O U

## 4.9 పదకోశం

శాస్త్రం : వ్యవస్థీకృతమైన విజ్ఞానరాశి.

శాస్త్రీయ పద్ధతి : శాస్త్రాల నిర్మాణానికి సహాయపడే వివిధ ప్రక్రియలను సూచిస్తున్న పదమే శాస్త్రీయ పద్ధతి. విస్తృతార్థంలో , శాస్త్రీయ లేదా, ఇతర నిష్పాక్షిక వ్యవస్థీకృతమైన విజ్ఞానాన్ని పొందే పరిశీలనాపద్ధతి ఏదైనా శాస్త్రీయ పద్ధతి.

నిగమన పద్ధతి : సాధారణీకరణాల నుంచి లేదా సాధారణం నుంచి ప్రత్యేకానికి లేదా ప్రత్యేకమైన సందర్భానికి సిద్ధాంతాన్ని అనువర్తించడం ద్వారా తీర్మానాలు సాధిస్తుంది.

ఆగమన తర్కం : ఆగమన తర్కం పరిశీలించిన దత్తాంశం నుంచి ప్రారంభిస్తుంది. పరిశీలించిన వస్తువుల మధ్య సరిసంధాన్ని వివరిస్తున్న సాధారణీకరణను అభివృద్ధి చేస్తున్నది. ఇంకో విధంగా చెప్పాలంటే ఆగమన హేతువు ప్రత్యేక సందర్భంతో ప్రారంభమై సాధారణ సూత్రాలను అభివృద్ధి చేస్తుంది.

## 4.10 చదవదగిన గ్రంథాలు


1. Babbie, E.R. — Survey Research Methods,
2. Beveidge, W.B — The Art at Scientific Investigation·
3. Franklin, B.J. and Harold W. Osborne(Eds.) — Research Methods : Issues and Insights,
4. Goode W. J. and Hatt, P.K. — Methods in Social Research.
5. Kaplan, A. — The Conduct of Inquiry,
6. Sadhu, A.N. and Singh, A — Research Methodology in Social Sciences,
7. Wallace, Walter — The Logic of Science in Sociology.
8. Wilkinson, and Bhandarkar, — Methodology and Techniques at Social Research,


BRAOU

## 4.11 నమూనా ప్రశ్నలు

**I. కిందివాటికి 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. శాస్త్రాన్ని నిర్వచించి, శాస్త్రీయపద్ధతి స్వభావాన్ని వివరించండి.
2. శాస్త్రీయపద్ధతి లక్షణాలను వివరించండి.
3. సమాజశాస్త్రం శాస్త్రమా? వివరించండి.

**II. కిందివాటికి 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సామాజిక దృగ్విషయ స్వభావాన్ని గురించి సంక్షిప్త వివరణ ఇవ్వండి.
2. నిగమన లేదా ఆగమన తర్క స్వభావాన్ని సంక్షిప్తంగా వివరించండి.
3. శాస్త్రీయపద్ధతి ప్రధాన లక్షణాలు ఏమిటి.

# భాగం-5 : దత్తాంశ సేకరణ పద్ధతులు, శాంప్లింగ్ పద్ధతి

విషయక్రమం

5.0 లక్ష్యాలు, ఉద్దేశాలు.
5.1 పరిచయం.
5.2 సమాజ శాస్త్ర పరిశోధనలోదత్తాంశం.
    5.2.1 ప్రధాన, అప్రధానదత్తాంశం.
5.3 ప్రధాన దత్తాంశ సేకరణ పద్ధతులు.
    5.3.1 పరిశీలన.
    5.3.2 ఇంటర్వ్యూ.
    5.3.3 పోస్టు ద్వారా పంపిన ప్రశ్నావళి.
5.4 అప్రధాన దత్తాంశం ఆధారాలు.
    5.4.1 వ్యక్తిగత రికార్డులు.
    5.4.2 ప్రభుత్వ రికార్డులు.
5.5 శాంప్లింగ్ పద్ధతులు.
    5.5.1 సాధారణ యాదృచ్ఛిక శాంపుల్.
    5.5.2 స్తరిత యాదృచ్ఛిక శాంపుల్.
    5.5.3 బహుదశ శాంపుల్.
    5.5.4 ఉద్దేశపూర్వక శాంపుల్.
5.6 సారాంశం.
5.7 పదకోశం.
5.8 చదవదగిన గ్రంథాలు.
5.9 నమూనా ప్రశ్నలు.

## 5.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఈ భాగంలో సామాజిక శాస్త్రాలు పరిశోధనకు ఉపయోగకరమైన దత్తాంశసేకరణ పద్ధతులను వివరించడం జరిగింది. చివరగా అత్యంత విలక్షణమైన శాంప్లింగ్ పద్ధతులను గురించి మీకు అర్థమయ్యేటట్లు చర్చించడం జరిగింది. ఈ భాగం చదివిన తరువాత మీరు దత్తాంశ సేకరణ పద్ధతులను వివరించగలరు. శాంప్లింగ్ పద్ధతులను వివరించగలరు.

## 5.1 పరిచయం

కిందటి భాగంలో మనం శాస్త్రం, శాస్త్రీయ పద్ధతులను గురించి తెలుసుకొన్నాం. శాస్త్రజ్ఞుడి పని కొన్ని విషయాలపట్ల అతనికి ఉన్న అసక్తికారణంగా ప్రారంభమౌవుతుంది. మొదట అతడు విజ్ఞానాన్ని సిద్ధాంతరూపంలో సమకూర్చుకుంటాడు. ఈ విజ్ఞానం ఆధారంగా సాధారణ సంబంధాల సముదాయానికీ, దృగ్విషయానికీ పరస్పర సంబంధాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తూ, సిద్ధాంతాన్ని అభివృద్ధి చేస్తాడు. ఈ సిద్ధాంతాన్ని పరీక్షించడానికి పరికల్పనలను రూపొందిస్తాడు. పరికల్పనలు తరువాత



BRAOU

కార్యవర్తనలలోకి మారుతాయి. తరువాత అవసరమైన దత్తాంశ సేకరణ జరుగుతుంది. ఈ ఖండికలో మనం సామాజిక శాస్త్రాల పరిశోధనకు ఉపయోగకరమైన దత్తాంశ సేకరణ పద్ధతులను తెలుసుకుందాం.

## 5.2 సమాజ శాస్త్ర పరిశోధనలో దత్తాంశం

ఏ శాస్త్రంలోని పరిశోధన అయినా ప్రాథమికంగా, క్రమపద్ధతిలో శాస్త్రీయంగా సేకరించిన దత్తాంశాన్ని ఆపేక్షిస్తుంది. ఏపరిశోధనకైనా దత్తాంశ సేకరణ అత్యవసరమైన భాగం. ఇతర శాస్త్రాలలో మాదిరిగా సామాజికశాస్త్ర పరిశోధనలో సమాచార సేకరణ పద్ధతులు అంతగా అభివృద్ధి చెందలేదు, క్రమబద్ధంకాలేదు. వాటిని వివరించే అనుభవం, సాహిత్యం ఎంతో ఉంది. అయితే ఇది ఖచ్చితమైన, సందర్భశుద్ధిగల సూత్రాల సముదాయంగాగానీ సైద్ధాంతిక రచనగా గానీ పరిగణన పొందలేదు. శాస్త్రీయ ప్రక్రియద్వారా ఏర్పడేదే దత్తాంశం.

### 5.2.1 ప్రధాన, అప్రధాన దత్తాంశం

సామాజిక శాస్త్రాల పరిశోధనకవసరమైన దత్తాంశం రెండు రకాలుగా ఉంటుంది.

1. ప్రధాన దత్తాంశం. 2. అప్రధానదత్తాంశం. ఈ రెండింటిలోనూ ప్రధానదత్తాంశం అసలైన ప్రప్రథమమైన దత్తాంశం. ఈ దత్తాంశాన్ని పరిశోధకుడు లేదా అతని ప్రతినిధులు మొదటి సారిగా సేకరిస్తారు. అప్రధాన దత్తాంశం దీనికి భిన్నంగా ఉంటుంది. భిన్నవ్యక్తుల భిన్న ప్రయోజనాలకోసం ముందుగానే సేకరించి పెట్టినవీ, పరిపాలనకు సంబంధించిన రికార్డులలో దత్తాంశ సేకరణ-పద్ధతులు

సిద్ధంగా లభ్యమవుతున్నవీ, అధికార, వ్యక్తిగతపత్రాలూ అప్రధాన దత్తాంశమవుతుంది. ఇంకోవిధంగా చెప్పాలంటే ముడిరూపంలో పొందిన ప్రప్రథమక్షేత్ర దత్తాంశం ప్రధాన దత్తాంశమవుతుంది. పత్రాలూ రికార్డులలో లభ్యమయ్యే వర్గీకృత దత్తాంశం అప్రధాన దత్తాంశమవుతుంది. అయితే ఒకప్పుడు ప్రధాన దత్తాంశంగా ఉన్నది మరొకప్పుడు అప్రధాన దత్తాంశంగా మారవచ్చు. అంటే ఒకమారు ప్రధాన దత్తాంశాన్ని వాడిన తరువాత, దత్తాంశం దాని మూలగుణం అప్రధానంగా మారుతుందని అర్థం.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

16. దత్తంశం అంటే ఏమిటి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

17. ప్రధాన దత్తాంశం, అప్రధాన దత్తాంశం అంటే ఏమిటి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 5.3 ప్రధాన దత్తాంశ సేకరణ పద్ధతులు

సాధారణంగా, పరిశీలన, ఇంటర్వ్యూ, ప్రశ్నావళి వంటి పద్ధతుల ద్వారా ప్రధాన దత్తాంశాన్ని సేకరిస్తారు. అప్రధాన దత్తాంశాన్ని అట్లా గాకుండా ప్రచురించిన లేదా ప్రచురించని వ్యక్తిగత, ఆధికారిక పత్రాలనుంచి సేకరించవచ్చు. దత్తాంశాన్ని ఎంపిక చేసుకోవడం, ఎంపిక చేసుకొన్న దత్తాంశాన్ని సేకరించే పద్ధతి కిందపేర్కొన్న అంశాలమీద ఆధారపడి ఉంటుంది. 1. పరిశోధకుడు ఎంపిక చేసుకొన్న సమస్య

BRAOU

స్వభావం. 2. అధ్యయన ఉద్దేశం, పరిధి, 3. పరిశోధకుడికి ధనం, సమయం రూపాలలో లభ్యమయ్యే వనరులు. 4. విచారణ యూనిట్, ఏమైనప్పటికీ సామాజిక శాస్త్రాలలోని అనేక పరిశోధన సమస్యలు, దత్తాంశ సేకరణ సాధనాలలోని ఏదో ఒక సాధనం ద్వారా ప్రధాన దత్తాంశానికి సంబంధించిన వ్యవస్థీకృతమైన సేకరణను అపేక్షిస్తాయి. ఈ విధానాన్ని సాధారణంగా 'క్షేత్రకృషి' అని అంటారు. ప్రధాన దత్తాంశాన్ని సేకరించడానికి సహాయపడుతున్న క్షేత్రకృషి పద్ధతులను ఒకదాని తరవాత ఒకటిగా చర్చిద్దాం.

### 5.3.1 పరిశీలన (Observation)

మనచుట్టూ ఉన్న దృగ్విషయాన్ని గురించి సమాచార సేకరణకు సంబంధించిన సాంప్రదాయిక, ప్రాథమికమైన పద్ధతే పరిశీలన. అయితే అన్ని పరిశీలనలు శాస్త్రీయం కాదు. శాస్త్రీయ పరిశీలన, పరిశీలకునికి సంబంధించిన వ్యవస్థీకృత పద్ధతి. క్రమశిక్షణను ఆపేక్షిస్తున్నది. పరిశోధకుడు, పరిశోధనాపద్ధతి క్రమంలో వ్యవస్థీకృతంగా శిక్షణ పొందిఉంటాడు. కాబట్టి దృగ్విషయానికి సంబంధించిన అతని పరిశీలనలు వాస్తవంగా శాస్త్రీయమై ఉంటాయి. జైవిక శాస్త్రజ్ఞులు, భౌతికశాస్త్రజ్ఞులు, ఖగోళశాస్త్రజ్ఞులు ఇంకా ఇతర ప్రకృతి శాస్త్రజ్ఞుల విజ్ఞానరాశి, ప్రయోగశాలలో కంటే, తమ స్వాభావిక పరిసరాలలో దృగ్విషయాన్ని గురించి శతబ్దాలుగా చేస్తున్న వ్యవస్థీకృత పరిశీలనల మీదనే నిర్మితమైంది. సాధారణ పునరభ్యసన సాధనంగా చూస్తే సామాజికశాస్త్ర పరిశోధనలో కూడా పరిశీలన ఖచ్చితంగా సరిసమానమైన ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నది. ప్రకృతిలో స్వయంప్రేరకంగా ఏర్పడుతున్న సంఘటనల మధ్యగల ప్రాముఖ్యమైన పరస్పర సంబంధాలను అన్వేషించేదే పరిశీలనోద్దేశం. పరిశీలకుడు, తాను పరిశీలించిన పరిస్థితికి సంబంధించిన అతిముఖ్యమైన వాస్తవాలను ఆ విధంగా పేర్కొనగలుగుతాడు. శాస్త్రీయ పరిశోధనలో కిందపేర్కొన్న భాగాలు ముఖ్యమైనవి. 1. పాల్గొనే వ్యక్తులు 2. పరిస్థితి 3. ఉద్దేశం 4. ప్రక్రియలో ఏర్పడే సంఘటనల పౌనఃపున్యం, కాలవ్యవధి 5. ప్రతి సంఘటనలో పాల్గొనే వ్యక్తుల సామాజిక ప్రవర్తన పరిశోధకుడు, ఒక పరిశీలకుడిగా కింద పేర్కొన్నటువంటి వివిధ అంశాలను మనసులో ఉంచుకోవలసి ఉంటుంది. 1. సమూహానికి చెందిన సభ్యులమధ్యగల పరస్పర చర్యలు, పరస్పర సంబంధాలు 2. వ్యక్తిని లేదా సమూహప్రవర్తనను నిర్దేశించే విలువలు కట్టుబాట్లకు సంబంధించిన పాత్ర మొదలైనవి.

#### సహభాగి లేక సహభాగేతర పరిశీలన

పరిశీలన, స్వాభావిక లేదా వాస్తవ జీవనసరళి (అనియంత్రిత పరిస్థితి)లో, లేదా ప్రయోగశాల నియంత్రిత పరిస్థితి)లో చోటుచేసుకోవచ్చు. పరిశీలకుడు స్వయంగా, తాను పరిశీలిస్తున్న సమూహంలో చురుగ్గా పాల్గొనవచ్చు (సహభాగి పరిశీలన) లేదా అతడు బయటి నుంచి (సహభాగేతర పరిశీలన), తాను పరిశీలిస్తున్న ప్రజలకు తన ఉనికి తెలియకుండా (ప్రచ్ఛన్న పరిశీలన) పరిశీలించవచ్చు. అదేవిధంగా పరిశీలనాత్మక విధానాలు పూర్తి సమ్యత (సుసంబద్ధంకాని పరిశీలన) నుంచి ముందుగా ఏర్పరచుకొన్న వివరణాత్మకమైన సాధారణ ప్రశ్నావళి (సుసంబద్ధమైన పరిశీలన)కి మారవచ్చు. ఒక ప్రత్యేకమైన అధ్యయనంలో ఏకమైన పరిశీలనాత్మక పద్ధతిని ఎన్నుకోవాలనే విషయం, అధ్యయన ప్రయోజనంమీద ఆధారపడి ఉంటుంది. అయితే సామాజిక సంబంధాలను గురించి ప్రజలకున్నటువంటి విజ్ఞానాన్ని అనియంత్రిత పరిశీలన- సహభాగి లేదా సహభాగేతర పరిశీలనలనుంచి ఎక్కువగా ఉత్పన్నం చేయవచ్చు. పరిశీలనా విధానం లేదా పద్ధతి ఏదైనప్పటికీ పరిశీలన ననుసరిస్తున్న పరిశోధకుడు, దేన్ని పరిశీలించాలి? పరిశీలనలను ఎట్లా నమోదుచేయాలి? పరిశీలనల ఖచ్చితత్వాన్ని ఎట్లా కాపాడాలి? అనేవిషయాలను గురించి నిశ్చయమైన నిర్ణయాలతో ఉండాలి. అట్లాలేకపోతే ప్రతి పరిశీలనాపద్ధతికీ దాని ప్రయోజనాలూ పరిమితులూ దానికి ఉంటాయి.

సామాజిక, సామాజిక మానవశాస్త్ర పరిశోధనలో సహభాగి పరిశీలన చాలా ప్రసిద్ధిపొందింది. దత్తాంశసేకరణ కోసం ఈ పద్ధతి క్రమాన్ని విస్తారంగా వాడుతున్నారు. ఈ పద్ధతిలో పరిశోధకుడు ఎంపిక చేసుకొన్న సమూహం లేదా సముదాయంలోని ప్రజల దైనందిన కార్యకలాపాలలో స్వయంగా పాల్గొంటున్నందువల్ల అతని అధ్యయనానికి అవసరమైన ప్రప్రథమ అనుభవాన్ని సమాచారాన్ని పొంద

BRAOU

గలుగుతున్నాడు. ఈ పద్ధతిలో పరిశోధకుడు, తనకు సంపూర్ణమైన సుసంగతమైన సమాచారాన్ని సమకూరుస్తున్నటువంటి ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరుచుకొనే అవకాశం ఉంది. సమూహానికి తెలిసిగానీ తెలియకుండా గానీ బయటి వ్యక్తి ఉనికి సమూహ పరిస్థితులను వక్రీకరిస్తుందనీ, సమూహప్రవర్తనను మారుస్తుందనీ చెప్పడం జరుగుతోంది. అంతేగాకుండా లౌకిక, స్థానిక పరిణామాల రెండింటిలోను దృగ్విషయ పరిశీలన, సామాజిక పరిశోధనలో పరిమిత కారకమైన ధనం, కాలాలకు సంబంధించి అధిక వనరులను అపేక్షిస్తున్నది. పరిశీలకుడు అవకాశం వచ్చేవరకు లేదా సందర్భం దానంతటదే ఏర్పడేవరకు ఓపికతో నిరీక్షించాలి. పరిశీలకుడు ఉద్రేకంతో స్థానిక సమస్యలు, పరిస్థితులతో స్వయంగా ఐక్యమైపోకూడదు. ఏమైనప్పటికి పరిశోధకుడు తన సందేహాలు తీరేవరకు, సమాచారంలోని ఖాళీలు నిండేవరకు స్థానిక ప్రజలతో సందర్భోచిత ఇంటర్వ్యూలు జరపడంద్వారా సమాచారాన్ని ప్రతినియుక్తం (Substitute) చేయవచ్చు.

ఈ పరిశీలనలోని గుణాలు, పరిమితులు అన్నీ కూడా ఎక్కువగా పరిశీలకుడి మీదనే ఆధారపడి ఉంటాయి. అతడు వృత్తిపరంగా నిజాయితీగానూ, తన విధానంలో విషయపరంగానూ ఉండాలి. శాస్త్రీయ పరిశీలనలో శిక్షణ దత్తాంశ సముదాయాలు కొంతవరకు ఈ పద్ధతిలోని లోపాలను నిరోధించవచ్చు. ఏమైనప్పటికి రూపొందించబడిన పరిశోధనకు సంబంధించిన ప్రయోజనానికి సహాయ పడేమేరకు, ప్రణాళికాబద్ధమైన, క్రమబద్ధంగా నమోదైన విశ్వసనీయమైన విలువగల సమాచారాన్ని అందించేమేరకు పరిశీలన పరిశోధకుడికి శాస్త్రీయ పరికరంగా తయారయింది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

18. సహభాగి లేక సహభాగేతర పరిశీలన అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

### 5.3.2 ఇంటర్వ్యూ (Interview)

సామాజిక శాస్త్రాలలో పరిశోధనకు ఉపయోగకరమైన ప్రధాన దత్తాంశ సేకరణలో ఇంటర్వ్యూ మరొక పరికరం. ఇంటర్వ్యూ అంటే ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంభాషణ. ఇందులో ఇంటర్వ్యూ చేసే వ్యక్తి, చేయబడే వ్యక్తి ఉంటారు. మొదటివ్యక్తి రెండోవ్యక్తి నుంచి కొంత సమాచారాన్ని పొందుతాడు. ఇంకోవిధంగా చెప్పాలంటే పరిశోధకుడు వ్యవహర్త అర్థవంతంగా కొంతకాలం పరస్పరం చర్చించే సామాజిక ప్రక్రియే ఇంటర్వ్యూ. ఇందులో ఒకరు ప్రశ్నలడిగితే మరొకరు సమాధానాలిస్తారు. ఇంటర్వ్యూలో పరిశోధకుడు ప్రత్యక్షంగా వ్యవహర్తకుఎదురుగా కూర్చొని ప్రశ్నలడుగుతూ, ఆ ప్రశ్నలిచ్చే సమాచారాన్ని రాసుకొంటాడు. ఈ విధమైన దత్తాంశ సేకరణ పద్ధతిని సామాన్యంగా సామాజిక శాస్త్ర పరిశోధనలో వాడతారు.

ఇంటర్వ్యూ ముందు ముఖ్యమైన నిబంధనలు :

విజయవంతమైన ఇంటర్వ్యూముందు ముఖ్యమైన నిబంధనలు అవసరం. మొదటిది అపేక్షిత సమాచారం వ్యవహర్త దగ్గర లభ్యంకావాలి లేదా అతనికి ప్రవేశ సాధ్యంఉండాలి. అతని దగ్గర సమాచారం లేక పోతే ప్రశ్నలకు సమాధానం చెప్పలేడు. రెండోది వ్యవహర్తకు తనసుంచి ఆశిస్తున్న విషయానికి సంబంధించిన అవగాహన జ్ఞానంఉండాలి. ఏది సుసంగతం? ఎట్లా సమాధానం చెప్పాలనే విషయాలను గురించి అతడు నిర్ణయించుకోగలిగి ఉండాలి. అంటే వ్యవహర్త సమాచారరాశి నుంచి సందర్భోచితమైనదాన్ని గ్రహించాలి. ప్రశ్నలకు ఎంత మేరకు సమాధానం చెప్పాలో నిర్ణయించుకోవాలి. తన సమాధానాలను ఏ అంశాలకు సంబంధించి వ్యక్తం చేయాలనే విషయాన్ని నిర్ణయించుకోవాలి.

BRAOU

మూడోది ప్రశ్నలకు ఖచ్చితంగా సమాధానమివ్వడానికి వ్యవహర్త విషయంలో ప్రేరణ ఉండాలి. ఇది సహకరించాలనే అతని ప్రాథమిక నిర్ణయం, ఇంటర్వ్యూ లో కొనసాగాలనే తరవాత నిర్ణయాలతో కూడి ఉంటుంది.

ఇంటర్వ్యూ చేసే వ్యక్తి పని కింది విధంగా ఉంటుంది. 1. అతనికి లేదా ఆమెకు సంబంధించిన శాంపుల్ సభ్యులను నిర్దేశించడం. 2. ఆ సభ్యులతో ఇంటర్వ్యూలు సంపాదించడం. 3. వాళ్ళను ప్రశ్నించి, సమాధానాలను క్రమపద్ధతిలో నమోదు చేయడం. మామూలుగా వ్యవహర్తలను నిర్దేశించుకోవడంలోనే పరిశోధకుడు తన పనికాలాన్ని ఎంత వ్యయ పరుస్తాడనే విషయాన్ని ఉపేక్షించకూడదు. వ్యవహర్తను నిర్దేశించుకొన్న తరవాత పరిశోధకుడు అతనినుంచి ఇంటర్వ్యూ సంపాదించవలసి ఉంటుంది. ఇంటర్వ్యూ చేసే వ్యక్తిపరిచయ అభిప్రాయాలు, లక్ష్యం, విధానాలు, వ్యవహర్త సహకరించడంలో ప్రేరణను వృద్ధిపరచేవిగా ఉండాలి. సహకరించడానికి తక్కువగా ఇష్టపడుతున్న వారిని తనవైపు మరల్చుకోవడానికి ఇంటర్వ్యూ ప్రారంభించే విధానం చాలా ముఖ్యమైనది. అంతేగాక, ప్రశ్నలడగడం, సమాధానాలను రికార్డుచేయడం వీటిలో ఏకరూపతను సాధించడం ఇంటర్వ్యూ చేసే వ్యక్తి ధ్యేయం.

సుసంబద్ధమైన ఇంటర్వ్యూ, సుసంబద్ధంకాని ఇంటర్వ్యూ :

ప్రస్తుతం ఇంటర్వ్యూకు సంబంధించి ప్రముఖమైన రెండురకాలను సంక్షిప్తంగా చర్చిద్దాం. 1. సుసంబద్ధమైన ఇంటర్వ్యూ 2. సుసంబద్ధంకాని ఇంటర్వ్యూ. సుసంబద్ధమైన ఇంటర్వ్యూలో పూర్వ నిర్ధారిత ప్రశ్నల సముదాయం ఉంటుంది. అంతేగాక ఇందులో, ఉన్నతంగా ప్రామాణీకరించిన నమోదు పద్ధతుల ప్రమేయం ఉంటుంది. ఇది ఇంటర్వ్యూ ప్రశ్నావళి గాకుండా సుసంబద్ధ ఇంటర్వ్యూలో ఎక్కువగా నిర్ణీత ప్రశ్నలను ఉపయోగించడం జరుగుతుంది. ఈ ప్రశ్నలలో వ్యవహర్తల సమాధానాల పరిధి, నిర్ణీతమైన పూర్వ నిర్ధారిత ప్రత్యామ్నాయాలకు పరిమితమై ఉండే క్లోజ్‌డ్-ఎండెడ్ ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. సుసంబద్ధ ఇంటర్వ్యూలకు వ్యతిరేకంగా సుసంబద్ధంకాని ఇంటర్వ్యూలు ఉంటాయి. వ్యవహర్తలను ప్రశ్నించే విధానానికి సంబంధించి అత్యధిక నమ్యత దీని లక్షణం. ఈ పద్ధతి ఇంటర్వ్యూలు, తయారైన జాబితాకు సంబంధించిన పూర్వ నిర్ధారిత ప్రశ్నలను అడగడమనే పద్ధతిని అనుసరించవు. వ్యవహర్తలకు తమ యథార్థ అనుభవాలను స్వేచ్ఛగా, నిర్మొగమాటంగా చెప్పడానికి ప్రోత్సాహం ఉంటుంది. ఇందులో ఇంటర్వ్యూచేసే వ్యక్తి నిర్దేశం స్వల్పంగా ఉండవచ్చు లేదా అసలు లేకుండా పోవచ్చు. అంతేగాక ఏవైన అనుబంధ ప్రశ్నలు అడగడానికీ, పరిస్థితి కనుగుణంగా కొన్ని ప్రశ్నలను వదలివేయాడానికి ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి స్వేచ్ఛ ఉంటుంది. అయితే ఇట్లాంటి నమ్యత తరచుగా ఇంటర్వ్యూల మధ్య తులనాత్మకత కొరవడేటట్లు చేస్తున్నది. అంతే గాక సుసంబద్ధ ఇంటర్వ్యూ సందర్భంలో సేకరించిన సుసంబద్ధమైన సమాధానాలకంటే, సుసంబద్ధంకాని సమాధానాల విశ్లేషణ అధిక క్లిష్టతతోనూ కాలవ్యయంతోనూ కూడుకొన్నది.

ఇంటర్వ్యూకు సంబంధించిన సహకారాన్ని పొందడానికి ప్రతిఒక్కరినీ వ్యక్తిగతంగా కలుసుకొని అవసరమైన సమాచారాన్ని పూర్తిగా సంపాదించడంలో మంచి ఫలితాలను పొందవచ్చు. ఆ స్థలంలో ఉన్నటువంటి పరిశోధకుడు, వ్యవహర్తలకు ప్రశ్నలను వివరించడం, విషయాలను విశదపరచడం ద్వారా, ఖచ్చితం కానట్లుగా కన్పించే, అసంగతమైన సమాధానాలవల్ల ఏర్పడే గందరగోళాన్ని తొలగించవచ్చు. ఏమైనప్పటికి ఇంటర్వ్యూల సమర్థత ఇంటర్వ్యూ చేసే వ్యక్తులకున్న మంచి శిక్షణ, నైపుణ్యాల మీద ఆధారపడి ఉంటుంది. అంతేగాక ఆ వ్యక్తులపై ఉన్న సుశిక్షితమైన పర్యవేక్షణ మీద కూడా ఆధారపడి ఉంటుంది. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి పనికి సంబంధించిన వర్ణన వాంఛనీయమైన అనేక వ్యక్తిగత లక్షణాలను సూచిస్తుంది. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి ప్రథమ సమావేశంలోనే సుహృద్భావాన్ని కలిగించాలి. అతడు కొంత సామాజిక జ్ఞానాన్ని యుక్తినీ, కలిగి ఉండాలి. చాలావరకు వ్యక్తిగతమైన గుణాలు వాంఛనీయం కావచ్చు. అయితే ఇంటర్వ్యూ విజయవంతం కావడానికి నిజాయితీ, ఆసక్తి, ఖచ్చితత్వం, అనుసరణీయత, మూర్తిమత్వం, స్వభావం అనే గుణాలు ప్రధానమైనవి.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి**

19. సుసంబద్ధమైన ఇంటర్వ్యూ, సుసంబద్ధంకాని ఇంటర్వ్యూ అంటే ఏమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

### 5.3.3 పోస్టుద్వారా పంపిన ప్రశ్నావళి

ఒక విషయానికి సంబంధించిన ప్రశ్నల సముదాయమే ప్రశ్నావళి. ఇందులోని ప్రశ్నలు వ్యవస్థీకృతమైన, తార్కికమైన పద్ధతిలో ఏర్పాటై ఉంటాయి. ప్రశ్నావళి టైప్ చేసిందికావచ్చు లేదా ముద్రించిందికావచ్చు. శాంపుల్‌గా గ్రహించిన వ్యవహర్తలకు ప్రశ్నావళి ప్రతులను పోస్టుద్వారా పంపడంవల్ల దీనిని 'పోస్టుద్వారా పంపిన ప్రశ్నావళి' అని అంటారు. ఈ ప్రశ్నావళిని స్వీకరించిన వ్యవహర్తలు, అందులోని ప్రశ్నలను చదివి, అర్థంచేసుకొని, సమాధానాలకోసం నిర్దేశించిన జాగాలలో తమ సమాధానాలను రాసిపంపిస్తారని ఆశించడం జరుగుతుంది. ఈ పద్ధతి సరైనదోకాదో అనే విషయం అపేక్షిత సమాచారరకం, ప్రశ్నావళిని అందుకొన్న వ్యవహర్తలరకం, వ్యవహర్తల ప్రవేశార్హతలపై ఆధారపడి ఉంటుంది.

పరిశోధకుడు ప్రశ్నావళిని పోస్టు చేసేముందు ఒకసారికంటే ఎక్కువసార్లు వ్యవహర్తలను కలుసుకోవడంద్వారా వాళ్ళతో సంబంధం పెట్టుకోవాలి. అప్పుడుమాత్రమే ప్రశ్నావళి ప్రతిని పంపాలి. ప్రశ్నావళితోపాటు 1. పరిశోధనపథకాన్ని ప్రారంభించిన ఏజెన్సీకి సంబంధించిన సమాచారం, 2. అధ్యయన అవసరం లక్ష్యాలు, 3. వ్యవహర్త పాత్రను వివరిస్తున్న వినతి ఉత్తరాన్ని జతపరిచి పంపాలి. ఈఉత్తరంలోనే వ్యవహర్తలకు కొన్ని స్పష్టమైన సూచలనను కూడా పొందుపరచాలి. సాధారణంగా, సత్వర సమాధానం కోసం ప్రశ్నావళి ప్రతితో పాటు చాలినన్ని స్టాంపులు గల తిరుగు టపా కవరును జతపరచాలి. ప్రశ్నావళిని స్వీకరించిన వ్యవహర్త దాన్ని పూర్తిచేసి ఆ కవరులో ఉంచి పరిశోధకుడికి పోస్టులో తిప్పి పంపుతాడు.

**ప్రశ్నావళి తయారుచేస్తున్నప్పుడు మనస్సులో ఉంచుకోవల్సిన అంశాలు**

ప్రశ్నావళిని తయారుచేస్తున్నప్పుడు వివిధ అంశాలను మనసులో ఉంచుకోవాల్సి ఉంటుంది. 1. అడగదలచిన ప్రశ్నల క్రమాన్ని పరీక్షించడం అవసరం, 2. ప్రశ్నలను సరైన రీతిలో ఉంచడం ద్వారా అనేక తిరస్కారాలను, అపార్థాలను తొలగించవచ్చు. 3. వ్యవహర్త సునిశితంగా భావించే ప్రశ్నలను లేదా వ్యవహర్తను ఇబ్బందిపెట్టే ప్రశ్నలను, వ్యవహర్త విజ్ఞానాన్నీ, తెలివిని పరీక్షించే ప్రశ్నలను అడగకూడదు. 4. ప్రశ్నావళి, సరళమైన నిర్భాగమాటమైన సూటి ప్రశ్నలతో ఉండాలి. 5. ప్రశ్నలకు సమాధానాలిచ్చే విషయంలో వ్యవహర్తకు సలహా ఇచ్చేదిగా ఉండాలి. అట్లా ఉన్నట్లయితే అవసరమైన, ఖచ్చితమైన సమాచారాన్ని పొందవచ్చు. ఆ విధమైన జాగరూకతతో కూడిన ప్రణాళిక, ప్రశ్నల భౌతిక రూపం, ప్రశ్నల ఎంపిక, నిర్మాణాలు ఖచ్చితంగా ఫలితాలనిస్తాయి. అంతేగాక వ్యవహర్తలనుంచి పొందాలనుకొన్న దత్తాంశ గుణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. వ్యవహర్తలు అనుకూలంగానూ సత్వరంగానూ, సమాధానాలివ్వడానికి ఆకర్షణీయమైన ప్రశ్నావళి ప్రేరణ కలిగిస్తుంది. ప్రశ్నావళి పరిమాణం ఎక్కువగా అధ్యయన పరిధిమీద ఆధారపడి ఉంటుంది. ఏమైనప్పటికీ సుదీర్ఘమైన ప్రశ్నావళివల్ల సమాధానాలరేటు అసంతృప్తికరంగా ఉంటుందని గ్రహించాలి. అపేక్షిత సమాచారం వ్యవహర్తలు సమాచారాన్నందించగల పరిధిలోనేఉండాలి. సంక్షిప్తంగా ప్రశ్నావళికి సంబంధించిన ఫలితాలను ప్రభావితం చేయగల అంశాలను కింది విధంగా పేర్కొనవచ్చు. 1. పరిశోధన పథకాన్ని ప్రారంభించిన ఏజెన్సీ. 2.ప్రశ్నావళి పరిమాణం, స్వరూపం 3. జతచేస్తున్న వినతి ఉత్తరం స్వభావం. 4. అడిగిన ప్రశ్నల రకం 5. సమాధానాలను నింపడంలో సౌలభ్యం. 6. ప్రశ్నావళి తిరిగి

BRAOU

పోస్టుద్వారా పంపడం మొ.వి. . సాధారణంగా సమర్థవంతమైన వ్యవహర్త సమాధానం ఇవ్వడంలో ఆలస్యం చేసేకొద్దీ అతడు దాన్ని చేయడంలో ఆసక్తి చూపడంలేదని చెప్పవచ్చు.

ప్రశ్నావళి వల్ల లాభాలు

ఈ పద్ధతివల్ల చేకూరే ప్రధాన లాభమేమంటే, అసంఖ్యాకమైన సుదూరంగావిస్తరించి ఉన్న వ్యవహర్తలనుంచి దత్తాంశాన్ని సేకరించే సౌకర్యం గలగడం. ప్రశ్నావళి పద్ధతి, పరిశోధకుల విష యంలో ఏ విధమైన ప్రత్యేక నైపుణ్యాలను లేదా శిక్షణలను కోరలేదనడం అసమంజసం. ద్రవ్యం, సమయం ఇంకా ఇతర వనరులను ఇది పొదుపుచేస్తుంది. కర్తృత్వాన్ని తెలియజేయడం ఈ పద్ధతికి చెందిన మరొక లాభం. వ్యవహర్తలకు తాము ప్రత్యేకమైన అభిప్రాయాన్ని ఉంచుకోవడం ద్వారా గుర్తించబడతామనే విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. తక్షణ సమాధానంకోసం వ్యవహర్తలమీద తక్కువ ఒత్తిడి ఉంటుంది. అయితే అక్షరాస్యతగల, చదువుకొన్న వ్యవహర్తలమీద మాత్రమే ఈ పద్ధతి పాలితం కావడం దీనికున్న ప్రధానమైన పరిమితి. భిన్న వ్యవహర్తలు ఒకే విధమైన ప్రశ్నలను వివిధ రీతులలో అన్వయం చేయడంవల్ల ఒకే రకమైన ప్రశ్నల సముదాయానికి సమాధానాలలో ఏకరూపత కొరవడడం ఈ పద్ధతికి సంబంధించిన మరొక పరిమితి. అంతేగాక నిర్ణీత ప్రశ్నలకు అతీ తంగా విషయ సేకరణ చేయడానికి పరిశోధకుడికి ప్రశ్నావళి అవకాశమివ్వడంలేదు. ప్రశ్నను తప్పుగా అన్వయం చేసుకోవడానికి, సరిపోని లేదా అసంపూర్ణ సమాచారాన్ని ఇవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఈ పద్ధతిని సరిదిద్దడానికి అవకాశంలేదు. అందువల్ల ఈ పద్ధతి ఫలప్రదం కావడమనేది వ్యవహర్తల బాధ్యతాయుత జ్ఞానం, జాగృతులమీద ఆధారపడి ఉంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

20. ప్రశ్నావళి వల్ల లాభాలేమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 5.4 అప్రధాన దత్తాంశం-ఆధారాలు.

ఇతర ఏజెన్సీలు తమ సొంత పద్ధతులలో ముందుగా విశ్లేషించి వాడుకొన్న దత్తాంశమే అప్రధాన దత్తాంశమని ప్రారంభంలోనే పేర్కొనడంజరిగింది. అలాంటి దత్తాంశం ఏఒక్కరివల్లనో సేకరించబడు తుంది. అయితే అది ప్రచురిత లేదా అప్రచురిత ప్రతుల రూపంలో ఇతరులకు లభ్యమౌతుంది. ఈ పత్రాలు రెండు రకాలుగా ఉంటాయి. 1. వ్యక్తిగతరికార్డులు 2. ప్రభుత్వ రికార్డులు. వీటిని గురించి సంక్షిప్తంగా తెలుసుకొందాం.

### 5.4.1 వ్యక్తిగత రికార్డులు లేదా పత్రాలు

గతంలో ఈ పత్రాలను వివిధ కారణాలకోసం రాశారు. ఆల్‌పోర్ట్ (1942) వీటిల్లో కొన్నింటిని కిందివిధంగా గుర్తించాడు. 1. సాహిత్య వికసనం లేదా అభిరుచి 2. వ్యక్తిగత సమ్యగ్దృష్టిని సాధించడం. 3. ఉద్రిక్తత నుంచి ఉపశమనం. 4. ద్రవ్యలాభం. 5. అమరత్వం పట్ల కోరిక. 6. సాంత్వన సాధనంగా ఒప్పుకోలు మొ.వి కిందివాటిని వ్యక్తిగతపత్రాలుగా చెప్పవచ్చు. 1. జీవిత చరిత్రలు. 2. డైరీలు 3. ఉత్తరాలు 4. జ్ఞాపికలు 5. ఆత్మకథలు. ఈ పత్రాలు ఇతర ప్రామాణికమయిన పద్ధతుల వల్ల లభించని విస్తృతమైన సమాచారాన్ని సమకూరుస్తాయి. ఇవి వ్యక్తిగత లక్షణాలు, అనుభవాలు, నమ్మకాలలోకి దృష్టిని ప్రసరిస్తాయి. ఈ విధమైన అంతర్దృష్టి సాధారణ ఇంటర్వ్యూ పద్ధతిలో అరుదుగా సిద్ధిస్తుంది. అవి అయాచితం కాబట్టి ఏ పరిశోధకుడికైనా వాళ్ళ విషయాలకు పక్షపాత రంగులు పులిమే అవకాశంలేదు. అంతమాత్రాన అవి పక్షపాతానికి అతీతంగా

BRAOU

ఉన్నాయనే అర్థంకాదు. అవి ప్రత్యేక ప్రయోజనాలకోసం ఉత్పన్నమైనాయి. కాబట్టి ప్రతిష్ఠకోసం అభిలాష లేదా ఏదో ఒక చర్యను సమర్థించుకొనే ప్రయత్నం లాంటి కారణాల వల్ల కొద్దిపాటి పక్షపాతం ఉండవచ్చు. అందువల్ల వ్యక్తిగత పత్రాలను రాయడం లోని ఉద్దేశాలను పరిగణలోకి తీసుకోవాలి. వాటి అన్వయంలో జాగ్రత్త వహించాలి. ఉన్నంతలో అవి ప్రజలు తమ సామాజిక పరిసరాల్ని ఎలా చూడగలుగుతున్నారనే విషయంలో వ్యక్తిగత, అధికార దృశ్యాన్ని ఇస్తాయి.

### 5.4.2 ప్రభుత్వ రికార్డులు

ఈ కింది పేర్కొన్నవి ప్రభుత్వం రికార్డులకు ఉదాహరణలని చెప్పవచ్చు. 1. జనాభా గణన నివేదికలు 2. మోనోగ్రాఫ్‌లు 3. వార్తాపత్రికలు 4. సాంఖ్యక సంక్షిప్తాలు. 5. అధికారిక పత్రాలూ రికార్డులు 6. సంస్థాగత , వ్యవస్థాపక దత్తాంశాలు. ఇవి చాలా సంతృప్తికరమైన, విశ్వసనీయమైన ఆధారాలు. అలాంటి ఆధారాల నుంచి సమాచారాన్ని పొందడానికి ఎక్కువ ప్రయత్నంగానీ శ్రమగానీ అక్కరలేదు. దత్తాంశానికి ఆధారమైన విషయం పరిశోధకుడి ఆసక్తులకు ప్రత్యక్ష సంబంధం ఉన్న టువంటిది కాకపోవచ్చు. అయినప్పటికీ ఈ రికార్డులు సామాజిక శాస్త్రజ్ఞులు విస్తారమైన మౌలిక దత్తాంశాన్ని సమకూరుస్తాయి. ఈ ఆధారాలవల్ల లభించే దత్తాంశాన్ని లోతైన అధ్యయనం కోసం ప్రత్యేక లక్షణాలుగల సమస్యల ఎంపికకూ, సర్వేలో లోతుగా ఇంటర్వ్యూ చేయడానికీ, ప్రత్యేకంగా సేకరించిన సమాచారాన్ని అనుహరణం చేయడానికీ లేదా తనిఖీ చేయడానికీ ఉపయోగించవచ్చు. సంస్థలు, వ్యవస్థలు ఈ విధంగా సేకరించిన దత్తాంశం, ఒక కాల పరిమితిలో ఏర్పడే ధోరణులను నిర్ధారించడానికి ఉపయోగపడుతుంది.

అయితే అట్లాంటి ఆ ప్రధాన దత్తాంశాన్ని పరిశోధన, అధ్యయనాలలో ఉపయోగిస్తున్నప్పుడు దాన్ని సక్రమంగా పరిష్కరించడం అవసరం. విభిన్న ఏజన్సీలు దత్తాంశాన్ని సేకరించడంవల్ల, ఆ దత్తాంశం పరిశోధకుడు అపేక్షించిన పద్ధతిలో లభ్యంకాకపోవచ్చు. కాబట్టి పరిశోధకుడు తన సొంత అవసరాలకు సరిపోయేటట్లుగా దత్తాంశ స్వరూపాన్ని మార్చడానికి లేదా సవరించడానికి ఎక్కువ కృషి చేయవలసి ఉంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

21. అప్రధాన దత్తాంశం ఆధారాలేమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 5.5 శాంప్లింగ్ పద్ధతులు (Sampling Techniques)

సార్వత్రిక అనువర్తనం ఉండేటట్లుగా సూత్రాలను అన్వేషించడం పరిశోధనకు సంబంధించిన మౌలిక లక్ష్యం. అందువల్ల ఈ ప్రయోజనంకోసం, సామాజిక శాస్త్రాలలోని పరిశోధనలకు సరిపోయేంత, ఖచ్చితమైన దత్తాంశమవసరమవుతుంది. ఈ దత్తాంశాన్ని పొందడానికి పరిశోధకుడు నిర్ణీత జనాభా లేదా ఎంపిక చేసుకొన్న మొత్తం జనాభా శాంపుల్‌తో పరిశోధనలు సాగిస్తాడు. శాంపుల్‌గా తీసుకొన్న మొత్తం సమూహాన్ని జనాభాగా గ్రహించాలి. జనాభా నుంచి ఎంపిక చేసుకొన్న భాగాన్ని శాంపుల్ సూచిస్తుంది. నిర్ణీత జనాభానుంచి శాస్త్రీయంగా క్రమబద్ధంగా శాంపుల్‌ను ఎంపిక చేసుకొనే పద్ధతే శాంప్లింగ్ పద్ధతి.

శాంపుల్ జనాభాకు ప్రాతినిధ్యం వహించాలనేది, దీని ప్రమాణం జనాభా పరిమాణానికి అను పాతంలో ఉండాలనేది శాంపుల్ ఎంపికలో ముఖ్యమైన అంశం. అంటే ఎంపిక చేసుకొన్న శాంపుల్ మొత్తం జనాభాకు ప్రాతినిధ్యం వహించేదిగా ఉండాలి. అట్లాంటి శాంపుల్‌ను అధ్యయనం చేయడం



BRAOU

ద్వారా జనాభాకు కొన్ని నిర్ణయాలను ఏర్పరచుకోవచ్చు. మొత్తం జనాభా పద్ధతిలో పోల్చి చూసినప్పుడు శాంపుల్ అధ్యయనంలో ఎక్కువ లాభాలున్నాయని ఇటీవల సంవత్సరాలలో గుర్తించారు. సంక్షిప్తంగా వాటిని పేర్కొందాం. 1. శాంపుల్ అధ్యయనం ధనాన్ని పొదుపుచేస్తుంది. 2. శ్రమను తగ్గిస్తుంది. క్షేత్ర కృషి, దత్తాంశ విశ్లేషణ రెండింటికీ కూడా తక్కువ సిబ్బంది సరిపోతుంది. 3. శాంప్లింగ్ కాలాన్ని ఆదా చేస్తుంది. ఈ లాభాలతో పాటు మొత్తం జనాభాను పరిశీలించిన దానికంటే శాంపుల్ పద్ధతిని అనుసరిండంవల్ల ఎక్కువ ఖచ్చితత్వాన్ని పొందవచ్చు.

ప్రాతినిధ్య దత్తాంశాల సేకరణ చేసేటప్పుడు శాస్త్రీయ పద్ధతులననుసరించి సక్రమంగా శాంపిల్స్‌ను ఎంపిక చేసుకోవలసి ఉంటుంది. అధ్యయనం చేస్తున్న జనాభాలోని ప్రతి అంశానికి శాంపుల్ గా ఎన్నిక కావడానికి సమానావకాశం ఉండేటట్లు చూడాలి. అట్లాలేనప్పుడు తీసుకొన్న శాంపుల్‌లో పక్షపాతం, దోషం ఉంటుంది. శాంపుల్ ఎంపికకు సంబంధించి వివిధ పద్ధతులున్నాయి. వాటిల్లో ప్రముఖమైన వాటిని గురించి సాధ్యమైనంత సంక్షిప్తంగా కింద పరిశీలించడం జరిగింది.

### 5.5.1 సాధారణ యాదృచ్ఛిక శాంపుల్ ( Simple Random Sample)

ఇది నిర్ణీత జనాభానుంచి శాంపుల్‌ను తీసుకొనే అతిసాధారణమైన పద్ధతి. జనాభా యూనిట్లు లక్షణాలతో నిమిత్తంలేకుండా శాంపుల్ యూనిట్లను యాదృచ్ఛికంగా తీసుకోవడం జరుగుతుంది. ఆ విధంగా ప్రతి యూనిట్ కూడా, శాంపుల్ తో ఎంపిక కావడానికి సమానమైన అవకాశాలు కలిగిఉంటుంది. అందుచేతనే దీన్ని ' సంభావ్యత శాంపుల్ ' అని కూడా అంటారు. యాదృచ్ఛిక శాంపుల్స్‌ను తీసుకోవడంలో వివిధ పద్ధతులు వాడుకలో ఉన్నాయి. వీటిలో పాతదీ, అపరిష్కృతమైనదీ లాటరీ పద్ధతి.

### 5.5.2 స్తరిత యాదృచ్ఛిక శాంపుల్ (Stratified Random Sample)

ఈ పద్ధతిలో మొత్తం జనాభాను విభిన్నస్తరాలు (సమాజస్థాయిలు) గా విభజించడం జరుగుతుంది. ప్రతిస్తరంనుంచి శాంపుల్‌ను యాదృచ్ఛికంగా తీసుకోవడం జరుగుతుంది. శాంపుల్‌ను అధిక ప్రాతినిధ్యం ఉన్నటువంటిదిగా చేయడానికి మాత్రమే జనాభాను స్తరీకరించడం జరిగింది. జనాభా నిర్వహించదగిన పరిమాణంలో ఉన్నప్పుడు రెండు పద్ధతులను ఉపయోగించడం జరుగుతుంది.

BRAOU

### 5.5.3 బహుదశ శాంపుల్ (Multistage Sample)

పరిశీలించదలచిన జనాభాగల ప్రాథమికాంశాల సమగ్ర జాబితాను సేకరించడానికి అసాధ్యమైనప్పుడు లేదా ఆచరణయోగ్యం కానప్పుడు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. అట్లాంటి జనాభాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరూ ఉదాహరణగా ఉండవచ్చు. ఈ సందర్భంలో సమాచార సేకరణకు సంబంధించిన ప్రాథమిక యూనిట్ ఉపాధ్యాయుడు. శాంపుల్ తీసుకోవడమనే ప్రక్రియ వివిధ దశలలో పూర్తవుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని జిల్లాలనుంచి ప్రాథమికంగా కొన్ని జిల్లాలను యాదృచ్ఛికంగా ఎంపిక చేసుకొంటాం. రెండో దశలో ఎంపిక చేసుకొన్న జిల్లాల బ్లాకులనుంచి కొన్ని బ్లాకులను యాదృచ్ఛికంగా తీసుకొంటాం. మూడోదశలో, ఎంపికైన పాఠశాలనుంచి యాదృచ్ఛికంగా కొన్ని పాఠశాలలను తీసుకొంటాం. చివరిదశలో అట్లా ఎంపికైన పాఠశాలలనుంచి యాదృచ్ఛికంగా ఎంపిక చేసుకొన్న కొంత మంది ఉపాధ్యాయుల నుంచి సమాచారాన్ని సేకరిస్తాం. ఈ ఉపాధ్యాయులు చివరికి శాంపుల్స్‌గా రూపొందుతారు. అయితే అట్లాంటి శాంప్లింగ్ విధానంలో జిల్లాల, బ్లాకులు, పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంబంధించిన శాంపుల్‌ను తయారుచేయడానికి ప్రతి దశలోను పూర్తి సమాచారం లభ్యం కావలసి ఉంటుంది.

### 5.5.4 ఉద్దేశపూర్వక శాంపుల్ (Purpose Sample)

ఇది అసంభావ్యత శాంపుల్. ఉద్దేశపూర్వక శాంప్లింగ్ మౌలికమైన ప్రమేయమేమంటే, పరిశోధనావసరాలకు సంబంధించిన అంశాలను ఎన్నిక చేసుకోవడంలో సముచితమైననిర్ణయం సరైన వ్యూహాలు

ఉంటాయనేవి. ఒక వ్యక్తికి ఆసక్తి ఉన్న జనాభాకు సంబంధించి విలక్షణమని భావించిన సందర్భాలను ఎంపికచేయడం ఉద్దేశపూర్వక శాంప్లింగ్‌కు సంబంధించిన సాధారణ వ్యూహం. దత్తాంశ సేకరణ ఈ విధంగా రకరకాలుగా ఉంటుంది. సందర్భాన్ని బట్టి ఒక్కొక్క పద్ధతిని ఉపయోగిస్తారు. ఒక సాంఘిక సమస్యని పరిశీలించడానికి కొన్ని సమయాల్లో రెండు, మూడు పద్ధతులను ఉపయోగించవలసి వస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

22. శాంప్లింగ్ ఎంపికు సంబంధించిన వివిధ పద్ధతులేవి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 5.6 సారాంశం

ఈ భాగంలో దత్తాంశ సేకరణ పద్ధతుల గురించి తెలుసుకున్నాం. సాధారణంగా పరిశీలన, ఇంటర్వ్యూ, ప్రశ్నావళి వంటి పద్ధతుల ద్వారా ప్రధాన దత్తాంశాన్ని సేకరిస్తారు. అప్రధాన దత్తాంశాన్ని అట్లాగాకుండా ప్రచురించిన లేదా ప్రచురించని వ్యక్తిగత, అధికారిక పత్రాలనుంచి సేకరించవచ్చు. దత్తాంశాన్ని పొందడానికి పరిశోధకుడు నిర్ణీత జనాభా లేదా ఎంపిక చేసుకొన్న జనాభా శాంపుల్‌తో పరిశోధనలు సాగిస్తాడు. నిర్ణీత జనాభానుంచి శాస్త్రీయంగా క్రమబద్ధంగా శాంపుల్‌ను ఎంపిక చేసుకొనే పద్ధతే శాంప్లింగ్ పద్ధతి. శాంపుల్ ఎంపికకు సంబంధించి వివిధ పద్ధతులున్నాయి. వాటిలో ముఖ్యమైనవి-సాధారణ యాదృచ్ఛిక శాంపుల్, స్తరిత యాదృచ్ఛిక శాంపుల్, బహుదశ శాంపుల్, ఉద్దేశపూర్వక శాంపుల్. సందర్భాన్ని బట్టి ఒక్కొక్క పద్ధతిని ఉపయోగిస్తారు.

## 5.7 పదకోశం

| | | |
|---|---|---|
| శాంపుల్ | : | జనాభానుంచి సేకరించిన విషయ భాగాన్ని శాంపుల్ అంటారు. |
| జనాభా | : | శాంపుల్ తీసుకొన్న మొత్తం సమూహాన్ని జనాభా అంటారు. |
| శాంప్లింగ్ పద్ధతి | : | నిర్ణీత జనాభానుంచి శాస్త్రీయంగా క్రమబద్ధంగా శాంపుల్ విషయ సేకరణకు ఉపయోగపడే పద్ధతిని శాంప్లింగ్ పద్ధతి అంటారు. |
| ఇంటర్వ్యూ | : | ఇంటర్వ్యూ అంటే ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంభాషణ పరిశోధకుడు వ్యవహర్త నుంచి తనకు కావలసిన విషయ సేకరణకోసం సంభాషించడం. |
| పరిశీలన | : | మనచుట్టు ఉన్న దృగ్విషయాన్ని గురించి సమాచార సేకరణకు సంబంధించిన సాంప్రదాయికమైన ప్రాథమికమైన పద్ధతే పరిశీలన. |

BRAOU

## 5.8 చదవదగిన గ్రంథాలు.


1. Allport, G.W 1942 : The Use of Personal Documents in Psychological Science
2. Babbie E.R. 1973 : Survey Research Methods
3. Madga, John, 1965 : The Tools of Social Science.
4. Moser, C.A. & G. Kalton 1975 : Survey Methods in Social Investigation.
5. Sadhu, A.N. & Singh, A. 1983 : Research Methodology in Social Sciences.
6. Wilkinson, T.S. & Bandarkar, P.L. 1982 : Methodology and Techniques of Social Research.
7. Wallace Walter : The Logic of Science in Sociology.

## 5.9 నమూనా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. దత్తాంశమంటే ఏమిటి? సామాజిక శాస్త్రాల పరిశోధనలో లభ్యమవుతున్న దత్తాంశ రకాలను వివరించండి.
2. పరిశీలనను 'క్షేత్రదత్తాంశ సేకరణపద్ధతి' గా విమర్శనాత్మకంగా అంచనా వేయండి.
3. సామాజిక శాస్త్ర పరిశోధనలో ఉపయోగపడే ప్రముఖమైన పద్ధతులను గురించి చర్చించండి.
4. అప్రధాన దత్తాంశ ఆధారాలను పరిశీలించి, దానిగుణ, పరిమితులను వివరించండి.
5. సంభావ్యతా శాంపుల్ అంటే ఏమిటి? దాన్ని గ్రహించే భిన్న మార్గాలను వివరించండి.

II. కింది ప్రశ్నలకు ఒక్కోదానికి 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. సామాజికశాస్త్ర పరిశోధనలో శాంపుల్ తీసుకోనే ప్రముఖ పద్ధతులను చర్చించండి.
2. సంభావ్యత శాంపుల్ అంటే ఏమిటి? దాన్ని తీసుకొనే కొన్ని పద్ధతులేమిటి?
3. ఇంటర్వ్యూ రకాలను సంక్షిప్తంగా వివరించండి.

BRAOU

# ఖండం 3 : సమాజం, సామాజిక పరస్పర చర్యలు

భాగం 6 : మానవ సమాజం స్వరూపం, మానవ, మానవేతర సమాజాల మధ్యతేడాలు.

భాగం 7 : సమాజ వ్యవస్థ - సామాజిక సూత్రాలు, విలువలు, అంతస్తులు, సంస్థలు, సంస్థీకరణ ప్రక్రియ.

భాగం 8 : సాంఘిక సంపర్కం, వార్తాప్రసారం, ప్రతీకాత్మక పరస్పర చర్యల స్వభావం.

భాగం 9 : పరస్పర చర్యల రకాలు - అనుబంధమైన, అసంబంధమైన ప్రక్రియలు.

BRAOU

BRAOU

# భాగం-6 : మానవ సమాజ స్వరూపం, మానవ, మానవేతర సమాజాల మధ్య తేడాలు

**విషయక్రమం**


6.0 లక్ష్యాలు, ఉద్దేశాలు.

6.1 పరిచయం.

6.2 మానవ సమాజం - నిర్వచనం, స్వభావం.

6.3 సామాజిక జీవనం ప్రయోజనాలు.

6.4 మానవ సమాజం పునాదులు.

- 6.4.1 భౌగోళిక కారకాలు
- 6.4.2 జైవిక కారకాలు.
- 6.4.3 జనాభా కారకాలు.
- 6.4.4 సాంఘిక, సాంస్కృతిక కారకాలు.

6.5 మానవ సమాజం లక్షణాలు.

- 6.5.1 జనాభా.
- 6.5.2 భౌగోళిక ప్రాంతం.
- 6.5.3 రకరకాలైన పరస్పర చర్యలు
- 6.5.4 ఏకత్వభావం.
- 6.5.5 సంస్కృతి.
- 6.5.6 సమాజ వ్యవస్థ.
- 6.5.7 కొన్ని సంస్థల సముదాయం.
- 6.5.8 పని విభజన.

6.6 మానవ సమాజం కార్యపర పూర్వ అపేక్షితాలు.

- 6.6.1 భౌతిక అవసరాల సంతృప్తి.
- 6.6.2 జనాభా పూరణం
- 6.6.3 భావ ప్రసార సౌకర్యాలు.
- 6.6.4 సామాజిక వ్యవస్థ నిర్వహణ, కొనసాగింపు.
- 6.6.5 అర్థం, ప్రయోజనం కొనసాగింపు.

6.7 జంతుసమాజానికి మానవ సమాజానికి మధ్యతేడాలు.

6.8 సారాంశం.

6.9 పదకోశం.

6.10 చదవదగిన గ్రంథాలు.

6.11 నమూనా ప్రశ్నలు.


BRAOU

## 6.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సమాజ శాస్త్రంలో అతి ప్రాథమిక విషయమైన సమాజం గురించి తెలుసుకోవడం, సమాజ జీవనం వల్ల వ్యక్తులకు కలిగే లాభాలు, మానవ సమాజం లక్షణాలు, మానవ సమాజం కార్యపరపూర్వ అపేక్షితాలను అర్థం చేసుకోవడం ఈ భాగం ముఖ్యఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు.

- మానవ సమాజాన్ని నిర్వచించగలరు.
- దాని స్వభావాన్ని వివరించగలరు.
- లక్షణాలను వివరించగలరు.
- మానవ సమాజం పునాదులను వివరించగలరు.
- మానవ సమాజం కార్యపరపూర్వ అపేక్షితాలను వివరించగలరు.
- మానవ సమాజం, జంతు సమాజం మధ్య తేడాలను వివరించగలరు.

## 6.1 పరిచయం

సాధారణంగా మానవుడు సమాజంలోనే నివశిస్తాడు. సామాన్యంగా ఏ వ్యక్తి ఒంటరిగా నివశించడు. సమాజం అవసరంలేని వ్యక్తి జంతువైనా అయ్యుంటాడు లేదా దేవుడైనా అయివుంటాడని అరిస్టాటిల్ ఎంతో కాలం కిందట అభిప్రాయపడ్డాడు. మనిషి స్వతహాగా సంఘజీవి అని అతని అభిప్రాయం. మానవుని ఆలోచనలు, మాటలు, పనులు అన్నీ, అతని పుట్టుకనుండి మరణం వరకు సామాజిక వ్యవస్థ, కార్యకలాపాల ప్రభావానికి గురిఅవుతాయి. మానవ సమాజాన్ని దానిలో సభ్యులైన మానవుల సామాజిక సంబంధాల సముచ్చయిగా వర్ణించవచ్చు. ఈ సంబంధాలలో కొన్ని సామాన్యంగానూ, మరికొన్ని సంకీర్ణంగానూ, కొన్ని శాశ్వతమైనవి గానూ, ఇంకొన్ని తాత్కాలికమైనవిగానూ వుంటాయి. ఈ సామాజిక సంబంధాల అవగాహనవల్ల మానవ సమాజాన్ని అర్థం చేసుకోగలుగుతాం.

BRAOU

## 6.2 మానవ సమాజం నిర్వచనం, స్వభావం

మానవ సమాజం నిరంతరమైన మార్పులు చెందుతున్న, నిరంతరం కొనసాగే వ్యవస్థ. దానిలో సభ్యులైన వ్యక్తులు పుడుతుంటారు, మరణిస్తుంటారు. కానీ సమాజం శాశ్వతంగా కొనసాగుతుంటుంది. మానవ సమాజంలో అనేక భాగాలుగా ఉంటాయి. వీటిలో కుటుంబాలు, సామాజిక వర్గాలు లింగ పరమైన, వయస్సుపై ఆధారపడిన సముదాయాలు, ఇతర ప్రయోజనపరమైన సంస్థాగతమైన వ్యవస్థలు చేరివుంటాయి. ఇవన్నీ తమ సభ్యులకు, మొత్తం సమాజానికి కొన్ని ప్రయోజనాలను చేకూర్చుతాయి. వస్తువుల, సేవల ఉత్పత్తి పంపిణీలతో మానవుల ప్రాథమిక భౌతిక అవసరాలను తీర్చడం ద్వారా వారి శారీరక అస్తిత్వానికి, సౌభాగ్యానికి ఇవి తోడ్పడతాయి. సమాజంలోని నూతన సభ్యుల ఉత్పత్తికి వారి రక్షణకు సామాజికీకరణ కలిగించడానికి యీ వ్యవస్థలు సహాయం చేస్తాయి.

ఒకే సామూహిక గుర్తింపు కలిగి, సుహృద్భావంతో జీవించడానికి అవసరమైన పరిస్థితులను అమలు చేయగల సంఘటితమైన ప్రజల సమూహాన్ని మానవ సమాజం అని నిర్వచించారు. ఒక ప్రత్యేకమైన, నిరంతర జీవన విధానాన్ని లేదా సంస్కృతిని, కలిగి తమను ఒక ఐక్యజాతిగా భావించుకొనే ప్రజలతో కూడిందే సమాజం (డ్రెజ్లర్) సామాజిక, సాంస్కృతిక, భౌగోళిక ఎల్లలు కలిగిన సంఘటిత వ్యవస్థలుగా ఒకేరకమైన లేదా పరస్పర సంబంధాల ద్వారా రూపొందించిన సామాజిక వ్యవస్థలే మానవ సమాజాలు. మానవుల అవసరాలు, స్వప్రయోజనాలు, కోరికలు, పరస్పర ఒప్పందాలు పరస్పర సహాయం అనేక యితర శక్తుల ప్రభావంవల్ల మానవ సమాజాలు ఏర్పడతాయి.

సమాజం వ్యక్తులను వారి పుట్టుక నుండి ప్రభావితం చేస్తుంది. అందువల్ల సమాజం ప్రభావానికి లోనైన వ్యక్తి దానికి బాహ్యంగా ఎక్కువకాలం జీవించలేడు. వ్యక్తులు మానవ సమాజం నుండి వేరుపడటం దాదాపు లేదనే చెప్పవచ్చు. మనిషి వ్యక్తిత్వం పెంపొందడానికి సమాజంలో అతడు జీవించడం అవసరం. సమాజంలో మన అనుభవాల ద్వారానే మనం అన్ని విషయాలను గ్రహించడం, పెరగడం, పరిపక్వదశకు చేరుకోవడం సాధించగలుగుతాం. సమాజం తన కట్టుబాట్ల ద్వారా మన వ్యక్తిగత ప్రవర్తనకు ప్రమాణాలను నిర్ణయిస్తుంది. ఈ ప్రమాణాలకు అనుగుణంగా తగిన సర్దుబాట్లు చేసుకోవాలని మనకు తెలియజేస్తుంది. మన సాధారణ వైఖరులు, విలువలు చుట్టూవున్న సామాజిక వ్యవస్థ ప్రభావం వల్లనే రూపొందుతాయి. అందువల్ల మానవులందరు సమాజంలో నివసించాలి. మానవులు సమైక్యంగా వుండేందుకు తోడ్పడే పరస్పర వ్యవస్థల సమ్మిశ్రమమే మానవ సమాజం. మనం మన సమాజాన్ని దాని భూభాగం, సరిహద్దులు, దానిలో నివసించే ప్రజలు, దాని వ్యవస్థ సంస్కృతులను బట్టి గుర్తిస్తాం.

**మీ అవగాహనను పరీక్షించుకొండి**

23. మానవ సమాజాన్ని నిర్వచించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 6.3 సామాజిక జీవనం ప్రయోజనాలు

సమాజంలో నివసించడం ద్వారా వ్యక్తులు తమను అంతర్, బాహ్య దురాక్రమణం నుండి రక్షించుకోగలుగుతారు. సంతానోత్పత్తికి వీలుకలగడమేగాక, సంతానానికి ఎక్కువ రక్షణ, పోషణ లభిస్తాయి. సమాజంలోని సభ్యులు కలిసి జీవిస్తూ, సాంఘిక జీవనాన్ని నిర్వహిస్తే వారికి ఉమ్మడి శక్తి, వ్యక్తిగత భద్రతలు ఏర్పడుతాయి. సామాజిక జీవనంవల్ల అనేక రకాల సంబంధాలు పెంపొందుతాయి. మనిషి సంఘజీవి కాబట్టి అతని అస్తిత్వం, అభివృద్ధి సమాజం లేకుండ సాధ్యం కాజాలవు. మనిషి తన అవసరాలను తీర్చుకొనేందుకు సమాజంలోని యితర సభ్యులతో సంబంధాలు పెంపొందించుకోవాలి. ఈ సంబంధాలు పరస్పర ప్రవర్తనకు దారి తీస్తాయి. వ్యక్తుల మధ్య సామాజిక సంబంధాలువారికిగల ఒకే రకమైన ప్రయోజనాలు, ఆశయాలు, అవసరాలు మొదలైన వాటిమీద ఆధారపడి, సమాజం ఏర్పరచిన కట్టుబాట్లకు లోబడి పెంపొందుతాయి. ఈ సంబంధాలలోనే వివిధ వయస్సులకు, వృత్తి సంఘాలకు చెందినవారు, స్త్రీ పురుషులు తమకు సముచితమైన స్థానాలను కనుగొంటారు. ఈ విధంగా సమాజంలోని వివిధ అంతర్భాగాలు తమ శక్తులను, జీవితం అనే గమ్యం కోసం వినియోగిస్తాయి. సామాజిక జీవనం వల్ల శ్రమ విభజనకు, కార్యక్రమాలలో ప్రత్యేకీకరణకు వీలుకలుగుతుంది. విజ్ఞాన సముపార్జనకు దోహదం కలుగుతుంది. భాష, అనుకరణ, సూచనలు, ప్రయత్న దోషజ్ఞాన పద్ధతి (Trial and error method) సమాచారం పరస్పరం అందించుకోవడం వీటి ద్వారా ప్రజలు అనేక విషయాలు తెలుసుకోగలుగుతారు. తమ చుట్టూ వున్న విషయాలనుగురించి అవగాహన పొందుతారు.

## 6.4 మానవ సమాజం పునాదులు

మానవ సమాజం లక్షణాలను విధులను పరిశీలించేముందుగా సమాజం ఏర్పడక పూర్వం నెలకొని వున్న ప్రకృతి సిద్ధమైన పరిస్థితులను తెలుసుకోవాలి. ఈ పరిస్థితుల వల్లనే సమాజాలు ఏర్పడ్డాయి. వీటివల్లనే వివిధ సమాజాల మధ్య పోలికలు, తేడాలు కూడా కలిగాయి. ఈ ప్రకృతి సిద్ధమైన పరిస్థితులలో భౌగోళిక, జీవ సంబంధమైన, జనాభా సంబంధమైన అంశాలు చేరివున్నాయి.

### 6.4.1 భౌగోళిక కారకాలు

మానవ సమాజాలు ఎల్లప్పుడూ ఒక ప్రత్యేక స్థలంలో నెలకొనివుంటాయి కాబట్టి ఆ ప్రదేశం ఆ సమాజంపై ప్రభావం చూపుతుంది. కాబట్టి భౌగోళిక అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత వుంటుంది. ఈ అంశాలలో భూభ్రమణాలు, భూమి, నీటి వనరులు, శీతోష్ణ పరిస్థితులు, ప్రకృతి వనరులు చేరి వుంటాయి. ఇవన్నీ సమాజం అస్తిత్వానికి ప్రధానమైనవి. ఐతే భౌగోళిక అంశాలు చూపే ప్రభావం పూర్తిగా నిర్ధారకమైనదిగాని, పూర్తిగా కొట్టివేయవలసింది గానీ కాదని గుర్తుంచుకోవాలి. ఇవి అవసరమే గాని, సామాజిక విశ్లేషణ వల్ల ఉత్పన్నమయ్యే ప్రశ్నలకు సమాధానాలను పొందడానికి పూర్తిగా సహాయపడవు. మానవ సమాజంలో ఏవి సాధ్యమో, ఏవి సాధ్యంకావో నిర్ధారించడానికి భౌగోళిక అంశాలు తోడ్పడతాయి గాని, సమాజంలో నెలకొన్నివున్న పరిస్థితుల వివరణకు సహాయయపడవు. మానవ సమాజాలు సంక్లిష్టం అవుతూవున్న కొద్దీ, సంస్కృతి పెరుగుతున్న కొద్దీ, భౌగోళిక అంశాల సామాజిక ప్రధాన్యత తగ్గిపోతూంది.

### 6.4.2 జైవిక కారకాలు

ఇప్పుడు జీవ సంబంధమైన అంశాలను గూర్చి తెలునుకుందాం. జీవ సంబంధమైన అంశాలు మానవ సమాజాల సామాజిక ప్రయోజనాలకు కొన్ని పరిమితులను విధించడమేగాక, యీ సమాజాల రూపం, నిర్మాణాలను కొన్ని విధాలుగా నిర్ణయిస్తాయి కూడా. మానవుడు శారీరకంగా కొన్ని సామర్థ్యాలు, కొన్ని అశక్తతలు, కొన్ని ప్రతిభలు, కొన్ని లోపాలు, అసాధారణ సమర్ధతలు, అపారమైన పరిమితులు కలిగివున్నాడు. సామాజిక శాస్త్రవేత్తలు మానవులలోని కొన్ని జైవిక(Biological) అంశాలను, అవి సమాజంపై చూపే ప్రభావాన్ని నిర్లక్ష్యం చేయలేరు .ఐతే మానవుల శరీర నిర్మాణంలో తేడాలు, వారి సమాజాలలో కనిపించే భేదాలకు కారణమని చెప్పలేము. మానవుని శారీరక నిర్మాణం అతని సామాజిక ప్రవర్తనపై ప్రభావం చూపుతుందని కూడా చెప్పలేము. కాబట్టి మానవ జీవితానికి, సమాజానికి జీవ సంబంధమైన అంశాలు మూలాధారాలైనప్పటికీ అవి సమాజ స్వరూప స్వభావాలను వివరించడానికి పూర్తిగా సహాయపడవు.

### 6.4.3 జనాభా కారకాలు

జనాభా సంబంధమైన అంశంలో అనేక విషయాలు చేరివుంటాయి. అవి భూమిపై నివశిస్తున్న ప్రజల సంఖ్య, యీ సంఖ్యలో యిటీవలి కాలంలో పెరుగుదలలు, వివిధ ప్రదేశాలలో, ప్రాంతాలలో జనసమ్మర్దం, ప్రజల జననాలు, సంతానోత్పత్తి మరణాలరేటు సమాజం సరిహద్దులలో వెలుపలి ప్రజల కదలికలు వీటన్నిటిలో కలిగే మార్పులు, ధోరణులు చేరి వుంటాయి. ప్రజలు లేకుండా సమాజాలు ఉండవు కాబట్టి జనాభాకు సంబంధించిన ఈ అంశాలన్నీ సమాజాలపై ప్రభావం చూపుతాయి. మానవ సమాజాల అవకాశాలు సంభావ్యాలపై కూడా ప్రభావం చూపుతాయి. జనాభా పెరుగుతూ వుంటే ఒకరకమైన సమస్యలు, జనాభాతగ్గిపోతూవుంటే మరొక రకమైన సమస్యలు కలుగుతాయి. జనాభా సంబంధమైన సంతానోత్పత్తి శక్తి, మరణాలు, ప్రజలు వలసపోవడాలు మొదలైనవి వైద్యవిజ్ఞాన, మత సంబంధమైన నమ్మకాలు, సాంఘిక, సాంస్కృతిక సూత్రాలు, విలువలు మొదలైన వాటితో సంబంధం కలిగివుంటాయి.

### 6.4.4 సాంఘిక సాంస్కృతిక కారకాలు

భౌగోళిక, జీవసంబంధమైన, జనాభా సంబంధమైన విషయాలు మానవ సమాజాలను కొంత వరకు ప్రభావితం చేస్తాయి. అదేవిధంగా సాంఘిక, సాంస్కృతిక విషయాలు సమాజాన్ని, మానవ శరీరపు కార్యకలాపాలను, ప్రపంచంలో ప్రజల సంఖ్య జనసమ్మర్దం మొదలైన వాటిని ప్రభావితం చేస్తాయి. మానవ సమాజాన్ని సమగ్రంగా అర్థం చేసుకోడానికి సమాజ వ్యవస్థాపన, సంస్కృతిని కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. అంటే సమాజంలో సభ్యుడిగా మానవుని ఆలోచనలను, పనులను పరిశీలించాలి. సాంఘిక సాంస్కృతిక వ్యవస్థలో తరతరాలుగా మానవులు వారసత్వంగా పొందుతున్న జీవన విధానాలు, ఆలోచనలు, పనులు అన్నీ చేరివుంటాయి. వీటివల్లనే మానవసమాజం జంతు

BRAOU

సమాజంనుండి, మానవులు జంతువులనుండి భిన్నంగా వుండడం సాధ్యమవుతున్నది. దీన్ని గురించి ఇంకా వివరంగా వచ్చే పాఠంలో తెలుసుకొంటాము.

**మీ అవగాహనను పరీక్షించుకొండి**

24. సమాజాలు ఏర్పడ్డానికి ప్రకృతి సిద్ధమైన పరిస్థితులేమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 6.5 మానవ సమాజం లక్షణాలు

ఇప్పుడు మానవ సమాజం ప్రముఖ లక్షణాలను గూర్చి తెలుసుకొందాం.

### 6.5.1 జనాభా

మానవ సమాజం అన్ని వయస్సులకు చెందిన పురుషులు, స్త్రీలతో కూడిన జనాభాను కలిగి వుంటుంది. జనాభా తరతరాలుగా కొనసాగుతూ ఉంటుంది. సమాజంలోని మానవులు పుట్టుక, పెరుగుదల, మరణం అనే పరిణామదశలకు గురి అవుతారు. మరణాలు, ప్రజలు వలసపోవడం జనాభాను తగ్గిస్తే, పుట్టుకలు, ప్రజలు ఆ ప్రదేశానికి వలసరావడం ఈ లోటును భర్తీ చేస్తాయి.

### 6.5.2 భౌగోళిక ప్రాంతం

ఒక సమాజం నిర్దిష్టమైన సరిహద్దులు కలిగిన ఒక ప్రత్యేక భూభాగంలో ఉంటుంది. ఈ భూభాగం సరిహద్దులు నదులు, కొండలు, అడవులు, కాలువలు వంటి ప్రకృతి సిద్ధమైనవి లేదా రాజకీయ, జాతీయ కారణాలవల్ల ఏర్పడినవి అయివుంటాయి. ఆ భూభాగంలో నివసించే ప్రజలు అక్కడి సమాజ వనరులను పంచుకుంటారు. ఒకే ప్రాంతంలో నివశిస్తున్నందున ప్రజలలో ఐక్యత, సమగ్రత, సామూహిక ప్రమత్తత కలుగుతాయి.

### 6.5.3 రకరకాలైన పరస్పర చర్యలు

సమాజంలోని మానవులు పరస్పరం స్పందన, ప్రతిస్పందన కలిగివుంటారు. ప్రతి సమాజంలో మానవులమధ్య సంబంధాల విషయంలో ఒక ప్రత్యేక పద్ధతి కనిపిస్తుంది. సమాజంలోని ప్రజలు ఒకరకమైన ప్రయోజనాలు, అభిరుచులు, ఆశయాలు, ఆచార వ్యవహారాలు కలిగివుంటారు. అనేక రకాలైన అవసరాలు, ప్రయోజనాలు కలిగివుండడంవల్ల పరస్పరం సంబంధాలు కలిగివుంటారు. వ్యక్తులలో శ్రమ విభజన వలన వారు తమ కార్యకలాపాల విషయంలో కూడా పరస్పరం ఆధారపడివుంటారు. పరస్పర అభిరుచులు, లక్ష్యాలు గలవారితో వివిధ రకాల సంఘాలు ఏర్పడతాయి. ఈ సంఘాలన్నీ కూడా పరస్పర సన్నిహిత సంబంధాలు కలిగివుంటాయి. కొన్ని నిర్ణీతమైన సూత్రాలు ఆధారంగా సమాజంలోని ప్రజలు ఒకరిపై ఒకరు ఆధారపడే జీవనాన్ని కలిగి వుండటంవలన సమాజంలో ఐక్యత పెంపొందుతుంది.

### 6.5.4 ఏకత్వభావం

సమాజంలోని ప్రజలు ఒకేరకమైన చరిత్ర, ఆచార వ్యవహారాలు, ఆశయాలు, లక్ష్యాలు కలిగి ఒకే భాగంలో నివసిస్తూ ఉండటంవలన వారిలో ఏకత్వభావం కలుగుతుంది. వారు తమంతా ఒకటే అని, ఒకే రకమైన జీవనవిధానంలో భాగస్వాములమని భావిస్తారు. సమాజం స్వయంపోషకమైన వ్యవస్థగా వుంటుంది. దానిలోని సభ్యులు సమాజం వెలుపలి వారితో సంబంధాలు పెట్టుకొన్నా తమ వ్యక్తిత్వాన్ని ప్రత్యేకతను పోగొట్టుకోరు.

BRAOU

## 6.5.5 సంస్కృతి

ప్రతి సమాజం తనదైన ఒక సంస్కృతిని కలిగివుంటుంది. వ్యక్తుల సంబంధ బాంధవ్యాలకు ఈ సంస్కృతి మూలాధారంగా వుంటుంది. సంస్కృతిలో విజ్ఞానం, నమ్మకాలు కళలు, నీతి సూత్రాలు, చట్టాలు, ఆచార వ్యవహారాలు, సమాజంలో సభ్యుడిగా మానవుడు సంపాదించిన ఇతర సామర్థ్యాలు చేరివుంటాయని ' టైలర్' అభిప్రాయం. సామాజిక జీవనానికి అవసరమైన వాటినన్నింటిని, పరిపూర్తి చేయటానికి వివిధ రకాలైన సాంస్కృతిక ధోరణులు కలిగివుండి సంస్కృతి సమగ్రంగా ఉంటుంది. సంస్కృతి సమాజంలో మానవుల సృష్టి, సంస్కృతి ఆధారంగానే మనం ఒక సమాజాన్ని మరొక సమాజం నుండి ప్రత్యేకంగా తెలుసుకోగలుగుతాము. ఉదాహరణకు భారతీయ సంస్కృతి ఫ్రెంచి ప్రజల సంస్కృతికి భిన్నంగా వుంటుంది. సంస్కృతిలో ప్రజల భాష, విద్యావ్యవస్థ, నీతిసూత్రాలు, విలువలు, ఆచార సంప్రదాయాలు కళ, శిల్పం, సాహిత్యం మొదలైనవి అంతర్భాగాలుగా వుంటాయి. సామాజిక శాస్త్ర దృష్ట్యా సంస్కృతి ఎవరో ఒకరికిగాక ప్రజలందరికి చెందివుంటుంది. ఒక తరం నుండి మరొక తరానికి ప్రవహించే ప్రవాహం వంటిది. సంస్కృతి, ప్రతితరంలో ఈ ప్రవాహానికి కొంత అదనంగా చేరడం, మరికొంత తరిగిపోవడం జరుగుతుంది.

## 6.5.6 సమాజ వ్యవస్థ

ఒక సమాజంలోని సభ్యులు సాంఘికంగా సంఘటితం అవుతారు. ఇది మానవ సమాజానికి గల మరొక లక్షణం సాంఘిక వ్యవస్థ సంస్కృతిలో ఒక భాగం. సంఘటిత వ్యవస్థలో ప్రామాణిక సూత్రాలు. అధికార వ్యవస్థ సంఘాలు, వివిధ వర్గాలు, సంస్థలు భాగాలుగా వుంటాయి. అన్ని సమాజాలలో ఈ రకమైన విభాగాలు కనిపిస్తాయి. మానవ సమాజానికి కొన్ని ప్రామాణిక సూత్రాలు స్థిరత్వాన్ని క్రమత్వాన్ని కలిగిస్తాయి. ఇవిలేని క్షణంలో సమాజంలో పరస్పర చర్యలు అసాధ్యమైన సమాజంలో అరాచకం ప్రబలి మానవులకు భరింపరాని స్థితి ఏర్పడుతుంది. ఏ సమాజమైన లేదా సాంఘికవర్గమైనా కొన్ని ప్రామాణిక సూత్రాలు లేకుండా వుండలేవు. ఈ సూత్రాలు సమాజం లోని వ్యక్తుల ప్రవర్తనను అదుపు చేసి, మానవ సమాజంలో స్థిరత్వం, శాంతి కాపాడుతాయి. సమాజంలో మానవుల మధ్య పరస్పర సంబంధాలు ఈ సూత్రాల వల్లనే సాధ్యమవుతాయి. అవి మనుషుల ప్రవర్తనకు మార్గదర్శకాలుగా కూడా ఉంటాయి. ప్రతివ్యక్తి కొన్ని పనులను చేయనివ్వడం మీదనే మానవ సమాజం ఆధారపడి వుంటుంది. ఇతరులు తమనుండి ఏమి ఆశిస్తున్నారో వాటిని నెరవేర్చడానికి ప్రజలందరూ స్వయం శిక్షణ కలిగి వుండాలి. ఈ విధంగా సమాజ వ్యవస్థ సమాజంలో సంతులిత పరిస్థితి ఏర్పడటానికి తోడ్పడుతుంది. వ్యక్తులందరూ సామాజిక సూత్రాలను విలువలను పాటించేటట్లు చేస్తే సమాజంలో స్థిరత్వం ఏర్పడుతుంది.

## 6.5.7 కొన్ని సంస్థల సముదాయం

సమాజంలో శాంతిభద్రతలు కాపాడడానికి ప్రజల అవసరాలు తీర్చడానికి కొన్ని సంస్థలు (Institutions) అత్యవసరమవుతాయి. ఈ సంస్థలు రాతపూర్వక రాజ్యాంగాలు, ప్రత్యేక ప్రతిపత్తి, సూత్రాలు కలిగి వుంటాయి. ఈ సంస్థలు మానవుల అవసరాలను తీర్చి మానవుల ప్రవర్తనను అదుపుచేయడానికి సహాయపడతాయి. సమాజంలోని కొన్ని కార్యకలాపాలను అమలుచేయడానికి గుర్తించిన, స్థిరీకరణ పొందిన సంస్థల స్థాపన అవసరం. ఈ సంస్థల పరిశీలన ద్వారా వివిధ సమాజాలను పోల్చిచూడవచ్చు. సంఘాలు కొన్ని పనులు చేయడానికి ఏర్పడిన ప్రజల సంఘటనలైతే, సంస్థలు ఆ పనులను చేయడానికి క్రమబద్ధమైన సాధనాలని చెప్పవచ్చు. సమాజంలో సంస్థలకు ఉదాహరణలు కుటుంబం, మతం, ప్రభుత్వాలు, విద్య మొదలైనవి.

## 6.5.8 పని విభజన

మానవ సమాజంలో అందరు వ్యక్తులు ఒకేరకమైన పనులను, నిర్వర్తించరు. వారివారి వయస్సులు, లింగభేదాలు, ప్రయోజనాలు, సామర్థ్యాలు, అర్హతలనుబట్టి వివిధ రకాల విధులను నిర్వర్తిస్తారు. ప్రతిఒక్కరూ ఏదో ఒక పని కార్యక్రమంలో ప్రత్యేకతను కలిగివుంటారు. సమాజంలో వ్యక్తులు పనిని

BRAOU

పంచుకొంటారు. ప్రతిఒక్క వ్యక్తి తన విధిని నియమాల ప్రకారం నిర్వర్తిస్తాడు. వివిధ స్థానాలలోవున్న వ్యక్తులు తమకు చెందిన పనులను నిర్వర్తించడంవల్ల సమాజంలో శ్రమవిభజన అమలు జరుగుతుంది. ఈ విధంగా ఎవరు ఏ పనులు చేయాలో సమాజంలో స్పష్టంగా తెలుస్తుంది. మానవ సమాజంలో క్రమపద్ధతి అమలుకావడంతో వివిధ ప్రకార్యాలను నిర్వర్తించేవారి మధ్య పరస్పరం ఆధారపడటం, పరస్పర సంబంధాలు కలిగివుండటం ప్రముఖపాత్రను వహిస్తాయి.

**మీ అవగాహనను పరీక్షించుకొండి?**

25. మానవ సమాజం ప్రముఖ లక్షణాలేమిటి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 6.6 మానవ సమాజం కార్యపర పూర్వ అపేక్షితాలు

ఈ కింద పేర్కొన్నవి మానవ సమాజం కార్యా పర పూర్వ అపేక్షితాలు

### 6.6.1 భౌతిక అవసరాల సంతృప్తి

సమాజంలోని వ్యక్తిగత సభ్యుల ప్రాథమిక అవసరాలైన ఆహారం, వస్త్రాలు, వసతులను సంతృప్తిపరచడమేగాక మానవసమాజం వారిని వ్యాధుల అంతరంగిక ప్రమాదాల, బాహ్యాదురాక్రమాల నుండి రక్షించడంకూడా చేయాలి. పసిపిల్లల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం, వృద్ధులను, జబ్బుపడినవారిని తిరిగి సాధారణస్థితికి కొనిరావడానికి చేసే కృషి కూడా ఈ బాధ్యతలో చేరివున్నాయి.

### 6.6.2 జనాభా పూరణం

కొనసాగుతున్న మానవ సమాజంలో తగ్గిపోయిన సభ్యుల స్థానే కొత్తవారిని చేర్చుకోవలసిన అవసరం వుంది. కొన్ని సమయాలలో ఇతర సమాజాలనుండి ప్రజలు ఇష్టపూర్వకంగా ఈ సమాజానికి వలసరావడంవల్లగానీ, లేక ఇతర సమాజాలపై దాడివలన గానీ నూతన సభ్యులను సమాజం పొందవచ్చు. కాని ఏ సమాజం కూడా ఈ పద్ధతులపై ఆధారపడదు. సమాజంలోని సభ్యుల సంతానోత్పత్తి ద్వారానే నూతన సభ్యులను పొందడం జరుగుతూ వుంటుంది. ఇటువంటి సంతానోత్పత్తి లేకుండా ఏ సమాజం దీర్ఘకాలం కొనసాగదు.

### 6.6.3 భావప్రసార సౌకర్యాలు

కొనసాగుతున్న మానవ సమాజానికి అవసరమైన మరొక సౌకర్యం సమాజం లోని సభ్యులందరికి వార్తలను ఇచ్చిపుచ్చుకొనే ఏర్పాట్లు కలిగించడం. తగిన విధంగా సమాచారం అందించుకొనడానికి ఏర్పాట్లు రవాణా సౌకర్యాలు లేకపోతే దైనందిన సాంఘిక జీవనం దెబ్బతింటుంది. మానవులు పరస్పరం సమాచారం అందించుకోవడం ప్రాథమిక అవసరాలలో ఒకటి. కాబట్టి సమాజం ప్రజలందరికీ అందుబాటులో ఉండే సమాచార సౌకర్యాలను కలగజేయాలి.

### 6.6.4 సామాజిక వ్యవస్థ, నిర్వహణ కొనసాగింపు

జంతు సమాజానికి భిన్నంగా మానవ సమాజంలో జన్మించే ప్రతిబిడ్డా సమాజం లోని జీవన విధానాన్ని సొంతంచేసుకోవటానికి తగిన సామర్థ్యాలు కలిగి వుంటుంది. కొన్ని వారసత్వ పరిమితులకు లోబడి మానవ సమాజ ప్రవర్తనా పద్ధతులకు అలవాటు పడుతుంది. మానవ సామాజిక విధానం వారసత్వం వలన సంక్రమించే లక్షణాలపై కాక మానవుల ఆలోచనా శక్తిపై ఆధారపడి వుంటుంది.

అంతేగాక మానవులు సమాజంలోని ప్రవర్తనా నియమావళికి కట్టుబడి వుండాలి. సమాజంలో కొత్తగా వచ్చి చేరే సభ్యులు ఆ సమాజంలో అంతర్భాగం కావడం మీదనే పైన చెప్పిన వాటినన్నిటిని సాధించడం, నిర్వహించడం, కొనసాగించడం జరుగుతుంది. సమాజంలో నూతనంగా వచ్చి చేరే పసిబిడ్డలు సమాజం పద్ధతులను నేర్చుకొన్నప్పుడే మానవ సమాజపు విధానం కొనసాగుతుంది.

సమాజ వ్యవస్థ కొనసాగడానికి నూతన సభ్యుడు సమాజంలో అంతర్భాగం కావడం ఒక్కటే సరిపోదు. అతడు సాధారణ ప్రవర్తననుండి వేరుకావడం ఏదశలోనైనా జరిగే అవకాశమున్నది. ఈ ధోరణి నిరంతరం కనిపిస్తూవుంటుంది. సమాజం తన సభ్యులందరిలో సామాన్య ప్రవర్తనా పద్ధతులను కాపాడడానికి ఉపయోగించే విధానాలన్నింటిని కలిపి సామాజిక శాస్త్ర నిపుణులు సామాజిక నియంత్రణ అని పిలుస్తారు. సామాజిక నియంత్రణ కోసం సమాజం కొన్ని ప్రాథమిక సూత్రాలను ఏర్పాటుచేయాలి. కానీ ఈ సూత్రాలకు అందరూ కట్టుబడి వుండేట్లు చెయ్యడానికి వాటిని నిరంతరం ఖచ్చితంగా అమలు చేయాలి. అంతేగాక మారుతున్న పరిస్థితుల దృష్ట్యా తగిన సూత్రాలను రూపొందించి, వాటినికూడా ఖచ్చితంగా అమలుచేయాలి.

### 6.6.5 అర్థం, ప్రయోజనం కొనసాగింపు

జంతు సమాజంలో మాదిరి కాకుండా మానవ సమాజంలో సభ్యులందరూ ఏదో ఒక ప్రయోజనం, లక్ష్యం కలిగి వుండేట్లు శ్రద్ధ వహించాలి. ఆ విధంగా జరుగకపోతే సభ్యులలో సాంఘిక జీవనం గడిపే కోరిక నశిస్తుంది. అందువలన ప్రతి సమాజం, ఆ సమాజంలోని జీవన విధానం ప్రత్యేక ప్రాధాన్యత కలిగి-వుందని తెలియజేసే ఒక సిద్ధాంతాన్ని కలిగి వుండాలి. ఒక వ్యక్తికి తన జీవితంలో పరమార్థం ఒక వర్గంలోని సభ్యులకు ఆ వర్గ జీవిత పరమార్థం కొన్ని విలువల, ఆశయాలపై ఆధారపడి వుంటుంది. ఈ విలువలు, ఆశయాలు అసాధారణంగా వుంటాయి. ఒక వ్యక్తి ఇటువంటి పరమార్థాన్ని తన మతంలో కనుగొంటే, మత సంబంధమైన విశ్వాసాలను నిరాకరించే శాస్త్రజ్ఞులు ఆ పరమార్థాన్ని మానవ జాతి భావి సంక్షేమానికి దోహదంచేసే విజ్ఞానం కనుగొంటారు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

26. మానవ సమాజం కార్యపర పూర్వ అపేక్షితాలేమిటి?

.......................................................................................

.......................................................................................

.......................................................................................

## 6.7 జంతు సమాజానికి, మానవ సమాజానికి మధ్య భేదాలు

జంతు సమాజం, మానవ సమాజాలు ఒకే రకమైన కొన్ని లక్షణాలను కలిగి వుంటాయి.
కాని ఇతర విషయాలలో వాటి మధ్య భేదాలున్నాయి. మానవ సమాజం జంతు సమాజం కన్నా
పరిమాణాత్మకంగా భిన్నమైన పునాదులను కలిగివుంది. జంతు సమాజం సహజజ్ఞానం, శరీర నిర్మాణ
భేదాలు, బాహ్య ప్రవర్తనను ప్రత్యక్షంగా అనుకరించడం మొదలైన వాటిపైన ఆధారపడి వుంటుంది.
మానవ సమాజం కూడా పై లక్షణాలలో చివరి రెంటిని కొద్దిగా ఉపయోగించుకుంటుంది. కాని
నిరంతరం వృద్ధి చెందుతున్న విజ్ఞాన నిధిని నిర్మించుకొనేందుకు తన సభ్యులు ఒకరికొకరు సమాచారాన్ని
అందించుకునే అదనపు ఏర్పాట్లు కలిగివుంటుంది. జంతువులలో అతికొద్ది మినహాయించి అధికశాతం
ఒంటరి జీవితం గడుపుతాయి. దీనికి భిన్నంగా మానవులు సాంఘిక జీవనం గడుపుతారు. మానవ
సమాజాలు కొన్ని సాధారణ నమ్మకాలపై ముఖ్యంగా తమ సభ్యులందరు ఒకే రకమైన గమ్యం
కలిగిఉన్నారనే నమ్మకంపైన ఆధారపడివుంటాయి. అయితే అవి వేరువేరు నీతి సూత్రాలకు
కట్టుబడి వుంటాయి. సమాజంలో అనురూపత, సర్దుబాటు కలసి వుండడం అభిలాషణీయమే.

BRAOU

అయినప్పటికీ ఈ విషయంలో మానవుడు సంఘజీవనం గడిపే కీటకాలతో పోటీపడలేదు. కీటకాలవలె సాంఘిక జీవనం కలిగివుంటే సంఘ వ్యతిరేక శక్తులను అదుపుచేయడం కానీ, అణచివేయడంగానీ చేయనవసరంలేదు. ఎందుకంటే అటువంటి ధోరణులు అసలు వుండవు. ఈ కీటకాల సమాజంలో శ్రమ విభజన కూడా కనిపిస్తుంది. కొన్ని పోరాటంలోనూ, మరికొన్ని రక్షణలోనూ, ఇంకొన్ని ఆహారం సోగుచేయడంలోనూ, మరికొన్ని పిల్లల రక్షణలోనూ, నిమగ్నమై సమాజంకోసమే కష్టపడతాయి. ఈ శ్రమ విభజన సహజంగా ఏర్పడుతుంది. మానవ సమాజాలు సామాజిక పరిణామంద్వారా ఏర్పడితే కీటకాల సమాజాలు జంతు సంబంధమైన పరిణామాల ద్వారా ఏర్పడ్డాయి. మానవులలో శ్రమ విభజన, లైంగిక సంబంధాలు, అధికారం చలాయించడం లేక లొంగివుండడం అనే ప్రవర్తన వారి శారీరక భేదాలను బట్టిగాక సామాజిక వారసత్వం బట్టి ఏర్పడ్డాయి. సమాజంలో సభ్యులుగా ఉండే మానవులు సమాజాన్ని సంక్లిష్టం చేశారు. మానవ సమాజం గతిశీల లక్షణాన్ని కలిగి వుంది. జంతు సమాజంలో స్వచ్ఛందమైన కొన్ని లక్ష్యాలు, సూత్రాలపై ఆధారపడిన సామాజిక జీవనంలేదు. వీటన్నిటితో పాటు ప్రతిమానవ సమాజం జంతు సమాజానికి భిన్నంగా తనదైన ప్రత్యేక సంస్కృతి కలిగి వుంటుంది. మానవులు నీతివంతమైన ఆధ్యాత్మికమైన సాంఘిక జీవనాన్ని గడుపుతార.

## 6.8 సారాంశం

సమాజశాస్త్రంలో అతి ప్రాథమిక విషయమైన సమాజం ఏదైనా ఒక విషయాన్ని శాస్త్రీయంగా చర్చించేముందు దాని నిర్వచనం తెలుసుకోవడం అవసరం. అందువల్ల ప్రారంభంలో మానవ సమాజాన్ని వివిధ దృక్కోణాలనుండి పరిశీలించడమైంది. దీని తర్వాత మానవ సమాజం స్వరూప స్వభావాలను, సమాజ జీవనం వల్ల వ్యక్తులకు కలిగే లాభాలను తెలుసుకొన్నాం. పరిసర జనాభా, సామాజిక సాంస్కృతిక వ్యవస్థల మధ్య పరస్పర సంబంధాలు మానవ సమాజానికి పునాదులు కావడం గురించి చర్చించడమైంది. అంతేగాక మానవ సమాజ లక్షణాలను, విధులను గుర్తించి విశ్లేషించడం జరిగింది. చివరిలో మానవ జంతు సమాజాల మధ్య భేదాలను మానవసమాజం జంతు సమాజం కంటే ఏ విధంగా భిన్నమైందో, ఉన్నతమైందో తెలుసుకున్నాం.

## 6.9 పదకోశం

మానవ సమాజం : ఒకే సామూహిక గుర్తింపు కలిగి, సుహృద్భావంతో జీవించడానికి అవసరమైన పరిస్థితులను అమలు చేయగల సంఘటితమైన ప్రజల సమూహాన్ని మానవ సమాజం అంటారు.

సంస్కృతి : సంస్కృతిలో విజ్ఞానం నమ్మకాలు, కళలు, నీతి సూత్రాలు, చట్టాలు, ఆచారవ్యవహారాలు, సమాజంలో సభ్యుడిగా మానవుడు సంపాదించిన ఇతర సామర్థ్యాలు చేరివుంటాయి.

సామాజిక నియంత్రణ : సమాజం తన సభ్యులందరిలో సామాన్య ప్రవర్తనా పద్ధతులను కాపాడడానికి ఉపయోగించే విధానాలన్నింటిని కలిపి సామాజిక నియంత్రణ అని పిలుస్తారు.

## 6.10 చదవదగిన గ్రంథాలు


1. Green : Human Society
2. Iam Robertson : Introductory Sociology
3. Bierstedt R. : The Social Order
4. Maclver and Page : Society
5. Harry M. Johnson : Sociology : A Systematic Introduction
6. Sutherland R.L. : Introductory Sociology


BRAOU

## 6.11 నమూనా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. మానవ సమాజాన్ని నిర్వచించి, సామాజిక జీవితం వల్ల కలిగే లాభాలను వివరించండి.
2. మానవ సమాజ లక్షణాలను చర్చించండి.
3. మానవ సమాజానికి కార్యపర పూర్వ అపేక్షితాలను వివరించండి.

II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. మానవ సమాజం, జంతు సమాజాల మధ్య భేదాలను తెలపండి.

BRAOU

# భాగం-7 : సమాజవ్యవస్థ, సామాజిక సూత్రాలు, విలువలు అంతస్తులు, సంస్థలు, సంస్థీకరణ ప్రక్రియ

విషయక్రమం


7.0 లక్ష్యాలు, ఉద్దేశాలు.

7.1 పరిచయం.

7.2 సామాజిక ప్రమాణాలు స్వభావం.

7.3 సామాజిక ప్రమాణాలు రకాలు.

- 7.3.1 జానపదరీతులు.(Folkways)
- 7.3.2 సామాజికరీతులు.
- 7.3.3 విలువలు. (values)
- 7.3.4 ఆమోదాలు (Sanctions).

7.4 సామాజిక ప్రమాణాలకు కట్టుబడి వుండటానికి కారణాలు.

- 7.4.1 సిద్ధాంత బోధన.
- 7.4.2 అలవాట్లు.
- 7.4.3 ఉపయోగం.
- 7.4.4 సమూహం గుర్తింపు.

7.5 అంతస్తు పాత్ర.

7.6 వ్యవస్థలు.

7.7 వ్యవస్థ లక్షణాలు.

- 7.7.1 ప్రాథమిక విలువల ఏర్పాట్లు.
- 7.7.2 భావాలు, అభిప్రాయాలు.
- 7.7.3 ప్రమాణాలు.
- 7.7.4 వైఖరులు, అలవాట్లు, పాత్రలు.
- 7.7.5 కర్మకాండ, ఉత్సవాలు.
- 7.7.6 ప్రతీకాత్మక, ప్రయోజనకర, పరికరాలు.

7.8 వ్యవస్థీకరణ ప్రక్రియ.

7.9 సారాంశం.

7.10 పదకోశం.

7.11 చదవదగిన గ్రంథాలు.

7.12 నమూనా ప్రశ్నలు.


BRAOU

## 7.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సామాజిక ప్రమాణాల స్వభావం, వాటిలో రకాలు, వాటికి మానవులు ఎందుకు కట్టుబడి ఉంటారు అన్న విషయాల్ని వివరించడం ఈ భాగం ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సామాజిక ప్రమాణాల స్వభావాన్ని వివరించగలరు.
- సామాజిక ప్రమాణాలు ఎన్ని రకాలో వివరించగలరు.
- సామాజిక ప్రమాణాలకు కట్టుబడి ఉండటానికి కారణాలను వివరించగలరు.
- అంతస్తు, పాత్ర, వ్యవస్థ, వ్యవస్థ లక్షణాలు, వ్యవస్థీకరణ ప్రక్రియ మొదలైన అంశాలను వివరించగలరు.

## 7.1 పరిచయం

పోయిన పాఠంలో మానవ సమాజం స్వభావం, లక్షణాలు విధులను గూర్చి వివరించడం జరిగింది. ప్రతి సమాజం తనదైన ప్రత్యేక వ్యవస్థ విధులను కలిగివుంటుందని గుర్తించాలి. వ్యవస్థ అంటే దానిలో భాగాలుగావున్న వాటిమధ్య స్థిరమైన సంబంధాల సముదాయం, సామాజిక వ్యవస్థలోకూడా ఒకదానితో ఒకటి ఖచ్చితమైన పద్ధతిలో సంబంధం కలిగిన వివిధ భాగాలు వుంటాయి. సామాజిక వ్యవస్థ అంతర్భాగాలు ప్రమాణాలు, అంతస్తులు, పాత్రలు, విలువలు, అధికారం, వర్గాలు వ్యవస్థలు మొదలైనవి. ఈ వ్యవస్థలోని వివిధ విభాగాలు కొన్ని లక్ష్యాలను సాధించడానికి, సమాజంలోని సభ్యుల కొన్ని అవసరాలను తీర్చడానికి, కొన్ని విధులను నిర్వహించడానికి అభివృద్ధి చెందాయి. ఈ పాఠంలో మానవ సమాజంలోని కొన్ని అంతర్భాగాలను వివరంగా తెలుసుకొందాం.

## 7.2 సామాజిక ప్రమాణాలు స్వభావం

ప్రమాణాలు సమాజ వ్యవస్థకు పునాదులవంటివి గనుక వీటికి సమాజ శాస్త్రజ్ఞులు ప్రాధాన్యత నిచ్చారు. సామాజిక ప్రమాణాలు అనగా సమాజంలో మానవుల ప్రవర్తనకు మార్గదర్శకమైన నిబంధనలు అని అర్థం. సమాజంలోని సభ్యులు కట్టుబడివుండవలసిన ప్రమాణాలు ఈ సాంఘిక సూత్రాలు, ఈ ప్రమాణాలు సమాజంలో మన ప్రవర్తనకు మార్గదర్శకంగా వుంటాయి. సమాజం మనం ఏ విధంగా ప్రవర్తించాలని నిర్దేశిస్తుందో దానికి ఈ ప్రమాణాలు సహాయపడుతాయి. సమాజం గానీ, సాంఘిక జీవితం గానీ యివి లేనిదే మనలేవు. సాంఘికీకరణ ద్వారా సాంఘిక ప్రమాణాలు ప్రతి వ్యక్తికి అందుతాయి. సాంఘిక ప్రమాణాలు లేకపోతే వ్యక్తుల మధ్య సంబంధాలు అరాచకంగానూ, అస్తవ్యస్తంగానూ, ప్రమాద భరితంగానూ తయారవుతాయి. సాంఘిక ప్రమాణామే సమాజ జీవితానికి ఒక క్రమబద్ధతాన్ని, సుస్థిరతను కలిగిస్తాయి.

సాంఘిక ప్రమాణాలు అనుసరించవలసినవి, అనుసరించరానివి అని రెండు రకాలుగా వుంటాయి. సాంఘిక ప్రమాణాలు కొన్ని రకాల పనులను తప్పక చేయాలని, మరి కొన్ని రకాల పనులను చేయరాదని నిర్దేశిస్తాయి. మనం సమాజంలో నగ్నంగా తిరగరాదని, దుస్తులు ధరించాలని ఈ ప్రమణాలవల్లనే తెలుసుకొంటున్నాము. కార్లను రోడ్లకు, ఎడమ ప్రక్కన మాత్రమే నడపాలని, ఎర్రదీపం వెలుగుతుండగా కార్లను నడుపకూడదని తెలిపే నిబంధనలు కూడా ఇటువంటివే. కొన్ని సందర్భాలలో ఆదేశాలు, నిషేధాలు కలిసికట్టుగా వుంటాయి. అంటే మనం ఒక పని చేయాలని, మరొక పని చేయకూడదని యీ ప్రమాణాలు నిర్దేశిస్తాయి.

BRAOU

సాంఘిక ప్రమాణాలకు లక్ష్యాలు, సాధనాలు అని రెండు భాగాలు ఉంటాయి. వ్యక్తులు తమ లక్ష్యాలను సమాజం నిర్దేశించిన చట్టబద్ధమైన సాధనాల ద్వారా మాత్రమే సాధించాలి. కొన్ని సమయాలలో ఒక వ్యక్తి తన లక్ష్య సాధనకు సమాజం ఆమోదించిన సాధనాన్ని అంగీకరింపకపోవచ్చు. ఉదాహరణకు కాలేజీ డిగ్రీ పొందాలనే లక్ష్యంగల విద్యార్థి ఆ లక్ష్యసాధనకు అవసరమైన సాధనాలను, అనగా తరగతులకు క్రమంగా హాజరు కావడం అవసరమైన మార్కులు సంపాదించడం అంగీకరింపకపోవచ్చు. సాంఘిక ప్రమాణాలు వ్యక్తుల లేదా వర్గాల ప్రవర్తనను విలువగట్టడానికి తోడ్పడతాయి. ఇవి మన సంస్కృతికి చక్కని ప్రతిరూపాలని చెప్పవచ్చు.

## 7.3 సామాజిక ప్రమాణాల రకాలు

సమాజ శాస్త్రజ్ఞులు అనేకరకాలైన సాంఘిక ప్రమాణాలను గుర్తించారు. యివన్నీకలిపి సమాజంలో ప్రవర్తన నియమావళి అవతాయి.

### 7.3.1 జానపదరీతులు (Folkways)

ప్రజలు తమ అవసరాలను తీర్చుకోడానికి, ఒకరితో ఒకరు సంబంధాలను కలిగి వుండడానికి, తమ జీవితాలకు మార్గదర్శకంగా ఏర్పరచుకొన్న విధానాలను జానపదరీతులు అని చెప్పవచ్చు. ఇంగ్లీషులో 'ఫోక్ వేస్' అన్న ఈ మాటను అమెరికా సమాజ శాస్త్రజ్ఞుడు విలియం గ్రహం సమ్నర్ (William Graham Symner) మొదటిసారి ఉపయోగించాడు. సమాజంలో మనం ఈ జానపద రీతులకు కట్టుబడి వుంటాము అయితే వీటికి తప్పక కట్టుబడి వుండాలని చట్టం నిర్దేశించడం లేదు. అంతేగాక సమాజంలో ఏ ప్రత్యేక వ్యవస్థ కూడా వీటిని అమలుచేయడం లేదు.

వీటిని ఉల్లంఘిస్తే శిక్ష పడదు. అయినప్పటికీ ఒక సంప్రదాయంగా, కట్టుబాటుగా మనం వీటికి తలొగ్గుతాము. ఉదయంపూట ఉపాహారం తీసుకోవడం, పెద్దలను గౌరవించటం, నిద్రకోసం పక్క ఏర్పాటుచేసుకోవడం మొదలైనవన్నీ ప్రజాధోరణులకు ఉదాహరణలు.

సమాజ శాస్త్రంలో గుర్తింపబడిన రెండు ప్రజాధోరణులు, ఆచారాలు, ఫ్యాషన్లు. ఆచారాలు శాశ్వతమైనవని చెప్పవచ్చు. క్రమక్రమంగా ఆదర్శమైన ప్రవర్తనకు గీటురాళ్ళుగా గుర్తింపబడిన అలవాట్లను ఆచారాలుగా ప్రజలు తమ జీవితంలో అమలుచేస్తుంటారు. కొన్ని ప్రత్యేక మత సంబంధమైన పండుగలను జరుపుకోవడం కొన్ని రకాలైన మత సంబంధమైన కర్మకాండలో పాల్గొనడం ఆచారాలకు ఉదాహరణలు. ఆచారాలు సామాన్యంగా మార్పుకు లోబడవు. ఈ విషయంలో అవి ఫ్యాషన్లనుండి భిన్నంగా వుంటాయి. ఫ్యాషన్లనేవి తరుచూ మారిపోతూ వుంటాయి. దుస్తులు, కేశాలంకరణ, విషయంలో ఫ్యాషన్లు తరుచూ మారుతు వుంటాయి.

BRAOU

### 7.3.2 సామాజిక రీతులు (Mores)

విలియం గ్రహం సమ్మర్ (William Graham Sumner) ఆచారాలు సంప్రదాయాలకు లాటిన్ భాషకు చెందిన మోర్స్(Mores) అనే పదాన్ని ఉపయోగించాడు. కాని మనం ఈ పదాన్ని సామాజిక రీతులకు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నాము. సమాజం నీతిగా నిర్వచించే విషయాలు ఆ సమాజంలోని సామాజికరీతులలో ప్రతిఫలిస్తాయి. సామాజికరీతులపట్ల సమాజంలో సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. సమాజం సంక్షేమానికి అవి అత్యవసరమని వారు భావిస్తారు. సామాజికరీతులు తప్పనిసరిగా అనుసరించవలసినవి కాబట్టి వాటిని ఉల్లంఘిస్తే భారీ శిక్షలు పడతాయి. కాబట్టి వాటిని మనం ఉల్లంఘించలేము. అయితే సామాజిక రీతులను అమలుచేయడానికి సమాజంలో ప్రత్యేకమైన వ్యవస్థ ఏది లేదు. మనము వాటికి అనుగుణంగా ప్రవర్తించాలని మాత్రమే సమాజం నిర్దేశిస్తుంది. ఈ సామాజికరీతులను మనమందరం మనకు తెలియకుండానే గౌరవిస్తాము. ఎన్ని గంటలు పనిచేయాలో, ఏ సమయంలో భోజనం చేయాలో కుటుంబ విధానం మొదలైన అనేక జీవితానికి సంబంధించిన విషయాలో ఈ రీతుల పరిధిలోకి వస్తాయి. సామాజిక రీతులు మనకు క్రమశిక్షణాలను, మంచి అలవాట్లను అలవరుస్తాయి.

సమ్నర్ ఉద్దేశంలో సామాజిక రీతులు సంప్రదాయాల ఆమోదాన్ని కలిగివుంటాయి. సమాజంలో వీటిని పౌరులు ప్రశ్నించడంగానీ, చర్చించడంగానీ చేయరు. వాటి ఆధిక్యతను అందరూ అంగీకరిస్తారు. కాబట్టి సామాజికరీతులు మార్పులకు తావివ్వకుండా సమాజంలో ప్రజల ప్రవర్తన దీర్ఘకాలంపాటు ఒకే విధంగా ఉండేటట్లు చూస్తాయి. అయితే మార్పుకు అనుమతించని ఈ విధానంవల్ల ఆధునిక ప్రపంచంలో సమస్యలు ఏర్పడతాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సామాజికరీతులు మారక పోవడమే దీనికి కారణం. ఒకానొక సందర్భానికి, సమయానికి, ప్రదేశానికి తగివున్న సామాజిక రీతులు ఇతర సందర్భాలలో ప్రదేశాలలో పనికిరాకపోవచ్చు.

సామాజికరీతులలో అనేక రకాలు వున్నాయి. వాటిలో ముఖ్యమైనవి ఒప్పందాలు. చట్టాలు, కొన్ని సాంఘిక సందర్భాలకు వర్తించే కఠినమైన నిబంధనలను ఒప్పందాలని చెప్పవచ్చు. అయితే చట్టాలను ఉల్లంఘిస్తే శిక్షలు విధించడం జరుగుతుంది. కానీ ఒప్పందాలను ఉల్లంఘిస్తే సమాజం సాంఘిక బహిష్కరణ, వెలివంటి సామాజిక శిక్షలను మాత్రమే విధిస్తుంది. అధికారం కలిగివున్నవారు చేసే నిబంధనలను చట్టాలు అంటారు. వీటిని ప్రభుత్వ యంత్రాంగం ద్వారా అమలు చేస్తారు. సాధారణంగా శాసన రూపమిచ్చిన సామాజికరీతులే చట్టాలని భావిస్తారు. ఉదాహరణకు హత్య, దొంగతనాలకు వ్యతిరేకంగా చేసిన చట్టాలు, ప్రజాధోరణులు సామాజికరీతులతో బాటు ప్రతిసమాజం తనదైన చట్టాలను కలిగివుంటుంది. చట్టాలను శాసనసభలద్వారా ఆమోదించి లిఖితపూర్వకంగా రూపొందిస్తారు. వీటిని న్యాయస్థానాలు తమ ముందుకువచ్చే వివాదాలకు అన్వయిస్తాయి. చట్టాలను పోలీసుశాఖ అమలులో పెడుతుంది.

సామాజికరీతులు, ప్రజాధోరణులు, చట్టాల మధ్య తేడాలకు ప్రాధాన్యత ఇవ్వడం కంటే ఇవన్నీ, సమాజంలో ప్రమాణబద్ధమైన ప్రవర్తనకు గీటురాళ్ల వంటివనిగుర్తించడం ముఖ్యం. విషయాలకు గల ప్రాధాన్యత ఎక్కువైనదా, తక్కువైనదా అనే దానిని బట్టి సామాజిక ప్రమాణాలు మారుతూ వుంటాయి.

## 7.3.3 విలువలు (Values)

ఏది ఆపేక్షణీయమో దానినే విలువ అంటారు. సాంఘిక ప్రమాణాలు ప్రవర్తనకు సంబంధించిన ఖచ్చితమైన సూత్రాలైతే, విలువలు ఏ ప్రత్యేక పరిస్థితికి సంబంధించని సాధారణ ప్రమాణాలని చెప్పవచ్చు. ఉదాహరణకు ప్రజాస్వామ్యం అభిలషణీయమైన ప్రభుత్వం అనేది ఒక విలువ లేదా లక్ష్యం. ప్రజాస్వామ్యం సమాజం ఏ నిబంధనల ప్రకారంపనిచేస్తుందో అవి సాంఘిక ప్రమాణాలు. ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితులను గూర్చిన నమ్మకాల నుండి భవిష్యత్తులో ఎటువంటి పరిస్థితులు వుండాలో తెలియజేసే ఎంపికలే విలువలు. సంస్కృతి పరిధిలో సాంఘిక ప్రమాణాలను అర్థవంతమైన ఆశలుగా తీర్చిదిద్దే లక్ష్యాలు విలువలని చెప్పవచ్చు. జీవితం విలువైనది కాబట్టి జీవితాన్ని కాపాడడానికి ప్రమాణాలు వున్నాయి. పసిపాపలు విలువైనవారు కాబట్టి వారిని కుటుంబం భద్రతలో పెంచాలి.

## 7.3.5 ఆమోదాలు (Sanctions)

సాంఘిక ప్రమాణాలను సమర్థించేవి ఆమోదాలు. సాంఘిక ప్రమాణాలకు అనుగుణంగా నడిచే వారికి బహుమానాలను ఇస్తారు. వాటికి విరుద్ధంగా ప్రవర్తించేవారికి శిక్షలను వేస్తారు. ప్రమాణాలు వ్యతిరేకించేవారిపట్ల అసమ్మతిని అనేక విధాలుగా ప్రదర్శిస్తారు. అవ్యక్తులను హేళనకు గురిచేయుడం నుండి అధికారికంగా శిక్షించడంవరకు అసమ్మతి ప్రదర్శించే విధానాలుంటాయి. వ్యక్తులపట్ల ఆమోదాన్ని తెల్పడం వారిని చిరునవ్వుతో పలకరించడం నుండి గౌరవమైన బిరుదులు ఇచ్చేవరకు వివిధ రకాలుగా వుంటుంది. వివిధ సాంఘిక ప్రమాణాలను విధించే శిక్షలు వివిధ రకాలుగా ఉంటాయి. అవన్నీ కూడా ప్రమాణాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వ్యక్తిని అతని వర్గం నుండి దూరంచేసి అతన్ని ఒంటరితనానికి గురిచేసేవిగా వుంటాయి. కాని సాంఘిక ప్రమాణాలు ప్రజాధోరణులకంటే కఠినంగా వుంటాయనిగాని, చట్టాలు ప్రజాధోరణులు లేక సాంఘిక ప్రమాణాలకంటే కఠినంగా వుంటాయనిగాని భావించకూడదు. శిక్షలు కఠినంగా వున్నంతమాత్రాన వాటికి గురైన వ్యక్తులు ప్రమాణాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారని భావించడం కూడా సరికాదు.

BRAOU

మీ అవగాహనను పరీక్షించుకొండి.

27. సామాజిక వ్యవస్థలో అంతర్భాగాలేమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

28. సామాజిక ప్రమాణాలు యెన్ని రకాలు?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 7.4 సామాజిక ప్రమాణాలకు కట్టుబడి వుండటానికి కారణాలు

మనతోటి వారితో కూడిన సమాజం సాంఘిక ప్రమాణాలకు అనుగుణంగా మనం ప్రవర్తించేందుకు మనపై ఒత్తిడికలుగుజేస్తుందని తెలుసుకున్నాము. ఆమోదం పొందుతామనే ఆశ, శిక్షణపొందుతామనే భయం మాత్రమే మనం సాంఘిక ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకోడానికి కారణాలని చెప్పలేము. రాబర్ట్ బియర్ స్టెడ్ తెల్పిన విధంగా సాంఘిక ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకోవడానికి ఈ కింద తెల్పిన కారణాలు కూడా వున్నాయి.

### 7.4.1 సిద్ధాంత బోధన (indoctrination)

మనకు చిన్నతనం నుండి సామాజిక ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకోవాలని పెద్దలు బోధిస్తారు. ఉదాహరణకు రోజులో ఒక ప్రత్యేక సమయంలో ఆహారం తీసుకోవాలని, పెద్దలను గౌరవభావంతో పలకరించాలనీ, రాయడం, చదవడం, ఎడమనుండి కుడికి చేయాలని మనకు పెద్దలు నేర్పుతారు. వాస్తవానికి ఒక పసిబిడ్డ సాంఘికీకరణ అతడు సమాజంలో ప్రమాణాలను నేర్చుకోవడం లోనే ఇమిడివుందనిచెప్పాలి. కొంతకాలం తర్వాత ఈ ప్రమాణాలే తాను చేసే పనులకు సరయిన మార్గసూచకాలని అతడు గ్రహిస్తాడు. మన బాల్యంనుండి ప్రారంభమై జీవితమంతా విచ్ఛిన్నంగా కొనసాగే ఈ ప్రక్రియను సిద్ధాంతబోధన (indoctrination) అంటారు.

### 7.4.2 అలవాట్లు

మనం సామాజిక ప్రమాణాలకు అలవాటుపడుతాం కాబట్టి వాటికి అనుగుణంగానే నడుచుకొంటాం. ఏది సంప్రదాయబద్ధమో అదే అలవాటుగా మారుతుంది. ఒక పనికి అలవాటుపడిన వ్యక్తి ఆ పనిని యాంత్రికంగా చేసుకుపోతాడు. అలవాట్ల వల్ల సాంఘిక ప్రమాణాలు బలపడతాయి. సమాజంలో వ్యక్తులందరూ వాటికి క్రమబద్ధంగా విధేయత చూపుతారు.

### 7.4.3 ఉపయోగం

సామాజిక ప్రమాణాలు మనకు ఉపయోగకరంగా వున్నాయని మన అనుభవంలోకి వస్తుంది. సామాజిక ప్రమాణాలు సమాజంలోని అందరు సభ్యుల సంక్షేమానికి తోడ్పడతాయని, అందుకు దోహదం చేసే విధంగా మనం తోటివారితో సంబంధాలు పెంచుకొనేటట్లు చేస్తాయని మనం తెలుసుకుంటాం. ఉదాహరణకు ఒక నాటకానికి పరిమితంగా టిక్కెట్లు లభ్యమవుతున్నప్పుడు వాటిని కొనడానికి మొదట వచ్చినవారికి వాటిని " అమ్మడం న్యాయమైనపద్ధతి. ఈ విధమైన ఏర్పాటువల్ల మనతో సహా అందరికీ మేలు చేకూరుతుంది.

### 7.4.4 సమూహం గుర్తింపు

సామాజిక ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకొంటే దానివల్ల సమూహం గుర్తింపుకు విలుకలుగుతుంది. మనం ఏ సాంఘిక, సమూహానికి చెందివుంటామో దానికి చెందిన ప్రమాణాలను మాత్రమే పాటిస్తాము. ఇతర సాంఘిక వర్గాలకు చెందిన ప్రమాణాలను పాటించం. దీనివల్ల మనం ఏ సాంఘిక వర్గానికి చెందామో చెప్పటం సులభమౌతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి**

**20. సామాజిక ప్రమాణాలకు కట్టుబడి ఉండటానికి కారణాలేమిటి?**

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 7.5 అంతస్తు, పాత్ర

అంతస్తు, పాత్ర అనే విషయాలు సాంఘిక శాస్త్రాలలో, ముఖ్యంగా సమాజశాస్త్రంలో క్రమ క్రమంగా ప్రాధాన్యత పొందుతున్నాయి. ఈ రెండు కూడా సమాజంలో ప్రధానమైన ప్రాథమిక అంశాలు. అంతస్తు అనేది సమాజంలోగానీ, వర్గంలో గానీ, స్థానాన్ని సూచిస్తుంది. లింటన్ (Linton) అభిప్రాయంలో అంతస్తు అంటే ఒక ప్రత్యేక వ్యవస్థలో, ఒక ప్రత్యేక సమయంలో ఒక ప్రత్యేక వ్యక్తి కలిగివుండే స్థానం. ప్రతిసమాజం, ప్రతివర్గం ఇటువంటి అనేక స్థానాలను కలిగివుంటుంది. ప్రతివ్యక్తి ఇటువంటి అనేక స్థానాలను కలిగివుంటాడు. పాత్ర అంటే అంతస్తు ఆధారంగా వ్యక్తి ప్రవర్తన, నిర్దిష్టమైన సాంఘిక పరిస్థితులలో ఒక వ్యక్తి తాను చెందిన వర్గంలో నిర్వహించే బాధ్యతను సాంఘిక పాత్ర అంటారు. అంతస్తు పొందడం పాత్రలను నిర్వర్తించడం, దానివల్ల లభించే ప్రత్యేక హక్కులను అనుభవించడం ద్వారా తన పాత్రను నిర్వహిస్తాడు. మరొకవిధంగా చెప్పాలంటే ఒకవ్యక్తి తను కల్గివున్న అంతస్తులో ప్రవర్తించే విధానమే అతని పాత్ర. ఒకే అంతస్తులో వున్న వివిధ వ్యక్తులు వివిధ రకాలైన పనులు నిర్వహిస్తారు. వారిలో తేడాలను వారి పాత్రలద్వారా మనం గుర్తించగలుగుతాం. ఒక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి అంతస్తుకు ఉదాహరణ. దీనికి సంబంధించి అనేక ప్రమాణాలు వుంటాయి. ఆ స్థానాన్ని కల్గివున్న వ్యక్తి కొన్ని విధులను, బాధ్యతలను కల్గివుంటాడు. అదే సమయంలో ఆ అంతస్తువల్ల అతనికి కొన్ని ప్రత్యేక హక్కులు లభిస్తాయి. ఈ బాధ్యతలు, హక్కులు అన్నీ కూడా ఆ పదవి అంతస్తుకు సంబంధించినవిగానీ, ఆ పదవిలోవున్న వ్యక్తికి సంబంధించినవి కావు. వ్యక్తులు మారుతూ వుండవచ్చు. కాని ఆ స్థానం మారదు. అయితే ఈ పదవిని పొందే వివిధ వ్యక్తులు దానికి చెందిన బాధ్యతలను వేరువేరు రకాలుగా నిర్వర్తించవచ్చు. అంతస్తు ఒకటే అయినప్పటికీ పాత్రలో భేదాలు కన్పిస్తాయి.

అంతస్తు సామాజిక భావన అయితే పాత్ర సామాజిక మనస్తత్వ శాస్త్రానికి చెందిన భావన. ఈ రెండు కూడా తరచుగా మారుతూ వుంటాయి. అంతస్తు దానికి సంబంధించిన ప్రమాణాలతో పాటు మారుతూ వుంటుంది. పాత్ర అంతస్తుకు సంబంధించిన వ్యక్తులతోపాటు మారుతూ వుంటుంది. అంతస్తు సమాజంలో సాంస్కృతిక అంశం మాత్రమే. పాత్ర వ్యక్తుల ప్రవర్తనకు సంబంధించింది. సామాజిక పరిభాషలో అంతస్తుది సంస్థాగతమైన పాత్ర అనవచ్చు. ప్రమాణాలతో కూడిన అంతస్తు సాంఘిక సంబంధాలలో క్రమబద్ధతను, వాటి భవిష్యత్తు పరిణామాన్ని సూచిస్తాయి.

సాధారణంగా అంతస్తు, పాత్ర ఒకదానితో ఒకటి సన్నిహిత సంబంధం కలిగి వుంటాయి. అయి నప్పటికీ పాత్రలేని అంతస్తును, అంతస్తులేని పాత్రను కలిగివున్న సందర్భాలను ఊహించుకోవచ్చు. పాత్రలేని అంతస్తు ఒక సంస్థలో ఖాళీగావున్న స్థానం మాత్రమే. ఒక అధ్యక్షుడు సెలవులో వుండగా

BRAOU

మరణిస్తే అతని అంతస్తు ఖాళీ అవుతుంది. అయితే ఒక అంతస్తు కలిగి వుండకుండానే ఒక పాత్రను నిర్వహించవచ్చు. ఉదాహరణకు కుటుంబంలోని ఏ సభ్యుడైనా జబ్బుపడినప్పుడు ఆ కుటుంబంలోని స్త్రీలు నర్సుచేసే పనులను చేస్తారు. ఆసుపత్రిలో నర్సు అంతస్తు అయితే, ఇంటిలో ఒక పాత్ర మాత్రమే.

పాత్రలో పరస్పరత కనిపిస్తుంది. దీనిలో సమాజంలో ఒక ప్రత్యేక పరిస్థితిలో ఒకవ్యక్తి ప్రవర్తన మాత్రమేగాక అతనిపట్ల ఇతరుల ప్రవర్తన కూడా చేరి వుంటుంది. సమాజంలోని తోటివారితో అతనికి గల సంబంధాలనుబట్టి ప్రతివ్యక్తి అనేక పాత్రలను నిర్వహిస్తాడు. వివిధవర్గాలలో సంస్థలలో అతడు కలిగివున్న స్థానాన్ని బట్టి ఒక వ్యక్తి తండ్రిగా, భర్తగా, గుమాస్తాగా, పౌరుడుగా, ఇతరవిధాలుగా పాత్రలు నిర్వహిస్తాడు. ఒక వ్యక్తి సాంఘికీకరణ పొందే సమయంలో, ఆ పాత్రకు చెందిన మౌలిక విలువల సహాయంతో తన సాంఘిక పాత్రను నేర్చుకొంటాడు. ఒక వ్యక్తి సమాజంలో తోటివారితో సంబంధాలు కలిగినప్పుడు నిర్వహించే పాత్రలన్నింటినీ కలిపి అతడి వ్యక్తిత్వమని చెపుతారు. ఒకే వ్యక్తి వివిధ పరిస్థితులలో వివిధ అంతస్తులను పొందవచ్చు. పాఠశాలలో చదివే బాలుడు ఫుట్‌బాల్ మైదానంలో ఒక పాత్రను, తరగతి గదిలో మరొక పాత్రను తన ఇంటిలో ఇంకొక పాత్రను కలిగి వుంటాడు. వయోజనుడైన పురుషుడు కార్మికుడుగా, తండ్రిగా, క్లబ్బులో సభ్యుడుగా, దేవాలయంలో భక్తుడుగా వివిధ పాత్రలను కలిగివుంటాడు. ఈ పాత్రలన్నింటిలో అతడు వివిధ అంతస్తులను కల్గివుంటాడు.

**అంతస్తులో రకాలు**

అంతస్తులు రెండు రకాలు. అవి ఆరోపించిన అంతస్తు (Ascribed Status) సాధించిన అంతస్తు (Achieved Status) వ్యక్తుల అంతర్గత తేడాలు, సామర్థ్యాలను పరిగణనలోనికి తీసుకోకుండా వారికి ఇచ్చిన అంతస్తులను ఆరోపించిన అంతస్తులు అంటారు. సాధించిన అంతస్తుల కోసం వ్యక్తులలో ప్రత్యేక సామర్థ్యాలు వుండాలి. వీటి ని పోటీద్వారా, వ్యక్తి కృషిద్వారా సాధించడం జరుగుతుంది. ఆటవిక జాతులలోనూ, ఫ్యూడల్ వ్యవస్థలలోనూ అంతస్తులలో ఎక్కువభాగం ఆరోపించిన అంతస్తులే. కాని ఆధునిక ప్రజాస్వామిక పారిశ్రామిక సమాజాలలో సాధించిన అంతస్తులకే అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. వయస్సును బట్టి అంతస్తు లింగభేధాన్ని బట్టి అంతస్తు ఆరోపించిన అంతస్తులేగాని, సాధించిన అంతస్తులు గావు. ఇవి శారీరక పరిస్థితులపై ఆధారపడి వుంటాయి. ఒక వ్యక్తి తన జన్మ స్థలం విషయంలో ఎంపికచేసుకునే అవకాశం లేదు. అందువల్ల అతని ప్రాంతీయ, జాతీయ అంతస్తు ఆరోపించిన అంతస్తు అవుతుంది. వీటిని తర్వాతకాలంలో మార్చుకోవచ్చు. కాని ప్రారంభంలో ఎంపికచేసుకునే అవకాశం లేదు. ఆరోపించిన అంతస్తుకు మంచి ఉదాహరణ ఒక వ్యక్తి కులం. ఇది పుట్టుకతో వస్తుంది. దీనికి భిన్నంగా వివాహం విషయంలో అంతస్తులను వ్యక్తి సాధిస్తాడు.

సంక్లిష్టమైన సమాజంలో ప్రతివ్యక్తీ ఒకేదినంలో అనేక అంతస్తులను, తన జీవిత కాలంలో కూడా వివిధ రకాల అంతస్తులను పొందుతాడని గమనించాలి. ఉదాహరణకు ఒకే దినంలో ఒక వ్యక్తి కొడుకుగా, తండ్రిగా, విద్యార్థిగా, వినియోగదారుడుగా, క్రీడాకారుడుగా వివిధ అంతస్తులను కల్గివుండవచ్చును. వీటిలో కొన్ని ఆరోపించిన అంతస్తులు, మరికొన్ని సాధించిన అంతస్తులు. వ్యక్తులు అంతస్తులను ఒక క్రమపద్ధతిలో పొందేటట్లుగా వాటిని ఏర్పాటు చేస్తారు. ఉదాహరణకు పసిబిడ్డ పెరిగి పెద్దదికావడం, తర్వాత భార్యకావడం, తుదకు తల్లి కావడం మొదలైనవి.

అంతస్తు, పాత్రలను సమాజంలోని వ్యక్తులందరూ అంగీకరించడం మీదనే సమాజం పనిచేయడం ఆధారపడి వుంటుంది. ప్రతి సమాజంలో వివిధ అంతస్తులకు తగినటువంటి పాత్రలు వుంటాయి. ఈ పాత్రలకు భిన్నంగా ప్రవర్తించడాన్ని సాంఘిక వ్యతిరేకంగా పరిగణిస్తారు. సాంఘిక ప్రమాణాలు వివిధ పాత్రలను నిర్వహించే వ్యక్తులకు మార్గదర్శకంగా వుండడానికి అంతస్తులకు అనుబంధంగా ఏర్పాటవుతాయి.

BRAOU

## 7.6 వ్యవస్థలు

ప్రతి సామాజిక వ్యవస్థలో వ్యక్తుల ప్రవర్తనను నిర్వచించి, దానికి మార్గదర్శకమైన పరిమితం చేసే అనేక సాంఘిక ఏర్పాట్లు వుంటాయి. ఇవి కొన్ని రకాల ప్రవర్తనను నిర్దేశిస్తాయి. కొన్నిటిని ప్రోత్సహిస్తాయి. మరికొన్నిటిని అనుమతిస్తాయి. కొన్ని రకాల ప్రవర్తనలు సహిస్తాయి. మరికొన్నింటిని నిషేధిస్తాయి. ఇదంతా ఆయా సమాజాలలో వ్యక్తులమధ్య ఉన్న సంబంధాలమీద ఆధారపడి జరుగుతుంది. ఈ కీలకమైన ఏర్పాట్లను సాంఘికవ్యవస్థలు అని పిలుస్తారు. ఈ వ్యవస్థలకు రూపం లేక పోయినా అవి సంస్థాగతంగా బలంగా వుంటాయి. వీటి సహాయంతోనే సమాజం లక్ష్యాలను సాధించేందుకు వీలుగా వ్యక్తుల వర్గాల ప్రవర్తనను క్రమబద్ధం చేయడం, సమన్వయం సాధించడం జరుగుతుంది. పరస్పర సంబంధాలుగల మానవులు ఏ విధంగా ప్రవర్తించాలో, వారి పరస్పర సంబంధాలు ఏ విధంగా వుంటాయో, వారి పనులలో చట్టబద్ధమైనవి, నిషేధింపబడినవి ఏవో ఈ వ్యవస్థలు నిర్దేశిస్తాయి.

సాంఘిక ప్రవర్తనకు సంబంధించిన ప్రధాన విలువలను, ప్రమాణాలను, ఒప్పందాలను ఈ వ్యవస్థలు క్రమబద్ధం చేస్తాయి. ఈ కార్యక్రమాన్ని ఈ వ్యవస్థలు కొన్ని నియమ నిబంధనల చట్టాల సిద్ధాంతాల సహాయంతో సాధిస్తాయి. ఈ నియమ నిబంధనలు లిఖితంగానో, అలిఖితంగానో వుండవచ్చు. అలవాట్ల, సంప్రదాయాల, ఉత్సవాల కర్మకాండల (ritual) రూపంలో ఈ వ్యవస్థలు ఒక వర్గంలోగానీ, సమాజంలోగానీ కనిపిస్తాయి. అవి వ్యక్తుల ప్రవర్తన, అలవాట్లలో దర్శనమిస్తాయి. ఈ సంప్రదాయాలను శిలువ, వివాహంలో ఉపయోగించే ఉంగరం, పతాకాలు మొదలైన అనేకరకాల చిహ్నాలతో అమలు చేస్తారు. సామాజిక సంప్రదాయాలను ప్రజల నమ్మకాలను కలకాలం నిలిపి ఉంచేందుకు ఈ వ్యవస్థలు తోడ్పడతాయి. వివిధ సంఘాలు లేకుండా వ్యవస్థలు మనలేవు. సంఘాలలో అధిక భాగం వ్యవస్థీకరణ పద్ధతిలో పనిచేస్తాయి. అనగా అవి తమ విధులను సమాజంలో స్థిరపడిన పద్ధతులతో నిర్వహిస్తాయి. ఒక సంఘానికి కార్యస్థానం వుంటుందిగాని, ఒక వ్యవస్థకు వుండదు. ఒక విశ్వవిద్యాలయం ఒక ప్రత్యేక స్థలంలో స్థాపిస్తారు. కాని విద్యను ఆ విధంగా స్థాపించడానికి వీలులేదు. అదే విధంగా ఒక వ్యక్తి ఒక సంఘానికి చెందివుండవచ్చుగానీ, ఒక వ్యవస్థకు చెందివుండలేదు. ఒక మనిషి చర్చిలో సభ్యుడుగావచ్చు. కుటుంబంలో సభ్యుడు కావచ్చు. చర్చి, కుటుంబం సంఘాలు. కాని మతం, వివాహం వ్యవస్థలు.

వ్యవస్థలు క్రమబద్ధం చేయుబడిన సాంస్కృతిక విధానాలు. ప్రతి సమాజంలో వీటి అవసరం వుంటుంది. మతం, ప్రభుత్వం, వివాహం, ఇతర మౌలిక వ్యవస్థలకు సంబంధించిన ఉత్సవాలు వీటి ప్రాధాన్యతను తెలియజేస్తాయి. ఈ వ్యవస్థల కృషివల్లనే సమాజంలో క్రమబద్ధత, అవిచ్ఛిన్నత సాధ్యమవుతాయి. ఈ వ్యవస్థల సభ్యులు వాటికి సంబంధించిన వ్యవహారాలను తమ వ్యక్తిత్వంలో అంతర్భాగాలు చేసుకొంటారు. కర్మకాండలు అభివృద్ధి చెందడం వల్ల వ్యవస్థగతమైన వ్యవహారాలు అవిచ్ఛిన్నంగా కొనసాగుతాయి. ఈ కర్మకాండకు ఉదాహరణలుగా సామూహిక ప్రార్థనలు, స్నాతకోత్సవాలు, జాతీయపతాకంపట్ల విధేయత ప్రకటించే ప్రమాణాలను పేర్కొనవచ్చు. ఈ కర్మకాండలకు సంబంధించిన పద్ధతులు వ్యవస్థలద్వారా ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తాయి. వ్యవస్థలవల్ల వ్యక్తుల శరీర సంబంధమైన, మానసికమైన కోర్కెలు, అవసరాలు, తగిన పద్ధతిలో సమాజానికి అంగీకారమైన విధంగా తీరుతాయి. వీటిలో ప్రధానమైనవి దుస్తులు, గృహవసతి, లైంగిక సంతృప్తి, వినోదం, ఆరోగ్యం, విద్య, మొదలైనవి, ఏ ఒక్క వ్యక్తి, తోటివాడి సహాయం లేకుండా ఈ అవసరాలను తీర్చుకోజాలడు. వ్యవస్థలు ఎదుర్కొనే సమస్యలకు సంసిద్ధంగా వున్న పరిష్కారాలను కలగజేస్తాయి.

B R A O U

## 7.7 వ్యవస్థల లక్షణాలు

### 7.7.1 ప్రాథమిక విలువల ఏర్పాట్లు

ఒక వర్గంలో సభ్యుల ప్రస్తుత గత అనుభవాలనుండి విలువలు ఏర్పడుతూ వుంటాయి. ఏది మంచో ఏది కోరదగిందో ఇవి తెలియజేస్తాయి. ఈ విలువలకు ఉదాహరణలుగా ఆర్థిక విలువలు, రాజకీయ విలువలు, విద్యకు సంబంధించిన లక్ష్యాలను పేర్కొన వచ్చును. ప్రజలు సమష్టిగా కలిగివున్న ప్రధాన విలువలను వారి వ్యవస్థలో చూస్తాం. ఆ వ్యవస్థల ద్వారానే ఈ విలువలు సాధిస్తారు.

### 7.7.2 భావాలు అభిప్రాయాలు

ఒక వ్యవస్థ ఏ విధంగా సమర్థనీయమైందో తెలియజేసే భావాలు, అభిప్రాయాలు సమాజంలోని విలువలకు అనుబంధంగా వుంటాయి. ఈ భావాలు ఒక వ్యవస్థ అదుపులోవున్న వ్యక్తులు నిర్వర్తించవలసిన విధులను నిర్దేశిస్తాయి. ఉదాహరణకు అన్ని విద్యాసంస్థలకు ఆధారభూతమైన భావం విజ్ఞానాన్ని క్రమపద్ధతిలో విద్యార్థులకు అందించాలనేది. ఒక భావం, దాని సాంఘిక ప్రయోజనం విస్తరించి వివరించినప్పుడు ఒక వ్యవస్థ సిద్ధాంతం రూపొందుతుంది.

### 7.7.3 ప్రమాణాలు

విలువలు, భావాలు ప్రమాణాల రూపంలో మరింత స్పష్టమైన రూపం పొందుతాయి. ఒక ప్రత్యేక పరిస్థితిలో నిర్దేశించిన లేక అనుమతించిన ప్రవర్తన అవసరాలను ఈ ప్రమాణాలు ఏ ర్పాటుచేసి, కాపాడతాయి. ఈ ప్రమాణాలను చట్టాల, నియమనిబంధనల రూపంలో క్రమబద్ధం చేస్తారు.

### 7.7.4 వైఖరులు, అలవాట్లు, పాత్రలు

ఏర్పాటుచేసిన విలువలు, భావాలు, ప్రమాణాల ఫలితంగా ఒక వ్యవస్థ దాని సభ్యుల వైఖరులను, నమ్మకాలను ప్రతిబింబిస్తుంది. వ్యవస్థాపరమైన అలవాట్లు, వైఖరుల బాహ్యరూపాలు. అవి మన బాల్యం నుండి మన ఆలోచనలను, నిర్ణయాలను క్రమబద్ధం చేస్తాయి.

### 7.7.5 కర్మకాండ, ఉత్సవాలు

అనేక వ్యవస్థలు కొన్ని ప్రత్యేక కర్మకాండలను, ఉత్సవాలను అభివృద్ధిచేసి అమలు చేస్తాయి. అతి ముఖ్యమైన, అవసరమైన సాంఘిక కార్యక్రమాలను నిర్వహించడానికి నిర్ణయించిన పద్ధతులే ఈ కర్మకాండలు. వీటి ద్వారా వ్యక్తులు కొన్ని పనులను అలవాటుగా చేస్తారు. ఈ కర్మకాండ వ్యక్తులలో గంభీరతను, భీతిని కలిగించి వారిపై అధికారికంగా పనిచేస్తుంది.

### 7.7.6 ప్రతీకాత్మక, ప్రయోజనకర పరికరాలు

వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయడానికి వీలుకలిగించే ప్రతీకాత్మక, ప్రయోజనకర పరికరాలు ఈ వ్యవస్థలకు అవసరం. ఉదాహరణకు శిలువ క్రైస్తవ మతానికీ, వివాహపు ఉంగరం వివాహానికీ, జాతీయపతాకం ఒక దేశానికి చిహ్నాలు, భూమి, భవనాలు, కుర్చీలు, బల్లలు మొదలైన సామగ్రి, ఇతర ఆస్తులు వ్యవస్థలను గుర్తించడానికి భౌతికమైన, ప్రయోజనకరమైన పరికరాలు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

**30. వ్యవస్థల లక్షణాలేమిటి.**

..........................................................................................

..........................................................................................

..........................................................................................

Dr. BRAOU LIBRARY Acc. No: CM0300
Class No: 301 సమాజ

## 7.8 వ్యవస్థీకరణ ప్రక్రియ (The Process of Institutionalization)

వ్యవస్థీకరణ ప్రక్రియను గూర్చి తెలుసుకొందాం. వ్యవస్థీకరణ ప్రక్రియద్వారా కొన్ని నిర్దిష్టమైన ప్రవర్తనా పద్ధతులు చట్టబద్ధమైనవిగా సముచితమైనవిగా ప్రజలు గుర్తిస్తారు. ఒక ప్రత్యేక సమాజంలో పరిణామ ప్రక్రియ ద్వారా, ప్రజామోదంతో ఈ ప్రక్రియక్రమేణ జరుగుతుంది. ఒక సాంఘిక ప్రమాణం ఒక ప్రత్యేక సాంఘిక వ్యవస్థలో 3 షరతులపై వ్యవస్థీకృతమవుతుంది. అవి. 1. అధిక సంఖ్యాక ప్రజలు ఆ ప్రమాణాన్ని ఆమోదించి సమర్థించాలి. 2. ఆ ప్రమాణాన్ని ఆమోదించినవారిలో అధిక సంఖ్యాకులు దానిని గంభీరమైనదిగా పరిగణించాలి. మానసిక శాస్త్ర పరిభాషలో వారు ఆ ప్రమాణాన్ని తమలో అంతర్భాగం చేసుకుంటారు. 3. ఆ ప్రమాణం సమాజం ఆమోదం పొందాలి.

సమాజంలోని సభ్యులు వ్యవస్థల విలువలను ఆశ్యాలను, నమ్మకాలను ప్రమాణాలతోబాటు క్రమపద్ధతిలో వ్యవస్థీకరించాలి. వ్యవస్థీకృతమైన ప్రమాణాలు, విలువలు, నమ్మకాలు సమాజంలోని వ్యక్తులు తమ జీవితంలో క్రమపద్ధతిలో పాటిస్తారు. ఈ విధంగా అనేక వ్యవస్థల సహాయంతో సమాజం ముందుకు పోతుంది.

## 7.9 సారాంశం

సామాజిక వ్యవస్థ అర్థం, స్వభావం, సమాజం కనబరిచే ప్రాథమిక స్వరూపాలను పరిశీలించడమైనది. దీని కోసం సమాజ వ్యవస్థలో అంతర్భాగాలైన సూత్రాలు, పాత్రలు, విలువలు, అధికారం, వర్గాలు, సంఘాలు, సంస్థలను గుర్తించడమైంది. అయితే ఈ భాగంలో వీటిలో కొన్నిటిని మాత్రమే చర్చించాం. సూత్రాలు, పాత్రలు, సాంఘిక అంతస్తులు, వ్యవస్థలు, ఏ విధంగా పరస్పరం ఆధారపడి వున్నాయో, సంబంధాలు కలిగివున్నాయో, సమాజ వ్యవస్థకు పునాదులుగా ఏర్పడ్డాయో తెలుసుకున్నాం. మానవ సమాజాల వ్యవస్థకు, సుస్థిరతకు తోడ్పడే విధాలను, ఇతర విషయాల ప్రాధాన్యతను వివరంగా పరిశీలించాం.

BRAOU

## 7.10 పదకోశం

**సాంఘిక ప్రమాణాలు** : సాంఘిక ప్రమాణాలు అంటే సమాజంలో మానవుల ప్రవర్తనకు మార్గదర్శకమైన నిబంధనలు అని అర్థం.

**జానపదరీతులు** : ప్రజలు తమ అవసరాలను తీర్చుకొనడానికి, ఒకరితో ఒకరు సంబంధాలను కలిగి వుండడానికి తమ జీవితాలకు మార్గదర్శకంగా ఏర్పరచుకొన్న విధానాలను జానపదరీతులు అని అనవచ్చు.

**అంతస్తు** : అంతస్తు అంటే ఒక ప్రత్యేక వ్యవస్థలో, ఒక ప్రత్యేక సమయంలో ఒక ప్రత్యేక వ్యక్తి కలిగి వుండేస్థానం.

**పాత్ర** : పాత్ర అంటే అంతస్తు ఆధారంగా వ్యక్తిప్రవర్తన, నిర్దిష్టమైన సాంఘిక పరిస్థితులలో ఒక వ్యక్తి తాను చెందిన వర్గంలో నిర్వహించే బాధ్యతను సాంఘిక పాత్ర అంటారు.

**ఆరోపించిన అంతస్తు** : వ్యక్తుల అంతర్గత తేడాలు, సామర్థ్యాలను పరిగణనలోనికి తీసుకోకుండా వారికి ఇచ్చిన అంతస్తులను ఆరోపించిన అంతస్తు అంటారు.

**సాధించిన అంతస్తు** : సాధించిన అంతస్తుల కోసం వ్యక్తులలో ప్రత్యేక సామర్థ్యాలు వుండాలి. వీటిని పోటీద్వారా, వ్యక్తి కృషి ద్వారా సాధించడం జరుగుతుంది.

## 7.11 చదవదగిన గ్రంథాలు


| | | |
|---|---|---|
| Harry M. Johnson | : | Sociology - A Systematic Introduction. |
| Ian Robertson | : | Introductory Sociology. |
| Harlambas | : | Sociology. |
| Sutherland | : | Introductory Sociology. |
| MacIver and Page | : | Society |
| Hertzler J.O. | : | Society in Action. |
| Bottomore T.B. | : | Sociology. |
| Alex Inkeles | : | What is Sociology. |


## 7.12 నమూనా ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయుండి.**

1. సామాజిక ప్రమాణాల రకాలను వివరించండి.
2. సామాజిక ప్రమాణాలకు కట్టుబడి వుండటానికి కారణాలేమిటి.

**II ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయుండి.**

1. వ్యవస్థల లక్షణాలను వివరించండి
2. వ్యవస్థీకరణ ప్రక్రియ అంటే ఏమిటి?

BRAOU

# భాగం-8 : సాంఘిక సంబంధాలు, వార్తాప్రసారం-ప్రతీకాత్మక పరస్పర చర్యల స్వభావం

విషయక్రమం

8.0. లక్ష్యాలు, ఉద్దేశాలు.
8.1 పరిచయం.
8.2 సాంఘిక పరస్పర చర్యల స్వభావం.
8.3 సామాజిక పరస్పర చర్య మౌలికపూర్వ అపేక్షితాలు.
8.3.1 సామాజిక సంపర్కం.
8.3.2 భావప్రసారం.
8.4 సామాజిక పరస్పర చర్యలలో వివిధ స్థాయులు.
8.4.1 వ్యక్తుల మధ్య పరస్పర చర్య
8.4.2 వ్యక్తులకు, సమూహాలకు మధ్య పరస్పర చర్య.
8.4.3 వ్యక్తులకు, సంస్కృతికి మధ్య సామాజిక పరస్పర చర్య.
8.4.4 వ్యక్తులు, సామూహిక ప్రసార సాధనాల మధ్య పరస్పర చర్య.
8.5 సామాజిక పరస్పర చర్య-ప్రతీకాత్మక మూలం.
8.5.1 ఆత్మభావన ఉద్భవం.
8.5.2 నేను-నన్ను.
8.5.3 ఆత్మ-సామాజిక పరస్పర చర్య.
8.6 సారాంశం.
8.7 పదకోశం.
8.8 చదవదగిన గ్రంథాలు.
8.9 నమూనా ప్రశ్నలు.

## 8.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సామాజిక పరస్పర చర్య అనే భావనను, సామాజిక పరస్పర చర్య మౌలిక పూర్వ అపేక్షితాలను సామాజిక పరస్పర చర్య ప్రతీకాత్మక మూలాన్ని పరిచయం చేయడం ఈ భాగం ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు.

- సామాజిక పరస్పర చర్యను నిర్వచించగలరు.
- సామాజిక పరస్పర చర్య స్వభావాన్ని వివరించగలరు.
- సామాజిక పరస్పర చర్య మౌలిక పూర్వ అపేక్షితాలను వివరించగలరు.
- సామాజిక పరస్పర చర్యలలో వివిధ స్థాయిలను, రకాలను వివరించగలరు.
- సామాజిక పరస్పర చర్య ప్రతీకాత్మక మూలాన్ని వివరించగలరు

BRAOU

## 8.1 పరిచయం

మానవ సమాజంలో ప్రధాన విషయం, గతిశీల అంశమైన సాంఘిక చర్య గురించి ఈ భాగంలో తెలుసుకొంటాం. సాంఘిక పరస్పర చర్యకు ప్రధానపూర్వఅపేక్షితాలైనవి సాంఘిక సంబంధాలు, వార్తా ప్రసారం. వివిధ స్థాయిల సాంఘిక పరస్పర చర్యలు సంభవించే సామాజిక వాతావరణాన్ని పరిశీలిద్దాం. సమాజంలో సభ్యులైన వ్యక్తులు అమలుచేసే సాంఘిక పరస్పర చర్యలు, ప్రధానంగా, ప్రతీకాత్మక ప్రక్రియలను, వివరించి వివిధ రకాల సాంఘిక పరస్పర చర్యలు తిరిగి తిరిగి సంభవించడంవల్ల సమాజంలో అనేక రకాల సాంఘిక ప్రక్రియలు ఉత్పన్నమౌతాయి అనే అంశాన్ని ఈ భాగంలో తెలుసుకొందాం.

## 8.2 సాంఘిక పరస్పరచర్యల స్వభావం

తన అంతర్భాగాల ద్వారా పనిచేసే సంఘటిత వ్యవస్థ మానవ సమాజం. దానిలో సభ్యులైన మావవుల సాంఘిక సంబంధాల సమూహమే సమాజం. సమాజంలోని సభ్యుల పరస్పర ప్రవర్తన, సన్నిహిత సంబంధాల ఫలితంగా సాంఘిక సంబంధాలేర్పడుతాయి. కొన్ని సమష్టి సంకేతాలను ఉపయోగించడం ద్వారా తోటివారిపట్ల మానవుల చర్యలే సామాజిక చర్యల రూపం ధరిస్తాయి. అవి సమాజ కార్యవర్తన ప్రక్రియలో మౌలికాంశాలు అవుతాయి. సామాజిక చర్యకు అతి సామాన్య ఉదాహరణ పరస్పర సంబంధాలు కలిగిన ఇద్దరువ్యక్తులు ఒకరిపై మరొకరు చూపే ప్రభావం. ప్రజల మధ్య, వివిధ వర్గాలమధ్య జరిగే చర్యలు సమాజం వ్యవహరించే తీరుతెన్నులపై ప్రభావం చూపుతాయి. ఈ పరస్పర చర్యలే సమాజం పనిచేయడానికి తోడ్పడే మౌలిక సంబంధాలకు ఆధారం అవుతాయి. క్లుప్తంగా చెప్పాలంటే, అనేక మంది ప్రజలు సాంఘిక పరస్పర చర్యల్లో పాల్గొనడాన్నే మానవ సమాజం అంటాం. సాంఘిక పరస్పర చర్యలే సమాజంలో ప్రధానాంశం. ఈ ప్రక్రియనుండే తదుపరి అంతర్నితాలు (Implications) కలుగుతాయి.

ఇద్దరు లేక ఎక్కువమంది సంఘజీవులైన వ్యక్తుల మధ్య అవిచ్ఛిన్నమైన పరస్పర సంబంధాలనే సాంఘిక పరస్పర చర్యలంటారు. ఈ పరస్పర చర్యలవల్ల క్రమబద్ధమైన, నిర్మాణాత్మకమైన సత్సంబంధాలుగానీ, అరాచకమైన, విధ్వంసక పరిణామాలుగానీ జరగవచ్చు. కుటుంబాలలో, పాఠశాలల్లో, మతంలో, లేదా మొత్తం సమాజంలో సంభవించే పరస్పరచర్యలు యీ వ్యవస్థలు పనిచేసే తీరుతెన్నులపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయి. ఈ పరస్పర చర్యల ద్వారా మానవుల ప్రవర్తన ఏ దిశగా పయనిస్తుందో నిర్ణయించవచ్చు. సమాజాల స్థిరమైన పద్ధతులను ప్రతిఫలించే సామాజిక ప్రమాణాలమీదనే మానవ పరస్పర చర్యలు ఆధారపడివుంటాయి. పరస్పరచర్యలు సంపర్కం కలిగివున్న వ్యక్తుల మధ్య ఇచ్చి పుచ్చుకొనే ధోరణిని పెంపొందిస్తాయి.

మానవుడు సమాజ వాతావరణంలో జీవిస్తాడు. కాబట్టి సమాజంలోని తోటివారితో అతడు సహజంగానే కొన్ని సంబంధాలను కలిగివుంటాడు. అతడు ఇతరులతో మానసికంగానూ, భౌతికంగానూ సంబంధాలు కలిగివుండటం కూడా అవసరం. ఈ రకమైన సంబంధాలు, అభిప్రాయాలను పరస్పరం తెలుపుకోవడం సామాజిక పరస్పర చర్యల కిందికి వస్తాయి. సామాజిక పరస్పరచర్య సామాజిక ప్రక్రియకు అతి సాధారణ, ప్రాథమిక ఉదాహరణ. దీనిద్వారా మానవులు పరస్పరం ప్రభావితులౌతారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

?1 పరస్పరచర్య అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

BRAOU

## 8.3 సామాజిక పరస్పరచర్య మౌలిక పూర్వ అపేక్షితాలు

సామాజిక పరస్పరచర్యకు రెండు మౌలిక విషయాలు అవసరం. అవి: సామాజిక సంపర్కం, భావప్రసారం. ఈ రెండూ లేకుండా ప్రజలమధ్య సామాజిక పరస్పరచర్య సాధ్యం కాదు.

### 8.3.1 సామాజిక సంపర్కం

సంపర్కం సాధారణ అర్థంలో స్వతంత్రమైన రెండు యూనిట్లు చేరువకావడం అని చెప్పవచ్చు. ఉదాహరణకు బస్సు ఎక్కేతొందరలో ఇతరులను ఢీకొట్టడం భౌతికమైన సంపర్కమేగానీ సామాజిక మైందికాదు, కాని యితరులలో పరస్పర ప్రతిస్పందన కలిగినా, వారి చర్యలనుబట్టి, ప్రవర్తనను సర్దుబాటు చేసుకొన్నా అది సామాజిక సంపర్కం అవుతుంది. సామాజిక సంపర్కం కలగడానికి భౌతిక లేదా శారీరక సంపర్కం అవసరం లేదు. దూరదూరంగా వున్నవారి మధ్య కూడా రేడియో, వార్తాపత్రికలు, టెలిఫోన్, ఉత్తర ప్రత్యుత్తరాలు వంటి సాధనాల ద్వారా సామాజిక సంపర్కం ఏర్పాటు చేయవచ్చు. కానీ భౌతిక సంబంధాలవల్ల సామాజిక సంబంధాలు దృఢతరమౌతాయి. కరచాలనం, చుంబనం, కౌగిలింతవంటి భౌతిక సంబంధాలు సామాజిక సంపర్కాన్ని పెంచడమేగాక, ఈ సామాజిక సంబంధాల తీవ్రతకు, కాలపరిధికి ప్రతీకలుగా వుంటాయి. ఈ విధంగా సామాజిక సంపర్కం సామాజిక ప్రతిచర్యకు ప్రాతిపదిక అని చెప్పవచ్చు. ముఖాముఖీ ప్రతిచర్య అస్థిరమైన, మారుతూ వుండే ప్రక్రియ. దీనిలో పాల్గొనే వ్యక్తులు ఒకరిపట్ల ఒకరు వివిధ ధోరణులను ప్రదర్శిస్తారు. భౌతిక సంబంధాలతోపాటు మానవుల మధ్య సంబంధాలు ప్రతీకాత్మకంగా కూడా వుండవచ్చు. అంటే ప్రతివ్యక్తి భాష సహాయంతోగానీ, ఇతర ప్రధానమైన సంజ్ఞలద్వారా గానీ ఇతరులతో సంపర్కం కలిగివుంటాడు. తన అభిప్రాయాలను వారికి తెలియజేస్తాడు. సామాజిక పరస్పర చర్యలో ప్రతివ్యక్తి ఇతరులచర్యలు, ఆలోచనారీతులూ తెలుసుకొని, తన ప్రవర్తనను, చర్యలను వాటి ఆధారంగా తీర్చిదిద్దుకొంటాడు.

BRAOU

### 8.3.2 భావ ప్రసారం

సామాజిక సంపర్కాలు ఎల్లప్పుడూ భావప్రసార (Communication) సాధనంద్వారా ఏర్పాటు అవుతాయి. భావప్రసారానికి ప్రముఖ సాధనాలు మనిషి జ్ఞానేంద్రియాలు. భాష, సంజ్ఞలు, పత్రికలు, రేడియో, ఇతర వార్తాప్రసార సేవలు. సమాజంలోని ప్రజలు పరస్పరం ప్రతిచర్యలు పొందాలంటే అందుకు ప్రసారసౌకర్యాలు విస్తారంగా ఏర్పాటు కావాలి. మానవ సమాజం మనుగడకు ప్రసారం అత్యావశ్యకం. ఇద్దరు వ్యక్తులు ఒకరితో ఒకరు ముఖాముఖీ కలుసుకొన్నప్పుడు వారు సంభాషణ, భావప్రకటన, చిరునవ్వులు మొదలైన వాటిద్వారా పరస్పర ప్రతిచర్య ప్రదర్శిస్తారు. అవతలి వ్యక్తి ప్రవర్తనపై వారి ప్రవర్తన [illegible]ంపడి వుంటుంది. ఇది గతిశీలప్రక్రియ. ఇతరుల ప్రవర్తనబట్టి ప్రతివ్యక్తి ప్రతిస్పందన మారుతూ వుంటుంది. ఉదాహరణకు ఒక యువతికి ఎవరైనా పూలు పంపిస్తే ఆమె వాటిని చూసి, వాటి సుగంధాన్ని ఆస్వాదిస్తుంది. కాని అదే సమయంలో ఆ పూలను ఎవరు, ఎందుకు పంపారని ఆమె ఆలోచిస్తుంది. ఆ ప్రశ్నలకు జవాబులు లభింపకపోతే ఆమె సందిగ్ధంలో పడుతుంది.

ఒక నిర్ణీతకాల వ్యవధిలో ఇరువురు వ్యక్తులు పరస్పరం ప్రతిస్పందన ప్రదర్శిస్తే పరస్పరచర్య సంభవిస్తుంది. ఇద్దరు స్నేహితులు మాట్లాడుకోవడం లేదా ఇద్దరు కుర్రవాళ్ళు కొట్టుకోవడం దీనికి ఉదాహరణలు. ఈ వ్యక్తులలో ప్రతి ఒక్కరు తన ప్రవర్తనను ఎదుటి వాని ప్రవర్తన ప్రకారం సర్దుబాటు చేసుకొంటారు. పరస్పర చర్యకు కనీసం ఇద్దరువ్యక్తులు అవసరం. అందువల్ల ఇది వ్యక్తిగత ప్రక్రియకాదు, సామాజిక ప్రక్రియ. అందువల్ల సామాజిక ప్రక్రియ సమూహ సంబంధమైంది. సమాజ పరిశీలన అంటే వాస్తవానికి సామాజిక పరస్పరచర్యల పరిశీలనే.

మానవుల మధ్య వార్తా ప్రసారంలో ప్రతి వ్యక్తి రెండు పాత్రలు వహిస్తాడు. ఇతరులలో ప్రతిస్పందన కలిగే విధంగా మాట్లాడటం, పనులు చేయడం ప్రతి వ్యక్తి నిరంతరం చేస్తూ వుంటాడు.

అదే సమయంలో ఇతరుల మాటలకు, పనులకు ప్రతిస్పందిస్తూ వుంటాడు. ఉదాహరణకు, మనం ఒక వాదనలో పాల్గొన్నప్పుడు మన మాటలు ఇతరులలో ప్రేరణ కలిగిస్తాయి. అదే సమయంలో మన మాటలే మనని మరింత ఉద్రేకానికి గురిచేస్తాయి. పరస్పరచర్య అనే ప్రక్రియ అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది. దీనిలో పాల్గొనే మనం నిరంతరం ఇతరుల మాటలకు, చేతలకు ప్రతిస్పందిస్తాం. ప్రతిక్షణం సమాజంలో లక్షలాది చర్యలు, ప్రతిచర్యలు జరుగుతూవుంటాయి. కొందరు ఇతరుల కంటే ఉన్నతమైన వాక్పటిమ కలిగి, గొప్ప నేర్పుతో తమ భావాలను ఇతరులకు తెలియజేయగలుగుతారు. ఇంత వాక్పటిమ లేనివారు తమ భావాలను సంజ్ఞల ద్వారా, చిరునవ్వు ద్వారా లేక అంగ విక్షేపం ద్వారా ఇతరులకు తెలియజేస్తారు. అసంఖ్యాకమైన ప్రజల అర్థవంతమైన చర్యలు, వాటి పట్ల ఇతరుల ప్రతిచర్యల సమ్మిశ్రమమే సామాజిక జీవితం. ఈ విధంగా, నిరంతరం పరస్పర చర్యలలో పాల్గొనే ప్రజలతో కూడి సమాజంవుంటుంది. అతి చిన్న జనాభా కలిగిన ఇతర సమాజాలకు దూరంగా వున్న ఆదిమజాతి ప్రజల సమాజంలో వారు పరస్పరం మాటలతోనే తమ అభిప్రాయాలను తెలుపుకోవచ్చు. కాని సంక్లిష్టమైన ఆధునిక సమాజంలో ముఖాముఖీ సంభాషణతో పాటు, వార్తా పత్రికలు, రేడియో, టెలివిజన్ వంటి విస్తృత ప్రచార సాధనాలు కూడా ప్రసారంలో భాగంగా వుంటాయి.

సామాజిక పరస్పర చర్యల ముఖ్య లక్షణాలు: 1) అసంఖ్యాకంగా పాల్గొనే ప్రజలు, 2) వారిమధ్య సంకేతాలద్వారా ప్రసారం (Communication), 3) కొంత కాలపరిధి, 4) ఒక లక్ష్యం లేదా ఆశయం. ఇద్దరు లేక ఎక్కువమంది సమస్యల పరిష్కారానికి చేసే కృషిలో ఒకరు మరొకరిపై చూపే ప్రభావాలు, లక్ష్యాలదిశగా పురోగమించే సమయంలో వారిమధ్య పరస్పర ప్రేరణలను సామాజిక పరస్పర చర్యలని పిలుస్తాం.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

32. పరస్పర చర్యకు అవసరమైన అంశాలేమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

33. భావప్రసార సాధనాలేవి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

BRAOU

## 8.4 సామాజిక పరస్పర చర్యలలో వివిధ స్థాయిలు

### 8.4.1 వ్యక్తుల మధ్య పరస్పరచర్య

సామాజిక పరస్పరచర్య అతి సాధారణంగా వ్యక్తులమధ్య జరుగుతుంది. ఉదాహరణకు భార్యాభర్తల మధ్య సంభాషణ, ఇద్దరు పిల్లల ఆటలు. ఇక్కడ యిద్దరు వ్యక్తులు పరస్పర ప్రవర్తనలతో ప్రభావితులౌతారు. ఒక పసిపాప అనుభవంలో మొదటి పరస్పరచర్య తల్లికి సంబంధించి ఉంటుంది. తరువాత ఆ పసిబిడ్డ కుటుంబంలోని ఇతర సభ్యులతోనూ, ఆ తరువాత కుటుంబం వెలుపలి వ్యక్తులతోనూ పరస్పరచర్యలను పొందుతుంది. ఈ సంబంధాలన్నిటిలో ఆ వ్యక్తి సమాజంలోని ఇతర వ్యక్తుల ప్రవర్తనకు అనుగుణంగా తన ప్రవర్తనను తీర్చిదిద్దుకుంటాడు. వారూ అతనిపట్ల అదే విధంగా తమ ప్రవర్తనను సర్దుబాటు చేసుకుంటారు.

## 8.4.2 వ్యక్తులకు, సమూహాలకు మధ్య పరస్పర చర్య

సామాజిక పరస్పర చర్య వ్యక్తులకు, సమూహాలకు మధ్య కూడా సంభవిస్తుంది. ఒక లక్ష్యంతో ప్రేరేపితమై, కొంతకాలంపాటు పరస్పరచర్యలకు గురయ్యే ఇద్దరులేక ఎక్కువమందిని సమూహమని నిర్వచించవచ్చు. ఒక అధికారి-అతని అధీనంలోవున్న కంపెనీ, ఒక శిక్షణాధికారి- క్రీడాకారుల బృందం, ఉపాధ్యాయుడు- తరగతిలోవున్న విద్యార్థులు ఈ రకమైన సామాజిక పరస్పర చర్యలకు ఉదాహరణలు. ఇక్కడ ప్రతివ్యక్తి సమూహంచేత ప్రభావితుడై, సమూహం ప్రవర్తనకు ప్రతిస్పందిస్తాడు.

## 8.4.3 వ్యక్తులకు, సంస్కృతికి మధ్య సామాజిక పరస్పర చర్య

ఒక సమాజంలో పరస్పర చర్యల ధోరణులను, జీవన విధానాలను ఉమ్మడిగా సంస్కృతి అంటారు. వ్యక్తి, సమూహం మధ్య పరస్పర చర్యల నుండే వ్యక్తి, సంస్కృతిమధ్య పరస్పర చర్యలు సంభవిస్తాయి. ఒక సమూహం కంటే ఎక్కువమంది వ్యక్తులు సంస్కృతిని కలిగివుంటారు. ఒక సమూహం అపేక్షితాల కంటే ఒక సమాజం అపేక్షితాలు ఎక్కువ సంశ్లిష్టంగా వుంటాయి. ఉదాహరణకు భారత సమాజం సంస్కృతి దాని పొరుగునవున్న సమూహం అపేక్షితాల (Expectations) కన్న ఎక్కువ సంశ్లిష్టంగానూ, మౌలికంగానూ ఎక్కువ ప్రభావం కలిగిందిగానూ వుంటుంది. ప్రతివ్యక్తి తన సంస్కృతి అపేక్షితాలకు తన సొంత పద్ధతిలో ప్రతిస్పందిస్తాడు. సాధారణ అలవాట్లు, సంప్రదాయాలు, ఆలోచనా ధోరణులు, చర్యలు, వ్యక్తుల మధ్య వ్యక్తిగతమైన సంబంధాలు అన్నీ కలిసి సంస్కృతి అవుతాయి. ఒక మనిషి తన వ్యక్తిత్వంలో అంతర్భాగాలు చేసుకొనే లక్ష్యాలు, ఆశలు, విలువలు అన్నీ అతని సంస్కృతిలో భాగాలే.

## 8.4.4 వ్యక్తులు, సామూహిక ప్రసార సాధనాల మధ్య పరస్పర చర్య

వ్యక్తులు, సంస్కృతిమధ్య పరస్పరచర్య వ్యక్తుల ముఖాముఖీ సంపర్కంవల్లనే గాక, సామూహిక ప్రసార సాధనాల ద్వారా కూడా జరుగుతుంది. రేడియో, టెలివిజన్, సినిమా, వార్తాపత్రికల వంటి ప్రసారసాధనాల ద్వారా సంస్కృతిని ప్రతిఫలింపజేయవచ్చు. వ్యక్తి, సంస్కృతి మధ్య పరస్పర చర్యకు సామూహిక ప్రసారసాధనాలు తోడ్పడతాయి. సామూహిక ప్రసారసాధనాల ద్వారా పరస్పర చర్యవల్ల వ్యక్తులమధ్య పరస్పరచర్యకు ముఖాముఖీ సంపర్కం అవసరం పాక్షికంగా తొలిగిపోతుంది. ఉదాహరణకు రేడియో కార్యక్రమంవింటున్న లేదా టెలివిజన్ చూస్తున్నవ్యక్తి ఆ కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యక్తిపై ఎటువంటి ప్రభావం చూపలేడు. అదే విధంగా ఆ మాట్లాడేవ్యక్తి వేలాది శ్రోతల ప్రతిస్పందనను గమనించలేడు. ఈ ఇరువురిలో ఏ ఒక్కరు తన చర్య రెండవ వ్యక్తిపై ఎటువంటి ప్రభావం కలగజేస్తున్నదో ప్రత్యక్షంగా గమనించలేరు. దీనివల్ల వారిమధ్య పరస్పర చర్య వ్యక్తిగతం కానిదిగా రూపొందుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

34. సామాజిక పరస్పర చర్యలలో వివిధ స్థాయిలేవి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 8.5 సామాజికపరస్పరచర్య-ప్రతీకాత్మక మూలం

సామాజిక పరస్పర చర్య ప్రాథమికంగా ప్రతీకాత్మక ప్రక్రియ. ఒక ప్రత్యేక సమాజంలో సభ్యులైన మానవులు పరస్పర చర్యలను తమకు ప్రత్యేక అర్థాన్నిచ్చే మాటలు లేదా అంగవిక్షేపాల ద్వారా అమలులో పెడతారు. ఒకేభావాన్ని తెలియజెయ్యడానికి మానవులు అభివృద్ధి చేసుకున్న శబ్దం

BRAOU

లేదా సంజ్ఞ లేదా విషయాన్ని ప్రతీక అంటారు. కొన్ని భావాలకు లేక విషయాలకు ప్రతీకలు ప్రాతినిధ్యం వహిస్తాయి. శబ్దాలు చేయడం గానీ, సంజ్ఞలు చేయడంగానీ అవి చేసే వ్యక్తిలో, ఇతరులలో అదే రకమైన ప్రతి చర్యలకు దారితీస్తేనే అవి అర్థవంతమౌతాయి. ఈ ప్రతీకలు ఏ ఒక్క వ్యక్తో రూపొందించినవికావు. సమాజం మొత్తం రూపొందింపజేసినవి, అందుకని సమాజంలో భాగంగా వుంటాయి. కాలక్రమేణా అవి సంప్రదాయబద్ధమై ప్రసార సాధనాలుగా మారుతాయి. ప్రతీకాత్మక ప్రసారానికి అతి సామాన్య రూపం భాష. భాషలో ప్రతిమాట ఏదో ఒక విషయానికి ప్రతీకగా ఉంటుంది. మానవులు పరస్పరం అర్థమయ్యే ప్రధానమైన ప్రతీకలద్వారా పరస్పర చర్యలను అమలు చేస్తారు. అపేక్షితాలు కలిగివున్న వాతావరణంలో, చిన్నతనం నుండీ నేర్చుకున్న నియమాలు, ప్రమాణాలమీద ఆధారపడి సామాజిక పరస్పర చర్యలు జరుగుతాయి. ఈ విధంగా సామాజిక పరస్పర చర్యలలో ఒకరు లేక ఎక్కువమందికి చెందిన భావాన్ని వ్యక్తం చేసే చర్యలు. ఆ చర్యలను ఇతరులు గమనించి, అట్లా గమనించినట్లు వారు తెలియజేయడం లక్షణాలుగా ఉంటాయి. సామాజిక పరస్పర చర్యలవల్ల మనుషుల వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుంది.

జార్జి హెర్బర్ట్‌మీడ్ (George Herbert Mead), చార్లెస్‌హెచ్. కూలే (C.H. Cooley) ప్రతీకాత్మక పరస్పర చర్యను గురించి వివరించారు. వారి దృష్టిలో వ్యక్తి, సమాజం కవలలు. మానవుడు సంఘజీవి. వ్యక్తి పరిపూర్ణత కోసం సమాజం అవసరం. ఇతరులతో పరస్పరచర్యల వల్లనే వ్యక్తిలో చైతన్యం కలుగుతుంది.

## 8.5.1 ఆత్మభావన ఉద్భవం

జీవితం ప్రారంభంనుండీ మనిషి సమూహంతో సంబంధం కలిగివుంటాడు. వాస్తవానికి మనిషి జన్మవల్లగాక సామాజిక జీవితంలో పాల్గొనడం వల్లనే మానవత పొందుతాడు. పసిబిడ్డకు, అతని తల్లికి మధ్య పరస్పర చర్య అతడి పుట్టుకతోనే ప్రారంభమౌతుంది. మానవులలో అధిక సంఖ్యాకులకు యీ అనుభవం కుటుంబంలో జరుగుతుంది. కుటుంబంలో పసితనం, బాల్యం గడుస్తాయి.

పుట్టినప్పుడు పసిబిడ్డ ప్రపంచంలోకి కొన్ని శారీరక అవసరాల, ప్రేరణలతో అడుగు పెడతాడు. ఇతర జంతువుల మాదిరిగానే అతడికి ఆహారం అందించడం, ప్రకృతి శక్తులనుండి రక్షణగా వస్త్రాలు, గృహవసతి కలిగించడం ఇతరులు చేయాలి. కానీ ఇతర జంతువుల మాదిరి అతడి బాల్య చేష్టలకు మార్గదర్శకంగా వుండే సహజ జ్ఞానం (Instinct) వుండదు. ఈ సహజ జ్ఞానం జంతువుల శరీర నిర్మాణంలో అంతర్భాగంగా వారసత్వంద్వారా వస్తుంది. కొత్తగా పుట్టిన మానవ బిడ్డ తన చుట్టూ వుండే సామాజిక, సాంస్కృతిక వాతావరణంపై ఆధారపడి వుంటాడు. అతడు తన శారీరక అవసరాల విషయంలోనేగాక, పూర్తిగా పరిణామం చెందడానికి కూడా యితరులపై ఆధారపడివుంటాడు. జార్జ్ మీడ్ వివరించినట్టుగా వ్యక్తిపై సమాజ ప్రభావాన్ని పసిబిడ్డ జీవితంలో మొదటి సంవత్సరాలలో స్పష్టంగా చూడవచ్చు. పసిబిడ్డకు తన సౌకర్యం, అసౌకర్యం గురించి అతి అస్పష్ట స్పందనలు మాత్రమే వుంటాయి. అతనికి అసౌకర్యంగా వుంటే ఏడుస్తాడు. చుట్టుపక్కలవారు, ముఖ్యంగా తల్లి అతని శారీరక అవసరాలను తీరుస్తారు. తల్లి ఈ విధంగా చేస్తున్నదంటే ఆమె తనబిడ్డ మనసులోని భావాలను అర్థంచేసుకుంటున్నదని, అతని అవసరాలను ముందుగానే ఊహిస్తున్నదనీ అనుకోవాలి. ఆమె మరొక మానవుని పట్ల, అతడి స్థానంలో తనను వూహించుకొని, సానుభూతి చూపుతున్నది. పసిబిడ్డను ఎత్తుకొని ముద్దాడి, జోలపాటలు పాడి, ముద్దు మాటలు చెప్పి ఆ బిడ్డకు సంతోషాన్నీ కలిగిస్తుంది. కొద్దికాలంలోనే పసిబిడ్డ ఆమెకు బదులు చెబుతూ, తన సంతోషాన్ని, సంతృప్తిని తెలియబరుస్తాడు. ఆతడు మానవుల అతిప్రాథమికమైన యీ పరస్పర చర్యలో పాల్గొనడం ప్రారంభిస్తాడు. తన తల్లి తనపట్ల ఏ విధంగా ప్రవర్తిస్తుందో ముందుగానే వూహించగలుగుతాడు. అతడు తనతల్లి స్థానంలో వూహించుకొని ఏడుపుద్వారా, సంకేతాల ద్వారా ఆమెను తన యిష్టానికి అనుగుణంగా ప్రవర్తించే విధంగా చేసుకోగలుగుతాడు. తన తరువాతి జీవితంలో ప్రతీకాత్మక పరస్పర చర్య లేక సంశ్లిష్టభాష రూపంపొందే విస్తార ప్రసారానికి ఆతడు తర్ఫీదు పొందుతున్నాడు.

BRAOU

## 8.5.2 నేను-నన్ను (I and Me)

ఆత్మభావన నేను, నన్ను అనేవాటితో కూడి వుంటుంది. ప్రతి మామూలు పసిబిడ్డలో నిబిడీకృతమైవుండే స్వయంప్రేరక, గతిశీల ప్రవర్తనే 'నేను' అని చెప్పాలి. ప్రారంభంలో ఇది అవ్యవస్థంగానూ, క్రమశిక్షణ లేనిదిగానూ వుంటుంది. దీనివల్ల పసిబిడ్డ ఎన్ని ప్రమాదాలు, అసౌకర్యాలు వున్నా అన్నిదిక్కులా పరుగెత్తాలని ఉబలాటపడతాడు. "నేను" అనేది ఆత్మలో ప్రారంభంనుండీ, విశృంఖలంగా వుండే నటుడు (actor) లేక పాత్రధారి.

నన్ను అనేది అభివృద్ధిచెందడానికి కొంతకాలం కావాలి. ఆత్మలో భాగమైన "నన్ను" "నేను"ను అదుపులో వుంచడానికి ప్రయత్నిస్తుంది. పసిబిడ్డ క్రమక్రమంగా, తన చుట్టూవున్నవారితో పరస్పర చర్యలవల్ల " నేను"చేయరానివి కొన్నివున్నాయని తెలుసుకొంటాడు. తల్లి అనేక సార్లు "కూడదు, కూడదు" అన్న తర్వాత బిడ్డ స్వయంగానే ఆ మాటల అర్థం గ్రహిస్తాడు. అప్పుడు అతని 'నన్ను' బల్లమీద నుండి దీపాన్ని పడగొట్టబోతున్న 'నేను' ను ఆపని నుండి ఆపుతుంది. ప్రారంభంలో 'నన్ను' పాత్రను తల్లి వహిస్తుంది. తర్వత కాలంలో ఆ పాత్రను అతడి తల్లిదండ్రులిద్దరూ, లేదా సమాజం లేదా అతని సహచరులు, లేదా ఉపాధ్యాయులు, స్నేహితులు వహించవచ్చు! మానవుల వ్యక్తిత్వంలో ఒక విశేష లక్షణం చర్యలు జరగకముందే వాటిని అదుపుచేసే నేర్పుపొందడం. ఉదాహరణకు, బల్లపై దీపాన్ని పడగొట్టడం లేదా వేడిగావున్న కుంపటి ముట్టుకోవడం మంచిదా కాదా అనే విషయమై పసిబిడ్డలోని 'నేను',' నన్ను' మధ్య అంతర్గత సంభాషణ జరుగుతుంది. తల్లి, తండ్రి లేదా ఇతరులు హెచ్చరించిన ప్రకారం 'నన్ను' ఆత్మలోని మరొక భాగమైన 'నేను' కు హెచ్చరిక చేసి, అదుపులో పెడుతుంది. ఈ అంతర్గత సంభాషణనే మీడ్ (Mead) ఆలోచించడం అన్నాడు. ఈ ఆలోచించడం అనేది సామాజిక పరస్పర చర్యలనుండి నేర్చుకోవడం జరుగుతుంది.

### పసిబిడ్డ ఆత్మ మూడు దశలుగా వృద్ధిచెందటం

పసిబిడ్డ మూడు దశల ద్వారా వృద్ధిచెందినప్పుడు అతనిలోని ' నేను',' నన్ను' పూర్తిగా సంతులితమైన ఆత్మగా వృద్ధిచెందుతాయి. ఈ మూడు దశలు : అనుకరణ, బాల్యక్రీడాదశ, పోటీ ఆటల దశ.

### 1. అనుకరణ

జీవితంలో ఒక సంవత్సరం వయసువచ్చి, శారీరకంగా ఎదిగి ఇటూఆటూ తిరుగుతూ, చుట్టూ వున్నవారిని పరిశీలించే బాలుడు తన తల్లిదండ్రుల చర్యలను అనుకరిస్తాడు. తల్లి వంట చేస్తూవుంటే, బాలుడు వంటగది నేలమీద కూర్చొని గిన్నెలతో ఆడుతాడు. అతడు సంశ్లిష్టమైన వంట వంటి చర్యలను అర్థం చేసుకోలేడు. అందువల్ల అతని ప్రవర్తన అర్థరహితమైన అనుకరణమాత్రమే. జంతువులకు కూడా శిక్షణద్వారా అనుకరించడం నేర్పవచ్చు. కాబట్టి ఈ మొదటి దశలో బాలుని పూర్తి సంఘజీవిగా భావించలేం.

### 2. బాల్యక్రీడాదశ (Play stage)

ఈదశలో బిడ్డలో అర్థవంతమైన వ్యక్తిత్వం ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియను ఈ దశలో పిల్లలువాడే భాషనుబట్టి తెలుసుకోవచ్చని 'మీడ్' తెలియజేశాడు. ఈ దశలో బాలుడు మొదటి పర్యాయం 'నేను ఇది చేస్తున్నాను,' 'నేను చదువుతున్నాను' వంటి మాటల ద్వారా సంఘజీవికావడం ప్రారంభిస్తాడు. అయితే అతడు సామాజికంగా చర్యలను సొంతంగా ప్రారంభించగల స్థితికి ఇంకా చేరుకోలేదు. అతడు జీవితంలో పాత్రలను నటించడం మాత్రమే చేస్తున్నాడు.

### 3. పోటీ ఆటలదశ (Game Stage)

బాలుడు భాషను, అభిప్రాయ ప్రకటనను సంభాళించగలగడం పెరగడం, తద్వారా మానవ పరస్పర చర్యల సంశ్లిష్టతను గ్రహించడం ప్రారంభించిన తర్వాత అతని ఆత్మ వికాసంలో చివరిదశ సంభవిస్తుంది. ఈ దశలో అతడు సాంఘిక ప్రవర్తన, చర్యలలో పాత్రధారిగా తనలోని సామర్థ్యతలను గుర్తించడం



BRAOU

ప్రారంభిస్తాడు. ఇతరుల చర్యలపై ప్రభావం చూపే శక్తి తనలో ఉందని కూడా తెలుసుకొంటాడు. ఈ స్పృహ అతనిలో మీడ్ వర్ణించిన 'ఆత్మ' పూర్తిగా పెంపొందడానికి ఆధారమవుతుంది. ఇకనుండి బాలుడు కొన్ని సామాజిక పాత్రలను నటించడం బదులు, తనే అనేకరకాలైన వాస్తవ, కల్పిత పాత్రలను నిర్వహిస్తాడు. ఈ దశ అభివృద్ధిని మీడ్ బాల్యక్రీడాదశ అని వర్ణించాడు. ఎందుకంటే ఆటలో సమర్థంగా పాల్గొనడానికి ఒక పాత్రను స్వీకరించడం అవసరమని అతడు భావిస్తాడు. పాత్ర నటించడం, పాత్రస్వీకారాలలో తేడాలను పసిపిల్లల ఆటలను పెద్దవాళ్ళ ఆటలతో పోల్చడం ద్వారా తెలుసుకోగలుగుతాం. సంశ్లిష్టమైన ఆటలను నేర్చుకొనేవరకు పసిపిల్లవాడు ఈ సమాంతర ఆటతోనే సంతృప్తిచెందుతాడు. పాత్రలను నటించడం ద్వారానే అతడు భవిష్యత్తులో నిజమైన పాత్రల స్వీకారం చేయగలుతాడు.

### 8.5.3 ఆత్మ-సామాజిక పరస్పర చర్య

మనమందరం ' నన్ను, నేను' అనే ఆత్మ విభాగాలను కలిగివుంటాం. మన పసితనంలో ఇతరులతో సంబంధాలద్వారా ఇవి మనలో అభివృద్ధి చెందుతాయి. మనపట్ల ఇతరుల చర్యలకు మనం గురిఅవు తున్నామని, ఇతరులపట్ల మన చర్యలకు ఇతరులు లక్ష్యమనీ మనం గమనించడం ప్రారంభించినప్పుడు ఇవి అభివృద్ధి చెందుతాయి. ఇతరులు మనలను దేవాలయం, కార్యలయం, పాఠశాల, ఆటస్థలం వంటి చోట్ల ఏమనుకుంటున్నారో దానినిబట్టి మనం మన గురించి ఏమనుకుంటున్నామో, సామాజిక జీవనంలో ఎటువంటి పాత్రలు నిర్వహిస్తామో నిర్ణయమౌతుంది. ఈ ప్రక్రియను చార్లెస్‌కూలీ (Charles Cooley) ఆత్మదర్శనము (Looking- glass-self) అన్నాడు. మన శారీరక ఆకృతిని గురించి అద్దంలో చూసి తెలుసుకున్నట్లే, మనపట్ల ఇతరుల చర్యలను బట్టి మానవులుగా మనను గురించిన సామాజిక విలువను గ్రహిస్తాం. సమూహంలో యితరులు మనపట్ల ప్రవర్తించిన తీరును గమనించి, వారి ప్రవర్తన పరమార్థం గ్రహించడానికి ప్రయత్నిస్తాం. వారు మనపట్ల ఆమోదం తెలుపుతున్నారో, వైముఖ్యం ప్రదర్శిస్తున్నారో తెలుసుకోగలుగుతాం. ఇతరులు మనగురించి ఏమనుకుంటున్నారో దానిని బట్టి మనలో కొన్ని స్పష్టమైన భావాలు కలుగుతాయి. గర్వం, ఆత్మ విశ్వాసం, లేదా అవమానం వంటి భావాలు మనలో రూపొందుతాయి. సమూహ జీవితంలో మన బింబ వ్యక్తిత్వం మీదే మనలో కలిగే భావాల స్వరూపం ఆధారపడుతుంది. మనలను ఇతరుల స్థానంలో ఊహించుకోవడం అనే దానికి కొంతవరకు అర్థం యిదే.

వ్యక్తిత్వం అభివృద్ధి చెందడం, ఆత్మవిమర్శనం అనే ఈ అవిచ్ఛిన్న ప్రక్రియ సమాజంలో అన్ని సామాజిక సంబంధాలలో కనిపిస్తుంది. సమాజంలో వ్యక్తుల కార్యకలాపాలన్నిటితో సంబంధం కలిగి వుంటుంది. ఒక రచయిత అన్ని రకాల పాత్రలను నేర్పుగా ఊహించలేకపోతే గొప్ప సాహిత్యాన్ని సృష్టించలేడు. వాస్తవానికి మానవులలో కనిపించే ప్రేమ, ద్వేషం, అసూయ, జాలి, బాధ వంటి భావాలన్నీ నేను, నన్ను ప్రభావాలే. ఇవి మన సామాజిక పరిసరాల ప్రభావంవల్లే ఉద్భవిస్తాయి.

వ్యక్తుల పరస్పర చర్యలు జంతువుల పరస్పర చర్యల నుండి భిన్నంగా వుంటాయి. జీవులన్నిటిలో మానవుడే నిజమైన ప్రతీకలను ఉపయోగిస్తున్నాడు. ప్రతీకల సహాయంలో మానవులు తమతో తాము పరస్పర చర్యలు అమలు చేయగలరు. జంతువులు జ్ఞానేంద్రియ చర్యలద్వారా పరస్పరం ప్రేరణ కలిగించుకోగలిగినా, తమనుగానీ, ఇతర జంతువులనుగానీ ప్రతీకాత్మక సాధనాలద్వారా ఉత్తేజ పర్చుకోజాలవు. ఈ ప్రతీకల వల్ల మానవుల పరస్పర చర్యలలో ఒకటి చెప్పి మరొకటి చేయడంవంటి విచిత్ర లక్షణాలు కలుగుతాయి. ఇవి జంతు సమాజాలలో కనిపించవు.

## 8.6 సారాంశం

కొన్ని సాధనాల ద్వారా మనుషులు ఒకరు మరొకరిని అర్థవంతంగా ప్రభావితం చేయడం వల్ల సామాజిక జీవితం ప్రారంభం అవుతుంది. ఒకరికొకరు దూరం నుండి సందేశాలను అందించుకో గలిగినప్పుడు, వాటిని ఎక్కువకాలం నిలిపి వుంచుకో గలిగినప్పుడే, మానవులు ఉమ్మడి అనుభవాలను పంచుకోవడం, అవసరాలను, కోర్కెలను వ్యక్తపర్చడం, భావాలను, అభిప్రాయాలను రూపొందించడం,

BRAOU

సమష్టిసామాజిక జీవనంలో పాల్గొనడం సాధ్యమౌతాయి. ఇతరులకు అర్థాన్నివ్వగల ప్రతీకలను సృష్టించుకోగల శక్తికలిగివున్నందుననే మానవుడు సమాజాలను ఏర్పాటు చేసుకొని, వాటిని అవిచ్ఛిన్నంగా నిలుపుకోగలుగుతున్నాడు. ఆలోచనలు, నమ్మకాలు, ఆశలు, లక్ష్యాలను ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ప్రస్తుత తరుణంలో, కొంతకాలం వరకూ ఇచ్చి పుచ్చుకొనే వీలున్నది.

ఇతరులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సామాజిక పరస్పర చర్యలలో ఇతర అంతర్నిహితాలు (Implications) కలుగుతాయి. ఇతరుల స్థానంలో తనను వూహించుకొని మానవుడు తనను తాను అదుపులో పెట్టుకోవడంగాని, ఉత్తేజపర్చుకోవడంగానీ చేయగలడు. ఇతరుల ఆలోచనలు, భావాలను గురించిన తన అంతర్దృష్టి సహాయంతో మానవుడు తన ఉద్రేకాలను, ఇష్టాయిష్టాలను, భావాలను అదుపులో పెట్టుకోగలుగుతాడు. ఆకతాయి విద్యార్థి తన ప్రత్యర్థికి చెంపదెబ్బ కొట్టడానికి సందేహించవచ్చు. దాని పరిణామాలేవిధంగా వుంటాయో అనే భయం అతడిని వారిస్తుంది. దీనివల్ల అతడు తనను మానసిక, శారీరక అసౌకర్యం నుండి కాపాడుకోగలుగుతాడు. ఏ సమాజంలోనైనా సమూహం శాంతి పరిరక్షణ కోసం వ్యక్తి తన ఉద్రేకాలను అదుపులో పెట్టుకోవాలి.

సామాజిక పరస్పర చర్య స్వభావంలో ఆ చర్యకు ముందుగానే ఊహించదగిన గుణం కనిపిస్తుంది ఈ గుణం రెండు రకాలుగా వుంటుంది. 1. సమాజంలోని ప్రతి సభ్యుడుమరొక వ్యక్తి తన సాధారణ సాంఘిక సంబంధాలలో ఏమి చేయబోతున్నాడో చెప్పగలుగుతాడు. అవే పరిస్థితులలో తాను ఏమి చేస్తాడో తనకు తెలుసు కనుక అతడు ఈ విధంగా జోస్యం చెప్పగలడు. ఈ విధమైన జోస్యం చెప్పగల నేర్పులేకపోతే క్రమబద్ధమైన సమాజం కొనసాగలేదు. ఎందుకంటే అవతలి వ్యక్తిఏమి చేయబోతున్నాడో ఎవరికీ తెలియదు. 2. ఒక సమాజం గురించి తెలిసివుండి, దానిలో ప్రసార పద్ధతులు అర్థం చేసుకొన్నవారు ఆ సమాజంలో వున్నపై లక్షణం వల్ల ఆ సమాజాన్ని శాస్త్రీయంగా పరిశీలించడానికి వీలుకలుగుతుంది. వ్యక్తులందరూ ఎప్పుడు ఏవిధంగా ప్రవర్తిస్తారో చెప్పడం అసాధ్యమైతే సమాజ శాస్త్రం ఏర్పడటం అసాధ్యం. పైలక్షణం సమాజంలో వుంది కాబట్టే సమాజ శాస్త్రజ్ఞులు ఒక నిర్దిష్ట సమాజంలోపరస్పర చర్యల పద్ధతులనుపరిశీలించగలుగుతున్నారు. పరస్పర చర్యలలో మానవుల ప్రవర్తనను పరిశీలించి ఈ శాస్త్రజ్ఞులుకొన్ని అభిప్రాయాలను ఏర్పరచుకొని, వాటిని అనేక విధాలుగా సరినిరూపణ (Verification) చేస్తారు. ఈ విధంగా సామాజిక పరస్పర చర్యలలో మానవుల ప్రవర్తనను పరిశీలించడం ద్వారా సమాజశాస్త్రం వృద్ధిపొందుతుంది. సామాజిక పరస్పర చర్య కొనసాగే ప్రక్రియ. దీనిలో పాల్గొనేవారు ఒకరు మరొకరి చర్యలను గమనిస్తూ, దానికి అనుగుణంగా తమ చర్యను సర్దుబాటుచేసుకుంటూ, తనను తాను అదుపులో పెట్టుకోవటమో, ప్రోత్సహించుకోవడమో, సరయిన మార్గంలో తన చర్యను తీర్చి దిద్దుకోవడమో చేస్తారు. సామాజిక పరస్పరచర్య సమాజానికి అనుకూలం కావచ్చు, వ్యతిరేకం కావచ్చు. అనుకూలమైన సామాజిక పరస్పరచర్య సమాజంలో సమాజ అనుకూలమైన సహకారం, సర్దుబాటు, విలీనీకరణం వంటి ప్రక్రియలను మానవ సంబంధాలలో పెంపొందింపజేస్తుంది. వ్యతిరేక సామాజిక పరస్పర చర్యవల్ల సమాజ వ్యతిరేకమైన ద్వేషం, ఆదరణ, పోటీ, ఘర్షణవంటి ప్రక్రియలు కలుగుతాయి. వీటన్నిటి వివరాలను వచ్చే పాఠంలో వివరిస్తాము.

## 8.7 పదకోశం

సామాజిక చర్య : కొన్ని సమష్టి సంకేతాలను ఉపయోగించడం ద్వారా తోటివారి పట్ల మానవుల చర్యలే సామాజిక చర్యల రూపం ధరిస్తాయి.

సామాజిక సంపర్కం : ఇతరులతో ఢీ కొన్నప్పుడు ఇతరులలో పరస్పర ప్రతిస్పందన కలిగినా, వారి చర్యలనుబట్టి, ప్రవర్తనను సర్దుబాటు చేసుకొన్నా అది సామాజిక సంపర్కం అవుతుంది.

ప్రతీక (Symbol) : ఒకే భావాన్ని తెలియ జెయ్యడానికి మానవులు అభివృద్ధి చేసుకొన్న శబ్దం లేదా సంజ్ఞ లేదా విషయాన్ని ప్రతీక అంటారు.

BRAOU

## 8.8 చదవదగిన గ్రంథాలు



| | | |
|---|---|---|
| 1. Bierstedt R. | : | The Social Order |
| 2. Green | : | Human Society |
| 3. Hertzler J.O | : | Society in Action |
| 4. Johnson H.M. | : | Sociology A Systematic Introduction |
| 5. Sutherland R.L. | : | Introductory Sociology |
| 6. Metta Spencer & Alex Inkles | : | Foundations of Modern Sociology |



## 8.9 నమూనా ప్రశ్నలు

**I ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి**

1. సామాజిక పరస్పర చర్యలను నిర్వచించి, దాని స్వభావాన్ని వివరించండి.
2. సామాజిక పరస్పర చర్యలలో వివిధ స్థాయిలను వివరించండి.
3. సామాజిక పరస్పర చర్య ప్రతీకాత్మక మూలాన్ని వివరించండి.
4. సామాజిక పరస్పర చర్య మౌలిక పూర్వ అపేక్షితాలేమిటి.?
5. భావప్రసారం ప్రాముఖ్యతను వివరించండి.

**II ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి**

1. నేను - నన్ను.
2. ఆత్మ - సామాజిక పరస్పరచర్య.

BRAOU

# భాగం-9 : పరస్పర చర్యల్లోరకాలు-అనుబంధమైన, అసంబంధమైన ప్రక్రియలు

విషయక్రమం

9.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
9.1 పరిచయం
9.2 వివిధరకాల సామాజిక పరస్పర చర్యలు
9.3 పరస్పర చర్యలలో అనుబంధమైన ప్రక్రియలు
9.3.1 సహకారం
9.3.1 a) సహకారంలో రకాలు
9.3.1 b) సహకారానికి కారణాలు
9.3.2 సర్దుబాటు
9.3.2 a) సర్దుబాటులో రకాలు
9.3.3 విలీనీకరణం
9.3.3.1 విలీనీకరణ, సంస్కృతీకరణల మధ్య తేడాలు
9.4 పరస్పర చర్యలలో అసంబంధమైన ప్రక్రియలు
9.4.1 పోటీ (Competition)
9.4.1 a) పోటీలో రకాలు
9.4.1 b) పోటీలో సంస్కృతిపాత్ర
9.4.2 సంఘర్షణ
9.4.2 a) సంఘర్షణలో రకాలు
9.4.2 b) సంఘర్షణ సానుకూల ఫలితాలు
9.5 సామాజిక ప్రక్రియల మధ్య అంతర్ సంబంధం
9.6 సారాంశం
9.7 పదకోశం
9.8 చదవదగిన గ్రంథాలు
9.9 నమూనా ప్రశ్నలు

## 9.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఈ భాగం ముఖ్యోద్దేశం సహకారం, సర్దుబాటు, విలీనీకరణం, పోటీ, సంఘర్షణ అనే వివిధ రకాల పరస్పర చర్యలను పరిచయంచేయడం.

BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు

- అనుబంధమైన, అసంబంధమైన వివిధ రకాల పరస్పర చర్యల ప్రక్రియలను గుర్తించగలరు.
- సామాజిక పరస్పర చర్యలలో అనుబంధమైన ప్రక్రియలను వివరించగలరు.
- సామాజిక పరస్పర చర్యలలో అసంబంధమైన ప్రక్రియలను వివరించగలరు.
- సామాజిక ప్రక్రియల మధ్య అంతర్ సంబంధాలను వివరించగలరు.

## 9.1 పరిచయం

ఇంతకు ముందు భాగంలో మానవ పరస్పర చర్యల అర్థాన్ని, స్వభావాన్ని తెలుసుకొన్నాం. మానవ సమాజంలో భాగాలైన సమూహాలు, వ్యక్తులద్వారా సమాజం సమగ్రమైన వ్యవస్థగా పనిచేస్తుంది. సమూహాలు, వ్యక్తులు ఇతరులపట్ల సంబంధాలుకలిగి కొన్ని ఉమ్మడి ప్రతీకలను ఇతరులపట్ల చర్యలలో ఉపయోగించినప్పుడు అటువంటి చర్యలను సామాజికచర్యలని అంటాం. సమూహాలు, వ్యక్తులు పరస్పర చర్యలకు గురవుతారు. సామాజిక పరస్పర చర్యల ప్రక్రియలో ఒక వ్యక్తి లేదా సమూహం ఇతర వ్యక్తుల, సమూహాల చర్యలపై ప్రభావం చూపడం, ఇతరుల చర్యలచే ప్రభావితం కావడం జరుగుతుంది. మరొక విధంగా చెప్పాలంటే వ్యక్తులు, సమూహాలు ఇతర వ్యక్తులు, సమూహాల చర్యలపై పరస్పర ప్రభావాన్ని చూపించడాన్నే సామాజిక పరస్పర చర్యలు అంటాం. వ్యక్తులు, సమూహాలమధ్య ఈ పరస్పర చర్యలు అనే మౌలిక సంబంధాల ద్వారానే సమాజం పనిచేస్తుంది.

## 9.2 వివిధ రకాల సామాజిక పరస్పర చర్యలు

సామాజిక పరస్పరచర్య కొన్ని ప్రమాణాల మీద ఆధారపడి ఉంటుంది. ఈ ప్రమాణాలు సామాజిక పరస్పర చర్యను క్రమబద్ధం చేస్తాయి. దేశాలమధ్య యుద్ధానికి దారితీసే తీవ్ర సంఘర్షణల్ని కూడా కొన్ని ప్రమాణాలు క్రమబద్ధం చేస్తాయి. సామాజికశాస్త్ర విద్యార్థులుగా మనం సామాజిక పరస్పర చర్యలలో పరస్పరమైన, క్రమబద్ధమైన, స్థిరమైన రకాలను గూర్చి తెలుసుకొంటాం.

మనం ఒక సమాజంలో జీవిస్తున్నప్పుడు లేదా ఒక పారిశ్రామిక సంస్థలో పని చేస్తున్నప్పుడు లేదా ఫుట్‌బాల్ మైదానంలో ఒక ప్రత్యేక టీముగా ఆడుతున్నప్పుడు సమాజంలోని లేదా పరిశ్రమలోని లేదా ఫుట్‌బాల్ టీంలోని ఇతరులతో సహకరించాలి. సభ్యులందరు పరస్పరం సహకరించుకోకపోతే ఒక సమూహం తన లక్ష్యాలను సాధించలేదు. దీనిని గ్రహించి మనం ఇతరులతో భేదాభిప్రాయాలు ఉన్నప్పటికి వారితో సహకరిస్తాం. ఒక కుటుంబంలోని సభ్యులు ఒకరితోఒకరు అభిప్రాయ భేదాలు కలిగివుండి అప్పుడప్పుడు పోట్లాడుకొన్నప్పటికీ, వారందరూ తమ వనరులను, సంపాదనను కుటుంబంకోసం ఉమ్మడిగా ఖర్చుచేయడం, గృహసంబంధమైన బాధ్యతలను పంచుకోవడం, కుటుంబ ప్రయోజనాల దృష్ట్యా అనేక కార్యక్రమాలను ఉమ్మడిగా నిర్వహించడం చేస్తారు. అదేవిధంగా ఒక పరిశ్రమలోని ఉద్యోగులు తమలో అభిప్రాయభేదాలు వున్నప్పటికీ పరస్పర సహకారంతో తమ విధులను నిర్వహిస్తారు. అయితే ఉన్నతస్థాయిలో ఖాళీ ఏర్పడినప్పుడు పదోన్నతికోసం ఆ ఉద్యోగులు ఒకరితో ఒకరు పోటీపడతారు. ఒక పరిశ్రమలోఒకటికంటే ఎక్కువ కార్మికసంఘాలు ఉన్నప్పుడు, ఆ సంఘాలు సభ్యులను చేర్చుకోవడంలో పోటీపడతాయి. కాని యాజమాన్యానికి, కార్మికులకు మధ్య ప్రయోజన సంబంధమైన సంఘర్షణ ఏర్పడినప్పుడు, కార్మిక సంఘాలు కలిసికట్టుగా యాజమాన్యాన్ని ఎదిరించవచ్చు. విదేశీ శక్తులు ఇతర దేశాలపై దాడి జరిపినప్పుడు, స్థానిక పరిపాలకులకు, దాడిచేసిన వారికి మధ్య యుద్ధాలు సంభవిస్తాయి. ఈ విధంగా మన దేశంలోనూ, కొన్ని ఆఫ్రికా దేశాల్లోనూ జరిగింది. స్థానికులు పరాజయం పొందితే వారు గెలిచినవారి అధికారాన్ని అంగీకరించి సర్దుబాటు చేసుకొంటారు. విదేశస్తులు మరొక దేశంలో సైనికులుగా, పరిపాలకులుగా, వ్యాపారస్తులుగా దీర్ఘకాలం నివసిస్తే, స్థానిక ప్రజలతో వారి పరస్పర చర్యవల్ల ఒక సమూహం మరొక సమూహం ఆహారపు అలవాట్లను, వేషధారణను, భాషను, మాట్లాడేతీరును, ఇతర అనేక సాంస్కృతిక విషయాలను

నేర్చుకొనే అవకాశంవుంది. ఈ ప్రక్రియ కొన్ని సాంస్కృతిక విషయాలకే పరిమితం కావచ్చు లేదా స్థానికులు పరిపాలకుల లేదా పరిపాలకులు స్థానికుల సంస్కృతిని స్వీకరించడం లేదా ఈ రెండు సంస్కృతుల పరస్పర చర్య ఫలితంగా మరొక నూతన సంస్కృతి రూపొందడం జరగవచ్చు. పైన తెలుసుకొన్న విషయాలనుబట్టి రెండు సంగతులు స్పష్టమవుతున్నాయి. 1. కుటుంబంలోని సభ్యుల పరస్పర చర్యలోనూ, సమాజాల పరస్పర చర్యలోనూ విలక్షణమైన ధోరణులు కన్పిస్తున్నాయి. వీటిని సహకారం, సర్దుబాటు, విలీనీకరణం, పోటీ సంఘర్షణలుగా గుర్తించారు. 2. ఈ పరస్పర చర్యల తీరులు అవిచ్ఛిన్నంగా కొనసాగుతాయి. ఇవి గతిశీలమైనవి గనుక వీటిని ప్రక్రియలు అని పిలువవచ్చును.

సామాజిక పరస్పర చర్యలను రెండు రకాలుగా విభజించారు. అవి అనుబంధమైన, అసంబంధమైన ప్రక్రియలు. సహకారం, సర్దుబాటు, విలీనీకరణం వ్యక్తుల సమూహాలలో ఐక్యత, సమగ్రత, ఏకీభావం పెంపొందింపజేస్తాయి. కాబట్టి వీటిని అనుబంధ ప్రక్రియలు అంటారు. పోటీ, సంఘర్షణ వ్యక్తులు, సమూహాలలో చీలికలను కలిగించి, అనైక్యతకు, కొంతవరకు విచ్ఛేదనానికి దారితీస్తాయి. కాబట్టి వీటిని అసంబంధ ప్రక్రియలన్నారు. కాని కొందరు సమాజ శాస్త్రవేత్తలు పోటీ, సంఘర్షణ ప్రక్రియలలో అనేక సానుకూల ఫలితాలు వున్నాయని వాదిస్తారు. ఉదాహరణకు అనేక పాశ్చాత్య పెట్టుబడిదారీ సమాజంలోని సౌభాగ్యానికి అక్కడి ప్రజలలో పోటీ భావం ప్రబలంగా ఉండడమే కొంతవరకు కారణమని చెప్పవచ్చు. ఈ సామాజిక ప్రక్రియలను గురించి వివరంగా తెలుసుకొందాం.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

35. అనుబంధ ప్రక్రియలేవి.?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

36. అసంబంధ ప్రక్రియలేవి.?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

BRAOU

## 9.3 మానవ పరస్పర చర్యలలో అనుబంధ ప్రక్రియలు

సహకారం, సర్దుబాటు, విలీనీకరణం అనే పరస్పరచర్యలు అనుబంధమైన ప్రక్రియలు.

### 9.3.1 సహకారం

ఆర్నాల్డ్ డబ్ల్యు (Arnold W) గ్రీన్ (Green) ప్రకారం "ఇద్దరు లేక ఎక్కువ మంది వ్యక్తులుతాము సమష్టిగా విలువనిచ్చే పనిని లేక లక్ష్యాన్ని చేరుకోవడానికి పరస్పరం అవిచ్ఛిన్నంగా, ఉమ్మడిగా చేసే కృషి సహకారం." మరొక విధంగా చెప్పాలంటే ఒక లక్ష్యం లేదా ఆశయం పట్ల ఉన్ముఖమైన వ్యక్తుల మధ్య పరస్పర చర్యలను సహకారమని చెప్పవచ్చు. వ్యక్తుల అవసరాలు, లక్ష్యాలలో అధికభాగాన్ని వ్యక్తిగత కృషిద్వారా సాధించడం అసాధ్యం. భార్యా, భర్త పరస్పరం సహకరించుకోకపోతే సంసారాన్ని సక్రమంగా నడపలేరు. ఉపాధ్యాయులతో విద్యార్థులు సహకరించకపోతే తరగతులను నిర్వహించలేరు. ఒక పరిశ్రమలో ఆర్థిక కొనుగోలు శాఖలు ఉత్పత్తిశాఖతో సహకరించకపోతే ఆపరిశ్రమ సంతృప్తికరంగా

పనిచేయలేదు. ఈ ఉదాహరణలన్నింటిలో సహకరించడానికి నిరాకరించినవారికి కూడా సమూహం లేదా సంఘం సరిగా పనిచేయనందువల్ల నష్టంకలుగుతుంది. సమూహంలోని వ్యక్తులమధ్య, వివిధ సమూహాల మధ్య సహకారం లేకపోతే సామాజిక జీవనం అసాధ్యమవుతుంది. మన నాగరికత పూర్తిగా, సామాజిక జీవితం కొంతవరకు, స్త్రీ పురుషుల మధ్య సహకార కృషివల్లనే సాధ్యమైనాయి.

## 9.3.1 a) సహకారం

సమూహాల ఏర్పాట్లు వ్యక్తుల వైఖరులు, ప్రేరణల మధ్య తేడాల ఆధారంగా వివిధ రకాలైన సహకారం ఏర్పడుతుంది. సహకారంలో రకాలు 1. ప్రాథమిక సహకారం 2. గౌణ సహకారం 3. తృతీయ రకమైన సహకారం, లేక సర్దుబాటు. ఈ మూడవ రకాన్ని ప్రత్యేకంగా చర్చిస్తాము.

### 1. ప్రాథమిక సహకారం

సమూహంలోని సభ్యులలో ఉన్నతస్థాయిలో సామరస్యం, సమూహంలోని వ్యక్తిగత సభ్యుల ప్రయోజనాల మధ్య అతితక్కువ సంఘర్షణ, సహకార కృషివల్ల దానిలో పాల్గొన్న వ్యక్తులకు దాదాపు సమానమైన భాగస్వామ్యం ప్రాథమిక సహకారం విశిష్ట లక్షణాలు. ఇటువంటి సహకారం ఆదిమ, ఆటవిక, ఆహార సంగ్రహణ, వేటాడే సమాజాలలో సాధారణంగా కనిపిస్తుంది. సమాజంలోని సభ్యులు ఆహార సంగ్రహణం, వేట ఫలితంగా లభించిన ఆహారాన్ని సమానంగా పంచుకొంటారు. తమ శక్తి కౌశలం ఆధారంతో వారు ఆహార సంపాదన కృషిలో తోడ్పడతారు. వారిలో ఐక్యత బలంగా వుంటుంది.

### 2. గౌణ సహకారం

గౌణ సహకారంలో సమూహంలోని ప్రతి సభ్యుడు తనకిచ్చిన పనిని తన కౌశలం ఆధారంగా నిర్వర్తిస్తాడు. వేరువేరుస్థాయిలలో నేర్పులు, శ్రమ విభజన కలిగినటువంటి అనేక రకాల పనులను వివిధ వ్యక్తులు నిర్వర్తిస్తారు. సమూహంలోని సభ్యులుచేసే పనులు ఒకదానిపై ఒకటి ఆధారపడివున్నప్పుడు, ఒక పని సామర్థ్యం మరొక పని సమార్థ్యంపై ఆధారపడుతుంది. ఉదాహరణకు పరిశ్రమలో యంత్రాలు మంచి పరిస్థితిలో వుంటేనే ఉత్పత్తి శాఖ సమర్థవంతంగా పనిచేస్తుంది. సరైనయంత్రాలను, కార్మికులను అందజేసే నిర్వహణశాఖ ఆ యంత్రలను, కార్మికులను సక్రమంగా పొందినప్పుడే తన పనిని సమర్థవంతంగా నిర్వహిస్తుంది. యంత్రాలను కొనుగోలుశాఖ, కార్మికులను సిబ్బంది శాఖ అందజేస్తాయి. ఆర్థిక శాఖ ఈ శాఖలకు తగిన నిధులను కేటాయించినప్పుడే అవి తమ పనులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతాయి. ఈ విధంగా ఈ శాఖలన్నీ ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయి. పరిశ్రమ సమర్థవంతంగా పనిచేయడానికి ఈ శాఖల మధ్య అత్యున్నత స్థాయిలో సహకారం అవసరం. అయితే తన విధి నిర్వహణ ఇతరుల విధి నిర్వహణతో సంబంధం కలిగివున్న వ్యక్తి ఆ ఇతరులను గూర్చి, వారి పనులను గూర్చి తెలుసుకోవలసిన అవసరం లేదు. ఈ విధంగా గౌణ సహకారం వ్యక్తిగతమైంది కాకుండా, ఆధునిక సమాజాలలో అనేక కార్యక్రమాలలో ప్రముఖ లక్ష్యంగా కనిపిస్తుంది. సామాజిక పరస్పర చర్యలలో గౌణ సహకారం ముఖ్యంగా వివిధ సంఘాల కార్యక్రమాలలో కనిపిస్తుంది.

## 9.3.1 b) సహకారానికి కారణాలు

తమతమ వైఖరులలో తేడాలు వున్నప్పటికీ సమాజంలోని ప్రజలు ఒకరితో ఒకరు ఎందుకు సహకరిస్తారో తెలుసుకోవాలి. దానికి అనేక కారణాలు వున్నాయి.

### 1. వ్యక్తిగత లాభం

మన అవసరాలలో అధిక భాగం వ్యక్తిగత కృషివల్లనే సంతృప్తి పరచుకోలేమని మనకు తెలుసు. ఇతరులతో కలిసి పనిచేయడంవల్ల ఉమ్మడి లక్ష్యాలను వ్యక్తిగత లక్ష్యాలను కూడా సాధించగల్గుతాం. ఒక వ్యక్తి ఎంత బలవంతుడైనా, విజ్ఞానం కలిగి వున్నా అనేక కార్యాలను అతడు వ్యక్తిగతంగా చేయలేడు. సహకార కృషివల్లనే అనేక రకాలైన అవసరాలను సంతృప్తిపరచుకోవడం. వివిధ రకాలైన పనులను నిర్వహించడం సాధ్యమౌతుంది. ఇది జైవిక, శారీరక అవసరాల విషయంలోనేకాక, భద్రతా అవసరాలు సామాజిక-మానసిక అవసరాల విషయంలో కూడా వాస్తవమే.

## 2. పరహిత భావం

మన వ్యక్తిగతమైన లక్ష్యాలను లేదా అవసరాలను సంతృప్తి పరచుకోవడానికి మాత్రమేగాక అనేక ఇతర ప్రేరణల వల్లకూడా మనం ఇతరులతో సహకరిస్తాం. సమాజంలో గుర్తింపు పొందాలనీ, ఏదో సాధించామనే సంతృప్తికలగాలనే ఉద్దేశంతో లేదా దయాగుణం లేదా పరహిత భావం వల్ల మనం ఇతరులతో సహకరించవచ్చు. ఉదాహరణకు వరదలు, లేదా కరువు లేదా యుద్ధం వంటి క్లిష్టపరిస్థితిలో చిక్కుకున్న వ్యక్తులకు మన మందరం కలిసి స్వచ్ఛందంగా సహాయం చేస్తాం. ఇటువంటి సందర్భాలలో ప్రజల మధ్య సహకారం స్వచ్ఛందంగా వుంటుంది. వారుదానినుండి ఎటువంటి వ్యక్తిగత లాభాన్ని ఆశించరు.

## 3. ఉమ్మడి లక్ష్యం

ఒక పాఠశాల స్థాపించడం, లేదా ఒక దేవాలయం లేదా గ్రంథాలయం నిర్మించడం వంటి నిర్దిష్టమైన ఉమ్మడి లక్ష్యం కోసం కొందరు వ్యక్తులు కలసి ఇష్ట పూర్వకంగా కృషిచేయవచ్చు. ఈ కార్యక్రమం వల్ల వారికి పొరుగునవున్నవారు లేదా మొత్తం సమాజం లాభం పొందుతారు. ఆ ఉమ్మడి లక్ష్యం వారిని ఇందుకొరకు ప్రేరేపిస్తుంది.

## 4. సందర్భోచిత అవసరం

ఏ సంఘాన్నిగానీ, సంస్థనుగానీ దానిలోని యూనిట్ల మధ్య వాటిలోని సభ్యుల మధ్య సహకారం లేకుండా నిర్వహించడం అసాధ్యం. ఉదాహరణకు ఒక వస్తువు తయారుచేయడానికి వివిధ వ్యక్తులు పరస్పరం తోడ్పడవలసిన పరిశ్రమలో ఒక విభాగం సామర్థ్యం ఇతర విభాగాల సామర్థ్యంపై ఆధారపడుతుంది. అందువల్ల సంక్లిష్టమైన శ్రమ విభజనలో వ్యక్తుల, యూనిట్లమధ్య సహకారం అత్యవసరం. ఇటువంటి సహకారం లేకపోతే మొత్తంసంస్థ నష్టపోతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

37. సహకారాన్ని నిర్వచించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

38. సహకారానికి కారణాలేమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

### 9.3.2 సర్దుబాటు

అండర్‌సన్/పార్కర్ లు (Anderson/ Parker) సర్దుబాటును సమాజంలో వ్యక్తులు సామరస్య ధోరణిలో పనిచేయడానికి ఏర్పాటుగా వర్ణించారు. దీని ఫలితంగా వ్యక్తులు, సమూహాలు, ఇతర మానవ సంబంధమైన వ్యవస్థల మధ్య పోటీ, సంఘర్షణ అంతమౌతాయి. ప్రజలు కలసికట్టుగా పనిచేయడానికి అవసరమైన అంగీకార స్థితిని ఇది ఏర్పాటుచేస్తుంది. ఏ.హెచ్. రిచ్‌మండ్ (A. H. Richmond) ఉద్దేశంలో సర్దుబాటు వలన సంఘర్షణ పరిస్థితిలో శత్రు సంబంధమైన భావ ప్రకటన తొలగిపోయి, ఆర్థిక, సామాజిక, మానసిక పరిహార లాభాలు అల్పసంఖ్యాక లేదా విధేయత చూపే సమూహానికి లభిస్తాయి.

BRAOU

పోటీలేదా సంఘర్షణలో పాల్గొంటున్న వ్యక్తులు లేదా సమూహాలు అనేక కారణాల వల్ల ఆ పోటీని లేదా సంఘర్షణను నిరంతరం కొనసాగింపకపోవచ్చు. కొన్ని సందర్భాలలో వ్యక్తులమధ్య సమూహాల మధ్య తీవ్రమైన పోటీ లేదా సంఘర్షణవల్ల శత్రువర్గం పూర్తిగా అంతం కావచ్చు. ఉదాహరణకు రెండు దేశాల మధ్య జరిగే యుద్ధం, కాని ఇతర సందర్భాలలో రెండు పక్షాలు సర్దుబాటు ధోరణిని అవలంబించి అవతలి పక్షాన్ని సంతృప్తి పర్చడానికి లేదా తన నష్టాలను తగ్గించుకోవడానికి తన షరతులలో కొన్ని వదిలి వేసేందుకు సిద్ధంకావచ్చు. దీనికి మంచి ఉదాహరణ ఒక పరిశ్రమలో ప్రారంభంలో శత్రుత్వం, ప్రయోజనాల సంఘర్షణ ప్రదర్శించిన యాజమాన్యం, కార్మిక సంఘాలమధ్య ఒప్పందాలు. అయితే సర్దుబాటు ఇద్దరు వ్యక్తులు లేదా రెండు పక్షాలమధ్య పోటీ లేదా సంఘర్షణ తరువాత శాశ్వతంగా లేదా తాత్కాలికంగా జరగవచ్చు. కానీ దాని ఫలితంగా సహకారం ఏర్పడుతుంది. అందువల్లనే దీనిని అనుబంధ సామాజిక ప్రక్రియగా భావిస్తున్నారు.

## 9.3.2 a) సర్దుబాటులో రకాలు

సర్దుబాటులో అనేక రకాలు వున్నాయి. అవి 1. రాజీ, 2. యుద్ధ విరమణ, 3. సహనం, 4. మధ్యవర్తిత్వం, 5. విధేయత. ఏ పరిస్థితులలో ఇవి సంభవిస్తాయో తెలుసుకొందాం.

i) రాజీ : తీవ్రమైన శత్రుత్వం లేదా సంఘర్షణ పరిస్థితులలో సమస్య పరిష్కారానికి వీలుగా రెండు పక్షాలు కొన్ని రాయితీలకు అంగీకరిస్తాయి. ఉదాహరణకు ఒక పరిశ్రమ యాజమాన్యం, కార్మికుల సంఘం ముఖాముఖి చర్చల తర్వాత రాజీకి రావచ్చు. కార్మిక సంఘం తన కోర్కెలలో కొన్నింటిని వదులుకోవడానికి, యాజమాన్యం ప్రారంభంలో ఇవ్వడానికి నిరాకరించిన కొన్నింటిని ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేయువచ్చును.

ii) యుద్ధవిరమణ : కొన్ని సంఘర్షణ పరిస్థితులలో శత్రుత్వాన్ని ఒక నిర్దిష్టకాలానికి గానీ, నిర్దిష్టంకాని సమయానికి గానీ తాత్కాలికంగా నిలిపివేస్తారు. దీనివల్ల సంఘర్షణ అంతమైందని అర్థం కాదు. ఒక ఒప్పందానికి రావడానికి లేదా శాంతి ఏర్పాటుచేయడానికి అవకాశాలను పరిశీలించే ఉద్దేశంతో శత్రుత్వం తాత్కాలికంగా నిలుపుజేస్తారు. ఉదాహరణకు యుద్ధంచేస్తున్న రెండుదేశాలు దానిని ఆపివేసి యుద్ధవిరమణ చేయువచ్చును. ఈవిధంగా ఇది తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. కాని దీనివల్ల శాశ్వతశాంతి కలగవచ్చు లేదా సంఘర్షణ తిరిగి కొనసాగవచ్చు.

iii) సహనము : రెండు సముహాలు లేదా ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సర్దుబాటుకు మరొక రూపం సహనం. కొన్ని సందర్భాలలో సంఘర్షణ పడుతున్న పక్షాలు తమ మధ్య కొంత సామరస్యాన్ని సాధించడానికి ఒకరితో ఒకరు సహనభావం ప్రదర్శించడానికి నిర్ణయించవచ్చు. కొన్ని సమయాలలో బలమైన లేక అధిక సంఖ్య పక్షమైన ఒక సమూహం బలహీన సమూహ చర్యలను శాంతి సాధనకోసం సహించవచ్చు. సామరస్యం స్థాపనకోసం విశ్వవిద్యాలయం లేదా కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల తప్పులను క్షమించవచ్చును. సమాజంలో శాంతి పునరుద్ధరణకై ప్రభుత్వాలు ఆందోళనకారులపై పెట్టిన క్రిమినల్ కేసులను ఉపసంహరించుకొంటాయి.

iv) మధ్యవర్తిత్వం

మధ్యవర్తిత్వం ద్వారా కూడా సర్దుబాటు సాధిస్తారు. సంఘర్షణ పడుతున్న పక్షాలు తమ సమస్యకు పరిష్కారం కనుక్కోలేనప్పుడు వారు మూడవపక్షం సహాయన్ని కోరుతారు. ఇరుపక్షాల అభిప్రాయలను, ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని మధ్యవర్తిత్వం నెరిపే పక్షం వారి సమస్యలకు పరిష్కారం కనుక్కోవడంలో తోడ్పడుతుంది. ఈ పద్ధతిని పారిశ్రామిక వివాదాలకు పరిష్కారం కనుక్కోవడానికి యాజమాన్యాలు, కార్మిక సంఘాలు తరచుగా ఉపయోగిస్తాయి. పారిశ్రామిక వివాదాలలో మధ్యవర్తి వహించే పాత్రనే దేశాలమధ్య తగాదాలను పరిష్కరించడానికి ఐక్యరాజ్యసమితి వహిస్తుంది. గ్రామస్థాయిలో కులపెద్దలు లేదా గ్రామపెద్దలు మధ్యవర్తులుగా వ్యవహరించి బంధువులు లేదా ఇరుగు పొరుగు వారి మధ్య తగాదాలను పరిష్కరిస్తారు.

v) విధేయత

విధేయత ద్వారా కూడా సర్దుబాటు జరుగుతుంది. సంఘర్షణ పడుతున్న పక్షాలు బలంలోనూ, అంతస్తులోనూ అసమానంగా వున్నప్పుడు, ఈ విషయం రెండు పక్షాలకు స్పష్టంగా తెలిసినప్పుడు బలహీనవర్గం దన దిగువస్థాయిని గుర్తించి సర్దుబాటు చేసుకోవచ్చును. అయితే బలహీనమైన పక్షం బలమైన పక్షం ఆధిక్యతను సవాలుచేస్తూ అప్పుడప్పుడూ శత్రుత్వాన్ని ప్రదర్శించడం జరిగే అవకాశం వున్నది. దీనికి ఉదాహరణగా వలస రాజ్యాల ప్రజలు వారిపై ఆధిపత్యం చలాయిస్తున్న పరాయి ప్రభువుల మధ్య సంబంధాలను, భూస్వాములు, వారి కింద పనిచేసే వ్యవసాయ కూలీల మధ్య సంబంధాలను ఉటంకించవచ్చును. భూస్వాములపై ఆందోళన జరిపి విజయం సాధించలేక పోయిన వ్యవసాయ కూలీలు భూస్వాముల ఆధిపత్యాన్ని అంగీకరిస్తారు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

39. సర్దుబాటులో రకాలేమిటి?

............................................................................................................

............................................................................................................

............................................................................................................

### 9.3.3 విలీనీకరణం (Assimilation)

రెండు లేదా ఎక్కువ వేరువేరు సమూహాలు దీర్ఘకాలం కలిసి జీవించినప్పుడు, వారి మధ్య అవిచ్ఛిన్న పరస్పర చర్యలు జరిగినప్పుడు వారిలో సాంస్కృతిక విభేదాలు అంతరిస్తే దానిని విలీనీకరణం అంటారు. ఇతర సమూహాలతో సంపర్కం కలిగిన ప్రతి సమూహం వాటినుండి సాంస్కృతిక లక్షణాలను నేర్చుకొని, తన సొంతం చేసుకుంటుంది. ప్రత్యేకమైన విలువలు, సాంకేతిక పద్ధతులు, వ్యవస్థలు, ఒక సమాజం నుండి మరొక సమాజానికి విస్తరణం అయ్యే ప్రక్రియను సంస్కృతీకరణం (Acculturation) అంటారు. దీనికి భిన్నంగా విలీనీకరణంలో రెండు లేదా ఎక్కువ సంస్కృతులు సమ్మిళితమయ్యే ప్రక్రియను విలీనీకరణం అంటారు. ఒక సమాజంలోని పూర్తిగా భిన్నమైన సాంస్కృతిక సమూహాలు పూర్తిగా కలసిపోతాయి. వేరే సంస్కృతి గల సమాజంతో అవిచ్ఛిన్నంగా పరస్పరచర్య కలిగిన చిన్న జాతులు ఆ సమాజం విలువలను, ప్రమాణాలను, వైఖరులను ఆమోదిస్తాయి. వలసవచ్చిన అల్పసంఖ్యాక జాతి తాను వలసవచ్చిన సమాజంలో మిళితమైనప్పుడు విలీనీకరణం జరిగిందంటారు. రెండు భిన్న సంస్కృతులు సంపర్కంలో వున్నప్పుడు మిశ్రమంచెంది, చివరికి కొత్త సంస్కృతిగా అవతరించడాన్ని కూడా విలీనీకరణం అంటారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వివిధ జాతులకు, భాషలకు చెందిన సమూహాలు దీర్ఘకాలం కలసి జీవించడంవల్ల విలీనీకరణం చెంది ఉమ్మడి ప్రమాణాలను, విలువలను పొందాయి.

కాబట్టి సంపూర్ణ ప్రజలలో జాతి లక్షణాలు, జాతీయతా భావం కొనసాగుతూ వుంటుంది. పూర్తిగా భిన్నమైన లక్షణాలు కలిగిన విలీనీకరణం అన్ని వేళల్లో సాధ్యంకాదని గుర్తించుకోవాలి. రెండుజాతుల మధ్య సంపూర్ణ విలీనీకరణం సాధ్యం కాదు. ఎందుకంటే ఈ జాతులలో జాతి సంబంధమైన ఉన్నత, న్యూనత భావాలు కొనసాగుతాయి. కొన్ని జాతి సమూహాలు తాము నివసిస్తున్న సమాజంలోని కార్యక్రమాలలో అధికారికంగా పాల్గొంటున్నప్పటికీ తమ వ్యక్తిగతమైన సాంస్కృతికమైన లక్షణాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తాయి. ఉదాహరణకు యూదులు వారు ఎక్కడ నివసిస్తున్నా తమజాతి సంబంధమైన వ్యక్తిత్వాన్ని కాపాడుకొంటారు. భారతదేశంలో పార్శీలు, ఇంగ్లండులో సెర్బులు కూడా ఇందుకు ఉదాహరణలు. వివిధ జాతి సమూహాలు తమ వ్యక్తిగత సాంస్కృతిక పద్ధతులను కాపాడుకొంటే, దాని ఫలితంగా సాంస్కృతిక బాహుళ్యం ఏర్పడుతుంది.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

40. విలీనీకరణం అంటే ఏమిటి.?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

41. సంస్కృతీకరణం అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 9.4 మానవ పరస్పర చర్యలలో అసంబంధమైన ప్రక్రియలు

పోటీ, సంఘర్షణలను సాధారణంగా అసంబంధ ప్రక్రియలుగా పేర్కొంటారు. వ్యక్తుల, సమూహాల మధ్య చీలికలు కల్పించడానికి, వారు తమ లక్ష్యాలను, తమ ఆశయాలను సాధించే ప్రయత్నంలో ఒకరితో ఒకరు కలబడేట్లు చేయడానికి ఈ ప్రక్రియలు దోహదం చేస్తాయి.

### 9.4.1 పోటీ

BRAOU

పరిమితంగా లభిస్తున్న భౌతిక, లేదా అభౌతిక వస్తువులను పొందడానికి లేదా ఉపయోగంలోకి తెచ్చుకోవడానికి వ్యక్తులు లేదా సమూహాలు ఒకరితో ఒకరు పోటీ పడితే దానినే పోటీ ప్రక్రియ అంటారు. ఉదాహరణకు, విద్యార్థులు అత్యున్నత స్థానాన్ని పొందడానికి ఒకరితోఒకరు పోటీపడతారు. వ్యాపార సంస్థలు మార్కెట్ల కోసం, రాజకీయ పక్షాలు అధికారస్థానాలకోసం పోటీ పడతాయి. విద్యలో ఉన్నతస్థానాలు, మార్కెట్లు, అధికార స్థానాల కోసం పోటీపడుతున్న వ్యక్తులు లేదా సమూహాలకంటే అవి సంఖ్యలో తక్కువగా వుంటాయి గనుక పోటీ ఏర్పడుతుంది. కాబట్టి భౌతిక లేదా అభౌతిక వస్తువులు పరిమితంగా లభిస్తూ వుండడమే పోటీకి ప్రధాన కారణం.

సహకారం ఎంత సర్వవ్యాపితమైందో పోటీ ప్రక్రియకూడా అంత విస్తారమైందే. అయితే సాంస్కృతిక విలువలు, సామాజిక ప్రమాణాలు పోటీ ఎంతవరకు కొనసాగవచ్చునో నిర్ధారిస్తాయి. ఉదాహరణకు 'కామాంచే' (Comanche) అనే అమెరికన్ ఇండియన్ల సమాజంలో పోటీ ప్రధానమైన విలువగా తెలుస్తున్నది. యువకులైన 'కామాంచే' వీరులు శత్రువులను చంపడం లోనూ, గుర్రాలను దొంగిలించడంలోనూ తమ తోటివారితో పోటీపడతారు. దీనిని వారి సమాజం అంగీకరిస్తుంది. దీనికి భిన్నంగా 'జూని' (zuni) సమాజంలో తీవ్రమైన పోటీకి బదులు సభ్యులలో సహకారానికి ప్రాధాన్యతనిస్తారు. ఈ సమాజంలో చిన్నపిల్లలు పోట్లాడుకోవడం అనుమతించరు.

అనేక ఆధునిక, ఆధునికీకరణ పొందుతున్న సమాజాలలో మానవుల కార్యక్రమాల అధిక భాగంలో పోటీ ప్రముఖ విలువగా కన్పిస్తుంది. ఈ సమాజాలలో ఆరోపించిన అంతస్తుకంటే సాధించిన అంతస్తుకు ఎక్కువ విలువనిస్తున్నారు. అమెరికా, బ్రిటన్ వంటి పాశ్చాత్య పెట్టుబడిదారి సమాజాలలో పోటీ ప్రజలందరికీ లభ్యం కావడంలేదు. వృత్తులలో, రాజకీయ పదవులలో, నివాస స్థానాలలో నీగ్రోలు తెల్లవారితో పోటీచేయడానికి హక్కు కలిగి వున్నప్పటికీ, అననుకూలమైన ఆచారాల, సంప్రదాయాల కారణంగా వారు తెల్లవారితో పోటీ పడలేకుండా ఉన్నారు.

### 9.4.1 a) పోటీలో రకాలు

i సంపూర్ణ లేదా సాపేక్ష పోటీ: కొన్ని పోటీలలో ఒక వ్యక్తిమాత్రమే ఆశించిన లక్ష్యాన్ని సాధించగలడు. ఉదాహరణకు పరుగుతందాలు మొదలైన పోటీలలో ఒక్క క్రీడాకారుడుగానీ, టీముగానీ మాత్రమే మొదటి స్థానాన్ని సాధించగలదు. కొన్ని ఇతర రకాలైన పోటీలలో లక్ష్యాన్ని కొంతవరకు సాధించడం మాత్రమే సాధ్యమౌతుంది. ఉదాహరణకు, ఏ ఒక్క వ్యక్తీ ప్రపంచంలోని సంపద అంతటినీ లేదా గౌరవాన్నీ పొందలేడు. కాని పోటీలో విజయం సాధించినవారు ఇతరులకంటే ఎక్కువ పొందగల్గుతారు. పోటీ రెండు రకాలుగా వుంటుంది. ఒక ఉమ్మడి లక్ష్య సాధనలో పాల్గొనే ఇద్దరు వ్యక్తుల, లేదా టీముల మధ్య జరిగేది వ్యక్తిగతమైన పోటీ, మార్కెట్లను వశంచేసుకోవడానికి వ్యాపార సంస్థల మధ్య జరిగేది వ్యక్తిగతం కాని పోటీ.

### 9.4.1 b) పోటీలో సంస్కృతి పాత్ర

ఒక సమాజ సంస్కృతి, పోటీలో వివిధ విషయాలను ప్రభావితం చేస్తుంది. అది పోటీ ఎంతవరకు జరగాలో, ఏవి సాధింపదగిన విషయాలో, ఏ రంగాలలో పోటీ తగివుంటుందో, ఒక ప్రత్యేక లక్ష్యానికి ఎవరు పోటీ చేయవచ్చునో, ఎవరు, చేయకూడదో, పోటీ ఏ విధంగా జరగాలో నిర్దేశిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

42. పోటీ అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

### 9.4.2 సంఘర్షణ

ఇతరుల ఇష్టాన్ని వ్యతిరేకించడం, అడ్డుకొనడం లేదా బలంతో మార్చడానికి ప్రయత్నించడాన్ని సంఘర్షణగా నిర్వచించవచ్చు. ఒక వ్యక్తి లేదా సమూహ ప్రయోజనాలు ఇతరుల ప్రయోజనాలతో పొసగనప్పుడు, వారు తమ లక్ష్యాలను ఆక్షామోదాల ద్వారా లేదా బల్లాన్ని ఉపయోగించడం లేదా ఉపయోగిస్తామని బెదిరించడం ద్వారా సాధించడానికి ప్రయత్నిస్తే వారు సంఘర్షణలో పాల్గొంటున్నారని అర్థం. ఇటువంటి ఘ..దాలవల్ల బల ప్రదర్శన ద్వారా సంఘర్షణ పడుతున్న పక్షాల మధ్య సర్దుబాటు లేదా సంబంధాల పునర్ వ్యవస్థీకరణ జరుగుతుంది. పరిశ్రమ యాజమాన్యం కార్మికుల మధ్య లేదా దేశాల మధ్య పొసగని ప్రయోజనాల వలననే సంఘర్షణ ఏర్పడుతుంది. అంతేగాక రెండు మతసమూహాల మధ్య పొసగని విలువల, వైఖరులవల్ల కూడా సంఘర్షణలు ఏర్పడవచ్చు.

### 9.4.2 a) సంఘర్షణ లో రకాలు

#### 1. బహిరంగ లేదా నిగూఢమైన సంఘర్షణ

సంఘర్షణ అన్నీ సమయాలలో బహిర్గంగంగా కనిపించకపోవచ్చు. అసంతృప్తి, నిస్పృహ, ఉద్రిక్త స్థితి లక్షణాలుగా సంఘర్షణ నిగూఢంగా వుండవచ్చు. శత్రు చర్యలు అమలు చేసినప్పుడు నిగూఢమైన సంఘర్షణ బహిర్గతమౌతుంది. వలసదేశాలు, సామ్రాజ్యవాదశక్తుల మధ్య వలే సంఘర్షణ కొన్ని సమయాలలో చాలా కాలంపాటు నిగుఢంగా వుండవచ్చు. అమెరికా, రష్యాల మధ్య నిగూఢమైన సంఘర్షణను ప్రచ్ఛన్న యుద్ధం అంటున్నారు. ఈ రెండు దేశాలు ప్రత్యక్షంగా సంఘర్షణకు ప్రయత్నించకపోవడమే దీనికి కారణం.



BRAOU

## 2. వ్యక్తిగతమైన లేదా సంఘటితమైన సంఘర్షణ

సంఘర్షణ వ్యక్తిగతమైనదిగా గానీ సంఘటితమైనదిగానీ ఉండవచ్చు. ఇద్దరు రైతులు తమ పొలాల సరిహద్దులను గూర్చి వివాదపడడం, లేదా ఇద్దరు సోదరులు తమ పిత్రార్జితమైన ఆస్తిని గురించి వివాద పడడం వ్యక్తిగత సంఘర్షణలకు ఉదాహరణలు. ఒక సమాజంలోని సమూహాల మధ్యగానీ లేదా రెండు సమాజాల మధ్యగానీ ఏర్పడే దానిని సంఘటిత సంఘర్షణ అంటారు. పరిశ్రమలో యాజమాన్యానికి, కార్మికులకు మధ్య, భూస్వామికి, వ్యవసాయ కూలీలకు మధ్య, ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సంఘటిత సంఘర్షణలకు ఉదాహరణలు.

## 9.4.2 b) సంఘర్షణ సానుకూల ఫలితాలు

లూయిూ ఏ. కోసర్ వంటి సామాజిక శాస్త్రజ్ఞులు సంఘర్షణనుండి కలిగే అనేక సా కూల ఫలితాలను వివరించారు. 1. రెండు సమూహాల మధ్య సంఘర్షణలు వాటి మధ్య పూర్వ కంటే ఉన్నతమైన ఐక్యతను, సామరస్యాన్ని కలిగిస్తాయి. 2. వ్యక్తుల, సమూహాల సమస్యలు బహిర్గతం కావడానికి, సామాజిక సంబంధాలను పునర్ వ్యవస్థీకరించడానికి సంఘర్షణ సహాయపడుతుంది. అది రక్షకకవాటం మాదిరి కూడా పనిచేస్తుంది. అంటే ప్రయోజనాల మధ్య సంఘర్షణను ప్రకటించ డానికి అవకాశం యిస్తే ఆ వ్యక్తులలో నిస్పృహ కలగదు. వివిధ దేశాలకు స్వాతంత్ర్యం లభించడం బానిసత్వాన్ని రద్దుచేయడం వంటి అనేక ప్రముఖ విజయాలు సంఘర్షణ ద్వారానే సాధ్యమయ్యాయి. కార్ల్‌మార్క్స్ ప్రకారం వర్గపోరాటంవల్లనే దోచుకోబడుతున్న వర్గాలకు రక్షణ లభిస్తుంది. సంఘర్షణల వల్ల పాత సమాజాలనుండి కొత్త సమాజాలు ఉద్భవిస్తాయి. అతని దృష్టిలో మానవ చరిత్ర అంతా వర్గ పోరాటాల మయం. ఉత్పత్తి సాధనాలను కలిగివున్న వర్గాలమధ్య, వస్తువులను సేవలను ఉత్పత్తిచేసే సమూహాల మధ్య చరిత్ర అంతటా బహిరంగంగా సంఘర్షణ జరిగిందని అతని అభిప్రాయం.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

43. సంఘర్షణలో రకాలేవి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

44. సంఘర్షణ సానుకూల ఫలితాలేవి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 9.5 సామాజిక ప్రక్రియల మధ్య అంతర్ సంబంధాలు

వివిధ పరిస్థితులలో వివిధ వ్యక్తుల లేదా సమూహాల మధ్య పరస్పర చర్యలు వేర్వేరు రూపాలను పొందుతాయి. రెండు తరగతుల మధ్య పోటీ జరిగినప్పుడు ప్రతి తరగతి లోను విద్యార్థులు ఒకరితో ఒకరు సహకరిస్తారు. కాని తరగతిలో వున్నత స్థానాలు పొందడానికి వారు, పరస్పరం పోటీపడతారు. మామూలు పరిస్థితులలో పారిశ్రామిక కార్మికులు యాజమాన్యంతో సహకరిస్తారు. కాని ఎక్కువ జీతాలు పొందడంవంటి తమ ప్రయోజనాలు ఎక్కువ లాభాలు పొందడం వంటి యాజమాన్య ప్రయోజనాలతో పోటీపడ్డప్పుడు వారు యాజమాన్యంతో సంఘర్షణకు తలపడతారు. యాజమాన్యం,

BRAOU

కార్మిక సంఘం రెండు కూడా ప్రత్యక్ష, లేదా పరోక్ష చర్చల ద్వారా ఒప్పందానికి రావడానికి ప్రయత్నిస్తాయి. దీని ఫలితంగా సర్దుబాటు కలిగి ఆ తర్వాత పరస్పర సహకారం పెంపొందుతుంది. వారు శాంతియుత పద్ధతులద్వారా ఒప్పందానికి రాలేకపోతే, కార్మికులు సమ్మెలద్వారా, యాజమాన్యం లాకౌట్లద్వారా బలప్రదర్శనకు పూనుకొని సంఘర్షణకు దారితీస్తారు. ఇటువంటి సందర్భాలలో సామాన్యంగా సంఘర్షణ ఏదో రకమైన సర్దుబాటుకు, క్రమక్రమంగా సహకారానికి దారి తీస్తుంది. వ్యక్తుల, లేదా సమూహాల మధ్య సంబంధాలు, పరస్పర చర్యలు వివిధ పరిస్థితులలో వివిధ రూపాలను ధరింపవచ్చు.

## 9.6 సారాంశం

ఈ భాగంలో మనం పరస్పరచర్య వివిధ రూపాలను గురించి తెలుసుకున్నాం. వ్యక్తులు, సమూహాలు ఇతర వ్యక్తుల, సమూహాల చర్యలపై పరస్పర ప్రభావాన్ని చూపించడాన్నే సామాజిక పరస్పర చర్యలు అంటాం. వ్యక్తుల, సమూహాల మధ్య ఈ పరస్పర చర్యలు అనే మౌలిక సంబంధాల ద్వారానే సమాజం పనిచేస్తుంది. సామాజిక పరస్పర చర్యలను రెండు రకాలుగా విభజించారు. అవి అనుబంధమైన, అసంబంధమైన ప్రక్రియలు. సహకారం, సర్దుబాటు, విలీనీకరణం అనుబంధమైన ప్రక్రియలు, పోటీ, సంఘర్షణ, అసంబంధమైన ప్రక్రియలు. అనుబంధమైన ప్రక్రియలు వ్యక్తుల సమూహాలలో ఐక్యత, సమగ్రత, ఏకీభావం పెంపొందింపజేస్తాయి. అసంబంధమైన ప్రక్రియలు వ్యక్తులు, సమూహాలలో చీలికలను కలిగించి అనైక్యతకు, కొంతవరకు విచ్ఛేదనానికి దారితీస్తాయి. ఈ భాగంలో మనం అనుబంధమైన ప్రక్రియ, అసంబంధమైన ప్రక్రియల వివిధ రూపాలను గురించి తెలుసుకొన్నాం.

## 9.7 పదకోశం

| | | |
|---|---|---|
| సహకారం | : | ఇద్దరు లేక ఎక్కువ మంది వ్యక్తులు తాము సమష్టిగా విలువనిచ్చే పనిని లేక లక్ష్యాన్ని చేరుకోవడానికి పరస్పరం అవిచ్ఛిన్నంగా, ఉమ్మడిగా చేసే కృషి సహకారం. |
| సంస్కృతీకరణం | : | ప్రత్యేకమైన విలువలు, సాంకేతిక పద్ధతులు, వ్యవస్థలు, ఒక సమాజం నుండి మరొక సమాజానికి విస్తరణం అయ్యే ప్రక్రియను సంస్కృతీకరణం అంటారు. |
| విలీనీకరణం | : | రెండు అంతకుమించిన సంస్కృతులు సమ్మిళితమయ్యే ప్రక్రియను విలీనీకరణం అంటారు. రెండు భిన్న సంస్కృతులు సంపర్కంలో వున్నప్పుడు మిశ్రమంచెంది, చివరికి కొత్త సంస్కృతిగా అవతరించడాన్ని కూడా విలీనీకరణం అంటారు. |

## 9.8 చదవదగిన గ్రంథాలు


1. Bierstedt, R. : The Social Order, Tata McGraw Hill Publishing Co., Bombay
2. Green : Human Society
3. Hertzler J.O. : Society in Action
4. Johnson H.M. 1970 : Sociology : A Systematic Introduction, Allied Publishers, New Delhi.
5. Sutherland R.L. 1956 : Introductory Sociology Oxford & I.B.H. Publishing Co., Calcutta.


BRAOU

## 9.9 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయుండి.**

1. వివిధ రకాల అనుబంధమైన (Associative) సామాజిక పరస్పర చర్యలను వివరించండి
2. వివిధ రకాల అసంబంధమైన (Dissociative) సామాజిక పరస్పర చర్యలను వివరించండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయుండి.**

1. సంఘర్షణ సానుకూల ఫలితాలేమిటి?
2. సహకారాన్ని ప్రోత్సాహించే కారకాలను వివరించండి.

BRAOU

BRAOU

# ఖండం 4 : సాంఘిక సమూహాలు

భాగం 10 : సాంఘిక సమూహాల నిర్వచనం, విధులు

భాగం 11 : సమూహాలు-ప్రధాన నమూనాల వర్గీకరణ

BRAOU

# భాగం-10 : సాంఘిక సమూహాల నిర్వచనం, ప్రకార్యాలు

విషయక్రమం


10.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
10.1 పరిచయం
10.2 సాంఘిక సమూహాల అర్థం
10.3 సాంఘిక సమూహాల లక్షణాలు
10.4 సమూహాలు పరస్పర చర్యలు
10.5 సమూహం, వ్యక్తి
10.6 సాంఘిక సమూహాల సమగ్రత
10.7 సమూహాల ప్రకార్యాలు
10.8 సారాంశం
10.9 పదకోశం
10.10 చదవదగిన గ్రంథాలు
10.11 నమూనా ప్రశ్నలు


## 10.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సాంఘిక సమూహాలనే భావన, వాటి వర్గీకరణ, వాటి ప్రకార్యాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సాంఘిక సమూహాలను నిర్వచించగలరు
- సాంఘిక సమూహాల లక్షణాలను వివరించ
- సాంఘిక సమూహాల ప్రకార్యాలను వివరించగలరు
- వ్యక్తి, సమూహానికి మధ్య ఉన్న సంబంధాన్ని వివరించగలరు.

B R A O U

## 10.1 పరిచయం

ఈ భాగంలో మనం సమూహం అంటే ఏమిటో, ప్రజలు సమూహాలలో ఏ విధంగా పరస్పరచర్యలు జరుపుతారో మానవుల అవసరాలను తీర్చడానికి అవి పని చేసే విధానమేమిటో తెలుసుకుందాం.

## 10.2 సాంఘిక సమూహాల అర్థం

మానవుడు ఎక్కువకాలం ఒంటరిగా జీవించలేడు. మనమందరం పుట్టుకనుండి మరణంవరకు మానవ సమాజంలో జీవిస్తాం. వ్యక్తులు ఇతర సమూహాలలో నిరంతరం సంపర్కం, పరస్పర చర్య కలిగివున్న సమూహాలలో జీవిస్తారు. సమూహాలలో నివసించడంవల్ల మనం సంఘజీవులమవుతాము. ఒక వ్యక్తి దీర్ఘకాలం ఇతరులకు దూరంగా జీవిస్తే, అతనిలో మానవత్వం నశిస్తుంది. వ్యక్తులు కొన్ని ఆశయాల సాధన కోసం సమూహాలలో జీవిస్తారు. సామాజిక సంబంధాల ద్వారా వ్యక్తులు

ఇతరులతో పరస్పర చర్యలు జరిగినప్పుడు, ఆ పరస్పర చర్యలనుండి సమూహాలు ఏర్పడతాయి. వీటిలో అతి చిన్న, సాధారణ స్నేహ సమూహాల నుండి అతిపెద్ద, సంక్లిష్టమైన సమాజంవరకు రకరకాల సమూహాలు వుంటాయి. సమూహాలు, సమాజాలు గుర్తింపదగిన ప్రజల సాన్నిహిత్యం వల్ల ఏర్పడతాయి. సమూహాల, సమాజాల ద్వారా ఈ ప్రజలు సామాజిక సంబంధాలను సృష్టించి, అభివృద్ధి చేస్తారు.

ఆచారాలు, సంప్రదాయాలు, ప్రవర్తన మరియు విలువల ప్రమాణాలు సాంఘిక సమూహాలలో కనిపిస్తాయి. సమూహాలలో ప్రజల పరస్పర చర్యల ఆధారంగా ఇవి రూపొంది, జీవన విధానాన్ని ఏర్పాటుచేస్తాయి. విలువలు, ఆచారాలు, ప్రవర్తన ప్రమాణాలు వ్యక్తుల ప్రవర్తనలో కనిపించే విధంగా సమూహాలు నిర్మాణమౌతాయి.

### సాంఘిక సమూహం, నిర్వచనం

సమాజ శాస్త్రవేత్తలు సమూహాన్ని "ఒక ప్రవర్తననుండి మరొకరు పాలు పంచుకొనే అపేక్షితాల ఆధారంగా పరస్పర చర్యలు జరుపుకొనే ప్రజల సమూహంగా" నిర్వచించారు. అనేకమంది ప్రజలు సామాజిక సంబంధాలచే ఒకటిగా ఏర్పడితే వారిని సమూహమని పిలుస్తారని మరొక నిర్వచనం. ఈ పరస్పర చర్యల ఫలితంగా ఒక సమూహంలోని ప్రజలు తామంతా ఒకటే అనే భావాన్ని పొందుతారు.

## 10.3 సాంఘిక సమూహం లక్షణాలు

ప్రతి సమూహం సభ్యుల మధ్య సంబంధాలను ప్రధాన లక్షణంగా కలిగి వుంటుంది. ఈ సంబంధాలే సమూహం వ్యవస్థకు ప్రాతిపదికగా వుంటాయి. అయితే ప్రజల మధ్య పరస్పర సంబంధాల కంటే సాంఘిక సమూహాలకు అదనంగా కొన్ని యితర విషయాలు అవసరమౌతాయి. సామాజిక పరస్పర చర్యల ప్రత్యేక రూపాలైన సాంఘిక సంబంధాలు సాంఘిక సమూహానికి ప్రాతిపదిక అవుతాయి. అటువంటి పరస్పరచర్య ప్రాథమికమైన సంబంధాలలో అతి సన్నిహితంగా, సభ్యులు పూర్తిగా పాల్గొనే స్థాయినుండి పరస్పర ఒప్పందం ఆధారంగా జరిగే గౌణ సంబంధాల వరకు వేరువేరు రకాలుగా వుంటాయి. వ్యక్తులు తమ వ్యక్తిగత స్థాయిలోనేగాక సామాజిక పాత్రలకు ప్రతినిధులుగా కూడా ఇతరులతో పరస్పర చర్యలు జరుపుతారు. ఈ విధంగా సమాజ శాస్త్రవేత్తలు ఉపాధ్యాయుడు-విద్యార్థి, యజమాని-ఉద్యోగి, తల్లిదండ్రులు-పిల్లల మధ్య సంబంధాలను ముఖ్యంగా పరిశీలిస్తారు. ఈ వ్యక్తులు ఒకరిపట్ల మరొకరు ఏ విధంగా స్పందిస్తారో, ఇతరులతో అభిప్రాయ ప్రకటన కోసం ఏ పద్ధతులను అనుసరిస్తారో మనం తెలుసుకోవాలి.

ఇద్దరు లేక ఎక్కువ మంది వ్యక్తులు ఒకరిని మరొకరు గుర్తించి, కొంతకాలపరిధిలో వారి ప్రవర్తనను గురించి ముందుగా చెప్పగల స్థితికి చేరుకుంటే, వారిమధ్య సామాజిక సంబంధాలు ఏర్పడ్డాయని అర్థం. ఈ సంపర్కం కొద్దినిమిషాలు, ఒక గంట, లేక ఒక రోజు లేక అంతకంటే ఎక్కువ సమయం కొనసాగితే పరస్పర చర్య జరిగిందని అంటాము.

సమూహాలకు నాలుగు మౌలిక లక్షణాలు వున్నాయి. అవి i) ఏ రూపంలో అవి ఏర్పడ్డాయి, ii) వాటి అంతర్గతక వ్యవస్థ ఏమిటి, iii) వాటి కార్యవిధులేవి, iv) కాల పరిమితి ఏమిటి అనేవి. ఈ నాలుగు లక్షణాలలో ప్రతి ఒక్కటి సమూహం సభ్యుల చర్యలపై ఆధారపడి మారుతూ వుంటుంది. ఇద్దరు లేక ఎక్కువ మంది వ్యక్తుల మధ్య సమూహం లోపల సంబంధాలు ఒకరిపై ఒకరు ఆధారపడడం అనే ప్రాతిపదిక కలిగి వుంటాయి. పరస్పర చర్యలయొక్క ఈ లక్షణాలను ఇద్దరు వ్యక్తులే వున్న అతి చిన్న సమూహంలో స్పష్టంగా చూడవచ్చును. ఇద్దరు వ్యక్తుల మధ్య సంబంధాన్ని డయ్యడ్ ( Dyad) అంటారు. ఈ సమూహంలోని ప్రతి సభ్యుడు రెండవ సభ్యునిపై ఆధారపడి వుంటాడు. వారు వహించే పాత్రలు ఇతరులు వహించే పాత్రలపై ఆధారపడి వుంటాయి. ఈ రకమైన సంబంధానికి ఉదాహరణ యజమాని- ఉద్యోగి మధ్య పరస్పర చర్య. యజమాని తనంతట తాను వస్తువులను లేక సేవలను ఉత్పత్తి చేసి అమ్మకానికి సిద్ధం చేయలేడు. ఉద్యోగులు లేకుండా అతడు తన వ్యాపారంలో లాభాలు పొందలేడు. ఉద్యోగి కూడా యజమానికి తను చేసిన సేవలకు

ప్రతిఫలంగా జీతం, ఇతర భత్యాలు ఆశిస్తాడు. ఈ విధంగా ఈ ఇద్దరు వ్యక్తుల పాత్రలు పరస్పర ఆధారభూతమై వుంటాయి. వారిద్దరు ఒకరినొకరు పోషించుకొంటారు.

అయితే సామాజిక జీవనం ఇంత సులభమైంది కాదు. వ్యక్తుల మధ్య సంబంధాలలో అధికభాగం ఇద్దరికంటే ఎక్కువ వ్యక్తుల పరస్పర చర్యల రూపంలో వుంటాయి. డయ్యాడ్ వలెకాక ట్రయ్యాడ్ (Triad)లో ఒక సభ్యుడు దానినుండి తొలగిపోయినా ఆ సమూహం కొనసాగుతుంది. డయ్యాడ్ సంబంధం విస్తరించి ట్రయ్యాడ్‌గా మారినప్పుడు మొదటి ఇద్దరు సభ్యుల సంబంధాలు మారే అవకాశం ఉంది. యజమాని, ఉద్యోగి తమ పాత్రలను నిర్వహించడానికి వినియోగదారు పాత్రపై ఆధారపడతారు. అయితే యజమాని, ఉద్యోగి వస్తువుల ప్రమాణం, వస్తువులు లభ్యమౌతున్న తీరుపట్ల కలిగివున్న అభిప్రాయాలకు, వినియోగదారు అభిప్రాయం వేరుగా ఉండవచ్చు. ఇక్కడ వినియోగదారు ప్రయోజనాలు, డిమాండ్ల మధ్య యజమాని అత్యధిక లాభం చేకూర్చుకోవాలనే ప్రయోజనానికి, ఎక్కువ వేతనం పొందాలనే ఉద్యోగి ప్రయోజనానికి మధ్య ఘర్షణ ఏర్పడవచ్చు. ఈ విధంగా ట్రయ్యాడ్ సమూహం సాంఘిక పాత్రలు సంఘర్షణ పడే లక్షణాలను కలిగి వుంటుంది.

ఒక సమూహంలోకి ఎక్కువమంది సభ్యులు చేరినకొద్దీ వారి మధ్య పరస్పర చర్యలు మారుతూ వుంటాయి. ఉదాహరణకు ఒక యువజంటకు కొడుకు పుట్టినప్పుడు వారికి సర్దుబాటుకు సంబంధించిన కొన్ని సమస్యలు ఏర్పడతాయి. భార్యాభర్తగల డయ్యాడ్, తల్లి, తండ్రి, బిడ్డగల ట్రయ్యాడ్‌గా మారినప్పుడు కొత్త డిమాండ్, వేర్వేరు ప్రయోజనాలు, సంఘర్షణలు కూడా పూర్వపు సంబంధాలలో ప్రవేశిస్తాయి. అంతేగాక భార్యాభర్తల పూర్వపు పాత్రలు కుటుంబంలో కొత్త సభ్యుడు చేరడంవల్ల మార్పుచెందుతాయి. ప్రతి సమూహం తనదైన సంస్కృతి ఏర్పరచుకోవడానికి కృషిచేస్తుంది. ఆ సమూహంలోని సభ్యులు ఒకేరకమైన చరిత్ర అనుభవాలు కలిగి వుండడమే దీనికి కారణం.

మన జీవితాలలో ప్రభావం చూపే అనేకరకాల పెద్ద సమూహాలు వున్నాయి. ఆదిమజాతి ప్రజల సమాజాలలో కూడా జాతులు లేక తెగలు అనే పెద్ద సమూహాలు వుండేవి. బంధుత్వం మీద ఆధారపడి అనేక తెగలు కలిసి ఒక జాతిగా ఏర్పడడానికి సహాయపడతాయి. ఈ పెద్ద సమూహాలలో బహుళమైన సామాజిక పాత్రలు వుంటాయి. ఇవి వివిధ సమయాలలో ఒకదానికొకటి తోడ్పడే విధంగానో, లేక ఒకదానితో ఒకటి సంఘర్షణపడే విధంగానో వుండవచ్చు.

సమాజ వ్యవస్థను పరిశీలించడంలో సాంఘిక సమూహాల వర్ణన, వర్గీకరణ ముఖ్య పాత్ర వహిస్తుంది. సామాజిక వ్యవస్థ సమూహ జీవితంలో స్థిరమైన ఆపేక్షితాలను సూచిస్తుంది. బాగుగా అభివృద్ధి చెందిన పరస్పర సంబంధం కలిగిన సాంఘిక సమూహాలు వ్యవస్థలకు దారి తీస్తాయి.

సాంఘిక సమూహం లక్షణాలు లేని ఒకరికంటే ఎక్కువ వ్యక్తులను 'ప్లూరల్' (Plural) అంటారు. అనేకమంది ప్రజలు భౌతికంగా సామీప్యత కలిగివున్నప్పుడు 'అగ్రిగేట్' (Aggregate) అనే పదాన్ని ఉపయోగిస్తారు. ఉదాహరణకు రోడ్డుమీద నడచిపోయే ప్రజలందరిని కలిపి అగ్రిగేట్ అనవచ్చును. కొన్ని ప్రత్యేకమైన లక్షణాలు కలిగిన అగ్రిగేట్స్‌ను కేటగిరీస్ (Categories) అంటారు. వీటి సభ్యుల మధ్య సామాజిక పరస్పర చర్య జరిగినప్పుడు యివి సాంఘిక సమూహాలుగా రూపొందుతాయి. ఉదాహరణకు ఒక రోడ్డులో నడచిపోతున్న ప్రజలు ఏదో ఒక విషయంపట్ల ఆసక్తి కనబరిస్తే వారు ఒక సమూహమౌతారు. కాని ఇది నిజమైన సమూహం కాదు. నిజమైన సాంఘిక సమూహం ఏర్పడడానికి దానిలో సభ్యులు ఒకరినొకరు తెలుసుకొని, కొన్ని ప్రమాణాలను ఏర్పరచుకొని, వాటి ప్రకారం తమ ప్రవర్తన కొంతవరకు క్రమబద్ధం చేసుకోవాలి. కాని సమూహాల పరస్పర చర్యల కోసం వాటిలోని సభ్యులు భౌతికంగా ఒకరికి దగ్గరగా మరొకరు ఉండనవసరం లేదు. ఇద్దరు వ్యక్తులు సంవత్సరాల తరబడి ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా, ఒకరినొకరు కలుసుకోకుండానే సమర్థవంతమైన సమూహ సంబంధాన్ని కలిగి వుండవచ్చు.

చాలా కాలంపాటు కొనసాగే అనేక సామాజిక పరస్పర చర్యలు వున్నాయి. వీటికి ఒక సంస్థగానీ, క్రమబద్ధం చేయబడిన ప్రవర్తన, ప్రమాణాలుగానీ అతి తక్కువగానే అవసరమౌతాయి. ఈ విధమైన పరస్పర చర్యలో అనేకమంది ప్రజలు పాల్గొన్నప్పుడు దానిని ఉమ్మడి ప్రవర్తన అంటాము.

BRAOU

అనగా వారు తాత్కాలికమైన సమూహాలు మాత్రమే అవుతారు. ఉదాహరణకు గుంపులు, సభలలో శ్రోతలు, ఫుట్‌బాల్ ప్రేక్షకులను పేర్కొనవచ్చును.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. సమూహాన్ని నిర్వచించండి?

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

2. సమూహ లక్షణాలేమిటి.

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

## 10.4 సమూహాలు, పరస్పర చర్యలు

సాంఘిక సమూహం ఏర్పడడానికి ఇద్దరు లేక ఎక్కువమంది వ్యక్తుల మధ్య పరస్పర చర్య అవసరం. ఈ పరస్పర చర్యల ద్వారా వ్యక్తులు తమ ప్రవర్తనకు అర్థాన్ని రూపాన్ని కలగజేసే ఉద్దేశంతో ఇతరుల చర్యలకు పరిగణనలోనికి తీసుకొంటారు. ఇద్దరు లేక ఎక్కువమంది వ్యక్తులు శారీరకంగా ఒకరినొకరు కలుసుకోవడం ద్వారాగానీ, ఉత్తరాలు రాసుకొనడం ద్వారాగానీ ఒకరితోఒకరు సంపర్కం ఏర్పరచుకొన్నప్పుడు వారిలో ప్రతి వ్యక్తి తన ప్రవర్తన ఆధారంగా ఇతరుల ప్రతిస్పందనలను ఊహించుకొంటారు. ఇతరులు తమ ప్రవర్తనపట్ల ఏ రకమైన అభిప్రాయం కలిగివున్నారో దానిమీద అతని చర్యలు ఆధారపడి వుంటాయి. ఈ రకమైన ఇతరుల ప్రతిస్పందన ఊహించడం, తన పట్ల వారి అభిప్రాయాన్ని ఊహించడం మానవ సామాజిక ప్రవర్తనలో ప్రత్యేక లక్షణం. ఉదాహరణకు ఒక వ్యక్తిని మరొకరు భోజనానికి పిలిస్తే, అక్కడ ఏర్పాటుచేసిన భోజనం అతనికి నచ్చకపోతే అతడు దానిని గురించి తనకు ఆతిథ్యమిచ్చిన వ్యక్తితో ఫిర్యాదు చేయడానికి అనుమానిస్తాడు. భోజనం తనకు నచ్చకపోయినా ఆతిథ్యమిచ్చినవారికి కృతజ్ఞతలు తెలుపుతాడు. ఈ ఉదాహరణలో ఆ వ్యక్తి తన భావాలకు అనుగుణంగా ప్రవర్తించకుండా, తన ప్రవర్తనవల్ల కలిగే ఫలితాలేమిటో ఊహించుకొని, తదనుగుణంగా ప్రవర్తిస్తాడు. కాబట్టి సామాజిక పరస్పర చర్య వ్యక్తులలో ఇతరులను గురించి తెలుసుకొనడం, వారి అభిప్రాయాలను ముందుగానే ఊహించడంమీద ఆధారపడి వుంటుంది.

సమూహాలు, పరస్పర చర్యలు విడదీయరాని అనుబంధం కలిగివుంటాయి. గుంపులు, క్లబ్బులు, వృత్తులు పరస్పర చర్యలు కలిగిన సాంఘిక సమూహాలు, వీటిలోని సభ్యులు తమ దైనిక ప్రవర్తన ఆధారంగా ఒకరినొకరు పరిగణనలోకి తీసుకొంటారు. అనుభవం ద్వారా వారు కొన్ని పాత్రలను స్వీకరిస్తారు. తమ చర్యలకు ఒక దిశ, అర్థం కలగచేసుకొనేందుకు ఇతర సమూహాలలోని సభ్యులను పరిగణలోనికి తీసుకొంటారు. వైద్యులు ఇతర వైద్యులతోటి, రోగులతోటి, నర్సులతోటి, ఆసుపత్రి సాంకేతిక సిబ్బందితోటి పరస్పర చర్యలు కలిగివుంటారు. కుటుంబంలోని వ్యక్తులు సోదరుడు, సోదరి, తండ్రి, కొడుకు, తల్లి, మేనమామ, మేనత్త మొదలైన పాత్రలతో ఒకరితో ఒకరు పరస్పరచర్య కలిగివుంటారు. వారు మత సంబంధమైన సమావేశాలు, క్లబ్బులు, కార్యస్థానాలు మొదలైన ఇతర

BRAOU

సమూహాలతో కూడా పరస్పరచర్యలు కలిగివుంటారు. ఇతరులను పరిగణనలోనికి తీసుకొని, తన చర్యలను దానిపై ఆధారపడేట్లు చేయటం వల్లనే సాంఘిక పరస్పర చర్య కలుగుతుంది.

మన నిత్యజీవితంలో మనం సమూహంలో సభ్యులుగానే ప్రవర్తిస్తాం. ఎవరైనా నీవెవరవు అని అడిగితే నేను వైద్యకళాశాలలో విద్యార్థిని అనో, ముగ్గురు సోదరులలో చిన్నవాడిననో సమాధానమిస్తాము. ఈ విధంగా మనం ఎల్లప్పుడు మనలను సమూహంలోని ఇతరులతో సంబంధాన్ని దృష్టిలో వుంచుకొని వర్ణించుకొంటాము.

## 10.5 వ్యక్తి సమూహం

సాంఘిక సమూహాలలోని వ్యక్తులు తామంతా ఒకటి అనేభావాన్ని కలిగివుంటారు. నియతమైన (formally organized) సమూహాలలో సభ్యత్వం తెలిపేకార్డు వంటి సాధనాల ద్వారా సభ్యులను గుర్తిస్తారు. ఆ సభ్యత్వంతో వారికి కొన్ని ప్రత్యేక హక్కులు లభిస్తాయి. అనియత (formal) సంస్థలలో కూడా సభ్యులు తామంతా ఒకటి అనే భావం కలిగివుంటారు. చిన్న అనియత ( informal) సమూహాలలో ఒకరినొకరు పలకరించుకొనే విధానంపై, సభ్యులు నిర్వర్తించే కార్యక్రమాలపై ఆధారపడి సభ్యత్వం గుర్తిస్తారు. ఈ విధంగా ఏ సాంఘిక సమూహంలోనైనా సభ్యులెవరో సులభంగా తెలుసుకోవచ్చు.

సమూహంలోని సభ్యులు, సభ్యులు కానివారితో పరస్పర చర్య జరిపే విధానానికి, సభ్యులతో పరస్పర చర్య జరిపే విధానానికి తేడా వుంటుంది. సమూహంయొక్క సభ్యత్వం దాని ఉమ్మడి నమ్మకాలను, అభిప్రాయాలను సభ్యుడు పంచుకొనేట్టు చేస్తుంది. ఈ విధంగా ఉమ్మడి సాంస్కృతిక విలువలతోటి, ప్రమాణాలతోటి సమూహంలోని సభ్యులు దాని ఆశయసాధనకై కృషిచేస్తారు.

సమూహం సమర్థవంతంగా పనిచేయడానికి, తన ఆశయాలను సాధించడానికి, దాని సభ్యులలో సామూహిక ఐక్యత అత్యవసరం. ఈ ఐక్యత సభ్యులలో ఉమ్మడి అనుభవాలను పంచుకొనడంవల్ల ఏర్పడుతుంది. ఈ ఐక్యతవల్ల సభ్యులు పరస్పరం ఒకటిగా తమను భావించుకొని తమ సమూహానికి ప్రమాదకరంగా కనిపించే సభ్యులు కాని వారిపట్ల తమ ప్రవర్తనను తగిన విధంగా రూపొందించుకొంటారు. ఒక వ్యక్తి సమూహంలోని సభ్యత్వం అతని ఆలోచనా ధోరణిపై, ప్రవర్తనపై ప్రభావాన్ని కలుగజేస్తుంది.

చాలా పెద్దదైన సమూహాలలో అనేక రకాలైన సభ్యులుంటారు. కాబట్టి వారిలో తామంతా ఒకటి అనే భావం తక్కువగా కనిపిస్తుంది. అంతేగాక ఒక సమూహంలోని సభ్యులు ఇతర అనేక సమూహాలలో కూడా సభ్యులుగా వుండవచ్చు. అందువల్ల ఏ ఒక్క సమూహం వారి పూర్తి విధేయతను పొందలేదు.

ప్రతి సాంఘిక సమూహం తనపైన ప్రత్యేక ప్రమాణాలను కలిగివుంటుంది. తన సభ్యులలో ఒక నిర్దిష్టమైన ప్రవర్తన, పాత్రలను ఆశిస్తుంది. ఇవి లేకుండా సమూహం మనజాలదు. ఈ విధంగా ఒక సమూహం పరస్పర చర్యల వ్యవస్థ మాత్రమేగాక, దానిలోని సభ్యులు కూడా పరస్పర చర్యలను జరుపుకొనే విధంగా రూపొందుతుంది.

## 10.6 సాంఘిక సమూహాల సమగ్రత

సాంఘిక సమూహాలు అతిచిన్న వాటినుండి అతి పెద్దవిగా కూడా ఉంటాయని, అవి కొంత కాలంపాటు కొనసాగుతాయని, వాటి సభ్యులలో పరస్పర చర్యల కాలపరిమితి, వాటిలోని రకాలు, ఇతర లక్షణాలపై ఇవి ఆధారపడి వుంటాయని తెలుసుకొన్నాము. ఒక కుటుంబం లేక ఒక బాలుర వర్గం, లేక ఒక కళాశాల విద్యార్థులు-ఉపాధ్యాయులు, లేక మతవర్గం, వాటిలోని సభ్యులు అనేక రకాలైన ఉమ్మడి ప్రయోజనాలచే సంబంధాలు కలిగివుంటారు కాబట్టి, ఐక్యతను ప్రదర్శిస్తాయి.

BRAOU

సమూహాలలోని సభ్యులు పరస్పరం సామాజిక సంపర్కాన్ని కలిగివుంటారు. ఈ పరస్పర చర్యలోని ప్రముఖ లక్షణాలు వారిలో ఆత్మస్థైర్యం, విధేయత, ఉత్సాహం పెంపొందింపజేస్తాయి. సాంఘిక సమూహాలలో సమరూపత కల్పించే ప్రక్రియను ప్రమాణబద్ధమైన, కార్య సంబంధమైన రెండు విధాలుగా విభజింపవచ్చు. ప్రమాణబద్ధమైన దానిలో సభ్యుల ప్రవర్తన గురించి తెలుసుకొంటాము. సమూహంలోకి కొత్త సభ్యులను చేర్పించడం, వారికి సమూహ సంప్రదాయాలను, ఆశయాలను తెలియపర్చడం, సభ్యుల ప్రవర్తనను ప్రమాణబద్ధం చేయడానికి కొన్ని పద్ధతులను అనుసరించడం మొదలైన విధులను నిర్వహించడం ద్వారా ప్రమాణబద్ధమైన సమూహిక పరస్పర చర్య రూపొందుతుంది. అతి చిన్నవైన సాంఘిక సమూహాలలో ప్రమాణబద్ధమైన సమగ్రత సమర్థవంతంగా అభివృద్ధి చెందుతుంది. అయితే అతి చిన్నదైన సాంఘిక సమూహం కూడా దాని సభ్యులు పరస్పర చర్యలు జరుపుకోకపోతే అంతమైపోవచ్చు. ఒక ప్రాథమిక పాఠశాలలో తగినంతమంది విద్యార్థులు చేరకపోతే ఆ పాఠశాల మూతబడవచ్చు. అదేవిధంగా ఒక సైనిక విభాగంలో తగినంతమంది సైనికులు చేరకపోతే ఆ విభాగాన్ని మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు.

అయితే జీవితంలో కొన్ని సందర్భాలలో సాంఘిక సమూహాల రద్దు సహజం, తప్పనిసరికావచ్చు. పట్టభద్రులైన తర్వాత విద్యార్థులు ఒకరినుండి దూరమై, ఒకరితో ఒకరు సంపర్కం కోల్పోతారు. అటువంటప్పుడు ఆ సమూహం అంతమై దాని స్థానంలో వేరే సమూహం ఏర్పడుతుంది.

సమూహంలోని సభ్యులు ఆ సమూహం ప్రమాణాలను, విలువలను తమలో అంతర్గతం చేసుకోగలిగితే వారు సులభంగా ఆ సమూహంలో సమగ్రతను తేగలుగుతారు. వారు తమ సమూహం ఆశయాలలో, లక్ష్యాలలో సమ్మకం కలిగి, దానికి తమ విధేయతను ప్రకటిస్తారు. తమ సమూహం విలువలకు ఏదైనా విజయం సాధించడానికి ప్రోత్సాహం సభ్యులలో కలిగినప్పుడు, వారి విజయాలను సమూహం తగిన ప్రతిఫలాన్ని ఇచ్చినప్పుడు ప్రమాణబద్ధమైన సమగ్రత సమర్థవంతంగా పెంపొందుతుంది. ఈ విధంగా సమూహం తన సభ్యుల వ్యక్తిత్వం అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుంది.

సమూహంలోని విలువలు, ప్రమాణాలను సభ్యులు అంగీకరించి సమూహం కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటే ఆ సమూహంలో ప్రమాణబద్ధ సమగ్రత ఏర్పడుతుంది.

## 10.7 సమూహాల విధులు

ప్రజలు అనేక కారణాలవల్ల సాంఘిక సమూహాలను ఏర్పరుస్తారు. సమూహాలు ఏర్పడడానికి వ్యక్తులు తమ మనుగడకోసం ఒకరిపై ఒకరు ఆధారపడి వుండటం అతి ముఖ్యకారణం. ఈ విధంగా ఆధారపడడాన్ని కార్యకారక పరస్పర ఆధారం అంటారు. మానవులు ఒక జాతిగా కొనసాగాలంటే వారు కొన్ని విషయాలను సాధించాలి. వీటిని ఏ వ్యక్తి స్వతంత్రంగా సాధించలేరు. దీనికోసం అతడు తనతోటి మానవులతో సహకరించాలి. ఈ సహకారం సులభం కావడానికి శ్రమ విభజన ఏర్పరచుకోవాలి. ఉదాహరణకు ఒక కర్మాగారం రెండు విధులను నిర్వర్తిస్తుంది. వస్తువులను ఉత్పత్తి చేయడం, వాటి పంపకం, ఈ పనులు కార్మికుల వేతనాలు, యజమానుల లాభాలు ప్రాతిపదికగా ఆ కర్మాగారంలో జరుగుతాయి. ఆ కర్మాగారం ఉత్పత్తిచేసే వస్తువులకు సమాజంలో విలువ వుంటుంది. ఈ సమూహం కొనసాగాలంటే కార్మికులకు వేతనాలు లభించడం, యజమానులకు ఉత్పత్తి అయిన వస్తువులపై లాభాలు రావడం జరగాలి. వ్యక్తుల సామాజిక ప్రవర్తన వ్యక్తిత్వం, వారు సభ్యులుగా వున్న సమూహం రూపొందిస్తుంది. సమూహాలు ఏదో ఒక పనినిగానీ, అనేక రకాలైన పనులనుగానీ నిర్వర్తించవచ్చు. సమూహ ఆశయాలు లేదా లక్ష్యాలు దాని సభ్యులకు మాత్రమే పరిమితం గావచ్చు, లేదా ప్రజలందరికి ఉపయోగకరంగా వుండవచ్చు. ఒక సమూహ కాలపరిమితి కొన్ని గంటలుగానీ, కొన్ని రోజులుగానీ అనేక సంవత్సరాలు గానీ, అనేక తరాలకుగానీ వ్యాపింపవచ్చు.

ప్రజలు ఏదో ఒక లక్ష్యాన్ని వ్యక్తిగతంగా సాధించలేనప్పుడు సమూహాలను ఏర్పాటుచేసుకుంటారు. ఒక స్థలంలోని ప్రజలు ఒక ప్రత్యేక సమస్యను ఎదుర్కొన్నప్పుడు దాని పరిష్కారంకోసం ఒక ప్రత్యేక సమూహాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. ఆ సమస్య పరిష్కారంతో ఆ సమూహం అంతమౌతుంది. అదే

B R A O U

విధంగా కుటుంబం వివిధ రకాలైన కార్యాలను నిర్వర్తిస్తూ అనేక తరాలకు విస్తరించి ఉండవచ్చు. కుటుంబం తండ్రి, తల్లి, సోదరులు, తాత ముత్తాతలు మొదలైనవారు నిర్వర్తించే ప్రత్యేక పాత్రలతో కూడిన నియత సమూహంగా వుంటుంది. వ్యక్తిగత సభ్యుల జీవిత కాలంకంటే ఎక్కువకాలం కుటుంబం ఒక సమూహంగా కొనసాగుతుంది.

కొన్ని ప్రత్యేక సమూహాలు ఒక సమాజం నుండి మరొక సమాజానికి, ఒక కాలం నుండి మరొక కాలానికి మారే అవకాశం వుందని తర్వాత పాఠంలో తెలుసుకొంటాము. ఉదాహరణకు ఆధునిక అమెరికాలో కుటుంబాలు మౌలికంగా సమూహరూపం కలిగి వుంటాయి. ఇండియాలో కుటుంబాలు బంధుత్వం ఆధారంగా సంస్థల రూపంలో కనిపిస్తాయి.

సమూహాలు వివిధ రకాలైన విధులను నిర్వర్తిస్తాయి. వాటి లక్ష్యం దానధర్మాల కోసం నిధులు వసూలు చేయడమో లేదా సైన్యానికి ఫిరంగులను సరఫరాచేయడమో లేదా తమ సభ్యులకు వినోదాన్ని కలిగించడమో కావచ్చును. సమూహాలు ఉమ్మడి లక్ష్యాలను కలిగి వుంటాయి. అంటే వాటిలోని సభ్యులు సమూహం పని నిర్వర్తిస్తున్నంత కాలం ఒకరితో ఒకరు ఒకేరకమైన ప్రవృత్తిని కలిగి వుంటారు. సమూహ లక్ష్యం మత సంబంధమైనదైతే, దానిలోని సభ్యులు మతానికి చెందిన అభిప్రాయాలను ఉమ్మడిగా కలిగి వుంటారు. లక్ష్యం సభ్యులకు వినోదాన్ని కల్పించడమైతే, సమూహంలోని సభ్యులు దాదాపు ఒకే వయస్సు లేదా తరగతి లేదా కులానికి లేదా ఉమ్మడి వినోద ప్రక్రియలకు చెందినవారై ఉంటారు. సమూహంలోని సభ్యులు ఒకరితో ఒకరు పరస్పర చర్యలు జరుపుకోవడమేగాక దాని ప్రమాణాలు, విలువలచే ప్రభావితులై ఒకరినొకరు పోలి వుంటారు. మన లక్ష్యం పనిచేయడమో లేదా విద్యార్జన చేయడమో లేదా దైవప్రార్థన చేయడమో లేదా వినోదాన్ని పొందడమో- వీటిలో ఏ ఒక్కటి అయినప్పటికీ జీవితమంతా మనం ఇతరులతో కలిసి పనిచేస్తాము.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

3. సమూహాలు నిర్వర్తించే విధులేవి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

BRAOU

## 10.8 సారాంశం

సమాజ శాస్త్రజ్ఞులచే సమాజ వ్యవస్థ అని పిలువబడే దానిలో రెండు ప్రాథమిక అంశాలు ఉంటాయని ఈ పాఠంలో తెలుసుకొన్నాము. 1. అనేక పద్ధతుల ద్వారా పరస్పర చర్యలను జరుపుకొనే వ్యక్తులు సాంఘిక సమూహాలను ఏర్పరచుకొంటారు. 2. సమూహాలలో వ్యక్తులు వ్యక్తులమధ్య, వివిధ సమూహాల మధ్య, సాంఘిక సమూహాలు, మరియు సమాజం మధ్య అనేక రకాలైన పరస్పర చర్యలు, సంబంధాలు ఉంటాయి. ఈ రకమైన వివిధ సమూహాలను, ప్రక్రియలను అర్థం చేసుకోడానికి మానవ సమూహాల నమూనా వర్గీకరణను తర్వాతి పాఠంలో చర్చిస్తాము.

## 10.9 పదకోశం

ప్లూరల్ (Plural) : సాంఘిక సమూహ లక్షణాలులేని ఒకరికంటే ఎక్కువ వ్యక్తులను ప్లూరల్ అంటారు.

అగ్రిగేట్ (Aggregate) : అనేకమంది ప్రజలు భౌతికంగా సామీప్యత కలిగివున్నప్పుడు అగ్రిగేట్ అంటారు.

కేటగరీస్ (Categories) : కొన్ని ప్రత్యేకమైన లక్షణాలు కలిగిన అగ్రిగేట్స్‌ను కేటగరీస్ అంటారు.

## 10.10 చదవదగిన గ్రంథాలు


1. Metta Spencer : Foundations of Modern Sociology.

2. David Popenoe : Sociology.

3. Jon. M. Shepard(ed) : Sociology.

4. Ian Robertson : Sociology.


## 10.11 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సాంఘిక సమూహాన్ని నిర్వచించి, దాని ముఖ్య లక్షణాలను వివరించండి.
2. సాంఘిక సమూహ విధులను ఉదాహరణలతో వివరించండి.
3. సమూహం, వ్యక్తి మధ్య ఉన్న సంబంధాన్ని వివరించండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సాంఘిక సమూహాలు, పరస్పర చర్యలు అవి భాజ్యమనే భావనలను సంక్షిప్తంగా వివరించండి.
2. అగ్రిగేట్స్, కాటగరీస్‌ను ఎట్లా గుర్తించగలరు.

BRAOU

# భాగం-11 : సమూహం - ప్రధాన నమూనాల వర్గీకరణ

## విషయక్రమం


11.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

11.1 పరిచయం

11.2 ప్రాథమిక సమూహాలు

  11.2.1 ప్రాథమిక సమూహాల లక్షణాలు

  11.2.2 ప్రాథమిక సమూహాల విధులు

11.3 గౌణ సమూహాలు

  11.3.1 గౌణ సమూహాల లక్షణాలు

11.4 జెమిని షాఫ్ట్ (Gemeinschaft), జెసెల్ షాఫ్ట్ (Geselschaft)

11.5 నియుత (Formal) అనియుత (Informal) సమూహాలు

11.6 అంతర్ సమూహాలు (Ingroups) బాహ్య సమూహాలు (Outgroups)

11.7 ఆదర్శ సమూహాలు (Reference groups)

11.8 సమాంతర, (Horizontal) లంబ సమూహాలు ( Vertical groups)

11.9 సారాంశం

11.10 పదకోశం

11.11 చదవదగిన గ్రంథాలు

11.12 నమూనా ప్రశ్నలు


## 11.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సమూహాల ప్రధాన నమూనాల వర్గీకరణ గురించి చర్చించడమే ఈ భాగం లక్ష్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- ప్రాథమిక సమూహాలను గుర్తించి వాటి లక్షణాలను, ప్రకార్యాలను గుర్తించగలరు.
- గౌణ సమూహాలను గుర్తించి వాటి లక్షణాలను, ప్రకార్యాలను గుర్తించగలరు
- జెమినిషాఫ్ట్, జెసెల్ షాఫ్ట్ సమూహాలను వివరించగలరు.
- నియుత-అనియుత సమూహాలు, అంతర్ సమూహాలు- బాహ్య సమూహాలు, సమాంతర-లంబ సమూహాలను గుర్తించగలరు.
- ఆదర్శ సమూహాలను వివరించగలరు.

B R A O U

## 11.1 పరిచయం

ఇంతకుముందు పాఠంలో సామాజిక విశ్లేషణలో మానవ సమూహాల పరిశీలన ప్రాథమికమైనదని తెలుసుకొన్నాము. సమాజ శాస్త్రజ్ఞులు సమూహాలను వర్గీకరణ చేసినా, అన్ని సమూహాలకు కొన్ని లక్షణాలు ప్రవర్తన సామాన్యంగా వుంటుందని గుర్తించారు. గుంపులు, కుటుంబాలు, సంస్థలు సంఘాలు [illegible] ఒకదానితో ఒకటి సామాజిక సంబంధం కలిగి వుంటాయి. ఒక సమాజ వ్యవస్థలో స్వభావం, ఆశయాలనుబట్టి అవి ప్రత్యేకస్థానాన్ని కలిగివుంటాయి.

సమూనాల వర్గీకరణ హేతుబద్ధ ప్రక్రియపై ఆధారపడి వుంటుంది. మనం కొన్ని లక్ష్యాలను గుర్తించి, అంగీకరించినప్పుడు ఆ లక్ష్యాల దృష్ట్యా మన చర్యలు అర్థవంతంగా వుండాలి. ఉదాహరణకు ఒక నేరస్థుడు లేదా దొంగ హేతురహితమైన ప్రవర్తన కలిగివున్నాడని అంటాము. కార్ల్‌మాన్‌హీం ప్రకారం ఒకవ్యక్తి ఇతరుల చర్యల దృష్ట్యా ఏవిధంగా ప్రవర్తిస్తాడో అది అతనిలోని హేతుబద్ధతను సూచిస్తుంది. మానవుల ప్రవర్తన మూడు రకాలుగా వుంటుంది. మానవుడు తన చర్యలపై అదుపు కోల్పోయినప్పుడు అతడు హేతురహితంగా ప్రవర్తిస్తున్నాడంటాము. దీని ఫలితంగా అతని ప్రవర్తన అస్తవ్యస్తంగా, అక్రమంగా తయారవుతుంది. కాని ఈ రకమైన ప్రవర్తన చాలా అరుదుగా కనిపిస్తుంది. మానవుడు తన ప్రవర్తనను తీర్చిదిద్దుకోవడంలో తనే పూర్తి బాధ్యత వహిస్తాడు.

సామాజిక సమూహాలను అనేకరకాలుగా వర్గీకరించారు. ఈ వర్గీకరణలన్నింటిలో ప్రముఖమైనవి అతిచిన్న, సన్నిహిత సమూహాలకు, అతిపెద్ద, వ్యక్తిగతంగాని సమూహాలకు మధ్యభేదాలు; అతిచిన్న, సన్నిహిత సమూహాలలో సమాజ శాస్త్రజ్ఞులు ప్రాథమిక సంబంధాలుగా వర్ణించేవి కనిపిస్తాయి. అతిపెద్ద, వ్యక్తిగతంగాని (Impersonal) సమూహాలు ప్రముఖంగా గౌణ సంబంధాలను ప్రదర్శిస్తాయి.

## 11.2 ప్రాథమిక సమూహాలు

మొట్టమొదటిసారిగా ఛార్లెస్ కూలే (Charles Cooley) ప్రాథమిక సంబంధాలను గుర్తించాడు. ఈ పరస్పర చర్యలో వ్యక్తులమధ్య సన్నిహితమైన ముఖాముఖి సంపర్కం, సహకారం, కనిపిస్తాయి. ఇవి అన్ని మానవ సమాజాలకు మౌలికమైనవి కాబట్టి అతడు వాటిని ప్రాథమిక సంబంధాలు అన్నాడు. సభ్యులలో ఏదో ఒక సందర్భంలో ప్రాథమిక సంపర్కంలేని సమాజముండలేదు. ఉదాహరణకు కుటుంబంలో సన్నిహితమైన, సహకారంతో కూడిన సంబంధాలు కుటుంబ సభ్యులమధ్య కనిపిస్తాయి. కుటుంబంలో పసిపాప జన్మించినప్పుడు ఆపసిబిడ్డ సామాజిక అభివృద్ధికి ఇతర కుటుంబ సభ్యులు ప్రధానమైన, మౌలికమైన పాత్రను వహిస్తారు. కాబట్టి వీటిని ప్రాథమిక సంబంధాలు అంటారు. సన్నిహిత సంబంధాలవల్ల కుటుంబంలోని వ్యక్తుల వ్యక్తిత్వాలు సమ్మిళితమై సమాజంలోని నమ్మకాలు విలువలు, ఆశయాలతో ఆ వ్యక్తులు తాదాత్మ్యం పొందుతారు. వ్యక్తులు తోటివారిపట్ల జాలిని, పరస్పర గుర్తింపును ప్రదర్శిస్తారు. అందువల్ల ప్రాథమిక సమూహంలో 'మనము' అనే మాట సభ్యులమధ్య సంబంధాన్ని స్పష్టపరుస్తుంది.

### 11.2.1 ప్రాథమిక సమూహాల లక్షణాలు

ప్రాథమిక సమూహాలలో వ్యక్తులు ప్రేమ, ఆగ్రహం, ద్వేషం, సంతోషం, వంటి భావాలను ప్రదర్శిస్తారు. వ్యక్తులు తమ వ్యక్తిగత విషయాలను, భయం, ద్వేషం, ప్రేమ, శత్రుత్వం వంటి విషయాలను లెక్కలోకి తీసుకోకుండా, స్వేచ్ఛగా చర్చిస్తారు. వారు నిర్దిష్టమైన నిబంధనలు, ప్రవర్తనా నియమావళికి బద్ధులు కారు. ఇతరులతో పరస్పర చర్యలో ఇతరులు తమ భావాలను వారు స్వేచ్ఛగా ప్రకటించగలుతారు. ప్రాథమిక సమూహాలలో పూర్తి వ్యక్తిత్వంగల వారుగా అంగీకరిస్తారు. ప్రాథమిక సమూహాలు చిన్నవిగానూ, సన్నిహితమైన ముఖాముఖి సంబంధాలు కలిగినవిగానూ వుంటాయి. వారు సమూహంలోని సభ్యులమధ్య సంబంధాలు అతి సన్నిహితంగా, స్నేహపూర్వకంగా వుంటాయి. ప్రాథమిక సమూహాలలో ఉమ్మడి తమ ఉమ్మడి లక్ష్యాల సాధనకోసం పరస్పరం సహకరించుకొంటారు. ప్రమాణాలు, ఒకరిపట్ల ఒకరికి జాలి, కలిసి పనిచేసే ధోరణి కనిపిస్తాయి.

ప్రాథమిక సంబంధాలు ఎట్టి షరతులు లేకుండా, ఎట్టి ప్రతిఫలం ఆశించకుండా ఏర్పడతాయి. ఉదాహరణకు జబ్బుపడిన తన బిడ్డకు సపర్యలు చేస్తున్న తల్లి తన సేవలకు ప్రతిఫలాన్ని కోరదు. తన బిడ్డ తిరిగి ఆరోగ్యవంతుడు కావాలని మాత్రమే కోరుకొంటుంది. ఈ విధంగా ప్రాథమిక సంబంధాలలో ప్రేమ, సహోదరత్వం కనిపిస్తాయి. ఈ రకమైన సంబంధాలు దీర్ఘకాలం [illegible] వుంటాయి.

BRAOU

ప్రాథమిక సమూహాలలో సన్నిహితమైన, దీర్ఘకాలం నిలిచివుండే సంబంధ బాంధవ్యాలు సమూహాల సభ్యులమధ్య చూడగలుగుతాము. ఒకే రకమైన దృక్పథాలు కలిగిన కొందరు స్నేహితులు కొంతకాలానికి ఒక ప్రాథమిక సమూహంగా రూపొంది వారివారి ప్రాథమిక అవసరాలను నెరవేర్చుకోగలుగుతారు. స్నేహితుల సమూహంలో సభ్యత్వం స్వచ్ఛందంగా వుండడమేగాకుండా దానిలోని సభ్యులకు భద్రత, అర్థవంతమైన అభిప్రాయ ప్రకటనకు వీలు కలుగుతాయి. ఈ రకమైన సమూహంలో ఒకే హోదాకు చెందినవారు సభ్యులుగా వుండి ఇతరులపై అధికారం చలాయించడానికి ప్రయత్నించరు.

ప్రాథమిక సమూహానికి మంచి ఉదాహరణ కుటుంబం. దీనిలో తల్లిదండ్రులు ప్రధాన బాధ్యత వహిస్తారు. కుటుంబ సభ్యులు ఒకే వయస్సుకు, అధికార హోదాకు చెంది వుండరు. పిల్లల విషయంలో ఇది స్వచ్ఛందమైన సమూహం కాదు. కుటుంబంవల్ల దాని సభ్యులలో అతి సన్నిహిత సంబంధాలు కలుగుతాయి. కుటుంబ సభ్యులలో అతి గాఢమైన ప్రేమ, ద్వేషం సామరస్యం లేక శత్రుత్వం ఏర్పడే అవకాశం వుంది.

## 11.2.2 ప్రాథమిక సమూహాల విధులు

వ్యక్తికి శిక్షణనిచ్చి, అతను సంఘజీవిగామారేట్టు చేయడం ప్రాథమిక సమూహం ముఖ్య విధులలో ఒకటి. కుటుంబం, సమాన వయస్కుల సమూహం, తమ సభ్యులలో వ్యక్తిగత ప్రవర్తనను అభివృద్ధి పర్చడంలో, అదుపు చేయడంలో ప్రముఖపాత్ర వహిస్తాయి. ఛార్లెస్ కూలే అభిప్రాయంలో వ్యక్తులలో సామాజిక స్వభావాన్ని, లక్ష్యాలను కలిగించడంలో ప్రాథమిక సమూహాలు ప్రముఖపాత్ర వహిస్తాయి. ఒకరిపట్ల ఒకరు సానుభూతిని, పరస్పర గుర్తింపును తెలియజేసే విధంగా ప్రాథమిక సమూహంలో సభ్యులు తమను 'మేము' అని చెప్పుకొంటారు. వ్యక్తి తన భావాలను స్వేచ్ఛగా ప్రకటించడానికి, ఇతరులు వాటిని సానుభూతితో వినడానికి ప్రాథమిక సమూహం ఒక వేదికగా తోడ్పడుతుంది. ప్రాథమిక సమూహాలు సమాజంలో వ్యక్తులకు భద్రతను, రక్షణను కలిగిస్తాయి. మరొక విధంగా చెప్పాలంటే వ్యక్తికి ప్రాథమిక సమూహాలు తమ వత్తాసును, సహాయాన్ని అందజేస్తాయి. ఈ కారణాలవల్ల సమాజ శాస్త్రజ్ఞులు ప్రాథమిక సమూహాలను అతి ప్రముఖమైనవిగా గుర్తించారు. సమాజంలో సామరస్యం ఏర్పడడానికి, సమాజం క్రమపద్ధతిలో అభివృద్ధి చెందడానికి, సమాజం బలపడడానికి ప్రాథమిక సమూహాలు ప్రాతిపదికలుగా పనిచేస్తాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

B R A O U

1. ప్రాథమిక సమూహాల ఉదాహరణలివ్వండి.

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

2. ప్రాథమిక సమూహాల లక్షణాలేవి?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

## 11.3 గౌణ సమూహాలు

గౌణ సమూహం అతి పెద్దదిగా వుండి కొన్ని నిర్దిష్ట విధులను నిర్వర్తించడానికి ఏర్పడుతుంది. ఈ సమూహంలోని సభ్యులు ఒక ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తారు. సమూహం సభ్యుల మధ్య ఆశిస్తున్న సంబంధాలను నిర్దేశిస్తుంది. గౌణ సమూహాలకు కార్మిక సంఘాలను, ఒక సైన్యాన్ని ఉదాహరణలుగా చెప్పవచ్చును.

### 11.3.1 గౌణ సమూహాల లక్షణాలు

ఒక గౌణ సమూహంలో నియతమైన వ్యక్తిగతంకాని, ఉద్రేకాలకు లోనుకాని ప్రత్యేకత కల్గిన గౌణ సంబంధాలు సభ్యుల మధ్య కనిపిస్తాయి. గౌణ సమూహం అతి పెద్దదిగా వుండడంవల్ల దానిలోని సభ్యులు ఒకరినొకరు వ్యక్తిగతంగా తెలిసి వుండడం సాధ్యంకాదు. ఒక గౌణసంఘం దీర్ఘకాలంపాటు కొనసాగవచ్చు. కాని దానిలోని సభ్యుల మధ్య వ్యక్తిగత సంబంధాలు కొద్దికాలమే కొనసాగవచ్చు. సభ్యులలో ఒకరు మరొకరిని వ్యక్తిగా కాకుండా ఒక పాత్రను నిర్వహిస్తున్న వానిగా భావిస్తారు. గౌణ సమూహంలో సభ్యులు ఒకరితో ఒకరు కొన్ని నిర్దిష్ట, పరిమిత లక్ష్యాలకోసం పరస్పరచర్య కలిగివుంటారు. సభ్యులు నిర్వహించే పాత్రలకేగానీ, వారి వ్యక్తిగత లక్షణాలకు ప్రాధాన్యత ఇవ్వరు. గౌణ సమూహంలో సభ్యుల మధ్య సంబంధాలు ఎక్కువ సన్నిహితంగా వుండవు. అంతేగాక సభ్యుల వేర్వేరు పాత్రలు, ప్రయోజనాలు వారిమధ్య సంబంధాలలో ఎటువంటి పాత్రను వహించవు. ఉదాహరణకు ఒక బస్సు డ్రైవరు, అతని బస్సులో ప్రయాణం చేస్తున్న వ్యక్తిమధ్య గౌణ సంబంధం ఏర్పడుతుంది. వారివారి వ్యక్తిగత పాత్రలుగానీ, ప్రయోజనాలుగానీ ఈ సంబంధంలో కనిపించవు. సాధారణంగా గౌణ సంబంధాలు ఏదో ఒక ఆశయాన్ని సాధించడానికి లేదా తమ పనులను చేసుకొనడానికి ప్రజలమధ్య ఏర్పడతాయి. ఒక పోలీసు అధికారి, ఒక పౌరుడి మధ్య గౌణ సంబంధాలు మాత్రమే వుంటాయి. వారిరువురు ఏదో ఒక లక్ష్యసాధనకు మాత్రమే పరస్పర చర్య జరుపుకొంటారు.

గౌణ సమూహాలలో సభ్యులు ప్రత్యక్షంగా, కొద్దికాలం మాత్రమే దగ్గరౌతారు. గనుక వారి మధ్య అభిప్రాయ ప్రకటన పరిమితంగానూ, నిర్దష్టంగానూ ఉంటుంది. వ్యక్తుల పూర్తి వ్యక్తిత్వాన్ని ప్రతిఫలించే వ్యక్తిగత భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవడం జరగదు. గౌణ సంబంధం ఒప్పందంతో కూడిన సంబంధం అని చెప్పవచ్చును. ఈ సంబంధం కల్గిన వ్యక్తులు నిర్దిష్ట లక్ష్యాల సాధనకోసం మాత్రమే ఆ సంబంధాలను కలిగి వుంటారు. గౌణ సమూహంలోని సభ్యులు సమూహ అవసరాలకు విధులకు విధేయులై వుంటారు. ఇతర సభ్యులతో అతి తక్కువ సాన్నిహిత్యం కలిగిన వ్యక్తి తన వ్యక్తిగత ప్రయోజనాలను విస్మరించి సమూహంలో తనకివ్వబడిన పాత్రను నిర్వహిస్తాడు. గౌణ సమూహాలలో సభ్యుల వ్యక్తిగత లక్షణాలకంటే వారు నిర్వహించే పాత్రకే ప్రాధాన్యత వుంటుంది. ఈ విధంగా హేతుబద్ధమైన స్థాయిలో సంబంధాలు కొనసాగుతాయి. లక్ష్యాల సాధనే సభ్యులకు ప్రాముఖ్యతనిస్తుంది.

క్లబ్బులు, కార్మిక సంఘాలవంటి గౌణ సమూహాలు తరచుగా నియమితమై, రాతపూర్వకమైన ప్రవర్తనా నియమావళి ఆధారంగా ఏర్పడతాయి. ఈ సమూహాలు తమ ప్రత్యేక అవసరాలను ఎంత సమర్థవంతంగా తీర్చుకోగల్గుతాయో దానినిబట్టి వాటి విలువలను గుర్తిస్తారు. ప్రాథమిక సమూహంవలెగాక గౌణ సమూహాలు లక్ష్యసాధనకోసం ఏర్పడతాయి.

ఏ సమూహం కూడా తన సభ్యుల మధ్య గౌణ సంబంధాల మీదనే పూర్తిగా ఆధారపడజాలదు. కార్మిక సంఘం లేక సైన్యం, లేక భక్తుల సమూహం లేక విశ్వవిద్యాలయం-ఇవన్నీ తమ సభ్యులతో సమూహంపట్ల కొంత విధేయతను, అంకితాన్ని ఆశిస్తాయి. తన సభ్యులు కొన్ని నిర్దిష్టమైన నియమాల ప్రకారం నడుచుకోవాలని సమూహం ఆశిస్తుంది. సభ్యులలో పరస్పరం గుర్తింపు ప్రమాణబద్ధమైన సమగ్రతకు సహాయపడుతుంది. ఈ విధమైన సమగ్రత లేని పక్షం సమూహంలోని వ్యక్తుల మధ్య సంబంధాలు అరాచకంగా తయారవుతాయి.

BRAOU

సమూహ సభ్యులలో విధేయత, తాము సభ్యులమనే గుర్తింపు వాటంతట అవే ఏర్పడవు. సమూహంలోని సభ్యులమధ్య ఒకరితో ఒకరు అభిప్రాయ ప్రకటన ద్వారా, ముఖ్యంగా సన్నిహిత వ్యక్తిగత సంబంధాల ద్వారా ఇవి పెంపొందుతాయి. ఈ కారణాల వల్ల గౌణ సమూహాలు నిలబడాలంటే ప్రాథమిక సమూహాలు వుండడం అత్యవసరం. ప్రాథమిక సమూహంలో వ్యక్తి పొందినటువంటి వ్యక్తిగత సంబంధాలు గౌణ సమూహంలో పునరుద్ధరించబడి బలపడతాయి. అందువల్ల గౌణ సమూహం ఎంత పెద్దదైనా, వ్యక్తిగతం కానిది. అయినా ప్రాథమిక సమూహాలతో సంబంధం కలిగివుండాలి. దాని సభ్యులలో ప్రాథమిక సంబంధాలు, గౌణ సంబంధాలు రెండింటిని కూడా సమ్మిశ్రమం చేయాలి. అందువల్లనే ప్రతి ప్రాథమిక సమూహంలో గౌణ సమూహం లక్షణాలను, ప్రతి గౌణ సమూహంలో ప్రాథమిక సమూహం లక్షణాలను చూస్తాము.

కొన్ని సమయాలలో సాంఘిక సమూహాలలో ప్రాథమిక, గౌణ సంబంధాలు మారుతుండడమే గాక, ఒక సమూహంలోని సభ్యులు ఆ సమూహంలో వేరువేరు స్థాయిలలో వ్యక్తిగత సంబంధాలను కలిగివుంటారు. ఉదాహరణకు ఒక వాణిజ్య సంస్థలో కొందరు సభ్యులు వ్యక్తిగతమైన భావాలను ప్రదర్శించరు. మరికొందరు సభ్యులు సమూహ ప్రయోజనాల దృష్ట్యా తమ కుటుంబ సంబంధాలను కూడా త్యాగం చేయడానికి సిద్ధమౌతారు. ఈ రెండు రకాల సమూహాలు ప్రవర్తనలో ప్రముఖమైన తేడాలను వర్ణిస్తాయి. కాబట్టి సమాజానికి అవసరమే తన సభ్యులలో అనాసక్తతను పోగొట్టడానికి ప్రతి గౌణ సమూహం కృషి చేస్తుంది. అదే సమయంలో నియత సంస్థ కలిగివుండవలసిన సామర్థ్యాన్ని కాపాడుకొంటుంది. ఈ సంస్థలు అప్పుడప్పుడు తమ లక్ష్యసాధనలో విఫలమైనప్పటికీ అవి ఆధునిక సమాజంలోని సామాజిక వ్యవస్థకు అవసరం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

**3.** గౌణ సమూహాల ఉదాహరణలివ్వండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

**4.** గౌణ సమూహాల లక్షణాలేమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 11.4 జెమినీ షాఫ్ట్ (Gemenischaft) జెసెల్ షాఫ్ట్ (Geselschaft)

ఈ సమూహాలు కొంతవరకు ప్రాథమిక గౌణ సమూహాలను పోలివుంటాయి. వీటిని జర్మనీకి చెందిన సమాజ శాస్త్రవేత్త ఫెర్డినండ్ టానిస్ (Ferdinand Tonnies) రూపొందించాడు. ఈ రెండూ పదాలు సమాజవర్గం, సమాజాలకు ప్రత్యామ్నాయాలుగా వాడారు. జెమినీషాఫ్ట్‌లో సభ్యుల మధ్య సంబంధాలు ఎక్కువగా వ్యక్తిగతంగానూ, సంప్రదాయబద్ధంగానూ వుంటాయి. ఉదాహరణకు కుటుంబంలోగానీ, బంధువర్గంలోగానీ, ఒక ప్రాంతంలోని ప్రజలలోగానీ ప్రాథమిక సంబంధాలు బలంగా కనిపిస్తాయి. సాధారణంగా ఈ సమూహంలోని ప్రజలు ఒకరిపట్ల ఒకరు సంప్రదాయబద్ధమైన ప్రవర్తనను ప్రదర్శిస్తారు. ఈ ప్రవర్తనను ఆ సమూహం ఆమోదిస్తుంది. ఇటువంటి సమూహంలో

B R A O U

తమ సామాజిక స్థితిని మెరుగుపరచుకొనడానికి అవకాశం లేకపోయినా, సమూహంలోని సభ్యులు ఐక్యతాభావాన్ని కలిగివుంటారు.

జెసెల్ షాఫ్ట్‌లో సభ్యుల మధ్య సంబంధాలు సంప్రదాయబద్ధమైన, వ్యక్తిగతమైన రూపంలో కాకుండా వారి ప్రయోజనాల సయోధ్య ఆధారంగా ఏర్పడతాయి. ఈ సమూహంలోని సభ్యులు ఒకచోట స్థిరనివాసం కలిగివుండకుండా కొత్తవారి మధ్య జీవించడానికి అలవాటుపడతారు. కాబట్టి వారిమధ్య బంధుత్వ సంబంధాలు కనిపించవు. సభ్యుల మధ్య నియత, వ్యక్తిగతంగాని సంబంధాలు కనిపిస్తాయి. ఇటువంటి సమూహాలు మహానగరాలలో కనిపిస్తాయి.

## 11.5 నియత, అనియత సమూహాలు

కొన్ని సామాజిక సమూహాలు నియతమైన పద్ధతిలో ఏర్పడతాయి. ప్రవర్తనకు చెందిన కొన్ని ప్రమాదాల, విలువలచేతగానీ, కొన్ని సందర్భాలలో చట్టంచేతగానీ క్రమబద్ధంచేయబడి ఈ సమూహాలు ఒక నిర్దిష్ట లక్ష్యసాధనకు కృషిచేస్తాయి. వీటికి ఉదాహరణలుగా రాజకీయపక్షాలను వ్యాపార సంస్థలను, ప్రభుత్వ ఏజెన్సీలను, ఆసుపత్రులను, కారాగారాలను, సైన్యాలను, విశ్వవిద్యాలయాలను పేర్కొనవచ్చును.

నియతమైన సంస్థలలో పాల్గొనే సభ్యులు కొన్ని నియమ నిబంధనలకు క్రోడీకరింపబడిన హక్కులు, విధులకు బద్ధులై వుండాలి. ఈ సమూహాలలో ప్రత్యేక శిక్షణ కలిగిన వారికి సభ్యులుగా తీసుకొంటారు. నైపుణ్యంగల వ్యక్తులే ఉన్నత స్థానాలను పొందుతారు. కాబట్టి ఈ సమూహాలలో కొందరు వ్యక్తుల కార్యకలాపాలను వారిపై అధికారంగల మరికొందరు ఏదో ఒక లక్ష్య సాధనకోసం అదుపుచేస్తారు. సభ్యులమధ్య సంబంధాలు క్రమబద్ధమైన ప్రమాణాలకు అనుగుణంగా వుంటాయి. సమూహంలోని సభ్యులు సాంస్కృతిక విషయంగా వేర్వేరు రకాలకు చెందివున్నా, సమూహ లక్ష్యాలను చాలా ప్రముఖమైనవిగా భావిస్తారు.

అనేక రకాలైన అనియత సమూహాలు కూడా సమాజంలో కనిపిస్తాయి. ఇవి ఇష్టపూర్వకంగా ఏర్పడినవికావు. వీటికి ప్రత్యేకమైన లక్ష్యాలు వుండవు. అంతేగాక ఈ సమూహాలు కొన్ని ప్రమాణాలకు, నియమనిబంధనలకు అనుగుణంగా కాక అలిఖితమైన నియమాలకు లోబడి పనిచేస్తాయి. కుటుంబాల, స్నేహితుల సమూహాలు అనియమిత సమూహాలకు ఉదాహరణలు.

## 11.6 అంతర్ (formal) సమూహాలు, బాహ్య ( informal) సమూహాలు

ప్రతి సమూహం తన సభ్యులను సభ్యులుకానివారినుండి వేరుగా గుర్తించడానికి వీలు కలిగిస్తూ కొన్ని హద్దులను కలిగివుంటుంది. కొన్ని సమయాలలో ఈ హద్దులు స్పష్టంగా నిర్వచించబడతాయి. ఇటువంటి సందర్భాలలో ఆ సమూహం హద్దులను సభ్యత్వపు కార్డులు, బ్యాడ్జీలు మొదలైన ప్రతీకలలో కాపాడుతారు. ఉదాహరణకు పోలీసుశాఖ, కార్మిక సంఘాలు.

ఈ సమూహాలలోని సభ్యులు తమలో 'మేము' అనే భావాన్ని పెంపొందించుకొని తమ సమూహాన్ని ఇతర సమూహాల కంటే ప్రత్యేకమైనదిగా, ఉన్నతమైనదిగా భావిస్తారు. ఇటువంటి సమూహాన్ని అంతర్ సమూహం అంటారు. దీనిలోని సభ్యులు ఇతర సమూహాలను బాహ్య సమూహాలుగా, విలువలేనివిగా భావించడమేగాక కొన్ని సమయాలలో వాటిపట్ల శత్రుత్వాన్ని కూడా ప్రదర్శించవచ్చును. అంతర్ సమూహంలోని సభ్యులు ఒకే రకమైన భావాలను, అభిప్రాయాలను కలిగి, ఉమ్మడి కార్యకలాపాలలో పాలుపంచుకొంటారు. ఉదాహరణకు ఒక సామాజిక వర్గం, లేదా కులం లేదా మతానికి చెందిన ప్రజలు, ఒకేరకమైన రాజకీయ అభిప్రాయాలు కలిగినవారు. ఒకే రకమైన క్రీడలు లేదా సంగీతంలో అభిరుచి కలిగినవారు అంతర్ సమూహాలకు చెందినవారవుతారు. బాహ్యసమూహాలలోని సభ్యులుకూడా వీటిలో కొన్ని లక్షణాలను కలిగివుండవచ్చు. కాని వారు అంతర్ సమూహంలో సభ్యులుకావడానికి పూర్తి అర్హతలు కలిగివుండరు.

BRAOU

అభివృద్ధి చెందిన సమాజంలో వ్యక్తులు అనేక సమూహాలకు చెందివుంటారు. అందువల్ల వారి అంతర్ సమూహం, బాహ్య సమూహం సంబంధాలు ఒకదానితో ఒకటి కలిసి వుండవచ్చును. పాత విద్యార్థులు కొత్త విద్యార్థులను బాహ్య సమూహంగా భావించినా, ఆటస్థలంలో వారంతా అంతర్ సమూహంగా ఐక్యంగా తమపక్షం విజయంపొందాలని కోరుకొంటారు. అదే విధంగా ఒక మత సమాజంలో సభ్యులుగా వున్న వ్యక్తులు వివిధ రాజకీయ పార్టీలకు చెందివుండవచ్చును.

## 11.7 ఆదర్శ సమూహాలు (Reference groups)

సమాజంలో కొన్ని సమూహాలు మనకి ఆదర్శవంతమైనవిగా కనిపిస్తాయి. వాటిలో మనం సభ్యులు కాకపోయినా వాటిని మనం ఆదర్శంగా తీసుకోవచ్చు. ఇటువంటివాటిని ఆదర్శ సమూహాలు అంటారు. వీటిలో సభ్యులు ప్రతి ఒక్కరు తన ప్రవర్తనను, లక్ష్యాలను, భావాలను ఇతరులతో పోల్చుకొంటారు. దీనిఫలితంగా అతని వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుంది. కొన్ని సమయాలలో సమాజంలో తన స్థాయిని పెంపొందించుకొనడానికి ఒక వ్యక్తి ఉన్నత వర్గాల ఆమోదం పొందడానికి ప్రయత్నిస్తాడు. కొన్ని సమయాలలో ఆదర్శ సమూహం, అంతర్ సమూహం ఒకటి కావచ్చును. అటువంటి సందర్భాలలో యువకులు తమ ఉపాధ్యాయుల అభిప్రాయాలకన్నా తమ స్నేహితుల అభిప్రాయాలకు ఎక్కువ విలువనిస్తారు. కొన్ని సమయాలలో బాహ్య సమూహం అంతర్ సమూహానికి తోడ్పడవచ్చును. ఏదైనా ఒక సమూహం విలువలను, ప్రమాణాలను మనం అనుకరిస్తే అది మనకు ఆదర్శ సమూహమవుతుంది. ఒక వ్యక్తి కొన్ని సమూహాల ఆమోదం కోసం వాటిని తనకు ఆదర్శ సమూహాలుగా ఎంచుకోవచ్చును.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

5. ఆదర్శ సమూహాలంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 11.8 సమానాంతర (Horizontal) లంబ (vertical) సమూహాలు

కొన్ని సమూహాలలో ఒకే సామాజిక తరగతికి చెందిన సభ్యులుంటారు. వీరందరూ సమాజపు క్రమశ్రేణి వర్గంలో ఒకే రకమైన ఆర్థిక, సాంఘిక లక్షణాలను కలిగివుంటారు. వీరిపట్ల సమూహం ఒకేవిధంగా ప్రవర్తిస్తుంది. వీటిని సమానాంతర సమూహాలు అంటారు. ఉదాహరణకు ఒకేరకమైన అంతస్తు సాంఘిక గౌరవం, ఆదాయం కలిగిన వ్యక్తులు సభ్యులుగావున్న కార్మిక సంఘం సమానాంతర సమూహం. వేర్వేరు సామాజిక తరగతులు, ఆర్థిక స్థాయిలు, ఆదాయాలు కలిగిన వ్యక్తులు సభ్యులుగావున్న వాటిని లంబ సమూహాలు అంటారు. వివిధ శ్రేణులకు చెందిన ఉద్యోగులు సభ్యులుగా వుండే పారిశ్రామిక సంఘం, అమెరికాలోని డెమోక్రాటిక్ రిపబ్లికన్, పార్టీలు, స్వచ్ఛంద సభ్యత్వం కలిగిన సంస్థలు లంబ సమూహాలకు ఉదాహరణలు.

ఈ విధంగా సామాజిక సమూహాలను వర్గీకరించడానికి మనం అనేక రకాలైన కొలబద్దలను ఉపయోగించవచ్చును. సభ్యుల విజ్ఞానం లేక ఉద్రేకానికి చెందిన లక్షణాలను బట్టి సమూహాలు ఏర్పడతాయి. సమూహంలో సభ్యులమధ్య సంబంధాలు వ్యక్తిగతమైనవా లేక వ్యక్తిగతం కానివా, సమూహం ప్రమాణం, దాని కాలపరిమితి దానిలోని సభ్యుల లక్షణాలపై ఆధారపడి వుంటాయి. సిమ్మెల్ సమూహంలోని సభ్యుల సంఖ్య సమాజం సైజు మధ్య సంబంధాన్ని పరిశీలించాడు. నగరాలలో జనాభా పెరగడంవల్ల సమూహాలలో సంబంధాలు మారతాయని అతను రుజువుచేశాడు.

ఆధునిక సమాజాలలో వ్యక్తులు కొన్ని కొన్ని పనులలో ప్రత్యేకతను సాధించడం ఆధారంగా శ్రమ విభజన ఏవిధంగా పెంపొందుతూ ఉందో దూర్ఖీమ్ తెలియజేశాడు. పెద్ద సమూహాలలో సామాజిక సమగ్రతను ఏర్పాటుచేసి నిర్వహించే సామాజిక మార్పులను హాబ్ హౌస్ వివరించాడు. చిన్న సమూహాల పరిశీలన సమాజం పరిశీలనకు అత్యవసరమని ప్రాథమిక సమూహాల గూర్చి పరిశోధించిన జి. సి. హోమన్ అభిప్రాయం ప్రకటించాడు. వ్యక్తియొక్క సామాజిక స్వభావాన్ని అతడు సభ్యుడుగా వున్న ప్రాథమిక సమూహం నిర్ణయిస్తుందని కూడ అన్నాడు. వ్యక్తియొక్క ఈ లక్షణాలనుండే సామాజిక సంస్థలు ఉద్భవిస్తాయి.

## 11.9 సారాంశం

మానవ సమూహాలు ప్రపంచమంతటా కనిపిస్తాయి. మానవుడు అనేక సమూహాలలో సభ్యుడుగా వుంటాడు. కొంత కాలపరిమితికి చెందిన, అర్థవంతమైన, ప్రమాణబద్ధమైన క్రమబద్ధతకల్గిన సామాజిక పరస్పర చర్యలు అన్ని సామాజిక సమూహాలలో కనిపిస్తాయి. ఈ రకమైన పరస్పర చర్యలను సమాజ శాస్త్రజ్ఞులు సాంఘిక సంబంధాలని పేర్కొంటారు. సామాజిక సమూహాలలో సభ్యులమధ్య పరస్పర అవగాహన, అభిప్రాయ ప్రకటన, ఒకరి ప్రవర్తనను గురించి మరొకరు ముందుగానే తెలుసుకోగలగడం, ప్రమాణబద్ధమైన క్రమబద్ధత కనిపిస్తాయి. ఈ రకాలైన ప్రవర్తనవల్లనే సమూహాలు, గుంపులు వంటి ఇతర సమూహాల నుండి ప్రత్యేకంగా కనిపిస్తాయి.

## 11.10 పదకోశం

ఆదర్శ సమూహాలు : సమాజంలో కొన్ని సమూహాలు మనకి ఆదర్శవంతమైనవిగా కనిపిస్తాయి.వాటిలో మనం సభ్యులు కాకపోయినా వాటినిమనం ఆదర్శంగా తీసుకోవచ్చు. ఇటువంటివాటిని ఆదర్శ సమూహాలు అంటారు.

## 11.11 చదవదగిన గ్రంథాలు

1. Metta Spencer : Foundations of Modern Sociology
2. David Popenoe : Sociology
3. Jon. M. Shepard (ed) : Sociology
4. Ian Robertson : Sociology

## 11.12 నమూనా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సాంఘిక సమూహాలను నిర్వచించి వాటి స్వభావాన్ని వివరించండి.
2. సాంఘిక సమూహాల లక్షణాలను సంక్షిప్తంగా చర్చించండి.
3. ఉదాహరణ సహితంగా సమూహాల విధులను వివరించండి.
4. ప్రాథమిక సమూహాలంటే ఏమిటి? ప్రాథమిక గౌణ సమూహాల వ్యత్యాసాలను వివరించండి.

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సజాతి సమూహాలు (aggregates) అంటే ఏమిటి?
2. సమూహాలు పరస్పర చర్యలు అవిభాజ్యమనే భావనలను సంక్షిప్తంగా వివరించండి.
3. ఆదర్శ సమూహాలంటే ఏమిటి?
4. గౌణ సమూహాల లక్షణాలను వివరించండి.

BRAOU

# ఖండం 5: సంఘం

భాగం **12:** సంఘం నిర్వచనం, లక్షణాలు

భాగం **13:** సంఘం- రకాలు

భాగం **14:** పట్టణ సంఘం

BRAOU

BRAOU

# భాగం-12: సంఘం-నిర్వచనం, లక్షణాలు

విషయుక్రమం

12.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

12.1 పరిచయం

12.2 వివిధ నిర్వచనాలు, భావనలు

12.3 సంఘాల లక్షణాలు

12.3.1 ప్రాదేశిక విభాగంగా సంఘం

12.3.2 సామాజిక వ్యవస్థగా సంఘం

12.3.3 సాంస్కృతిక విభాగంగా సంఘం

12.4 సంఘాల మధ్య భేదాలు

12.5 సారాంశం

12.6 పదకోశం

12.7 చదవదగిన గ్రంథాలు

12.8 నమూనా ప్రశ్నలు

## 12.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సంఘం అనే భావన, దాని అర్థం, లక్షణాలను చర్చించటం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సంఘాన్ని నిర్వచించగలరు
- సంఘం లక్షణాలను చర్చించగలరు
- సంఘాల మధ్య భేదాలను వివరించగలరు

B R A O U

## 12.1 పరిచయం

సామాజిక శాస్త్ర సంబంధమైన రచనల్లో ఒక ప్రత్యేకార్థంలో కాకుండా సాధారణంగా తరచూ వాడే పదాల్లో సంఘం అనే పదం కూడా ఒకటి. ఈ పదం చాలా రకాలుగా ఉపయోగింపబడుతూంది. ఉదాహరణకు, సామాన్యంగా కొన్ని వృత్తిపరమైన సమూహాలను (వైద్యులు, అధ్యాపకులు కార్మికులు మొ.) గురించి, కులాల (వెనుకబడిన కులాలు, అగ్ర కులాలు, కొన్ని ప్రత్యేక కులాలు మొ.) కొన్ని సంస్థల (విశ్వవిద్యాలయ సంఘాలు మొ.) గురించి, కొన్ని మత సమూహాల (పార్శీ సంఘం మొ.) గురించి- పేర్కొనేటప్పుడు సంఘం అనే పదాన్ని వాడుతారు. ఇలాంటి వైవిధ్య ప్రయోగాలు ఆ పదాన్ని నానారకాలుగా అస్పష్టంగా చేస్తాయి. సామాజిక శాస్త్ర రచనల్లో కూడా, సంఘానికి సంబంధించిన కొన్ని లక్షణాలను మాత్రం సామాన్యంగా కలిగిన వివిధ నిర్వచనాలు కనిపిస్తాయి. సంఘ నిర్వచనాల్లో నిర్దిష్టత లేకపోవటాన్ని, సంఘం అధ్యయనాల్లో శాస్త్రీయ దృష్టి లేకపోవటాన్ని లూయిస్ వర్త్ (1933) మొదలుకొని రత్‌గ్లాన్ (1966) వరకు చాలా మంది సామాజిక శాస్త్రవేత్తలు విమర్శించారు.

సంఘ అధ్యయనానికి సంబంధించి మార్గదర్శకమైన తమ అధ్యయన గ్రంథం "మిడిల్ టౌన్: అమెరికా సంస్కృతి- ఒకఅధ్యయనం" (Middle Town: A study in American Culture) 1929లో లిండ్స్ ప్రచురించినప్పటి నుండి సంఘ అధ్యయనాలు వందలాది నిర్వహించబడ్డాయి. వాటిలో ఎక్కువ భాగం అమెరికా సంయుక్త రాష్ట్రాలు, యూరోపులలోనే నిర్వహింపబడ్డాయి. వాటిలో కొన్ని అధ్యయనాల్లో గుర్తించవలసిన ముఖ్య అంశం ఏమిటంటే అన్ని స్థిర నివాస ప్రాంతాలూ సంఘాలుగా గుర్తించబడటం.విలియమ్ ఫుట్ వైట్ అధ్యయనంచేసిన 'బోస్టన్ మురికివాడ' హార్వేజోర్బా అధ్యయనం చేసిన 'చికాగో నగరంలోని చిన్నసిసిలి' (little Sicily in Chicago city)- మరి కొన్ని ఇలాంటి అధ్యయనాల్లో మాత్రం మురికివాడలు కూడా సంఘాలుగానే నిర్వచింపబడ్డాయి. ఈ దృక్పథాన్ని ఇంచుమించు అనుసరించి, కె. రంగారావు, ఎమ్.ఎన్.ఎ. రావు, (1984) విజయవాడ నగరంలోనే ప్రత్యేకంగా ఉన్న ఒక స్థిరనివాసాన్ని అధ్యయనం చేశారు. మురికివాడ నగరంలో అంతర్భాగంగా ఉంటూనే తన స్థానిక ప్రత్యేకత లక్షణాలను ఎలా వెల్లడి చేస్తోందో వారు విశ్లేషించారు. ఇలాంటి ప్రాంతాలను ఉపసంఘాలుగా పేర్కొనవచ్చునని లీ.ఎఫ్. క్నోర్ (Leo F. Schnore) (1967) సూచించారు.

## 12.2 సంఘం వివిధ నిర్వచనాలు, భావనలు

సామాన్యంగా సామాజిక శాస్త్రంలో, ప్రత్యేకించి సామాజికశాస్త్ర సంబంధమైన రచనల్లో సంఘాన్ని గురించిన భావనలు వివిధంగా ఉన్నాయి. సంఘం గురించిన భావనములోతుగా అధ్యయనం చేసి, సంఘాన్ని (Gemeinschaft) సమాజంలో (Gesselschaft) పోల్చిచూసిన వారిలో మొదటివాడు ఫెర్డినాండ్ టన్నిస్ (Ferdinand Tonnies) (1887). ఆయన అభిప్రాయంలో కొన్ని పేర్కొనదగిన సంఘం లక్షణాలు- సంఘంలో మానవ సంబంధాలు సఖ్యమైనవిగా ఉంటాయి. అవి సాధించబడినవి కన్నా ఎక్కువగా ఆపాదింపబడినే అయి ఉంటాయి. సంఘ సభ్యులు స్థిరంగా ఉంటారు. ఏకజాతీయమైన సంస్కృతి ఉంటుంది. సంఘసభ్యుల్లో సంఘీభావం, ఐక్యత హెచ్చుగా ఉంటుంది. ప్రాంతీయమైన సాంఘికమైన భావాలు దృఢంగా ఉంటాయి. గెజెల్‌షాఫ్ట్ (Gesselschaft) (సమాజం లేదా సంస్థ అని అనువాదం) అన్న పదం మాత్రం, విస్తారమైన, సంకీర్ణమైన, వ్యక్తిగతం కాని, ఒప్పంద సంబంధాలు, అనుబంధాలు కలిగి ఉన్న సభ్యులను సూచిస్తుంది. (ఉదాహరణకు- పరిశ్రమలు, పెద్ద తరహా వ్యాపారాలు, ప్రభుత్వం మొదలైన సంస్థలకు సంబంధించిన సందర్భాలు) టాన్నీస్ (Tonnies) అభిప్రాయంలో సంఘభావన అన్నది మానవులు నివసించే స్థలానికి సంబంధించి తక్కువగా ఉంటుంది. ఎక్కువగా సామాజిక- మనస్తత్వ పరమైన మానవ సంబంధాల స్వభావానికి సంఘ భావన అనుబంధమై ఉంటుంది. మెకైవర్, పేజ్ (MacIver and Page) (1937) అనే శాస్త్రవేత్తలు మాత్రం సంఘం గురించిన నిర్వచనంలో రెండు అంశాలను నొక్కి చెప్పారు. అవి- 1. సంఘం అన్నది ఎప్పుడూ మానవ స్థిరనివాసాలనే సూచిస్తుంది. 2. ఒకరి జీవితం మొత్తం ఆ స్థిర నివాసంలోనే గడిచిపోవచ్చు. మెల్విన్ ఎమ్. వెబ్బర్ (Melvin M. Weber) (1964) అనే సామాజిక శాస్త్రవేత్త మెకైవర్ (MacIver) పేజీలతో విభేదిస్తూ, సంఘానికి సంబంధించి స్థలసామీప్యం అన్నది ఒక తప్పనిసరి నియమం కానక్కర్లేదని, మనుష్యుల సామాన్య ఆసక్తులే అవసరమైన నియమం అని భావించారు.

టాల్కట్‌పార్సన్ (Talcott Parson) ఇచ్చిన సామాజిక వ్యవస్థ నిర్వచనం ఆధారంగా గిడెన్ జోబర్గ్ (Gideon Sjoberg) (1965) సంఘాన్ని నిర్వచించారు. ఆయన నిర్వచనం- ఒక పరిమిత ప్రదేశాన్ని పంచుకొని, దాని ఆధారంగా నిర్వర్తించే దైనందిన కార్యక్రమాలలో భాగస్వాములైన నటుల సమష్టియే సంఘం.

లీ. ఎఫ్. క్నోర్ (Li.f.Schnore) (1967) సంఘాన్ని ఇలా నిర్వచించారు- రోజువారీ పద్ధతిమీద పరస్పరం ఆధారపడిన ప్రాంతీయ జనాభా; దైనందిన పద్ధతిపై కొన్ని సంస్థలలోనూ, వాటి ద్వారానూ జరిగే అతి సాధారణమైనపనుల క్రమం: సామాజిక, ఆర్థిక ఉనికి కొనసాగింపున కవసరమైన వస్తువుల, సేవలక్రమం, ఈ విధంగా ఆయన 1. సభ్యుల లేదా సమూహాల మధ్య పరస్పర ఆధారం, 2. దైనందిన పరస్పర చర్య. ఆ రకంగా ప్రాంతీయ, ప్రాపంచిక బంధాల మినహాయింపు, 3. అత్యంత

BRAOU

సాధారణమైన కార్యక్రమాలు, 4. సంస్థాపూర్వక కార్య సమాహారం, 5. ప్రధాన లక్షణంగా సంఘం అవిచ్ఛిన్నత, మొదలైన అంశాలను ముఖ్యమైనవిగా భావించారు.

మానవ జీవావరణ శాస్త్రజ్ఞులు- ప్రజలచేత పంచుకోబడే సామాన్య ప్రదేశాన్ని సంఘానికి సంబంధించిన ప్రధాన అంశంగా భావించారు. ఆ ప్రదేశం నుంచే సామాజిక- మనస్తత్వ అనుబంధాలు గుర్తింపు, ఐక్యతా ఉద్భవిస్తాయనీ అన్నారు. ప్రదేశం భౌతిక లక్షణాలనూ, జనాభావిభజింపబడిన తీరు తెన్నులనూ స్థలాన్ని అనుసరించి ఆ జనాభా కార్యక్రమాలనూ, సామాజిక వ్యవస్థలో స్థల ప్రాముఖ్యతలను వారు నొక్కిచెప్పారు. మానవ జీవావరణ శాస్త్ర దృష్టిలో- కొన్ని సామాజిక ఆర్థిక కార్యకలాపాల వ్యాపారం, పరిశ్రమ వినోదం వగైరా, విభజన కేంద్రీకరణలూ, సంఘంలోని సమాజ సమూహాలు (ధనిక, బీద వర్గాలు; ముస్లిం, పార్శీ మొదలైన జాతి సమూహాలు, పరిశ్రమకార్మికులు, వ్యాపారస్తులు మొదలైన వృత్తి సమూహాలవారు), విభజన తీరుతెన్నులను నిర్ణయించే అంశాలూ వాటి ప్రాముఖ్యతలూ; ప్రధానమైనవి.

సామాజిక శాస్త్రజ్ఞులలో సంఘ పరమైన కొన్ని ఇతర లక్షణాలకు సంబంధించి స్వల్పమైన భేదాభిప్రాయాలున్నాయి. వాటిలో కొన్ని చర్చించదగినవిలేకపోలేదు. అవి- స్వయంసమృద్ధి, రక్త సంబంధం. వీటి లక్షణాలను ఇప్పుడు చర్చిద్దాం.

సంఘ సభ్యుల వివిధ ఆర్థిక, సామాజిక, మానసిక అవసరాలకు సంబంధించినంతవరకు సంఘం స్వయం సమృద్ధి ఒక ప్రధానమైన సంఘ లక్షణంగాభావించబడుతోంది. ఆ పదాన్ని రూఢి అయిన అర్థంలో తీసుకున్నప్పుడు నిజానికి ఏ సంఘమూ స్వయం సామర్థ్యం కలిగిందిగా భావించటానికి వీలు పడదు. కాని పైన పేర్కొన్న సామాజిక అవసరాలకు సంబంధించినంత వరకూ చిన్నసంఘాలకన్నా సాధారణంగా పెద్ద సంఘాలు ఎక్కువ స్వయం సమృద్ధి కలిగి ఉంటాయి. ఎక్కువ స్వయం సమృద్ధి కలిగి ఉండడం వల్ల తెగల సంఘాలు మాత్రం మినహాయింపుగా పేర్కొనవలసి ఉంటుంది.

సంఘ సభ్యుల మధ్య గాఢమైన రక్తసంబంధ బాంధవ్యాలు సంఘం యొక్క మరొక లక్షణంగా పేర్కొనబడింది. సభ్యుల ప్రవర్తన ఈ రక్తసంబంధాల అల్లిక వల్ల పెద్ద ఎత్తున ప్రభావం పొంది, రక్త సంబంధీకుల సమూహాల అవసరాలకనుగుణ్యంగా త్వరితం చేయబడుతుంది. పరిమాణం ఇంకా ఇతర తేడాల ఆధారంగా, రక్తసంబంధ బాంధవ్యాలస్థాయిలో హెచ్చు తగ్గులనుబట్టి సంఘాలు ఒకదానితో ఒకటి విభేదిస్తాయి.

ఈ సందర్భంగా సంఘాన్ని గురించిన చర్చలకూ, అధ్యయన సంబంధ ఆసక్తులకూ మార్గదర్శకత్వం వహించే ఒక ముఖ్య అంశాన్ని మనం గుర్తించవలసి ఉంది. సంప్రదాయానికి, సామాజికపరమైన ఉత్తర అంశాలకు సంబంధించి ఒకవిధమైన గ్రామీణ ఆదర్శపూర్వక విలువల న్యాయానికి సంఘం ప్రాతినిధ్యం వహిస్తుందనేదే ఆ అంశం.సంఘం గురించిన చాలా రచనల్లో సంఘం అనే పదం గ్రామీణ సంఘాలు, చిన్న పట్టణాలకు సంబంధించి సమానార్థంలో వాడబడింది. సంఘం అన్నదిసామాజిక భిన్నాంశం కాదని,అది ఒక భౌగోళికతను మాత్రమే వ్యక్తీకరిస్తుందని; ఎందుకంటే వ్యక్తుల జీవిత విధానాలు, సంస్థలలో కొనసాగింపులు నిలిపివేతలు, స్థిరనివాస ప్రదేశాలతరగులతో ఏ మాత్రమూ సమన్వయం కాదని కొంతమంది సామాజిక శాస్త్రవేత్తలు వాదించారు. మరి కొందరు సంఘ అధ్యయనం, సామాజిక వర్గీకరణ కన్నా సామాజిక పరిశోధనకు చాలా ఉపయోగపడుతుందని వాదించారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

**సంఘాన్ని నిర్వచించండి.**

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

BRAOU

8. ఎఫ్. క్నోర్ ప్రకారం సంఘం లక్షణాలేమిటి

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 12.3 సంఘం-లక్షణాలు

మనం సంఘం గురించిన నిర్వచనాల్లో సామాన్యమైన, ప్రాముఖ్యం కలిగిన కొన్ని అంశాలను తెలుసుకున్నాం.

George A. Hillery Jr. (1955) తన పరిశీలనలో 94 సంఘ నిర్వచనాల్లోని సామాన్య అంశాలను గుర్తించడానికి ప్రయత్నం చేశారు. కొన్ని సామాజికమైన, ప్రాదేశికమైన సంస్థల విభాగాలను- అంటే పల్లెలు, గ్రామాలు, పట్టణాలు, నగరాలు, మహానగర ప్రాంతాలను ఉద్దేశించినపుడు సంఘం అన్న పదాన్ని చాలామంది శాస్త్రవేత్తలు వాడుతున్నారు. ఇంకో విధంగా చెప్పాలంటే ఎక్కడైతే ప్రజలు తమ నివాస గృహాలను నిర్వహించుకుంటారో, జీవనభృతిని సంపాదించుకుంటారో, పిల్లలను పెంచి అభివృద్ధికి తెచ్చుకుంటారో, అనేక జీవన కార్యకలాపాలను నిర్వర్తించుకుంటారో, తమను తాము గుర్తించుకుంటారో- అలాంటి ప్రదేశాలను, సంఘం అన్న పదం ఉద్దేశిస్తుంది.

హిల్లెరి సంఘ నిర్వచనాలని పరిశీలించినపుడు మూడు సామాన్య అంశాలను గుర్తించారు. వాటేని సంఘ లక్షణాలుగానూ పరిగణించవచ్చు. అవి:

1. సామాన్య భౌగోళిక ప్రాంతం
2. సభ్యుల మధ్య సామాజిక పరస్పర చర్యలు
3. సభ్యుల మధ్య సామాన్య అనుబంధాలు

ఈ సామాన్య అంశాలను ఆధారంగా చేసుకొని సంఘాన్ని ఇలా నిర్వచించవచ్చు. ఒక ప్రత్యేక భౌగోళిక ప్రాంతంలో సామాజిక పరస్పర చర్యలతో, సాంస్కృతిక- మనస్తత్వ అనుబంధాలతో నివసించే ప్రజల సమూహం, సంఘం ఆ రకంగా సంఘ సభ్యుల చేత పంచుకోబడే ప్రత్యేక భౌగోళిక ప్రాంతం: భారత దేశంలోని చాలా గ్రామీణ సంఘాల్లాగానే పరిపాలనా విభాగానికి అనుగుణ్యంగానూ: లేదా అనుగుణ్యత లేకుండానూ ఉంటుంది. ఇంతకు ముందు పాఠాల్లో చర్చించిన సహకారం, వసతి, సంఘర్షణ మొదలైన లక్షణాలు కలిగిన సామాజిక పరస్పర చర్యలు సంఘ సభ్యుల మధ్య ఉంటాయి. సంఘ సభ్యులు కొన్ని సామాన్య విలువలూ, ప్రమాణాలు, లక్ష్యాలూ పంచుకొంటూ, సామాన్యమైన అనుబంధాలనూ కలిగి ఉంటారు. అయితే దీని ఉద్దేశం సభ్యులంతావిభిన్న ప్రమాణాలు పరస్పర వ్యతిరేక ఆసక్తులూ కలిగి ఉండరని కాదు. పరిమాణంలో పెద్దవి అయిన బహు జాతీయ సంఘాలు చిన్నవి అయిన ఏక జాతీయ సంఘాలకంటే ఎక్కువగా విభిన్న ఆసక్తులూ, సంస్కృతులూ కలిగిన సమూహాలతో కూడి ఉంటాయి.

పై ప్రతిపాదనల నుండి సంఘాన్ని 1. ప్రాదేశిక విభాగంగా 2. సామాజిక వ్యవస్థా విభాగంగా, 3. సామాజిక పరస్పర చర్యల విభాగంగా మనం గుర్తించవచ్చు.

### 12.3.1 ప్రాదేశిక విభాగంగా సంఘం

సామాన్యమైన, ప్రత్యేకమైన భౌగోళిక ప్రాంతాన్ని లేదా ప్రదేశాన్ని ప్రతిసంఘం కలిగి ఉంటుంది. అది స్వతంత్రమైందిగానూ, లేదా ఆధీనమైందిగానూ పరిగణింపబడవచ్చు.

సంఘం- అది నెలకొన్న ప్రాంతం, దాని పెరుగుదల సామర్థ్యం, పెరుగుదల తీరులూ, పెరుగుదల దిశ ఎన్నో భౌగోళిక అంశాలచేత ప్రభావితమవుతాయి. అవి- 1. వివిధ ప్రకృతిసహజ వనరులు,

2. కొండలూ, కాలువలూ, నదులూ మొదలైన భౌగోళిక పరిమితులూ, 3. సముద్ర తీరభాగం లేదా నదీ పరీవాహభూమి, 4. ఇతర సంఘాల మధ్య ఉన్న దూరం- మొదలైనవి. స్థలానికి సంబంధించినంతవరకు, నివాస గృహాల సామీప్యం సంఘ సభ్యుల మధ్య సంబంధాలనుసులభతరం చేస్తుంది. అంతే కాకుండా ఒక రక్షణ భావాన్ని కలిగిస్తూ, సంఘ వ్యవస్థీకరణకు, ఏకీకరణకు తోడ్పడుతుంది. ఉదాహరణకు, కేంద్రీకృత స్థిర నివాసాలలోని (చుట్టూ వ్యవసాయ భూములు ఉన్న గృహ సమూహాలు) సంఘ సభ్యుల, అక్కడి పెద్దల అదుపు; నిర్దిష్ట ప్రమాణాలతో నిర్మించబడిన స్థిర నివాసాల (ఒక వరుసలో గృహానికి గృహానికి మధ్య తగిన ఖచ్చితమైన దూరాలతో నిర్మించబడ్డ నివాసాలు) సంఘ సభ్యులపై పెద్దలకున్న అదుపుకున్నా ఎక్కువగా ఉంటుంది.

సంఘానికి సంబంధించిన ప్రదేశం స్వభావం, విస్తరణా అనేక అంశాల ద్వారా ప్రభావితం అవుతూ వుంటాయి. అవి- సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక కార్యక్రమాలూ, న్యాయ, పరిపాలనా సంబంధమైన నిర్ణయాలూ, కార్యకలాపాలూ మొదలనవి. భౌగోళికంగా మానవ నివాసయోగ్యం కాని ప్రాంతాలను నివాస యోగ్యం చేయటానికి సాంకేతిక పరిజ్ఞానం దోహదం చేస్తుంది. న్యాయ, పరిపాలనా సంబంధమైన కార్యాలద్వారా ప్రదేశాలు ఆధునీకరించబడుతాయి, విస్తరింపబడుతాయి లేదా కుదింపబడుతాయి. కొన్ని సందర్భాలలో రెండు గ్రామసంఘాలు విలీనం కావచ్చు. ఒక్కోసారి నగర పరిసర గ్రామాలు సమీపంలో ఉన్న నగరంలో కలిపివేయబడి. పరిపాలనా కార్యక్రమాల ద్వారా ఒకే సంఘంగా రూపొందనూవచ్చు.

**సామాజిక వ్యవస్థా సంఘం**

చాలమంది సామాజిక శాస్త్రవేత్తలు సంఘాన్ని ఒక సామాజిక వ్యవస్థా విభాగంగా, సామాజిక వ్యవస్థ సంక్షిప్తరూపంగా పరిగణించి, సామాజిక పరస్పర చర్యల్ని, సామాజిక కార్యక్రమాల్ని అర్థం చేసుకోటానికి అధ్యయనం చేశారు.కాని, సంఘాన్ని ఒక సామాజిక వ్యవస్థా విభాగంగా వర్ణించటం సబబా కాదా అన్న విషయంలో వారికి ఏకాభిప్రాయం లేదు. సంఘాన్ని సామాజిక వ్యవస్థా విభాగంగా పరిగణించే భావనల్ని మూడు వర్గాలుగా విభజింపవచ్చు. అవి దిగువ చర్చించబడ్డాయి.

**సామాజిక సమూహంగా సంఘం**

కొంతమంది సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం సంఘం సమూహ లక్షణాలన్నిటిని కలిగి ఉంటుంది. అవి- 1. సభ్యత్వం, 2. సభ్యత్వ పరీక్షలు, 3. సభ్యుల ప్రవర్తనను సంరక్షించే ప్రమాణాలు.

**ప్రత్యేక నియత కార్యరూపాలు**

ఈ దృష్టితో చూసినపుడు సంఘ ప్రాంతాలు సమూహ భాగాలుగా పరిగణించబడుతాయి. రీనెకొనిగ్ (1968) ఇలా అంటారు. సంఘం అంటే- సామాజికమైన, ఆర్థికమైన, సాంస్కృతికమైన సహజీవనం ఉన్నా; కొన్ని విధుల్ని పరస్పరం గుర్తించుకొంటూ నిర్వహించుకుంటూ; కొన్ని విలువల స్థాయిని సామాన్యంగా కలిగి ఉండే మానవ సమూహం నివసించే ఒక ప్రాంతీయ విభాగం.

## 12.3.2 సామాజిక వ్యవస్థా విభాగంగా

కొంతమంది సామాజిక శాస్త్రవేత్తల దృష్టిలో సంఘం- "ప్రాంతీయ సంబంధం గల ముఖ్య సామాజిక విధుల్ని నిర్వహించే సామాజిక విభాగాల ఉప వ్యవస్థల కలయిక. సంఘం అంటే చిన్న తరహా ఉపవ్యవస్థలైన, ప్రాంతీయ ప్రభుత్వం, సంస్థలు, ఆర్థిక వ్యవస్థ మొదలైనవి కలిగి ఉన్న సంపూర్ణ వ్యవస్థ అని అర్థం. ఈ విభాగాలూ, ఉపవ్యవస్థలూ (ఎ) సంఘ సభ్యుల సామాజీకరణ (బి) సామాజిక నియంత్రణ (సి)వస్తువుల ఉత్పత్తి- పంపిణీలు సేవలు మొదలైన విధుల నిర్వహణకు ఉపకరిస్తాయి.

## 12.3.3 సామాజిక పరస్పర చర్యల సమాహారంగా సంఘం

పైనపేర్కొన్న రెండు దృక్కోణాలలో మాదిరికాక మూడవ దృక్కోణం మరో విధంగా ఉంది. ఈ దృష్టిలో సంఘం అంటే విభిన్న సమూహాలమధ్య సభ్యులయిన వ్యక్తుల మధ్య జరిగే సామాజిక పరస్పర చర్యలు- 1. సహకారం, 2. పోటీ, 3. సంఘర్షణ మొదలైన సామాజిక క్రమలక్షణాలను వెల్లడి

చేస్తాయి. సాంఘిక స్థాయిలో సంక్షోభాన్ని అధిగమించటానికి జరిపే ప్రాంతీయ సంబంధం కలిగిన కార్యక్రమాల శ్రమవిభజనలో, మనం వ్యక్తుల మధ్య- సమూహాల మధ్య సహకారాన్ని గుర్తింపవచ్చు. గ్రామ సంఘాల్లో కొరతగా ఉన్న నీటి పారుదల తదితర వనరులకి, చేపలు పట్టుకునే హక్కు మొదలైన నగర సంఘాల్లో పాఠశాలలు, వీధి దీపాలు మొదలైన వసతులకు, ఇంకా వివిధ సంఘాల్లో అధికార స్థానాల పొందుకులేదా ఇతరుల మీద ఆధిపత్యానికి; సభ్యులైన వ్యక్తుల మధ్య సమూహాల మధ్య పోటీ ఉంటుంది. వనరుల మీద అదుపు లేదావనరుల పంపిణీకి సంబంధించిన కేటాయింపుల హెచ్చు తగ్గులు; వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య సంఘర్షణకు దారి తీస్తాయి. ఆ సంఘర్షణ బహిరంగంగానూ ఉండవచ్చు లేదా కనిపించని మరో రూపంలోనూ ఉండవచ్చు.

ఈ దృక్కోణం సంఘాన్ని, విభాగాల మధ్య ఉన్న ఉత్పత్తి, ఉత్పాదక సంబంధాల హారంగా పరిగణిస్తుంది. ఇంకో విధంగా చెప్పాలంటే సంఘం అంటే పరస్పరాశ్రిత సహజీవన సంబంధాలు. ఈ దృక్కోణంలో సంఘం సామాజిక వ్యవస్థ దృష్టిలో సంఘాన్ని పోలి కనిపిస్తుంది. ఇంకో రకంగా చెప్పాలంటే ప్రతివిభాగం ఇతర విభాగాలకు ఏదో ఒకటి యిస్తూ బదులుగా మరొకటి తీసుకుంటూ ఉంటుంది. ఉదారహణకు కుటుంబం, ఆర్థిక వ్యవస్థకు శ్రమశక్తిని సమకూర్చటం ద్వారా వస్తువులను, సేవలను పొందుతుంది. ఒక్క మాటలో ఈ దృక్కోణం- సామాజిక పరస్పర చర్యలను నొక్కిచెబుతూ సంఘ జీవితంలోని గతిశీలతలను వివరించటానికి ప్రయత్నిస్తుందని చెప్పవచ్చు.

**సాంస్కృతిక విభాగంగా సంఘం**

సంఘ సభ్యుల మధ్య సామాన్య అనుబంధాలు, బాంధవ్యాలు నెలకొని ఉంటాయన్నది బాగా తెలిసిన విషయం. సంఘానికి లేదా, మహానగర ప్రాంతంలాగా సంఘంలోని ఒక ప్రాంతానికిగాని సంబంధించిన వారుగా ఆ సంఘ సభ్యులు తమను గుర్తించుకోవటానికి ఈ అనుబంధాలు ఆధారాన్ని ఏర్పరుస్తాయి. వీటినుండే సంఘానికి చెందిన ఒక ఆత్మీయభావన, 'తమ' సంఘానికి, 'ఇతర' సంఘానికి సంబంధించిన ఒక ప్రత్యేక గుర్తింపూ ఆవిర్భవిస్తాయి. సభ్యులను సన్నిహితం చేసే ఈ విధమైన అనుబంధాలు మనస్తత్వ పరమైనవా, సాంస్కృతికపరమైనవా అన్న విషయంలో భేదాభిప్రాయాలున్నాయి.

BRAOU

ఈ దృక్కోణం ప్రకారం; సభ్యుల సంఘపరమైన గుర్తింపూ, సభ్యుల అనుబంధ బాంధవ్యాలూ నెలకొని ఉండటానికి కారణం ఆ సభ్యులు సామాన్యమైన విలువల్లో, ప్రమాణాల్లో, లక్ష్యాల్లో భాగ స్వాములుగా ఉండడమే. కాబట్టి ఈ అనుబంధాలకు ఆధార అంశాలు మనస్తత్వపరమైనవి అనే కన్నా సాంస్కృతికపరమైనవే అని చెప్పవచ్చు.

సంఘం సభ్యుల సంఘపరమైన గుర్తింపుస్థాయికి; విలువల, లక్ష్యాల భాగస్వామిక స్థాయికీ తేడా ఉందన్న విషయంకూడా ముఖ్యంగా గుర్తించాల్సిన అంశం. ఈ తేడా సంఘపరిమాణం, వర్గ సమూ హాల స్వభావం, సభ్యుల ఏక బహుజాతీయతలు- మొదలైన అంశాల మీద ఆధారడి ఉంటుంది. భూస్వాములూ- శ్రామికులూ, ఉన్నత అధోకులాల వారిలాగే సామాన్యమైన లక్ష్యాలు, పరస్పర విరు ద్ధమైనలక్ష్యాలు, భిన్నమైన విలువల క్రమాలూ, వివిధ ఆసక్తులూ కలిగి ఉన్న సమూహాలతోకూడి సంఘాలు, సమాజాలు ఉంటాయన్నది సర్వత్రా అంగీకరింపబడిన విషయం.

## 12.4 సంఘాల మధ్య తేడాలు

సంఘాలు పరస్పరం ఎన్నో ప్రత్యేకతలకి సంబంధించి తేడాలు కలిగి ఉంటాయి. అవి- జనాభా, ప్రజల పరిమాణం, స్థిర నివాసాల తీరూ, మత, కుల, వర్గ, వృత్తి భాషాపరమైన అంశాలతో కూడిన సంఘం ఏక జాతీయత లేదా బహుజాతీయత, ప్రధాన ఆర్థిక కార్యకలాపాలూ, విధులూ మొదలైనవి. సంఘం యొక్క సామాజిక వ్యవస్థాగతమైన నిర్వహణ, సామాజిక పరస్పర చర్యల తీరూ, గుర్తింపుస్థాయీ, సభ్యుల మధ్య సామాజిక సాంస్కృతిక అనుబంధాల స్వభావం, సభ్యుల స్వయంసమృద్ధి, రక్తసం బంధ బాంధవ్యాలు, ప్రమాణాలు విలువలు-వాటి స్థాయి; మొదలైన అంశాలపై పైన పేర్కొన్న సంఘాలమధ్య తేడాల ప్రభావం గణనీయంగా ఉంటుంది.

## 12.5 సారాంశం

ఈ భాగం లో మనం సంఘ నిర్వచనాన్ని, లక్షణాలను తెలుసుకున్నాం. కొన్ని సామాజికమైన, ప్రాదేశికమైన సంస్థల విభాగాలను అంటే పల్లెలు, గ్రామాలు, పట్టణాలు, నగరాలు, మహానగర ప్రాంతాలను ఉద్దేశించినపుడు సంఘం అన్న పదాన్ని చాలామంది శాస్త్రవేత్తలు వాడుతున్నారు. ఇంకో విధంగా చెప్పుకోవాలంటే ఎక్కడైతే ప్రజలు తమ నివాస గృహాలను నిర్వహించుకుంటారో, జీవన భృతిని సంపాదించుకుంటారో, పిల్లలను పెంచి, అభివృద్ధికి తెచ్చుకుంటారో, తమను తాము గుర్తించుకొంటారో, అలాంటి ప్రదేశాలను, సంఘం అన్న పదం ఉద్దేశిస్తుంది. సామాన్య భౌగోళిక ప్రాంతం, సభ్యుల మధ్య సామాజిక పరస్పర చర్యలు, సభ్యుల మధ్య సామాన్య అనుబంధాలు సంఘ లక్షణాలుగా పరిగణించవచ్చు.

## 12.6 పదకోశం

సంఘం : ఒక ప్రత్యేక భౌగోళిక ప్రాంతంలో సామాజిక పరస్పర చర్యలతో, సాంస్కృతిక, మనస్తత్వ అనుబంధాలతో నివసించే ప్రజల సమూహం.

గెమిన్ షాఫ్ట్ : ఈ సంఘంలో మానవ సంబంధాలు సహ్యామైనవిగా ఉంటాయి, అవి సాధింపబడినవి కన్నా ఎక్కువగా ఆపాదింపబడినవే అయి ఉంటాయి. సంఘ సభ్యులు స్థిరంగా ఉంటారు. ఏక జాతీయమైన సంస్కృతి ఉంటుంది. సంఘ సభ్యుల్లో సంఘీభావం, ఐక్యత హెచ్చుగా ఉంటుంది. ప్రాంతీయమైన సాంఘికమైన భావాలు దృఢంగా ఉంటాయి.

గెజెల్ షాఫ్ట్ : విస్తారమైన, సంకీర్ణమైన, వ్యక్తిగతం కాని, ఒప్పంద సంబంధాలు, అనుబంధాలు కలిగి ఉన్న సభ్యులను సూచిస్తుంది.

## 12.7 చదవదగిన గ్రంథాలు


1. Jon M. Shepard : Sociology
2. Metta Spencer and Alex Inkeles : Foundations of Modern Sociology
3. Ramnath Sharma : Introductory Sociology
4. Vidya Shushan and Sachdeva : An introduction to Sociology


## 12.8 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి**

1. సంఘాన్ని నిర్వచించి, సంఘ నిర్వచనాల్లో సామాన్య అంశాలను వివరించండి.
2. సంఘాల లక్షణాలను వివరించండి

**II. ఈ కింది ప్రశ్నలకు 10 పంక్తులలో జవాబులు రాయండి**

మధ్య తేడాలను తెలిపే అంశాలను చర్చించండి.

BRAOU

# భాగం-13: సంఘం - రకాలు- గిరిజన (జానపద), గ్రామీణ

## విషయక్రమం


13.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

13.1 పరిచయం

13.2 జానపద సంఘం- అర్థం

13.3 గిరిజన సంఘం-అర్థం

  13.3.1 గిరిజన సంఘం- లక్షణాలు

13.4 గ్రామీణ సంఘాలు

  13.4.1 గ్రామీణ సంఘం- నిర్వచనం

  13.4.2 గ్రామీణ, పట్టణ సంఘాల మధ్య తేడాలు

  13.4.3 గ్రామీణ సంఘాల్లో- రకాలు

13.5 సారాంశం

13.6 పదకోశం

13.7 చదవదగిన గ్రంథాలు

13.8 నమూనా ప్రశ్నలు


## 13.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

గిరిజన (జానపద) సంఘాలు, గ్రామీణ సంఘాల సామాన్య లక్షణాలను, వాటి మధ్య తేడాలను, ఈ రెండు రకాల సంఘాలకు, పట్టణ సంఘాలకూ మధ్య తేడాలను పరిచయం చెయ్యడం ఈ భాగం ముఖ్యోద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- జానపద, గిరిజన సంఘాల మధ్య భేదాన్ని చూపగలరు
- గిరిజన సమూహం లక్షణాలను వివరించగలరు
- గ్రామీణ పట్టణ సమూహాల మధ్య భేదాలను చూపగలరు
- గ్రామీణ సమూహాన్ని నిర్వచించగలరు
- వివిధ రకాల గ్రామీణ సమూహాలను వివరించగలరు
- భారతదేశంలోని జానపద సంఘాల లక్షణాలను వివరించగలరు.

## 13.1 పరిచయం

ఇంతకు ముందు భాగాల్లో మనం సంఘాలు ఒకదానికొకటి భిన్నంగా కొన్ని అంశాలనుబట్టి ఉంటాయని తెలుసుకున్నాం. ఆ అంశాలు ఇవి- జనాభా ప్రత్యేకతలు (అంటే జనాభా పరిమాణం, జనాభా సాంద్రత వగైరా అంశాలు); భౌగోళిక, ఆవరణశాస్త్ర ప్రత్యేకతలు, (స్థిర నివాస తరహాలు స్థలానికి, మానవునికిగల సంబంధాలు, భూమిని ఉపయోగించటంలో విధాలు); సామాజిక- ఆర్థిక సంస్థలు (జనాభాకు సంబంధించిన ఏక జాతీయత లేదా బహు జాతీయత, ఆర్థిక కార్యకలాపాలు, విధులు

B R A O U

మొదలైనవి); రాజకీయ వ్యవస్థ, మత వ్యవస్థ మొదలైనవీ, ఇంకా ఎన్నో యితర అంశాలూ, సంఘం గురించి సక్రమమైన అవగాహనకు ముందు మనం సంఘంలోని రకాలను స్పష్టంగా గుర్తించగలిగి ఉండాలి. సామాజిక శాస్త్రజ్ఞులు, సామాజిక మానవ శాస్త్రవేత్తలు సాధారణంగా గిరిజన, గ్రామీణ, నగర సంఘాల మధ్య భేదాన్ని గుర్తిస్తారు. ఈ పదాలకు అర్థం యేమిటో చర్చించిన తర్వాత మనం ముందుకు వెళ్లుదాం.

## 13.2 జానపద సంఘం- అర్థం

రాబర్ట్ రెడ్‌ఫీల్డ్ (Robert Redfield) అనే అమెరికా మానవ శాస్త్రవేత్త మెక్సికోలోని యెకటాన్ ప్రాంతంలోని కొన్ని చిన్న గ్రామాల్లాంటి సంఘాల్ని అధ్యయనంచేసి, ఆ అధ్యయనం ఆధారంగా జానపద సంఘాలు అన్న భావనను రూపొందించారు. ఆయన అభిప్రాయం ప్రకారం జానపద సంఘం పరిమాణంలో చిన్నదిగా ఉంటుంది. ఇతర సంఘాలకు దూరమై ఒంటరిగా ఉంటుంది. నిరక్షరాస్యులైన, దృఢమైన ఐక్యతా భావనను కలిగిన ఏక జాతీయులైన ప్రజలతో కూడి ఉంటుంది. వారి జీవిత విధానాలు ఆచారాలతో కూడి ఉంటాయి. వారి ప్రవర్తన కూడా సాంప్రదాయికంగానూ, స్వచ్ఛందంగానూ, చాలవరకు వైయుక్తికంగానూ ఉంటుంది. రక్తసంబంధ బాంధవ్యాలూ దృఢంగా ఉంటాయి. కుటుంబాల సమూహాలు సంఘంలో ప్రధాన క్రియా విభాగాలుగా ఉంటాయి. సంఘ సభ్యుల జీవితాలు మత పరమైనవిగానూ, పవిత్రశక్తులమీద వాళ్ళకున్న విశ్వాసాలవల్ల నడపబడేవిగానూ ఉంటాయి. ఇతర సంఘాలతో పరిమిత సంబంధాలూ, పరిమిత ప్రసార సౌకర్యాలు కలిగి ఉండటం; భౌతికమైన గమనశీలత, మార్కెట్ సంబంధాలూ లేకుండటం సాధింపబడిన లేదా ఆపాదింపబడిన సాంఘిక హోదాలు లేకపోవటం ఈ జానపద సంఘాల లక్షణాలుగా గుర్తించటం జరిగింది. జానపదులు వారి ఆహారాన్ని, వస్తువుల్ని, నివాసాల్ని కూడా తామే ఉత్పత్తి చేసి సమకూర్చుకుంటారు. వారి మధ్య సంబంధాలు ముఖాముఖిగా, వ్యక్తిగతమైనవిగా ఉంటాయి. వారి విజ్ఞానం ఎక్కువ భాగం మౌఖిక సంప్రదాయాల ద్వారా అందజేయబడుతుంది. వారి ప్రాపంచిక దృక్పథం ఆ సంఘాన్ని దాటి ఎక్కువ ప్రసరించదు.

ఇవి జానపద వ్యవస్థలేదా సంఘానికి సంబంధించిన కొన్ని ముఖ్య లక్షణాలు. పైన పేర్కొన్న లక్షణాలను అన్ని గ్రామీణ సంఘాలు, గిరిజన సంఘాలు ప్రదర్శించవన్నది గుర్తించాల్సిన అంశం. పట్టణ స్వభావానికి వ్యతిరేకమైన ఒక జీవిత విధానాన్ని నిర్వచించే లక్ష్యంతో రెడ్‌ఫీల్డ్ 'జానపద' భావనను అభివృద్ధిచేశారు. చిన్నవి; ఏక జాతీయత కలిగినవి, కొంతమేరకు స్వయం సమృద్ధమైనవి; బయటి ప్రపంచంతో సంబంధాలు, గమనశీలత, బహుజాతీయత, పట్టణంగా ఆవిర్భవించే క్రమంలో పరాకాష్ఠదశ మొదలైన కారణాల వల్ల ఇతర సంఘాలతో ఏకాకిత్వం పొందినవి అయిన సంఘాలలో చోటు చేసుకునే మార్పులను గుర్తించేందుకు ఈ జానపద భావన తోడ్పడుతుంది. ఆ విధంగా ఒక 'ఆదర్శరకం'గా ఈ 'జానపద' భావన ఉపయోగపడుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

జానపద సంఘం లక్షణాలేమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 13.3 గిరిజన సంఘం - అర్థం

గిరిజన సంఘం లక్షణాలు, అర్థం గురించి మనం చర్చించే ముందు 'గిరిజన' అనే పదాన్ని నిర్వచించుకోవడం అవసరం. భారతదేశపరంగా - గిరిజన సమూహాలు అంటే- కేంద్రం చేత, రాష్ట్రంచేత

BRAOU

గుర్తించబడి 1950 సం.లోని షెడ్యూల్డు తరగతులకు సంబంధించిన అధ్యక్షుని ఆదేశం ప్రకారం, అందులో చేర్చుకోబడిన కొన్ని సమూహాలు. అయితే ఈ నిర్వచనం పాలనా కార్యకలాపాలను నడవడానికి ఉద్దేశింపబడింది. అంతేగాని విద్యేక నిర్వచనంగా ఇది ఉపయోగపడదు. ఉదాహరణకు 'షెడ్యూల్డు గిరిజను'ల క్రింద చేర్చబడిన అన్నీ సమూహాల్లోనూ కొన్ని కుల సమూహాలుగా కూడా వ్యవహారంలోకి వచ్చాయి. కాబట్టి- అవి అన్ని సామాజిక మానవశాస్త్రపరమైన భావనల్లో గిరిజన సమాజ లక్షణాలను ప్రదర్శించవు. ఇప్పుడు గిరిజన తెగ అంటే ఏమిటి? గిరిజనులంటే ఎవరు? అన్నవి ప్రధానమైన ప్రశ్నలు. వీటి గురించిన కొన్ని దృక్పథాలను మనం పరిశీలిద్దాం.

## 1. ఆంద్రెబెటిల్లె నిర్వచనం

గిరిజన సంఘం రాజకీయపరమైన, భాషాపరమైన హద్దులూ, అస్పష్టంగా నిర్వచింపబడ్డ సాంస్కృతిక హద్దులూ కలిగి ఉంటుంది. ఇంకా యీ సంఘం సామాజిక అంతరువులున్నది లేకుండానూ, రక్త-సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. డి.ఎన్. మజుందార్ నిర్వచనం చాలా సమగ్రమైంది. అది యీ విధంగా ఉంటుంది:

"గిరిజన తెగ ప్రాదేశికమైన సంబంధం కలిగిన ఒక సామాజిక సమూహం. ఇది అంతర్వివాహ పద్ధతిని కలిగి ఉంటుంది. ఏ కార్యంలోనూ ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండదు. వంశపారంపర్యంగాగాని మరో విధంగాగాని, గిరిజన అధికారులచేతగాని పాలింపబడుతుంది. ఒకే భాషను లేదా మాండలికాన్ని కలిగి ఉంటుంది. గిరిజన తెగల లేదా కులాలలోనిసాంఘిక దూరాన్ని గుర్తిస్తుంది. కాని, కుల స్వరూపంలో గల సాధారణమైన చెడులక్షణాలను కలిగి ఉండదు. గిరిజన సంప్రదాయాల్ని, నమ్మకాల్ని, ఆచారాల్ని పాటిస్తుంది. తమవికాని పరాయి భావాలనుతమ స్వభావంలోనివిగా స్వీకరించే విషయంలో మాత్రం నిక్కచ్చిగా ఉంటుంది. జాతి భేదాలకి సంబంధించినంత వరకూ ఏకజాతీయతను గురించి, ప్రాదేశిక వ్యవస్థ గురించిన స్పృహను కలిగి ఉంటుంది."

ఆ విధంగా పై రెండు నిర్వచనాలూ ప్రాదేశిక బాంధవ్యం, సాంస్కృతిక విధులు, భాష, ఏకజాతీయత మొదలైన అంశాల ప్రాధాన్యతను నొక్కి చెపుతున్నాయి. గిరిజన లేదా గిరిజనసమూహాల లక్షణాలైన, యితర సంఘాల నుండి ఏకాకిత్వం, సర్వ మానవ సమత్వ నియమాలూ, రక్తసంబంధం వీటి మీద సామాజిక స్వరూపం ఆధారపడి ఉంటుంది. కొంతమంది సామాజిక శాస్త్రవేత్తలు గిరిజన తెగల సాపేక్ష ఏకాకిత్వం ఒకే స్థాయిలో ఉండదనీ, ఏక జాతీయత కూడా ఒకే పరిమితిలో ఉండదనీ, సర్వమానవ సమతా భావన ఒకే రకమైన స్థాయిలో ఉండదనీ ఎత్తి చూపారు. గిరిజన సంఘాల మధ్య భేదాలు ఏక జాతీయతా స్థాయిలో భేదాలపైనా, ఇతర సంఘాల నుండి సాపేక్ష ఏకాకిత్వంపైనా, సామాజిక ఆర్థిక వ్యవస్థలోని సంకీర్ణతపైనా ఆధారపడి ఉంటాయి. ఇప్పుడు, గిరిజన సంఘాల సాధారణ లక్షణాలను గురించి చర్చిస్తూ అవసరమైనంత మేరకు వాటి తేడాలను గుర్తిద్దాం.

BRAOU

## 13.3.1 గిరిజన సంఘం-లక్షణాలు

### 1. అల్ప పరిమాణం సంఘం

సంపూర్ణ పరిమాణం పృష్ట్యా భారతదేశంలో గిరిజన సంఘాలూ ఒకదానితో ఒకటి విభేదిస్తాయి. అల్ప పరిమాణానికి ఉదాహరణం కేవలం 19మంది సభ్యులు మాత్రం ఉన్న అండమానీయులు, అధిక పరిమాణానికి ఉదాహరణం నాలుగు మిలియన్ల సభ్యులుగల గోండ్లు. ఈ విధమైన తేడాలను మనం ఇతర దేశాల్లోనూ గమనించవచ్చు. ఇక్కడ చూడాల్సింది ప్రాదేశిక విభాగాలుగా గిరిజన సంఘాల పరిమాణం సంగతి. అంతేగాని ఆ సంఘాల సంపూర్ణ పరిమాణం విషయం ముఖ్యం కాదు. గ్రామీణ, నగర సంఘాలకంటే గిరిజన సంఘాలు ఇంచుమించు చిన్న వనే చెప్పాలి. ప్రత్యేకించి కొండలమీదా, అడవుల్లోనూ నివసిస్తూ వేట, ఆహార సేకరణమీద ఆధారపడ్డ గిరిజన సంఘాలుపరిమాణంలో గిరిజన సంఘాల కన్నా చిన్నవై ఉంటాయి.

## 2. ప్రాదేశిక సంబంధం, భౌగోళిక ఏకాకిత్వం

స్థానికమైన ప్రదేశాలకి సంబంధించిన గుర్తింపుస్థాయి గిరిజనేతర సంఘాలకన్నా గిరిజన సంఘాలలో ఎక్కువ ఉంటుంది. అందుకు చాలా కారణాలూ ఉన్నాయి. ఎ. వారిగమనశీలత తక్కువగా ఉంటుంది. బి. బయటి ప్రపంచంతో వారి సంబంధం పరిమితంగా ఉంటుంది. లేదా వారు ప్రపంచంతో సంబంధం లేకుండా ఏకాకిత్వంలో కొనసాగుతుంటారు. రాజ్యసంబంధిత కార్యకలాపాల విస్తరణవల్ల, వలస స్థాపనలవల్లా, ప్రవాసంవల్లా ఈ రోజుల్లోగిరిజన సంఘాలకు ఇతర ప్రపంచంతో సంబంధాలు అభివృద్ధి అవుతున్నాయి.

## 3. ఏకజాతీయుత

ఇతర సంఘాల రకాలకన్నా గిరిజన సంఘాలు, భాష, మతం సంస్కృతి ఆర్థికవ్యవస్థల దృష్ట్యా ఎక్కువజాతీయతను కలిగి ఉన్నాయి.

### ఎ. భాష

ఇతర సంఘాల మాదిరిగా కాకుండా గిరిజన సంఘాల భాషగానీ, లేదా మాండలికంగానీ ఒక్కటిగానే ఉంటుంది. నగర సంఘాలు సాధారణంగా విభిన్న భాషా సమూహాలకు చెందిన ప్రజలను కలిగి ఉంటాయి. గ్రామ సంఘాలూ ఒకటికన్నా ఎక్కువ భాషా సమూహాలని కలిగి ఉండవచ్చు (ఉత్తర భారతదేశ గ్రామాల్లోని హిందీ, ఉర్దూ, పంజాబీ మాట్లాడే సమూహాలు), కొన్ని గిరిజన సంఘాలలో మాత్రం వేరేప్రాంతంనుండి ప్రవాసంవచ్చి, వారి మాతృ భాషనే మాట్లాడుతున్న కొంతమంది ఉండవచ్చు. కాని అలాంటి సంఘటనలు చాలా తక్కువ. గిరిజన భాషల్లో చాలావరకు లిపిలేని భాషలే ఉండటం వల్ల గిరిజనులు తరచుగా నిరక్షరాస్యులుగా పరిగణింపబడుతుంటారు.

### బి. మతం

మతపరంగా చూసినపుడూ చాలా గిరిజన సంఘాలు ఏక జాతీయుత కలిగినవిగా పరిగణింపబడతాయి. గిరిజనుల మతంలో ముఖ్య అంశాలు; మత నమ్మకాల్లో భాగంగా ఆత్మల గురించీ, దయ్యాల గురించీ భావాల ప్రాబల్యం, పితృపూజ; మతానికితంత్రానికి మధ్య గాఢ సంబంధం; క్షుద్ర మాంత్రిక విద్యలు; కుటుంబం, ఆర్థికవ్యవస్థ, రాజ్యవ్యవస్థ మొదలైన సామాజిక స్వరూపానికి సంబంధించిన అంశాలతో మతానికి ఉన్న సాన్నిహిత్యం.

### సి. సంస్కృతి

గిరిజనుల జీవితంపూర్తిగా మతాచారాలతో నిండి ఉంటుంది. పుట్టుకా, వివాహం, చావూ, ఇలా ఇతర సామాజిక ఆర్థిక కార్యకలాపాలన్నీ కూడా మతాచారాలపరంగానే మనం గుర్తింపవచ్చు. ఈ అంశంలో గ్రామీణ సంఘానికి, గిరిజన సంఘానికి మధ్య ఎక్కువ తేడా లేదు. జానపద విజ్ఞానం, జానపద గేయాలు, నృత్యాలు, జానపద కథలు మొదలైన అంశాలు గిరిజన జీవితంలోనే చాలా ముఖ్యమైనవి గిరిజనేతర సంఘాలలో యివి కనిపించవు. గిరిజనుల నమ్మకాలూ, ఆచరణ పద్ధతులూ మొదలైనవి తరాలనుండి మారకుండానే ఉన్నాయి.

### డి. ఆర్థికవ్యవస్థ

గిరిజన సంఘ సభ్యులు చాలావరకు వేటగాళ్ళుగానో, ఆహార సేకరణ చేసేవారుగానో, తోటలను పెంచే కార్యక్రమాల్లో పాల్గొనేవారుగానో పోడు వ్యవసాయదారులు (Shifting cultivators)గానో జీవనాన్ని కొనసాగిస్తుంటారు. పోడు వ్యవసాయం, కొట్టివేత- కాల్చివేత వ్యవసాయంగానూ (slash- and- burn) గొడ్డలివ్యవసాయంగానో (axe cultivation) కూడా వ్యవహరింపబడుతుంది. ఈ విధానంలో కొంత భూభాగాన్ని కాల్చి తీర్చడం ఉంటుంది. తరువాత పైరువేస్తారు. ఓ సంవత్సరం దాకా ఫలితాన్ని అనుభవిస్తారు. తరువాత అలాగేవదిలి వెళ్ళిపోతారు. అందువల్ల భూసారం మళ్ళీ ఉపయోగించుకోవచ్చు. ఈ వ్యవసాయం చాలా చిన్న తరహాలో సాగుతుంది. వారి సాంకేతిక విజ్ఞాన అభివృద్ధి స్థాయి తక్కువ కావడం వల్ల వారుపయోగించే పనిముట్లు కూడా సామాన్యమైనవిగానే ఉంటాయి. ప్రత్యేక హక్కులకు సంబంధించిగానీ, ఆస్తికి సంబంధించిగానీ వారిలో వ్యత్యాసాలు లేవు. చాలా సామాన్యమైన

BRAOU

శ్రమవిభజన పద్ధతిని కలిగి ఉంటాయి. ఈ కారణాల వల్ల విభాగాలు సర్వమానవసమత్వం కలిగినవిగా పరిగణింపబడుతున్నాయి. ప్రధాన నాయకత్వ స్థాయిని లేదా ఆదిమగణ రాజ్యస్థాయిని సాధించిన గిరిజన సమూహాలు మాత్రం సంకీర్ణమైన శ్రమవిభజన పద్ధతులను, సామాజిక అంతరువులను కలిగి ఉన్నాయి.

## 4. సామాజిక వ్యవస్థ

గిరిజన సామాజిక వ్యవస్థ తెగ ఏకశాఖీయమైన సంతతి- అంటే పితృ సంబంధమైన లేదా మాతృసంబంధమైన అనువంశీకులమని నమ్మే సభ్యులు, రక్త సంబంధం (సంతతి లేదావివాహసంబంధాల ఆధారంగా తరగతులుగా వర్గీకరింపబడిన ప్రజలు), అనే రెండు అంశాలమీదా ఎక్కువగా ఆధారపడింది. ఒక గిరిజన జాతిలో ఎన్నో తెగలుండవచ్చు. చాలా తెగలు ఆరాధనా ప్రతీకను కలిగి ఉంటాయి. ఆ ప్రతీకలు ఒక ప్రత్యేకమైన మృగ జాతికో, వృక్షజాతికోలేదా ప్రకృతిసంబంధమైన వాటికో సంబంధించి ఉంటాయి. వాటితో ప్రత్యేక సంబంధాన్ని నెలకొల్పుకొని వాటిని పవిత్రంగా కొన్ని తెగలుపరిగణిస్తుంటాయి. గిరిజన జాతి ఎప్పుడూ అంతర్వివాహ పద్ధతినే కలిగి ఉంటుంది.

సంఘ సభ్యుల మధ్య స్థాయిలో భేదానికివయస్సు ఆధారం. సంఘంలోసభ్యుల పాత్ర ప్రత్యేక హక్కుల కేటాయింపుకు ఈవిధమైన వయస్సు తేడాలే ఆధారం. ఆ రకంగా హోదాలు కూడా ఆపాదింపబడినవే అయి ఉంటాయి. సభ్యుల ప్రవర్తన వ్యక్తులవల్ల కాకుండా ఆసక్తులనుబట్టి నిర్దేశింపబడుతుంది. ఇదిసంఘంలోని ఏకీభావాన్ని ఎక్కువ చేస్తుంది.

## 5. రాజకీయ వ్యవస్థ

నాయకులూ, పంచాయతీ వ్యవస్థలూ కాకుండా ఖచ్చితమైన రాజకీయ వ్యవస్థ ఏ గిరిజన సంఘానికీ లేదు. సామాజిక నియంత్రణ, సమైక్యత ఎక్కువగా రక్త సంబంధం ద్వారానూ, కుటుంబం ద్వారానూ సాధింపబడతాయి. గిరిజన సంఘాలలోని భాగాలు కూడా వాటి అధికారం దృష్ట్యా పరస్పరం సమానంగానే ఉంటాయి. కాని ఆర్థికపరంగా అధిక తేడాలను సాధించిన గిరిజన సమూహాలలో చాలా సంకీర్ణమైన రాజకీయ వ్యవస్థ ఉంటుంది. కేంద్రీకృత నాయకత్వం ఉంటుంది. రాజుల సమూహాలూ ఉంటాయి. రాజహోదా ఇతర సంఘ సభ్యులకన్నా హెచ్చుస్థాయిలో ఉంటుంది. అతని అధికారం వంశపారంపర్యమైంది. ఆ అధికారం వివిధ సామాజిక అంశాలకూ చాలావరకు వాస్తవమై ఉంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

గిరిజన సమూహాన్ని నిర్వచించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

గిరిజన సంఘం లక్షణాలేమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 13.4 గ్రామీణ సంఘాలు

గ్రామీణ సంఘాలను పట్టణ సంఘాలతో పోల్చటం వల్ల బాగా అర్థం చేసుకోవచ్చు. కింద పేర్కొంటున్న అంశాలలో గ్రామీణ సంఘాలనుపట్టణ సంఘాలతో పోల్చడం జరిగింది.

B R A O U

## 13.4.1 గ్రామీణ సంఘం-నిర్వచనం

ఇంతకుముందు చెప్పినట్లుగానే జానపద సంఘ లక్షణాలను కొన్నిటిని గ్రామీణ సంఘాలూ ప్రదర్శిస్తాయి. కాని ఆ లక్షణాల స్థాయి ఏక జాతీయతా మీదా, సంఘం పరిమాణం మీదా, సామాజిక ఆర్థికపరమైన, రాజకీయ పరమైన, సంస్థాగత సంకీర్ణత మీదా ఆధారపడి ఉంటుంది. పట్టణ సంఘాలతో పోలుస్తూ, గ్రామీణ సంఘాల లక్షణాలను కొన్నిటిని గిరిజన సంఘ లక్షణాలతో కలిపి మనం గుర్తించాం. ఇంతకు ముందు చేసిన చర్చల నేపథ్యం వెలుగులో గ్రామీణసంఘాన్ని మనం ఎలా నిర్వచిస్తాం? గ్రామీణ సంఘాన్ని ఇలా నిర్వచించవచ్చు: చిన్నదైన, తక్కువ జనసాంద్రత కలిగిన, సామాజిక, ఆర్థిక, భాషా సంస్కృతుల దృష్ట్యా ఎక్కువ ఏకజాతీయత ఉన్న మానవ స్థిర నివాస స్థానం. గిరిజన సంఘాలతో కొన్ని విషయాల్లోసాదృశ్యం కలిగి ఉన్నా, గ్రామీణ సంఘాలు యిటు పట్టణ సంఘాలకన్నా, అటు గిరిజన సంఘాలకన్నా భిన్నమైన స్వరూపం కలిగి ఉంది.

## 13.4.2 గ్రామీణ, పట్టణ సంఘాలమధ్య భేదాలు

సామాజిక, సామాజిక మానవశాస్త్ర సంబంధ రచనల్లో జానపద, గ్రామీణ సంఘాలు పట్టణ సంఘాలతో పోల్చబడ్డాయి. ఈ రెండు రకాల సంఘాల మధ్య ముఖ్యమైన భేదాలు ఎనిమిది ప్రత్యేక అంశాలమీద ఆధారపడి కనిపిస్తాయి. అవి 1. వృత్తిపరమైన స్వరూపం, 2. పరిసరాలు, 3. సంఘంలోని జనాభా పరిమాణం, 4. జనసాంద్రత, 5. జనాభాయొక్క ఏక జాతీయత లేదా బహుజాతీయత, 6. సామాజికమైన విభేదాలు, అంతరువులూ, 7. సామాజిక గమనశీలత, 8. సామాజిక పరస్పర చర్య, ఇతరమైన విభేదాలనూ కొన్నిటిని గుర్తించవచ్చు. కానీ అవి కూడా పైనపేర్కొన్న ఏ ఒక ప్రత్యేక అంశంపైనో ఆధారపడినవే అయి ఉంటాయి. గిరిజన (జానపద) గ్రామీణ సంఘాలు కొంతవరకు ఈ పైన పేర్కొన్న అంశాలమీద ఆధారపడి విభేదిస్తూన్నాయన్నది వాస్తవం. కాని మన ప్రధాన ఉద్దేశం ఒక పక్క గ్రామీణ, గిరిజన సంఘాల మధ్య, మరొపక్క గిరిజన, పట్టణ సంఘాల మధ్య కనిపించేపెద్ద తేడాలను గుర్తించటం.

### 1. వృత్తిపరమైన స్వరూపం

జానపద- గ్రామీణసంఘాలలో వృత్తి స్వరూపం, వ్యవసాయం, చేపలు పట్టడం, తోటలు పెంచడం మొదలైన ప్రాథమిక కార్యకలాపాలతో కూడుకుని ఉంటుంది. అయితే పోలికలో పట్టణ సంఘాల్లో రెండవస్థాయి కార్యకలాపాలు ప్రాముఖ్యం వహించడం గమనించవచ్చు. ఎందుకంటే ప్రాథమిక కార్యకలాపాలు ప్రాముఖ్యం వహించడం గమనించవచ్చు. ఎందుకంటే ప్రాథమిక కార్యకలాపాలకు చాలా విశాలమైన భూప్రాంతం కావలసి ఉంటుంది. కాబట్టి జానపద- గ్రామీణ సంఘాలు చిన్నవిగానూ ఉండక తప్పదు. వృత్తిపరమైన అనుసరణలు పుట్టుకతోగాని, వంశపారంపర్యం వల్లగాని నిర్ణయించబడతాయి. ఇళ్లలోనే యువ సభ్యులకు ఈ వృత్తిపరమైన శిక్షణ కూడా ఇవ్వబడుతూ ఉంటుంది. ప్రాథమిక కార్యకలాపాల స్వభావంలో మార్పు లేకపోవటంవల్ల వీరికి నియతమైన శిక్షణ ఏమీ అక్కరలేదు.

### 2. పరిసరాలు

జానపద- గ్రామీణ సంఘాలు సాంకేతికంగా చాలా తక్కువ స్థాయిలో ఉండడం వల్ల వారి కార్యకలాపాలు ముఖ్యంగా ఆర్థిక సంబంధమైనవి ప్రకృతి, పరసరాలచేత ఎక్కువగా ప్రభావితమవుతూ ఉంటాయి. అందుకే ప్రకృతికి సంబంధించిన మతాచారాలను వారు నిర్వర్తిస్తుంటారు. ఈ సంఘాల్లోని ప్రజలు జరుపుకునే చాలా పండుగలు ప్రకృతిపరమైన ఋతువుల మార్పును సూచించేవిగా ఉంటాయి.

### 3. సంఘంలోని జనాభా పరిమాణం

పట్టణ సంఘాలతో పోలిస్తే, జానపద గ్రామీణ సంఘాల్లోని జనాభా పరిమాణం చాలా తక్కువ. కొన్ని డజన్ల సభ్యులు మాత్రం కలిగిన గిరిజన సంఘాల నుండి వేలాది మంది నివసించే పెద్ద గ్రామాల వరకూ జనాభా పరిమాణం దృష్ట్యా చాలా తేడాలను మనం గుర్తించవచ్చు.



BRAOU

## 4. సంఘంలో నివసించే జనసాంద్రత

గిరిజన గ్రామీణ సంఘాలు తక్కువ జనసాంద్రతను కలిగి ఉంటాయి. పట్టణ సంఘాలు మాత్రం చాలా ఎక్కువ జనసాంద్రతను కలిగి ఉంటాయి.

## 5. సంఘంలోని ప్రజల ఏకజాతీయత లేదా బహుజాతీయత

కుల, మత, భాషా సంస్కృతుల దృష్ట్యా పట్టణ సంఘాలలోని ప్రజల్లోకన్నా, జానపద గ్రామీణ సంఘాల్లోని ప్రజల్లో ఎక్కువ ఏక జాతీయత ఉంటుంది. ఏక జాతీయతా స్వభావం ఉండటంచేత జానపద, గ్రామీణ సంఘాల్లోని ప్రజలు ఇతర సంస్కృతుల గురించి ఏమీ తెలియకుండా, సంప్రదాయ బద్ధులై, మార్పుకు వ్యతిరేకులై ఉంటారు. పట్టణ సంఘాల్లో భిన్న ప్రమాణాలూ విలువలూ మధ్య ఉండే ఘర్షణ జానపద గ్రామీణ సంఘాల్లో ఉండదు. అందుకువారు సాంస్కృతిక, మనస్తత్వ సంబంధమైన లక్షణాల్లో ఒక విధమైన సారూప్యతను కలిగి ఉండటమే కారణం. అంతే కాకుండా సాంప్రదాయక సామాజిక విభాగాలు సంఘ సభ్యుల మీద నియంత్రణను కూడా చెలాయిస్తాయి.

## 6. సామాజికమైన తేడాలూ, అంతరువులూ

సామాజికమైన తేడాలూ, అంతరువుల స్థాయీ, జానపద గ్రామీణ సంఘాల్లో తక్కువగా ఉంటాయి. అవి ఏకజాతీయతను కలిగి ఉండడమూ, ఆ సామాజిక స్వరూపాల్లో సంకీర్ణత లేకపోవడమూ అందుకు కొంత కొంత కారణాలుకావచ్చు. గిరిజన సంఘాల్లో తేడాలకి ఆధారాలు వయస్సూ, స్త్రీ పురుష విభక్షతా మాత్రమే. గ్రామీణ సంఘాల్లో తేడాలకు, అంతరువులకు ఆధారాలు, ప్రత్యేకించి భారత దేశంలో వయస్సూ, స్త్రీ పురుష విభక్షత మాత్రమే కాకుండా, కులం, భూ యాజమాన్యం, వృత్తి మొదలైనవీనూ. సంపద, హోదాలకి సంబంధించిన తేడాలు నగర సంఘాల్లోకన్నా గ్రామీణ సంఘాల్లో తక్కువ. సామాజికమైన పాత్రలో సభ్యుల ప్రావీణ్యస్థాయి, శ్రమవిభజన స్థాయి గ్రామీణ సంఘాల్లో తక్కువగానే ఉంటుంది.

## 7. సామాజిక గమనశీలత

వృత్తిపరమైన ఉత్పాదనల మధ్యనూ, ఉత్పాదనల్లోనూ అవకాశాలు; సామాజిక గమనశీలత, గ్రామీణ సంఘాల్లో తక్కువగా ఉంటాయి. ఎందుకంటే భూసాలభ్యం, ప్రజల వృత్తులూ భారతదేశ పరిస్థితి ప్రకారం చాల వరకు పుట్టుకా, కులాల చేత నిర్ణయింపబడుతాయి.

## 8. సామాజిక పరస్పర చర్యల క్రమం

జానపద గ్రామీణ సంఘాల్లో మానవ సంబంధాలు ముఖాముఖిగానూ, ఎక్కువ వైయుక్తికమూ, ఆత్మీయమూ అయినవిగానూ ఉంటాయి. ప్రత్యేక వ్యక్తులుగా కన్న కుటుంబ సంబంధంగా, రక్త సంబంధం దృష్ట్యా, సభ్యులు గుర్తింపబడుతుంటారు. సంప్రదాయాలూ, హృదయ దౌర్బల్యాలూ, కొన్నిపవిత్ర అంశాల్లో విశ్వాసాలు మొదలైనవన్నీ వారిప్రవర్తనను నిర్దేశిస్తాయి.

## 13.4.3 గ్రామీణ సంఘాల్లో రకాలు

పరిమాణానికి, సంఘ స్థిరత్వానికి, ఆవరణశాస్త్ర లక్షణాలకు (ఇది కూడా సామాజిక స్వరూపాన్ని ప్రభావితం చేస్తుంది). సామాజిక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి, గ్రామీణ సంఘాల్లోనే, లేదా గ్రామాల్లోనే చాలా తేడాలుంటాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

గ్రామీణ, పట్టణ సంఘాల మధ్య భేదాలేమిటి?

....................................................................................................

....................................................................................................

B R A O U

**భారతదేశంలోని గ్రామీణ సంఘాల కొన్ని లక్షణాలు**

భారతదేశంలో 5,70,000 గ్రామాలున్నాయి. దేశ జనాభాలో 75శాతం మంది వాటిలో నివసిస్తున్నారు. విభిన్న నివాస స్థలాల్లో ఉండేవాళ్ళ సంఖ్య కొన్ని డజన్లనుంచి, 10,000 మంది దాక ఉంది. కొన్ని విశాలమైన గ్రామాలు పట్టణ లక్షణాలేవీ లేకుండా ఉన్నాయని దీని అర్థం. ఆ విధంగా, పట్టణీకరణకు పరిమాణం అన్నది ముఖ్యఅంశమైనా, ఆ అంశం ఒక్కటే పట్టణీకరణకు కారణం అవదు.

సంఘ స్థిరత్వాన్ని ఆధారం చేసుకుని గ్రామాలు 3వర్గాలుగా విభజింపబడ్డాయి. అవి (ఎ) ప్రజలు కొన్ని నెలలు నివసించి మళ్ళీ మరో తావుకు తరలి వెళ్ళిపోయే ప్రవాసాత్మక వ్యవసాయ గ్రామాలు (బి) భూసారం నశించేవరకు కొన్ని సంవత్సరాలు మాత్రం నివసించి తరలివెళ్ళిపోయే వ్యవసాయ గ్రామాలు (సి) ప్రజలు తరాల పర్యంతం నివసించే స్థిరనివాస గ్రామాలు.

ఆవరణశాస్త్ర లక్షణాల మీద ఆధారపడి గ్రామాలను మూడు తరగతులుగా విభజింపవచ్చు. ఎ. చుట్టూ వ్యవసాయ భూములతోనూ, క్రిక్కిరిసిన ఇండ్లు కలిగిన కేంద్రిత గ్రామాలు బి.నిర్దిష్ట ప్రమాణాలతో నిర్మించబడిన స్థిర నివాసాలు, ఇళ్ళ మధ్య సరిహద్దులాంటి గుర్తుతోనూ లేదా లేకుండానూ నిర్మించబడిన స్థిర నివాసాలు. ప్రతి ఇంటి చుట్టూ సాధారణంగా తోట ఉంటుంది. ఇలాంటి ఇళ్లు కేరళలో ఉన్నాయి. సి. ఎటువంటి సరిహద్దుల్లాంటి చిహ్నాలూ ఇళ్ళ మధ్య లేకుండా కొండలమీద కట్టబడిన చిన్న గృహ సముదాయం.

సామాజిక ఆర్థికవ్యవస్థను ఆధారం చేసుకొని కూడా గ్రామాలను వర్గీకరించవచ్చు. ఉదాహరణకు భారతదేశంలో ఒకే కులానికి సంబంధించినవారు ఉన్న గ్రామాలు (ఉదా. చేపలు పట్టేవాళ్ళు నివసించే గ్రామాలు), అనేక కులాల, మతాలవారు ఉన్నగ్రామాలు మనం చూడవచ్చు. ప్రధానంగా వ్యవసాయం మీదనో, లేదా కేవలం చేపలుపట్టే వృత్తిమీదనో ఆధారపడిన గ్రామాలు ఉన్నాయి. ఇటీవలి కాలం వరకు భారతదేశంలో గ్రామాలు ప్రధానంగా రెండు తరగతులకు చెందినవై ఉండేవి. 1. భూమి వ్యవసాయదరులదే అయిన గ్రామాలు 2. వ్యవసాయదారులు కేవలం కౌలుదారులుగానూ, భూమి అంతా జమీందారులకే చెందినదిగానూ ఉన్న గ్రామాలు. గ్రామ సామాజిక ఆర్థిక స్వరూపం మీద దీని ప్రభావం గణనీయమైంది.

BRAOU

## 13.5 సారాంశం

ఈ భాగంలో వివిధ రకాల సంఘాలను గురించి తెలుసుకున్నాం. గిరిజన, జానపద గ్రామీణ సంఘాలను గురించి తెలుసుకున్నా, జానపద సంఘం పరిమాణంలో చిన్నదిగా ఉంటుంది. ఇతర సంఘాలకు దూరమై ఏకాకిత్వాన్ని పొంది ఉంటుంది. నిరక్షరాస్యులైన, దృఢమైన ఐక్యతా భావనను కలిగిన ఏక జాతీయులైన ప్రజలతో కూడి ఉంటుంది. చిన్నదైన, తక్కువ జనసాంద్రత కలిగిన, సామాజిక, ఆర్థిక, భాషా సంస్కృతుల దృష్ట్యా ఎక్కువ ఏకజాతీయత ఉన్న మానవ స్థిర నివాస స్థానం గ్రామీణ సంఘం.

## 13.6 పదకోశం

గ్రామీణ సంఘం : గ్రామీణ సంఘం పరిమాణంలో చిన్నదై, తక్కువ జనసాంద్రత కలిగి, సామాజిక, ఆర్థిక, భాషా సంస్కృతుల దృష్ట్యా ఎక్కువ ఏక జాతీయత కలిగి ఉంటుంది.

## 13.7 చదవదగిన గ్రంథాలు


1. Robert Redfield : Folk Society
2. Vidyabhushan & Sachdeva : An Introduction to Sociology
3. Ogburn & Nimkoff : A Handbook of Sociology
4. MacIver : Sociology


## 13.8 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. గ్రామీణ సంఘం లక్షణాలను వివరించండి
2. గ్రామీణ, గిరిజన సంఘాల మధ్య తేడాలను వివరించండి

**II. ఈ కింది ప్రశ్నలకు 10 పంక్తులలో జవాబులు రాయండి.**

1. జానపద సంఘాన్ని నిర్వచించండి
2. గిరిజన సంఘం సామాజిక వ్యవస్థ

BRAOU

# భాగం-14 : పట్టణ సంఘం

విషయక్రమం


14.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

14.1 పరిచయం

14.2 పట్టణ సంఘం - నిర్వచనం

14.3 పట్టణ సంఘం - లక్షణాలు

14.4 పట్టణత్వం భావన

14.5 పట్టణీకరణ - పట్టణాభివృద్ధి భావనలు

14.6 పట్టణ సంఘాల అభివృద్ధికి కారణాలు

14.6.1 వ్యవసాయపరమైన మిగులు

14.6.2 సాంకేతిక విజ్ఞాన అభివృద్ధి

14.6.3 సామాజిక, రాజకీయ సంస్థల అభివృద్ధి

14.7 పట్టణ సంఘాల్లో రకాలు

14.7.1 పరిమాణం మీద ఆధారపడిన వర్గీకరణ

14.7.2 సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ మీద ఆధారపడిన వర్గీకరణ

14.7.3 సాంకేతిక విజ్ఞాన ఆధారంగా వర్గీకరణ

14.7.4 విధుల మీద ఆధారపడిన వర్గీకరణ

14.8 పట్టణ సంఘాల విధులు

14.9 పట్టణ సంఘాల సమస్యలు

14.9.1 మురికివాడలు (Slums)

14.9.2 కాలుష్యం (Pollution)

14.9.3 నేరం (Crime)

14.9.4 మానవ వర్గాల్లో అంతర్ ఘర్షణలు

14.10 సారాంశం

14.11 పదకోశం

14.12 చదవదగిన గ్రంథాలు

14.13 నమూనా ప్రశ్నలు


## 14.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

పట్టణ సంఘాన్ని ఇతర సంఘాల రకాలనుంచి విలక్షణమైందిగా గుర్తిస్తూ పట్టణ సంఘాల రకాలను, లక్షణాలను, విధులను, పట్టణత్వం, పట్టణీకరణ, పట్టణాభివృద్ధి భావములను గురించి పరిచయం చేయటం ఈ భాగం ముఖ్యోద్దేశం.

BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు

- పట్టణ సంఘాన్ని నిర్వచించగలరు
- పట్టణ సంఘాల లక్షణాలను గుర్తించగలరు
- పట్టణాభివృద్ధికి కారణాలను వివరించగలరు
- పట్టణ సంఘాల విధులను వివరించగలరు
- వివిధ రకాల పట్టణ సంఘాలను వివరించగలరు
- పట్టణ సంఘాల సమస్యలను వివరించగలరు

## 14.1 పరిచయం

కిందటి భాగంలో మనం వొకపక్క గ్రామీణ, జానపద సంఘాలను గురించి, మరో పక్క వాటికీ పట్టణ సంఘాలకూ ఉన్న తేడాలను గురించీ తెలుసుకొన్నాం. ఈ పాఠంలో మనం పట్టణ సంఘం గురించి, పట్టణ సంఘానికి సంబంధించిన వివిధ భావనలను గిరించి విపులంగా చర్చించుకుందాం.

ఆధునిక మానవుని చరిత్రలో గిర్తించదగిన ప్రధాన అంశాల్లో పెద్ద ఎత్తున జరుగుతున్న పట్టణాభివ్రద్ధి కూడా ఒకటి. గత రెండు శతాబ్దాల్లో ప్రపంచం నలుమూలలా అత్యంత వేగంతో పట్టణాభివృద్ధి జరగడం గమనార్హం. 20వ శతాబ్దిలో దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికాల్లో చాలా పట్టణ కేంద్రాలు పెద్ద నగరాలుగా పరిణామం చెందాయి. 18, 19వ శతాబ్దాల్లో ఉత్తర అమెరికా, యూరోపులలో కూడా అదే జరిగింది. గ్రామాలు, వ్యవసాయం, ప్రధానంగా ఉన్న దేశాలు; పట్టణాలుగా, వ్యవసాయేతరమైనవిగా తయారుకావడానికి దారితీయడమేగాక ఎన్నో సామాజికమైన మార్పులకు కూడా ఇది కారణం అయింది.

## 14.2 పట్టణ సంఘం - నిర్వచనం

పట్టణ సంఘాన్ని పరిశీలించటంలో చాలా పద్ధతులున్నాయి. జనాభా దృష్టితోచూసినపుడు పట్టణ సంఘాలు విశాలసాంద్రజననివాసాలు. ఇతర సంఘాల రకాల నుంచి పట్టణ సంఘాన్ని గుర్తించడానికి ఆర్థికశాస్త్రవేత్త వృత్తిపరమైన, ఆర్థికపరమైన స్వరూపాల్నే ప్రమాణంగా తీసుకుంటాడు. పరిమాణంతో సంబంధం లేకుండా వ్యవసాయేతరమైన, వృత్తిపరమైన ఆర్థికపరమైన స్వరూపాన్ని కలిగిన ఏ సంఘాన్నైనా పట్టణ సంఘం అనవచ్చు. సామాజిక శాస్త్రపరమైన పట్టణ సంఘం నిర్వచనానికి, జనాభా ఆర్థిక స్వరూపం ముఖ్యమైన ప్రమాణాలు. ఎందుకంటే, ఇవి సామాజిక వ్యవస్థపై, సామాజిక పరస్పర చర్యపై బలమైన ప్రభావాన్ని కలిగిస్తాయి. లూయిస్ విర్త్(Louis Wirth) బహుజాతీయమైన, పెద్ద మానవ నివాసస్థలంగా పట్టణాన్ని నిర్వచింపవచ్చని అభిప్రాయపడ్డారు. జనాభా సామాజిక, ఆర్థిక సాంస్కృతిక భిన్నత్వమూ వైధర్మ్యంలో ఉన్న అంశాలే.

## 14.3 పట్టణ సంఘం - లక్షణాలు

సొరొకిన్ (Sorokin), జిమ్మెర్మేన్(Zimmenrman)ల అభిప్రాయంలో పట్టణ సంఘం ఏకైక ప్రధానలక్షణం వృత్తిపరమైంది. ఇతరమైన లక్షణాలన్నీ వ్యవసాయేతర వృత్తుల పర్యవసానంగా ఏర్పడ్డవే ఉత్పత్తి, వర్తక వాణిజ్యాలు మొదలైన సేవలు. ఉదాహరణకు పరిపాలన, రవాణా, విద్యా సంబంధమైనటువంటి వివిధ వ్యవసాయేతర వృత్తులకు పట్టణ సంఘాలు కేంద్రాలుగా ఉంటాయి. నివసించే చోటు, పనిచేసే చోటు యే విధమైన ప్రత్యక్ష సంబంధం లేకుండా విడిగానే ఉంటాయి. వృత్తులు మరీ సాంప్రదాయికమైనవిగా ఉండవు. వృత్తులకు సంబంధించిన నైపుణ్యాన్ని ఇంటబయటే ఎక్కడైనా పొందవలసి వుంటుంది. వృత్తులు చాలా ఎక్కువ సంఖ్యలో ఉంటాయి. వృత్తిలోకి ప్రవేశం నైపుణ్యంమీదనే ఆధారపడింది. కాని పుట్టుకమీద కాదు. ఆ విధంగా చూసినప్పుడు ఈ వృత్తులు

BRAOU

సార్వత్రికమైనవి. వీటి ఫలితంగా వృత్తిపరమైన సామాజిక గమలశీలతస్థాయి హెచ్చుతుంది. సంస్థలు, శ్రమ విభాగాలు పెద్దవి కావటం చేత వ్యక్తిగతం కాని సంబంధాలే, పని సందర్భాలలో చోటు చేసుకుంటాయి.

పట్టణ సంఘాలు పరిమాణంలో పెద్దవిగానూ, జనసాంద్రత కలిగినవిగానూ ఉంటాయి. వాటి ఫలితంగా సభ్యులమధ్య సంబంధాలు రెండవ స్థాయికి సంబంధించినవిగాను, వ్యక్తిగతం కానివిగానూ, కృత్రిమమైనవిగానూ ఉంటాయి. తన తోటి సభ్యుల అందరిపేర్లు, ఇంటిపేర్లు, వృత్తులూ బాగా తెలిసిన గ్రామీణుడితో పోల్చినపుడు పట్టణంలో నివసించే వ్యక్తి తద్భిన్నంగా ఉంటాడు. అతను స్థానికమైన కొంతమందిని మాత్రం ఎరిగి ఉండి, అతి తక్కువమందితో మాత్రం సన్నిహిత పరిచయం కలిగి ఉంటాడు. వివిధ సేవల, వివిధ రకాల వినోదాలు, రాజకీయ సాంస్కృతిక కార్యకలాపాల్లో భాగం పంచుకోవటంలోని అవసరాన్ని సంఘ పరిమాణం కూడా ప్రభావితం చేస్తుంది.

పట్టణ సంఘాల జనాభా ఎక్కువగా బహుజాతీయమై ఉంటుంది. వృత్తి, ప్రాంతీయ నేపథ్యం, మతం, కులం, జాతి, మానవవర్గం మొదలైన అంశాల రీత్యా పెద్దతేడాలను కలిగి ఉంటుంది. పట్టణాల్లో ప్రజలు వివిధ ప్రాంతాల, భాషల, మతాలు, కులాల, జాతుల, మానవ వర్గాలకు సంబంధించిన వారుగా కనిపించేందుకు ఓ కారణం ఉంది. అదేమిటంటే పట్టణ సంఘం కల్పించే అనేక అవకాశాలతో విభిన్న సాంఘిక నేపథ్యం కలిగిన ప్రజలు ఆకర్షితులై ప్రవాసం రావటం. పట్టణ సంఘాల్లో శ్రమ పరిచయం ఇతర సంస్కృతులపట్ల సహనానికి, మత రాహిత్యానికి, సంస్కృతీ రాహిత్యానికి సామాజిక మార్పుకు దారి తీస్తాయి.

సామాజిక గమనశీలత, వృత్తిపరమైన అవకాశాలు ఎక్కువగా ఉండటంతోబాటు; వృత్తిపరమైన, వర్గపరమైన అంశాలపై ఎక్కువ ఆధారపడ్డ సామాజిక అంతరువుల స్థాయి హెచ్చుగా ఉంటుంది. ఆ విధమైన సంస్థాగత సమూహాలు పట్టణ సంఘాల్లో హెచ్చు సంఖ్యలో వున్నాయి.

మానవ నిర్మిత పరిసరాల ప్రాబల్యం ఎక్కువ ఉండటంవల్ల పట్టణ సంఘాల్లో జీవావరణశాస్త్ర అంశాలకు సంబంధించినంతవరకూ, పరిసరాలతో అనుబంధంగాని, వాటి మీద ఆధారపడ్డంగాని తక్కువగా ఉంటుంది. పట్టణ సంఘాల్లో భూమి ఉపయోగ తరహాలు చాలా ప్రత్యేకీకరించబడి ఉంటాయి. జీవావరణశాస్త్ర క్రమాలైన కేంద్రీకరణ, పృథక్కరణ మొదలైన అంశాలలోనూ, ప్రత్యేకీకరణ ఉంటుంది. ఉదాహరణకు పట్టణసంఘాల్లో కొన్ని ప్రదేశాలు పూర్తిగా కాని, లేదా ఎక్కువభాగం గాని నివాసంకోసం లేదా పరిశ్రమకోసం లేదా వ్యాపారం కోసం వినియోగించబడుతాయి. కొన్ని ప్రాంతాలలో కొన్ని ప్రత్యేక మానవ వర్గీయులు కేంద్రీకరింపబడి ఉండటం పట్టణ సంఘాలకు సంబంధించిన మరొక జీవావరణశాస్త్ర అంశం. రేవు భాగాలమీద సాంకేతిక విజ్ఞానం తదితర సౌకర్యాలద్వారా పట్టణసంఘం అధికృతను వహిస్తుంది.

పట్టణ సంఘాల్లో ప్రాథమిక సంబంధాలకు ప్రత్యామ్నాయంగా రెండవస్థాయి సంబంధాలుంటాయి. ఉదాహరణకు రక్తసంబంధ బాంధవ్యాలు, కుటుంబానికున్న సామాజిక ప్రాముఖ్యత - వాటి విధుల్లో, కార్యాల్లో తగ్గింపూ, మార్పిడీలవల్ల క్షీణిస్తూ ఉన్నాయి. జానపద గ్రామీణ సంఘాల్లోని కుటుంబాలు చేసే చాలా విధులను రెండవస్థాయి సమూహాలు, విభాగాలు; శిశు సంరక్షణాలయాలు, బళ్ళు, హోటళ్ళువంటి వాటిద్వారా పట్టణసంఘాల్లో నిర్వర్తిస్తున్నాయి. సామాజిక నియంత్రణకు సంబంధించిన నియత విధానాలయిన పోలీసుశాఖ, న్యాయస్థానంవంటివి సాంప్రదాయిక సామాజిక నియంత్రణ విధానాలయిన కుటుంబం, ఇరుగూ పొరుగూ, కులం, పరిషత్తుల స్థానే ప్రవేశించాయి. నూతన విధానాలయిన ఏకీభావం, వ్యవస్థ - ఉదాహరణకు సమాఖ్యలు, సంఘాలు, గోష్ఠులు మొదలైనవి పట్టణ సంఘాల లక్షణాలు. ఆ విధంగా పై చెప్పిన అంశాల్లో నియతమైన సమూహాల భాగస్వామిత్వం పట్టణసంఘాల్లో చాలా విస్తృతంగా కనిపిస్తుంది.

ఈ సందర్భంలో దిగువ ఇవ్వబడిన పట్టణ సంఘానికి సంబంధించిన భావనలను అవగాహన చేసుకోవడం చాలా అవసరం.

## 14.4 పట్టణత్వం - భావన

లూయిస్ విర్త్ (Louis Wirth) అభిప్రాయం ప్రకారం పట్టణత్వం అన్నది కొన్ని నగర సంబంధమైన సాంస్కృతిక, సామాజిక స్వరూప లక్షణాలనే కాకుండా ఒక జీవనవిధానాన్ని కూడా సూచిస్తుంది. మనం పైన పేర్కొన్న జీవావరణశాస్త్ర సంబంధ, సామాజిక స్వరూప లక్షణాలే కాకుండా లూయిస్‌విర్త్, పట్టణమూర్తిమత్వం, సమష్టి ప్రవర్తన అనే రెండు లక్షణాలను పట్టణత్వానికి సంబంధించిన ప్రధాన అంశాలుగా నొక్కి చెప్పారు. స్వచ్ఛంద సమూహాల కార్యకలాపాల ద్వారా పట్టణ సంఘసభ్యుడు తననుతాను వ్యక్తపరచుకొంటాడని, తన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొంటాడని హోదాను సాధించుకుంటాడని ఆయన అన్నారు. పట్టణ సభ్యులు సామూహిక ప్రసారసాధనాలయిన వార్తాపత్రికలు, టెలివిజను, రేడియోల ద్వారా ప్రభావితులౌతారు. వాటి పర్యవసానంగా వారి అభిరుచులు, అభిమానాలు ప్రమాణీకరించబడుతాయి. కార్యకలాపాల్లో, హెచ్చుతేడాలు, సామాజిక అవ్యవస్థవల్ల వైఫల్యాలు; వైయక్తిక అవ్యవస్థల, మానసిక వైకల్యాల, కర్తవ్య నిరాసక్తతల, ఆత్మహత్య భావనల పెంపుదలకు దారితీస్తాయి, జార్జి సిమ్మెల్ (George Simmel) కూడా పట్టణ సభ్యుడి వ్యక్తిత్వం పట్టణేతర సంఘనివాసుల వ్యక్తిత్వాలకన్నా భిన్నమైనదనే అభిప్రాయాన్నే వెలిబుచ్చారు. ఆయన దృష్టిలో వ్యక్తి వాద పరాకాష్ట, కృతక మనస్తత్వం, ఉద్వేగరహిత సంబంధాలు, వ్యక్తిగతంగాని ప్రతిఘటనలు, హేతుపూర్వకమైన అంచనాలమీద ఆధారపడ్డ బాధ్యతలు, కార్యాల, నిబద్ధతల క్రమాల్లో నిర్దిష్టత, సమయపాలన మొదలైన లక్షణాలు పట్టణ మూర్తిమత్వంలో కనిపిస్తాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. పట్టణత్వం అంటే ఏమిటి?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

BRAOU

## 14.5 పట్టణీకరణ-పట్టణాభివృద్ధి భావనలు

పట్టణీకరణ క్రమంలో మూడు విధాలయిన కోణాలున్నాయి. జనాభా సంబంధంగా చూసినప్పుడు పట్టణీకరణ అన్నది ఒక ప్రక్రియ. పట్టణ జనాభా పరిమాణం పెద్దతరహా ప్రవాసాలవల్ల కానీ లేదా, సహజమైన పెంపుదలవల్లకానీ, కొత్త పట్టణ సంఘాల ఆవిర్భావంవల్లగానీ అధికమవుతూ వస్తుంది. స్వరూపరీత్యా పరిశీలించినపుడు పట్టణీకరణలో ఒక అంశం కనిపిస్తుంది. వ్యావసాయిక సంఘాలనుండి వ్యవసాయేతర సంఘాలకు; వ్యావసాయిక కార్యకలాపాలనుండి వ్యవసాయేతర కార్యకలాపాలకు మార్పే ఆ అంశం. ప్రవర్తన దృష్ట్యా చూసినపుడు కొన్ని విధాలైన ప్రవర్తనలు, ఆలోచనలు (పట్టణత్వం అన్న అంశం కింద చర్చించబడినవి) పట్టణపరమైనవి. పట్టణీకరణ ప్రక్రియ అంటే పట్టణేతర లేదా గ్రామీణ జానపద సంబంధమైన ప్రవర్తన, ఆలోచన విధాలనుండి పట్టణ సంబంధమైన వ్యక్తుల, ప్రవర్తనల, ఆలోచనల తరహాలో వచ్చే మార్పు అని భావం.

ఈ పై మూడు అంశాలూ ఒకదానికొకటి సంబంధించినవి. సాధారణంగా ఇవన్నీనూ కలిసి మార్పు పొందుతూంటాయి. ఒకదాని స్థానంలో మరొకటి చోటుచేసుకోవడం అన్నది తటస్థించడం మాత్రం దాదాపు అసంగతమైన విషయం, ఉదాహరణకు పెద్ద సంఘం ఏదీ, వ్యావసాయిక కార్యక్రమాలమీద ఆధారపడి లేదు. వ్యవసాయేతర కార్యకలాపాల కేంద్రీకరణ ప్రవాసులను బాగా ఆకర్షిస్తుంది. అందువల్లే వాటి పరిమాణంలో పెరుగుదల కూడా సంభవిస్తుంది. సంఘం అధిక పరిమాణం,

వ్యవసాయేతరమైన కార్యకలాపాలు విస్తృతమైన శ్రమవిభజనను ఆపేక్షిస్తాయి. సంఘ సభ్యుల ప్రవర్తన, ఆలోచనల తరహాలలో మార్పుకు అది కారణభూతమవుతుంది.

పట్టణ అభివృద్ధి అన్నపదం సంఘం పరిమాణంలో అభివృద్ధిని మాత్రమే కాక సంఘసభ్యుల సంఖ్య అభివృద్ధిని కూడా సూచిస్తుంది. ఉదాహరణకు విజయవాడ జనాభా 1971-81ల మధ్యలో 3.4 లక్షలనుంచి 5.0 లక్షలవరకూ పెరిగింది. ఇది పట్టణ అభివృద్ధికి సంబంధించి ఒక కోణం. 1971-81ల మధ్యలోనే ఆంధ్రప్రదేశ్‌లోని నగరాల సంఖ్య 13 నుంచి 20 దాకా పెరిగింది. ఇది పట్టణ అభివృద్ధికి సంబంధించిన మరొక కోణం.

## 14.6 పట్టణ సంఘాల అభివృద్ధికి కారణాలు

ప్రాచీనకాలంలో భారతదేశం, చైనావంటి దేశాలలో పెద్ద నగరాలుండేవి. కాని అవి సంఖ్యలో కొద్దిగా, ప్రధానంగా పరిపాలనకు సంబంధించిన కేంద్రాలుగా వుండేవి. నగరాల మధ్య, గ్రామీణ సంఘాలమధ్య సంబంధాలు చాలా తక్కువగా ఉండేవి. పరస్పరాధారితాలైన కొన్ని అంశాలవల్ల గత వందయేళ్ళలో ప్రపంచ వ్యాప్తంగా నగరాల సంఖ్య హెచ్చింది. కింద సూచించినవి పట్టణాభివృద్ధికి అవసరమైన పరిస్థితులు.

### 14.6.1 వ్యవసాయ పరమైన మిగులు

సమాజంలో వ్యావసాయికమైన ఉత్పత్తిస్థాయి తగు రీతిలో హెచ్చుగా ఉండాలి. అది అక్కడ నివసించే జనాభాలో ఒకభాగం. ప్రవాసం వెళ్ళటానికి, పట్టణాల్లో, నగరాల్లో కేంద్రీకృతం కావటానికి, వ్యవసాయేతర కార్యకలాపాల్లో పాలుపంచుకోటానికి వీలుకల్పించేదిగా ఉండాలి.

### 14.6.2 సాంకేతిక విజ్ఞాన అభివృద్ధి

వ్యావసాయికంగా మిగులు సాధించడానికి ఒకస్థాయి సాంకేతిక విజ్ఞాన అభివృద్ధి అవసరం అవుతుంది. పట్టణ అభివృద్ధిని బలపరిచే రవాణా, ప్రసార సాధనాల సేవలు సాంకేతిక విజ్ఞానం సమకూరుస్తుంది. పట్టణ ప్రాంతాలలో పెద్దఎత్తున కేంద్రీకృతమైన ప్రజల జీవనంలో ప్రధాన పాత్రను ఆరోగ్యవిజ్ఞానం వహించడం కూడా మరొక ముఖ్యమైన అంశం. పారిశ్రామీకరణకు తద్వారా నగరాభివృద్ధికీ దోహదంచేసే ఏకైక ప్రధానాంశంగా సాంకేతిక విజ్ఞాన విప్లవాన్ని మనం పేర్కొనవచ్చు.

### 14.6.3 సామాజిక - రాజకీయ సంస్థల అభివృద్ధి

పట్టణ ప్రాంతాలు ఉత్పత్తికీ, వాణిజ్యానికీ కేంద్రాలు కావటంవల్ల వాటికి క్రమబద్ధమైన మార్కెటు అవసరం ఉంటుంది. కాబట్టి బలమైన ప్రాంతీయ, కేంద్రప్రభుత్వాలు పట్టణకేంద్రాల ఆధారంగా మార్కెట్లను అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉంటుంది. సామాజిక వ్యవస్థలోని సంకీర్ణతతోబాటుగా జనాభా కేంద్రాలు, ఆర్థిక వ్యవస్థలో మార్పులు, ఉత్పత్తిపద్ధతి, ఉత్పత్తి సంబంధాల పద్ధతులూ కల్పించే కొత్త గిరాకీలను భర్తీ చేయటానికి కొత్త సామాజిక - ఆర్థిక సంస్థలు ఎంతైనా అవసరమౌతాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

2. పట్టణ సంఘాల అభివృద్ధికి కారణాలేమిటి?

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

BRAOU

## 14.7 పట్టణ సంఘాల్లో రకాలు

అన్ని పట్టణ సంఘాలు సామాన్యంగా కలిగివుండే లక్షణాలను చాలా పేర్కోవచ్చు. కాని, జనాభా, ఆక్రమిత ప్రాంతం, ఉపయోగితమయ్యే సాంకేతిక స్థాయిలూ, నిర్వర్తించే ప్రధానమైన విధులూ సామాజిక - ఆర్థిక నేపథ్యం, రాజకీయ వ్యవస్థ మొదలైన అంశాలకు సంబంధించి ఆ లక్షణాలమధ్య ముఖ్యమైన తేడాలున్నాయి.

### 14.7.1 పరిమాణం మీద ఆధారపడిన వర్గీకరణ

పట్టణ సంఘాల స్వభావం, లక్షణాలు కొంతవరకు వాటి పరిమాణం మీద ఆధారపడి ఉంటాయి. వాస్తవానికి కొంతమంది విశ్లేషకులు వివిధ సంఘాల మధ్య తేడాలను అర్థం చేసుకొనేందుకు, గ్రామీణ, పట్టణ సంఘాలుగా చేసే ద్వివిభజన వర్గీకరణ విధానం కన్నా, గ్రామీణ- పట్టణ నైరంతర్యాన్ని ఒక సాధనంగా తీసుకొని విశ్లేషించే పద్ధతికే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. గ్రామీణ-పట్టణ నైరంతర్యం అన్నది రెండు ధ్రువాల పోలిక ఉన్న ఒక కొలబద్ద. ఒక ధ్రువం గ్రామీణ స్థితి అధిక స్థాయిని, మరొక ధ్రువం పట్టణస్థితి అధిక స్థాయిని సూచిస్తాయి. ఇది కింద చూపబడింది.

గ్రామీణ - పట్టణ నైరంతర్యం

| ఉపగ్రామీణ (sub-rural) | గ్రామీణ (rural) | పట్టణ శివారు (Sub-urban) | పట్టణ (urban) | అధికవృద్ధిదశలోని పట్టణ (Hyper-urban) |
|---|---|---|---|---|

ఈ పద్ధతిని బలపరిచేవారు యీ కొలబద్దమీద ఏ సంఘం అయినా ఆ సంఘం లక్షణాల ఆధారంగా పరిశీలించవచ్చని అంటారు. వారిభావంలో గ్రామీణ సంఘాల్లో కానీ, పట్టణ సంఘాల్లో కాని వాటిల్లో వాటికే గల తేడాలను అలక్ష్యం చేసి గ్రామీణ, పట్టణ అనే రెండు విభాగాలకిందికి అన్నిటినీ తోసివేసి పరిశీలించే పద్ధతి, కాకుండా, సంఘాలమధ్య కనిపించే ప్రముఖమైన తేడాలన్నిటి పరిశీలనకూ అనుమతించే పద్ధతి ఇది. ఉదాహరణానికి చిన్న పట్టణం, మహానగరం కూడా పట్టణ సంఘాల కిందికే వస్తాయి. ఎందుకంటే అవి గ్రామీణ సంఘాలకు భిన్నమైనవి కాబట్టి. కాని పరిమాణం, వృత్తిస్వరూపం, సామాజిక రాజకీయ వ్యవస్థ మొదలైన ఎన్నో ఇతర అంశాల దృష్ట్యానూ వాటిలో అవే విభేదిస్తాయి కూడా. నిజానికి చాలా కోణాల్లో చిన్న పట్టణాలు నగరాలకన్నా గ్రామాలకే సన్నిహితమైనవిగా చెప్పుకోవాల్సి ఉంటుంది.

BRAOU

పరిమాణం మీద ఆధారపడిన పట్టణాల వర్గీకరణకు వివిధ దేశాల్లో వివిధ నిర్ణయ ప్రమాణాలు ఎంపిక చేసుకోబడ్డాయి. సాధారణమైన పద్ధతి ప్రకారం 20,000 కన్నా తక్కువ జనాభా కలిగిన వాటిని చిన్న పట్టణాలుగా 20 నుంచి 50 వేల దాకా జనాభా ఉన్న వాటిని మధ్యరకం పట్టణాలుగా, 50 వేల నుంచి 1 లక్ష దాకా జనాభా ఉన్నవాటిని పెద్ద పట్టణాలుగా, ఒక లక్ష లేదా ఒక లక్ష కన్నా ఎక్కువ జనాభా ఉన్నవాటిని నగరాలుగా పరిగణించడం జరుగుతుంది. పరిమాణం మీదా, దత్తాంశం మీద ఆధారపడి నగరాలుకూడా విభిన్న తరగతుల కింద వర్గీకరించబడ్డాయి.

### 14.7.2 సామాజిక-ఆర్థిక, రాజకీయ వ్యవస్థమీద ఆధారపడిన వర్గీకరణ

ఉత్పత్తి సంబంధాలు, రాజకీయ స్వరూపం ఆధారాలుగా కార్ల్‌మార్క్స్ నగరాలను వర్గీకరిస్తే, మాక్స్‌వెబర్ అనే మరో సామాజిక శాస్త్రవేత్త రాజకీయ అధికార విభజనల తరహాల ఆధారంగా వర్గీకరించారు. మార్క్స్ (1) బానిస-యాజమాన్య (2) భూస్వామ్య (3 ) పెట్టుబడిదారీ (4) సామ్యవాద నగరాలుగా వర్గీకరించారు. వెబర్ వర్గీకరణ పథకం ద్వివిభజన పూర్వకమైంది. అవి (1) ప్రభువర్గపు లేదా ధనికవర్గపు నగరాలు- ఉన్నత వర్గంచేత పరిపాలించబడేవి. (2) సామాన్య పౌరుల నగరాలు - సామాన్య మానవుల చేతుల్లో రాజకీయాధికారం ఉండేవి.

## 14.7.3 సాంకేతిక విజ్ఞాన ఆధారంగా వర్గీకరణ

గైడిన్ జోబెర్గ్ సాంకేతిక విజ్ఞానాన్ని నిర్ణయ ప్రమాణంగా తీసుకొని వర్గీకరణకు పూనుకున్నారు. ఆ వర్గీకరణ కింద పేర్కొనబడ్డ అంశాలమధ్య తేడాల ఆధారంగా జరుగుతుంది. 1. పూర్వ- పారిశ్రామిక నగరాలు, సాంప్రదాయకమైన సామాజిక-ఆర్థిక, రాజకీయ వ్యవస్థా లక్షణాలతో పారిశ్రామికీకరణకు పూర్వస్థితిలో ఉండిన నగరాలు 2. పైన పేర్కొనబడ్డ అంశాలలో మార్పులను అనుభవిస్తున్న, పారిశ్రామికీకరణ దశలో ఉన్న నగరాలు 3. ఆధునిక సునిశిత సాంకేతిక పరిజ్ఞానం ఫలితంగా సంకీర్ణ సామాజిక ఆర్థిక రాజకీయ స్వరూపాలు కలిగిన పారిశ్రామిక నగరాలు.

## 14.7.4 విధులమీద ఆధారపడిన వర్గీకరణ

నగరాలు నిర్వర్తించే విధులమీద ఆధారపడిన నగర వర్గీకరణ పథకాలు చాలా ఉన్నాయి.

ఎ. బెర్ట్ హాసెలిట్జ్ ప్రకారం - సాధారణంగా నగరాలను, ప్రత్యేకించి అభివృద్ధి పొందుతున్న ప్రపంచ నగరాలను రెండు విధులుగా వర్గీకరించవచ్చు. 1. నెలకొల్పబడిన ప్రాంతంలో ఆర్థికాభివృద్ధికి, సామాజికమైన మార్పుకు దోహదపడే ఉత్పాదకత కల్గినవి. 2. నెలకొల్పబడిన ప్రాంతం నుంచి అధికంగా రాబట్టుకునేవి, తామై ఎటువంటి సహాయమూ ఆ ప్రాంతానికి చేయనివి. పరాన్నభుక్కుల్లాంటివి. జెరాల్డ్ బ్రీస్ నగరాలను (1) పారిశ్రామిక (2) మార్కెటు (3) పరిపాలనా సంబంధమైనవిగా వర్గీకరిస్తే; ఎరిక్ లాంపార్ (1) ఉక్కు (2) నౌకా నిర్మాణం (3) మోటారు వాహనాల ఉత్పత్తి కేంద్రాలుగా పరిశ్రమ ప్రాధాన్యం ఉన్న నగరాలనాధారం చేసుకుని వర్గీకరించారు. ఈ నగరాల వర్గీకరణ పథకాల పట్టిక సమగ్రమైందేమీకాదు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

3. రాజకీయ అధికార విభజనల ఆధారంగా నగరాలను ఎలా వర్గీకరించవచ్చు?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

BRAOU

## 14.8 పట్టణ సంఘాల విధులు

పట్టణ సంఘంలోని ప్రధాన ఆర్థిక, సామాజిక కార్యకలాపాలపై సంఘపు విధులు కొంతమేరకు ఆధారపడి వుంటాయి. అన్ని పట్టణ సంఘాలూ సాధారణంగా కొన్ని విధులను నిర్వర్తిస్తాయి. అవి కింద చర్చించబడ్డాయి.

మొదటిది- పట్టణ సంఘాలు. ఉత్పత్తి, సేవలు, వర్తకము వ్యాపారానికి తోడ్పడతాయి. గ్రామాల్లో ఉత్పత్తి అయ్యే వస్తువులకు అవి మార్కెట్టును కల్పిస్తాయి. ఇతర సంఘాలకు అనేక రకాలయిన వస్తువులనూ సరఫరా చేస్తాయి. ప్రత్యేకించి పరిశ్రమలు ఆధారంగా ఉన్న సంఘాలు పెద్దరేవు ప్రాంతాలకు వస్తువులను సమకూర్చటం ద్వారా తోడ్పడతాయి. అంతేకాకుండా అవి నెలకొని ఉన్న ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి కూడా సహాయ పడతాయి.

రెండవది- పట్టణ సంఘాలు, వివిధ శాఖలయిన విద్య, ఆరోగ్యం, రవాణా, ప్రసార సాధనాలకు సంబంధించిన వివిధ ఉన్నత స్థాయి సేవలలో నిపుణత కల్గిన లేదా నిపుణతలేని వ్యక్తులకు ఉద్యోగావకాశాలను కల్పిస్తాయి.

మూడవది - సామాజిక శాస్త్ర దృష్ట్యా ముఖ్యమైనది. సాంస్కృతిక మార్పులకు కేంద్రాలుగా పట్టణ సంఘాలు పనిచేయటం. పట్టణ సంఘాల్లోనే మొదట కొత్త సాంకేతిక పరిజ్ఞానం, కొత్త వినియోగ, ఉత్పత్తి తరహాలు రూపొందించబడుతాయి. తరువాతనే పట్టణేతర ప్రదేశాలకు అవి వ్యాపిస్తాయి. పట్టణ సంఘాలు కొత్త భావాల్ని, కొత్త ప్రవర్తన తరహాల్ని, ఆలోచనాక్రమాల్ని, ఉత్పత్తి చేస్తాయి. అంతేకాకుండా సామాజికమైన మార్పుకు దారితీసే చాలా సాంఘిక రాజకీయ ఉద్యమాలకు కూడా పట్టణ సంఘాలు పుట్టిళ్లు.

## 14.9 పట్టణ సంఘాల సమస్యలు

పట్టణ సంఘాలకు సంబంధించిన కొన్ని లక్షణాలు, అంశాలు కొన్ని సమస్యలను సృష్టిస్తాయి. అధిక పరిమాణం, ప్రజలలో బహు జాతీయత, అనామకత, వ్యక్తిగతంకాని తత్వం. పారిశ్రామికమైన, ఇతర కార్యకలాపాలు నెరపే స్థలం మొదలైనవెన్నో అంశాలున్నాయి. పట్టణేతర సంఘాలలో కన్నా, పట్టణ సంఘాలలో విస్తారంగా ఉన్న ప్రధాన సమస్యలు: మురికివాడలు, కాలుష్యం, నేర సంఘటనల ఆధిక్యత, మానవవర్గ అంతర్ ఘర్షణలు, హింసాకాండ మొదలైనవి.

### 14.9.1 మురికివాడలు

సరైన పౌరవసతులు లేక తక్కువరకం ఇళ్ళతో ఉన్న ప్రదేశాలే మురికివాడలు. నగరాల్లో తక్కువ వేతనానికి పనిచేసే అధిక సంఖ్యాకులైన వ్యక్తులకు ఎక్కువ అద్దెలు యిచ్చే శక్తి ఉండదు. కాబట్టి, వారు తక్కువరకం యిళ్ళలో తప్పనిసరై నివసించాల్సిన పరిస్థితిలో ఉంటారు. నిజానికి సామ్యవాదేతర ప్రపంచంలోని ఏ నగరంలోనూ మురికివాడ బెడద అన్నది లేకుండా ఉండదు. ఆర్థికపరమైన నిర్బంధాల వల్లా, పేదవారినుంచి వో క్రమపద్ధతిలో ఎటువంటి ఒత్తిడి లేకపోవటంవల్లో, ప్రాంతీయ ప్రభుత్వాలు మురికివాడలలో ఎక్కువ పౌరవసతులను కల్పించలేక పోతున్నాయి. గృహసంబంధమైన, పౌరజీవన సంబంధమైన హీనపరిస్థితులు మురికివాడల్లో నివసించే వారికి భౌతికంగానూ, ఆరోగ్యపరంగానూ చాలా హానికి దారితీస్తున్నాయి. కొన్ని మురికివాడలు ఎన్నో నేరకార్యకలాపాలకు కేంద్రాలుగానూ ఉన్నాయి.

### 14.9.2 కాలుష్యం

గాలి, నీరు, శబ్దం, రేడియేషన్ (కాంతివికిరణం), వాసన మొదలైన వాటికి సంబంధించిన యెన్నోరకాల కాలుష్యాలు ఉన్నాయి. వీటిలో చాలా సమస్యలు, జనాభా సమ్మర్దం, పరిశ్రమలూ, మోటరు వాహనాలు మొదలైన వాటివల్ల సృష్టించబడుతున్నాయి. పట్టణ సభ్యులకు శారీరకంగానూ, మానసికంగానూ అవి అత్యంత హానిని కలిగిస్తున్నాయి. ఉదాహరణకు భారతదేశ నగరాల్లో హెచ్చు స్థాయిలో ఉన్న జాండిస్, [illegible], గుండె సంబంధమైన వ్యాధులను పేర్కొనవచ్చు.

### 14.9.3 నేరం

సాంప్రదాయిక సామాజిక నియంత్రణ యంత్రాంగం బలహీనం కావటం వల్ల కొంతా, పట్టణప్రాంతాల్లో నేరాలు సంస్థాపూర్వకమైన నిర్వహణ కూడా కలిగి ఉండడంవల్ల కొంతా, మత్తు పదార్థాల, పానీయాల వ్యసనం, దొంగతనాలు, వ్యభిచారం, మొదలైన వివిధ నేరాలు పట్టణాల్లో సాధారణంగా జరుగుతాయి.

### 14.9.4 మానవ వర్గాల్లో అంతర్ ఘర్షణలు

పట్టణ సంఘాల్లో జనాభా; కులం, మతం, ప్రాంతం, జాతి, భాష సంస్కృతుల దృష్ట్యా బహు జాతీయంగా ఉంటుంది. మానవవర్గాల మధ్య పరస్పర చర్య ఓ పక్క సంలీనతకు దారితీస్తే, మరోపక్క సంస్కృతుల తరహాల్లో వైవిధ్యం, పరస్పర విరుద్ధమైన అసక్తులూ కారణంగా కొన్ని సందర్భాల్లో మానవ వర్గాల మధ్య సంఘర్షణలూ సంభవిస్తాయి. పట్టణ సమాజం సమూహ సమాజంగా లక్షణీకరించబడడమేకాక, కొన్ని సందర్భాల్లో వివిధ మానవ వర్గాలవారు వారికి వారే

BRAOU

గుంపులుగా తయారై హింసాకాండలకి కారణభూతులవుతుంటారు. అంతర్ మతాల, అంతర్ భాషా సమూహాల కలహాలు, దొమ్మీలు చాలా సంభవించే భారతదేశ నగరాలను మనం అందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. సామూహిక హింసాకాండ, దహనకాండ తరచుగా మానవ వర్గాల్లో యేర్పడే అంతర్ కలహాలకు సంబంధించినవే అయి వుంటాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

4. పట్టణ సంఘాల సమస్యలేమిటి?

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

## 14.10 సారాంశం

ఈ భాగంలో పట్టణ సంఘం గురించి తెలుసుకున్నాం. బహుజాతీయమైన, పెద్ద మానవ నివాసస్థలంగా పట్టణాన్ని నిర్వచించవచ్చు. జనాభా సామాజిక ఆర్థిక సాంస్కృతిక భిన్నత్వం వైధర్మ్యమూతో ఉన్న అంశాలే. పట్టణ సంఘాలు పరిమాణంలో పెద్దవిగానూ జనసాంద్రత కలిగినవిగానూ ఉంటాయి.

## 14.11 పదకోశం

గ్రామీణ- పట్టణ నైరంతర్యం :గ్రామీణ- పట్టణ నైరంతర్యం అన్నది రెండు ధ్రువాల పోలిక ఉన్న ఒక కొలబద్ద.

## 14.12 చదవదగిన గ్రంథాలు

| | | |
|---|---|---|
| 1. Philip M. Hausers and Leo. F. Schnore (Edited) | : | The Study of Urbanization. |
| 2. R.N. Morris | : | Urban Sociology. |
| 3. Peter H. Mann | : | An approach to Urban Sociology. |
| 4. Robert Gutman and David Popone (Edited) | : | Neighbourhood, City and Metropolis. |

## 14.13 నమూనా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సంఘం-వివిధ నిర్వచనాలను చర్చించండి.
2. సంఘం లక్షణాలేమిటి?
3. సాంఘిక అంతర్‌చర్యల సమూహంగా సంఘాన్ని చర్చించండి.
4. గిరిజన సంఘం లక్షణాలను పేర్కొనండి.
5. గ్రామ, పట్టణ సంఘాల వ్యత్యాసాలను వివరించండి.

BRAOU

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సంఘం ఒక సాంఘికవర్గం అన్నదాన్ని సంక్షిప్తంగా చర్చించండి.
2. సంఘం ఒక ప్రాంతీయ కేంద్రం అనేదాన్ని సంక్షిప్తంగా చర్చించండి.
3. గ్రామ సంఘాల రకాలను తెలపండి.

BRAOU

# ఖండం 6: సాంఘికీకరణం

భాగం **15:** సాంఘికీకరణ ప్రక్రియ, వ్యక్తిత్వం
రూపకల్పనలో సమాజం, వ్యక్తి

భాగం **16:** సాంఘికీకరణ సిద్ధాంతాలు

భాగం **17:** సాంఘికీకరణ సాధనాలు

BRAOU

BRAOU

# భాగం-15: సాంఘికీకరణ ప్రక్రియ, మూర్తిమత్వం రూపకల్పనలో సమాజం, వ్యక్తి

విషయక్రమం


15.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

15.1 పరిచయం

15.2 సాంఘికీకరణ భావన

15.3 ప్రమాణాలు, విలువల అంతర్గతీకరణం

15.3.1 సాంఘికీకరణం ఒక వ్యక్తి జీవితమంతా అవిచ్ఛిన్నంగా సాగే ప్రక్రియ

15.3.2 అది ఒక సమూహం నుండి మరొక సమూహానికి స్థాయిలోను, రూపంలోను మారుతుంది

15.3.3 కొన్ని పరిస్థితులలో విసాంఘికీకరణ లేదా పునర్ సాంఘికీకరణ అవసరం కావచ్చు

15.4 మూర్తిమత్వం రూపకల్పన

15.4.1 మూర్తిమత్వం అర్థం

15.4.2 జైవిక వారసత్వం

15.4.3 భౌతిక పరిసరాలు

15.4.4 సంస్కృతి- మూర్తిమత్వం

15.4.5 సామూహిక అనుభవం

15.5 సారాంశం

15.6 పదకోశం

15.7 చదవదగిన గ్రంథాలు

15.8 నమూనా ప్రశ్నలు


## 15.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సువ్యవస్థ సమాజంలో జన్మించిన నూతన సభ్యులను సమాజంలో అంతర్భాగం చేసే సాంఘికీకరణ ప్రక్రియను చర్చించడం, దీనితోవ్యక్తిలో వ్యక్తిత్వాన్ని రూపొందించేందుకు సహాయపడే సామాజిక సంపర్కం, సామాజిక అనుభవాన్ని పరిచయం చేయుటం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సాంఘికీకరణను నిర్వచించగలరు
- సాంఘికీకరణ ప్రక్రియను చర్చించగలరు
- మూర్తిమత్వం రూపకల్పనలో తోడ్పడే విషయాలను వివరించగలరు

B R A O U

## 15.1 పరిచయం

పుట్టుక నుండి మనిషి ఏదో ఒక సమూహంలో సభ్యుడుగా ఉంటాడని కిందటి భాగాల్లో తెలుసుకొన్నాం. వాస్తవానికి మనిషి మానవ లక్షణాలను సమాజ జీవితంలో పాల్గొనే పొందుతాడని చెప్పాలి. ఒకపసిబిడ్డ జన్మించిన క్షణం నుండి తన తల్లితో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉంటాడు. అతని పసితనం, బాల్యం ప్రాథమిక సామాజిక సంబంధాలు కలిగి ఉన్న కుటుంబంలోనే గడుస్తాయి.

## 15.2 సాంఘికీకరణ భావన

పుట్టినప్పుడు పసిబిడ్డ కొన్ని జైవిక అవసరాలు, ప్రేరణలతో ఒకప్రాణిగా యీ ప్రపంచంలోకి వస్తాడు. అతడికి కుటుంబంలోని పెద్దలు ఆహారం, వస్త్రాలు, వసతి, ప్రకృతి శక్తుల నుండి రక్షణ కలిగించాలి. ఇతర జంతువులవలె అతడి చర్యలకు మార్గదర్శకంగా వుండే సహజ జ్ఞానం అతనిలో వుండదు. జంతువులకూ ఈ గుణం వారసత్వంగా సంక్రమిస్తుంది. నూతనంగా జన్మించిన పసిబిడ్డ తన చుట్టూ ఉన్న సామాజిక, సాంస్కృతిక పరిసరాలపై పూర్తిగా ఆధారపడి ఉంటాడు. తన జైవిక, శారీరక అవసరాల కోసం మాత్రమే గాక, వ్యక్తిత్వం అభివృద్ధి చేసుకొనేందుకు కూడా తన తల్లిదండ్రులపై ఆధారపడతాడు. తల్లి తన బిడ్డ సుఖంకోసం ప్రేమతో, గర్వంతో పాటుపడుతుంది. బిడ్డ మనుగడకు ఆహారం, శారీరక రక్షణలతోపాటు ఈ రకమైన మానసిక పర్యవసానాలు కూడా అవసరం. బిడ్డ తన తల్లి చర్యలకు ప్రతిస్పందించడం ప్రారంభిస్తాడు. అతడు అతి ప్రాథమికమైన మానవ పరస్పర చర్యలలో పాల్గొనడం ప్రారంభిస్తాడు. తనపట్ల తల్లిప్రతిస్పందనలు ఏ విధంగా వుంటాయో ఊహించగలుగుతాడు. క్రమక్రమంగా అతడు సంక్లిష్టమైన భాష మాట్లాడేందుకు అవసరమైన శిక్షణ పొందుతాడు. ఈ విధంగా సమాజం పసిబిడ్డకు అతను ఏది చెయ్యగలడో, ఏది చేసి తీరాలో, ఏది చేయవచ్చునో నేర్పుతుంది.

సాంఘికీకరణ ద్వారా వ్యక్తికి సంస్కృతి అందజేయబడుతుంది. దీనిఫలితంగా వ్యక్తి తను జన్మించిన సమాజంయొక్క ప్రమాణాలు, విలువలను తెలుసుకోగలుగుతాడు. సాంఘికీకరణ ద్వారా వ్యక్తి తన పెరుగుదల, అభివృద్ధికి అవసరమైన సామర్థ్యాలను పెంపొందించుకోగల్గుతాడు. ఈ విధంగా సాంఘికీకరణ వ్యక్తిని ప్రాణి నుండి సంపూర్ణ సాంఘిక జీవిగా మారుస్తుంది. అతడు సువ్యవస్థమైన సామాజిక జీవనంలో పాల్గొనేందుకు తోడ్పడుతుంది.

మానవుల ప్రవర్తన, ఆలోచనా ధోరణులు, భావాలు, చర్యలు మొదలైనవి జైవిక సహజ జ్ఞానం వల్లగాక, సాంస్కృతిక ప్రమాణాలు, విలువల చేత రూపొందించబడతాయి. మానవులు సమూహాలలో పాల్గొనడానికి, మానవ లక్షణాలు పొందడానికి వారు దీర్ఘకాలం సమగ్రపరస్పర చర్యలలో పాల్గొనాలి. మానవ లక్షణాలు, సామాజిక జీవనంలో పాల్గొనేందుకు అవసరమైన శక్తివారసత్వంగా సంక్రమించవనీ, వాటిని అలవర్చుకోవాలనీ సాంఘికీకరణ తెలియజేస్తుంది. సామాజిక జీవనంలో అసంఖ్యాక విషయాలను నేర్చుకొనే ప్రక్రియ పుట్టుకతో ప్రారంభమై జీవితమంతా కొనసాగుతుంది. పసిబిడ్డ నడక, నిద్ర, ఆహారం తీసుకోవటం వంటి మౌలిక విషయాలేగాక, సమాజంలో జీవించడానికి అవసరమైననేర్పులు కూడా అలవర్చుకోవాలి. సంభాషణ, చదవడం, రాయటం నేర్చుకొని యితరులతో అభిప్రాయ ప్రకటన చేయటం అతడు నేర్చుకోవాలి. సమాజం కొనసాగడానికీ, క్రమబద్ధమైన పరస్పర చర్యలు, ప్రవర్తన నిర్వహించడానికి యీ నేర్పులు అవసరం. పసిబిడ్డలో తనను గూర్చిన చైతన్యం కలగడానికి కూడా యివి కావాలి. ప్రత్యేక సామాజిక నేర్పులు కలిగి ఉండడం వల్ల అతడు తనపైన, తాను జీవిస్తున్న పరిసరాలపైన అదుపు కలిగి ఉన్నానని తెలుసుకుంటాడు. ఈ నేర్పులు వేర్వేరు సమాజాలలో, సమూహాలలో వేర్వేరుగా ఉంటాయి. ఉదాహరణకు, పట్టణ ప్రాంతానికి చెందిన ఒక మధ్యతరగతి పిల్లవాడు వీధిలో వచ్చె పొయ్యే వాహనాలవల్ల ఎటువంటి ప్రమాదం కలగకుండా చూసుకుంటూ ఆ వీధిలోనే తన స్నేహితులతో క్రికెట్ లేదా మరేదైనా ఆట ఆడటం నేర్చుకుంటాడు. ఆదిమ జాతికి చెందిన కుర్రవాడు వేటాడటం, వన్యమృగాలను చంపటం అలవాటు చేసుకుంటాడు. ఈ విధంగా

BRAOU

ప్రతిఒక్క వ్యక్తి తాను నివశిస్తున్న సమాజానికి అనుగుణంగా ప్రవర్తన, విలువల, ఇష్టాయిష్టాల, లక్ష్యాల, ఆశయాలతో తన వ్యక్తిత్వాన్ని రూపొందించుకుంటాడు. తన ప్రత్యేక పరిసరాలకు సరిపోయే విధంగా భవిష్యత్ జీవనానికి సిద్ధమౌతాడు. వీటన్నిటినీ సాంఘికీకరణ అనే ప్రక్రియద్వారా పొందుతాడు.

ప్రజలు తమ మూర్తిమత్వాన్ని పెంపొందించుకోవడం, తమ సమాజపు జీవన విధానాన్ని నేర్చుకోవడం జరిగే ప్రక్రియను సాంఘికీకరణ అంటారు. సమాజానికి, వ్యక్తి మధ్య ఇది అత్యవసరమైన బంధం. సమాజానికి చెందిన మౌలికమైన విజ్ఞానాన్ని వ్యక్తికి సాంఘికీకరణ లభింపజేస్తుంది. దీని సహాయంతో అతడు తన నైపుణ్యాన్ని వివిధ సందర్భాలకు తగిన విధంగా తెలివిగా వుపయోగింపగలుగుతాడు. ఆదిమమానవుడు తన సమాజంలో ఆది దేవతలుగా భావించే దేవుళ్ళను, భూతాలనుపూజించడం, తగిన కర్మకాండద్వారా వారిని సంతృప్తిపర్చడం నేర్చుకుంటాడు. ఆధునిక సమాజంలో పిల్లలు పాఠశాలలో శాస్త్ర విజ్ఞానం,మానవీయ శాస్త్రాలను గూర్చి తెలుసుకుంటారు. తనకు తగిన నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని సంపాదించడం ద్వారా ఒక వ్యక్తి తన సామాజిక వ్యవస్థలో సమర్థవంతమైన సభ్యుడు కాగలుగుతాడు.

సమాజం దృష్టిలో ప్రముఖమైనవిగా ఎంచబడే విలువలు, నమ్మకాలపట్ల వ్యక్తిని సాంఘికీకరణ ఉన్ముఖం చేస్తుంది. పాఠశాలలో మనం మౌలికమైన నేర్పులను, విజ్ఞానాన్ని నేర్చుకోవడంతోబాటు, స్థానిక, రాష్ట్ర, జాతీయ ప్రభుత్వాలను గూర్చి కూడా తెలుసుకుంటాం. స్వేచ్ఛ, సమానత్వం, సహోదరభావాలకు సంబంధించిన విలువలను మనకు అందజేసే అతి ప్రధానమైన సాంఘికీకరణ వ్యవస్థ పాఠశాల.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

సాంఘికీకరణ అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 15.3 ప్రమాణాల, విలువల అంతర్గతీకరణం

అంతర్గతీకరణం ద్వారా మానవ సంస్కృతి వ్యక్తిలో అంతర్భాగమౌతుంది. ఈ ప్రక్రియ ద్వారా వ్యక్తి తనసంస్కృతికి చెందిన విలువలు, ధోరణులు, నమ్మకాలు, ప్రవర్తనా పద్ధతులలో అధికభాగాన్ని తనలో అంతర్గతం చేసుకుంటాడు. అవి అతని వ్యక్తిత్వంలో భాగంఅవుతాయి. ఒక సమూహం విలువలను ఒక పసిబిడ్డ తనలో అంతర్గతం చేసుకునేందుకు అతడికి పెద్దలు తోడ్పడాలి. కుటుంబంలో యిది మామూలుగా జరుగుతుంది. పిల్లలంతా తమ సమూహంలో యిమిడిపోవాలనీ, దాని పద్ధతులు నేర్చుకోవాలనీ కోరుకుంటారు. దొంగతనం నేరమనే విషయాన్ని గ్రహించిన బాలుడు సాధారణంగా దొంగతనంచేసే ఆలోచనకూడా చేయడు. కొత్త అనుభవాలను పొందడం, వాటి అర్థం గ్రహించడం జీవితమంతా కొనసాగుతుంది. ఒకవ్యక్తి కొత్త పాఠశాలలోనో, ఉద్యోగంలోనో, కొత్త ప్రదేశంలోనో ప్రవేశిస్తున్నాడంటే వివిధమైన భావాలు, ఆశలు కలిగిన కొత్తజీవితంలో ప్రవేశిస్తున్నాడని చెప్పవచ్చు. అతడు కొత్త విషయాలు, కొత్త చర్యలకు పరిచయంచేయబడతాడు. వాటి అంతర్నిహితాలను (Implications) అతడు గ్రహించి, తనలో భాగం చేసుకుంటాడు. బయటివారివత్తిడి లేకుండా మనం అంతర్గతీకరణద్వారా సమూహం ప్రమాణాలను, విలువలను మనవిగా చేసుకుంటాం.

అంతర్గతీకరణ అంటే ఒక సమూహానికి చెందిన ప్రమాణాలను, విలువలను మన తెలివితేటల ద్వారా మన సొంతం చేసుకోవడం మాత్రమే కాదు. ఒక సమాజశాస్త్రవేత్త అభిప్రాయంలో ప్రమాణాలకు



BRAOU

అనుబద్ధం కాపాడం విజయవంతమైన సాంఘికీకరణ ఫలితం. సాంఘికీకరణ ద్వారా ఒక వ్యక్తి సొంత ఒక ఆత్మభావన పొందుతాడు. ఇతరులతో పరస్పర చర్యల ద్వారా వ్యక్తి తనను గూర్చిన చైతన్యాన్ని, తన వ్యక్తిత్వాన్ని, యితర లక్షణాలనూ పెంపొందించుకుంటాడు. సంస్కృతిని ప్రసరణం చేస్తున్న సమయంలోనే సాంఘికీకరణ, వ్యక్తిని యితరులతో సన్నిహితం చేస్తుంది. సమాజం ప్రమాణాలకు, విలువలకు యిచ్చే ప్రాధాన్యతను గ్రహించి, వాటిని మనం అంతర్గతం చేసుకుంటాం. వాటిని సామాజిక పరిస్థితులకు తగిన విధంగా ఉపయోగిస్తాం. నీవు ఆటో మెకానిక్ లేక పాకశాస్త్ర నిపుణుడివైతే, అందుకు అవసరమైన నైపుణ్యం నీకు సమాజంలోనే లభిస్తుంది. దీనిని నీవు పాఠశాలలోనో, యింటి వద్దనో, స్నేహితుని నుండో లేక యీ విషయాలపై లభ్యమవుతున్న పుస్తకాల నుండో నేర్చుకొని వుంటావు. ఈ పాత్రలో నీవు ప్రత్యేక వ్యక్తిత్వాన్ని పొందుతావు. మన గురించి మనం గానీ, యితరులు గానీ ఆలోచించినప్పుడు మన వ్యక్తిత్వం మన నైపుణ్యంతో విడరాని బంధమౌతుంది. అతడు పేరుపొందిన సర్జన్, ఆమె వంట బాగా చేస్తుంది, అని మనం అనుకున్నప్పుడు వారి వ్యక్తిత్వం వారు కలిగిస్తున్న ప్రత్యేకమైన విజ్ఞానం తోటే, వారు అంతర్గతం చేసుకున్న కొన్ని విలువలతోటే సారూప్యం (Identical) ఔతుంది. వ్యక్తికి, సమాజానికి మధ్య పరస్పరం ఆధారపడే సంబంధం వుంటుంది. ఏ వ్యక్తి ఒంటరిగా జీవించలేడు. సమాజంలోనే మనిషి తన వ్యక్తిత్వాన్ని నిరూపించుకో గలుగుతాడు. వ్యక్తులంతా కలిస్తేనే సమాజం ఏర్పడుతుంది. వ్యక్తుల మధ్య సంబంధాలు లేకపోతే మనం సంఘజీవుల హోదా కోల్పోతాం. వివిధ పరిస్థితులలో, పరిసరాలలో సాంఘికీకరణ ప్రక్రియను పరిశీలించే సమయంలో యీ కింది మూడు విషయాలను దృష్టిలో వుంచుకోవాలి.

ఎ సాంఘికీకరణ ఒక వ్యక్తి జీవితమంతా అవిచ్ఛిన్నంగా సాగే ప్రక్రియ.

బి అది ఒక సమాజంనుండి మరొకదానితో స్థాయిలోనూ, రూపంలోనూ మారుతుంది.

సి కొన్ని పరిస్థితులలో విసాంఘికీకరణ లేక పునర్ సాంఘికీకరణ అవసరం కావచ్చు.

## 15.3.1 సాంఘికీకరణ ఒక వ్యక్తి జీవితమంతా అవిచ్ఛిన్నంగా సాగే ప్రక్రియ

ఎ) సాంఘికీకరణ ఎప్పటికీ పూర్తికాదు. అది పుట్టుకతో ప్రారంభమై, యవ్వనం, వృద్ధాప్యంలో కొనసాగి, మరణం వరకు వుంటుంది. సమాజ వ్యవస్థ సంశ్లిష్టతపై ఆధారపడి వుంటుంది. సమాజం ఎంత తరచుగా మార్పులు చెందుతుంది అనే దానినిబట్టి, సాంఘికీకరణ యొక్క సాంద్రత స్థాయి వుంటుంది. సాంఘికీకరణ నాలుగు రకాలుగా కనిపిస్తుంది. 1) ప్రాథమిక సాంఘికీకరణ, 2) పూర్వాదాన సాంఘికీకరణ, 3) అభివృద్ధి సాంఘికీకరణ, 4) పునర్ సాంఘికీకరణ. ఒక వ్యక్తి తన జీవితంలో యీ దశలన్నీ ఎదుర్కొంటాడు.

1) ప్రాథమిక సాంఘికీకరణ: వ్యక్తి జీవితపు ప్రారంభ సంవత్సరాలలో జరుగుతుంది. పసిబిడ్డ తన సంస్కృతికి చెంది, సామాజికంగా ఆమోదం పొందిన విలువల ధోరణులను, నమ్మకాలను, ప్రవర్తనా పద్ధతులను అంతర్గతం చేసుకుంటాడు.

2) పూర్వాదాన సాంఘికీకరణ (Anticipatory Socialisation): ఒక వ్యక్తి భవిష్యత్తు పాత్రలకు అవసరమైన విజ్ఞానాన్ని అందించటానికి ఉద్దేశింపబడుతుంది. ఒక సందర్భంలో యితరులు ఏ విధంగా ఆలోచిస్తారో, ప్రవర్తిస్తారో ముందుగానే ఊహించుకొని, అందులో తమపాత్ర ఏమిటో వ్యక్తులు వూహించుకొన్నప్పుడు పూర్వాదాన సాంఘికీకరణ జరుగుతుంది. ఉదాహరణకు, పిల్లలు తమ ఆటలతో తమ తల్లిదండ్రుల స్థానంలో తమను వూహించుకొని, అమ్మానాన్న ఆట ఆడుతారు. గర్భిణీ స్త్రీ తనబిడ్డ జన్మించకముందే తల్లిగా తన పాత్రను అర్థం చేసుకోవడానికి కృషిచేస్తుంది.

3) పునర్ సాంఘికీకరణ: అంటే ఒక వ్యక్తి తన గత జీవితానికి పూర్తిగా భిన్నమైన నూతన ఆలోచనా పద్ధతులు, భావాలు, ప్రవర్తనా రీతులు నేర్చుకోవడం అని అర్థం. ఉదాహరణకు, వ్యక్తులు మరొక మతాన్ని స్వీకరించినప్పుడు, సైన్యంలో చేరినప్పుడు, చెరసాలలో వున్నప్పుడు పునర్



BRAOU

సాంఘికీకరణం జరుగుతుంది.

## 15.3.2 అది ఒక సమూహం నుండి మరొక సమూహానికి స్థాయిలోనూ, రూపంలోను మారుతుంది

బి) సాంఘికీకరణ పథకబద్ధమైనది గనుక, అనియత ప్రక్రియలు సమాజంలోనైనా సంభవిస్తాయి గనుక, సాంఘికీకరణ సమూహం నుండి మరొక దానికి మారుతూ ఉంటుంది. సాధారణంగా సాంఘికీకరణం ఒక వ్యక్తికి యిరవై ఏళ్లవయసు వచ్చే వరకు అతని జీవితంపై గొప్ప ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో కుటుంబం, పాఠశాల, మత సంస్థలు, అతనిలో సాంఘికీకరణ కలిగిస్తాయి. ఒక సమూహంనుండి మరొక కమూహానికి వేరుగావుండే మౌలిక, నేర్పులను, విజ్ఞానాన్ని, విలువలను వ్యక్తులకు అందజేయడంలో ఈ సమూహాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. తోటి బాలురు, ఆట స్థలంలో యితర పిల్లలు, స్నేహితులు కూడా యీ సమూహాలలో చేరివుంటారు.

## 15.3.3 కొన్ని పరిస్థితులలో విసాంఘికీకరణ, పునర్ సాంఘికీకరణ అవసరంకావచ్చు

ఏ సమూహం పూర్తిగా మరొక సమూహాన్ని పోలి వుండదు. అందువల్ల మనం కొత్త సమూహంలో చేరినప్పుడు కొత్త సంబంధాలు ఏర్పడతాయి. ఈ కొత్త సంబంధాలు మనం కొత్త నేర్పులు, విజ్ఞానం పొందవలసిన అవసరాన్ని కలగజేస్తాయి. అవి మనం పొందితే మనం పునర్ సాంఘికీకరణ పొందామని అర్థం. ఈ కొత్త నేర్పులు పాత వాటితో ఘర్షణ పడినప్పుడు, మనం విసాంఘికీకరణం పొందాలి. ఒక వ్యక్తి సైన్యంలో చేరినప్పుడు అతనికి కొద్దికాలంలో కొత్త నేర్పులు బోధిస్తారు. ఇవి అతని విలువలు, నమ్మకాలకు భిన్నంగా వుంటాయి. అతడు అతి అమానుష, అసౌకర్య పరిస్థితులలో యితరులను చంపడం, తనను రక్షించుకోవడం చేయవలసి వస్తుంది. ఈ విధంగా శాంతియుతమైన పౌరుణ్ణి సమర్థవంతమైన సైనికుడుగా తీర్చి దిద్దడానికి సైన్యాధికారులు అతడికి విసాంఘికీకరణ చేయవలసి వస్తుంది. అతన్ని తన స్నేహితులు, సహచరులనుండి వేరు చేసి, కఠినమైన క్రమశిక్షణకు, గంటల తరబడి విసుగుపుట్టించే పనులకు గురిచేస్తారు. మనుషులను చంపడం పౌరసమాజంలో నేరంగా పరిగణింపబడుతుంది. కాని సైన్యంలో దానికి బహుమతులిస్తారు. వ్యక్తి విసాంఘికీకరణ, పునర్ సాంఘికీకరణాలకు గురి కాకుండా అతని ధోరణిలో మార్పు జరగదు. ఒక ప్రత్యేకమైన పరిస్థితిలో, పరిసరంలో సమర్థవంతంగా పాల్గొనేందుకు వీలుగా వ్యక్తి అందుకు తగిన నేర్పులను, విలువలను, విజ్ఞానాన్ని అందజేయాలి.

మనం సాధారణంగా మన చుట్టూ వున్న సమూహంలో యిమిడిపోయేందుకు తగిన సాంఘికీకరణను స్వయంగా పొందుతాం. కొన్ని సమయాల్లో వ్యక్తికి యిష్టం లేని కొత్త జీవన విధానం అతనిపై రుద్దడం జరగవచ్చు. ఈ నిర్బంధాన్ని అతడు వ్యతిరేకిస్తాడు. కొన్ని యితర సమయాల్లో పునర్ సాంఘికీకరణ స్వచ్ఛందంగా జరుగుతుంది. ఒక వ్యక్తి కొత్త మతాన్ని స్వీకరిస్తే, ఆనూతన వాతావరణానికి అనుగుణంగా తన జీవిత పద్ధతిని మార్చుకుంటాడు. అంతకుముందు వారు పొంది వున్న సాంఘికీకరణ సరిపోదని భావించినప్పుడు వ్యక్తులను యితరులు పునర్ సాంఘికీకరణకు గురిచేస్తారు. ఇది ఆ వ్యక్తులకు అసంతృప్తికరంగా వుంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

2. అంతర్గతీకరణ అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

B R A O U

3. పూర్వాదాన సాంఘికీకరణ అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 15.4 మూర్తిమత్వం రూపకల్పన

మానవుడు పుట్టిన సమయంలో మానవ స్వభావానికి చెందిన లక్షణాలు కలిగివుండడు. అతనికి సామాజిక వారసత్వం పుట్టుకతోనే లభించదు. అతడు పెద్దల సహాయంతో ఆహారం, పోషణ పొందుతాడు. భాష, అనుభవం, అంక్షామోదాల ద్వారా యితరులతో అభిప్రాయ ప్రకటన చేయడం నేర్చుకుంటాడు. సమాజంలోని యితరులతో ఉమ్మడి అనుభవాలు పొందుతాడు. ఇతరులతో పరస్పర ...్యల ద్వారా అతడుపొందే అనుభవమే సాంఘికీకరణ. దీని ఫలితంగా అతనిలో కలిగే మానవ స్వభావమే అతని వ్యక్తిత్వం.

### 15.4.1 మూర్తిమత్వం అర్థం

వ్యక్తిత్వంలో ఒక వ్యక్తి ప్రవర్తనా లక్షణాలన్నీ చేరివుంటాయి. ప్రతి మనిషి యితరులతో భిన్నమైన వ్యక్తిత్వం కలిగి వుంటాడు.

వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకొనేందుకు, వివిధ వ్యక్తులు వివిధ రకాలైన సామాజిక, సాంస్కృతిక అనుభవాలు కలిగినప్పుడు ఏరకమైన వ్యక్తిత్వాలను పొందుతారో తెలుసుకోవాలి. రూపకల్పనలో తోడ్పడే విషయాలు: 1. జైవిక వారసత్వం, 2. భౌతికపరిసరాలు, 3. సంస్కృతి, 4 . సామూహిక అనుభవం.

### 15.4.2 జైవిక వారసత్వం

సాధారణంగా మానవులందరూ రెండు చేతులు, పంచేంద్రియాలు, జననేంద్రియాలు, సంశ్లిష్టమైన మెదడు కలిగి వుంటారు. ఈ జైవిక పోలికలను బట్టి వ్యక్తుల వ్యక్తిత్వాలలో, ప్రవర్తనలలో పోలికలుంటాయి. ప్రతి వ్యక్తి తనదైన, ప్రత్యేకమైన జైవిక వారసత్వం కలిగి వుంటాడు. కవలల్లో మాత్రమే యీ విషయాలలో సారూప్యత గోచరిస్తుంది. వ్యక్తిత్వానికి చెందిన లక్షణాన్ని అనుభవం వల్ల యేర్పడేవేనని గుర్తించారు. ఐతే వ్యక్తుల ప్రవర్తన సామర్థ్యం, విజయాలలో తేడాలు వారు నివశించే పరిసరాల ప్రభావం వల్ల కలుగుతున్నాయని కొందరు వాదిస్తున్నారు. అందువల్ల వ్యక్తుల జైవిక తేడాలకు ప్రాధాన్యత లేదు.

### 15.4.3 భౌతిక పరిసరాలు

మానవుల ప్రవర్తనపై శీతోష్ణస్థితులు భౌగోళిక పరిస్థితులు ప్రభావం చూపుతాయి. కాని యివి కూడా అంత ప్రధానమైనవికావు. ఎందుకంటే ఒకే రకమైన వాతావరణ పరిస్థితులలో వివిధరకాల వ్యక్తిత్వాలు గల మనుషులు కనిపిస్తారు. ఐనప్పటికి బాహ్య పరిస్థితులు మనుషుల వ్యక్తిత్వం పై కొంత ప్రభావం కలిగి వుంటాయని ఒప్పుకోక తప్పదు. ఉదాహరణకు, అతి కఠినమైన వాతావరణంలో జీవించే అధబాస్కన్ జాతి ప్రజలు (కెనడా) ఆ వాతావరణానికి తట్టుకోగల వ్యక్తిత్వ లక్షణాలను పెంపొందించుకున్నారు. సులభంగా ఆహారం లభించని కొన్ని తెగల ప్రజలు స్వార్థపరులుగా తయారై, యితరులపట్ల దయాగుణం చూపకుండా, తమ పిల్లల నోట్లోని ఆహారాన్ని లాగుకోవడానికి కూడా వెనుకాడరు.

### 15.4.4 సంస్కృతి - వ్యక్తిత్వం

అన్ని చోట్లా పసిబిడ్డల పరిరక్షణను పెద్దలు వహిస్తారు. వీరు సమూహాల్లో నివశిస్తూ, భాష ద్వారా పరస్పరం అభిప్రాయ ప్రకటన చేసుకుంటారు. వారు ఆ సమాజంలో యితరుల వలె కొన్ని



BRAOU

ఉమ్మడి అనుభవాలను పొందుతారు. దీనిసహాయంతో వ్యక్తి తనదైన వ్యక్తిత్వాన్ని పొందుతాడు. ఈ రకమైన వ్యక్తిత్వం ఆ సమాజంలోని ఇతరులుకూడా పొందవచ్చు.

పుట్టుక నుండి తన వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు పసిబిడ్డకు అనేక రకాలుగా శిక్షణ యిస్తారు. సమాజానికి, సమాజానికి మారుతుండే సంస్కృతి నుండి మరొక సంస్కృతికి మారుతాయి. ఒక సమాజంలోని అందరు సభ్యులపై యీ ప్రభావాలు ఒక్కే అనుభవాన్ని కలిగిస్తాయి. కొన్ని వ్యక్తి గత లక్షణాలను సమాజం మెచ్చుకొని, సత్కరిస్తుంది. స్నేహం, కలుపుగోలుతనం, సహకారం, అదే సమయంలో పోటీ చేయగల సత్తా, అభివృద్ధికరమైన దృక్పథం వంటి లక్షణాలు గల వ్యక్తిత్వానికి మన సంస్కృతిలో విస్తారంగా ఆమోదం లభిస్తున్నది. ఈ వ్యక్తిత్వ లక్షణాలను కొత్తతరాల వారికి నేర్పి, వారిలో పెంపొందిస్తారు. అందువల్ల వ్యక్తిత్వం అభివృద్ధి, సంస్కృతిని గ్రహించడం వేర్వేరు ప్రక్రియలు కావు. రెండూ ఒకటే.

### 15.4.5 సామూహిక అనుభవం

పసిబిడ్డ మొదట తినడం, నిద్ర పోవడం, నడవడం మాట్లాడటం, ఏడవటం మొదలైన కొన్ని విషయాలను నేర్చుకుంటాడు. తర్వాత తల్లిని, తండ్రిని, యితరులను గుర్తించడానిక ప్రయత్నిస్తాడు. వారిని వేర్వేరు పేర్లతో పిలుస్తాడు. వారిని గుర్తించడానికి వారికి వేర్వేరు అంతస్తులను ఆపాదిస్తాడు. క్రమక్రమంగా, అనేక అనుభవాలను గడించిన తర్వాత, తను ఎటువంటి వ్యక్తినో గుర్తిస్తాడు. వ్యక్తిత్వం అభివృద్ధిలో ఆత్మ భావన ఏర్పడటం అతి ముఖ్య ప్రక్రియ. కుటుంబ సమూహం నుండి వేరుగా వుంచి, నిర్లక్ష్యం చేయబడిన పిల్లల దృష్టాంతాలున్నాయి. అటువంటి పిల్లలు సంఘ వ్యతిరేకంగా తయారౌతారు. అందువల్ల వ్యక్తిత్వం అభివృద్ధితో సమూహ అనుభవం అతి ముఖ్యప్రక్రియ.

## 15.5 సారాంశం

సాంఘికీకరణ ప్రక్రియ ద్వారా వ్యక్తులు సమూహ జీవితంలో పాల్గొనడం నేర్చుకొంటారు. ఈ ప్రక్రియలో వ్యక్తి తన సమాజంలో క్రియాశీలక సభ్యుడు అయ్యేందుకు తన సమూహానికి చెందిన ప్రమాణాలను, విలువలను అంతర్గతం చేసుకోవడం ప్రధాన విషయం.

కుటుంబంలో పరస్పర చర్య ఫలితంగా పసిబిడ్డ ఆత్మ భావన పొందుతాడు. కుటుంబంలోని యితరులను గుర్తిస్తాడు. ఈ సాంఘికీకరణ ప్రక్రియ మనుషుల వ్యక్తిత్వాలను, వ్యవస్థీకృతమైన ప్రవర్తనను, వ్యక్తి ధోరణులను, నమ్మకాలను రూపొందిస్తుంది. ఒక మనిషి వ్యక్తిత్వం ప్రధానంగా సామాజిక, సాంస్కృతిక శక్తుల ఫలితమే.

BRAOU

## 15.6 పదకోశం

| | | |
|---|---|---|
| సాంఘికీకరణ | : | ప్రజలు తమ మూర్తిమత్వాన్ని పెంపొందించుకోవడం తమ సమాజపు జీవన విధానాన్ని నేర్చుకోవడం జరిగే ప్రక్రియను సాంఘికీకరణ అంటారు. |
| పూర్వాదాన సాంఘికీకరణ | : | ఒక వ్యక్తి భవిష్యత్తు పాత్రలకు అవసరమైన విజ్ఞానాన్ని అందించటానికి ఉద్దేశింపబడుతుంది. ఒక సందర్భంలో యితరులు ఏవిధంగా ఆలోచిస్తారో, ప్రవర్తిస్తారో ముందుగానే ఊహించుకొని అందులో తమ పాత్ర ఏమిటో వ్యక్తులు వూహించుకొన్నప్పుడు పూర్వాదాన సాంఘికీకరణ జరుగుతుంది. |
| పునర్ సాంఘికీకరణ | : | అనగా ఒక వ్యక్తి తన గత జీవితానికి పూర్తిగా భిన్నమైన నూతన ఆలోచనా పద్ధతులు, భావాలు, ప్రవర్తనా రీతులు నేర్చుకోవడం అని అర్థం. |

## 15.7 చదవదగిన గ్రంథాలు

| | | |
|---|---|---|
| Ian Robertson | : | Sociology. |
| Harold M. HODGES, Jr | : | Conflict and Consensus. An introduction to Sociology. |
| William F. Kendel | : | Society in Action: Introduction to Sociology. |
| Jon. M. Shepard | : | Sociology. |
| Mercer and Wander | : | The Study of Society. |

## 15.8 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సాంఘికీకరణను నిర్వచించి, ఒక వ్యక్తి జీవితమంతా సంభవించే సాంఘికీకరణ ప్రక్రియను చర్చించండి.
2. మూర్తిమత్వం అంటేఏమిటి? ఒకే సమాజంలో వివిధ రకాల మూర్తిమత్వాలు ఎందుకు వుంటాయి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ప్రమాణాల, విలువల అంతర్గతీకరణం.
2. సంస్కృతి - మూర్తిమత్వం.
3. పునర్ సాంఘికీకరణ.
4. సాముహిక అనుభవం.

BRAOU

# భాగం-16 : సాంఘికీకరణ సిద్ధాంతాలు

విషయక్రమం

16.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

16.1 పరిచయం

16.2 సాంఘికమైన ఆత్మభావన ఏర్పడడం

16.3 సాంఘికీకరణ సిద్ధాంతాలు

16.3.1 కూలే సిద్ధాంతం

16.3.2 బింబ వ్యక్తిత్వం

16.4 మీడ్ సిద్ధాంతం

16.4.1 రెండు భాగాల ఆత్మభావన, నన్ను, నేను

16.4.2 సాధారణీకరణమైన ఇతరుల భావన

16.4.3 బాల్యక్రీడా దశ, పోటీ ఆటలదశ

16.5 ఫ్రాయిడ్ సిద్ధాంతం

16.5.1 మూర్తిమత్వం మూడు భాగాలు, ఇడ్, అహం, అధ్యహం

16.6 సారాంశం

16.7 పదకోశం

16.8 చదవదగిన గ్రంథాలు

16.9 నమూనా ప్రశ్నలు

BRAOU

## 16.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

కూలే, మీడ్, ఫ్రాయిడ్ సాంఘికీకరణ గూర్చి ప్రతిపాదించిన సిద్ధాంతాల పరిశీలన. ఆత్మభావన, మూర్తిమత్వం ఏర్పడే విధానం, సాంఘికీకరణ ద్వారా సాంఘికమైన ఆత్మభావన కలగడం గురించి తెలుకోవడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సాంఘికమైన ఆత్మభావన ఏర్పడ్డాన్ని వివరించగలరు
- కూలే, మీడ్, ఫ్రాయిడ్ సాంఘికీకరణ సిద్ధాంతాలను వివరించగలరు

## 16.1 పరిచయం

పిల్లలు తమ మనస్సులను, చర్యలను, మూర్తిమత్వాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకుంటారు అనే విషయాన్ని గురించి అనేకమంది సామాజిక శాస్త్రజ్ఞులు వివరించారు. పిల్లలు సాంఘికంగా పరిపక్వ దశకు చేరుకునే సమయంలో ఎటువంటి దశలద్వారా ప్రయాణిస్తారో, వాటిని గూర్చిన సిద్ధాంతాలను మనం తెలుసుకోబోతున్నాం. మనం చార్లెస్ హోర్టన్ కూలే, జార్జి హెర్బట్ మీడ్, సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాతాలను చర్చిస్తాం.

## 16.2 సాంఘికమైన ఆత్మభావన పొందడం

ఈ సిద్ధాంతాలను గూర్చి తెలుసుకునే ముందు ఆత్మభావన ఏర్పడే విషయాన్ని గూర్చి క్లుప్తంగా తెలుసుకుందాం. సాంఘికీకరణ ద్వారా పొందే అతి ముఖ్యమైన విషయాలలో ఆత్మభావన ఒకటి. ఒక వ్యక్తి తన ఆత్మ ప్రతిమకు మరొక రూపమైన మూర్తిమత్వంలో ఆత్మభావన ఒక భాగం. పుట్టిన కొద్ది కాలానికి పసిబిడ్డలు తమ వేళ్ళను లేక తల్లిరొమ్ములనుఆటబొమ్మలతోసమానంగా వస్తువులుగ మాత్రమే భావిస్తారు. పసిబిడ్డ పెరుగుతున్నకొద్దీ తన చుట్టూ ఉన్న వస్తువుల పేర్లను, తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, తోటి బాల బాలికలు ఆవస్తువుల పట్ల కలిగి ఉన్న ధోరణులను గ్రహించగల్గుతారు. ఈ ప్రక్రియలోనే పసిబిడ్డ తనపట్ల ఇతరుల ప్రవర్తనను గ్రహిస్తాడు. నిప్పుకు దూరంగా ఉండాలని, అలాచేయటం తన రక్షణకు అవసరమని అతడు తెలుసుకొంటాడు. పిల్లలు క్రమక్రమంగా ఆత్మ చైతన్యాన్ని పొంది, ఇతరులు తమ పట్ల ప్రవర్తిస్తున్న విధానాన్నిబట్టి సాంఘికమైన ఆత్మభావనను పెంపొందించుకొంటారు. ఆత్మభావన స్పష్టంగా వివరించడానికి వీలుకానిదైనప్పటికీ, మనందరం మన మెవరో స్పష్టంగా తెలుసుకొని ఉంటాము. సమాజంలో మనం వహించే పాత్రలను, మన లక్షణాలనుబట్టి మన ఆత్మభావన వుంటుంది. ఎవరైనా నీవెవరని ప్రశ్నిస్తే, సమాజంలో మన పాత్రనుబట్టి నేను విద్యార్థిని అనో, తల్లిని అనో, సోదరిననో జవాబిస్తాం. ఆత్మభావన సమాజంలో జీవించడంవల్ల కల్గుతుంది. జీవితమంతటా ఇతరులతో పరస్పర చర్యవల్ల అది మారుతూ వుంటుంది.

## 16.3 సాంఘికీకరణ సిద్ధాంతాలు

### కూలే సిద్ధాంతం

B R A O U

చార్లెస్ కూలే (1864-1929) అమెరికా దేశానికి చెందిన ఆర్థిక శాస్త్రవేత్త. కొంత కాలానికి ఆయన సామాజిక మనస్తత్వ శాస్త్రవేత్తగా పేరు పొందాడు. ఆయన తన సిద్ధాంతంలో పొందుపరిచిన అనేక విషయాలను తన పిల్లలు ఆడుకొంటున్నప్పుడు వారిని గమనించి గ్రహించాడు. పిల్లలలో ఆత్మగౌరవం అతి ముఖ్యమైనదని తెలుసుకొన్నాడు. పిల్లలలో అది ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో చూపడానికి ప్రయత్నించాడు. పిల్లలు ఇతరులను గమనించి తమ పట్ల వారి ప్రతి చర్యలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుంటారని ఆయన తెలుసుకొన్నాడు. ఉదాహరణకు ఇంటికి ఎవరైనా బంధువులు వస్తే, తల్లిదండ్రుల దృష్టి ఇంటికి వచ్చిన బంధువులపైగాక తమపైనే ఉన్నదని తెలుసుకుంటారు. ఇటువంటి సందర్భాలనుబట్టి పిల్లలు ఇతరులుతమపట్ల ఎటువంటి భావనకల్గి ఉన్నారో గ్రహించి ఆ విధంగా తమను తాము పరిశీలించుకొంటారు. ఈ ప్రక్రియలోనే వారు తమ మూర్తిమత్వాన్ని పెంపొందించుకొంటారు. ఆత్మభావన సొంతదనంలో మొదట గర్వంద్వారా ప్రారంభమౌతుందని కూలే వివరించాడు. ఒక బాలుడు తనకలం లేక చెప్పులు, లేక పుస్తకాల పట్ల ప్రత్యేక గౌరవాన్ని కల్గి ఉంటాడు. అవి తన సొంతమని, వాటిపై తనకు పూర్తి అధికారమున్నదని గర్విస్తాడు. ఈ విధంగా సొంతదనం అనే భావననుండి అతడు ఇతర ధోరణులను పెంపొందించుకొంటాడు. తన వస్తువులను అర్థం చేసుకోగల్గినట్లు తనపట్ల ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసుకోగల్గుతాడు. క్లాసులో ఒక బాలుడ్ని ఉపాధ్యాయుడు పొగిడితే ఆ బాలుడు చాలా గర్విస్తాడు. ఈ విధంగా బాలుడు తనకు ముఖ్యులైన కుటుంబాలు సభ్యులు, వంటి ప్రముఖులైన ఇతరుల స్థానంలో తనను ఊహించుకొని, వారి మెప్పుదల పొందడానికి కృషిచేస్తాడు. ఈ రకమైన ఆత్మ ప్రతిమను అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఉపాధ్యాయుడు తనను అల్లరి వెధవా అని కోపగిస్తే సిగ్గుడతాడు. అది తన గౌరవానికి భంగకరమని భావిస్తాడు.

### 16.3.2 బింబ వ్యక్తిత్వం

ప్రతి వ్యక్తి తాను ఇతరులను ఏ విధంగా కన్పిస్తున్నాడో ఊహించుకొని తన ఆత్మ ప్రతిమను ఏర్పరచుకోవడానికి, మార్చుకోవడానికి ఇతరులను అద్దాలుగా ఉపయోగించుకుంటాడు... పొందుతాడు. తన ఆత్మభావనను ఏర్పరచుకోవడానికి, మార్చుకోవడానికి ఇతరులను అద్దాలుగా ఉప

యోగించుకొంటాడు. కూలే దీనిని బింబ వ్యక్తిత్వం అన్నాడు. వ్యక్తిత్వం మన ప్రవర్తన పట్ల ఇతరుల ప్రతిచర్యలను మనకు స్పష్టం చేస్తుంది. మనం ఏ విధంగా కన్పిస్తున్నామో ఇతరులు మనల్ని గూర్చి ఏమనుకుంటున్నారో ఈ బింబ వ్యక్తిత్వంలో తెలుస్తుంది. మనపట్ల ఇతరుల భావనలనుబట్టి మనలో గర్వంగానీ, ఆత్మగౌరవంగానీ, అసహ్యంగానీ కల్గుతుంది. మనపట్ల ఇతరుల ప్రవర్తనను గమనించి మనం అందంగా ఉన్నామో, వికారంగా ఉన్నామో, ఇతరులకు అంగీకారంగా ఉన్నామో, అనంగీకారంగా ఉన్నామో తెలుసుకోగలుగుతాము. మనపట్ల ఇతరుల ప్రవర్తనను బట్టే మన వ్యక్తిత్వాన్ని, చర్యలను మంచివో చెడ్డవో నిర్ణయించుకోగల్గుతాము.

బింబ వ్యక్తిత్వంలో మూడు దశలుంటాయని కూలే వివరించాడు. మొదటి దశలో ఒక వ్యక్తి తాను ఇతరులకు ఏ విధంగా కన్పిస్తున్నాడో ఊహించుకొంటాడు. రెండవ దశలో తన ప్రవర్తనపట్ల ఇతరులు ఏమనుకుంటున్నారో ఊహించుకొంటాడు. మూడవ దశలో ఇతరులు తనను ఏ విధంగా పరిగణిస్తున్నారో దాని ప్రకారం తన చర్యలను మంచివో చెడ్డవో నిర్ణయించుకొంటాడు. ఈ విధంగా బింబ వ్యక్తిత్వం వల్ల మనగురించి మనం మంచి అభిప్రాయమో, చెడు అభిప్రాయమో కల్గించుకొంటాము. బింబ వ్యక్తిత్వం వల్ల మనం ఇతరులకు మంచిగా కన్పిస్తున్నట్లు వూహించుకొంటే మనపట్ల మనకు గౌరవం కల్గుతుంది. దీని ఫలితంగా మనం అదే ప్రవర్తనను కొనసాగిస్తాము. ఇతరులు మన గురించి చెడ్డగా భావిస్తున్నారని ఊహించుకొంటే మన ఆత్మగౌరవం తగ్గిపోయి, మన ప్రవర్తనను మార్చుకొంటాము. ఇది ఇష్టాపూర్వకంగా జరిగే ప్రక్రియ కాకపోయినా ప్రతి సాంఘిక సందర్భంలోనూ విజయవంతంగా సంభవిస్తూ వుంటుంది.

ఈ రకమైన ఊహ అంతా మనిషి మనస్సులోనే జరుగుతుంది. తన ప్రవర్తన పట్ల ఇతరులు ఏమనుకొంటున్నారో ఊహించుకొనడం వల్లనే బింబ వ్యక్తిత్వం కల్గుతుంది. కొన్ని సమయాలలో మన బింబ వ్యక్తిత్వం మన గురించి ఇతరుల నిజమైన భావాలను ప్రతిబింబించకపోవచ్చు. ఉదాహరణకు ఒక బాలుడు తప్పుచేసినప్పుడు తల్లిదండ్రులు శిక్షిస్తారు. కాని ఆ బాలుడు తనను వారు అన్యాయంగా శిక్షించారని అనుకోవచ్చు. నిజానికి ఇది తనపట్ల ఇతరుల ప్రవర్తనను తప్పుగా అంచనా వేసుకోవడమే. కాని అంత మాత్రం చేత బింబ వ్యక్తిత్వం సరికాదని అనలేం.

అయితే ఒక వ్యక్తి ఆత్మభావన చుట్టూ ఉన్న అందరి ప్రవర్తనవల్ల ప్రభావితం కాకపోవచ్చు. కొంతమంది ఇతరులు తమను గూర్చి భావించే విధానాన్ని పొరపాటుగా అర్థంచేసుకోవచ్చు. ఈ విధంగా మన గురించి ఇతరుల అభిప్రాయాలను పొరపాటుగా అర్థం చేసుకోవడం వల్ల మనలో ఉన్నత, న్యూనత ఆత్మభావన కల్గుతుంది. అయినప్పటికి మన గురించి ఇతరుల అభిప్రాయాలను మనం సరిగా అర్థం చేసుకున్నా, చేసుకోకపోయినా, ఆత్మభావన సాంఘిక పరస్పర చర్యవల్లనే కల్గుతుందనేది కాదనలేము.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. బింబ వ్యక్తిత్వం అంటే ఏమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

2. బింబ వ్యక్తిత్వంలో కూలే వివరించిన మూడు దశలేవి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

## 16.4 మీడ్ సిద్ధాంతం

జార్జి హెర్బెట్ మీడ్ (GeorgeHerbert Mead) (1869-1931) సాంఘికీకరణ ప్రక్రియను గూర్చి ముఖ్యమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఒక వ్యక్తియొక్క ఆత్మభావన సాంఘిక పరస్పర చర్యల వల్ల అభివృద్ధి చెందుతుందని అతడు వివరించాడు. ప్రతీకాత్మక పరస్పర చర్య సిద్ధాంతాన్ని మొట్టమొదటిసారి ప్రతిపాదించాడు. వ్యక్తుల మధ్య భంగిమలు, ముఖంలో భావాల ప్రదర్శన భాష అనే ప్రతీకల ద్వారా పరస్పర చర్య జరుగుతుంది. వీటిలో భాష ముఖ్యమైనది. సమాజంలో వ్యక్తుల మధ్య పరస్పర చర్యలకు, అభిప్రాయ ప్రకటనకు అతిప్రధానసాధనం. మన మనస్సు ద్వారానే మనం మన ప్రవర్తనను, ఇతరుల ప్రవర్తనను గ్రహించగలుగుతాము.

### 16.4.1 రెండు భాగాల ఆత్మభావన- నన్ను, నేను

మూర్తిమత్వం అనేది సామాజిక కారణాల వల్లనేగాక, సామాజికేతర కారణాల వల్ల కూడా ఏర్పడుతుందని మీడ్ భావించాడు. అతడు ఆత్మభావనలో రెండు భాగాలుంటాయని, అవి నన్ను, నేను అని పేర్కొనవచ్చునని తెలియజేశాడు. వీటిలో నన్ను అనేటటువంటి ఆత్మభావనలో భాగం సాంఘికీకరణద్వారా ఏర్పడుతుంది. అంతర్గతికరణం చేసుకున్న లోక రివాజులే, ప్రామాణికాలే నన్నుగా రూపొందుతాయి. సాంఘికీకరణ వల్ల ఏర్పడుతుంది కాబట్టి నన్ను అనేది వ్యక్తియొక్క భవిష్యత్తు ప్రవర్తనను ఖచ్చితంగా తెలుసుకోవడానికి తోడ్పడుతుంది. కాని మనిషి ప్రవర్తన ఆవేశంతో కూడి ఉండడం వల్ల స్పష్టంగా ఈ విధంగా వుంటుందని చెప్పడంకష్టం. నేను అనేది స్వాతంత్ర్యం, చురుకుదనం, చొరవ మొదలైన లక్షణాలను కలిగి స్వార్థంతో కూడి ఉంటుంది. వ్యక్తి సామాజిక జీవనంలో పాల్గొంటున్న సమయంలో నేను నన్ను అనుక్షణం పరస్పర చర్యలను పొందుతూ వుంటాయి. నీలో ఏదైనా భావం కలిగినప్పుడు, కోరిక కల్గినప్పుడు నేను ఈవిధంగా భావిస్తున్నాను, లేక నాకు యిది కావాలి అని అనుకొంటావు. కాని నీ మనస్సులోకి వచ్చిన ఆలోచలన్నింటినీ కార్య రూపంలోపెట్టలేవు. నీవు చేయబోయే పనిపట్ల ఇతరులు ఏ విధంగా ప్రతిస్పందిస్తారో ఊహించుకొని అందుకు అనుగుణంగానే ప్రవర్తిస్తావు. నేను ఈ పని చేస్తే వారు నాపట్ల కోపం పొందుతారు. లేక నన్ను చూచి నవ్వుతారు అని గ్రహించి ఆ పనిచేయడం మానుకొంటావు. ఈరకంగా ఇతరులు నీ గురించి ఏమనుకొంటారో అనే నీ ఊహ నీలోని నన్ను కల్గిస్తుంది. ఇతరులు మన ప్రవర్తనపట్ల ఎటువంటి భావాన్ని పొందుతారో ఊహించుకోవడం ద్వారానే మనం మన ప్రవర్తనను అదుపులో పెట్టుకోగల్గుతామని మీడ్ అభిప్రాయం. ఒక వ్యక్తి ఆత్మభావన పెంపొందడంలో నేను, నన్ను రెండూ చేరి వుంటాయి. ఈ రెంటి మధ్య జరిగే సంభాషణను మీడ్ మైడింగ్ అని పేరు పెట్టారు.

### 16.4.2 సాధారణీకరమైన ఇతరుల భావన

సాంఘికీకరణలో అతి ముఖ్యభాగం ఇతరులు మన నుండి ఏమి ఆశిస్తారో ముందుగానే ఊహించుకోవడం, మన ప్రవర్తనను అదుపులో పెట్టుకోవడం అని మీడ్ తెలియజేశాడు. మన ప్రవర్తనను అంచనా వేసుకోవడం, అదుపులో పెట్టుకోవడం, అనేది ఇతరుల స్థానంలో మనలను వూహించుకొని, వారిదృష్టితో మన ప్రవర్తనను గమనించడంవల్ల పొందుతామని అతని అభిప్రాయం. బాల్యంలో పిల్లలుతమ తల్లిదండ్రుల ప్రవర్తనా పద్ధతులను తమలో అంతర్గతం చేసుకొంటారు. పెరుగుతున్న కొద్దీ తమ చుట్టూ వున్న సమాజం తమనుండి ఏమి కోరుతుందో తెలుసుకోగల్గుతారు. తల్లిదండ్రులను ప్రముఖులైన ఇతరులు, సమాజాన్ని సాధారణీకరమైన ఇతరులు అని మీడ్ వర్ణించాడు. బాలుడు 10 లేక 12 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి ఇతరుల పాత్రలను స్వీకరించడం, వివిధ వ్యక్తుల పాత్రలను పోల్చడం చేయగల్గుతాడు. తన చుట్టూ వున్నవారందరూ ఒక విషయంపై ఒకేరకమైన అభిప్రాయాన్ని

BRAOU

కల్గి వుంటే అతడుగూడా దానిని తన అభిప్రాయంగా స్వీకరిస్తాడు. కాని ఆ విషయంపై వివిధ వ్యక్తులు వేర్వేరు అభిప్రాయాలు కల్గి ఉంటే వాటన్నింటిలో ఏది సాధారణమైనదో గ్రహించడం కష్టం. పిల్లలు సామాన్యంగా తమ చుట్టూ ఉన్న వారిలో అధిక సంఖ్యాకులు ఏ అభిప్రాయాన్ని కల్గి వుంటారో తెలుసుకొని దానిని తమ అభిప్రాయం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.

సాధారణీకరణమైన ఇతరులు కల్గిన అభిప్రాయాన్ని తెలుసుకోగల్గిన వ్యక్తి ఇతరులు తనను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించినా వారి అభిప్రాయాలను విలువలనివ్వడు. ప్రపంచ జ్ఞానం కల్గిన వ్యక్తి ఏ కొత్తపరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కోగల్గుతాడు.

### 16.4.3 బాల్య క్రీడాదశ, పోటీ ఆటల దశ

పిల్లలకు జ్ఞానం సంపాదించడంలో ఆటలు చాలా తోడ్పడతాయని మీడ్ తెలియజేశాడు. పిల్లలు బొమ్మలతో ఆడుకొనేటప్పుడు తమను తల్లిగానో, ఆయాగానో, వైద్యుడుగానో, ఉపాధ్యాయుడుగానో ఊహించుకొంటారు. మీడ్ రెండు దశలను వర్ణించాడు. అవి బాల క్రీడదశ, పోటీల ఆటల దశ, బాల్య క్రీడాదశ ముఖ్యమైనదని మీడ్ అభిప్రాయం. ఈ దశలో పిల్లలు ఇతరుల పాత్రను వర్ణించి తమ అభిప్రాయమే కాక, ఇతరుల అభిప్రాయాలనుకూడా గ్రహించగల్గుతారు. ఒక బాలిక తనను తల్లిగా భావించుకొని, తన బొమ్మను తనుగా భావించుకొని పాత్ర ప్రవర్తనపట్ల తన జ్ఞానాన్ని విస్తరింపజేసుకొంటుంది.

బాల్య క్రీడాదశ 5లేక 6 సంవత్సరాల వయస్సులో సంభవిస్తుంది. ఆటలో పాల్గొనే వారి మధ్య కొంత పరస్పర చర్య ఉంటుంది. ఉదాహరణకు ఒక బాలుడు, అతని చెల్లెలు, వైద్యుడు, నర్స్ పాత్ర వహిస్తే వారిద్దరూ తమ పాత్రలను వేరువేరుగా నిర్వహిస్తారే గాని ఒకరిపై ఒకరు ఆధారపడి పాత్ర నిర్వహణ చెయ్యరు. పిల్లలు పోటీల ఆటల దశ చేరుకున్నప్పుడు తమ పాత్రలలో వైవిధ్యాన్ని గుర్తించగల్గుతారు. తమతమ పాత్రలను సామర్థ్యంతో నిర్వహించడానికి ప్రయత్నిస్తారు. ఆట ఆడుతున్న అందరిలో తమ ప్రత్యేకపాత్రను గుర్తించడానికి కృషిచేస్తారు. తమపాత్ర ప్రాధాన్యతను ఇతరులకుతెలియజేయడానికి ప్రయత్నిస్తారు.

## 16.5 ఫ్రాయిడ్ సిద్ధాంతం

సిగ్మండ్ ఫ్రాయిడ్ (Sigmund Freud) (1856- 1939) మానసిక విశ్లేషణ స్థాపకులలో ఒకరు. గత శతాబ్దంలో అతి ప్రముఖమైన విజ్ఞానిగా భావించబడిన ఫ్రాయిడ్ సిద్ధాంతాలు ఈనాటికి ప్రాముఖ్యతను కల్గి ఉన్నాయి. కూలే, మీడ్ ఆత్మభావనను సాంఘికీకరణ ఉత్పాదకంగా భావిస్తే, ఫ్రాయిడ్ సాంఘికీకరణ ప్రక్రియలో జైవిక, మానసిక సంబంధమైన విషయాలకు ప్రాధాన్యతనిచ్చాడు. మానవ ప్రవర్తనలో అధికభాగం మనుష్యులకు - తెలియకుండానే జరుగుతుందని ఫ్రాయిడ్ వాదించాడు. మానవుడు తనచర్యల పట్ల తగిన అవగాహన కలిగి ఉండడు. బాల్యంలో అనుభవాలు వయస్సు పెరిగినకొద్దీ మరుగున పడిపోయినప్పటికీ వ్యక్తియొక్క మూర్తిమత్వం అభివృద్ధి చెందడంలో ఆ అనుభవాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అతని అభిప్రాయం. మనుష్యుల ప్రవర్తనకు మూలమైన శక్తులను వారి కలలు, మాటలలో తొట్రుపాటు, మంచి శిక్షణపొందిన వైద్యునితో సంభాషణల ద్వారా తెలుసుకోవచ్చునని, దీనిని మానసిక విశ్లేషణ అంటారని ఫ్రాయిడ్ తెలియజేశాడు.

ప్రతి వ్యక్తి లైంగికమైన దౌర్జన్యకరమైన ప్రాథమిక భావాలతో జన్మిస్తాడని వీటిని అదుపు చేయక పోయినట్లయితే సమాజంలో శాంతిభద్రతలు అదుపు చేయుటం కష్టమని ఫ్రాయిడ్ వ్యక్తపరిచాడు. మనిషికి సమాజానికి మధ్యసంబంధాలలో నిరంతరం ఘర్షణ ఉంటుందని అతను భావించాడు. అందువల్ల వ్యక్తులు కొన్ని నిబంధనలకు కట్టుబడి ఉండాలని సమాజం కోరుతుంది. తన కట్టుబాట్లకు వ్యక్తి లోబడేట్లు చేస్తుంది. కొన్ని సమయాల్లో ఇటువంటి నిర్బంధాలవల్లవ్యక్తులలో మానసిక ఘర్షణలు, అశాంతి ఏర్పడవచ్చు.లైంగికమైన కోరికను అణచివేయవలసిన ప్రాధాన్యతను నొక్కి చెప్పాడు.

BRAOU

పసితనంలో కూడా ఈ కోరిక వుంటుందని, దీని ఫలితంగానే వ్యక్తికి సమాజానికి మధ్య సంఘర్షణ ఏర్పడుతుందని అతను తెలియజేశాడు.

### 16.5.1 మూర్తిమత్వం మూడు భాగాలు- ఇడ్, అహం,అధ్యహం

ఫ్రాయిడ్ మూర్తిమత్వాన్ని మూడు భాగాలుగా విభజించాడు. అవి ఇడ్, అహం, అధ్యహం. మనిషి పుట్టుక నుండి కన్పిస్తూ జీవితమంతా కొనసాగే శక్తుల కలయికయే ఇడ్. ఇది స్వార్థపరమై, సంఘ వ్యతిరేకమై వుంటుంది. కోరికలను వెంటనే తీర్చుకోవాలని, వ్యక్తిపై వత్తిడి చేస్తుంది. ఇతరులపై దౌర్జన్యం చేయడం, ఒకరి తల్లిదండ్రులపట్ల లేక నిషేధింపబడిన దగ్గరి బంధువుల పట్ల లైంగికమైన కోరికలు కల్గియుండడం, సంఘ వ్యతిరేకమైన చర్యలను ఏ సమాజం అంగీకరించవు. పసిబిడ్డ ఆత్మ పూర్తిగా ఇడ్‌తో నిండి ఉంటుంది. కాని అతడు ఇతరులతో పరస్పర చర్యల ద్వారా దానిని అదుపు చేయడం నేర్చుకొంటాడు.

అహం అనేది సాంఘిక అనుభవం ద్వారా ఏర్పడుతుందని, ఆత్మభావనలో ఇది అతి ఉపయోగకరమైన, అర్థవంతమైన భాగమని ఫ్రాయిడ్ అభిప్రాయపడ్డాడు. అహం రెండు విధులను నిర్వర్తిస్తుంది. ఒకటి ఇడ్ ద్వారా ఏర్పడే కోరికలను ఒకవైపున, అధ్యహం ద్వారా సమాజానికి అంగీకరమైన కోరికలు మరొకవైపున మనిషిలో ఉంటాయి. ఈ రెంటి మధ్య అహం రాజీ కుదురుస్తుంది. 2 మనిషి వ్యక్తిత్వానికి, అతనిచుట్టూ సాంఘిక పరిసరాలకు మధ్యవర్తిగా పనిచేయడానికి ప్రయత్నిస్తుంది. మనిషి మూర్తిత్వంలోనూ, మూర్తిమత్వం సమాజం మధ్య ప్రశాంతమైన పరిస్థితిని కల్గించుకోగల్గితే మనిషి ఆనందమైన జీవితాన్ని గడుపుతాడు. లేనిపక్షంలో అతని వ్యక్తిత్వంలో తీవ్రమైన విఘాతం ఏర్పడుతుంది.

అధ్యహం అనేది ఆత్మభావనలో నైతిక భాగం అనిచెప్పవచ్చు. ఏది చేయాలో ఏది చేయవచ్చో అటువంటి ప్రవర్తనా ధోరణులను ఇది అంతర్గతం చేసుకుంటుంది. సమాజంలో అధిక భాగం పనిని అధ్యహం నిర్వహిస్తుందని ఫ్రాయిడ్ భావించాడు. అధ్యహంలో విలువలు, ప్రమాణాలు, నమ్మకాలు, సాంఘికీకరణ ద్వారా లభించిన ధోరణులు చేరి వుంటాయి. సమాజం ఆమోదించిన భావాలను మాత్రమే ప్రదర్శించే విధంగా వ్యక్తికి అధ్యహం దారి చూపిస్తుంది. అదే సమయంలో సంఘ వ్యతిరేకమైన ప్రవర్తనను అణచివేస్తుంది. సమాజంలో లైంగిక, దౌర్జన్యపూరితమైన భావాలను అధ్యహం అదుపు చేస్తుందిగనుక, దానికి, ఇడ్‌కు నిరంతర సంఘర్షణ కొనసాగుతుంది. అహం అనేది ఇడ్ అధ్యహ మధ్యజరిగే సంఘర్షణలో మధ్యవర్తిగా పనిచేస్తుంది. అది మనిషి ప్రవర్తనను అదుపు చేసి, అతడిని అధ్యహం అదుపులో వుండేట్లు చూస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి దుకాణంలోని చేతి గడియారాన్ని దొంగిలించాలనే భావం పొందవచ్చు. అది సాంఘికంగా నిషేధించిన చర్య అని అతనికి తెలుసు. ఆ సందర్భంలో అహం అతనిలో ఉన్న ఇడ్, అధ్యహం మధ్య జరుగుతున్న సంఘర్షణలో మధ్యవర్తిత్వం వహించి, ఆ చర్య వల్ల కలగబోయే పరిణామాలను అతనికి తెలియజేస్తుంది. సమాజంలో మానభంగాలు, హత్యలు, దొంగతనాలు, జరగడాన్ని బట్టి ఇడ్ అనేది అందరిలో పూర్తిగా అదుపు చేయబడలేదని తెలుస్తుంది. కొన్ని సమయాల్లో ఇడ్ ద్వారా జరిగే భావాలను పరోక్షంగా ప్రదర్శించడం జరుగుతుంది. తన శత్రువును చంపితే కలిగే తీవ్ర పరిణామాలు తెలుసుగనుక ఒక మనిషి తన శత్రువును చంపుతానని బెదిరించడం మాత్రమే చేస్తాడు.

అధ్యహం ఇటువంటి సంఘ వ్యతిరేకమైన భావాలను ఎదుర్కొంటుంది. దాని సహాయంతో మనం మన చర్యలను అదుపు చేసుకొంటాము. సమాజం అంగీకరించిన ప్రమాణాల ప్రకారం మనం ఎట్లా వుండాలో అధ్యహం సూచిస్తుంది.

మనిషి మెదడుపైన తెల్పిన విధంగా మూడు విభాగాలుగా ఉంటుందని ఫ్రాయిడ్ అనలేదు. మనిషిలో ఆత్మభావన, మూర్తిమత్వం అభివృద్ధి చెందే పద్ధతిని అర్థం చేసుకోవడానికే ఆయన ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. కొందరు మానసిక శాస్త్రవేత్తలు మీడ్ సిద్ధాంతమే ఎక్కువ ఉపయోగకరమైనదని భావిస్తారు.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

3. ఫ్రాయిడ్ మూర్తిమత్వాన్ని యెన్ని భాగాలుగా విభజించేడు?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 16.6 సారాంశం

మనిషిలో మూర్తిమత్వం, ఆత్మభావన సాంఘికీకరణ ద్వారా ఏర్పడుతాయని తెలుసుకొన్నాము. ఆత్మభావన ఒక వ్యక్తి సమాజంలో తన స్థానాన్ని గుర్తించడానికి తోడ్పడే సాధనం. సమాజంలో జీవితం వల్లనే ఆత్మభావన ఏర్పడుతుందని కూలే భావించాడు. మన పట్ల ఇతరుల ప్రవర్తననుబట్టి, ఆత్మ భావనకల్గుతుంది. మరొక విధంగా చెప్పాలంటే ఇతరులు మనను గురించి ఏమనుకుంటున్నారో వూహించుకోవడం ద్వారానే ఆత్మభావన పెంపొందుతుంది. దీనిని కూలే బింబ వ్యక్తిత్వం అన్నాడు. మన జీవితంలో ప్రతినిత్యం ఇతరుల ప్రవర్తనను అంచనా వేస్తుంటాము. అదే విధంగా ఇతరులు మనను గూర్చి ఏమనుకుంటున్నారోనని ఊహించుకొంటాము.

కూలేలాగానే మీడ్ కూడా ఆత్మభావన జన్మించినప్పుడు ఉండదని, సమాజంలో జీవనం ద్వారా అభివృద్ధి చెందుతుందని భావించాడు. ఆత్మభావన సామాజిక అనుభవాల ద్వారా, ఇతరులతో పర స్పర చర్యల ద్వారా పెంపొందుతుంది. మీడ్ ప్రతీకాత్మక పరస్పర చర్యల భావనకు తోడ్పడినవారిలో ప్రముఖులు. అతడు భాష అభివృద్ధి, ఇతరులతో పరస్పర చర్యల ద్వారా సామాజిక పాత్రలను తెలుసుకోవడం ముఖ్యమైనవని భావించాడు. పిల్లలు ఇతరుల దృష్టితో తమనుగూర్చి, తమ ప్రవర్తనను గూర్చి ఆలోచించినప్పుడు ఆత్మచైతన్యం పొందుతారు. ఈ విధంగా మనపట్ల ఇతరుల ప్రవర్తన వల్లనే ఆత్మభావం ఏర్పడుతుంది. పరస్పర చర్యల ద్వారాసాంఘిక పాత్రలను నేర్చుకొంటున్నప్పుడే పిల్లలు ప్రముఖమైన ఇతరులకు, సాధారణీకరమైన ఇతరులకు ప్రతిస్పందిస్తారు. మీడ్ నేను, నన్ను మధ్య భేదాలను తెలియజేశాడు. నేను అనేది ఆవేశంతోనూ, సరిగా ఏర్పడని ఆత్మభావం కాగా, నన్ను సమాజంలోని ప్రమాణాలు, విలువలు గుర్తించిన ఆత్మభాగం, వ్యక్తి, సమాజం మధ్య సంఘర్షణ వుంటుందని మీడ్ భావించలేదు. కాని నేను అనేది ఎప్పుడూ నన్ను అదుపులో వుండదని అతడు అన్నాడు.

ఫ్రాయిడ్ ఆత్మభావన మూడు భాగాలు కల్గి వుంటుందని అవి ఇడ్, అహం, అధ్యహం అని తెలియజేశాడు. వ్యక్తికి, అతని పరిసరాలకు మధ్య పరస్పర చర్య వల్లనే మూర్తిమత్వం ఏర్పడుతుందని అతని అభిప్రాయం. సాంఘికీకరణ ప్రక్రియ ద్వారా మనిషి సమాజం పరిస్థితులకు తనను తాను సర్దుబాటు చేసుకొంటాడని, తనలోని ప్రాథమికమైన కోరికలను అణచి వేసుకొంటాడని ఫ్రాయిడ్ తెలియజేశారు.

## 16.7 పదకోశం

ఇడ్ : మనిషి పుట్టుకనుండి కన్పిస్తూ జీవితమంతా కొనసాగే శక్తుల కలయికే ఇడ్

అహం : అహం అనేది సాంఘిక అనుభవం ద్వారా ఏర్పడుతుంది. ఆత్మ భావనలో ఇది అతి ఉపయోగకరమైన, అద్యవంతమైన భాగం.

BRAOU

అధ్యహం : అనేది ఆత్మభావనలో నైతికభాగం అని చెప్పవచ్చు. ఏది చేయాలో ఏది చేయచ్చో అటువంటి ప్రవర్తనా ధోరణులను ఇది అంతర్గతం చేసుకుంటుంది.

## 16.8 చదవదగిన గ్రంథాలు


1. Niel J. Smelser : Sociology - An Introduction
2. Vidya Bhushan & Sachdeva : Fudamentals of Sociology
3. Gisbert P. : Fundamentals of Sociology
4. Ogbun W.F. & Nimkoff : A Hand book of Sociology
5. Johnson Harry M. : Sociology - Asystomatic Introduction
6. Lechard Broom & Philip Selznick : Sociology - A text with Adapted Readings


## 16.7 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి**

1. సాంఘికీకరణను నిర్వచించి, ఒక వ్యక్తి జీవితమంతా సంభవించే సాంఘికీకరణ ప్రక్రియను చర్చించండి
2. కూలే వర్ణించిన బింబ వ్యక్తిత్వం ఉదాహరణలతో వివరించండి

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి**

1. మీడ్ ప్రకారం సాధారణీకరణమైన ఇతరులు ఎవరు
2. మూర్తిమత్వం అనగానేమి

BRAOU

# భాగం-17 : సాంఘికీకరణ సాధనాలు

విషయక్రమం

17.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
17.1 పరిచయం
17.2 సాంఘికీకరణ సాధనాలు
 17.2.1 కుటుంబం
 17.2.2 పాఠశాల
 17.2.3 సమాన వయస్కుల సమూహం
 17.2.4 భారీ ప్రచార సాధనాలు
17.3 సారాంశం
17.4 పదకోశం
17.5 చదవదగిన గ్రంథాలు
17.6 నమూనా ప్రశ్నలు

## 17.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఈ భాగం ముఖ్య ఉద్దేశం- ముఖ్యమైన సాంఘికీకరణ సాధనాలను పరిచయం చేయడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- కుటుంబం, పాఠశాల, సమాన వయస్కుల సమూహం, భారీ ప్రచార సాధనాలు సాంఘికీకరణ ప్రక్రియలో ఎలా తోడ్పడతాయో వివరించగలరు.

B R A O U

## 17.1 పరిచయం

కిందటి ఖండిక ఆత్మభావన, మూర్తిమత్వం, సాంఘికీకరణ ప్రక్రియ ద్వారా ఏర్పడతాయని తెలుసుకొన్నాము. ప్రతి సమాజం ఒక ప్రత్యేక రకమైన మూర్తిమత్వాన్ని అభివృద్ధి చెందిస్తుంది. కొన్ని రకాలైన సామాజిక వ్యవస్థలకు, కొన్ని రకాలైన మూర్తిమత్వాలకు సన్నిహిత సంబంధం ఉంటుంది. ఉదాహరణకు నగరాలలో జీవించేవారికి, గ్రామాలలో జీవించే వారికి వేర్వేరు మూర్తిమత్వాలు ఉంటాయి. ఈ రెండు రకాల మూర్తిమత్వాల మధ్య విభేదాలు గోచరిస్తాయి. అందువల్ల మతం, కుటుంబం, ఇరుగు పొరుగు మొదలైన పరిస్థితుల ప్రభావం వల్ల మూర్తిమత్వాలు కొంత వరకు మార్పులు చెందుతాయని చెప్పవచ్చు.

## 17.2 సాంఘికీకరణ సాధనాలు

అయితే ప్రతి వ్యక్తి వేర్వేరు పరిస్థితులలో పెరగడం వల్ల సాంఘికీకరణ జరిపే వివిధ సాధనాల వల్ల అతను ప్రభావితుడవుతాడు. ప్రతి వ్యక్తి మూర్తిమత్వం, అతను నివసించే పరిసరాలు, కుటుంబం, సమాన వయస్కుల సమూహం, భారీ ప్రచార సాధనాల ప్రభావం వల్ల రూపొందుతుంది. సాంఘికీకరణంలో తోడ్పడే వివిధ సాధనాలను గూర్చి, వాటి ప్రాధాన్యతను గూర్చి తెలుసుకొంటాము.

## 17.2.1 సాంఘికీకరణకు కుటుంబం ప్రధాన సాధనం

ఇంతకు ముందు ఖండికలో కొత్తగా పుట్టిన పసిబిడ్డ ఒక ప్రాణి నుండి సంఘ జీవిగా మార్చబడతాడని తెలుసుకొన్నాము. పసిబిడ్డయొక్క ప్రాథమిక ధోరణులు, విలువలు, నమ్మకాలు అతడి శ్రద్ధ వహించి కుటుంబ సభ్యుల నుండి నేర్చుకుంటాడు. బాల్యంలో పొందే అనుభవం అతడి తర్వాతి జీవితంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. సాంఘికీరణపై జరిగిన పరిశోధనలో అధికభాగం వివిధ రకాల కుటుంబ వ్యవస్థలు బిడ్డ అభివృద్ధిపై చూపే ప్రభావం పైననే కేంద్రీకరించబడ్డది. పసిబిడ్డ అనుభవంలో తల్లిదండ్రులు చూపే ప్రేమ, శ్రద్ధ అతి ముఖ్య భాగంగా వుంటాయి. సాంఘికీకరణకు అతి ప్రధానమైన సాధనం కుటుంబం. కాబట్టి అది వ్యక్తియొక్క మూర్తిమత్వం అభివృద్ధి చెందడానికి ప్రధాన బాధ్యత వహిస్తుంది. వ్యక్తికి జీవిత పరమార్థాన్ని, జీవితంలో సహాయాన్ని అందించే మొదటి సమూహం కుటుంబమే. కుటుంబం సమాజంచే ఆమోదింపబడి, సమాజంలో నిర్వహించబడే శాశ్వత సమూహం. ఈ సమూహంలో వివాహం ద్వారా లేక దత్తత ద్వారా బంధుత్వం కల్గినవారు సభ్యులుగా వుంటారు. వీరు రక్త సంబంధీకులై వుంటారు. కలిసి జీవిస్తూ, ఆర్థికంగా ఒకరితో ఒకరు సహకరిస్తారు. సోదరులు, అక్కచెల్లెళ్ళు, తల్లిదండ్రులు వంటి కుటుంబ సభ్యులు కొత్తగా పుట్టిన బిడ్డ సంఘజీవిగా రూపొందడానికి సమాజంలో పాల్గొనే శక్తి పొందడానికి తోడ్పడతారు. బిడ్డకు 5సంవత్సరాల వయస్సు వచ్చినపుడు సాంఘికీకరణలో అతి ప్రధాన సమయం ఆసన్నమౌతుంది. కుటుంబంలో చిన్న పిల్లలు సమాజం అంగీకరించిన నిబంధనలను నేర్చుకొని, సమాజంలో ప్రాథమికమైన పాత్రలను అర్థం చేసుకోవడం ప్రారంభిస్తారు. ఈ వయస్సులో పసిబిడ్డ తన చుట్టూ వున్న భౌతిక, సామాజిక ప్రపంచాన్ని గూర్చి తెలుసుకోవడం, తన ఇష్టాఇష్టాలను గుర్తించడం ప్రారంభిస్తాడు.

పసిపిల్లలు కుటుంబ సభ్యులతో సన్నిహితంగా వుండి వారి ప్రేమ, శ్రద్ధలపై పూర్తిగా ఆధారపడి ఉంటారు. తమ ప్రాథమిక అవసరాలకు, మనుగడకు, ముఖ్యంగా తల్లిపై ఆధారపడతారు. పసిబిడ్డకు ప్రాథమిక అవసరాలైన ఆహారం, వసతి, ప్రేమాభిమానాలు, మొదలైనవి లభించడం మీద ఆధారపడి ఆ బిడ్డ మూర్తిమత్వం మానసికంగానూ, భౌతికంగానూ పెంపొందుతుంది. అందువల్ల పసిబిడ్డ కనీసం మూడ సంవత్సరాల వయస్సు వచ్చేవరకు తల్లియొక్క వ్యక్తిగత సంరక్షణ ప్రేమ, పొందాలి. పిల్లలు కుటుంబంలోవారు పొందే ప్రేమానురాగాల వల్ల, పోషణవల్ల ఆరోగ్యవంతంగా రూపొందుతారు. తల్లి సంరక్షణ, ప్రేమలకు నోచుకోని అనాధాశ్రమాలలో పెరిగే పిల్లలు ఇతరులతో కలిసి మెలిసి తిరగడానికి, ఆడడానికి ఇష్టపడరని కొన్ని పరిశోధనలవల్ల తెలియవచ్చింది. బాల్యంలో తల్లిదండ్రులతో సన్నిహిత సంబంధం పిల్లల భవిష్యత్తుకు అత్యవసరం. తల్లిదండ్రులతో సన్నిహిత సంబంధం లేని పిల్లలు ప్రాథమికమైన ప్రవర్తనా ధోరణులను, నేర్పులను కూడా పొందలేరు. వారు తమ పరిసరాలనుండి దూరంగా వుంటూ, సమాజంయొక్క ప్రమాణాలను, విలువలను అంతర్గతం చేసుకోలేరు. తల్లి మాత్రమేగాక మొత్తం కుటుంబం పిల్లలు నేర్పులను, విలువలను నేర్చుకొనడానికి ప్రాథమికమైన సాధనంగా ఉపయోగపడుతుంది. కుటుంబంలోనే పిల్లలు తమ భావోద్రేకాలు అదుపులో పెట్టుకోవడానికి, వాటిని సరయిన మార్గంలో మళ్ళించడానికి తగిన శిక్షణ పొందుతారు. మాతృభాషను ఉపయోగించడం, తమ తల్లిదండ్రుల విలువలను, ధోరణులను అనుకరించి పొందడం నేర్చుకొంటారు.

### బాల్యంలో సాంఘికీకరణ

వ్యక్తులు కొంతవరకు ఆత్మనిగ్రహం కల్గి ఉండాలని సమాజం కోరుకొంటుంది. పిల్లలకు మల విసర్జన శిక్షణతో ఆత్మనిగ్రహం నేర్పడం ప్రారంభమౌతుంది. క్రమక్రమంగా ఈ అనుభవాలు ఇతర రకాలైన సామాజిక నిబంధనలకు వారు ప్రతిస్పందించేటట్లు చేస్తాయి. తర్వాత పిల్లలు తమ కోపతాపాలను అదుపు చేసుకోవడం నేర్చుకొంటారు. సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా తమ ప్రవర్తనను సర్దుబాటు చేసుకోవడం పిల్లలు నేర్చుకొంటారు. ఇది జరుగుతున్నప్పుడు పిల్లలకు కొంత నిరాశ నిస్పృహలు, ఆందోళన కలగవచ్చును. ఆత్మ నిగ్రహం నేర్పుతున్న సమయంలోనే పిల్లకు కొన్ని విలువలను నేర్పుతారు. ఉదాహరణకు తమ ఆట బొమ్మలనుఇతరులతో పంచుకోవడానికి ఇష్టపడని పిల్లలకు ఒకరితో ఒకరు సహకరించుకోవడంలోని విలువలను నేర్పడం ద్వారా ఆత్మనిగ్రహం

BRAOU

నేర్పవచ్చు. వారు తమ బొమ్మలను ఇతరులతో పంచుకొంటే ఇతర పిల్లలు కూడా తమ బొమ్మలను తమతో పంచుకొంటారని వారికి తెలియజెప్పాలి. ఇతరులతో సహకరించడం పెద్దలకిష్టమని, ఆ విధంగా సహకరించి తోటి బాలబాలికలకంటే తాను గొప్పవాడినని రుజువు చేసుకోవచ్చునని పిల్లకు నచ్చచెప్పాలి. సాంఘికీకరణ తర్వాత దశలో జీవితంలో ఉపయోకరమైన ప్రాథమి నేర్పులు, పిల్లలకు బోధిస్తారు. స్నానం చేయుటం, బట్టలు ధరించడం, స్వయంగా ఆహారం పుచ్చుకోవడం,ఇంట్లో చిన్న చిన్నపనులు చేయుటం, పెద్దలను గౌరవించడం పిల్లలు నేర్చుకొంటారు. పుస్తకాలు చదవడం, బొమ్మలు గీయుటం, ఆటలు ఆడటం వంటి ఇతర నేర్పులను కూడా తల్లిదండ్రులు పిల్లలకు అలవరుస్తారు. దీనివల్ల వారికి పాఠశాలలో ప్రత్యక్షంగా సహాయం కల్గుతుంది.

కుటుంబంలో పరస్పర చర్యల ద్వారా పిల్లలకు పాత్ర ప్రవర్తన బోధించడం సాంఘికీకరణలో మరొక దశ. కుటుంబంలోని ఇతర సభ్యుల ప్రవర్తనతో తమ ప్రవర్తనను పోల్చుకొని ఆత్మ ప్రతిమను అభివృద్ధి చేసుకున్న తర్వాత పిల్లలు కొన్ని రకాలైన ప్రవర్తన తమకు తగి వుంటుందని, కుటుంబంలోని ఇతరులు మరొక రకమైన ప్రవర్తన కలిగి ఉండవచ్చునని తెలుసుకొంటారు. ఉదాహరణకు ఒక బాలిక తాను బొమ్మలతో ఆడుకోవచ్చునని, తన తండ్రి ఆడకూడదని తెలుసుకొంటుంది. తన అవసరాలపట్ల తన తండ్రి కంటే తల్లి ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తుందని గ్రహిస్తుంది. అప్పుడప్పుడు ఆమె అక్క ఆమెతో ఆడుతుంది. క్రమక్రమంగా ఆ బాలిక పసిబిడ్డగా, కూతురుగా, సోదరిగా, తన పాత్రను గ్రహిస్తుంది; కాని సాంఘికీకరణలో అధిక భాగం ఇష్టపూర్వకంగా జరగదు. ఉదాహరణకు కుటుంబంలో సామాజిక పరస్పర చర్యలపై ఆధారపడి పిల్లలు వేర్వేరు మూర్తిమత్వ లక్షణాలను పొందుతారు. సాంఘికీకరణలో ప్రధాన సాధనమైన కుటుంబం పుట్టుక నుండి వ్యక్తికి ఒక ఆపాదిత అంతస్తును కల్గిస్తుంది. ఈ అంతస్తు కులం, వర్గం, జాతి, మతం ఆధారంగా కల్గుతుంది. వ్యక్తియొక్క స్వభావం, సాంఘికీకరణపై ఇవన్నీకూడా, బలమైన ప్రభావాన్ని చూపుతాయి. పిల్లలు గ్రామీణ ప్రాంతాలలో రైతుల కుటుంబాలకు చెందినవారా లేక నగర ప్రాంతాలలో, ధనవంతమైన ఏదో వృత్తికి చెందిన కుటుంబంలో చెందినవారా అనే దానిపై ఆధారపడి వారుగ్రహించే విలువలు, నమ్మకాలు ఉంటాయి.

ఆధునిక సమాజాల్లో సామాజిక వర్గాలలో పిల్లల పెంపకం పద్ధతులు వేర్వేరుగా ఉంటాయి. మధ్యతరగతికి చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలపట్ల సరళంగా ప్రవర్తిస్తారని వారిపై కఠినమైన అదుపును కలిగి ఉండరని కొన్ని పరిశోధనలవల్ల తెలియవచ్చింది. వారు తమ పిల్లలపట్ల మానసికమైన ఒత్తిడి కలుగజేయరు. తమ పిల్లలు వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, ఆత్మనిగ్రహం కల్గి ఉండాలని అధికార వర్గాలకు లొంగి ఉండరాదని మధ్య తరగతి తల్లిదండ్రులు కోరుకుంటారు. పోటీలలో నెగ్గే విధంగా కృషిచేయవలసిందని పిల్లలను ప్రోత్సహిస్తారు. దీనికి భిన్నంగా కార్మిక కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు పిల్లలపై అధిరాన్ని చెలాయిస్తూ, వారు తమకు విధేయులై వుండాలని, తమ ఇష్టానుసారం ప్రవర్తించాలని కోరుకుంటారు. కొన్నిసమయాలలో పిల్లలపై దండన విధించడంకూడా చేస్తారు.

**వివిధ సామాజిక వర్గాలలో పిల్లల పెంపకంలో భేదాలు ఉండడానికి ముఖ్యకారణం తల్లిదండ్రులు కలిగి ఉన్న వృత్తిపరమైన పాత్రలు, మధ్య తరగతి తల్లిదండ్రులు ప్రాధాన్యతనిచ్చే వ్యక్తిత్వం, ఆత్మనిగ్రహం వ్యక్తిగతంగా విజయసాధన మొదలైనవి మధ్యతరగతి వృత్తులకు అనుగుణంగా వుంటాయి. అదే విధంగా కార్మికుల కుటుంబాలలో తల్లిదండ్రులు ఇతరులకు అణిగిమణిగి వుండే పనులు చేస్తుంటారు. కాబట్టి స్వతంత్రంగా ఆలోచించలేరు. కాబట్టి తమపిల్లలు కూడా తమ అదుపాజ్ఞలలో ఉండాలని, తమ ఇష్టం ప్రకారమే నడుచుకోవాలని కోరుకుంటారు.**

**కొన్ని పరిశోధనలవల్ల తెలియవచ్చిందేమిటంటే ఒక ప్రత్యేకమైన ప్రవర్తన పసిపిల్లల బాల్యంలోనే నేర్పకపోతే, తర్వాత వారుదానిని నేర్చుకోలేరు. ఒకవేళ నేర్చుకొన్నా అది సమర్థవంతంగా ఉండదు. ఈ విధంగా పసిపిల్లలు భౌతికంగా, సాంఘికంగా, మానసికంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన సన్నిహిత, వ్యక్తిగత సంబంధాలను కుటుంబం కల్గిస్తుంది.**

BRAOU

మీ అవగాహనను పరీక్షించుకోండి.

1. సాంఘికీకరణలో తోడ్పడే సాధనాలేవి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. కుటుంబంలో పరస్పర చర్యల ద్వారా సాంఘికీకరణ యెన్ని దశలుగా జరుగుతుంది.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

### 17.2.2 పాఠశాలు

పిల్లల సాంఘికీకరణలో కొంత బాధ్యత పాఠశాల వహిస్తుంది. పిల్లలకు కొన్ని ప్రత్యేకమైన నేర్పులు, విలువలలో సాంఘికీకరణ చేసే పనికోసం పాఠశాలను సమాజం ఏర్పాటు చేస్తుంది. సమాజంలో తమ పాత్రలను సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన నేర్పులను, ధోరణులను, విజ్ఞానాన్ని పాఠశాల అందజేస్తుంది. ఈ విలువలు, ప్రమాణాలు అతి ముఖ్యమైనవని సమాజం భావిస్తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కూడిన పాఠశాల కుటుంబంకంటే భిన్నమైన వాతావరణాన్ని కల్గి వుంటుంది. సంస్కృతి నుండి వారసత్వంగా వచ్చే సాంకేతిక, మేధా సంబంధిత విషయాలను పిల్లలకు బోధించడం జరుగుతుంది. పిల్లలకు సాంకేతికమైన, సాంస్కృతిక పరమైన బోధన జరుగుతుంది. ప్రతి కొత్తతరం పిల్లలు అంతకు ముందు తరాల అనుభవాల నుండి లాభం పొందుతారు. విద్యాబోధన ద్వారా మాత్రమేగాక స్కౌట్స్, గైడ్స్, వక్తృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు మొదలైన ఇతర కార్యక్రమాల ద్వారా కూడా పాఠశాల పిల్లలకు సాంఘికీకరణ కలుగజేస్తుంది. వారి చర్యలు క్రమబద్ధం చేయబడి వారు శుచి, శుభ్రత, కాలం విలువ తెలుసుకొంటారు. పిల్లల పాత్రల ప్రవర్తన సమాజం అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరుగుతుంది. వారు పాఠశాలలో విద్యార్థులుగా, క్రమబద్ధమైన సమూహంలో సభ్యులుగా, దేశ, ప్రపంచ పౌరులుగా శిక్షణ పొందుతారు.

BRAOU

పాఠశాలలో పిల్లలు తమ బంధువులుకానట్టి ఉపాధ్యాయులు, పరిపాలకుల అదుపులో ఉంటారు. వారు తమకంటే ఉన్నతమైన సామాజిక అధికారంగల వ్యక్తుల ఆజ్ఞలను, నియమ నిబంధనలను పాటించటం నేర్చుకుంటారు. ఇతర పిల్లలతో పోల్చి ప్రతి బాలుడు, బాలిక యొక్క విజ్ఞానం పరీక్షిస్తారు. పిల్లల ప్రవర్తనను పరిశీలించి, వారిపట్ల ఆంక్షామోదాలు ప్రదర్శిస్తారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి విధేయత, ఆత్మనిగ్రహం, ఇతరులతో సర్దుబాటు నేర్చుకుంటాడు. తన ఉపాధ్యాయులు తన పట్ల ప్రేమను, రక్షణను కలిగించడం వల్ల గాక ఆ పాఠశాలలో ఒక ప్రమాణబద్ధమైన ప్రవర్తన అవసరం కాబట్టి, విద్యార్థి వీటిని నేర్చుకుంటాడు.

పాఠశాలలో విద్యార్థి నియమాలకు, అధికారానికి తనను తాను సర్దుబాటు చేసుకోవడం నేర్చు కుంటాడు. ఆధునిక సమాజాలలో సామాజిక జీవనం విజయవంతం కావటానికి ఇటువంటి సర్దుబాటు అత్యవసరం. ప్రతి విద్యార్థి ఒక ప్రత్యేకమైన వ్యక్తిగాగాక, ఒక క్రమబద్ధమైన సమూహంలో సభ్యుడుగా పరిగణించబడతాడు. అతడు ఇతరుల వలెనే కొన్ని నియమ నిబంధనలకు విధేయుడై ఉంటాడు. పాఠశాల జీవనంలో పాల్గొనడం ద్వారా ఒక బాలుడు తన కుటుంబంపై ఆధారపడటం తగ్గించుకుంటాడు. దానిద్వారా సమాజంతోటి, దేశంతోటి కొత్త సంబంధ బాంధవ్యాలను పొందుతాడు.

### 17.2.3 సమాన వయస్కుల సమూహం

కుటుంబంతోపాటు సమాన వయస్కుల సమూహం కూడా సాంఘికీకరణలో ప్రముఖ పాత్రవహిస్తుంది. ఈ సమూహంలో దాదాపు ఒకే వయస్సుగల ఒకే సామాజిక అంతస్తుగల పిల్లలు ఉంటారు. ఈ సమూహంలో ఇరుగుపొరుగు ఇళ్ళలోని పిల్లలు లేక పాఠశాలలో సహవిద్యార్థులు, లేక ఆటస్థలంలో కలిసే మిత్రులు చేరి ఉండవచ్చు. ఇటువంటి సమూహానికి దాని స్వంతమైన ప్రమాణాలు, విలువలు, భాష, కార్యక్రమాలు ఉంటాయి. దానిలో సభ్యులు తమపైన నియమ నిబంధనలు కల్గి ఉంటారు. ఈ సమూహం పెద్దల సమూహాలనుండి పూర్తిగా వేరుగా ఉంటుంది.

సమ వయస్కుల సమూహం ఆ సమూహం యొక్క నిబంధనలను, విలువలు, ప్రమాణాలకు సభ్యులందరూ కట్టుబడి ఉండాలని నియమిస్తుంది. ఆ విధంగాసాంఘికీకరణకు తోడ్పడుతుంది. అనేక ఇతర విధాలుగా కూడా పిల్లల సాంఘికీకరణపై ఈ సమూహం ప్రభావం చూపిస్తుంది.

సమ వయస్కుల సమూహం తోటివారితో సమాన అంతస్తును, సంబంధాలను పిల్లలకు కలుగజేస్తుంది. ప్రతి బాలుడు పెద్ద సంబంధాలలో కనిపించని ఇచ్చిపుచ్చుకునే ధోరణి పెంపొందించుకొంటాడు. తోటివారితో స్నేహం చేయటం, వారిపట్ల సౌజన్యం ప్రదర్శించడం, వారిని తన సమానులుగా భావించడం ఈ సమూహంలో నేర్చుకుంటాడు. కష్టాలలో ఉన్నవారికి సహాయం చేయటంకూడా నేర్చుకుంటాడు. ఈ సమూహంలో సభ్యులలో ఐక్యత పెంపొందుతుంది.

సమ వయస్కుల సమూహం తమదైన ప్రత్యేక అభినివేశాలు కలిగి ఉంటుంది. కుటుంబం, పాఠశాలకు భిన్నమైన సంబంధ బాంధవ్యాలను పిల్లలు పెంపొందించుకుంటారు. కుటుంబంలోని తల్లిదండ్రులు ఇతర సభ్యులు నుండి పూర్వంకంటే స్వతంత్రం పొందుతారు. సమూహంలోసభ్యులుగా ప్రతి బాలుడు తమను ఆ సమూహంయొక్క ప్రమాణాల దృష్టితో చూచుకొంటాడు.

స్నేహితులు, కలిసి ఆటలు ఆడే మిత్రులు ఒకే వయస్సు కలిగినవారు సభ్యులుగా ఉండే సమ వయస్కుల సమూహం ఒక బాలుని మూర్తిమత్వం, ఆత్మభావం అభివృద్ధి చెందడంలో గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. దానిలోనిసభ్యులు సన్నిహితమైన, ముఖాముఖి సంబంధాలను కలిగి ఉంటారు. కాబట్టి కుటుంబంవలెనే ఈ సమూహం కూడా ప్రాథమిక సమూహంగా భావించవచ్చు. ఇటువంటిప్రాథమిక సమూహాలు చిన్నవిగా, సన్నిహితమైనవిగా ఉండటం వల్ల సాంఘికీకరణలో ప్రధానపాత్ర వహించిపిల్లల మూర్తిమత్వం, ప్రవర్తనలపై గొప్ప ప్రభావాన్ని చూపిస్తాయి.

తన సభ్యులలో నూతనమైన స్నేహ సంబంధాలను పెంపొందించడమే గాక సమ వయస్కుల సమూహం పెద్దలపై ఆధారడే బాల్యానికి ముగింపుకల్గుతుందని కూడా చెప్పవచ్చును. కుటుంబంలోను, పాఠశాలోను ఆమోదం పొందనటువంటి నూతన సంబంధ బాంధవ్యాలను పెంచుకోవడం ద్వారా ఈ సమూహంలోనిసభ్యులు తమకు నూతన పాత్రలను, వ్యక్తిత్వాన్ని కల్గించుకొంటారు. సమ వయస్కుల సమూహం అనేది ఒక వ్యక్తి జీవితమంతా కొనసాగుతుంది. ముఖ్యంగా యవ్వనంలో ఇది ప్రభావం చూపుతుంది. కుటుంబం, పాఠశాల ఆమోదించిన విలువలను, ప్రమాణాలను పెంపొందించుకున్నప్పటికీ సమ వయస్కుల సమూహంలోని సభ్యులు సాంఘికీకరణ పొందడం లేదని అనలేము. వారు ఈ సమూహంద్వారా మరొక విధంగా సాంఘికీకరణ పొందుతున్నారు. డేవిడ్ రీస్‌మెన్ అభిప్రాయంలో సమ వయస్కుల సమూహం సామాజిక ప్రవర్తనలో అతి ప్రధాన పాత్ర వహిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

**3.** సమాన వయస్కుల సమూహం సాంఘికీకరణలో ఎలా తోడ్పుడుతుంది?

..........................................................................................................

..........................................................................................................

BRAOU

..................................................................................................................

..................................................................................................................

## 17.2.4 భారీప్రచార సాధనాలు

రేడియో, టెలివిజన్, వార్తాపత్రికలు, వార, మాసపత్రికలు, సినిమాలు, గ్రామ్‌ఫోన్ రికార్డులు మొదలైనవన్నీ, భారీ ప్రచార సాధనాలలో చేరి ఉన్నాయి. పంపించేవారు అందుకునేవారి మధ్య వ్యక్తిగతమైన సంబంధం లేకుండానే జనాభాలో అధిక భాగానికి అందుబాటులో ఉండే సాంఘికీకరణ సాధనాలుగా వీటిని పేర్కొనవచ్చును. వీటిద్వారా వ్యక్తులుసమాజంయొక్క విలువలను, నమ్మకాలను, సంప్రదాయాలను పొందగలుగుతారు. భారీ ప్రచార సాధనాలు ఏర్పడకముందు బహు కొద్దిమంది మాత్రమే పుస్తకాలు చదవగలిగేవారు. సమాచారం నోటి మాటల ద్వారా అతి నెమ్మదిగా ప్రజలకు చేరుతుండేది. ఈనాడు వార్తలు కొద్ది సెకండ్ల కాలంలో రేడియో, టెలివిజన్ ద్వారా ప్రపంచంలోని అన్ని మూలలకు అందుతున్నాయి. ప్రజలు సంగీతం వినడం, సినిమా చూడడం, టెలివిజన్‌పై నాటకం చూడడం చేయగలుగుతున్నారు. అన్నిటికంటే గొప్ప ప్రభావం గల సాధనం టెలివిజన్. ఈ సాధనం వివిధ విషయాలపై విజ్ఞానుల అభిప్రాయాలను ప్రపంచం నలుమూలల జరుగుతున్న విషయాలపై వార్తలను, సామాజిక సంఘటనలను సామాజిక మార్పులను, మారిపోతున్న ఫ్యాషన్‌లను గూర్చిన సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్నవి. ప్రజలు వివిధ రకాల వ్యక్తులను, జీవిత విధానాలను చూడడం, వినడం చేయగలుగుతున్నారు.

టెలివిజన్ పిల్లలపై చూపుతున్న ప్రభావం ఇటీవల కొందరి ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవిక, అవాస్తవిక విషయాలను గూర్చి సమాచారాన్ని పిల్లలకు టెలివిజన్ అందజేస్తున్నది. పిల్లలు పెద్దవారివలె తాము చూస్తున్నదాని ప్రధాన్యతను గ్రహించలేరు. గనుక వారు తప్పదారి పట్టే ప్రమాదం ఉన్నది. ఉదాహరణకు ఊహాకల్పితమైన పాత్రలను వారు నిజమైనవిగా భావింపవచ్చును.

కొన్నివిధాలుగా టెలివిజన్ సాంఘికీకరణ చేసే ఇతర సాధనాలైన కుటుంబం, పాఠశాల, సమవయస్కుల సమూహంతో సన్నిహితంగా ఉంటుంది. పిల్లలు ఇంటివద్ద, పాఠశాల వద్ద, తాము నేర్చుకున్న విలువలు, సాంఘిక ప్రమాణాలు వంటివే టెలివిజన్ కార్యక్రమంలో కూడా కనుగొనవచ్చును. కొన్ని కొన్నిసందర్భాలలో టెలివిజన్ కార్యక్రమాల ద్వారా పిల్లలు నేర్చుకునే అభిప్రాయాలు, విలువలు ఇతర సాంఘికీకరణ సాధనాల ద్వారా నేర్చుకున్నవారికి వ్యతిరేకంగా ఉండవచ్చును. ఉదాహరణకు పిల్లలకు కష్టపడి చదువుకుని, మంచి ఉద్యోగం చేస్తేనే వారి భవిష్యత్ సుఖమయంగా ఉంటుందని ఇంటివద్ద, పాఠశాలలో బోధిస్తారు. కానివారు టెలివిన్ కార్యక్రమాలలో సుఖమయమైన జీవితం చిన్నవయస్సులోనే పొందవచ్చునని తెలుసుకోవచ్చును.

మానవుల ప్రవర్తన, పరస్పర చర్యలను గూర్చిపిల్లలు తగినంత సమాచారాన్ని టెలివిజన్ ద్వారా పొందవచ్చు. వారు గివిధ వ్యక్తులు, స్థలాలు, సంఘటనలను గురించి డాక్టర్ లేక లాయర్ లేక పోలీస్ డిటెక్టివ్ చేసే పనులను గురించి తెలుసుకోవచ్చు. ధనాన్ని ఎన్నివిధాలుగా ఉపయోగించవచ్చునో వారుగ్రహింపవచ్చు. పాఠశాలలో చెప్పినదానికంటే ఎక్కువ విజ్ఞానాన్ని టెలివిజన్‌ద్వారా పొందవచ్చు. ఉదాహరణకు భూగోళం పాఠాన్ని లేక ఒక శాస్త్రీయమైన పరిశోధనను టెలివిజన్ ద్వారా చూస్తే విద్యార్థికి బాగా అర్థం కావచ్చు. ఇటీవల కాలంలో పిల్లలు టెలివిజన్‌పై ప్రపంచ జ్ఞానానికిచెందిన కార్యక్రమాలను, తమ సమాజం సాధించిన అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను చూస్తున్నారు.

టెలివిజన్ కార్యక్రమాలను చూసే పిల్లలు వాటిని చూడనివారికంటే ఎక్కువ విజ్ఞానం కలిగి ఉంటారనే తెలుస్తున్నది. అయినప్పటికీ కొన్ని సమయాలలో టెలివిజన్ అందించే సమాచారం వారిని తప్పుదోవ పట్టించవచ్చు. ఉదాహరణకు ఒక లాయర్ తాను చేపట్టిన కేసులన్నీ గెలవడంగానీ, ఒక డాక్టర్ తాను చేసిన శస్త్రచికిత్సలన్నింటిలో విజయం సాధించడంగాని జరిగేపని కాదు. కాని టెలివిజన్‌లో అట్లా చూపిస్తారు. పిల్లలు తమ చుట్టూ వుండేవారి ప్రవర్తనను అనుకరించడానికి ప్రయత్నిస్తారని

BRAOU

మానసిక శాస్త్రవేత్తలు కనుగొన్నారు. టెలివిజన్‌లో దౌర్జన్యంతో కూడిన దృశ్యాలనుచూసిన పిల్లలు ఆ చర్యలను అనుకరించడానికి ప్రయత్నిస్తున్నారా అని తెలుసుకోవడానికి ఒక పరిశోధన జరిగింది. దాని ప్రకారం టెలివిజన్‌లో దౌర్జన్యకరమైన సంఘటనలను తరచుగా చూసే పిల్లలు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిసింది. యువకులలో కూడా ఇటువంటి ప్రభావం కన్పించింది. కాని అందరు శాస్త్రజ్ఞులు ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. టెలివిజన్ శక్తివంతమైన సాంఘికీకరణ సాధనం అయినప్పటికీ దానివల్ల ప్రమాదాలు కూడా ఏర్పడవచ్చు.

## 17.3 సారాంశం

సాంఘికీకరణ ప్రధానంగా కుటుంబం, సమాన వయస్కుల సమూహం, పాఠశాల, భారీప్రచార సాధనాల ద్వారాజరుగుతుంది. పిల్లలు తమ ధోరణులు, నమ్మకాలు విలువలు కుటుంబాలనుండి, సమాన వయస్కుల సమూహాలనుండి పొందుతారు. సాంఘికీకరణ బాల్యంలోనేగాక ఒక జీవితమంతా కొనసాగుతుంది. బాల్యంలో స్కౌట్లు, గరల్ గైడ్స్, తరువాతి కాలంలో యువజన సంస్థలు, మత సమూహాలు, మిలిటరీ, సాంఘిక క్లబ్‌లు, మొదలైనవాటిద్వారా వ్యక్తి సాంఘికీకరణ పొందుతూ ఉంటాడు. తమ సాంస్కృతిక విలువలను ప్రమాణాలను, ధోరణులను, అంతర్గతం చేసుకుంటూ సమాజంలోని సభ్యులు అవిచ్ఛిన్నంగా సామాజికీకరణ పొందుతూ వుంటారు. ఈ ప్రక్రియద్వారా వ్యక్తి, సమాజం ఒకటిగా రూపొందుతారు.

## 17.4 పదకోశం

సమానవయస్కుల సమూహం : ఒకే సమూహంలో దాదాపు ఒకే వయస్సున్న, ఒకే సామాజిక అంతస్తున్న పిల్లల సమూహం.

## 17.5 చదవదగిన గ్రంథాలు

1. Harry M. Johnson : Sociology
2. Alex Inkeles : Sociology
3. Ramnath Sharma : Principles of Sociology

## 17.6 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయుండి**

1. సాంఘికీకరణ ప్రక్రియలో కుటుంబం పాత్రను వివరించండి
2. సాంఘికీకరణకు భారీ ప్రచార సాధనాలు శక్తివంతమైన సాధనాలని ఎలా చెప్పగలవు?
3. సమాన వయస్కుల సమూహం ముఖ్యమైన సాంఘికీకరణ సాధనం. వివరంచండి

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయుండి**

1. బాల్యంలో నేర్పిన కొన్ని విలువలను వివరించండి
2. సాంఘికీకరణ ప్రక్రియలో టెలివిజన్ పాత్ర
3. సాంఘికీకరణ ప్రక్రియలో పాఠశాల పాత్ర

B R A O U

# ఖండం 7 : హోదా, అంతస్తు

## భాగం 18 : అంతస్తు హోదా; ఆరోపించిన అంతస్తు, సాధించిన అంతస్తు, సాంఘిక స్తరీకరణ దాని లక్షణాలు

BRAOU

BRAOU

# భాగం-18 : అంతస్తు, హోదా, ఆరోపించిన అంతస్తు, సాధించిన అంతస్తు, సాంఘిక స్తరీకరణ దాని లక్షణాలు

## విషయక్రమం


18.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

18.1 పరిచయం

18.2 అంతస్తు, పాత్రలు

18.3 అంతస్తుల రకాలు

- 18.3.1 ఆరోపించిన అంతస్తు
- 18.3.2 సాధించిన అంతస్తు

18.4 సామాజిక స్తరీకరణ

18.5 స్తరీకరణ లక్షణాలు

- 18.5.1 సామాజికమైంది, (Social in nature)
- 18.5.2 పురాతనమైంది
- 18.5.3 సర్వ వ్యాపకమైంది (Ubiquuitous) .
- 18.5.4 వివిధ రూపాలు కలది (Diverse in form)
- 18.5.5 అనుషంగికమైంది (Consequential)

18.6 వర్గ వ్యవస్థ

- 18.6.1 సామాజిక వర్గం నిర్వచనం
- 18.6.2 మధ్యయుగాల నాటి ఫ్యూడల్ వ్యవస్థ
- 18.6.3 పారిశ్రామిక విప్లవ ఫలితవర్గ వ్యవస్థ

18.7 సారాంశం

18.8 పదకోశం

18.9 చదవదగిన గ్రంథాలు

18.10 నమూనా ప్రశ్నలు


BRAOU

## 18.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

అంతస్తు, హోదా అనే భావనను, సామాజిక స్తరీకరణ దాని లక్షణాలను పరిచయం చేయటం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- అంతస్తు, పాత్రల అర్థాన్ని వివరించగలరు
- సామాజిక స్తరీకరణ లక్షణాలను వివరించగలరు

- వర్గ వ్యవస్థను నిర్వచించగలరు
- మధ్యయుగాల వర్గ వ్యవస్థ, పారిశ్రామిక విప్లవ ఫలిత వర్గ వ్యవస్థలను వివరించగలరు

## 18.1 పరిచయం

ఈ భాగంలో మనం అంతస్తు, పాత్ర, సామాజిక స్తరీకరణ గురించి తెలుసుకుందాం. ప్రతి వ్యక్తి ఇతరులతో సమాన హోదా, హక్కులు కలిగి ఉండే సమాజం కనిపించదు. అన్ని సమాజాలలో వయస్సు, లింగభేదం, వ్యక్తిగత లక్షణాలపై ఆధారపడిన విభేదీకరణం కన్పిస్తుంది.

## 18.2 అంతస్తు, హోదా, అర్థం

సమాజ వ్యవస్థ అంతస్తు, పాత్రలతో కూడి ఉంటుంది. అంతస్తు సమాజంలో ఒక పాత్రతో సంబంధమున్న హోదా, ఆ హోదాను కలిగియున్న వ్యక్తులు నిర్దిష్ట పరిస్థితులలో ప్రదర్శించే ప్రవర్తన తీరులకు సంబంధించి ఉంటుంది.

**అంతస్తు :**

ఒక వ్యక్తికి, అతని వ్యక్తిగత లక్షణాలతో సంబంధం లేకుండా, కొంత గౌరవాన్ని, ప్రతిష్ఠను, పలుకుబడిని కలిగించే సామాజిక హోదాను అంతస్తు అంటారు. అంతస్తుకు కారణాలు వేర్వేరు సమాజాలలో, ఒకే సమాజంలో వేరు వేరు కాలాలలో వేరువేరుగా ఉంటాయి. ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి పుట్టుక, సంపద, వృత్తి, రాజకీయ అధికారం, జాతి లేక తెలివితేటల విషయంలో ఉన్న తేడాలను బట్టి ఆ వ్యక్తి అంతస్తు నిర్ణయమౌతుంది.

అంతస్తు ఒక వ్యక్తికి సమాజంలో వుండే హోదాని నిర్ణయిస్తుంది. సమాజం సామాజిక సంబంధాల సమ్మిశ్రమం. అంతస్తు ఈ సామాజిక సంబంధాలలో వ్యక్తి కలిగియుండే స్థానం. సామాజిక అంతస్తు ఉన్నతంగాగాని, తక్కువ స్థాయిలోగాని ఉండవచ్చు. సమాజంలో సామాజిక అంతస్తులు ఒక క్రమంలో ఉంటాయి. ఉదాహరణకు హిందూ సమాజంలో బ్రాహ్మణులు చాలా గౌరవాన్ని పొందుతూ, యితర కులాలైన క్షత్రియులు, వైశ్యులు, శూద్రులకంటే ఉన్నతమైన వారుగా పరిగణింపబడుతారు. వారు కలిగి ఉన్న ఉన్నత అంతస్తు వల్ల వారు ప్రత్యేక హక్కులను కలిగి ఉండేవారు. వీరికి భిన్నంగా హిందూ సమాజంలో అంటరాని కులాలుగా పరిగణింపబడే కులాల ప్రజలు బ్రాహ్మణులకంటే తక్కువ గౌరవాన్ని, అతి కొద్ది హక్కులను, అతి తక్కువ సామాజిక అంతస్తును కలిగి ఉన్నారు.

సమాజంలో ఒక వ్యక్తి కలిగి ఉన్న స్థానానికి, అతని అంతస్తుకు సంబంధం ఉంటుంది. అతని అంతస్తును బట్టి, యితరులతో పోల్చినప్పుడు సమాజంలో తక్కువ హోదాను కలిగి ఉన్నాడో, ఉన్నత హోదా కలిగి ఉన్నాడో తెలుస్తుంది. ప్రతిష్టకు చెందిన కొన్ని ప్రతీకల (tools) చర్యల ద్వారా అతని సామాజిక అంతస్తును గుర్తించగలుగుతాం. ఉదాహరణకు ఒక కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఒక పాఠశాలలో ప్రధానోధ్యాపకుడు, ఉపాధ్యాయులు వేర్వేరు అంతస్తులను కలిగి ఉంటారు. ఒక వ్యక్తికి కలిగి ఉన్న గౌరవం, ప్రతిష్ఠ, పలుకుబడిలో కొంతభాగం అతని సామాజిక అంతస్తుచే నిర్ణయింపబడతాయి.

ఇతరులతో పోల్చినప్పుడు, గౌరవాన్ని, ప్రతిష్ఠను కలిగి, ఇతరులపై పలుకుబడిన ప్రదర్శించగల స్థితిని ఒక వ్యక్తికి సామాజిక అంతస్తు కలుగజేస్తుంది. అతనికి, అతని చర్యలకు సంబంధించిన ప్రతీకల ద్వారా అతని అంతస్తును గుర్తించగలుగుతాం. ఒక ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయాధీశుడు తన హోదావల్ల ఉన్నతమైన అంతస్తును, ప్రతిష్ఠను కలిగి ఉండి, యితరులనుండి గౌరవాన్ని పొందుతాడు, ఇతరులపై పలుకుబడి ప్రదర్శిస్తాడు.

ఒక వ్యక్తి కలిగియున్న హోదావల్ల గాని, అతనిలో ఉన్న ప్రత్యేక లక్షణాల వల్లగాని, అతని అంతస్తు నిర్ణయమౌతుంది.

BRAOU

మీ అవగాహనను పరీక్షించుకోండి.

1. అంతస్తు అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 18.3 అంతస్తుల రకాలు

అంతస్తు రెండు రకాలుగా ఉంటుంది. 1) ఆరోపించిన అంతస్తు, 2) సాధించిన అంతస్తు.

### 18.3.1 ఆరోపించిన అంతస్తు

ఒక వ్యక్తి తన పుట్టుకనుండి సమాజంలో కలిగి ఉన్న అంతస్తును ఆరోపించిన అంతస్తు అంటారు. అంటే అతని అంతస్తు పూర్వనిర్ధారితమైంది. అతడు జన్మించిన కుటుంబం నుండి అంతస్తును పొందుతాడు. సమాజం దాన్ని గుర్తిస్తుంది. అటువంటి ఆరోపించిన అంతస్తుగల వ్యక్తి సమాజంలో తనదైన ప్రత్యేక స్థానాన్నిపొందుతాడు. అతడు తను ఆరోపించిన అంతస్తును మార్చుకోగలడు. దీనికి ఉదాహరణగా హిందూ కుల వ్యవస్థను పేర్కొనవచ్చు. వైశ్యుడుగా జన్మించిన వ్యక్తి బ్రాహ్మణుడు కావటం లేక బ్రాహ్మణుడు వైశ్యుడు కావటం జరగదు.

### 18.3.2 సాధించిన అంతస్తు

ఒక వ్యక్తి గట్టికృషి ద్వారా నైపుణ్యం ద్వారా లేక ఇతర ప్రత్యేక లక్షణాలద్వారా తన అంతస్తును పెంచుకోగలిగితే దానిని సాధించిన అంతస్తు అంటారు. ఒక బీద విద్యార్థి కష్టపడి చదివి ఐ.ఎ.ఎస్. పరీక్షలలో నెగ్గితే అతనితోబాటు అతని కుటుంబ అంతస్తు కూడా పెరుగుతుంది. అతడు సమాజంలో ప్రత్యేక హోదను పొందుతాడు.

కొన్ని సమయాలలో పరిస్థితులనుబట్టి కూడా అంతస్తు మారుతుంది. ఉదాహరణకు ఒక ధన వంతుని కూతురు ఒక బీదకుటుంబానికి చెందిన యువకుని వివాహమాడితే ఆమె తన పూర్వపు అంతస్తును కోల్పోతుంది. కాబట్టి సమయ సందర్భాలనుబట్టి, ప్రదేశాన్నిబట్టి, అంతస్తులు మార్పే విషయాలు, కారణాలు మారతాయి.

ఒక వ్యక్తి సమాజంలో కలిగి ఉన్న అంతస్తునుబట్టి గౌరవం పొందుతాడు. గౌరవాన్ని సూచించే ప్రతీకల ఆధారంగా ప్రతిరకమైన సామాజిక అంతస్తును గుర్తించవచ్చు. అంతస్తు మారటంతో ఈ ప్రతీకలు కూడా మారతాయి. ఒక వ్యక్తి వివాహం వల్లగానీ, ఏదో ఒక విజ్ఞాన రంగంలో నైపుణ్యం సాధించడం వల్లగానీ, ఒక ఉన్నత పదవి పొందడం వల్లగానీ, కారణమేదైనా అతని అంతస్తు పెరిగితే, అతను ఇంతకు పూర్వంకంటే అధికాంగా ఇతరుల గౌరవాన్ని పొందుతాడు. అంతస్తుతో బాటు ఒక వ్యక్తి పాత్రలు కూడా మారతాయి. వివిధ సామాజిక అంతస్తులకు సంబంధించి వివిధ పాత్రలుంటాయి.

ఒక సమాజంలోని సామాజిక అంతస్తులలో తేడాల వల్ల ప్రజలలో వారివారి శక్తి సామర్థ్యాలను బట్టి శ్రమ విభజనకు వీలు కలుగుతుంది. సామాజిక అసమానత్వాల సహాయంతో సమాజాలు అతి ముఖ్య స్థానాలను అత్యున్నత అర్హతలు కలిగిన వ్యక్తులే పొందేట్లు చూసుకోగలరు అని కింగ్‌స్లే డేవిస్ అభిప్రాయపడ్డారు. అందువల్ల ప్రతి సమాజం, అది ఎంత సామాన్యమైనదైనా, సంక్లిష్టమైనదైనా, వ్యక్తులను వారిప్రతిష్టను, గౌరవాన్నిబట్టి వర్గీకరించాలని అతని అభిప్రాయం.



BRAOU

ఒక వ్యక్తి ఉన్న సమూహాలనుబట్టి, అతడు అనేక అంతస్తులను కలిగి ఉంటాడు. అతని అన్ని అంతస్తుల మొత్తమే సమాజంలో అతని నిజమైన అంతస్తు అనితెలుసుకోవాలి. అంతస్తు ఎంత ఉన్నతమైతే అతడు ఇతరుల నుండి పొందే గౌరవం అంత ఎక్కువగా ఉంటుంది. ఒక కంపెనీలో జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న మహిళ ఆ ఉద్యోగంలోకలిగి ఉండే అంతస్తు ఆమె తనగృహంలో భార్యగా, తల్లిగా కలిగియున్న అంతస్తుకు భిన్నంగా ఉంటుంది.

సామాజిక జీవనం కొనసాగడానికి, సమర్ధవంతంగా ఉండడానికివీలుగా సామాజిక జీవనం వ్యక్తుల పాత్రలు, వాటికి సంబంధించిన అంతస్తుల ఆధారంగా, క్రమబద్ధం చేయబడింది. సమాజం వ్యక్తులను, సమూహాలను పోల్చి, హోదాలను నిర్ణయిస్తుంది. సమూహాలను కొంతైనా శాశ్వత పద్ధతిలో క్రమ శ్రేణిలో తీర్చిదిద్దితే స్తరీకరణ జరుగుతుంది. ఒక సమూహంలోని సభ్యులు జీవిత భాగస్వామిని ఎన్నుకునేప్పుడు కాని, ఒక పనివాడిని నియమించే సమయంలో గాని, పొరుగువారితో వ్యవహరించే సమయంలోగాని, వివిధ వ్యక్తులను పోల్చి చూస్తారు. సామాన్యంగా ఒక బ్రాహ్మణ యువకుడు ఒక బ్రాహ్మణ యువతిని తన జీవిత భాగస్వామిగా ఎంచుకుంటాడు.

## 18.4 సామాజిక స్తరీకరణ

అన్ని సమాజాల్లో తమ సభ్యులను వారి పాత్రలను బట్టి విభేదీకరిస్తాయి. అంతేగాక కొన్ని పాత్రలను ఇతర పాత్రలకంటే ఎక్కువ విలువైనవిగా పరిగణిస్తాయి. ఉన్నతమైన పాత్రలను పోషించేవారు పెద్ద ప్రతిఫలాన్ని పొందుతారు. వ్యక్తులు, సమూహాలు దాదాపు శాశ్వతమైన విధంగా క్రమశ్రేణిలో పొందుపరచినప్పుడు స్తరీకరణ ప్రక్రియ సంభవిస్తుంది. దీని ఫలితంగా, ప్రతి శ్రేణిలో దాదాపు ఒకే హోదాకు చెందిన వ్యక్తులు, సమూహాలు ఉంటాయి. ప్రతి వ్యక్తి ఇతరులతో సమాన హోదా, హక్కులు కలిగి ఉండే సమాజం కన్పించదు. అన్ని సమాజాలలో వయస్సు, లింగభేదం, వ్యక్తిగత లక్షణాలపై ఆధారపడిన విభేదీకరణం కన్పిస్తుంది.

పెద్దలతో పోల్చినప్పుడు పిల్లలు, స్త్రీలతో పోల్చినప్పుడు పురుషులు, అత్యద్భుత సామర్థ్యంగల వేటగాళ్ళతో, వీరులతో పోలిస్తే సామాన్య ప్రజలు వేర్వేరు పాత్రలు, హక్కులు కల్గి ఉంటారు. ఇవన్నీ స్తరీకరణ ప్రక్రియకు ఉదాహరణలు.

ఒక పాత్ర సమర్థవంతంగా పోషించటానికి ఒక వ్యక్తిలో తెలివితేటలు, అందం లేక శారీరక బలం వంటి వ్యక్తిగత లక్షణాలు అవసరం. శక్తి సామర్థ్యాలు, నైపుణ్యం కూడా ఇందుకుకావాలి. న్యాయశాస్త్రానికి చెందిన పరిజ్ఞానం లేక సాహిత్యంలో నైపుణ్యంకూడా పాత్రను సమర్థవంతంగా పోషించడానికి తోడ్పడతాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

2. సామాజిక స్తరీకరణ అంటే ఏమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

BRAOU

## 18.5 స్తరీకరణ లక్షణాలు

### 18.5.1 సామాజికమైంది

స్తరీకరణ సామాజిక స్వభావం కలది అని అంటున్నామంటే మనం జైవికమైన అసమానత్వాలను గూర్చి చర్చించడం లేదని అర్థం. సామాజిక ఉన్నత, న్యూనత భావాలతో జైవిక లక్షణాలకు ప్రాధాన్యత ఉండదు. ఒక పారిశ్రామిక సంస్థ మేనేజర్ పదవిని పొందిన వ్యక్తి తన విద్య, శిక్షణ, నైపుణ్యం, వ్యక్తిత్వం వల్ల ఆ ఉన్నత స్థానాన్ని పొందుతాడు. కాని, అతని శారీర సౌష్టవం, బలం వల్ల కాదు. స్తరీకరణ సామాజిక దృష్టితో పరిశీలిస్తే ఏ సమాజంలోనైనా వివిధ వ్యక్తులకు ప్రతిఫలాలు కొన్ని సంప్రదాయబద్ధమైన నిబంధనలనుబట్టి లభిస్తాయని తెలుస్తుంది.

### 18.5.2 పురాతనమైంది

స్తరీకరణ గత అన్నిసమాజాలలో కన్పిస్తుంది. మానవ జాతి ప్రారంభదశలో దిమ్మరి తెగలలో కూడా స్తరీకరణ ఉండేది. అటువంటి ఆదిమ సమాజాలలో స్తరీకరణం వయస్సు, లింగ భేదం, శారీరక బలాలపై ఆధారపడి ఏర్పడేది.

### 18.5.3 సర్వ వ్యాపకమైంది

స్తరీకరణ సర్వవ్యాపకమై, అనాగరిక సమాజాలలో కూడా కన్పిస్తుంది. పురుషులు స్త్రీలమధ్య, పెద్దలు, పిన్నల, మధ్య సామాజికంగా నిర్ణయించిన అసమానత్వాలు ఉంటాయి. ఈ అసమానత్వాలను అధికారం, అంతస్తు, గౌరవం విషయాలలో సమాజం ఏర్పరుస్తుంది.

### 18.5.4 వివిధ రూపాలు కలది

స్తరీకరణ ఒక్కో సమాజంలో ఒక్కొక్క విధంగా ఉంటుంది. పూర్వకాలపు సమాజాలతో పోలిస్తే నేటి సమాజాలలో కన్పించే స్తరీకరణ భిన్నంగాను, వేర్వేరు రూపాలలోను కన్పిస్తుంది. తరగతి లేక వర్గం, కులం, హోదా ఆధారంగా వివిధ శ్రేణులు ఏర్పాటు చేస్తారు.

### 18.5.5 అనుషంగికమైంది

అధికారం, ఆస్తి, మూల్యాంకనం (Education) మానసిక తృప్తి ఆధారంగా ఏర్పడే అసమానత్వాల వల్ల లేక స్తరీకరణ వల్ల కలిగే ఫలితాలను రెండు రకాలుగా విభజించవచ్చు. అవి 1) జీవితావకాశాలు, (Life Chances) 2) జీవిత రీతులు (Life Styles).

జీవితావకాశాలలో శిశు మరణాలు గరిష్ఠ జీవస్థాయి, శారీరక, మానసిక వ్యాధులు, వంధ్యత్వము, వైవాహిక జీవితంలో సంఘర్షణలు, భార్యాభర్తలు విడిపోవటం, విడాకుల వంటి విషయాలు చేరి ఉంటాయి. ఇవన్నీ స్తరీకరణ ఫలితంగానే కలుగుతాయి.

జీవిత రీతులలో మనం ఎటువంటి ఇంటిలో నివశిస్తున్నాం. మన పొరుగువారు ఎటువంటి వారు, మన వినోదాలు, మనం అనుభవించే సాంస్కృతిక విషయాలు చేరి ఉంటాయి. ఇవి కూడా స్తరీకరణ వల్ల కలిగే ఫలితాలే.

స్తరీకరణలో పోటీ, సంఘర్షణ ప్రధానపాత్ర వహిస్తాయి. పోటీ ప్రభావం వల్ల వ్యక్తులు గట్టి కృషి చేసి కొన్ని ప్రముఖ స్థానాలనుపొందడానికి, ఆ విధంగా తమ అంతస్తు పెంచుకొనేందుకు ప్రయత్నిస్తారు.

సామాజిక స్తరీకరణలో సాంఘిక అసమానత్వాలకు అతి ప్రధాన పాత్ర ఉంటుంది. కొందరు వ్యక్తులు, సమూహాలు ఇతరుల కన్నా ఉన్నతమైనవిగా ఎంచుతారు. ఈ విధమైన తేడాల వల్ల

BRAOU

అవకాశాలలో, హక్కులలో భేదాలు కలుగుతాయి. దీని ఫలితంగా పోటీ, సంఘర్షణ సంభవించి, ప్రాబల్యం విధేయతలకు దారితీస్తాయి.

కొన్నిరకాల జంతువులలో క్రమశ్రేణి ప్రాబల్యం, విధేయతలను చూడగలం. బలమైన మగ కోతులు ఆడకోతుల జనానాలను కలిగి యుండి, వాటిని బలహీనమైన ఇతర మగకోతుల నుండి రక్షిస్తాయి. మగ కోతులు శారీరకంగా పరస్పరం పోరాడి నాయకత్వాన్ని సాధిస్తాయి. మనుషులలో కూడా ముఖ్యంగా పిల్లల్లో ఇది కన్పిస్తుంది. ఇతరులను కొట్లాటలో వోడించగల నేర్పు ఉన్న కుర్రాడే జట్టుకు నాయకుడౌతాడు.

ఈవిధంగా సామాజిక స్తరీకరణ అంటే ఒకదానితో ఒకటి ప్రాబల్యం, విధేయతలకు చెందిన సంబంధాలతో ముడిపడి ఉన్న శాశ్వత సమూహాలు లేక వర్గాలుగా సమాజం విభజింపబడటం అని అర్థం. ఈ సంబంధాలే వ్యక్తులతో కూడిన వివిధ సమూహాలు సమాజంలో కలిగి ఉండే స్థానాన్ని నిర్ణయిస్తాయి.

## 18.6 వర్గ వ్యవస్థ

సమాజాలు అనేక విధాలుగా స్తరీకరణ పొందుతాయి. లింగసంబంధమైన విభజన సామాజికంగా ప్రాముఖ్యత కలిగి ఉంటుంది. ఆదిమ సమాజాలలో వయస్సును బట్టి ప్రజల విభజన సమాజ వ్యవస్థలో ప్రముఖ లక్షణంగా కన్పిస్తుంది. అభివృద్ధి చెందిన సమాజాలలో సామాజిక స్తరీకరణ వర్గం ఆధారంగా జరుగుతుంది. మెకైవర్ అభిప్రాయంలో సామాజిక వర్గాలు సామాజిక ధోరణులను ప్రతిబింబించే స్వయంప్రేరక నిర్మాణాలు. సామాజిక జీవన విధానం, ఆలోచన ధోరణులనుండి ఉద్భవించి, వాటిపై ప్రభావం చూపిస్తుంది ఈ వర్గ వ్యవస్థ .

### 18.6.1 సామాజిక వర్గం నిర్వచనం

సమాజంలో నిర్దిష్ట అంతస్తును కలిగి, దాని ఆధారంగా ఇతర సమూహాలతో శాశ్వత సంబంధాలు కలిగి ఉండే వ్యక్తుల సమూహాన్నే సామాజిక వర్గం అంటారు. ఆగ్‌బర్న్, నిమ్‌కాఫ్‌ల ప్రకారం ఒక నిర్ణీత సమాజంలో ఒకే రకమైన అంతస్తుగల వ్యక్తుల సమూహమే సామాజిక వర్గం. సాంస్కృతికంగా ప్రత్యేకతకల్గి మొత్తం ప్రజానీకంలో ఒక ప్రత్యేక స్థానం లేక అంతస్తు పొందిన సమూహామే సామాజిక వర్గమని లాపియర్ అభిప్రాయం. గిన్సన్‌బర్గ్ (Ginsburj) ఉద్దేశంలో ఒకే వంశానుక్రమం, ఒకే రకమైన వృత్తి, సంపద, విద్య కల్గి యుండి, ఒకే రకమైన జీవన విధానం, ఆలోచనా రీతులు, ప్రవర్తనా ధోరణులు పెంపొందించుకొని వీటిలో కొన్ని అన్ని కారణాల వల్ల తమను ఒక సమూహంలో సమానమైన సభ్యులుగా భావించుకొనే ప్రజలను ఒక వర్గం అంటారు.

కార్లమార్క్స్ (Karl Marx), ఫ్రెడ్‌రిచ్ ఎంగెల్స్ (Friedrich Engels) అభిప్రాయం ప్రకారం వర్గం ఆర్థిక భేదాలపై ఆధారపడి ఏర్పడుతుంది. మార్క్స్ తన గ్రంథం "కమ్యూనిస్టు మ్యానిఫెస్టో"లో ఇప్పటి వరకూ మానవ సమాజ చరిత్ర సర్వం వర్గపోరాట చరిత్రే అని వివరించాడు. ఫ్రీమాన్- స్లేవ్ (Freeman- Slave), పెట్రీషియన్- పెబ్లియన్ (Petrician- Peblian), లార్డ్- సర్ఫ్ (Lord- Surf), గిల్డు మాస్టర్- జర్నీమాన్ (Guild Master- Journeyman), ఒప్రెసర్- ఒప్రెస్డ్ ( Oppresser- Oppresed) అనేవి వివిధ చరిత్ర కాలాలలో సామాజిక వర్గం పేర్లు.

సామాజిక శ్రేణిలో వర్గంయొక్క సాపేక్ష స్థానం అంతస్తుకు చెందిన గౌరవాన్నిబట్టి నిర్ణయింపబడుతుంది. ప్రతి సమాజంలో పరిపాలక వర్గాల గౌరవం, ఉద్యోగుల, నౌకర్ల గౌరవంకంటే ఉన్నతంగా ఉంటుంది. సమాజంలో అమలులో ఉన్న విలువలు ఆధారంగా మనం విలువైనవిగా భావించే కొన్ని లక్షణాలనుబట్టి, ఒక వర్గం కలిగియుండే గౌరవం దానిఫలితంగా కలిగే అంతస్తు ఉంటాయి. సమాజంలో ఎక్కువ భాగంలో విజ్ఞానం, జాతి స్వచ్ఛత లేక పుట్టుక, మతం, సంపద, వీరత్వం ఇటువంటి ఇతర లక్షణాలు అవి కలిగియున్నవారికి అత్యున్నత గౌరవాన్ని కలిగిస్తాయి. వారిని సమాజంలో ఉన్నత శ్రేణులలో ప్రవేశించడానికి తోడ్పడతాయి.

ఒక సామాజిక వర్గం, ముఖ్యంగా ఉన్నత వర్గం కొన్ని సంస్థాగతమైన సంబంధాలు, సాంప్రదాయక ప్రవర్తనా రీతుల వల్ల యితర వర్గాలనుండి ప్రత్యేకంగా కన్పిస్తాయి. వీటిలో వారు మాట్లాడే తీరు, వారు నివశించే అందమైన భవనాలు, వారుపయోగించే ప్రయాణసాధనాలు, వారి స్నేహితులు, వారుఖర్చుపెట్టే విధానాలు మొదలైనవి చేరి ఉంటాయి. ఆ వర్గంలోని సభ్యులు ఈ సంప్రదాయాలను ఉల్లంఘిస్తే, సమాజం వారిపట్ల నిరసన ప్రదర్శిస్తుంది. తక్కువ వర్గంగా ఎంచబడిన దానిలోనిసభ్యులు, ఉన్నత వర్గంలోనివారు తమ పద్ధతులలో జోక్యం చేసుకుంటే సహించలేరు.

### 18.6.2 మధ్యయుగాలనాటి ఫ్యూడల్ వ్యవస్థ

వర్గ పద్ధతి ప్రారంభమైనతీరులు ఒక సమాజం మరొక సమాజానికి వేర్వేరుగా వుంటాయి. ఆధునిక వర్గ వ్యవస్థ మధ్యయుగాలనాటి ఫ్యూడల్ వ్యవస్థనుండి అభివృద్ధి చెందింది. ఫ్యూడల్ వ్యవస్థలో అందరికంటే ఉన్నత స్థానంలో ఫ్యూడల్ ప్రభువులు లేక భూస్వాములు, అతి తక్కువ స్థాయిలో బానిసలు (Serfs) ఉండేవారు. ఈ రెండు వర్గాల మధ్య యింటి నౌకర్లు, సైనికులు, చేతిపనివారు, చిన్న వర్తకులతో కూడిన మరొక సంక్లిష్టమైన వర్గం ఉండేది. పట్టణాలు, ప్రభువులు, రాజుల అధికారానికి అతీతంగా వుండి, పట్టణ ప్రజలు వృత్తి సంఘాలుగా ఏర్పడేవారు. ఈ వృత్తిసంఘాలు మధ్యయుగాలలో శతాబ్దాల తరబడి ఆర్థిక, సామాజిక వ్యవస్థకు ఆధారభూతంగా ఉండేవి. వృత్తి సంఘాలకు ఎగువన న్యాయవాదులు వైద్యులు, పెట్టుబడిదార్లు కనబడేవారు. పెట్టుబడుదారులైన యూదులు పట్టణంలో అత్యున్నత వర్గంగా పరిగణింపబడేవారు. ఈ వ్యవస్థ 18వ శతాబ్దం వరకు కొనసాగింది. ఆ తర్వాత భూస్వాములు వారి తర్వాత ధనవంతులైన పారిశ్రామికవేత్తలు ప్రాబల్యం పొందారు.

మధ్యయుగాలనాటి పట్టణాలలోని కార్మికుల చేతిపనివారి వారసులుగా 18, 19వ శతాబ్దాల బూర్జువా వర్గాన్ని పేర్కొనవచ్చు. ఈ వర్గానికిచెందిన వారు యూరపు ఖండంలో తమ రాజకీయ హక్కుల కోసం పోరాడారు. 1789లో జరిగిన ఫ్రెంచి విప్లవంలో వారు ప్రాముఖ్యత పొందారు.

### 18.6.3 పారిశ్రామిక విప్లవ ఫలితంగా వర్గ వ్యవస్థ

ఇంగ్లాండ్‌లో కూడా కార్మికులు అనేక శాసనసంబంధ సంస్కరణలు, ఇతర పరిణామాల వల్ల ప్రాముఖ్యత పొందారు. అదే సమయంలో పారిశ్రామిక విప్లవం సంబంధించింది. దీని ఫలితంగా పెట్టుబడిదారులు, శ్రామికులు అనే రెండు వర్గాలు సమాజంలో రూపొందాయి.

పెట్టుబడిదారులు అపారమైన అధిక వనరులను కలిగి ఉండడమే కాక రాజకీయ అధికారం కూడా పొందారు. పారిశ్రామిక కార్మికులుకు సంపద కాని, ఆర్థిక శక్తి కానిలేవు. పరిశ్రమల యాజమాన్యంలో వారికి ఎటువంటి భాగం లేదు. తాను ఉత్పత్తి చేసే వస్తువుల విషయంలో తమ అభిప్రాయాల ప్రకటనకు ఎట్టి అవకాశం లేదు. తమ శారీరక శక్తిని తమ పోషణకోసం పరిశ్రమల్లో వినియోగించి ఎప్పటికీ మెరుగుపడని స్థితిలో వుండేవారు.

పురాతన కాలపు ప్రభువులు అంటే ఆధునిక పెట్టుబడిదారీ వర్గం ఎక్కువ వ్యక్తిగతమైనదిగా, తక్కువ సంఘీభావం కలదిగా ఉంటుంది. ఈ రెండు వర్గాల నడుమ మధ్య తరగతి అనే మరొక వర్గం ఏర్పడింది. దీనిలో ఇంజనీర్లు, డాక్టర్లు, వాస్తు శిల్పులు, పండితులు, పరిశోధనలు చేసేవారు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, పత్రికా సిబ్బంది, వృత్తి పనుల ఉద్యోగులు మొదలైన అన్ని రకాల సాంకేతిక సిబ్బంది కన్పిస్తారు.

ఆదాయం, జీవన ప్రమాణాల ఆధారంగా మధ్య తరగతి ప్రజలను మూడు రకాలుగా విభజించవచ్చు. ఎగువశ్రేణి మధ్యతరగతి, సాధారణ మధ్యతరగతి, దిగువశ్రేణి మధ్యతరగతి, సామాజిక, రాజకీయ సంస్థల అభివృద్ధిలోను కళను, శాస్త్రవిజ్ఞానం అభివృద్ధిలోను మధ్యతరగతి చురుగ్గా పాల్గొన్నది. కానీ, పారిశ్రామికీకరణ ఉధృతం కావటంతో, ఆర్థిక, రాజకీయ ప్రాబల్యం పెరిగి, ధనిక పెట్టుబడిదారీ వర్గం చాలా శక్తివంతంగా రూపొందింది.

ఈ రోజుల్లో వర్గాల అంతస్తు నిర్ణయించటంలో ఆర్థిక సంబంధమైన విషయాలకు ప్రాధాన్యత పెరిగింది. సామాజిక గతిశీలత (Mobility)లో ఇది ప్రధాన పాత్ర వహిస్తున్నది. దీనివల్ల పూర్వకంటే సమాజంలో వర్గ వ్యవస్థ ఇప్పుడు ఎక్కువ మార్పులకు గురౌతున్నది.

పారిశ్రామిక విప్లవం నుండి ఎక్కువ మార్పులు కలిగింది శ్రామిక వర్గంలోనే. శ్రామికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. వారి జీవన ప్రమాణాలు చెప్పుకోదగినంతగా పెరిగాయి. విద్య, వైద్య సంబంధమైన సౌకర్యాలు, ఇతర సంక్షేమ చర్యలు వారికి వర్తింపచేస్తున్నారు. రాజకీయాల్లోకూడా వారికి అవకాశాలను కల్పిస్తున్నారు.

ఈ విధంగా ఏ సమాజంలోనైనా ఒక సామాజిక వర్గం దాని అంతస్తునుబట్టి ఇతర వర్గాలనుండి దాని ప్రత్యేకతనుపొందుతుంది. కార్ల్ మార్క్స్ ప్రకారం వ్యక్తి సామాజిక అంతస్తును అతని సంపద నిర్ణయిస్తుంది. వర్గాల్లో తేడాలు ఆర్థిక భేదాలవల్ల ఏర్పడతాయి. కాని, మకైవర్ ఉద్దేశంలో వర్గాలు ఆర్థిక తేడాల వల్లనే కాక, సామాజిక అంతస్తు ఆధారంగా కూడా ఏర్పడతాయి. అతని ప్రకారం వర్గ స్తరీకణానికి సంపద ఒకటే కారణం కాదు. అనేక కారణాల్లో ఇది ఒకటి మాత్రమే.

వర్గాల్లో స్తరీకరణ మార్పులు చెందడానికి అనుగుణంగా ఉంటుంది. ఒక వ్యక్తి తన వర్గాన్ని మార్చుకోగలడు. వర్గాల వల్ల, తమ వర్గంపట్ల సభ్యుల విధేయతవల్ల ప్రజాస్వామ్యానికి అవరోధంకల్గదు.

సామాజిక వర్గాల్లో అనేకమంది వ్యక్తులతో కూడిన పెద్ద సమూహాలు. వారి మధ్య సామాజిక అవరోధాల వల్ల సన్నిహిత సంబంధం ఉండదు. అన్ని సామాజిక వ్యవస్థల్లో కిందిస్థాయివారు పైకి చేరుకోవడం, పై స్థాయివారు కిందిస్థాయికి దిగజారడం వల్ల చలత్వం ఉంటుంది. దీనికి విషమ స్తరీయగతిశీలత లేక లంబ చలత్వం (Vertical Mobility) అని పేరు. వేగంగా సంభవించే సాంస్కృతిక మార్పులు ప్రజలు వలసపోవటం, నగర జీవితం వంటి ఆధునిక జీవిత పరిస్థితులు ఈ సామాజిక చలత్వానికి దూరం చేస్తున్నాయి. ఆధునిక సాంకేతిక విజ్ఞానం వల్ల సాధ్యమవుతున్న భారీ పారిశ్రామిక ఉత్పత్తి వివిధ వర్గాల మధ్య తేడాలను తగ్గిస్తున్నది.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

**3.** స్తరీకరణ లక్షణాలేమిటి?

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

**4.** సామాజిక గతి శీలత అంటే ఏమిటి?

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

## 18.7 సారాంశం

అంతస్తు, సాంఘిక స్తరీకరణ గురించి ఈ భాగంలో చదువుకున్నాం. ఒక వ్యక్తి, అతని వ్యక్తిగత లక్షణాలతో సంబంధం లేకుండా, కొంత గౌరవాన్ని, ప్రతిష్టను, పలుకుబడిని కలిగించే సామాజిక హోదాను అంతస్తు అంటారు. ఒక వ్యక్తికి, మరొక వ్యక్తికి పుట్టుక, సంపద, వృత్తి, రాజకీయ అధికారం, జాతి లేక తెలివితేటల విషయంలో ఉన్న తేడాలను బట్టి ఆ వ్యక్తికి అంతస్తు నిర్ణయ మౌతుంది. అంతస్తు రెండు రకాలుగా ఉంటుంది. 1) ఆరోపించిన అంతస్తు, సాధించిన అంతస్తు. వ్యక్తులు, సమూహాలు దాదాపు శాశ్వతమైన విధంగా క్రమశ్రేణిలో పొందుపర్చబడినప్పుడు స్తరీకరణ ప్రక్రియ సంభవిస్తుంది. దీని ఫలితంగా ప్రతి శ్రేణిలో దాదాపు ఒకే హోదాకు చెందిన వ్యక్తులు, సమూహాలు ఉంటాయి. ప్రతి వ్యక్తి ఇతరులతో సమాన హోదా, హక్కులు కలిగి ఉండే సమాజం కన్పించదు.అన్ని సమాజాల్లో వయస్సు, లింగ భేదం, వ్యక్తిగత లక్షణాలపై ఆధారపడిన విభేదీకరణ కన్పిస్తుంది. ఈ ఫలితంగా ఏ సమాజంలోనైనా ఒక సామాజిక వర్గం దాని అంతస్తును బట్టి ఇతర వర్గాలనుండి తన ప్రత్యేకతను పొందుతుంది.

## 18.8 పదకోశం

| | | |
|---|---|---|
| అంతస్తు | : | ఒక వ్యక్తికి అతని వ్యక్తిగత లక్షణాలతో సంబంధం లేకుండా, కొంత గౌరవాన్ని, ప్రతిష్టను, పలుకుబడిని కలిగించే సామాజిక హోదాను అంతస్తు అంటారు. |
| సామాజికవర్గం | : | నిర్ణీత సమాజంలో ఒకేరకమైన అంతస్తుగల వ్యక్తుల సమూహమే సామాజికవర్గం. |
| స్తరీకరణ | : | వ్యక్తులు, సమూహాలు దాదాపు శాశ్వతమైన విధంగా క్రమశ్రేణిలో పొందుపర్చబడినప్పుడు స్తరీకరణ ప్రక్రియ సంభవిస్తుంది. |

## 18.9 చదవదగిన గ్రంథాలు


1. Bernard Barber : Social Stratification
2. K. L. Sharma : Social Stratification
3. D. V. Glass : Social Mobility
4. P. C. Deb : Social Stratification
5. Melvin Tumin : Social Stratification


## 18.10 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సామాజిక స్తరీకరణ స్వభావాన్ని, ప్రకార్యాలను వివరించండి
2. సామాజిక స్తరీకరణ లక్షణాలను వివరించండి

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ఆరోపించిన అంతస్తుకు ఉదాహరణలివ్వండి
2. సాధించిన అంతస్తుకు ఉదాహరణలివ్వండి
3. వర్గ వ్యవస్థ గురించి క్లుప్తంగా రాయండి

BRAOU

# ఖండం 8: వర్గం, అంతస్తు, అధికారం

భాగం **19:** సంస్థాన వ్యవస్థ - సామాన్య రూపాలు

భాగం **20:** సామాజిక వర్గం - జీవితావకాశాలు, జీవనసరళి

భాగం **21:** కుల వ్యవస్థ - వర్ణం, జాతి

భాగం **22:** సామాజిక గతిశీలత అర్థం, వివిధ రకాలు, కారణాలు

B R A O U

BRAOU

# భాగం-19 : సంస్థాన వ్యవస్థ - సామాన్య రూపాలు

విషయక్రమం


19.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

19.1 పరిచయం

19.2 సంస్థాన వ్యవస్థ (Estate System)

- 19.2.1 సంస్థాన వ్యవస్థ ప్రధాన అంశాలు
- 19.2.2 సంస్థాన వ్యవస్థ లోపల సామాజిక గతిశీలత

19.3 యూరోపు సంస్థాన వ్యవస్థలు

- 19.3.1 పురాతనత్వం (Antiquity)
- 19.3.2 ఫ్రాంక్స్ కాలం (The Period of the Franks)
- 19.3.3 భూస్వామ్యం (Feudalism)
  - 19.3.3 ఎ) మతాధికార్లు
  - 19.3.3 బి) సైన్యం
  - 19.3.3 సి) గ్రామీణ వ్యవస్థ
  - 19.3.3 డి) పట్టణ వ్యవస్థ
- 19.3.4 ఆధునిక కాలం

19.4 సారాంశం

19.5 పదకోశం

19.6 చదవదగిన గ్రంథాలు

19.7 నమూనా ప్రశ్నలు


B R A O U

## 19.0 ఉద్దేశం

యూరోపులో భూస్వామ్య విధానాలను ప్రత్యేకించి పరిశీలిస్తూ సంస్థాన వ్యవస్థ యొక్క కొన్ని సాధారణ రూపాలను గురించి [illegible] ఈ భాగం ముఖ్యోద్దేశం

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సంస్థాన వ్యవస్థ ప్రధాన అంశాలను వివరించగలరు
- సంస్థాన వ్యవస్థలోపల సామాజిక గతిశీలతను వివరించగలరు
- నాలుగు కాలాలుగా విభజింపబడిన యూరోపు సంస్థాన వ్యవస్థ చరిత్రను వివరించగలరు
- భూస్వామ్య వ్యవస్థలోని నాలుగు విభాగాలను వివరించగలరు

## 19.1 పరిచయం

ఇంతకు ముందు భాగంలో మన సామాజిక స్తరీకరణ గురించి తెలుసుకున్నాం.

సామాజిక స్తరీకరణ మానవ సమాజ ముఖ్య లక్షణం. అన్ని సమాజాలు తమ సభ్యులను వారి ప్రాంతాలను బట్టి విభేదీకరిస్తాయి. అంతే కాక ప్రాంతాలను ఇతర ప్రాంతాలకంటే ఎక్కువవిలువైనవిగా పరిగణిస్తారు. వ్యక్తులు, సమూహాలు దాదాపు శాశ్వతమైన విధంగా క్రమశ్రేణిలో పొందుపరచబడినప్పుడు స్తరీకరణ ప్రక్రియ సంభవిస్తుంది. వర్గం, కులం, సంస్థానం (హోదా) ఆధారంగా వివిధ శ్రేణులను ఏర్పాటు చేస్తారు. ఈ భాగంలో మనం సంస్థాన వ్యవస్థ గురించి తెలుసుకుందాం.

## 19.2 సంస్థాన వ్యవస్థ

రోమన్ సామ్రాజ్య పతనం వల్ల, పతన ప్రాతిపదికగా గల స్తరీకరణ వ్యవస్థ అదృశ్యమై, దాని స్థానే సంస్థాన వ్యవస్థ అనబడే ఒక విభిన్న వ్యవస్థనెలకొన్నది. రోమ్ సమాజం యొక్క కొన్ని ముఖ్యాంశాలు: పట్టణ సంస్కృతి, పట్టణ ప్రాతిపదికగల వ్యాపారం, రవాణా అదృశ్యమైపోయి, క్రమేణా చివరికి "ప్రధానంగా భూమి కలిగి ఉండటంపై ఆధారపడిన ఒక సరికొత్త గ్రామీణ సామాజిక వ్యవస్థ నెలకొన్నది." ఇక్కడ చెప్పుకోదగ్గ విషయం "రాజునుండి నిరాడంబరమైన పల్లీయుని వరకు" అందరికి ఇదే ప్రధానమైన బ్రతుకుతెరువైంది.

### 19.2.1 సంస్థాన వ్యవస్థ ప్రధాన అంశాలు

సంస్థాన వ్యవస్థలో ప్రధాన అంశాలు: 1) సమాజానికి వ్యవసాయం, ఆర్థిక మూలకందం, 2) చట్టబద్ధంగా నిర్దేశించిన స్థాయి, ఆస్తి, రాజకీయ హక్కులు, బాధ్యతలు, 3) వారసత్వపు సభ్యత్వం. మధ్యయుగపు ఐరోపా భూస్వామ్య సమాజాలు సంస్థాన వ్యవస్థ రూపేణా అత్యధికంగా అభివృద్ధి సాధించాయి. భూస్వామ్య సమాజంలో 3 సంస్థానాలున్నాయి. ఉన్నత వర్గం, మతాధికార్లు, పల్లీయులు, సామాజిక అంతస్తు విశేష హక్కులు, రాజకీయ అధికారం సంతరించుకొనే అవకాశం, తమ తెగవారితో వివాహాలు, ఉప సంస్కృతివిషయాల్లో పరస్పరం విడివడి ఉండేవారు: ఎవరి ధోరణి వారిది. సమాజంలో ఉన్నత వర్గంవారు అత్యున్నత స్థాయి అంతస్తు అనుభవిస్తుండేవారు- ఉన్నతుల్లో ప్రతి ఒక్కరికి విస్తృతంగా భూమి ఉండేది. మతాధికారులకు సైతం భూమి ఉండేది. వారు మత పరమైన కార్యకలాపాలు నిర్వహిస్తుండేవారు. తమ కోసం, ఉన్నత వర్గపు శ్రీమంతులకి నిత్య జీవితావసరాలను ఉత్పత్తి చేసే అత్యధిక సంఖ్యాకులైన పల్లీయులకు తాము దున్నే భూమిపై చట్టబద్ధమైన అజమాయిషీ ఉండేది.

సంస్థాన వ్యవస్థను అర్థం చేసుకోవాలంటే ఒక ఐరోపా దేశానికి మరొక దేశానికి మధ్య ఏ కాలానికికాకాలం వచ్చే మార్పులతో కూడిన అనేక భాగాలున్నవనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి. విప్లవానికి ముందుకాలంలో, ఫ్రాన్స్‌లో మూడు సంస్థానాలుండేవి: సంపన్నులు, మతాధికారులు, "మూడవ శ్రేణి (వ్యాపార, వాణిజ్య, ఔత్సాహిక సంస్థలు, గతంలో బానిసలు, వారి వారసులు తదితర స్వతంత్ర పౌరులతో కూడిన మూడవ సంస్థానం)". కాని పోలెండ్‌లో రెండు సంస్థానాలు మాత్రమే ఉండేవి: స్జ్లాఛా (Szlachta), మతాధికారులు. స్వీడన్‌లో నాలుగు సంస్థానాలుండేవి; సంపన్నులు, మతాధికారులు, నగర పౌరులు, పల్లీయులు.

### 19.2.2 సంస్థాన వ్యవస్థలోపలి సామాజిక గతిశీలత

ఇంతకు ముందే చర్చించినట్లుగా, సంస్థాన వ్యవస్థలో నిబిడమై ఉన్న శ్రేణులు మార్పుకు లోనౌతుంటాయి. అవి మంత్రిత్వపు స్థాయికి ఎదగగలగనూ వచ్చు; లేదా పల్లీయ స్థాయికి దిగజారనూవచ్చు. అవి సంపూర్తిగా రద్దయిపోవచ్చు కూడా. ఉదాహరణకి, చిట్టచివరికి బానిసత్వపు విధానం

రద్దయింది. ఏ వ్యవస్థలోనైనా అంతస్తుల స్థాయి పరిరక్షణ చాలా క్లిష్టమైనది. అదే సూత్రం సంస్థాన వ్యవస్థకు సైతం వర్తిస్తుంది. వ్యక్తిపరంగా, స్వంత అంతస్తులో పరిణామ విరుద్ధ సూత్రాన్ని పరిరక్షించుకొన్నప్పటికి, దయాదాక్షిణ్య చర్యతో రాజు ఒక వ్యక్తి అంతస్తులో అత్యున్నత పరిణామం తీసుకురావచ్చును. దాక్షిణ్యం కనబరచడం చట్టబద్ధమైన చర్యే. ఒక వ్యక్తి (తన సొంతానికిగాక) మరొక వ్యక్తి అంతస్తులో పరిణామం తీసుకువచ్చేందుకు సంతరించిఉన్న చట్టబద్ధమైన అధికారంపై ఇది ఆధారడి వుంటుంది. ఒకానొక బానిసని స్వతంత్రుడిగా చేసేందుకు బానిసత్వ (Manumissfon) విముక్తి విధానం అనేక వ్యవస్థలలో అమలులో వుంది. బానిసత్వపు విముక్తి విధానం ఔదార్య చర్య అనేది సర్వత్రా వర్తించకపోవచ్చు. ఈ విధానం వల్ల, ఒక వృద్ధ బానిస విముక్తుడై అందువల్ల బాధలకులోనై మరణిస్తే, ఈవిధానం పాప భూయిష్టమైనదిగా పరిగణించారు.

రోములో, తమ రుణదాతల్ని అప్రతిష్టపాలు చేసేందుకుదివాళాకోరు యజమాని బానిసల్ని విముక్తం చేస్తుండేవారు. ఫలితంగా, యిటువంటి బానిస విముక్తి విధానాన్ని అరికట్టేందుకు ఒక శాసనం చేయాల్సి వచ్చింది. బానిస విముక్తి ప్రక్రియలో బానిసలు తమ సర్వ హక్కుల్నీ పోగొట్టుకోవాల్స వచ్చేది. రోమన్ చట్టాన్ననుసరించి, ఒక బానిస ఆస్తి కలిగి ఉండేందుకు అమమతించరు. ఒక కాంట్రాక్టులో భాగస్వామి అయ్యే స్వతంత్రమూ లేదు. ఈ స్థితిని సైతం యజమాన్లుస్వప్రయోజనానికి వాడుకొన్నారు. ఏ విధంగానంటే, ఒక బానిస చెయ్యితిరిగిన వృత్తికళాకారుడైతే, ఆ బానిసని విముక్తం చేసి, వర్క్‌షాప్ నెలకొల్పి,అతడికి అవసరమైన పెట్టుబడి కల్పించి, పని చేయించేవారు. స్వేచ్ఛపొందినట్టుగాభావిస్తున్న ఆ బానిస, వడ్డీనిచెల్లిస్తూ, అద్దె చెల్లిస్తూ, అతడి లాభాల్లో భాగాన్ని పంచాల్సి వచ్చేది. రోములో యీ విధమైన బానిస విముక్తి విధానం అధికమై, దీని స్తరీకరణ విధానంలో మార్పులకు దారి తీసింది.

పైన తెల్పినవే గాకుండా, కొన్ని సమయాలలో బానిసల్ని వారి యజమానులు పరహితాన్ని కాంక్షించి స్వేచ్ఛగా విడిచిపెట్టిన సందర్భాలుకూడా లేకపోలేదు. రోమన్ రిపబ్లిక్ చివరి దశలో, యజమాన్లు సాధారణంగా తమ అంతిమ వీలునామాల్లో బానిసలకి స్వేచ్ఛ ప్రసాదించేవారు. కాని ఇలా స్వతంత్రులైన బానిసలు తమకు వేరే ఏ ఆర్థిక మద్దతూ లేనందువల్ల అధికార యంత్రాంగానికి భారం కావాల్సి వచ్చింది. ఇలా బానిసలకు స్వేచ్ఛ ఇచ్చి వదలడం సమకాలీన స్తరీకరణ వ్యవస్థలో అనేక మార్పులకు దోహదం చేసింది.

ఉద్యోగి నుండి యజమాని స్థాయికి,వృత్తి కళాకారుని నుండి వ్యాపారస్తుని స్థాయికి జరిగే మార్పు చట్టపరంగా అదుపు చేయబడినందువల్ల, వ్యాపారస్తులు,వృత్తి కళాకారులు, స్వేచ్ఛాయుతులైన వారి ఉద్యోగులతో కూడిన పట్టణ జనాభా తరచుగా ఒకే ఒక్క స్థాయి ఉండేది. శ్రేణి స్థాయిలోనికి బయటివారిని అనుమతించకుండా మూసి వుంచాలనే ధోరణి ఎల్లప్పుడూ వుండేది. ఇలా మూసివేయబడ్డ సమూహాలు చట్టబద్ధంగా విడివడిపోయి, విభిన్నరాజకీయ హక్కులు సంతరించుకొన్నాయి. వృత్తిపరమైన అంతస్తులు మార్పుకు చట్టపరమైన ప్రక్రియ అవసరమేదీ ఉండేదికాదు కాని, ఒకసమూహం నుండి మరొకదానికి మారేందుకు మాత్రం తరచు అధికార్ల నుండి చట్టపరమైన అనుమతి అవసరమయ్యేది. ఇటువంటి విషయాలలో పట్టణ వ్యవస్థలు నిజమైన సంస్థానాలుగా గోచరిస్తాయి.

ప్రాచీన కాలంలో సామాజిక విచ్చేనపై ఒక స్థానం నుండి మరొక స్థానానికి మారేందుకు అవరోధాలేవీ వుండేవికావు. మధ్యయుగపు గిల్డులు (Guilds) అధికారం, స్వతంత్రప్రతిపత్తి అనుభవిస్తూ వచ్చిన కాలంలో గిల్డు సభ్యుల వితంతువులనో, కుమార్తెలనో వివాహమాడిన వారికి, గిల్డు సభ్యుల కుమారులకు మాత్రమే గిల్డు సభ్యత్వం సునాయాసంగా లభించేది; తతిమ్మావారికి కష్టమయ్యేది, వృత్తి సంచయనంలో స్థానచలనం కూడా దుర్లభమయ్యేది. విభిన్న సామాజిక శ్రేణుల మధ్య వివాహాలు అనుమతించబడేవి. సంతానం లేని వితంతువుల మరణంవల్ల ఉత్పన్నమైన ఖాళీలను బయటివారితో భర్తీ చేసేవారు. ఆర్థికస్థితి విస్తృతమైతే గిల్డులు కొన్ని సమయాలలో సభ్యత్వాలు కొనుగోలు చేసేందుకు అంగీకరించేవి. గిల్డు కుటుంబాలనుండి మాత్రమే గాకుండా పర్యాటకుల (నిపుణులైన వృత్తి కళాకారులు) వంటి వారు సైతం వుండి, ప్రోత్సాహక ప్రోద్బలంతో గిల్డులలో ప్రవేశించేవారు. ఈ వ్యవస్థ కొంతవరకు సరళ గుణం ఉన్నట్లు ఇందువల్ల స్పష్టమౌతున్నది.

BRAOU

వర్గ వ్యవస్థలో ఉన్నతస్థాయికి ఎగబ్రాకడం వల్ల కలిగే ప్రధాన ఫలితం అంతస్తులో సంతరించిన లాంఛనప్రాయమైన ప్రయోజనంలో తేటతెల్లమౌతుంది. సంస్థాన వ్యవస్థలో అత్యున్నత అంతస్తుతో అధిక హక్కులు సంప్రాప్తించడం వల్ల, యీ స్థాయిలలో కొన్నింటిని సాధించేందుకు శాయశక్తులా ప్రయత్నించేవారు. బిరుదాలు ప్రదానం చేసే అధికారంగల పాలకుడు తనతో సరితూగే సమ తుల్య స్థానాలు కొత్తగా సృష్టిస్తూ, తనస్వంత అధికారం పటిష్టపరచుకొనేందుకు విచక్షణాధికారాలు వినియోగించేవాడు. సంస్థాన వ్యవస్థలోఉన్నత వర్గం వారు ఆధునిక వర్గ వ్యవస్థతో సరిపోల్చి చూస్తే అల్పస్థాయిలో అల్పసంఖ్యలో వుండేవారు. నిరంతర ప్రోత్సాహ ప్రోద్బలాలు గణనీయమైన ప్రభావం చూపాయి. అసలు సిసలు సంపన్న వర్గ కులీనకుటుంబాలు దాదాపు పూర్తిగా అదృశ్యం కాజొచ్చాయి. చివరికి ఉన్నత వర్గం కొత్తవారితో రూపొందసాగింది

పై మెట్టున ఉన్నతస్థాయి చేరేందుకు మరొక మార్గం వివాహం. ఇది స్త్రీలకు మాత్రమే వర్తిస్తుంది. సమాన పుట్టుక సూత్రాన్ని ప్రవేశపెట్టి ఉన్నత వర్గం అంతర్వివాహాలకు అవరోధం కల్పింపజూసింది కాని యీ సమాన పుట్టుక సిద్ధాంతం నెలకొనే ముందు ఎప్పటికప్పుడు అనేక ఉల్లంఘనలు జరిగాయి. కాలక్రమేణా, సమాన పుట్టుక సిద్ధాంతాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేయసాగారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. సంస్థాన వ్యవస్థ అంటే ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

2. సంస్థాన వ్యవస్థ ప్రధాన అంశాలేమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

BRAOU

## 19.3 యూరోపు సంస్థాన వ్యవస్థలు

రోమన్ సామ్రాజ్య పతనం బ్రతుకుతెరువుకు భూమిమీద ఆధారడే సమాజం ఆవిర్భవించడానికి దారి తీసి, 18వ శతాబ్దంతానికల్లా యూరోపు అర్థికవ్యవస్థ వ్యవసాయంపై ఆధారపడజొచ్చింది. పట్టణ జీవన సరళి స్థానే ప్రధానంగా భూమి కలిగి వుండటంపై ఆధారపడ్డ సరికొత్త గ్రామీణ వ్యవస్థ రూపుదిద్దుకొంది. ఇంతకు ముందే చెప్పినట్టుగా చక్రవర్తి నుంచి అతి చిన్న పల్లీయుని వరకు జనాభాలో అన్ని వర్గాల మనుగడకు ఇదే ప్రధాన వనరుగా మారింది. ఈ తరహా సమాజంలో అధికారం, గౌరవ ప్రతిపత్తి, "భూమితో ఆ వ్యక్తికి అనువంశికమైన వారసత్వం"పై ఆధారపడి వుండేది. భూమిగలవారు స్వేచ్ఛా, అధికారం కలిగి సమాజంలో అత్యున్నత స్థాయి, అంతస్తును అనుభవించేవారు.

పదమూడవ శతాబ్దం చివరి భాగం వరకూ మధ్యయుగపు యూరోపులో వాస్తవానికి సంస్థానాల భావాలు ఏర్పడలేదనే చెప్పాలి; కాని ఈ దృక్పథానికి ఆధారభూతమైన స్థితిగతులు మాత్రం శతాబ్దాల

తరబడీ ఏర్పడసాగాయి. అందువల్ల యూరోపు సంస్థాన వ్యవస్థా చరిత్రను నాలుగు కాలాలుగా విభజించవచ్చు; 1) పురాతనత్వం 2) ఫ్రాంక్స్‌కాలం 3) భూస్వామ్యం 4) ఆధునిక కాలం.

## 19.3.1 పురాతనత్వం

చరిత్ర పూర్వ సమాజ పరిస్థితులకు సంబంధించి సమాచారం ఏదీ లభ్యంకాదు. కొన్ని జర్మన్ దళిత తెగలు (సింబ్రీ, టెటాన్స్, సెల్టిక్) రోమన్ సామ్రాజ్యంపై దాడిచేసి వచ్చి, సంపన్నులు, సామాన్యులు, వ్యవసాయ కూలీలు, బానిసలు అనే నాలుగు వర్గాలుగా విభజనచెందారు. చక్రవర్తులు ఎన్నుకోబడ్డవారైనా, ఆస్థాయికిఅందరూ అర్హులు కారు; ప్రతిఒక్క సంపన్నుడూ, చక్రవర్తీ ఏదో ఒక కులీన కుటుంబానికి వారసులై వుండాలి.

స్వతంత్రుడికీ, కట్టుబానిసకూ స్థాయిపరమైన భేదమే గాకుండా, అంతకు మించి, రాజకీయ, ఆర్థిక అసమానతలు గణనీయంగా చోటు చేసుకొనేవి. వ్యవసాయ కూలీలకు, బానిసలకూ భేదం వుంది. సంపన్నులకు, సామాన్యులకు మధ్య తారతమ్యాల విషయం వివాదాస్పదమైనది; 1) ఒక అభిప్రాయం వారసత్వపు ఔన్నత్యాన్ని పూర్తిగా అవాస్తవికమని నిరాకరిస్తుంది, 2) మరొక అభిప్రాయం ప్రకారం శ్రీమంతులు మరింత ఘనంగా సంక్రమించిన ప్రతిష్టతో కూడిన కుటుంబాలకు చెందినవారో, ఆ కుటుంబాల నుండి వచ్చినవారో అయివుండాలి, 3) మూడవ అభిప్రాయం స్వేచ్ఛాయుతులైన భూస్వాములకు, అస్వతంత్రులైన పల్లీయులకు మధ్య తారతమ్యాన్ని ఎత్తిచూపుతుంది. సామాన్యులు స్వతంత్రులకు, బానిసలకు భిన్నంగా వున్నట్లు విస్పష్టంగా తెలుస్తుంది. వారికి స్వతంగా వ్యవసాయ క్షేత్రాలు వుంటాయి. గాని, వారియజమానికి "ధాన్యంలో కొంత పరిమాణం, కొన్ని పాడి పశువులు, బట్టలు" వసూలు చేసే హక్కు వుంటుంది.

సంపన్నవర్గం, అతి పెద్ద సంస్థానం ఎందుకు చోటు చేసుకున్నాయనే విషయం వెనుక అనేక కారణాలున్నాయి. అప్పుడప్పుడు, ఉన్నత కుటుంబాలనుండి రాజులు ఎంపికయ్యారని చెప్పబడింది. గిరిజన సమరాలు నడిపేందుకు ఉన్నత వర్గాలకు వారిప్రైవేటు సైన్యాలుంటాయి. ఆ రోజుల్లో ధనంగాని వాణిజ్యంగాని ఉండేది కాదు. కాబట్టి యీసైన్యాల్లోని సైనికులకు వ్యవసాయం ఒక్కటే ఆధారమని మరోమారు భావించాల్సి వుంటుంది. అందుచేత ఉన్నత వర్గాలకు సామాన్యుల కుటుంబాల వ్యవసాయ క్షేత్రాలకంటే పెద్ద సంస్థానాలుండి తీరాలి.

ప్రజానీకంలో ఉన్నతులకు విశిష్ట ప్రతిపత్తి ఉంటుంది. వారికి గొప్ప ప్రతిష్ట వుంటుంది, విస్తారంగా భూములుంటాయి. సమాజంలో ముఖ్యమైన స్థానాలకు వారు అర్హులై వుంటారు. ప్రధాన స్థానాలు రాజు (Rex), సేనా నాయకుడు (Dux), పౌర నాయకుడు (Princeps). ఈ హోదాలన్నీ ఎన్నిక మీదనే భర్తీ చేయబడతాయి.

కొద్ది కుటుంబాలలో ఒక దానినుండి మాత్రమే రాజును ఎంచుకొంటారు. ప్రత్యేకించి ఒక్క కులీన కుటుంబంలో పుట్టుక పైననే ఎన్నిక సూత్రం ఆధారపడి వుంటుంది.

సేనా నాయకుని ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు. సంపన్న వర్గంవారి శ్రేణుల నుండి యీ స్థానాన్ని భర్తీ చేయటంలో కృతకృత్యులయ్యారు. యుద్ధం జరుగుతున్న సమయం కోసం సేనా నాయకుని ఎంచుకొంటారు.

ప్రధాన గిరిజన విభాగాలలో పరిపాలనా సంబంధమైన, న్యాయ స్థాన సంబంధిత వ్యవహారాలను నిర్వహించే అత్యున్నత పౌర అధికారి పౌర నాయకుడు. వివిధ పండితులను అనుసరించి, ఉన్నత వర్గాలనుండి మాత్రమే పౌర నాయకుడు ఎంపిక అయ్యేవాడు. క్రమక్రమంగా ఈ బిరుదు కులీనుల ఇంట పుట్టిన ప్రతి ఒక్కరికీ వర్తించి, ఒకే కార్యాలయానికి చెందినా వారసత్వంగా 'యువరాజు' (Prince) బిరుదు సంక్రమించేది. సాధారణంగా వీరు గౌరవ అధికార్లు కాని అధికార యంత్రాంగానికి 'కానుక'ల హక్కు వుండేది. విజయం వర్తిస్తే, శిధిలావశేషాల్లో (Spoils) ఎక్కువ భాగం వీరికివచ్చేది.

BRAOU

ప్రజలలో అధిక సంఖ్యాకులు సామాన్యులు, స్వతంత్రులు. ప్రత్యేక వృత్తి సంబంధిత సమూహంగా చేతి వృత్తులకళాకారులు అప్పటికింకా వుండేవారు కారు. వృత్తి సంబంధిత ప్రత్యేక ప్రతిపత్తికలిగినది మత గురువు స్థానం మాత్రమే. కాని యిది వారసత్వంగా సంక్రమించదు. సైనిక వ్యవస్థలో సైనికులంతా సేనానాయకుని అధ్వర్యంలో యుద్ధం చేసేవారు. యుద్ధాలలో పోరాడేందుకు స్వతంత్రులతోకూడిన 'థింగ్' (Things) అనే రాజకీయ పరమైన మండలి (Political Assembly) ఉండేది. ఐతే 'థింగ్' శాసనాలు చేయదు. శాసనాలపైగాక, ఆచార సంప్రదాయాలపై ఆధారపడ్డ సామాన్య న్యాయం అమల్లో వుండేది. రాజ న్యాయస్థానాలకు భిన్నంగా దీనిని 'ప్రజాన్యాయస్థానం' అని పిలిచేవారు. 'థింగ్' సైతం ప్రజల్ని ( బానిసత్వపు) బంధనాల నుండి విముక్తం చేసి, వారిని సమప్రతిపత్తిగల పౌరులుగా ఆమోదించేది. 'థింగ్' నిర్వహించే ప్రధాన వ్యవహారాలు 'అధికారులను (రాజు, సేనా నాయకుడు, పౌర నాయకుడు) ఎన్నుకొనడం యుద్ధం, శాంతి విషయాలలో నిర్ణయాలు చేయటం.'

ఈ విధంగా జర్మన్ దళిత జాతుల సంస్థానాల వ్యవస్థకు విస్పష్ట నిర్వచనం చెప్పవచ్చును. ఐతే, ఈ దళితజాతులు ఎల్లప్పుడు యుద్ధాలలో పాల్గొనడం వల్ల వీటిలో స్థిరత్వం లేదు. సహజంగా ఇందువల్ల మనిషి జీవితం వృధా అయ్యేది. ఈ కారణం వల్లనే తొలినాడే, లేక జానపద పాలకవర్గం తొలి దశలోనే అంతరించిపోయింది.

## 19.3.2 ఫ్రాంక్స్‌కాలం (THE PERIOD OF THE FRANKS)

వలస పోవటం అధికమైన ఫలితంగా పాత వ్యవస్థ చిన్నా భిన్నమైపోయినా, అనువంశిక వారసత్వపు విధానపు న్యాయ అసమానత్వం అనబడే ప్రాచీన వ్యవస్థ భావాన్ని ఇది నశింపచేయలేదు. సంపన్నులు, సామాన్యులు, వ్యవసాయ కూలీలు, బానిసలతోకూడిన గిరిజనులు మొత్తం అందరూ ఒక్కుమ్మడిగా కదిలేవారు. ప్రాచీనవ్యవస్థ తన ఆర్థిక మూలాధారాన్ని కోల్పోయింది. వలసత్వం ప్రారంభం కావటంతో తెగలు తమ భూమిని వదులుకోవాల్సి వచ్చేది. ఆర్థిక వ్యత్యాసాలు తొలగిపోయి వ్యవసాయ కూలీలు సైనికులుగాపని చేసేవారు. చిట్టచివరికి తెగలు స్థిరపడినప్పుడు ఒక కొత్త ఆర్థిక వ్యవస్థ నెలకొన్నది. ఫ్రాంకులు ఇటలీలో కొంత భాగాన్ని, ఆల్పైన్ ప్రాంతానికి చెందిన చాలా భాగాన్ని జయించి జర్మనీని తిరిగి హస్తగతం చేసికొని మళ్ళీ సువ్యవస్థితం చేసుకొన్నారు. అయితే, పశ్చిమాన వారు తమ సాంస్కృతిక ప్రతిపత్తిని కోల్పోయి, రోమన్ సంస్కృతిని అలవరచుకొన్నారు. కాని యీ పరిణామానికి ముందుగా, తొలినాటి మధ్యయుగానికి చెందిన ఒక సరికొత్త సంస్థాన వ్యవస్థనువారు నెలకొల్పుకొన్నారు.

ఫ్రాంక్ సామ్రాజ్యంలో రాజుయొక్క న్యాయ హక్కులు అదుపు చేయబడ్డాయి. రాజుకు యుద్ధాన్ని ప్రకటించే హక్కు వుండేది కాదు. 'ఫ్రాంక్' ఒక సంస్థానాన్ని కలిగిన స్వతంత్రుడు. స్వేచ్ఛాయుతులైన సామాన్య వర్గీయులు స్వేచ్ఛగల సామాన్యులకు వుండేటటువంటి తమ అంతస్తును సూచించే 'లిబరి' (Liberi) వంటి విభిన్నమైన శ్రేణ్ను పొందారు.

ఫ్రాంక్ సామ్రాజ్యపు ప్రథమ వ్యవస్థలో పరిగణాలు (Provines), మండలాలు-సెంటెనాక్ (Centenac), జాతులు వుండేవి. దిగువ విభాగాలు రెండిటా పరిపాలకవర్గాలు కొత్త సంపన్నవర్గం రూపొందడంపై ఏ విధమైన ప్రభావం చూపలేదు. మండలాన్ని మండలాధిపతి (Count) పరిపాలించే వాడు. అనేక మండలాలతో కూడిన ఒకపరిగణాను (Province)ను డ్యూక్ (Duke) పాలించేవాడు. ఈ అధికార్లను రాజు నియమించేవాడు. మండలాధిపతులు పరిపాలనాధికార్లుగాను, న్యాయమూర్తులుగాను కూడా వ్యవహరించేవారు. డ్యూక్‌లు శాంతిభద్రతలు సంరక్షించేవారు. ఫ్రాంక్ సామ్రాజ్యం నెలకొన్న తరువాత డ్యూక్‌లు రాజోద్యోగం ప్రతిపత్తి నుండి మార్పుపొంది, వారిపాలనలోవున్న రాజ్యాలకు స్వతంత్ర అనువంశిక వారసత్వ పాలకులుగా రూపొందారు. వీరి పాలనతో జోక్యంచేసుకునే అధికారం రాజుకు లేదు. రెండువందల స్వంత్సరాల తరువాత కారో లింగియన్‌రాజులు యీ వారసత్వపు డ్యూక్ మండలాధిపత్యాన్ని విచ్ఛిన్నం చేశారు.

సామాన్యులు (స్వేచ్ఛా జీవులు) ప్రధానంగా పల్లీయులు. వారిభూములపై పన్నులు విధింపు ఫలితంగా క్రమక్రమంగావారిజీవన స్థితిగతులు దిగాజారిపోయాయి. అందువల్ల వారిని నిరుపేద (Paupers)

B R A O U

లనేవారు. "అంతో యింతో భూములున్నవారు సైతం తారతమ్యాలకులోనయ్యారు." కొందరికి పూర్తిగా వుండి, పెద్ద పెద్ద భూస్వాముల వద్ద సాగుచేసే యితరులకంటె ఉన్నత స్థానాన్ని అనుభవించే వారు. భూకామందులకు అసలు అధికారం వుండటంతో, యీ భూమికౌలుదార్లు కేవలం వ్యవసాయ కూలీలుగా పరిగణించబడ్డారు. ఈ విధంగా వారు తమ స్థానాన్ని కోల్పోయారు. సంపన్నులను 'ఉన్నత శ్రేణి స్వతంత్రు'లని స్వతంత్ర పల్లీయులను లేదా, పల్లీయులను మధ్యతరగతి స్వతంత్రులని, భూమి కౌలుకుతీసుకుని సాగు చేసే స్థాయి 'అల్పశ్రేణి స్వతంత్ర' స్థాయి అని పరిగణించేవారు. ఫ్రాంక్‌ల కాలంలో యితర స్థాయిలతో పోల్చి చూసినప్పుడు అస్వతంత్రులలో భేదాలు అసంఖ్యాకంగా వుండేవి. రాచరికపు సంస్థానాల్లో వ్యవసాయక బానిసలు ఉండేవారు. రాజగృహాలలో, సంపన్నుల గృహాలలో వ్యక్తిగత సేవకులుగాను, కుటుంబాలకు సేవకులుగాను కూడా బానిసల్ని పెట్టుకొనేవారు. కొన్నికొన్ని సార్లు రాజుగారి, లేక సంపన్నుల ప్రయివేటు సైన్యాలలో వారిని సైనికులుగా నియమించుకొనేవారు. చట్టరీత్యా అస్వతంత్రులలో కెల్లావారిదేఅత్యల్ప స్థానం. కాని వీరిలో చాలామంది నామమాత్రంగా స్వతంత్రులుగాకుండానే, తమ ప్రతిపత్తిని పెంచుకొన్నారు. నిపుణులైన వృత్తి కళాకారులతో కూడిన మరొక సమూహం కూడా వుండేది.

సామాన్య ప్రజానీకం వ్యవసాయ కూలీలుగావుంటూ, వివిధ తరహాలుగా విడివడ్డారు. ఫ్రాంకులలో వ్యవసాయ కూలీలను లాయిటీలు (Lacti) లనేవారు.వ్యవసాయ కూలీలు సామాన్యంగా బానిసత్వ విముక్తి విధానంలో స్వేచ్ఛ పొందిన బానిసతో, తక్కువ హక్కులతో స్వేచ్ఛ పొందినవారో లేక తొలుత స్వేచ్ఛగలపల్లీయులుగా వుండి ఆర్థిక భారానికి కృంగిపోయి కరారు నామాయిచ్చి పని నేర్చుకొనే విధానంలో వ్యవసాయ కూలీగా మారినవారో అయివుండేవారు. కరారునామా క్రింద (Indentured) సేవకులలో ముఖ్యంగా రెండు అంశాలు అగుపడతాయి: 1) చాలామంది మత ప్రయాణపు ఖర్చులు చెల్లించలేని నిరుపేదలు కావడంతో కొత్త ప్రపంచంలో ప్రవేశానికి పనిచేయవలసి వచ్చేది. కొనని ప్రామాణిక కంట్రాక్టుల ప్రా[illegible]కగా వారుసేవ చేసేవారు. వారు నాలుగేళ్ళు సేవచేసిన అనంతరం వారిని స్వేచ్ఛగా వదిలివేసి [illegible]తో యింతో భూమి పరిహారం యిచ్చేవారు. ఎల్లప్పుడూ భూమిలభ్యం కానందున ఆ నిబంధన సిద్ధాంపరంగానే మిగిలిపోయింది. కరారునామా సేవకులు కాంట్రాక్టు ప్రాతిపదికగా సేవ చేసినందుకు వారువారసత్వపుసమూహం కారు. ఎన్నికల్లో పాల్గొనే హక్కు లేనందువల్ల, వారుసామాజికంగా అభాగ్యులు, 2) కరారునామా సేవకులలో మరొక తరహా వుంది. యజమాన్లు బలవంతాన వారిని సేవకులుగా మార్చేవారు. ఉదాహరణకి ఇంగ్లాండ్‌లో మతపరమైన యుద్ధాల సందర్భంగా వీరిని బందీలను చేసేవారు. ఇలా లొంగిపోవడాన్ని చట్టరీత్యా కూడా క్రమబద్ధం చేశారు. ఆర్థికంగా యీ వ్యవసాయ కూలీలలో ఎన్నో భేదాలున్నాయి. ఈ వ్యవసాయ కూలీలలో రైతులూ వుండేవారు. అనాధ నిరుపేదలు వుండేవారు.

BRAOU

## 19.3.3 భూస్వామ్యం (FEUDALISM)

పెనువలసల అనంతరం నెలకొన్న స్థితిగతుల మూలంగా క్రమక్రమంగా భూస్వామ్య వ్యవస్థ రూపొందుతుంది.

### మూలం

భూస్వామ్య సంబంధాలు కాంట్రాక్టుపై ఆధారడినవి. ఈ సంబంధాలలో వ్యక్తిగత హక్కులు, బాధ్యతలు మాత్రమేగాక ఒక విధమైన నైతిక సంవిధానం కూడా వుండేది."ప్రభువు భృత్యుడిని సంరక్షించాలి, సేవకుడు విశ్వాసం చూపాలి" వారివురిమధ్య "పరస్పర విశ్వాసం" వారి సంబంధాలలో ప్రధాన లక్షణంగా పేర్కొనాలి.

### స్తరీకరణం

భూస్వామ్య యూరోప్‌లో స్తరీకరణ విధానం ఒక శాసన వ్యవస్థవల్ల ఖచ్చితంగా క్రమబద్ధం చేయబడింది. వీటిలో నాలుగు స్తరీకరణ విధానాలు వున్నాయి. కొన్నిసార్లు యివి ద్వంద్వ రీతిలో

వుండేవి. కొన్నిసార్లు సమాంతరంగా వుండేవి. పూర్తిగా సమైక్యమయ్యేవి కావు. నాలుగు విధానాలు నాలుగు విభిన్న ఉప సంస్కృతులకు ప్రాతినిధ్యం వహించినందున వీటిమధ్య భేదాలను పరిశీలించడం అవసరం. ఈ నాలుగు విధానాలు విడివిడిగా ప్రత్యేక స్తరీకరణ విధానాన్ని సంతరించుకొన్నాయి. కొన్నిసార్లు పరస్పర సంఘర్షణకు లోనయ్యేవి. భూస్వామ్య వ్యవస్థలో నాలుగు విభాగాలు: అ) మత వ్యవస్థ ఆ) సైన్యం, ఇ) పట్టణం, ఈ) గ్రామీణ వ్యవస్థలు

## 19.3.3 ఎ) మతాధికార్లు (ECLESIASTIC)

ఫ్రాంకుల కాలంలో చర్చివ్యవస్థ కూడా భూస్వామ్య వ్యవస్థలో అంతర్భాగమైంది. ఉన్నత వర్గాలలో మండలాల (Country) యువరాజులు, చర్చి పెద్దలు వుండేవారు. రాజకీయంగా వీరు తొలి సంస్థానం వారు. ప్రత్యేక నియామకం ద్వారాగాని, కొన్నిసార్లు భూస్వాములుగా గాని వారికిరాజకీయ స్థానాలు సంక్రమించేవి. చర్చి భూమి చర్చి ఆధీనంలో వున్నందున, సహజంగా బిషప్‌లకు అసాధారణ అధికారం వర్తించేది. చర్చి పెద్దలనుసైనిక విధులనుండి మినహాయించేవారు. గాని, క్రమంగా వారుతమ స్వంత సైన్యాలను నెరపుకొనసాగారు. పెద్దపెద్ద భూకమతాలుకలిగివుండటం వల్ల, న్యాయాధికారం వల్లా వారు కూడా అత్యున్నత అంతస్తుగలవారయ్యారు.

చాలా సంక్లిష్టమైన 'మతాతీత సంస్థాన వ్యవస్థలు' కూడా వుండేవి. వాటిలో ఆరువిధాలైన వారసత్వ పద్ధతులుండేవి. సాంకేతికంగా మాత్రం దిగువ రెండు విధానాలను సంస్థానాలుగా పరిగణించలేదు. మూడవ విధానం అర్థాంతరంగా తొలి దశలోనే అంతరించిపోయింది. శాసనపరంగా చెప్పాలంటే, పై రెండు మతాతీత సమూహాలు రెండవ సంస్థానం అయ్యాయి. వీటిలో చర్చి ప్రథమస్థానం వహించింది. నగరాలు మూడవ వ్యవస్థ శ్రేణి, అంతస్తు, బిరుదానికి సంబంధించి మధ్యయుగంలో గణనీయమైన పరిణామాలు సంభవించాయి.

## 19.3.3. బి) సైన్యం (MILITARY)

సైన్యంలో చేరగలిగినవారు, చేరలేనివారు అని భేదాన్ని ఎత్తిచూపారు. తొలిశ్రేణి ఉన్నతులుగా (Nobility) రూపొందారు. వారిలో అనేక ఉప విభాగాలు వుండేవి. ఉన్నతస్థాయి పాలకవర్గంలో సేవారంగంలో ఉన్నతులు, కరవాలంతో సాయుధులైన వీరులు, వీరైతే సైన్యాన్ని మొహరించగలిగిన ధనవంతులైన పెద్ద పెద్ద సంస్థానాలవారువుండేవారు. ఈ సమూహాలు కాలక్రమేణా ఉన్నతస్థాయి పాలకవర్గంలో పైవారే యువరాజులయ్యారు. ఈసమూహం నుండి అనేకమందిపాలకులు ఆవిర్భవించారు. ఆ తరువాత వారు రాజులుగా, డ్యూక్‌లుగా రూపొందారు. మండలాధిపతులను, సామంతులను కూడా ఉన్నతవర్గంలో సభ్యులుగా పరిగణించేవారు.

దిగువశ్రేణి ఉన్నత వర్గంలో స్వతంత్రయోధులు, వారి క్రింద అస్వతంత్ర మంత్రివర్గం రెండు సమూహాలు కూడా ఉన్నతస్థితికి ఎగబ్రాకాయి. ఈ పాలకవర్గాలన్నిటిలోను సాంఘిక ఔన్నత్యం చాలా హెచ్చుగావుండేవి. మంత్రివర్యుల (Ministerials) స్థానాల విషయంలో అతిపెద్ద పరిణామాలు సంభవించాయి. యోధులుగా (Knights), జమీందారులుగా (Squires) విభజింపబడిన అత్యున్నత శ్రేణి చుట్టూతాగిరి గీసుకొని వుండటంతో, యోధుల కుటుంబాల నుండి వచ్చిన వ్యక్తులే యోధులుగా ఆపాదింపబడసాగారు. సమానపుట్టుక సూత్రం శాసనసబద్ధ స్వజాతి వివాహాన్ని స్థిరపరిచింది.

## 19.3.3 సి) గ్రామీణ వ్యవస్థ (RURAL ORDER)

సామాన్యులు సైద్ధాంతికంగా మూడవ సంస్థానంగా పరిగణింపబడ్డారు; వారుస్వతంత్ర పల్లీయులను పోలినవారే. వారి శ్రేణి ఒకే విధంగా లేదు, స్వతంత్ర జర్మన్ పల్లీయులలో మూడు వర్గాలుగా ఉన్నాయి. 1) తొలివర్గం మౌలికంగా సామాన్యులు, అంటే పల్లీయులు. వారి స్వేచ్ఛతోబాటుగా ఉన్నత వర్గం మినహాయింపు పొందిన పన్ను చెల్లింపును వీరు చెల్లించేవారు. 2) రెండవ తరహా భూమికి సంబంధించిన ఆస్తులు లేని స్వతంత్ర పల్లీయులు. వారు వ్యవసాయ క్షేత్రాలకు కౌలుదార్లు.

వారిదికౌలుస్థాయి. శిస్తుచెల్లింపు విధులు అన్నీ వారసత్వంగా వచ్చినవి. విచక్షణాపరిధికి సంబంధించి భేదం ఉన్నప్పటికి స్వతంత్రభూస్వాములతో సమమైన అంతస్తు కలిగి ఉండేవారు. 3) మూడవ వర్గంవారికికూడా ఆస్తి ఏదీ వుండేదికాదు. భూమి ఏదీ అద్దెకు తీసుకొనేవారు కాదు. దానికి బదులుగా వారు యితరుల వ్యవసాయక్షేత్రాల్లో పనిచేసిగాని, కొన్ని సమయాలలో వృత్తి కూలీలుగా పనిచేసిగానీ జీవనభృతి సంపాదించుకొనేవారు.

అస్వతంత్ర వ్యావసాయక శ్రామికులనే మరొక వర్గం కూడా వుండేది. ఈ వర్గంలో వ్యవసాయ కూలీలు,బానిసలు వుండేవారు. అసమ అంతస్తులు కలిగిన అనేక వర్గాలుగా వ్యవసాయ కూలీలు విడిపోయారు. వీరందరికి భూమివుండేదికాని, అదే సమయంలో ఆ భూమితోబాటుగావారిని కూడా కొత్త యజమానికి అమ్మివేసే వీలువుంది. వారు భూస్వామి విచక్షణాపరిధిలోకి లోబడి వుండే వారు. వారు వివాహానికి, ఆస్తి కలిగి వున్నందుకు, ఇంకా యితరమైన పన్ను చెల్లించాల్సి వచ్చేది. వారిలో కొందరు తమ యజమానుల సంస్థానాలలో కనీసంకొంత నిర్దిష్టకాలంపాటు పని చేసేవారు. వారిహక్కులు, బాధ్యతలు అన్నింటినీ చట్టం క్రమబద్ధం చేసేది.

బానిసలు కూడా విభిన్నమైన ఉపవర్గాలుగా విడిపోయారు. వారికి వ్యవసాయక్షేత్రం ఏదీ వుండేది కాదు. అయితే వారిలో కొందరికి ఇల్లు, తోట వుండేది. వారికిసంపాదన ఏదీ లేనందున, వారికి అద్దె, ఇతర రుసుముల మినహాయింపు వుండేది. వారు వ్యవసాయక్షేత్రాలలో సహాయకులుగా పనిచేసేవారు.

పన్నెండవ శతాబ్దం మధ్య కాలంనుండి,నగరాలు తలెత్తిన తరువాత యూరోపు నెమ్మదిగా స్వయం సమృద్ధమైన గ్రామీణ గృహాలు, న్యాయస్థానాలపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ నుండి మార్కెట్టు, ధనాలపై ఆధారపడ్డ ఆర్థిక వ్యవస్థకు మళ్లింది ఈ విధంగా వస్తు రూపంలో గాకుండా నగదురూపంలోనే అద్దె వసూలుకు వీలు కలిగింది. యూరోపులో ఇందువల్ల బానిసత్వం నుండి స్వేచ్ఛ వచ్చింది. వ్యవసాయ కూలీ రూపంలో స్వేచ్ఛ పొందిన బానిస తన యజమాని వ్యవసాయక్షేత్రంలో బానిసగా పని చేసినప్పటికంటే సులభంగా వస్తు రూపంలో శిస్తు చెల్లించగలుగుతాడు. ఇదే కాలంలో ఇది ఇంగ్లాండ్‌లోను, ఫ్రాన్స్‌లోను, ఇటలీలోను, పశ్చిమ జెర్మనీ లోను తదితర దేశాల్లోను నిరంతర బానిస విముక్తి విధానానికి దోహదం చేసింది. స్వేచ్ఛ పొందిన బానిసలు నగరాలకు వలసపోయి వారుతీవ్ర సమస్యలను సృష్టించారు. వలస పోకుండా మిగిలి వుండిపోయినవారు ఒక వాస్తవ సాంఘిక వ్యవస్థ రూపొందడానికి చాలినంతమంది లేరు. రైతులుగా మారిన పల్లీయులు సామాజికపరమైన వర్గంగా కంటె వృత్తిపరమైన వర్గంగా రూపొందారు. ఈవిధంగా మధ్యయుగం అంతరించిన తరువాత ఇంగ్లాండ్‌లో పల్లీయులే లేకుండా పోయారు. ఫలితంగా మొత్తం జానపద సంస్కృతి అదృశ్యమైంది.

### 19.3.3 డి) పట్టణ వ్యవస్థ (URBAN ORDER)

మధ్యయుగపు యూరోపులో ప్రధానంగా రెండు తరహాలకు చెందిన పట్టణ వ్యవస్థలున్నాయి. 1) పట్టణాలు 2) నగరాలు, చట్టంపై ఆధారపడి వీటి మధ్య తారతమ్యం వుండేదిగాని పరిమాణంపై ఆధారపడి కాదు. ఈ రెండు తరహాలలోను కూడా సర్వసామాన్యంగా రెండువిషయాలు గోచరిస్తాయి. 1) తొలి కాలంలో కొద్దిమంది అస్వతంత్ర సేవకులు వీటిలో నివసించినప్పటికీ వీటిలో నివసించేవారంతా స్వతంత్రులు. 2) వీటిలో నివసించే వారిలో అధిక సంఖ్యాకులు వ్యవసాయేతర ఆర్థిక కార్య వ్యవహారాల్లో నిమగ్నమయ్యేవారు.

"ఈ సెటిల్‌మెంట్‌లు నగరాల్లో చట్టమే నిర్ణయించినందువల్ల, అక్కడ నివసించేవారిలో ఎవరు పౌరులో కూడా అదే నిర్ణయించేది" పాలకవర్గం (రాజు, లేదా ఇతరులెవరైనా) సంవిధానాన్ని మంజూరు చేసేటప్పుడు తన స్వంత ఆర్థిక ప్రయోజనాలు చూసుకొనేవారు. నగరాలకు చట్టబద్ధమైన, ఆర్థిక పరమైన, రాజకీయపరమైన హక్కులను మంజూరు చేసేంతవరకు యీ ప్రయోజనాలు నెరవేరేవి కావు. నగరాలకు, నగరవాసులకు ధత్తం చేసిన హక్కులు, అధికారాలు వారికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించడంతో వారు నిజమైన "మూడవ సంస్థానం"గా రూపొంది కాలక్రమేణా ఉన్నతులపై చర్చితోపాటుగా నగరాలు కూడా పార్లమెంటరీ సంస్థలలో పాలుపుంచుకున్నాయి. "అధికమొత్తంలో సర్వం సహాయాధికారాన్ని సంతరించుకొని నగరాలు స్వతంత్ర ప్రతిపత్తిగల పబ్లిక్ సంస్థలు"గా మారాయి.

నగర వాసులు దాదాపు "సమాంతర"మైన నాలుగు తరహాలుగా రూపొందారు; 1) పబ్లిక్ అధికారి (సామాన్యంగా కౌంట్‌గాని అతడి సిబ్బందిగాని), 2) చర్చి (బిషప్, మఠాధిపతి, మత గురువు, సన్యాసులు మొ.), 3) 'పౌరులు,' 4) తదితరులు అంతా.

తుది నివాసిత తరహాలో ప్రయాణికులు, కుటుంబ సేవకులు, పనివారు, వ్యవసాయ కూలీలు, నగర హద్దుల్లో రైతులు, శాశ్వత విదేశీవాసులు, యూదులు వుండేవారు. పౌరులు మౌలికంగా వర్తకులు, కాని వారి హక్కులు స్వతంత్ర ప్రతిపత్తి కలిగి లేవు.

ప్రతివర్గం ఒక విభిన్న విచక్షణా పరిధికి లోబడి వుండేది. పౌరులు యీ విధంగా తమ స్వంత హక్కులను నెరవుకొనే హక్కును సంతరించుకొన్నారు. ఒక ఎన్నికైన నగర సంఘం పరిపాలక, శాసనసంస్థగా పని చేసేది. నగర గార్డులు, నగర సేనలు రూపొంది, నగర న్యాయస్థానాలకు కనీసం ఒక పరిమిత విచక్షణా పరిధి వచ్చింది.

పైన తెలిపిన పరిణామాల ఫలితంగా, విపణి సంఘం ఒక కొత్త సాంఘిక వ్యవస్థగా నెలకొంది. పల్లీయుల స్థానంలో ఒక కొత్త పట్టణ వాణిజ్యవర్గం వచ్చి చేరి, చివరికి అది మూడవ సంస్థానంగా పరిణమించింది.

ఇతర సంఘాలవలెనే పట్టణ జనాభా కూడా తన స్వంత నిట్టనిలువు స్తరీకరణ వ్యవస్థను సంతరించుకొంది. మౌలికంగా ఈ వ్యవస్థలో నాలుగు శ్రేణులు వున్నాయి.

i) తొలి శ్రేణిలో సుదీర్ఘ కాలంపాటు నివశిస్తున్న ఉన్నతులు వున్నారు; వారు రాజుకు గాని, బిషప్‌కుగాని, కౌంటుకుగాని సేవకులుకారు. పరిసర ప్రాంతాలలో వారికి భూములు వుంటాయి. ఈ వర్గం సాధారణంగా ఇటలీ దేశపు నగరాలలో కానవచ్చేది. వారు ఏ విధమైన వర్తకంతోను ప్రమేయం పెట్టుకొనేవారుకారు గాని, నగరంలో కేంద్రీకృతమైన సమరయోధులలో సభ్యులుగా వుండేవారు. కొన్ని ఉన్నత కుటుంబాలు వర్తకులైనట్లుగా ఆధారాలున్నాయి; వెనిస్‌లో, జర్మనీలో నగరపాలకుని పాలనా సిబ్బందిలో సభ్యులుగా ఉన్న మంత్రి ప్రముఖులు వాణిజ్యం చేసేందుకు అనుమతి వుండేది. ప్రభు వర్గం అనని నగరాలలోను వుండేదికాదు.

ii) రెండవ శ్రేణిలో గిల్డులుగా వ్యవస్థీకృతమైన వర్తకులు వుండేవారు. బ్యాంకర్లు, వైద్యులు, న్యాయవాదులు వంటి ఇతర వర్గాలను సైతం వర్తకుల గిల్డులలోనికి అనుమతించేవారు.

iii) మూడవ శ్రేణి కళాకారులకు చెందినది- విశ్వబ్రాహ్మణులు, జౌళి సంస్థలవారు తదితర ప్రధానమైన వృత్తులవారుకూడా వర్తకులతో సరిసమానశ్రేణిని పొందగలిగారు.

iv) పర్యాటకులు, సేవకులు, పనివారు మొదలైనవారంతా నాల్గవశ్రేణికి చెందుతారు. వారుస్వతంత్రులైనప్పటికీ, వారికి ఓటుహక్కుగాని, ఏ పదవిని పొందే అర్హతగాని లేదు.

పెద్ద నగరాలలో కొద్దిపాటి హక్కులు మాత్రమే కలిగిన ప్రజలతో కూడిన ఒక చిన్న వ్యవస్థ కూడా వుండేది. సమాధులు త్రవ్వేవారు. ఉరి తీసేవారు, కుక్కలను పట్టేవారు, నటులు, నగరానికి వలస వచ్చే భూమిలేని పల్లీయులు, బిచ్చగాళ్లు, మోచీ పనివారు, వేశ్యలు, మొదలైన "అగౌరవ" వృత్తులలో పని చేసేవారిలో ఇది వుండేది.

రాజకీయ హక్కులకు, పెద్ద పదవులకు ఓటుకు పై మూడు తరగతుల మధ్య పోటీ వుండేది. కొన్నిసార్లు ఒక ఉన్నత కుటుంబం సంపూర్ణ పాలనాధికారం వహించి, తనస్వంత కతిపయజన ప్రభుత్వాన్ని ఆ ఉన్నతవర్గం నెలకొల్పుకొనేది. ఇతర సమయాలలోవర్తకులు, వృత్తికళాకారులు, ఒక్కటై ఉన్నత వర్గాల కుటుంబాలకు వ్యతిరేకంగా ఖాసీ- ప్రజాస్వామ్యం వంటిదానిని నిర్వహించేవారు. కొన్నిసార్లు మూడు వర్గాలవారు సంయుక్తంగా అధికారం నెరపేవారు. అప్పుడప్పుడు మూడవశ్రేణి తొలి రెండు ఉన్నతశ్రేణులను వారి అధికారం నుండి తొలగించగలిగేది.



BRAOU

### 19.3.4 ఆధునిక కాలం

సంస్థాన వ్యవస్థ చివరిదశలో ముఖ్య లక్షణాలన్నీ యథాతథంగానే ఉన్నప్పటికీ, అదే వ్యవస్థా స్వరూపంలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. రాజకీయ రంగంలో ప్రధానమైన మార్పులు వచ్చాయి, పారిశ్రామికీకరణ ఫలితంగా సంస్థాన వ్యవస్థరద్దయింది. ఈ మార్పులు చివరికి వర్గ వ్యవస్థ ఆవిర్భావానికి దారితీశాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

3. భూస్వామ్య వ్యవస్థ విభాగాలేమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

4. పట్టణ వ్యవస్థలో శ్రేణులేమిటి ?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 19.4 సారాంశం

రోమన్ సామ్రాజ్య పతనం వల్ల, పట్టణ ప్రాతిపదికగాగలదని స్తరీకరణ వ్యవస్థ అదృశ్యమై దీనిస్థానే సంస్థాన వ్యవస్థ అనబడే ఒక విభిన్న వ్యవస్థ నెలకొన్నది. భూస్వామ్య సమాజంలో మూడు సంస్థానాలున్నాయి. ఉన్నతవర్గం, మఠాధికార్లు, పల్లీయులు, యూరోపు సంస్థాన వ్యవస్థ చరిత్రను నాలుగు కాలాలుగా విభజించవచ్చు. 1) పురాతనత్వం, 2) ఫ్రాంకుల కాలం 3) భూస్వామ్యం 4) ఆధునిక కాలం.

BRAOU

## 19.5 పదకోశం

ప్రిన్స్ సెప్స్ (Princeps) : ఎన్నిక మీద భర్తీ చేయబడిన పౌర నాయకుడు

బానిసత్వ విముక్తి విధానం (Manumission) : ఒకానొక బానిసని స్వతంత్రుడిగా చేసే విధానం

## 19.6 చదవదగిన గ్రంథాలు


1. Melvin Tumin : Social Stratification
2. Bernard Barber : Social Stratification
3. P. C. Deb : Social Stratification
4. K. L. Sharma : Social Stratification
5. D. V. Glass : Social Mobility
6. Melvin Tumin : Social Stratification

## 19.7 నమూనా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి

1. నాలుగు కాలాలుగా విభజించిన యూరోపు సంస్థాన వ్యవస్థ చరిత్రను వివరించండి
2. సంస్థాన వ్యవస్థ ప్రధాన అంశాలను వివరించండి

II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి

1. భూస్వామ్యం
2. పురాతనత్వం
3. గ్రామీణ వ్యవస్థ, పట్టణశ్రేణుల గురించి క్లుప్తంగా రాయండి

BRAOU

# భాగం-20 : సామాజిక వర్గం - జీవితావకాశాలు, జీవనసరళులు

విషయక్రమం


20.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

20.1 పరిచయం

20.2 సామాజికవర్గం నిర్వచనం

20.2.1 కార్ల్‌మార్క్స్ వర్గ నిర్వచనం

20.2.2 మాక్స్‌వెబర్ వర్గ నిర్వచనం

20.3 సామాజికవర్గం- జీవితావకాశాలు

20.4 సామాజికవర్గం- జీవనసరళులు

20.4.1 సామాజికవర్గం, రాజకీయ సిద్ధాంతం

20.4.2 గృహిణుల జీవనసరళి

20.4.3 సామాజికవర్గం, మానసిక సంతృప్తి స్థాయి

20.4.4 వృత్తి ఎంపిక, జీవనసరళి

20.4.5 జీవనసరళి అంతస్తు ప్రతీకలు

20.4.6 జీవనసరళి, పుస్తకాలు చదివే అభిరుచి

20.4.7 వర్గ అంతస్తు, వారసత్వం

20.4.8 సాంఘికశ్రేణి ప్రతిపత్తి

20.4.9 సామాజికస్థాయి, అధికారం

20.5 సారాంశం

20.6 పదకోశం

20.7 చదవదగిన గ్రంథాలు

20.8 నమూనా ప్రశ్నలు


## 20.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సామాజిక వర్గం, జీవితావకాశాలు, జీవన సరళులు అనే అంశాలను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్యోద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సామాజిక వర్గాన్ని నిర్వచించగలరు
- జీవితావకాశాల అర్థాన్ని వివరించగలరు
- జీవనసరళుల అర్థాన్ని వివరించగలరు

BRAOU

## 20.1 పరిచయం

మానవ సమాజాన్ని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే, వయస్సు, లింగభేదం, ఆస్తి యాజమాన్యం, దాంపత్య స్థాయి, విద్యా, వృత్తిస్థాయి, సహచరుల నుండి తనకు లభించే గౌరవ రాజకీయ అధికారం వంటి విషయాలలో మానవులు ఒకరికొకరు పరస్పరం భిన్నంగా వుండటాన్ని గమనిస్తాం. వీటిలో కొన్ని (తల్లిదండ్రుల నుండిగాని, యితరుల నుండిగాని) సంక్రమిస్తాయి. ఉదాహరణకు ఆస్తి, అలవాట్లు అభిరుచులు, విద్య మొదలైనవన్నీ యిలా సంతరించుకొన్న లక్షణాలే. ఏ సమయంలోనైనా ఒక సమాజంలో సభ్యులు ఆస్తి యాజమాన్యం, రాజకీయాధికారానికి అవకాశాలు, అంతస్తు విషయంలో అసమస్థితిలో వుంటారు. ఈ మూడు తరతమ భేదాల ప్రాతిపదికగా సమాజం అనువంశిక వారసత్వ విభజన కావటాన్ని సామాజిక స్తరీకరణ అని పిలుస్తారు.

## 20.2 సామాజిక వర్గం - నిర్వచనం

ధనసంపద, ఆదాయం తారతమ్యాలపై ముఖ్యంగా ఆధారపడిన సామాజిక క్రమశ్రేణిని వర్గవ్యవస్థ అంటారు. వర్గవ్యవస్థ ప్రబలి వున్న సమాజాలలో "సంపద, ఆదాయం తారతమ్యాలు విభిన్న జీవన విధానాలు, వినియోగపద్ధతులు, విద్య తరహాలు, భాష, నడవడిక, వేషధారణ, అభిరుచులు, తదితర సాంస్కృతిక లక్షణాలపరంగా సువ్యక్తమౌతాయి"

ఉదాహరణకి, ఉన్నతశ్రేణి పారిశ్రామికవేత్తలందరూ ఒక సామాజిక వర్గంగా ఏర్పడాలని అభిల షిస్తారు. మరొక సామాజికవర్గంగా ఏర్పడే అల్పాదాయాలవారికి వీరు భిన్నంగా వుంటారు. ఉన్నత వర్గాలవారు పెద్దపెద్ద యిళ్ళలో నివశిస్తారు. వారిపిల్లలను ఉత్తమస్థాయి పాఠశాలలకు పంపుతారు. విలువైన దుస్తులు ధరిస్తారు. సామాజిక వర్గాల సంఖ్య నిర్దేశించబడనప్పటికీ ఒక సమాజంలోని ప్రజలు ఉన్నత తరగతి, మధ్య తరగతి, దిగువ తరగతివారుగా విభజింపబడ్డారు. వారినింకా ఉన్నత-మధ్యతరగతి, దిగువ- మధ్యతరగతి, కింది- దిగువ తరగతులుగా కూడా విభజించారు. కొందరు సామాజిక శాస్త్రజ్ఞులు ఉన్నత తరగతిని కూడా పై-ఉన్నత, మధ్య-ఉన్నత, దిగువ-ఉన్నత తరగతులుగా విభజించేవారున్నారు. అత్యున్నతస్థాయి, పై-ఉన్నత తరగతికి చెందినవారు వారికిగల సంపద, అందుకు తగిన సామాజిక ప్రాముఖ్యతలననుసరించి ఒక శాశ్వత ఉన్నత తరగతి ప్రజలై ఉంటారు. దిగువ-ఉన్నత తరగతివారిలో సహజసిద్ధంగా శాశ్వతంగాని సంపదలున్నవారు, అందుకుతగ్గ సామాజిక ప్రాముఖ్యత పొందనివారు ఉంటారు.

ఉన్నత-మధ్య తరగతిలో సాధారణంగా మంచి కుటుంబ చరిత్ర, చేతినిండా ఆదాయం వున్న వ్యాపారం, వృత్తులకు చెందిన వారుంటారు. దిగువ మధ్యతరగతిలో గుమాస్తాలు- పాక్షికంగా- వృత్తులు నెరవేవారు, సూపర్‌వైజర్‌లు, తదితర దుస్తులు నలగని ఉద్యోగాలవారు వుంటారు. ఉన్నత-దిగువ తరగతిలో 'శ్రామికులు' అని పిలువబడే ఉపాధిగల పనివారు వుంటారు. దిగువ తరగతిలో పని లభించినప్పుడు మాత్రమే చేసి పొట్టబోసుకునే వలస కార్మికులు మొదలైనవారుంటారు. తొలి తరహాకు చెందిన ఉన్నత-దిగువ తరగతివారికి శాశ్వత ప్రాతిపదికపై ఉపాధి ఏదీ వుండదు. సాధారణంగా వారు నిర్మాణాలు మొదలైనవాటిలో దినవేతన శ్రామికులుగా పని చేస్తారు. రెండవ తరహావారు గ్రామాల నుండి అప్పుడప్పుడూ వలస పోతుంటారు. అందువల్ల, వారికి ఆధునిక పారిశ్రామికరంగంలో సరైన స్థానం లభించదు.

సామాజికవర్గం నిర్వచనం గురించి గ్రంథకర్తలలో ఏకాభిప్రాయం లేదు. విశాల దృక్పథంలో వర్గానికి రెండు నిర్వచనాలున్నాయి. 1) కార్ల్‌మార్క్స్ నిర్వచనం 2) మాక్స్‌వెబర్ నిర్వచనం.

### 20.2.1 కార్ల్ మార్క్స్ నిర్వచనం

కార్ల్‌మార్క్స్ ప్రకారం సామాజిక వర్గాలు లేకుండా ఏ సమాజం వుండదు; ఉన్నత వర్గాలకు, దిగువవారికి మధ్య తారతమ్యాన్ని పట్టి చూపడంలో ఆస్తి యాజమాన్యం కీలకపాత్ర వహిస్తుంది. ఆస్తి

యాజమాన్యం వల్ల (ఉత్పత్తిద్వారా) ఉన్నతవర్గం శ్రామికులైన ఆస్తులు లేని వర్గంపై ఆధిపత్యం చెలాయిస్తుంది. "ఒక సమాజంయొక్క ఉత్పాదక వ్యవస్థలో ఒకే విధమైన ప్రకార్యంలో పాలుపంచుకొనే వ్యక్తులతో కూడినది" సామాజికవర్గం. ఉదారహణకి భూస్వాములకు వ్యవసాయ కమతాలుంటాయి; వ్యవసాయ శ్రామికులకు ఏ విధమైన ఆస్తి వుండదు; భూస్వామికి పనిచేసి వారు రోజు పొట్టపో సుకోవాల్సి వుంటుంది. అదే విధంగా, పరిశ్రమలు పెట్టుబడిదారుల యాజమాన్యంలో వుంటాయి. వస్తూత్పత్తి సాగించేందుకు వారు కార్మికుల్ని చేర్చుకొంటారు.

మార్క్స్ 'వర్గ నిర్మితి'కి యిచ్చే వివరణ ప్రకారం అది స్వాభావికంగా ఆర్థికపరమైంది; ఎందువల్ల నంటే, జీవితంలో తిండి, బట్ట, వసతి వంటి మౌలికావసరాలను తీర్చే ప్రక్రియలో అవి ఆవిర్భవించాయి. మనిషి తన భౌతికావసరాలను తీర్చుకొనడానికి పని చేయాల్సివుంది; యీ ప్రక్రియలో అతడికి తోటి మనిషితో సంపర్కం కలుగుతుంది. ఈ సంపర్కం కొన్నిసార్లు సహకారానికి దారి తీస్తుంది; మరికొన్ని సార్లు సంఘర్షణకు దారి తీస్తుంది. ఒకే విధమైన వ్యవహారాన్ని నిర్వర్తించి ఉత్పాదక ప్రక్రియను చేపట్టేవారంతా సాంఘికవర్గంగా సమకూడుతారు. ఉదాహరణకి, ఉత్పత్తి విధానాన్ని తమ యాజమాన్యంలో కలిగి ఉన్న వారంతా బూర్జువాలుగా పరిగణింపబడుతున్నారు. దీనికి పర్యవసానంగా వినియోగం, అలవాట్లు ధోరణులు మొదలైనవాటి విషయంలో వాటి విభిన్న జీవన సరళులు వుంటాయి. మార్క్స్‌ను అనుసరించి విభిన్న వర్గాల మధ్య సంబంధాలు సంఘర్షణపై ఆధారపడి వుంటాయి. ఆయన అభిప్రాయం ప్రకారం ఇంత వరకు నెలకొన్న సమాజాలన్నిటి చరిత్రా కేవలం వర్గపోరాటం యొక్క చరిత్రగా పరిగణించాలి. ఒక వర్గంతో మరొకటి అన్ని కాలాల్లోను సంఘర్ష ణకు లోనై పోటీపడుతున్నాయి. ఇక్కడ ప్రధానవిషయం ఆయా వర్గాలు పరస్పరం పోరాటానికి ఉద్యమిస్తున్నాయి. ఉదాహరణకి దిగువ వర్గాలు నిరంతరం ఉత్పత్తి సాధనాలు తమ చేతిలో వున్న యాజమాన్యంతో సంఘర్షణకు లోనవుతున్నాయి. ఈ సంఘర్షణ ఆర్థిక అంశాలపై జరుగుతోంది. కార్మికులు ఉత్తమ వేతనాలు కోరుతారు. అందుకు యాజమాన్యం అంగీకరించదు.

## 20.2.2 వెబర్ నిర్వచనం

వెబర్‌ను అనుసరించికూడా యీ వర్గాలకు సంబంధించిన నిర్వచనం మార్క్స్ నిర్వచనానికి భిన్నంగా లేదు; ఒక వ్యక్తి ఆర్థిక స్థితి ఒక సమాజవర్గం నుంచి విడవడేందుకు లేదా కలిసివుం డేందుకు ఆధారభూతమవుతుంది. వెబర్ అభిప్రాయంప్రకారం "వస్తువుల పంపిణీ, జీవన స్థితిగతులు, వ్యక్తిగత జీవితానుభవం వస్తూత్పత్తి అవకాశాలను నిర్దేశించే అధికార పరిమాణం, దాని తరహా, లేదా అవకాశాలలేమి లేక, ఒక వ్యవస్థలో ఆదాయంకోసం నైపుణ్యం కలిగి వుండడం" విషయంలో ఒక వర్గంలోని సభ్యులంతా ఒకే విధమైన జీవితావకాశాలు పొందుతారు. వర్గం, అంతస్తు, అధికార స్తరీకరణ మూడు దృక్కోణాలను వెబర్ గుర్తించాడు. మార్క్స్ అలా చేయలేదు. అదే వారిలో భేదం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. వర్గ వ్యవస్థ అంటే ఏమిటి?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

2. సామాజిక స్తరీకరణ అంటే ఏమిటి?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

BRAOU

## 20.3 సామాజికవర్గం - జీవితావకాశాలు (Social Class and Life Chances)

జీవితావకాశాల్ని గూర్చి వెబర్ (Weber) అభిప్రాయం సమాజంలో విలువైన భౌతిక వస్తువులు, వస్తు నగదు రూపేణా ప్రతిఫలాన్ని సంపాదించే అవకాశాల్ని సూచిస్తుంది. వెబర్ ననుసరించి వర్గంలో ప్రధానాంశం "ఈ జీవితావకాశాల అసమ పంపిణీ." ఇక్కడ విశేషాంశం సమాజంలో అందరికీ వీటిని పొందేందుకు ఒకే విధమైన అవకాశం లభించదు. ఉదారహణకి సమాజంలో కొందరు మాత్రమే కారు కొనగలుగుతున్నారు.

వర్గ వ్యవస్థ ప్రజల జీవితావకాశాలను పెద్దగా ప్రభావం చూపుతుంది. ఒక వర్గ సభ్యులు యించుమించుగా ఒకే జీవితావకాశాలను కలిగి ఉంటారు. అంటే స్వేచ్ఛ, ఉన్నత ప్రమాణాలతో కూడిన జీవన సరళి, విరామం, మొదలైన జీవితంలోని విలువైన విషయాలను పొందడంలో వారికి ఒకే విధమైన అవకాశం వుంది. సమాజంలోని పలుకుబడిగల ప్రజలు జీవితంలో అనేక సుఖప్రదమైన వస్తువులను పొందగల్గుతున్నారు. నిరుపేదలు వాటిని పొందలేకపోతున్నారు.

విభిన్న వర్గాలలో జీవితావకాశాలు ధనికులకు, పేదలకు మధ్య మారుతూ వుంటాయి. ఉదాహరణకి ఒక మధ్యతరగతి కుటుంబంలోని పసిపాప జీవితంలో తొలి సంవత్సరం గండాలు గడిచి బ్రతికి బయటపడే అవకాశాలు దిగువ తరగతి కుటుంబాలలో వారికంటే హెచ్చుగా వుంటాయి. వైద్య సదుపాయాలు అధికమై మరణాల రేటు తగ్గిందన్న మాట వాస్తవమే. కాని ఈ చర్యలన్నీ చేపట్టినప్పటికీ ఉన్నత వర్గాలలో పసిపాపలు తొలి సంవత్సరం గండాలు గడిచి బయటపడే అవకాశాలు దిగువ వర్గాల వారికంటే చాలా అధికం. పసిపిల్లలలో కొందరు దిగువ వర్గాల కుటుంబాలలో పెరిగి పెద్దవారైనప్పటికీ భౌతికంగా, తమ దిగువ తరగతి ఆర్థిక, సాంఘిక అంతస్తువల్ల తమ సహచరులైన ఉన్నత వర్గాల కుటుంబాలకంటే దుర్బరులై పోవడాన్ని మనం చూస్తాం.

సహజ వర్గాలలో వివిధ వ్యాధులు ప్రబలడంలో అనేక భేదాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. ఉదాహరణకి క్షయవంటి వ్యాధులు దిగువ వర్గాలలో అధికంగా వస్తాయి. (వారు అనారోగ్య స్థితిగతుల్లో జీవించాల్సి వస్తుంది) అలాగే న్యుమోనియా, గుండెకు సంబంధించిన ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు కూడా వీరిలో అధికం. ఉన్నత వర్గాలవారికి రక్తపుపోటువంటివి, కొన్ని గుండెకు సంబంధించిన వ్యాధులు, మధుమేహం మొదలైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కావడం అధికం.

బాలనేరస్తులు, చదువు సంధ్యలు సక్రమంగా సాగనివారు. (అనాధులవంటి అవ్యవస్థీకృత సమాజం ఈ దిగువ తరగతుల్లో అధికంగా ప్రబలుతుంది.) అమెరికా సంయుక్త రాష్ట్రాలు, రష్యా, స్వీడన్, నార్వేవంటి అనేక దేశాలలో సామాజిక వర్గానికి సంబంధించిన జీవన సౌఖ్యం పరిమాణం విషయమై అధ్యయనాలు సాగాయి. వీటి ఫలితాలు ఒక వ్యక్తి సామాజిక స్థాయికి, అతడి జీవన సౌఖ్యానికి మధ్య ఒక నిర్లిప్తమైన సంబంధాన్ని సూచిస్తున్నాయి. సాధారణంగా ఉన్నత తరగతి నుండి వచ్చిన వారు దిగువ తరగతి నుండి వచ్చినవారితో పోల్చి చూచినపుడు ఎక్కువ సుఖంగా, సంతృప్తికరంగా జీవించగల్గుతున్నారనేది సర్వత్రా రుజువైంది.

ఉన్నత విద్యావకాశాలు, న్యాయాన్ని పొందే విషయంలో వివిధ వర్గాల మధ్య తేడా ఉంది. సామాజిక వర్గం ప్రభావంతో బాలబాలికలు కళాశాలకు ... అవకాశాలు లభిస్తున్నాయి. ఉన్నత తరగతుల నుండి వచ్చిన పిల్లలు సహజంగా ఉన్నత స్థాయి విద్యాభ్యాసం పొందేందుకు గరిష్ఠస్థాయిన అవకాశాలు కల్గుతున్నాయి. దిగువ వర్గాల్లో పాఠశాల స్థాయిలోనే అనేకమంది విద్యకు స్వస్తి చెప్పాల్సి వస్తున్నది. ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పించినప్పటికి దిగువ వర్గాలలో ఇలా మధ్యలోనే విద్యవదిలి పెట్టడం ఏమాత్రం తగ్గలేదు.

న్యాయ విషయంలో కూడా దిగువ తరగతుల వారికి అనేక అవరోధాలు ఎదురౌతున్నాయి. ధనికుడు మంచి అనుభవం ఉన్న న్యాయవాదిని, నిపుణులైన సాక్షులను మొదలైనవారిని కూడగట్టుకొని

చివరికి అతడు నేరస్తుడుగా నిర్ధారింపబడినప్పటికి కేవలం జరిమానాతో విడుదల అవుతున్నాడు. (ఉన్నత వర్గాల నుండి వచ్చినవారిలో నేరస్తులకు రక్షణ కల్పించబడుతున్నదన్న మాట) అయితే దిగువ వర్గాల నుండి వచ్చిన వ్యక్తికి ఇది వర్తించదు. పైగా కొన్నిసార్లు ఏ నేరమూ చేయని వ్యక్తినికూడా దోషిగా పరిగణించి జైలులో నిర్బంధిస్తున్నారు.

సామాజిక అంతస్తుకు, పిల్ల వ్యక్తిత్వపు సర్దుబాటుకు మధ్య సంబంధాలను గుర్తించి అంతో ఇంతో నిర్దిష్టమైన అధ్యయనాలు కొన్ని వెలుగులోనికి వచ్చాయి. మధ్యతరగతి పిల్లల వ్యక్తిత్వపు పరీక్షలలో వారి గుణగణాలు దిగువ వర్గపు పిల్లలలోకంటే అధికంగా ఉన్నట్లు రుజువైంది, అంటే మధ్యతరగతి పిల్లలు ఉత్తమస్థాయిన తమ వ్యక్తిత్వాన్ని రూపొందించుకోగల్గుతున్నారనేది రుజువైంది. దిగువ వర్గాల పిల్లల విషయంలో మొట్టమొదటి సామాజికీకరణ దిగువ తరగతి విలువల విశ్వజనీనత ప్రభావం ఆధారంగా ఈ ఫలితాలు సంభవించాయి. పాఠశాలలకు వెళ్లినప్పుడు విభిన్నమైన విలువలు, తమ ఉపాధ్యాయులు, వారి స్థాయికి భిన్నంగా ఉంటున్నాయి. నూతన విలువలు కలిగిన విధానాలతో సంఘర్షణ ఫలితంగా వారి మానసిక ప్రవృత్తిలో సైతం సంఘర్షణ కల్గుతున్నది. వారి కుటుంబ స్థాయిని మధ్యతరగతికి చెందిన పాఠశాల వాతావరణంతో సరిపోల్చుకుంటున్నారు. దురదృష్టవశాత్తు తమకు చెందని ఈ విలువలతో సరిపెట్టుకొనే ప్రయత్నంలో అనేక వ్యక్తిత్వపు సమస్యలు వారికి ఎదురౌతున్నాయి. దీని ఫలితంగా బడి ఎగగొట్టి వివిధ తరహాల సాంఘిక అస్థిరత్వానికి గురౌతున్నారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

3. జీవితావకాశాలు అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 20.4 సామాజికవర్గం, జీవనసరళులు

'జీవన సరళుల'కు అర్థం: విశ్రాంతి పొందడం, మనోల్లాస రీతులు, సౌందర్యాభిరుచి, ఎంపిక, వినోదం విధానం, మతపరమైన తారతమ్యాలు, నైతిక దృక్పథం, కుటుంబ జీవన పద్ధతులు, దాంపత్య సంబంధాలు, పిల్లల పెంపకం విషయంలో ఆయా వర్గాలమధ్య స్పష్టమైన తేడాలున్నాయి. దిగువ వర్గాలవారు రేపటి భృతికోసం పని వెతుక్కోవలసి వున్నందున వారికిఫ్యాషన్లు, తమ పిల్లల విద్యా వ్యాసంగం మొదలైనవాటి గురించి ఆలోచించే అవకాశం లేదు. అయితే ఉన్నతవర్గాలవారు అధికంగా ధనం కలిగి వుండడం వల్ల భౌతిక వస్తువులు అనేక కొత్తవాటిని పొందడానికి, ఎంతో ఖర్చయ్యే వినోద కార్యకలాపాలలో పాల్గొనడానికి సమయం చిక్కుతుంది. సాధారణంగా సామాజిక తరగతులు 'జీవన సరళి'ననుసరించి వర్ణించడం జరుగుతున్నది. జీవన సరళులు అనేకం ఉన్నాయి. ఉదాహరణకి ఒక సాంఘిక వర్గానికి నిర్దిష్టమైన అత్యున్నతస్థాయి జీవన సరళిలో తమ సంస్థానాల క్షేత్రాలనుండి వచ్చే ఆదాయంతో విరామకాలాన్ని సుఖప్రదంగా గడుపుతారు. వాణిజ్య, పారిశ్రామిక వ్యవహారాల్లో సతమతమయ్యే బూర్జువా వర్గంవారు తమ ఆదాయాలనుగురించే శ్రమిస్తున్నంత కాలం ఈ విధంగా సవరించలేరు. సంపదను పొందినతర్వాత పనినుండి తప్పుకొని భూములు కొని ఉన్నత జీవన సరళిలో విరామకాలాన్ని గడపగలుగుతారు. విస్తృతస్థాయి సామాజిక వర్గాల జీవన సరళి (ఉన్నత వర్గాల, బూర్జువాల విషయంలోపరిశీలించినంతవరకు) ఒక దానితో ఒకటి అంత విభిన్నంగా ఏమీలేవు. ఆధునిక పారిశ్రామిక సమాజాలలో ఉద్యోగాలను సంపాదించి కష్టపడి పనిచేయవలసి ఉన్నందున వర్గ తారతమ్యం అస్పష్టంగా వుండడాన్ని గమనిస్తాము. ఒకరి సామాజిక వర్గాన్ని నిర్ధారించే అంతస్తుకు సంబంధించిన ప్రతీకలను సంతరించుకునే విషయంలో తారతమ్యాలు ఉండక తప్పదు. సామాన్యులకు, సామాజిక

BRAOU

శాస్త్రవేత్తలకు కూడా ఈ తారతమ్యాలు ఉపయోగకరమైన సూచికలుగా పని చేస్తాయి. అయినా వ్యక్తుల వర్గస్థాయిని తెలిపేందుకు యివి ఉపకరిస్తాయి.

### 20.4.1 సామాజిక వర్గం రాజకీయ సిద్ధాంతం

ఒక వ్యక్తియొక్క వర్గస్థాయి, సాధారణంగా అతడి రాజకీయ సిద్ధాంతం మీద, ముఖ్యంగా అతడు ఓటు చేసే ప్రవృత్తిమీద ప్రభావాన్ని చూపుతుంది. పెద్ద వ్యాపార సంస్థలవారు పెట్టుబడిదారీ విధానాలను ప్రోత్సహించే రాజకీయపక్షాలకు మాత్రమే ఓటు చేస్తారు. కాగా దిగువ వర్గాలైన వృత్తి నైపుణ్యంగలవారు పాక్షికంగా వృత్తి నిపుణులు, నైపుణ్యంలేని పనివారు, నిరంతరం ఆర్థిక సముద్ధరణకోసం జరిగే పోరాటంలో పాల్గొనేవారు కనీసం ఆర్థిక సమానత్వాన్ని ప్రబోధించే పార్టీలకు, (కమ్యూనిజం వంటివి) వర్గ రాహిత్య సమాజాన్ని అభిలషించే పార్టీలకు ఓటు చేయుదలుస్తారు.

### 20.4.2 గృహిణుల జీవనసరళి

విభిన్న వర్గాలనుండి వచ్చిన గృహిణుల జీవనసరళిలో కూడా భిన్నత్వం గోచరిస్తుంది. ఉదాహరణకి దిగువ వర్గానికి చెందిన గృహిణులు ఎప్పుడూ తమ కుటుంబ వ్యవహారాలలోనే కాలం గడుపుతూండటం వల్ల వారికివినోదానికి, మనోల్లాసానికి సమయం వుండదు. పిల్లల పెంపకం విషయంలో కూడా వారికి శాస్త్రీయ పరిజ్ఞానం ఏమీ వుండదు. మధ్యతరగతి వారిలో గృహిణుల స్థానం కూడా యించుమించు ఈ విధంగానే వుంటుంది కాని, మనోల్లాసానికి పఠనానికి (మేగజైన్లు, నవలలు కొన్ని సార్లు దినపత్రికలుకూడా). కుట్టుపని, అల్లికలు, మొదలైన వాటికి వీలు దక్కుతుంది. కొన్నిసార్లు వారు తమ సాంసారిక జీవితంతోబాటుగా కార్యాలయాల్లో పని చేస్తూ ఉద్యోగినులుగా కార్యభారాన్ని మోస్తుంటారు. వారికి సినిమాలు, దూరదర్శన్ వంటి విభిన్నసాధనాలు అందుబాటులో వుంటాయి. ఉన్నత జీవన సరళిగల స్త్రీలు సాధారణంగా మనోల్లాస, సారస్వత క్లబ్బులలో, సంఘాలలో, సంస్థలలో సభ్యులై వుంటారు. వారు కుటుంబ వ్యవహారాలకు అంతగా ప్రాధాన్యతనివ్వరు. (అయితే వారు ఉత్తమ కార్యనిర్వాహకులు, పర్యవేక్షకులు అయినందున వారి కుటుంబంలో పని చేసే సేవకులకు పనిలో ఉత్తమంగా మార్గదర్శకత్వం వహిస్తారు.) వారు తమ అంతస్తుకు, వేషభాషలకు ఎంతో ప్రాధాన్యం యిస్తారు. వారి ఆలోచనా సరళిలో స్వతంత్రంగా వుంటూ విభిన్నసాంఘిక కార్యకలాపాలలో విస్తృతానుభవం పొందాలని ప్రయత్నిస్తారు. సాధారణంగా సంస్థాగతమైన కనీసమనోల్లాసం, కార్యకలాపాలు లేనప్పుడు దిగువ వర్గాలవారు వారి బంధువులతో సన్నిహితంగా గడుపుతారు. ఇతర ఉన్నత వర్గాలవారు సాధారణంగా విభిన్న సంఘాలలో సభ్యులై వుంటారు.

### 20.4.3 సామాజిక వర్గం, మానసిక సంతృప్తి స్థాయి

జీవన సరళికి, మరో సంతృప్తి స్థాయికి, అంటే స్వయంగా మానసిక సంతృప్తి చెందే స్థాయికి మధ్య నిర్దిష్టమైన సంబంధం వుంది. దిగువ వర్గాలవారు ప్రస్తుతానికి అధిక ప్రాధాన్యతనిస్తూ తక్షణ మానసిక సంతృప్తికి పాటుపడతారనే విశ్వాసం సర్వత్రా వుంది. "దిగువ తరగతి కుటుంబాలు మానసిక సంతృప్తి వాయిదా వేసుకొనడం అంతగా కనిపించదు" దిగువ వర్గానికిచెందిన గృహిణి గృహసంబంధమైన విషయాల్లో నిర్ణయాలు తీసుకొనడంలో అధికంగా ఆసక్తి చూపుతుందనే విశ్వాసం కూడా సర్వత్రా వుంది. అయితే మధ్యతరగతి ఉన్నత వర్గాల విషయంలో ఇది వర్తించదు. సాధారణంగా వారు భవిష్యత్తుపట్ల ఆసక్తి కనబరుస్తూ వారి అవసరాలను కొన్నిటిని వాయిదా వేసుకొనడానికి సంసిద్ధులౌతారు. దిగువ తరగతుల్లో జీవనరంగాలన్నిటా సాధారణ క్రమశిక్షణను ఏర్పరిచే శిక్షణా పద్ధతులేవీ కనబడలేదని కొన్ని అమెరికాకు చెందిన వివరాలు తెలుపుతున్నాయి. ఈ విధంగా మానసిక సంతృప్తి క్రమబద్ధం చేకోవడానికి సాంఘిక, ఆర్థికస్థాయి ప్రతివ్యక్తి పట్ల అంతో యింతో తోడ్పడుతుంది.



BRAOU

### 20.4.4 వృత్తి ఎంపిక, జీవనసరళి

వృత్తిఎంపికకు సంబంధించినంత వరకు, దిగువ, మధ్యతరగతివారు అధికంగా భద్రతగల ఉద్యోగాలకోసం ప్రయత్నిస్తారు. కొన్నిసార్లు వారికి అధిక వేతనాలులభించవు. ఒక వ్యక్తి అధికస్థాయి ఆర్థిక అంతస్తుగల ఒక ఉద్యోగం ఒకానొక సమయంలో పొంది, మరికొన్ని సమయాలలో దానిని వదులుకోవడం వంటి ఇబ్బందిగల దానిని చేపట్టేందుకు ఉపక్రమించడం. వర్తకులు కొన్ని వ్యాపార ఒడుదుడుకులవల్ల ఇదే ధోరణిలో ప్రభావితులౌతుంటారు. ఇటువంటి అసంతృప్తికరమైన పరిస్థితులలో చిక్కుకొనకుండా వుండేందుకు దిగువ తరగతుల శ్రామికులు తమ ఆదాయంకంటే ఎక్కువ ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యతనిస్తారు.

### 20.4.5 జీవనసరళి అంతస్తు ప్రతీకలు

కొన్ని భౌతిక అంతస్తుకు చెందిన ప్రతీకలు, ఆయా వర్గాల "జీవనసరళి"తోబాటుగా ఉంటాయి. ఈ విధంగా ఉన్నత తరగతి 'జీవన సరళి'లో 7-8 గదులు గలిగిన పెద్ద డైనింగ్ హాలు ఉన్న, తమ పిల్లలకు ఆడుకునేందుకు, చదువుకునేందుకు ప్రత్యేక గదులున్న పెద్ద యింటిని అభిలషిస్తారు. దీనికి తోడుగా గృహాలంకరణకు ప్రాధాన్యతనిచ్చి, అధిక వ్యయమయ్యే సామగ్రితో రంగులటెలివిజన్, రిఫ్రిజిరేటర్లు, యితర విలాస వస్తువులతో (ప్రత్యేకించి విదేశీవస్తువులతో) నింపుతారు.

దీనికి భిన్నంగా మురికివాడల్లో జీవనం సాగించే కనీస జీవితావసరాలుకూడా కరువైన దిగువ తరగతులవారు కూడా వున్నారు.

### 20.4.6 జీవనసరళి, పుస్తకాలు చదివే అభిరుచి

విభిన్న వర్గాలలో పుస్తకాలు చదివే అభిరుచుల్లో కూడా తేడా ఉన్నది. ఉదాహరణకి మధ్యతరగతి, ఉన్నత తరగతుల్లో వినోద ప్రధానమైన సాహిత్యంతో బాటుగా అంతోయింతో శాస్త్రీయ పరిజ్ఞానం, ప్రాపంచిక జ్ఞానం పొందేందుకు ఉపకరించే సాహిత్యం చదువుతుంటారు.

### 20.4.7 వర్గ అంతస్తు వారసత్వం

వర్గ సభ్యత్వం సామాజికంగా సంతరించుకొన్నది. ఉన్నత తరగతి స్థాయి తరచూ గతంలో సంపద వుండి, ప్రస్తుతం ఆ సంపద ఏదీ లేని కుటుంబాలకు సైతం వర్తిస్తుంది. ఉన్నత తరగతి అంతస్తు నిరంతరం ఆర్థిక ప్రాముఖ్యత అవసరం ఏదీ లేకుండానే కొనసాగుతుంది. ఉదాహరణకి తమ ఆర్థిక స్థాయిని పోగొట్టుకున్న తమ అధికారం పోగొట్టుకున్న రాజులు, తదనంతరం కూడా సాంఘిక అంతస్తును తమ పూర్వీకులు అనుభవించిన రీతిలోనే అనుభవించేవారు.

### 20.4.8 సాంఘిక శ్రేణి ప్రవృత్తి

ఒకరు తాను పొందే ప్రతిపత్తి పరిమాణం; తరహా అతడి శ్రేణికి, ప్రతిపత్తికి స్తరీకరణ వ్యవస్థననుసరించి ఉంటుంది. ఉన్నత స్థాయి అంతస్తుగల వ్యక్తి ప్రజలనుండి హెచ్చు ప్రాధాన్యతను పొందగల్గుతాడు. తక్కువ స్థాయి వ్యక్తులు ఉన్నత స్థాయి వ్యక్తుల కోర్కెలకు, అభిప్రాయాలకు, తీర్పుకు అణిగిమణిగి వుంటారు. ఉన్నతస్థాయి ఒక వ్యక్తికి తనకుగల ప్రాధాన్యతను అధికం చేస్తుంది. అల్పస్థాయి తనకుగల స్థానాన్ని మరింత క్రుంగదీస్తుంది. ఉన్నత తరగతులవారు ఎల్లప్పుడు వారు భవిష్యత్తులో తమ క్రియాసరళిని ఎక్కువగా అంచనావేసుకుంటారు. ఇతరులు కూడా వారిపట్ల యిదే అభిప్రాయాన్ని కలిగి వుంటారు. దీనికి భిన్నంగా అల్పస్థాయి ప్రజలు తమకార్య సరళిపట్ల ఎప్పుడూ ఉన్నత అభిప్రాయాన్ని కలిగివుండరు. వాస్తవానికి కొన్ని సమయాలలో వారు తమను తామే కించపరచుకొంటారు.



B R A O U

### 20.4.9 సామాజికస్థాయి, అధికారం

అధికారం సమాజంలో లభించే గౌరవం అతి సన్నిహిత సంబంధం కల్గివుంటాయి. అధికారం వుండడం ఇతరుల సేవలపై, వారుసరఫరా చేసేవస్తువులపై ప్రభావాన్నికల్గి వుండటంతో సమానమని చెప్పవచ్చు. ఈ అధికారం వివిధ వర్గాల ప్రజలలో వేరు వేరుగా కనిపిస్తుంది. ఎటువంటి రాజ్యమైనా- అది నియంతృత్వమైనా, రాజరికమైనా, గణతంత్ర రాజ్యమైనా- అధికారం ఎప్పుడూ ఒక్క వ్యక్తి చేతుల్లో వుండదు. అధికారం ఎప్పుడూ, 'పారెటో' ప్రముఖులు (ఇలైట్స్) అని పేర్కొన్న చిన్న సమూహం చేతుల్లో వుంటుంది.

కొన్ని సమయాలలో ఒకవర్గం ఎంతమంది సభ్యులను కలిగి ఉన్నదో, దానినిబట్టి దాని పాత్ర ప్రధానమైనదో కాదో తెలుస్తుంది. వివిధ వర్గాల మధ్య ఆర్థిక, రాజకీయ అధికారం హెచ్చుతగ్గులుగా విభజింపబడి వుంటుంది. ఏదైనా ఒక వర్గం అన్ని రంగాలలో లేక కనీసం ఒకటిరెండు ప్రధాన రంగాలలో ప్రాముఖ్యత కలిగి వుంటే, సామాజికంగా దానికి ప్రాముఖ్యత ఉంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

4. జీవన సరళులు అంటే అర్థం ఏమిటి?

........................................................................................................
........................................................................................................
........................................................................................................
........................................................................................................

## 20.5 సారాంశం

ఇంతకు ముందు భాగాలలో సామాజిక స్తరీకరణలు గురించి తెలుసుకున్నాం. ఈ భాగంలో సామాజిక వర్గీకరణ గురించి తెలుసుకున్నాం. ధన సంపద, ఆదాయం, తారతమ్యాలపై ముఖ్యంగా ఆధారపడిన సామాజిక క్రమశ్రేణిని వర్గ వ్యవస్థ అంటారు. సమాజంలోని ప్రజలను మూడు వర్గాలుగా విభజించడమైంది- ఉన్నత వర్గం, మధ్యతరగతి, దిగువ వర్గం. జీవితావకాశాలు సామాజిక వర్గంపై ఆధారపడతాయి. సామాజిక తరగతులు జీవన సరళిననుసరించి వర్ణించడం జరుగుతోంది.

## 20.6 పదకోశం

| | | |
|---|---|---|
| జీవితావకాశాలు | : | సమాజంలో విలువైన భౌతిక వస్తువులు, వస్త్రు, నగదురూపేణా ప్రతిఫలాన్ని సంపాదించే అవకాశాల్ని సూచిస్తుంది. |
| వర్గ వ్యవస్థ | : | ధన సంపద, ఆదాయం, తారతమ్యాలపై ముఖ్యంగా ఆధారపడిన సామాజిక క్రమశ్రేణిని వర్గ వ్యవస్థ అంటారు. |
| బూర్జువాలు | : | ఉత్పత్తి విధానాన్ని తమ యజమాన్యంలో కలిగి ఉన్న వారంతా బూర్జువాలు |

## 20.7 చదవదగిన గ్రంథాలు


1. Bernard Barber : Social Stratification
2. K. L. Sharma : Social Stratification
3. Melvin Tumin : Stratification
4. P. C. Deb : Social Stratification


BRAOU

## 20.8 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులతో జవాబులు రాయండి**

1. వర్గాన్ని నిర్వచించి, దాని ముఖ్య లక్షణాలను వివరించండి
2. జీవితావకాశాలు, జీవనసరళులు అనే భావనలు వివరించండి

**II. ఈ కింది ప్రశ్నలకు15 పంక్తులలో జవాబులు రాయండి**

1. సామాజిక వర్గం- జీవన సరళుల మధ్య ఉన్న సంబంధాన్ని వివరించండి
2. సామాజిక వర్గం, అధికారం మధ్య ఉన్న సంబంధాన్ని వివరించండి

BRAOU

# భాగం-21 : కులవ్యవస్థ - వర్ణం, జాతి

విషయక్రమం


21.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
21.1 పరిచయం
21.2 కులం, అర్థం, నిర్వచనం
21.3 వర్ణవ్యవస్థ
 21.3.1 జాతి
21.4 కుల వ్యవస్థ ముఖ్య లక్షణాలు
 21.4.1 కులం సహజమైంది
 21.4.2 ఆహారానికి సంబంధించిన కట్టుబాట్లు
 21.4.3 కులం అంతర్వివాహ పద్ధతి కలిగి వుంటుంది
 21.4.4 క్రమశ్రేణి సామాజిక వ్యవస్థ
 21.4.5 శాశ్వతంగా నిర్ణయించిన వృత్తులు
 21.4.6 కుల పంచాయితీ
 21.4.7 విధి నిషేధాలు
21.5 కుల వ్యవస్థ పుట్టుకను గురించిన సిద్ధాంతాలు
 21.5.1 దైవాంశ సంభూత సిద్ధాంతం
 21.5.2 జాతి సిద్ధాంతం
 21.5.3 సాంస్కృతిక సిద్ధాంతం
 21.5.4 హట్టన్ పేర్కొన్న కుల వ్యవస్థ ప్రముఖ లక్షణాలు
21.6 కుల వ్యవస్థ సుగుణాలు
21.7 కుల వ్యవస్థ అవగుణాలు
21.8 కుల వ్యవస్థలో మార్పులు
21.9 సారాంశం
21.10 పదకోశం
21.11 చదవదగిన గ్రంథాలు
21.12 నమూనా ప్రశ్నలు


## 21.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

కుల వ్యవస్థ, దాని సిద్ధాంతాలు, ప్రస్తుతం భారతదేశంలో దానికున్న హోదాని పరిచయం చేయటం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- కులాన్ని నిర్వచించగలరు
- వర్ణ జాతి భావనలను వివరించగలరు

BRAOU

- వర్ణవ్యవస్థ లక్షణాలను వివరించగలరు
- కుల వ్యవస్థ పుట్టుకను గురించిన సిద్ధాంతాలను వివరించగలరు
- వర్ణ వ్యవస్థ సుగుణాలను, అవగుణాలను వివరించగలరు
- కుల వ్యవస్థ ప్రస్తుత హోదాను వివరించగలరు

## 21.1 పరిచయం

భారత దేశంలో ఒక ప్రత్యేక రకమైన సామాజిక స్తరీకరణ (Social Stratification) కనిపిస్తుంది. దీనికి కుల వ్యవస్థ అని పేరు. ప్రపంచంలోని యితర ప్రాంతాల్లో కూడా కులం లక్షణాలు కొన్ని కనిపిస్తున్నా, భారత దేశంలో కనిపించే కుల వ్యవస్థ ఒక విశిష్టమైంది. హిందూ సామాజిక వ్యవస్థ కుల విధానం మీద ఆధారపడి వుంది. కులం ఏమాత్రం సరళత లేనిది కావటం వలన ఏ వ్యక్తి తన కులాన్ని మార్చుకోలేడు.

## 21.2 కులం అర్థం, నిర్వచనం

కులానికి ఆంగ్ల పదమైన "కేస్ట్" (Caste) స్పానిష్ భాషలోని "కాస్టా" (Casta) అనే మాటనుండి వచ్చింది. ఈ మాటకు జాతి, వ్యవస్థ లేక వారసత్వ లక్షణాల సముదాయమని అర్థం. పోర్చుగీసు వారు భారత దేశంలో 'జాతి' అని పిలువబడే తరగతులకు ఈపదాన్ని అన్వయించారు.

కులం అనే పదానికి అనేక నిర్వచనాలున్నాయి.

రిజ్లే కులాన్ని ఒకే పేరుగల కుటుంబాల సముదాయమన్నారు. ఈ కుటుంబాలన్నీ ఒక పురాణ పురుషుని లేక దేవుని తమ మూల పురుషుడని చెప్పుకుంటారని వారసత్వంగా సంక్రమించే వృత్తిని అనుసరిస్తారని, వారిని సమాజం ఏక జాతిగా గుర్తిస్తుందని వివరించారు.

మార్టిండేల్, మొనా చెసీ కులాన్ని జన్మతో బాధ్యతలు, హక్కుల నిర్ణయింపబడిన సమూహమని నిర్వచించారు. ఈ బాధ్యతలను, హక్కులను మతం అంగీకరించి, సమర్థిస్తుంది. కేట్కార్ అభిప్రాయంలో కులం రెండు లక్షణాలను కలిగిన సమూహం. అవి 1) కులంలో సభ్యులుగా ఉన్న వారి సంతానానికే కులంలో సభ్యత్వం పరిమితమై ఆ విధంగా జన్మించిన వారితో కూడి వుంటుంది. 2) కులంలోని సభ్యులు కులం వెలుపలివారిని వివాహం చేసుకోవడం కఠినంగా నిషేధిస్తారు.

టి.ఎన్. మదన్, డి.ఎన్. మజుందార్ దృష్టిలో కులం ఒక పరధీకృతమైన సమూహం (Closed Group) ఒక వర్గం ఖచ్చితంగా వారసత్వాన్ని పాటించినప్పుడు దానిని కులం అనిచెప్పవచ్చని కూలే అభిప్రాయం.

అంతస్తు సంపూర్ణంగా పూర్వనిర్ధారితమై, దానిని మార్చుకోలేని ఆశ లేని విధంగా మానవులు భూమిపై జన్మించినప్పుడు వర్గం అనేది కులంగా రూపొందుతుందని మెకైవర్, పేజ్ అనే రచయితలు కులాన్ని నిర్వచించారు. (MacIver and Page)

కులం అనే పదాన్ని అర్థం చేసుకొనేందుకు కుల వ్యవస్థకు ప్రాతిపదికలైన వివిధ కారణాలను పరిశీలించడం ఉత్తమ మార్గం.

## 21.3 వర్ణ వ్యవస్థ

హిందూ కుల వ్యవస్థకు, వర్ణ వ్యవస్థ అని కూడా పేరుంది. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అని నాలుగు వర్ణాలుండటాన్ని చదుర్వర్ణ వ్యవస్థ అని పిలుస్తారు. ఇటీవల హరిజనులను పంచమవర్ణంగా దీనికి కలిపారు.

BRAOU

### 21.3.1 జాతి

ప్రతి కులం అనేక ఉప కులాలుగా విభజించబడింది. దీనిని 'జాతి' అనికూడా అంటారు. ఇది అంతర్వివాహ వ్యవస్థ అంటే దీనిలో సభ్యులు తమను ఉప కులంలోనే వివాహ సంబంధాలు కలిగి ఉంటారు.

గ్రీకు యాత్రికుడు మెగస్తనీస్ (Megasthanes) భారత దేశంలో కుల వ్యవస్థను గూర్చి రెండు ప్రధాన లక్షణాలను పేర్కొన్నాడు. 1) వివిధ కులాల మధ్య కులాంతర వివాహాలు లేవు. 2) కుల వృత్తి మార్చుకునే వీలు లేదు. కుల వ్యవస్థకు మరి కొన్ని ముఖ్య లక్షణాలున్నాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. కులం అనే పదాన్ని నిర్వచించండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

2. చతుర్ వర్ణ వ్యవస్థ అని దేన్ని పిలుస్తారు. ఎందువలన?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 21.4 కుల వ్యవస్థ ముఖ్య లక్షణాలు

### 21.4.1 కులం సహజమైంది

కుల వ్యవస్థ మొదటి ప్రముఖ లక్షణం దానిలో ఏమాత్రం సరళత లేకపోవటం. దాని సభ్యులకు ఇతరకులాలలోకి మారే స్వేచ్ఛ లేకపోవటం. ఒక కులంతో పుట్టిన వ్యక్తి మరణించే వరకూ అందులోనే కొనసాగుతాడు. జీవితంలో అతను పొందే స్థానాన్నికులమే నిర్ణయిస్తుంది.

### 21.4.2 ఆహారానికి సంబంధించిన కట్టుబాట్లు

వివిధ కులాల ప్రజలకు వారి ఆహారపు అలవాట్లను గురించి కొన్ని నియమాలుంటాయి. బ్రాహ్మణులు మాంసాహారం తినకూడదు. క్షత్రియులు, వైశ్యులు గొడ్డు మాంసంవంటి కొన్ని రకాల ఆహారాన్ని తినకూడదు. కాని శూద్రులలో కొన్నివర్గాలు ఏరకమైన ఆహారమునైనా తినే స్వేచ్ఛను కలిగి ఉంటారు.

### 21.4.3 కులం అంతర్వివాహ పద్ధతి కలిగి వుంటుంది

కుల వ్యవస్థలో 'వెస్టర్ మార్క్' అభిప్రాయంలో అంతర్ వివాహం అతి ప్రముఖ లక్షణం. దీని ప్రకారం ప్రతి వ్యక్తితన కులం, అది కూడా తన ఉపకులంలోనే వివాహం చేసుకోవాలి. కులాంతర వివాహాలు పూర్తిగా నిషేధమే గాక అది చేసుకున్న వారు కులంనుండి వెలివేయబడతారు.

### 21.4.4 క్రమశ్రేణి, సామాజిక వ్యవస్థ

కుల వ్యవస్థలో ప్రాబల్యం, విధేయత ఆధారంగా క్రమశ్రేణి సామాజిక వ్యవస్థ కన్పిస్తుంది. దీనిలో అత్యున్నత స్థానంలో బ్రాహ్మణులు, అందరికంటే దిగువ స్థానంలో హరిజనులు వుంటారు. సామాజిక

BRAOU

వ్యవస్థలో బ్రాహ్మణుల తర్వాత క్షత్రియులు, వారితర్వాత వైశ్యులు వుంటారు. దిగువ కులం వారి నుండి ఎగువ కులం వారు ఆహారాన్ని కాని, పానీయాన్ని గానీ స్వీకరించరు. కొన్ని సందర్భాలలో హరిజనులు తమను ముట్టుకుంటేనే మైలపడిపోతామని అగ్రవర్ణాల వారు భావిస్తారు. అందువలన హరిజనులను అంటరానివారుగా భావించారు. ఈ క్రమశ్రేణి సామాజిక వ్యవస్థ వలన బ్రాహ్మణులు, క్షత్రియులు అనేక సాంఘిక, మత సంబంధమైన ప్రత్యేక హక్కులను పొందారు. ఈ విధంగా కుల వ్యవస్థలో ఎక్కువ, తక్కువ తేడాలు ప్రముఖంగా కన్పిస్తాయి.

మనువు (Manu) ప్రకారం బ్రాహ్మణుడు దేవునిముఖం నుండి వెలువడటం చేత మొత్తం సృష్టికి అతడుప్రభువు. బ్రాహ్మణులకు భోజనం పెట్టడం మతసంబంధంగా పుణ్య కార్యమని గుర్తించారు. ప్రపంచంలో ఉన్న దేనికైనా బ్రాహ్మణులు అర్హుడని, ప్రపంచమంతా అతని ఆస్తి అని ఇతరులు అతని దయా ధర్మంపై ఆధారపడి వుంటారని మనువు అభిప్రాయం.

బ్రాహ్మణులకు లభించిన అత్యున్నత స్థానానికి భిన్నంగా హరిజనులు అనేక అసౌకర్యాలకు గురి చేయబడ్డారు. వారు ఆస్తికి గాని, రాజకీయాధికారానికి గాని అర్హులు కారు. వారు శాశ్వతంగా ఇతరులకు విధేయులై వుంటారు.

## 21.4.5 శాశ్వతంగా నిర్ణయించిన వృత్తులు

ప్రతి కులం ఏదో ఒక వృత్తిని వంశపారంపర్యంగా తనదిగా భావించుకొని ఇతరులు దానిని చేపట్టకుండా అడ్డు పడుతుంది. బ్రాహ్మణులు మత సంబంధమైన బాధ్యతలను కలిగి ఉంటారు. క్షత్రియులు దేశ రక్షణను, వైశ్యులు వర్తక వ్యాపారాన్ని శూద్రులు ఇతర కులాలకు సేవలను అందించడాన్ని తమ వృత్తులుగా కలిగి ఉంటారు. కాని కాలక్రమేణా ఈ ఏర్పాటు అనేకమార్పులు చెందింది. గతంలో ఈ ఆదర్శవంతమైన ఏర్పాటు ఖచ్చితంగా అమలు జరిగిందో లేదో మనకు తెలియదు. ప్రస్తుతం భారత దేశంలో కుల వ్యవస్థలో ఈలక్షణాలు ప్రస్ఫుటంగా కన్పించడం లేదు.

## 21.4.6 కులపంచాయితీ

కుల వ్యవస్థలో దానిలోని సభ్యులందరూ విధేయత చూపే అధికార వ్యవస్థ ఉంటుంది. కుల పంచాయితీ ఈ అధికారాన్ని వినియోగించి కులంలోని కట్టుబాట్లను, క్రమశిక్షణను కాపాడుతుంది. ఇది న్యాయస్థానంగా పని చేస్తూ కులం కట్టుబాట్లను ఉల్లంఘించినవారికి శిక్షణను విధిస్తుంది.

## 21.4.7 విధి నిషేధాలు

అగ్ర వర్ణాలు తమ స్వచ్ఛతను కాపాడుకోవటానికి, కుల వ్యవస్థలో చెడు ప్రవేశించకుండా చేయడానికి కొన్ని నిషేధాలను అమలుచేస్తాయి. ఈ నిషేధాలు ముఖ్యంగా మత సంబంధమైన ఖర్మ కాండలో కన్పిస్తాయి. ఆహారానికి సంబంధించిన నిషేధాలు ఒక వ్యక్తి ఎటువంటి ఆహారం తినవచ్చునో, ఎటువంటిది తినకూడదో నిర్ణయిస్తుంది. వంట చేయడానికి సంబంధించినవి అగ్ర వర్ణాలవారికి ఎవరు వంట చేయవచ్చునో ఆహారం తినడానికి సంబంధించిన విధి నిషేధాలు భోజనం చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను, ఎవరితో భోజనం చేయవచ్చునో తెలియజేస్తాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

**3.** కులం వ్యవస్థ ముఖ్య లక్షణాలేమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

BRAOU

## 21.5 కుల వ్యవస్థ పుట్టుకను గురించిన సిద్ధాంతాలు

హిందూ సమాజంలో కుల వ్యవస్థ ఒక ప్రత్యేక లక్షణం. ఇది ఎప్పుడు, ఏ విధంగా ప్రారంభమైందో స్పష్టంగా చెప్పలేం. కుల వ్యవస్థలో పుట్టుకను గురించి అనేక సిద్ధాంతాలు ప్రతిపాదించారు.

### 21.5.1 దైవాంశ సంభూత సిద్ధాంతం

ఈ సిద్ధాంతం ప్రకారం కుల వ్యవస్థ దైవాంశమైంది. మానవులు సృష్టించినది కాదు. నాలుగు వర్ణాలు 'మహాపురుషుడు' లేదా పరమాత్ముని శరీరంలోని నాలుగువేర్వేరు భాగాలనుండి పుట్టుకొనచ్చాయని ఈ సిద్ధాంతం ప్రతిపాదించినవారు చెప్తారు. మత ప్రచారం బాధ్యతగా కలిగిన బ్రాహ్మణులు నోటినుండి పుట్టారని, దేశాన్ని రక్షించే బాధ్యతగల క్షత్రియులు బాహువులనుండి జన్మించారని వ్యవసాయం, వర్తక వ్యాపారాలు బాధ్యతగా కలిగిన వైశ్యులు ఊరువులనుండి పుట్టారని, ఇతర కులాలవారికి సేవలందించే శూద్రులు పాదాలనుండి జన్మించారని ఈసిద్ధాంతం తెలుపుతున్నది. విష్ణుపురాణాలలోను, వేదాలలోను ఈ సిద్ధాంతం ప్రస్తావన ఉన్నప్పటికీ దీనిని శాస్త్రీయంగా అంగీకరించడానికి ఆధారాలు లేవు.

### 21.5.2 జాతిసిద్ధాంతం

హెచ్.హెచ్. రిస్లేవంటి అనేకమంది మానవశాస్త్ర నిపుణులు కుల వ్యవస్థ జాతి, సంస్కృతుల నుండి ప్రారంభమైందనే సిద్ధాంతాన్ని ఒప్పుకుంటున్నారు. ఈ సిద్ధాంతం ప్రకారం తెగల మధ్య సంఘర్షణలు కలిగినప్పుడు, ప్రతితెగ తన ప్రత్యేక లక్షణాలను కాపాడుకునేఉద్దేశంతో ఒక సమూహంగా ఏర్పడి, తరువాత ఆ సమూహం కులంగా మారింది. తమ వ్యక్తిత్వాన్ని రక్షించుకోవడానికి సమూహంలోని సభ్యులందరూ కట్టుబడి వుండవలసిన కొన్ని నియమాలను ఏర్పరచుకొన్నారు. ఈ విధంగా అనేక కులాలు ఉద్భవించాయి.

### 21.5.3 సాంస్కృతిక సిద్ధాంతం

ఎస్.సి. రాయ్, అతని అనుచరులు ప్రతిపాదించిన ఈ సిద్ధాంతం ప్రకారం తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకొనేందుకు ఒక సమూహంలోని ప్రజలు తమ సమూహాన్ని కులంగా రూపొందించుకున్నారు. తమ సాంస్కృతిక వారసత్వంలో మార్పులు జరుగకుండా ఈ ఏర్పాటు చేసుకున్నారు. ఈ విధంగా ప్రతి సమూహం ఒక కులంగా మారిందనే ఆంధ్ర ప్రదేశ్‌లోని బ్రాహ్మణ కులంలో వైదికులు, నియోగులు ఈ విధంగానే ఏర్పడ్డారని ఈ సిద్ధాంతం ప్రతిపాదిస్తున్నది.

BRAOU

### 21.5.4 హట్టన్ పేర్కొన్న కుల వ్యవస్థ ప్రముఖ లక్షణాలు

భారతదేశంలో కుల వ్యవస్థ ప్రారంభమై అభివృద్ధి చెందడాన్ని ఏ ఒక్క సిద్ధాంతం పూర్తిగా వివరింపలేదు. కాని, ఈ సిద్ధాంతాలనుండి కుల వ్యవస్థకు చెందిన కొన్ని ప్రముఖ లక్షణాలను 'హట్టన్' పేర్కొన్నాడు.

1. కుల వ్యవస్థ వివాహ విషయంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఒక వ్యక్తి తన జీవితభాగస్వామిని తన కులం వెలుపల ఎంచుకోలేడు.

2. కుల వ్యవస్థలో ఆహారం, పానీయం మొదలైన విషయాలలో స్పష్టమైన విధి నిషేధాలు ఉన్నాయి. ఎటువంటి ఆహారం తీసుకోవాలో, ఎవరితో కలిసి భోజనం చేయవచ్చునో, చేయకూడదో, వంట ఎవరు చేయాలో, వంటకు ఏ పాత్రలు ఉపయోగించాలో, భోజన సమయంలో ఏ నియమాలను పాటించాలో మొదలైన విషయాలను గురించి కఠినమైన నియమాలుంటాయి.

3. కుల వ్యవస్థలో సంప్రదాయమైన వృత్తులను అనుసరించడం మరొక ప్రముఖ లక్షణం. ప్రతి వ్యక్తీ తనకులం నిర్ణయించిన వృత్తినే అనుసరించాలి. ఈ వృత్తివంశపారంపర్యమై వుంటుంది.

4. కుల వ్యవస్థలో బ్రాహ్మణులకు అత్యున్నత స్థానం వుంటుంది. ఈ విషయంలో ఎటువంటి వివాదం లేదు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

4. కుల వ్యవస్థ పుట్టుకను గురించిన సిద్ధాంతాలేవి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 21.6 కుల వ్యవస్థలో సుగుణాలు

1. కుల వ్యవస్థ ప్రతి వ్యక్తికీ ఒక నిర్ణీతమైన సాంఘిక స్థానాన్ని కలిగించింది. హట్టన్ మాటలలో ఒక వ్యక్తికి కుల వ్యవస్థద్వారా అతని ప్రవర్తనను, సంపర్కాలను నియమితం చేసే శాశ్వత సామాజిక సంబంధాలు ఏర్పడతాయి. అతని కులం వివాహం విషయంలో, వృత్తి విషయంలో అతనికితోడ్పడుతుంది. అతని ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించి అవసరమైతే అతని అంత్య క్రియలకు ఏర్పాట్లు చేస్తుంది.

2. కుల వ్యవస్థ వలన ఒక కులానికి చెందిన వ్యక్తులలో సహకారం, సహోదరత్వం కలుగుతాయి. బీదలకు అవసరంలో ఉన్నవారికి సహాయం చేయుటం ద్వారా కులం ఈ పనుల కోసం ప్రజలు ప్రభుత్వంపై ఆధారపడవలసిన అవసరాన్ని తొలగించింది.

3. కుల వ్యవస్థ వ్యక్తుల వృత్తులను నిర్వచిస్తుంది. ప్రతి కులం ఒక ప్రత్యేక వృత్తి కలిగి వుండటం వలన, బాల్యం నుండి దానిసభ్యులకు భవిష్యత్తు స్పష్టమౌతుంది. పురాతన భారతదేశంలో కుల వ్యవస్థ వల్లనే అతి నేర్పరులైన చేతి పనులవారు, వ్యవసాయదారులు తరతరాలుగా వెంపొందారు.

4. కుల వ్యవస్థ ద్వారా జాతి సంబంధమైన స్వచ్ఛత, ముఖ్యంగా అగ్రవర్ణాల వారిస్వచ్ఛత రక్షింపబడుతుంది. కులాంతర వివాహాలను నిషేధించుట ద్వారా శుచి, శుభ్రతలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఇది సాధింపబడుతుంది.

5. కుల వ్యవస్థ వ్యక్తులలో విజ్ఞానాన్ని ప్రోత్సహిస్తుంది. కులంలోని సభ్యులందరిలో సమానత్వం భావన ప్రోత్సహించబడుతుంది. వర్గ పోరాటానికి తావివ్వకుండా కులంలోని సభ్యులలో కులంపట్ల అభిమానాన్ని పెంచుతుంది. హిందూ సమాజంలో కుల వ్యవస్థ వలన వివిధ సాంస్కృతిక స్థాయిలకు చెందిన ప్రజలంతా సామరస్యంతో జీవించడానికి వీలు కలిగింది. దేశం జాతి సంబంధమైన ముక్కలుగా చీలిపోకుండా భారతసమాజం స్థిరమైన, క్రమబద్ధమైన పద్ధతిలో కొనసాగడానికి కుల వ్యవస్థ తోడ్పడింది.

6. కుల వ్యవస్థ ఒక సమూహంలోని సాంస్కృతిక విషయాల ప్రసరణానికి తోడ్పడుతుంది. కులం కట్టుబాట్లు, సంప్రదాయాలు, నమ్మకాలు, ప్రవర్తనా నియమావళి, నైపుణ్యం, వ్యాపార రహస్యాలు మొదలైనవి ఒక తరం నుండిమరొక తరానికి అందజేయబడతాయి. ఈ విధంగా సంస్కృతి అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది.

7. ఒక వ్యక్తి జీవితంలో అవసరమైన వివిధ కార్య విధులను కుల వ్యవస్థ కలుగజేస్తుంది. విద్యమండి పారిశుధ్యం పనివరకు ప్రభుత్వం నుండి గృహాలలోసేవల వరకు వివిధ కార్య విధులు మత సంబంధమైన నమ్మకాల ద్వారా ఏర్పాటవుతాయి. కర్మ సిద్ధాంతంలో నమ్మకం వలన సమాజంలో వివిధ వ్యక్తులకు అసమానమైన కార్యవిధులు నియమింపబడటం దైవాజ్ఞగా ప్రజలు భావిస్తారు.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

5. కుల వ్యవస్థ సుగుణాలేమిటి?

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

## 21.7 కుల వ్యవస్థలో అవగుణాలు

కుల వ్యవస్థలో కొన్ని అవగుణాలు కూడా ఉన్నాయి.

1. ఒక కులానికి చెందిన వ్యక్తి తన వృత్తిని తన ఇష్టానుసారం మార్చుకోలేడు. కాబట్టి సమాజంలో అభివృద్ధి ఆగిపోతుంది. అతనికిష్టమైన వృత్తిని చేపట్టడానికి అవకాశం వుండదు. అతడు వంశపారంపర్యంగా వస్తున్న కుల వృత్తిని తనకిష్టమైనా, లేకపోయినా చేపట్టవలసి వస్తుంది.

2. కుల వ్యవస్థ అంటరానితనానికి దారితీస్తుంది. గాంధీజీ కులవ్యవస్థ అతి నీచమైన పరిణామంగా వర్ణించారు. అంటరానితనంవలన సమాజంలోని చాలా మంది బానిసత్వానికి లోనవుతారు. అంటరానివారుగా పరిగణించబడేవారు ఊరికి దూరంగా నివసించవలసి వస్తుంది వారికి జీవితపు కనీసావసరాలు కూడా లభించవు.

3. కుల వ్యవస్థ వలన హిందూ సమాజంలోవివిధ కులాల ప్రజలు ఒకరినుండి ఒకరు వేరుచేయబడి సమాజంలో సామరస్యం పెరగడం అసాధ్యమౌతుంది.

4. కుల వ్యవస్థ తరచుగా ఒక వ్యక్తికి తగనటువంటి వృత్తిని నిర్దేశిస్తుంది. అతడు మరొకపనిలో నేర్పు కలిగి ఉన్నా, దాన్ని చేయటానికి సిద్ధంగా ఉన్నా, కులం వలన ఆ విధంగా చేయలేకపోతాడు.

5. జాతీయ ఐక్యతకు కూడా కుల వ్యవస్థ అవరోధంగా వుంది. తక్కువ కులాలకు చెందిన ప్రజలు అసంతృప్తితో వుంటారు. జి.ఎస్. ఘుర్యే (Ghurye) అభిప్రాయంలో కులంపట్ల అభిమానం ఇతర కులాల పట్ల వ్యతిరేకతను పెంపొందించి జాతీయతా భావాన్ని పెరగకుండా నిరోధిస్తుంది.

6. కుల వ్యవస్థ వలన దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రజలు కర్మ సిద్ధాంతంలో నమ్మకం వలన తమ ఆలోచనాధోరణిలో మార్పును సహించరు.

7. ప్రజలందరికీ సమాన హక్కులు లభించకుండా అడ్డుపడుతుంది. కాబట్టి కుల వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యతిరేకమైంది. వివిధ కులాల ప్రత్యేకంగా తక్కువ కులాల ప్రజలకు వారి సమగ్రాభివృద్ధికి తగిన అవకాశాలు లభించకుండా సామాజిక అడ్డుగోడలను కుల వ్యవస్థ నిర్మిస్తుంది. అందువలననే ఆధునిక ప్రజాస్వామ్యాలలో కులం కారణంగా జాతిలో విభేదాలను నిరుత్సాహపరుస్తున్నారు.

జేమ్స్‌బ్రైస్ (James Bryce) అభిప్రాయంలో సామాజిక వ్యవస్థలో ప్రజలు భాష లేదా మతం లేదా కులం తేడావలన విభజింపబడుతున్నారు. అందువలన వారు పరస్పరం అనుమానాలతోటి శత్రుత్వంతోటి జీవిస్తూ కలిసికట్టుగా పనిచేయటం ఇతరులకు తమకు సమాన హక్కులున్నాయని గుర్తించడం చేయలేకపోతున్నారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

6. కుల వ్యవస్థ అవగుణాలేమిటి?

.....................................................................................................................

.....................................................................................................................



BRAOU

## 21.8 కుల వ్యవస్థలో మార్పులు

వివిధ వర్గాల వ్యక్తులు కుల వ్యవస్థను విమర్శిస్తూవచ్చారు. భారత సమాజంలోని చెడుగులన్నిటికీ ఈ వ్యవస్థ మూలకారణమని అభిప్రాయం ప్రకటించారు. ఇన్నివిమర్శలకు గురి అయినప్పటికీ కుల వ్యవస్థలో అనేక ప్రముఖ లక్షణాలు నేటికీ కొనసాగుతున్నాయి. ఐతే ఇంతకు ముందు చెప్పినట్లు గత నాలుగు దశాబ్దాల్లో ఈ వ్యవస్థలో పెద్ద మార్పులుజరిగాయి.

గత 40 సంవత్సరాలలో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి కుల వ్యవస్థలో గొప్ప మార్పులు జరిగాయి. ఈ వ్యవస్థలో అతి అవాంఛనీయమైన అంటరానితనం అంతం చేయటానికి మహాత్మాగాంధీ వంటి వ్యక్తులు గట్టిగా కృషి చేశారు. అంటరానితనం అమలు చేయటం చట్ట రీత్యా నేరంగాపరిగణిస్తున్నారు. ఐతే అంటరానితనం ఏదో ఒక రూపంలోకొనసాగుతున్నది. ఇప్పటి వరకుప్రవేశార్హత లేని హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కల్పిస్తున్నారు. గ్రామాలలో బావులు అందరూ ఉపయోగించుకొనవచ్చు. బహిరంగ స్థలాలలో వినోద కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల వంటి విద్యా సంస్థలలో కులం ప్రాతిపదికగా విచక్షణ చూపడం లేదు. ఈ ప్రయత్నాల వలన కొద్దికాలంలో అంటరానితనం అంతం కావచ్చు.

నేరాలు వృత్తిగా కలిగిన కులాలు, తెగలు క్రమక్రమంగా అదృశ్యమౌతున్నాయి. రాజ్యాంగంలో నిర్దేశించినట్లుగా షెడ్యూల్డు కులాలకు, సామాజికంగా, ఆర్థికంగా,విద్యా విషయంలో వెనుకబడిన కులాలకు ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలను కలిగిస్తున్నది.

వార్తా ప్రసారాల విస్తరణవలన, వ్యక్తులమధ్య పెరుగుతున్న సంపర్కాల వలన ప్రజల్లో కులం ఆధారంగా ఏర్పడిన విభేద భావాలు అంతమౌతున్నాయి. ప్రజలు ఒకరినొకరు తెలుసుకోగలుగుతున్నారు. దీని ఫలితంగా వారిలో ఒకరిపట్ల ఒరికున్న అపనమ్మకాలు అదృశ్యమౌతున్నాయి.

పారిశ్రామికీకరణ వలన పాశ్చాత్య నాగరికత ప్రభావం వలన పాత తరహా వృత్తులు అంతరిస్తున్నాయి. వాటి స్థానంలో బ్రాహ్మణులు, క్షత్రియులు, హరిజనులు కలిసిమెలిసి పనిచేసే కొత్త వృత్తులు అమలులోకి వస్తున్నాయి.

B R A O U

ఆధునిక కాలంలోసంభవిస్తున్న పరిణామాల వలన పూర్వం కులం నిర్వహించే అనేక విధులను ఇప్పుడు వేరేసంస్థలు నిర్వహిస్తున్నాయి. కుల పంచాయితీలు తమ సభ్యులపై పట్టును కోల్పోతున్నాయి. బ్రాహ్మణులు అనేక పనులలో ఇంతకు ముందు కలిగి ఉన్న ఏకస్వామ్యాన్ని పోగొట్టుకున్నారు. ఇంతకు పూర్వం బ్రాహ్మణులు ఆధిపత్యం వహించిన అనేక విషయాలలో నేడు వాణిజ్య మండలులు, కార్మిక సంఘాలు, యజమానుల సంఘాలు, ప్రభుత్వం మొదలైన సంస్థలు ఆధిపత్యం వహిస్తున్నాయి. వితంతువుల పునర్ వివాహాన్ని అనుమతిస్తూ, బాల్య ఆవివాహాల్ని నిషేధిస్తూ, వరదా పద్ధతిని తొలగిస్తూ అనేక చట్టాలు చేశారు.

క్రమశ్రేణి స్తరీకరణంలో సమానాంతర స్థాయినికలిగి ఉన్న కుల వ్యవస్థ ఇప్పుడు సమాజంలోని విభజనలను అంతం చేస్తూ నూతన దిశలో రూపొందుతున్నది.

కులానికి సంబంధించిన కార్యకలాపాలన్నీ అంతమైనాయని చెప్పలేం. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యారంగాలలోకలుగుతున్న వివిధ మార్పులు కుల వ్యవస్థలో కూడా మార్పులు తెస్తున్నాయి. కొంత కాలం తరువాత సామాజిక వ్యవస్థకు ఎటువంటి భంగం వాటిల్లకుండానే కుల వ్యవస్థ అదృశ్యం కావచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

7. భారతదేశంలోని కుల వ్యవస్థలో వచ్చిన మార్పులేమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 21.9 సారాంశం

ఈ భాగంలో కుల వ్యవస్థ గురించి తెలుసుకున్నాం. కుల వ్యవస్థ ముఖ్యంగా భారతదేశంలో ఉన్న స్తరీకరణ. హిందూ కుల వ్యవస్థను వర్ణ వ్యవస్థ అనికూడా అంటారు. ప్రతి కులం అనేక ఉప కులాలుగా విభజించబడింది. ఈ భాగంలో మనం కుల వ్యవస్థ ముఖ్య లక్షణాలను సిద్ధాంతాలను గురించి తెలుసుకున్నాం. భారత స్వాతంత్ర్యం తర్వాత, కుల వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి.

## 21.10 పదకోశం

అంతర్వివాహం : దీని ప్రకారం ప్రతి వ్యక్తి తన కులం అది కూడా తన ఉపకులంలోనే వివాహం చేసుకోవాలి.

## 21.11 చదవవలసిన గ్రంథాలు


1. David Mandelbaum : Society
2. M. N. Srinivas : Social Change in Modern India
3. Hutton J.H. : Caste in India
4. Dutta N.K. : Caste in India
5. Ghurye G.S. : Caste & Class in India


BRAOU

## 21.12 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి**

1. కుల వ్యవస్థ ముఖ్య లక్షణాలను వివరించండి
2. కుల వ్యవస్థ పుట్టుకను గురించిన సిద్ధాంతాలను వివరించండి
3. కుల వ్యవస్థ సుగుణాలను, అవగుణాలను వివరించండి

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి**

1. కుల వ్యవస్థ ప్రస్తుత హోదాను వివరించండి
2. వర్ణ వ్యవస్థను గురించి క్లుప్తంగా వివరించండి

# భాగం-22: సాంఘిక గతిశీలత, అర్థం, తరహాలు, కారణాలు

విషయక్రమం


22.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

22.1 పరిచయం

22.2 సాంఘిక గతిశీలత అర్థం

22.3 వృత్తి సంబంధమైన, సాంఘికపరమైన గతిశీలతల మధ్య భేదం

22.4 సాంఘిక గతిశీలత తరహాలు

22.4.1 సమస్తరీయ (Horizontal) సాంఘిక గతిశీలత

22.4.2 విషమస్తరీయ (Vertical) సాంఘిక గతిశీలత

22.5 విషమస్తరీయ గతిశీలతకు పరిమాణాత్మక పద్ధతి

22.6 సాంఘిక, వృత్తి సంబంధిత గతిశీలతకు సాధారణ పారిశ్రామిక సందర్భం

22.7 సాంఘిక గతిశీలతకు కారకాలు

22.7.1 విద్య, సాంఘిక గతిశీలత

22.7.2 వర్గస్థాయి, సాంఘిక గతిశీలత

22.7.3 కులం, సాంఘిక గతిశీలత

22.7.4 వలస, సాంఘిక గతిశీలత

22.7.5 విషమస్తరీయ గతిశీలతకు సోరోకిన్ సూచించిన కారకాలు

22.8 సారాంశం

22.9 పదకోశం

22.10 చదవవలసిన గ్రంథాలు

22.11 నమూనా ప్రశ్నలు


## 22.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సాంఘిక గతిశీలత అర్థాన్ని చర్చించటం, వివిధ తరహాల గతిశీలతలను విశ్లేషించడం, సాంఘిక గతిశీలతకు కారణాలను వివరించడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సాంఘిక గతిశీలతను వివరించగలరు
- వృత్తి సంబంధమైన, సాంఘిక పరమైన గతిశీలత మధ్య భేదాన్ని వివరించగలరు
- వివిధ రకాల గతిశీలతలను చర్చించగలరు
- సాంఘిక గతిశీలతకు కారణాలను వివరించగలరు
- సాంఘిక, వృత్తి సంబంధిత గతిశీలతకు సాధారణ పారిశ్రామిక సందర్భాన్ని చర్చించగలరు

BRAOU

ఊర్ధ్వ (Ascending or upward), 2) అవరోహణ లేక అధోగతిశీలత (descending or downward), సోరోకిన్ వాటిని సాంఘిక ఆరోహణ (Social climbing), సాంఘిక అవరోహణ (Social Sinking) అనే రెండు తరహాలుగా పరిగణించాడు. స్తరీకరణ స్వభావం మీద ఆధారపడి ఆర్థిక, రాజకీయ వృత్తిపరమైన తదితర విషమస్తరీయ సాంఘిక గతిశీలతకు సంబంధించిన కొన్ని ఆరోహణ, అవరోహణ వెల్లువలు వుంటాయి. ఆరోహణ లేదా ఊర్ధ్వ గతిశీలతను మరి రెండు తరహాలుగా విభజించవచ్చు. 1) తొలి స్థాయిలో ఒక దిగవ స్తరానికి చెందిన వ్యక్తులను ఉన్నతస్తరానికి చేర్చడంకాగా, 2) రెండవస్థాయిలో ఒక కొత్త సమూహం సృష్టించబడుతుంది. ఆ మీదట యీ సరికొత్తగారూపొందిన సమూహాన్ని ఉన్నత స్తరం ఆమోదిస్తుంది. తమ ప్రతిభావరంగా పైమెట్టు ఎక్కేందుకు వ్యక్తులను అనుమతించే నూతన పారిశ్రామిక సమాజాలలో ముఖ్యంగా వ్యక్తిపరమైన స్థానచలనం సహజం.

అవరోహణ లేక అధో వెల్లువలో కూడా రెండు దశలున్నాయి: 1) తొలిదశలో, వారి మూల సమూహపు ప్రతిపత్తి ఏ విధంగాను దెబ్బతినకుండా వ్యక్తులను ఉన్నత స్తరం నుండి అంతకంటె దిగువస్థాయికి దిగజార్చడం జరుగుతుంది. 2) రెండవ ప్రక్రియలో మొత్తం మీద సాంఘిక సమూహం పూర్తిగా వ్రక్కలై, దాని ప్రతిపత్తి కూడా చేజారిపోతుంది.

## 22.5 విషమస్తరీయ గతిశీలతకు పరిమాణాత్మక పద్ధతి

విషమస్తరీయ గతిశీలత 1) ఉద్ధృత (Intensiveness) 2) సాధారణత ( Generality) మధ్య తారతమ్యాన్ని పరిమాణాత్మకపరంగా చూపవచ్చును.

1) ఉద్ధృతిని సామాజిక నిడివిననుసరించి గణించవచ్చు. అలాగే ఒకానొకసమయంలో ఊర్ధ్వ, అధోగతిశీలత ప్రక్రియలో ఒక వ్యక్తి మళ్ళింపు పొందిన స్తర సంఖ్యననుసరించి కూడా గణించవచ్చు. ఉదాహరణకి, వార్షికాదాయం రు. 500 నుండి. రు. 50,000లకు పెరిగే ఒక వర్తకుని ధనలాభాన్ని రు. 1000లకు మాత్రమే పెరిగే మరొకరితో పోల్చి చూసినపుడు తొలివ్యక్తి యొక్క ఆర్థికారోహణ ఉద్ధృతి తరువాత వ్యక్తికంటే 50రెట్లు అధికంగా వున్నట్లు రుజువవుతుంది. వృత్తి సంబంధిత, రాజకీయ తదితరమైన ఏ రంగంలోనైనా విషమస్తరీయ గతిశీలత ఉద్ధృతిని గణించడానికి ఇదేవిధమైన సూత్రాలువర్తిస్తాయి. వృత్తి సంబంధిత రంగాలలో తమ అంతస్తు చేరుకోవడంతో వేగంగా కదిలేవారు, నెమ్మదిగా కదిలేవారు వుంటారు.

2) విషమస్తరీయ గతిశీలత సాధారణత ఒకానొక సమయంలో అనేకమంది తమ సాంఘిక స్థానాన్ని విషమస్తరీయ దిశల మార్చుకొనడాన్ని సూచిస్తుంది. ఈ వ్యక్తుల సమగ్రసంఖ్య అ) ఒక ప్రపంచంలో విషమస్తరీయ గతిశీలత సమగ్ర సాధారణతను సూచిస్తుంది. ఆక్య జనాభా మొత్తం సంఖ్యలో అటువంటి వ్యక్తుల నిష్పత్తి ఆ) విషమస్తరీయ గతిశీలత సంబంధిత సాధారణతను సూచిస్తుంది.

విశ్లేషణ చివరి దశలో ఉద్ధృతి వివరాలను, విషమస్తరీయ గతిశీలత సంబంధిత సాధారణతను కలిపితే విషమస్తరీయ గతిశీలత మొత్తం సూచికను గణించవచ్చు.

పైన తెలిపిన ప్రక్రియ వివిధ సమాజాలను, లేక విభిన్న సమయాలలో ఒక సమాజాన్ని సరిపోల్చేందుకు ఉపకరిస్తుంది. విభిన్న సమాజాల నడుమ, లేదా ఒకే సమాజం లోని సామూహిక గతిశీలత ప్రయాణాన్ని యీ విధంగా సరిగాగ్రహించవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

3. విషమస్తరీయ గతిశీలత అంటే ఏమిటి?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 22.6 సాంఘిక, వృత్తిపరమైన గతిశీలతకు సాధారణ పారిశ్రామిక సందర్భం

లిప్సెట్ అండ్ బెండిక్స్ (Lipset and Bendix) వంటి అనేక మంది గ్రంథకర్తలు వక్కాణించినట్లుగా పారిశ్రామిక సమాజం వృత్తిలో మార్పుకు, గతిశీలతకు చాలా అవకాశాలను కల్పించింది. అయితే వీటికి నియత విద్య, సాంకేతిక శిక్షణ అవసరం. పారిశ్రామికీకరణ ప్రబలడంతో ఆధునిక పారిశ్రామిక వృత్తులతో కూడిన ఒక కొత్త వృత్తిపరమైన నిర్మితి రూపొందింది. ఇది ఆర్థిక, సాంఘిక పరిణామానికి కూడా దోహదం చేసింది. ఫ్యూడల్ భూస్వాములు, యువరాజులు తమపూర్వపు అంతస్తును కోల్పోయారు. వారిలో చాలామంది అదృశ్యమయ్యారు. పారిశ్రామికాభివృద్ధి ఒక కొత్త తరహా వృత్తిపరమైన నిర్మితి ఆవిర్భావానికి దోహదం చేసింది. పాక్షికంగా దీనిఫలితంగా సాంప్రదాయక వృత్తులు తమ అంతస్తును కోల్పోయాయి. ఆధునిక పారిశ్రామిక ఆర్థికతత్వం విషమస్తరీయ గతిశీలత వేగాన్ని, పరిమాణాన్ని ముమ్మరం చేసింది.

సాంప్రదాయక భారతీయ కుల వ్యవస్థలో ఒక వ్యక్తి వృత్తి సంబంధిత అంతస్తును ఒకానొక కులంలో అతడి పుట్టుక నిర్ధారిస్తుంది. ఏదో ఒక రూపంలో అతడికి కట్టబెట్టబడిన అతడిని తల్లిదండ్రుల వృత్తి సంబంధిత అంతస్తు బలవంతంగా అతడు అంగీకరించేలా చేస్తాడు. వ్యక్తిగత సాధనకు, ప్రతిభకు తావు లేదు.

పారిశ్రామికీకరణ, నియత విద్య పెరుగుదలతో అంతస్తులో మార్పుకు ప్రధాన మార్గంగా అవుతూన్న విషమస్తరీయ వృత్తి సంబంధిత గతిశీలత అనే నూతన ఫక్కీ ఆవిర్భవించింది. విషమస్తరీయ గతిశీలత ప్రక్రియలో ఒక వ్యక్తి కొన్నిసార్లు ఊర్ధ్వదిశలో పురోగమిస్తాడు. నియత విద్య పొందినవారిపట్ల ఇది వర్తిస్తుంది. తిరోగమన గతిశీలత కేసులు కూడా వున్నాయి; ఉన్నత అంతస్తుకు చెందిన వృత్తులనుండి దిగువవాటికి మళ్ళీ వారివిషయంలో ఇది సంభవిస్తుంది.

## 22.7 సాంఘిక గతిశీలత కారణాలు

ఒక పారిశ్రామిక వాతావరణంలో సాధారంగా సాంఘిక గతిశీలత, ప్రత్యేకించి వృత్తి సంబంధిత గతిశీలత అనేక కారణాల ప్రభావంతో సంభవించేవీలుంది. వీటిలో కొన్ని; 1) నియత విద్య స్థాయి, 2) వ్యక్తి వర్గస్థానం, అంటే అతడి ఆర్థిక అంతస్తు, 3) కుల నేపథ్యం, 4) వలస.

పైన తెలిపిన విధంగా అనేక కారణాల వల్ల సాంఘిక గతిశీలత సంభవిస్తుంది. ఉదాహరణకి, వలసతో స్థలచలనం, లేక భౌతిక గతిశీలతే గాకుండా వృత్తిలో మార్పు, గతిశీలత కూడా జరుగుతాయి.

### 22.7.1 విద్య, సాంఘిక గతిశీలత

ప్రజలు సమాజంలో వారికున్న మొత్తం స్థానాన్ని మెరుగుపరుచుకునేందుకు ఇంత వరకువిద్య ప్రధాన సాధనంగా వుంది. బడిలోను, యింటివద్ద ఒక వ్యక్తి నేర్చుకొనేది భవిష్యత్తులో అతడు వహించే సాంఘిక పాత్రలను నిర్ధారిస్తుంది. పాఠశాలలో ఒక వ్యక్తి పొందే శిక్షణ అతడికి పుట్టుకవల్ల సంక్రమించిన సాంఘికవర్గ స్థానాన్ని నిలబెట్టుకొనగలడా, లేక దిగువస్థానానికి దిగజారుతాడా, ఉన్నత స్థానానికి పురోగమిస్తాడా అనేవిషయం నిర్ధారించగలదు.

సమాన స్థాయి వ్యక్తుల సమూహం కూడా సాంఘిక గతిశీలతపై నిర్దిష్ట ప్రభావంచూపుతుంది. ఉదాహరణకి, దిగువ తరగతి పిల్లలు తమకు మధ్య తరగతి సన్నిహితులతో సంపర్కం వల్ల పురోగమన గతిశీలతకు మొగ్గు చూపుతారు. ఉన్నతస్థాయి సాంఘిక అంతస్తు పరిరక్షించుకొనడానికి, లేక సాధించుకొనడానికివిద్య చాలా ముఖ్యం. వృత్తి సంబంధిత గతిశీలతకు వృత్తిపరమైన సాధనాలు, అవకాశాలు విద్యా పరిమాణంతోను, శ్రేష్ఠతతోను కలిసి దోహదం చేస్తాయి. ఉదాహరణకు, ఉన్నత వర్గాల వారిపిల్లలు సాధారణంగా దిగువ తరగతుల పిల్లలకంటే ఉత్తమ తరహావిద్య పొందుతారు.

BRAOU

గతఐదు దశాబ్దాలుగాభారతీయ విద్యా వ్యవస్థలో ప్రధానమైన మార్పులు వచ్చాయి. నియుత విద్యావ్యాప్తివల్ల గత నాలుగు దశాబ్దాలలోను అక్షరాస్యత స్థాయి పెరిగింది. దిగువ వర్గాలు/కులాల విషయంలో ప్రస్ఫుటంగా ద్యోతకమౌతుంది. వారు ఉన్నత అంతస్తుకు చెందిన వృత్తులను చేపట్టేందుకు ఇది దోహదపడింది.

## 22.7.2 వర్గస్థానం, గతిశీలత

విద్యతోబాటుగా, ఒకరి వర్గ స్థానానికి, వృత్తి శ్రేణికి మధ్య సంబంధం వుంది. ప్రతి తరం వర్గస్థానం భావితరాల వృత్తి సంబంధిత స్థానంలో మార్పును నిర్ధారిస్తుంది. ఉన్నత వర్గం వ్యక్తులు (ఉన్నత ఆర్థిక, సాంఘిక స్థానంతో) మధ్యతరగతి, దిగువ తరగతి వారికంటే అధికంగా తమ పిల్లలను అత్యున్నత వృత్తి విషయక స్థానాలను ఆశించగలుగుతారని చాలామంది సామాజిక శాస్త్రజ్ఞులు వాదిస్తున్నారు.

## 22.7.3 కులం, సాంఘిక గతిశీలత

వర్గం మాదిరే కులంకూడా ఒకరి సాంఘిక గతిశీలత మీద ప్రభావం చూపుతుంది. ఒక స్తరీకరణ వ్యవస్థగా కులం సాంఘిక, వృత్తి సంబంధిత గతిశీలతకు దోహదం చేస్తుంది.

కుల వ్యవస్థ, వృత్తి ఎంపిక, సాంఘిక గతిశీలతలమధ్యగల సంబంధం గురించి రెండు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలున్నాయి.

కొందరు రచయితల అభిప్రాయం ప్రకారం కుల వ్యవస్థ ప్రతి వ్యక్తికి నిర్దిష్టమైన వృత్తిని కట్టబెట్టడమేగాక వృత్తి మార్పుపై కొన్ని అదుపులు విధిస్తుంది. ఇందుకు భిన్నమైనమరో అభిప్రాయం అనుసరించి కుల వ్యవస్థ సహజసిద్ధంగా చైతన్యవంతమైంది. కొన్ని వృత్తులు మినహా తతిమ్మావన్నీ అన్ని కులాలు చేపట్టే వీలుంది. 1851లో నిర్వహించిన భారతీయ జనాభా లెక్కల ప్రకారం పురుష శ్రామికులలో సగం మంది మాత్రమే వారికులానికి అనుబంధితమైన సాంప్రదాయక వృత్తులలో వున్నారు. (Kingsley Davis) 1951; P. 168). బెంగుళూరులోను, మైసూరులోని జిస్ట్, డ్రైవర్ (Gist and Driver) నిర్వహించిన రెండు సర్వేలలో 40శాతం మందిపైగా అభ్యర్థులు తమ తండ్రుల వృత్తులకు భిన్నమైన వృత్తులు చేపట్టారని తేలింది. పట్టణ గ్రామీణ నాగపూర్‌లో కులం, వృత్తినిర్మితి మధ్య సంబంధాన్ని డ్రైవర్ వర్ణించాడు. శ్రీనివాస్, డ్రైవర్ జరిపిన అధ్యయనాల ఆధారంగా కుల వ్యవస్థ వృత్తిలో మార్పుకు అవరోధంకాదని నిర్ధారించారు. అంతేగాకుండా అన్ని కులాలవారు చేపట్టే వీలున్న దృష్ట్యా వ్యవసాయం యథేచ్ఛగా అనుసరించే వృత్తి.

బెటెల్లే (Beteille) వంటిరచయితలు ఒకానొక కులంలో పుట్టుక ఒకరి కర్మకాండనే కాక, ఆర్థిక అంతస్తును కూడా సాంప్రదాయక వ్యవస్థతో నిర్ధారిస్తుంటుందని వాదించారు. కులం ఆధారంగా రాజకీయ స్థానాలు కూడా నిర్ణయించబడ్డాయి. ఉదాహరణకి, బ్రాహ్మణులు రాజగురువులుగా నియమితులై కొన్ని హక్కులను అనుభవించారు. హట్టన్ (Hutton) వివరించినట్లుగా క్షత్రియులు రాజన్యులుగా లేక రాజులుగా రాజస్థానం పొందడంతో పాలనా యంత్రాంగాన్ని నియంత్రించజొచ్చారు. ఇంతకు ముందుమాదిరి గాకుండా యీనాడు ఒకరి కులం ప్రాతిపదికతో ప్రమేయం లేకుండానే ఆర్థిక, రాజకీయ రంగాలలో వివిధ స్థానాలు పొందగలిగే వీలుంది.

వ్యవస్థలో పైన తెలిపిన సడలింపు వున్నప్పటికీ వ్యక్తి సాధనవిషయంలో కొన్ని అవరోధాలు సృష్టించబడ్డాయి. కుల వ్యవస్థ వాస్తవానికి సమాజంలోని సభ్యులందరికీ సమానావకాశాలివ్వలేదు. సాంఘిక గతిశీలతకు మౌలిక అవసరాలైన విద్యాభ్యాసం, అనేక ఆర్థిక, సాంఘిక అవకాశాలు దిగువ కులాలకు అందకుండా నిరోధింపబడ్డాయి.

## 22.7.4 వలస, సాంఘిక గతిశీలత

స్థల గతిశీలత లేక, వసకు సాంఘిక గతిశీలతకు మధ్య సన్నిహిత సంబంధం వుంది. స్వతంత్ర పరిణామక్రమంగా వలస ఒకరి సాంఘిక, వృత్తి సంబంధిత గతిశీలతపై ప్రధానమైన ప్రభావం చూపుతుంది.

గణనీయమైన దూరం వరకు వ్యక్తుల తులనాత్మక శాశ్వత చలనాన్ని వలస అని నిర్వచించారు. (Encyclopaedia Vol. 10, p.286)

వలస గురించి జరిపిన వివిధ అధ్యయనాల ఆధారంగా డి.యస్. థామస్ (138), పీటర్‌సన్ (1961) కొన్ని సర్వసాధారణతలను సాధించారు. వలస విధానంలో సాధారణంగా యువతరం ప్రధాన భూమిక వహిస్తుంటారు. ఆకర్షణీయమైన నగర వాతావరణం వారి దృష్టి నాకట్టుకొని, పట్టణ ప్రాంతాలలో లభించే ఉద్యోగాలలో చేరేందుకు ఉద్యుక్తులు అవుతారు. ఒక్క వలస మాత్రమే అంతస్తు మార్పుకు దోహదపడదనే యిక్కడ చెప్పాలు. కొందరు గ్రామీణ వలసదార్లు తమకు ఉన్నత అంతస్తుకు చెందిన వృత్తులు చేపట్టేందుకు దోహదం చేసే నియత విద్య నేర్చిన తర్వాత నగరాలకు వలస పోవడం తరచు జరుగుతుంది. దీని పర్యవసానంగా వారు తమ తండ్రివృత్తి నుండి మళ్ళటమేగాక, తండ్రి చేసే వృత్తికంటే, ఉన్నతమైన ఉద్యోగాన్ని సంపాదించుకొంటారు. ఈ ప్రక్రియను ఊర్ధ్వ వృత్తిసంబంధిత గతిశీలత (Upward occupational mobility) అని పిలుస్తారు.

## 22.7.5 విషమస్తరీయ గతిశీలతకు ఇతర కారణాలు

సోరోకిన్ ననుసరించి సాంఘిక గతిశీలతకు గల కారణాలలో కొన్ని: (1959 పు. 346)

1. **జనాభాశాస్త్రపరమైన కారణాలు** (Demographic Factors) : జననాల సంఖ్య తగ్గడం లేదా, మరణాల సంఖ్య అధికం కావడం వల్ల ఉన్న వర్గాల పరిమాణం సన్నగిల్లవచ్చు లేదా, అది అంతరించవచ్చు. ఫలితంగా ఉన్నత వర్గాల స్థానాలను మధ్యతరగతి, దిగువ తరగతివారు భర్తీ చేస్తారు.

2. **తల్లితండ్రులకు, పిల్లకు మధ్య భిన్నత్వం** : తల్లిదండ్రు లకు, వారిపిల్లలకు మధ్య భిన్నత్వంకూడా ఊర్ధ్వ లేక అధో సాంఘిక గతిశీలతకు దోహదం చేస్తుంది. ప్రముఖులైన తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలు మామూలుకంటే అల్పస్థాయి సామర్థ్యం కలిగి ఉన్న సందర్భాలెన్నో ఈ వాస్తవాన్ని సమర్థిస్తున్నాయి. మరికొన్ని విషయాలలో సాధారణ మేధాశక్తిగల తల్లిదండ్రులకు అసాధారణ ప్రతిభాశాలురు పుట్టడంకూడా జరుగుతూంటుంది. ఉదాహరణకి, దిగువ తరగతి కుటుంబాన్నుండి వచ్చినప్పటికి అబ్రహం లింకన్ వంటి నాయకులు అత్యున్నత స్థాయిసాంఘిక, రాజకీయ స్థానాలు అధిష్టించగలిగారు. అటువంటివారు తమను తాము స్వయంగా చక్కదిద్దుకొని సాంఘిక స్థానాన్ని పొందే వ్యక్తులు.

3. **పరిసరాల మార్పు కూడా** విషమస్తరీయ సాంఘిక గతిశీలతకు దారి తీస్తుంది. ఉదాహరణకి కొత్తవి కనుగొడనం, ఉత్పత్తివిధానాలలో మార్పు, ముద్రలు, విశ్వాసాలు, ప్రమాణాలు, వేషధారణ విధానం, శాస్త్రీయ కళారంగాలు, రవాణా సాధనాలు,సామాజిక జీవనంలో ఏ రంగమైనా మార్పుకు గురై ఒక వ్యక్తుల సమూహాన్ని విధ్వంసం చేసి (అవరోహణ గతిశీలతకు దోహదం చేసి) మరొకదానిని ప్రోత్సహిస్తుంది. (ఆరోహణ గతిశీలత)

4. **వ్యక్తుల అస్తవ్యస్త సాంఘిక పంపిణీ కూడా** సాంఘిక స్తరాలలో విషమ స్తరీయత గతిశీలతకు కారణభూతమోతుంది.

ఏ సమాజంలోనైనా వారివారి ప్రతిభా, సామర్థ్యాలనుసరించి సభ్యుల పంపిణీ విషయంలో కొన్ని లోపాలు వుంటాయి. కొన్ని సార్లు తగిన అర్హతలు, ప్రతిభగలవారు వారికి తగిన స్థానాన్ని పొందేందుకు సాంఘికారోహణలో ఉన్నతస్థాయికి ఎదుగుతూంటే పరిస్థితులు ఆంటంకం కల్పిస్తుంటాయి.

వ్యక్తుల అస్తవ్యస్త పంపిణీ కొన్నిసార్లు శక్తివంతులైన ఆరోహక్కులతో కూడిన దిగువస్తరం ఉన్నత వర్గాలను త్రోసే ప్రయత్నంలో హింసాత్మక విప్లవంకూడా సంభవిస్తుంది. ఈ విధానం ఫలితంగా స్తరీకరణ వ్యవస్థలో ప్రజల వినూత్న సాంఘిక పునర్ పంపిణీ జరుగుతుంది.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

4. సాంఘిక గతిశీలతకు కారణాలేమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 22.8 సారాంశం

ఈ ఖండికలో మనం సామాజిక స్తరీకరణ అనే భావనను గురించి తెలుసుకున్నాం. వ్యక్తులు ఒక సాంఘిక స్థానం నుండి మరొక స్థానానికి మారే ప్రక్రియను సాంఘిక గతిశీలత అంటారు.సాంఘిక గతిశీలతలో ముఖ్యంగా రెండు తరహాలున్నాయి. సమస్తరీయ గతిశీలత, విషమస్తరీయ గతిశీలత. విషమస్తరీయ గతిశీలత రెండు విభిన్న దిశలలో జరుగుతుంది. సాంఘిక ఆరోహణ, సాంఘిక అవరోహణ. ఈ ఖండికలో సాంఘిక గతిశీలతకు కారణాలను గురించికూడా తెలుసుకున్నాం.

## 29.9 పదకోశం

సాంఘిక గతిశీలత : వ్యక్తులు ఒక సాంఘిక స్థానం నుండి మరొక స్థానానికి మారే ప్రక్రియను సాంఘిక గతిశీలత అంటారు.

సమస్తరీయ గతిశీలత : ఒక వ్యక్తి లేదా సాంఘిక వస్తువు ఒకే స్థాయిలో ఒక సాంఘిక సమూహం నుండి మరొక దానికి మరలటాన్ని యిది సూచిస్తుంది

విషమస్తరీయ సాంఘిక గతిశీలత : ఒక వ్యక్తి లేదా సాంఘిక వస్తువు ఒక సాంఘిక స్తరం నుండి మరొకదానికి మళ్ళడాన్ని యిది సూచిస్తుంది.

## 29.10 చదవదగిన గ్రంథాలు


1. Bernard Barber : Social Stratification: A Comparative Analysis of Structure and Process.
2. Bergel. : Social Stratificaton
3. Bendix & Lipset S.M. : Social Mobility in Industrial Society.
4. Dubey S.M. : Social Mobility Among the Professions: Study of the Professions in a Transitional Indian City
5. Goldhamer Herbert : 'Social Mobility' - International Encyclopaedia of the Social Sciences.
6. Sorokin P.A. : Social and Cultural Mobility
7. Srinivas M.N. : Social Change in Modern India
8. Dutta N.K. : Caste in India
9. Ghurye G.S. : Caste and Class in India
10. Hutton J.H. : Caste in India
11. Ogburn & Nimkoff : A Hand book of Socioloy

## 22.11 నమూనా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి

1. సాంఘిక గతిశీలత అర్థం నిర్వచించి, వృత్తి సంబంధిత గతిశీలతకు, సాంఘిక గతిశీలతకు భేదాన్ని వివరించండి
2. సాంఘిక గతిశీలతకు కారణాలను వివరించగలరు

II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి

1. వలస, సాంఘిక గతిశీలత మధ్య సంబంధాన్ని వివరించగలరు
2. సోరోకిన్ సూచించిన విషమస్తరీయ గతిశీలతకు కారణాలను వివరించండి

BRAOU

BRAOU

# ఖండం 9: కుటుంబం

భాగం 23: వివాహం, కుటుంబం, బంధుత్వం - రకాలు, లక్షణాలు

భాగం 24: వివాహం, కుటుంబం, బంధుత్వం, విధులు

BRAOU

BRAOU

# భాగం-23 : వివాహం, కుటుంబం, బంధుత్వం

## విషయక్రమం


23.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

23.1 పరిచయం

23.2 కుటుంబం అర్థం, నిర్వచనం

23.4 బంధుత్వం, అర్థం, నిర్వచనం

23.5 వివాహం, కుటుంబం, బంధుత్వం అనేవాటి పుట్టుక,

23.6 వివాహ నియమాలు

- 23.6.1 బహిర్వివాహం
- 23.6.2 అంతర్వివాహం
- 23.6.3 బహిర్వివాహానికి, అంతర్వివాహానికి చెందిన నియమాలు అధిగణనాత్మకంగానీ, విధాయకంగా గానీ వుంటూ వివిధ రకాల వివాహాలకు దారితీస్తాయి

23.7 వివాహాల రకాలు

- 23.7.1 దంపతి వివాహం
- 23.7.2 బహువివాహం
- 23.7.3 బహుభార్యాత్వం

23.8 కుటుంబాల రకాలు

- 23.8.1 సభ్యుల కూర్పు మీద ఆధారపడింది
- 23.8.2 అధికారం మీద ఆధారపడింది
- 23.8.3 వంశానుక్రమం మీద ఆధారపడింది
- 23.8.4 నివాస స్థల నియమాల మీద ఆధారపడింది
- 23.8.5 బంధుత్వం మీద ఆధారపడింది
- 23.8.6 వివాహపు రకాల మీద ఆధారపడింది

23.9 నివాస స్థల నియమాలు

- 23.9.1 పతి స్థానికం
- 23.9.2 పత్ని స్థానికం
- 23.9.3 ద్వంద స్థానికం
- 23.9.4 మాతుల స్థానికం
- 23.9.5 నూతన స్థానికం

23.10 బంధుత్వపు రకాలు

- 23.10.1 రక్త బంధుత్వం
- 23.10.2 వైవాహిక బంధుత్వం
- 23.10.3 ఏక శాఖీయ బృందాల రకాలు

23.11 వంశానుక్రమం


BRAOU

23.11.1 పితృ వంశానుక్రమం
23.11.2 మాతృ వంశానుక్రమం
23.11.3 ద్వంద్వ వంశానుక్రమం
23.12 బంధుత్వ స్థాయి
23.12.1 ప్రథమ బంధువులు
23.12.2 ద్వితీయ బంధువులు
23.12.3 తృతీయ బంధువులు
23.13 బంధుత్వపు ఆచారాలు
23.13.1 గౌరవ సంబంధాలు
23.13.2 వర్జ్య సంబంధాలు
23.13.3 పరిహాసపు సంబంధాలు
23.14 సారాంశం
23.15 పదకోశం
23.16 చదవదగిన గ్రంథాలు
23.17 నమూనా ప్రశ్నలు

## 23.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వివాహం, కుటుంబం, బంధుత్వం అనే సామాజిక వ్యవస్థల నిర్వచనాల్ని, అర్థాన్ని, రకాలను పరిచయం చేయుటం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- వివాహాన్ని నిర్వచించి దాని వివిధ రకాలను వివరించగలరు
- కుటుంబాన్ని నిర్వచించి, వివిధ రకాల కుటుంబాల్ని వివరించగలరు
- బంధుత్వాన్ని నిర్వచించి, వివిధ రకాల బంధువుల స్థాయిలను వివరించగలరు

B R A O U

## 23.1 పరిచయం

సామాజిక శాస్త్ర అధ్యయనంలో వివాహం, కుటుంబం, బంధుత్వం ఒక ముఖ్యమైన భాగాలు. ఈ మూడు వ్యవస్థలూ పరస్పరం గాఢంగా లంకింపబడి వున్నాయి; దేని అర్థాన్నీ, ప్రాముఖ్యాన్నీ పూర్తిగా గ్రహించాలన్నా, తక్కిన వ్యవస్థల గురించి పూర్తిగా తెలుసుకోక తప్పదు. కుటుంబ స్థాపనకు వివాహం ప్రాథమికమైనది; ఈ రెండింటివల్లనే సమాజంలో కనపడే అసంఖ్యాక బంధుత్వ సంబంధాలు యేర్పడుతాయి. బంధుత్వం, తన వంతుకు, వివాహ భాగస్తుల యెన్నికను నిర్ణయిస్తుంది. దీనికి కారణాలు తెలుసుకోవాలంటే, యీ మూడు వ్యవస్థలనూ సమగ్రంగా అధ్యయనం చేయాలి.

## 23.2 వివాహం అర్థం, నిర్వచనం

ఒక సామాజిక వ్యవస్థగా వివాహం సమాజంలో అనాదిగా వుంది; యీనాటి సమాజంలో అది మొత్తంమీద సర్వత్రా వుంది. అయితే, మానవ సమాజంలో వివాహం అవసరమైన వ్యవస్థగా పుట్టడానికి, కొనసాగడానికి కారణాలు యేమిటనే విషయంలో సామాజిక శాస్త్రజ్ఞుల మధ్య యేకాభిప్రాయం లేదు. వివాహం, కుటుంబాల పుట్టుకను తర్వాత చర్చిద్దాం. ముందు, వివాహానికి నిజమైన అర్థం యేమిటో

స్పష్టంగా తెలుసుకోవాలి. వివాహం సామాజిక ప్రాముఖ్యం, అర్థం, దాని నిర్వచనం తెలుసుకోవడం అవసరం.

వివాహం సార్వత్రికమైంది. కానీ, అది జరగేపద్ధతి, దాని ఉనికికి కారణాలు, దాని ప్రాముఖ్యం, ఒక సమాజంలో ఉన్నట్లు మరొక సమాజంలో లేవు. అందువల్ల, ఖచ్చితంగా చెప్పాలంటే, అన్ని రకాల మానవ వివాహాలకూ వర్తించే నిర్వచనం యేదీలేదు. మానవ వివాహ చరిత్ర మీద పలు సంపుటాలు రచించిన వెస్టర్‌మార్క్ నిర్వచనం ప్రకారం, వివాహమంటే స్త్రీ పురుషులమధ్య సంతానం కలిగిన తరువాతిదాకా నిలిచే దాదాపు చిరస్థాయి అయిన సంయోగం. మలినోస్కీ (Malinowski) వివాహాన్ని పిల్లల ఉత్పత్తి, పోషణ కోసం చేసుకునే ఒప్పందంగా నిర్వచించినాడు. తమ పరస్పర సంబంధాలలో భర్తకూ, భార్యకూ గల హక్కులను, బాధ్యతలనూ, సౌకర్యాలనూ నిర్వచించే నియమ, నిబంధనల సముదాయం వివాహమని లండ్‌బెర్గ్ (Lundberg) అంటాడు. సంతానోత్పత్తి కోసం సమాజంచేత ఆమోదింపబడిన స్త్రీ పురుష సంయోగంగా కూడా వివాహం నిర్వచింపబడింది.

ఈ అన్ని అభిప్రాయాలలోను వివాహం సమాజంచేత ఆమోదింపబడిన స్త్రీ పురుష సంయోగంగా పరిగణింపబడింది. వివాహ భాగస్తులలో ఒకరి మరణంవల్లగానీ, విడాకుల వల్లగానీ విచ్ఛిన్నమైతే తప్ప, ఈ సంయోగం శాశ్వతమైనదిగా గ్రహింపబడింది. వివాహం సామాజికంగా ఆమోదింపబడిన స్త్రీ పురుష సంయోగంగా పరిగణింపబడినందువల్ల, వివాహ వ్యవస్థ ద్వారా మాత్రమే కుటుంబం నెలకొల్పబడుతుంది. కాబట్టి, వివాహం పితృత్వ, మాతృత్వాలకు అనుమతిగా కూడా గ్రహింపబడింది. అవివాహితులైన తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలు సామాజికంగా అంగీకరింపబడరు. అందువల్ల, కుటుంబ నిర్మాణానికి వివాహాన్ని ప్రాతిపదికగా పరిగణించవచ్చు. ఇవి రెండూ విడదీయరాకుండా కలిసి వుంటాయి; ఎందుకంటే, మానవ సంతానోత్పత్తికి, పిల్లల పెంపకానికి చెందిన వాస్తవాలవల్లా, పిల్లలు తమ తల్లిదండ్రుల మీద దీర్ఘకాలం ఆధారపడడం వల్లా, పిల్లలకు దీర్ఘకాలంతల్లిదండ్రుల సంరక్షణా శిక్షణా అవసరమైనందువల్ల వివాహ వ్యవస్థ ఉత్పన్నమైంది. మాతృత్వ పితృత్వాలతో దాంపత్య సమ్మేళనమే వివాహం. వెస్టర్‌మార్క్ అన్నట్లు, వివాహం వేర్లు కుటుంబాలలో వున్నాయిగానీ, కుటుంబం వేర్లు వివాహంలో లేవు.

సమాజ దృష్టిలో, కామ భావానికి మాతృత్వ పితృత్వ భావానికి తోడుగా- వివాహం సమాజ ఆమోదముద్రను పొందుతుంది. చట్టబద్ధమైన ఒప్పందం అవుతుంది. భార్యాభర్తల మధ్యా, తల్లిదండ్రులకూ పిల్లకూ మధ్యాగల సంబంధాలను నిర్వచిస్తుంది. అది బహిరంగంగా, గంభీరమైన పద్ధతిలో జరగాలి. ఒకోసారి మతం ఆశీస్సులను పొందాలి.

కనుక, భార్యాభర్తల పాత్రలను నిర్వహిస్తారనే ఉద్దేశంతో ఒక స్త్రీతోగాని, అనేక స్త్రీలతోగానీ ఒక పురుషుని, లేదా అనేక పురుషుల సామాజికంగా ఆమోదింపబడిన సంయోగంగా వివాహాన్ని మనం నిర్వచించవచ్చు. అది పరస్పర బాధ్యతలూ, హక్కులూ యిమిడి వున్న ప్రత్యేక రకమైన వ్యక్తిగత సంబంధం. అది ప్రధానంగా కామ సంబంధాలను క్రమబద్ధం చేసే మార్గం. అది కుటుంబ నిర్మాణానికి మౌలికమైన వ్యవస్థ.

అందువల్ల, వివాహ సమస్యను యింకా చర్చించే ముందు, సమాజానికి మౌలికమైన మరొక అంశం గురించి, అంటే కుటుంబం గురించి మనం కొంత తెలుసుకోవడానికి ప్రయత్నించాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. వివాహాన్ని నిర్వచించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

B R A O U

## 23.3 కుటుంబం అర్థం నిర్వచనం

కుటుంబమనేది సమాజ నిర్మాణంలో మౌలికమైన Unit గుంపుగా పరిగణింపబడుతున్నది. ప్రపంచమంతటా అన్ని సమాజాలలోనూ కుటుంబం ఏదో ఒక రూపంలో కనిపిస్తుంది. పైన చర్చించినట్లు, స్త్రీ పురుషులిద్దరి మధ్యగానీ, యింకా ఎక్కువ మంది మధ్యగాని వివాహబంధం కుటుంబ నిర్మాణానికి పునాదిగా వుంది. ఈ బంధం కుటుంబంలోని సభ్యుల సంఖ్యను పెంచడానికి తోడ్పడుతుంది. ఇది సామాజికంగా గుర్తింపుపొందింది. కుటుంబం సమాజంలో అత్యంత స్వల్పమైన, అత్యంత సన్నిహితమైన బృందం.

కానీ, కుటుంబానికి సర్వ సమగ్రమైన ఒకే ఒక నిర్వచనం కనిపెట్టడం సులభమైన పనికాదు. సామాజిక శాస్త్రజ్ఞులు కుటుంబానికిచ్చిన నిర్వచనాలలో కొన్ని చూస్తే ఈ విషయం మీకు స్పష్టమౌతుంది. కుటుంబమంటే వివాహబంధం చేత గానీ, రక్తబంధం చేతగానీ, దత్తత చేతగానీ ఏకమై, ఒకే గృహంలో నివశిస్తూ, భార్య, భర్త, తల్లి, తండ్రి కొడుకు, కూతురు, సోదరుడు, సోదరి అనేక తమతమ సామాజిక పాత్రలలో పరస్పర చర్యల వల్లగానీ, సంభాషణల వల్లగానీ ఒక సమష్టి సంస్కృతిని సృష్టించే వ్యక్తుల బృందమని బర్గెస్,లాక్ అనే వాళ్లు నిర్వచించినారు. సంతానోత్పత్తికి, పిల్లల పెంపకానికి తగినంత ఖచ్చితంగా, చిరస్థాయిగా వుండే స్త్రీ పురుష సంబంధం చేత నిర్ణయింపబడిన బృందమని కుటుంబాన్ని మెక్ఐవర్ నిర్వచించినారు. కుటుంబమంటే ఎవరి పరస్పర సంబంధాలు రక్త బాంధవ్యం మీద ఆధారడినాయో, అందువల్ల ఎవరుపరస్పర బంధువులౌతారో ఆ వ్యక్తుల బృందమని కింగ్‌స్లే డేవిస్ అభిప్రాయపడినాడు. భర్త, భార్య, పిల్లలు - వీళ్ళ చేత ఏర్పడిన జీవశాస్త్రీయ సామాజిక యూనిట్టును కుటుంబమని ఎలియట్ మెరిల్ అన్నారు. అమెరికా జనాభా లెక్కల బ్యూరో ప్రకారం, కుటుంబమంటే రక్తం ద్వారాగానీ, వివాహం ద్వారాగానీ, దత్తత ద్వారాగానీ సంబంధం కలిగి, కలిసి నివసించే యిద్దరు, లేక అంతకంటే ఎక్కువ మంది వ్యక్తుల బృందం.

ఈ విధంగా, కుటుంబమనేది భార్యాభర్తల కామ సంబంధానికి సంస్థా రూపమిచ్చే జీవశాస్త్రీయ యూనిట్ అది సమాజంలోని అత్యంత స్వల్పమైన, అత్యంత సన్నిహితమైన బృందంగా పరిగణింపబడుతున్నది.

కుటుంబమంటే సమష్టి నివాసమూ, ఆర్థిక సహకారమూ, ప్రత్యుత్పత్తి అనే లక్షణాలుగల సామాజిక బృందమని మర్‌డాక్ (Murdock) అంటాడు. కుటుంబానికి, వివాహానికి మధ్య భేదం వుందంటూ అతను వివాహాన్ని కుటుంబంలోపల కామ సహచర్యంగల వయస్కుల జంట మధ్యగల సంబంధం చుట్టూ యేర్పడిన ఆచారాల సముదాయమని అంటాడు. అతని అభిప్రాయం ప్రకారం, వివాహం ఆ సంబంధాన్ని నెలకొల్పుకునే పద్ధతిని, అంతమొందించే పద్ధతిని, ఆ సంబంధంలోపల వుండవలసిన మామూలు ప్రవర్తననూ, పరస్పర బాధ్యతలనూ, సభ్యుల మీద గల అంగీకృత నిర్బంధాలనూ నిర్ణయిస్తుంది.

ఆ విధంగా వివాహమూ, కుటుంబమూ ఒకదానితో ఒకటి గాఢంగా లంకింపబడి వున్నాయి. అంతేకాదు, మానవ వివాహం సక్రమ సంతానాన్ని సముచితంగా పెంచడానికి వీలు కలిగించే సంబంధాలు మాత్రమేగాక, భార్యాభర్తల బంధు బృందాలమధ్య శాసనపర నైతిక, సాంఘిక, ఆర్థిక లంకెను నెలకొల్పే వ్యవస్థగా కూడా సార్వత్రికంగా గుర్తింపబడింది.

కనుక, బంధుత్వాన్ని పరిశీలించడం చాలా ముఖ్యం. అందువల్ల, వివాహాన్ని, కుటుంబాన్ని అధ్యయనం చేసేటందుకు మనం మొదట బంధుత్వం అర్థాన్నీ, ప్రాముఖ్యాన్ని గ్రహించాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

**2.** కుటుంబాన్ని నిర్వచించండి.

..............................................................................................................

..............................................................................................................

BRAOU

## 23.4 బంధుత్వం అర్థం, నిర్వచనం

బంధుత్వమనేది వాస్తవమైన రక్త బాంధవ్యం మీద గానీ, కల్పితమైన రక్త బాంధవ్యం మీదగానీ ఆధారపడిన సామాజిక సంబంధం. ఆ విధంగా తల్లీ, పిల్లా బంధువులు, సంబంధం ప్రత్యక్షంగా కనిపించనప్పుడు, యెవరో ఒక సుదూరపు వంశపూర్వీకునిద్వారా తమకు పరస్పర సంబంధం వుందని కొందరు వ్యక్తులు నమ్మితే, ఆ వ్యక్తులుకూడా బంధువులుగా పరిగణింపబడతారు. ఈ మాట గిరిజన సమాజానికి యింకా బాగా వర్తిస్తుంది. సమకాలిక సమాజంలో, ఒకే పూర్వీకుని వంశంలో పుట్టినవాళ్ళు బంధువులుగా లెక్కింపబడతారు.

బంధుత్వ వ్యవస్థ కుటుంబంలాగ ఒక బృందం కాదు. వివాహంలాగ వ్యవస్థా రూపం పొందిన నియమాల సముదాయం కూడాకాదు. అది అల్లిబిల్లిగా, శాఖోపశాఖాలుగా ఉన్న సంక్లిష్ట బంధాలచేత వ్యక్తులకు ఒకరికొకరికి అనుబంధించే సంబంధాల వ్యవస్థ అని ముర్డాక్ నిర్వచించినాడు. ఇతర బంధాల నుండి విడిపోయిన కొద్ది బంధుత్వపు బంధాల వ్యక్తులను కేంద్ర కుటుంబంలాంటి సామాజిక బృందాలుగా ఏకం చేయవచ్చు.

అందువల్ల బంధుత్వమనేది మనుషులను ఒకటిగా బంధించే ప్రత్యుత్పత్తి మీద ఆధారపడిన అత్యంత మౌలికమైన బంధంగా పరిగణింపబడుతున్నది. రక్త సంబంధం అన్ని రకాల బంధాలకంటే ఎక్కువగా మనుషులను బంధిస్తుంది. ఈ సంబంధాన్ని రక్త బంధుత్వమంటారు. మనిషి జీవితంలో మరొక సంబంధం కూడా చాలా ముఖ్యమైంది వుంది. అది వివాహం ద్వారా ఏర్పడుతుంది. దాన్ని వైవాహిక బంధుత్వమంటారు. అది సామాజికంగాగానీ, శాసనరీత్యాగానీ నిర్వచింపబడిన వివాహ సంబంధం చేత ఏర్పడుతుంది. రక్త బంధుత్వాన్నీ, వైవాహిక బంధుత్వాన్నీ తరువాత మరింత వివరంగా చర్చిద్దాం. ఇక్కడ నొక్కిచెప్పవలసిందేమిటంటే ఈ బంధాలకు ఇతర రకాల సంబంధాలకంటె ఎక్కువ సామాజిక గుర్తింపువుంది. ఉదాహరణకు దత్తపుత్రుని సొంత బంధువులాగా చూస్తారు. ఆదిమ సమాజాలలో, ప్రత్యుత్పత్తి వ్యవస్థలో తండ్రి పాత్ర స్పష్టంగా తెలియనప్పుడు, ప్రత్యేక సాంఘిక కర్మలు ఆచరించే ఏ వ్యక్తి అయినా బిడ్డయొక్క తండ్రిగా పరిగణింపబడతాడు. ఒక స్త్రీకి చాలామంది భర్తలను అనుమతించే వివాహ నియమాలుగల సమాజాలకు యిది ప్రత్యేకంగావర్తిస్తుంది. ఈ రకాల వివాహాలను గురించి చెప్పేటప్పుడు యీ విషయాన్ని వివరంగా చర్చిద్దాం.

## 23.5 వివాహం, కుటుంబం, బంధుత్వం అనేవాటి పుట్టుకా, ప్రాముఖ్యమూ

మనం పైన చర్చించినట్లు, వివాహం, కుటుంబం, సన్నిహిత సంబంధం కలిగి, ఒకదానిమీద ఒకటి ఆధారపడతాయి. అందువల్ల కుటుంబం పుట్టుకను గురించిగానీ, వివాహం పుట్టుకను గురించిగానీ చేసే ఊహాగానంలో రెండు అంశాలు చేరుతాయి. ఇక్కడ ఊహాగానమనే మాట ఎందుకు వాడవలసి వచ్చిందంటే, వివాహ, కుటుంబాల వాస్తవమైన పుట్టుకను గురించి సామాజిక శాస్త్రజ్ఞులలో ఏకాభిప్రాయం లేదు.

సమాజం గురించి ఆలోచించిన మేధావులలో మొదటివాళ్ళు అరిస్టాటిల్, ప్లేటో, ఒక పురుషునికీ, ఒక స్త్రీకి జరిగే వివాహం మీద ఆధారపడిన పితృస్వామిక కుటుంబం మొట్టమొదటి రకం కుటుంబమని వాళ్ళు గట్టిగా నమ్మినారు. కుటుంబంలో అధికారంగల వ్యక్తి తండ్రి.

తరువాత మోర్గన్ (Morgan), స్పెన్సర్ (Spencer) లాంటి పరిణామవాదులు వచ్చినారు. వాళ్ళు వివాహ, కుటుంబాల పుట్టుకను పరిణామ పద్ధతిలో వ్యాఖ్యానించడానికి ప్రయత్నించినారు. మొట్టమొదటి సామాజిక వ్యవస్థ నియమరహితమైందనీ, దానిలో స్త్రీ పురుషుల మధ్య ఎలాంటి

BRAOU

నిర్బంధాలూ లేని కామ సంబంధాలు అనుమతింపబడేవనీ పిల్లలు బృందం యొక్క పిల్లలుగా పరిగణింపబడేవాళ్ళనీ వాళ్ళువాదించినారు. మొట్టమొదటి సమాజంలో, ఆధునిక కాలంలో మనం గ్రహించే అర్థంలో, ఎలాంటి రూపం గల వివాహమూలేదనీ, దాని ఫలితంగా ఎలాంటి రూపంగల కుటుంబమూ లేదనీ పరిణామ వాదులు నొక్కిచెప్పడానికి ప్రయత్నించినారు.

పిల్లలను తల్లి పెంచేది. పెరిగే పిల్లకు తమ మౌలిక అవసరాలు తీర్చే తల్లి మాత్రమే తెలుసు. తండ్రిఎవరో తెలియదు. ప్రత్యుత్పత్తి ప్రక్రియలో తండ్రిపాత్ర కూడా తెలియదు. అందువల్ల, మొట్ట మొదటి సమాజాలకు కుటుంబంతో, పోలిక అంటూ ఎలాంటిదైనా వుంటే, అది తండ్రికి ఎలాంటి ప్రాముఖ్యమూ లేని మాతృ కేంద్రిత కుటుంబం.

కానీ, మానవ జాతి పురోగమించే కొద్దీ పురుషునిలో ఆస్తి వాంఛ పెరిగింది. అతను తన భార్య, తన పిల్లలు అని ఆలోచించడమూ, వాళ్ళను తన ఆస్తిగా పరిగణించడం కూడానూ ప్రారంభమైంది. ఈ దశలో ఏక పురుష ఏక స్త్రీ సంబంధమూ, పితృ కేంద్రిత కుటుంబమూ ప్రారంభమైనాయి. కొన్ని సమాజాలలో, పురుషునికి అనేక భార్యలు వుంటే, అతని ప్రతిష్ట పెరిగేది. అందువల్ల అతను ఒకరికంటె ఎక్కువ మంది భార్యలను కలిగి వుండడం ప్రారంభించినాడు. ఇది మరొకరకమైన వివాహ పద్ధతికి దారితీసింది. బహు భార్యాత్వం (Polygamy) అనే దానికి దీన్ని వివాహపు రకాల కింద చర్చిద్దాం.

అయినా, మానవుడు యెల్లప్పుడూ యేక వివాహిగానే- అనగా ఒక పురుషుడు ఒక స్త్రీని పెండ్లాడే స్థితిలోనే- వుండినాడనీ, వుంటాడనీ, వెస్టర్ మార్క్ (Westermark) అభిప్రాయపడినాడు. నియమరహిత్యమూ, బహు వివాహములాంటి రకాలన్నీ తాత్కాలిక దశలనీ, మామూలు వివాహ వ్యవస్థలో చేరవనీ అతను అంటాడు.

బ్రిఫాల్ట్‌లాంటి (Briffoult) ఇతర మేధావుల అభిప్రాయంలో, తల్లి పాత్ర యెల్లప్పుడూ తండ్రి పాత్రకంటే ముఖ్యమైనదిగా వుండింది; అందువల్ల మాతృ కేంద్రిత కుటుంబాలు మొదటి రకం పితృ కేంద్రిత కుటుంబమనే రకం తదనంతర పరిణామమే.

కుటుంబం పుట్టుకను గురించి వివిధ అభిప్రాయాలువున్నందున, ఆధునిక సామాజిక శాస్త్రజ్ఞులు ఈ అంశాన్ని అంతగా పట్టించుకోవడం లేదు. మొట్టమొదటి కుటుంబరూపం యేదైనప్పటికీ, వివాహ వ్యవస్థ ద్వారా మానవుని జీవశాస్త్రీయ అంతర్ ప్రేరణలను తృప్తిపరిచే మౌలిక సామాజిక యేకకంగా కుటుంబమనేది యెల్లప్పుడూ వుండిందని అందరూ అనుకుంటున్నారు. సంస్థా రూపం పొందిన వివాహ నియమాలు,నెలకొల్పబడిన కుటుంబపు రకమూ ఆనాటి సాంఘిక సాంస్కృతిక వాతావరణంమీద ఆధారపడి వుంటాయి; అందువల్ల అవి ఒక కాలంలో ఉన్నట్లు మరొకకాలంలోనూ, ఒక స్థలంలో వున్నట్లు మరొక స్థలంలోనూ వుండవు.

కనుక, మనం వివాహ, కుటుంబాల పుట్టుకను గురించి మితిమీరిన వివరాలలోకి పోకుండా, సమాజం మనుగడకు వీటి అవసరం ప్రాణసమానమైనదని చెప్పవచ్చు. వివాహం కుటుంబ నిర్మాణానికి మౌలికమైంది; స్త్రీ పురుష సంబంధానికి సామాజిక గుర్తింపు లభించేది వివాహమనే ప్రాణభూతమైన సామాజిక వ్యవస్థ ద్వారానే.

మానవుడు సంఘ జీవి అనేది మీకు తెలిసే వుంటుంది. మానవుడు యేకాంతంలో జీవించడు, జీవించలేడు. మనిషి పుట్టినప్పుడు తన మౌలిక అవసరాలు- శారీరక అవసరాలూ, సామాజిక అవసరాలు- తీరడానికి తన తల్లిదండ్రులమీద ఆధారపడతాడు. అందువల్ల, స్థిరమైన సంస్థ యేదీ లేకపోతే ఆ అవసరాలు తీరడం సాధ్యకాదు. వివాహ వ్యవస్థ ద్వారా కామ సంబంధాలలో యేదో ఒక క్రమపద్ధతి నెలకొల్పబడుతుంది; కుటుంబం ద్వారా వ్యక్తి తనకు అనేక విధాల సాయంచేసే బంధువుల బృందాన్ని విస్తృతపరచుకుంటాడు. వ్యక్తికి కుటుంబ సభ్యులుకాక, యితర బంధువులు అతన్ని అవసరాలలో ఆదుకొనే రెండవ రక్షణ దుర్గంగా పరిగణింపబడతారు. చావు, పెండ్లి, పిల్లల పుట్టుకలాంటి శుభాశుభ సందర్భాలలో వ్యక్తి తన బంధువుల సాయం ఆపేక్షిస్తాడు. ఈనాటి సమాజంలో బంధువులపట్ల

BRAOU

యీ వైఖరి క్షీణిస్తున్నమాట నిజమే! బంధువుల గురించి యెవరూ అంతగా పట్టించుకోవడం లేదు. అయినప్పటికీ, వ్యక్తికి బంధువుల ప్రాముఖ్యాన్ని తక్కువగా అంచనా వేయకూడదు. వివాహం, కుటుంబం, బంధుత్వం అనే వాటిక్రియలను గురించి చెప్పేటప్పుడు దీన్ని గురించి మరింత వివరంగా చర్చిద్దాం.

## 23.6 వివాహ నియమాలు

వివాహమనేది కామ సంబంధాలలో యేదో ఒక క్రమపద్ధతిని యేర్పాటు చేస్తుంది. వివాహ నియమాలు లేకపోతే సమాజంలో పూర్తిగా గందరగోళమూ, అవ్యవస్థా ఏర్పడి, మనిషికి రక్త బంధువులెవరో, యితరులెవరో తెలుసుకోవడం అసాధ్యమౌతుంది. సామాజిక శాస్త్రజ్ఞులు 'వరుస తప్పిన కామ సంబంధం' (ఇన్సెస్ట్) అనేదాన్ని- అంటే, సన్నిహిత బంధువుతో కామ సంబంధాన్ని నివారించేందుకు, వివాహ భాగస్తులను ఎంచుకోవడంలో కొన్ని నిర్బంధాలు విధించబడినాయి. వివాహ భాగస్తులను ఎంచుకోవడంలో కొన్ని పరిమితులు విధించడానికి యితర కారణాలు కూడా ఉన్నాయి. వివాహ నియమాలు రెండు రకాలుగా వున్నాయి. బహిర్వివాహమనేదానికి వర్తించేవీ, అంతర్వివాహమనేదానికి వర్తించేవి.

### 23.6.1 బహిర్వివాహం

**బహిర్వివాహమంటే సామాజికంగా నిర్ణయించబడిన బృందానికి వెలుపల వివాహమాడే పద్ధతి.** మొత్తంమీద బహిర్వివాహమనేది అన్ని సమాజాలలోనూ వుండే వావి వరుసల నిషేధాలకు అనుగుణంగా వుంది. ఈ నిషేధం. పైన చెప్పినట్లు, కేంద్ర కుటుంబ సభ్యుల మధ్య వివాహాన్ని, దరహం మీద కామ సంబంధాలనూ నిషేధిస్తుంది. ప్రాచీన యీజిప్టులు యేకోదరుల వివాహం వుండేది. కానీ యిది మినహాయింపు. ఈ మేరకు బహిర్వివాహం యెందుకుందంటే, కుటుంబమనేది వ్యవస్థీకృతమైనది గనుకా, కుటుంబ సభ్యులు నిర్దిష్ట స్థాయిలు కలిగి ఒకరిపట్ల ఒకరు నిర్దిష్ట పద్ధతిలో ప్రవర్తిస్తారు గనుకా, వావి వరుసల నిషేధాలు లేకపోతే, వివిధ స్థాయిల మధ్యా, పాత్రలమధ్యా, సంబంధాల మధ్యా గందరగోళం ఏర్పడుతుంది.

అంతేకాక, మనుషులు సామాజిక సంఘీభావాన్ని పెంపొందించే సంపర్కాలనూ, సంబంధాలనూ నెలకొల్పుకోడానికి బహిర్వివాహం వీలు కలిగిస్తుంది. అది సమాజంలోని సభ్యులను, సమైక్యపరిచే బంధాలను పెంచుతుంది.

ఉత్తర భారతదేశంలో ఒక గ్రామానికి చెందిన వయస్కుడు అదే గ్రామానికి చెందిన వయస్కురాలిని వివాహం చేసుకోరాదు. ఎందుకనగా ఒక గ్రామాన్నంతా కలిపి ఒక యూనిట్‌గానూ, ఒక గ్రామానికి చెందిన ప్రజలందరూ ఒకే కుటుంబానికి చెందినవారిగానూ వారు భావించెదరు. అంతే కాకుండాభారతీయ సంప్రదాయన్ననుసరించి సగోత్ర వివాహం నిషిద్ధము. ఒక గోత్రమునకు చెందిన వారంతా తండ్రి తరఫున రక్త సంబంధికులుగా భావింతురు. కావున ఒకే గోత్రమునకు చెందినవారంతా భాతృ సంబంధము కలిగి ఉందురు.

బహిర్వివాహం బంధువర్గాన్ని పెంచటమే కాక సమూహాన్ని క్రమబద్ధం చేయటానికి దోహదం చేస్తుంది.

### 23.6.2 అంతర్వివాహం

అంతర్వివాహం అనగా సమాజపరంగా ఒకే సమూహానికి చెందిన వ్యక్తి అదే సమూహానికి చెం... వ్యక్తిని వివాహం చేసుకొనుట. ఉదా: ఒకే వర్గమునకు, ఒకే కులమునకు లేదా తెగకు చెం... వ్యక్తిని వివాహమాడుట అంతర్వివాహంలో వారి సమూహము నుండి తప్ప ఇతర సమూ... నుండి వివాహమాడుట నిషిద్ధము. అంతర్వివాహమును సమర్థించుటకు కారణాలు 1) సమూహము నిష్కళంకముగా కొనసాగుట 2) సాదర్శ్యస్వభాం కలిగి వుండుట. 3) సమూహం సంఖ్యాపరంగా

పెద్దదిగా ఉండుట. 4) సమైక్యత 5) సమూహ సంపద అదే సమూహంలో వుండేటట్లు జాగ్రత్త తీసుకొనుట. కొన్ని సమూహాల్లో ముఖ్యంగా గిరిజన సమూహాల్లో వారికి తెలియని క్రొత్త వ్యక్తులంటే వారికి గల భయంవారిని ఇతరసమూహాల నుండి జీవిత భాగస్వాములను ఎన్నుకోనివ్వదు. భారతీయులు కులం నిష్కళంకముగా ఉండాలనే ఉద్దేశ్యంలో అంతర్వివాహాన్ని ప్రోత్సహిస్తారు. ఈ కారణంగా నేడు కూడా కొన్ని భారతీయ తెగలు కులాంతరవివాహాలను వ్యతిరేకిస్తున్నాయి. అంతే కాక స్థానపరమైన (Territory), భాషావరమైన కారణాలు వివిధ సమూహాల మధ్య భావ ప్రసారాలకు అవరోధం కలిగిస్తూ అంతర్వివాహంను ప్రోత్సహిస్తున్నవి.

బహిర్వివావాహానికి, అంతర్వివాహానికి చెందిన నియమాలు అధిగణనాత్మకంగాగాని, విధాయకంగాగానీ వుంటూ, ఈ క్రింది రకాల వివాహాలకు దారి తీస్తాయి. అధిగణన అంటే నిర్దిష్ట బంధువర్గంలో తమకు నచ్చిన వాళ్ళను వివాహ భాగస్తులుగా ఎంచుకోవడం. విధాయక మంటే అలాంటి బంధువులలో ఒకరినే విధిగా పెండ్లాడడం.

1) మేనరికపు వివాహం (Cross Cousin Marriage)

2) జ్ఞాతి వివాహం (Parallel Cousin Marriage)

3) దేవర వివాహం (Levirate)

4) భార్యాభగినీ వివాహం (Sororate)

మరొక విధంగా చెప్పాలంటే, ఈ రకాల వివాహాలలో వ్యక్తులు ఫలానా బంధువులను మాత్రమే పెండ్లాడాలని నిర్బంధింపబడవచ్చు. లేదా బంధువులలో తమకు ఇష్టమైన వాళ్ళను ఎంచుకోవచ్చు.

**మేనరికపు వివాహం** (Cross Cousin Marriage)

మేనరికపు వివాహమంటే సోదరీసోదరుల పిల్లలు చేసుకునే వివాహం. ఉదాహరణకు ఒక పురుషుడు తన మేనమామ కూతురునుగానీ, మేనత్త కూతురునుగానీ పెండ్లి చేసుకుంటే అది మేనరికపు వివాహం. యిలాంటి వివాహం జరిగి తీరాలని ఒకోసారి పట్టుబట్టుతారు. అప్పుడు మనిషికి మేనరికపు వివాహం చేసుకోవడం తప్ప గత్యంతరం వుండదు. పెద్ద ఓలి (కన్యాశుల్కం)- ముఖ్యంగా గిరిజన సమాజాలలో- చెల్లించకుండా తప్పించుకునేటందుకూ, ఆస్తిని కుటుంబంలోనే నిలుపుకునేటందుకూ మేనరికపు వివాహం యేర్పడిందని తరచుగా చెప్తుంటారు. లెవిస్ట్రాస్ అన్నట్లు, బృందంయొక్క సంఘీభావాన్ని పటిష్టపరచడంకూడా దాని ప్రధాన ప్రయోజనం. భారతదేశంలో దక్షిణాది రాష్ట్రాలలో మేనరికపు వివాహాలు యిటీవలిదాకా యెక్కువగాకోరుకోబడేవి. ఇటీవలి సంవత్సరాలలో విద్య, ఆస్తిలాంటి యితర అంశాలు యెక్కువ ప్రాముఖ్యం పొందినందుకు వ్యక్తులు మేనరికానికి వెలుపల వివాహాలు చేసుకుంటున్నారు.

**జ్ఞాతి వివాహం**(Parallel Cousin Marriage)

అన్నదమ్ముల పిల్లలు, లేదా అక్కాచెల్లెళ్ళ పిల్లలు చేసుకునే పెండ్లి జ్ఞాతి వివాహం. ఉదాహరణకు ఒక పురుషుడు తన తల్లి సోదరి కూతురునుగానీ, తన తండ్రి సోదరుని కూతురునుగానీ పెండ్లాడితే, అది జ్ఞాతి వివాహమౌతుంది. అరబ్బులలో పురుషునికి జ్ఞాతిని పెండ్లాడే హక్కు వుందనీ, ఆమెను అతనికివ్వకపోతే రక్తపాతం జరగవచ్చుననీ అంటారు.

**దేవర వివాహం (దేవరుడు-భర్త సోదరుడు)**(Levirate)

భర్త మరణిస్తే అతని సోదరుని పెండ్లాడే పద్ధతిని దేవర వివాహమంటారు. వంశనామాన్నీ, ఆస్తినీ నిలుపుకోడానికీ, మరణించినవారి భార్యకూ, పిల్లకూ రక్షణ యిచ్చేటందుకూ యీ పద్ధతి కోరుకోబడుతుంది.

BRAOU

**భార్యా భగినీ వివాహం (భగిని-సోదరి)(Sororate)**

భార్య మరణిస్తే ఆమె సోదరిని పెండ్లాడే పద్ధతిని భార్యాభగినీ వివాహమంటారు. ఇది ప్రధానంగా ఓలి యివ్వకుండా తప్పించుకునేటందుకూ, అలాగే పిల్లల రక్షణకొరకూ.

దేవర వివాహమూ, భార్యా భగిని వివాహమూ రెండు విషయాలను నొక్కిచెప్తాయి. కుటుంబాల మధ్యగల పరస్పర బాధ్యతలను అంగీకరించడాన్ని, వివాహమనేది యిద్దరు వ్యక్తుల మధ్యగల సంబంధం మాత్రమే కాక అంతకంటె యెక్కువగా రెండు కుటుంబాల మధ్యగల సంబంధమని గుర్తించడాన్నీ.

ఈ విధంగా యీ అధిగణనాత్మక వివాహాలూ, విధాయక వివాహాలూ వివాహ భాగస్థులను యేరుకోడానికిగల పరిధిని పరిమితపరుస్తాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

3. బహిర్వివాహం అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

4. అంతర్వివాహం అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 23.7 వివాహాల రకాలు

వివాహాలు మూడు రకాలు. 1) దంపతి వివాహం, 2) బహు వివాహం, 3. బహుభర్తృత్వం.

### 23.7.1 దంపతి వివాహం

వివాహ భాగస్థుల సంఖ్యనుబట్టి వివాహాలను దంపతి వివాహమూ, బహు వివాహమూ అని వర్గీకరించవచ్చు. దంపతి వివాహమంటే ఒక పురుషుడు ఒక స్త్రీని పెండ్లాడే పద్ధతి. యిలాంటి సంయోగాన్ని ప్రపంచమంతా అంగీకరించింది. ప్రపంచంలోని అన్ని సమాజాలు యీరకమైన వివాహాన్ని కోరుకుంటాయి; యెందుకంటే కుటుంబ సామరస్యాన్ని నిలుపుకునేటందుకూ, ఆస్థి విభజనను పరిమితపరిచేందుకూ, పిల్లల అనుభూతులకు తగిన భద్రత సమకూర్చేటందుకూ.

ఆర్థిక దృష్టితో కూడా దంపతి కుటుంబాలను కోరుకుంటారు. కొన్ని సమాజాలలో పురుషునికి అనేక భార్యలు అనుమతింపబడినప్పటికీ, అతను ఒక భార్యను మాత్రమే కోరుకుంటాడు. సమకాలిక సమాజాలలోని అత్యధిక భాగంలో దంపతి వివాహం మామూలు విషయంగా వుంది.

### 23.7.2 బహు వివాహం

ఒక మనిషికి అనేక భార్యలుగానీ, అనేక భర్తలుగానీ వుండే పద్ధతిని బహు వివాహమంటారు. అనగా యీ పద్ధతిలో ఒకవ్యక్తికి ఒకేసమయంలో ఒకరికంటె యెక్కువమంది భర్తలు వుంటారు. బహు వివాహంలో రెండురకాలు వున్నాయి. 1) బహుభార్యాత్వం, 2) బహు భర్తృత్వం.



BRAOU

బహు భార్యాత్వమంటే ఒకే సమయంలో ఒకరికంటె యెక్కువమంది స్త్రీలను పెండ్లాడడం, ప్రాచీన భారతదేశంలో యిది వ్యాప్తిలో వుండేది- అప్పుడు రాజులకు వివిధ కులాల స్త్రీలను పెండ్లి చేసుకోవడానికి అనుమతి వుండేది. అయినా, అలాంటి వివాహం యీనాడు అనుమతింపబడదు. ముస్లిం పురుషులకు ఒకేసారి నలుగురు స్త్రీలను వివాహమాడడానికి అనుమతి వుంది. దీనికి కారణాలు వాళ్ళ ప్రవక్త నిర్ణయించినాడు. అయినా,ముస్లిం పురుషులందరూ ఒక స్త్రీకంటె యెక్కువ మందిని పెండ్లాడడంలేదు. భారతదేశంలోనూ, యితరచోట్లా గణ సమాజాలలో బహు భార్యాత్వం కనిపిస్తుంది. అక్కడ స్త్రీలు పురుషుల ఆస్తిగా పరిగణింపబడతారు- యెంతమంది భార్యలు వుంటే అంత ప్రతిష్ఠ వుంటుంది మగవానికి.

పురుషుల సంఖ్యకంటే స్త్రీలసంఖ్య యెక్కువగా వున్నప్పుడు సాధారణంగా బహుభార్యాత్వం ఉత్పన్నమౌతుంది. పురుషులు అధిక సంతానాన్ని కోరుకునే సమాజాలలో కూడా బహుభార్యాత్వం ఆచరణలో వుంటుంది. వైవిధ్యం కావాలనే వాంఛ కూడా బహు భార్యాత్వానికి దారి తీస్తుంది. పొలం పనిలో తోడ్పడడానికి, పిల్లలను పెంచడానికి అనేక భార్యలు అవసరమైనందున పురుషులు అనేక స్త్రీలను పెండ్లాడుతారు.

అయినా, అతి తరచుగా భార్యల మధ్య అసూయా, శత్రుత్వమూ వుంటాయి. భర్త తన భార్యలనందరినీ సమానమైన ప్రేమతో చూడనప్పుడు యిది మరీ నిజం. అయితే, మొదటి భార్యను ప్రధానమైన భార్యగా చూడడమూ, మళ్ళీ పెండ్లి చేసుకోడానికి మొదటి భార్య అనుమతి తీసుకోవడమూలాంటి కొన్ని నియమాలద్వారాయివి తగ్గిపోతాయి. ఒకోసారి సపత్నులు అక్కాచెల్లెళ్లు కావచ్చు. అప్పుడాబహుభార్యాత్వం భగినీ బహు భార్యాత్వ (Sororal Polygyny) మౌతుంది. అక్కాచెల్లెళ్ళ మధ్య కొంత సర్దుబాటు వుంటుంది గనుక, అసూయలూ, జగడాలూ తగ్గుతాయి.

## 23.7.3 బహు భర్తృత్వం (Polyandry)

ఒక స్త్రీ ఒకే సమయంలో ఒక పురుషునికంటే యెక్కువమందిని పెండ్లాడే పద్ధతిని బహు భర్తృత్వమంటారు. భర్తలందరూ అన్నదమ్ములైతే, అది భ్రాతృ బహు భర్తృత్వ ( Fraternal Polyandry) మౌతుంది. దక్షిణ భారతదేశంలోని తోడాలు అనే గిరిజనులలో యీ పద్ధతి కనిపిస్తుంది. అయితే భర్తలు సోదరులుగా వుండితీరాలనే నియమం లేదు. బహు భర్తృత్వమనే వివాహరూపం బహుభార్యాత్వానికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది- బీదరికమంటే పురుషులు యెక్కువమంది భార్యలను పోషించలేకపోవటం. ఈ బృందాలలో పురుషులు దీర్ఘకాలంపాటు యింటికి దూరంగా వుండవలసి వుంటుంది. అప్పుడు భార్యకూ పిల్లకూ యితర భర్తలు భద్రతా, రక్షణా సమకూరుస్తారు. పైన చెప్పినట్లు, బహుభర్తృత్వం అమలులో వుండే సమాజాలలో బిడ్డయొక్క నిజమైన తండ్రి యెవరో తెలియదు. కాబట్టి నిర్దిష్ట కర్మను ఆచరించే పురుషుడు సమాజం దృష్టిలో ఆ బిడ్డకు తండ్రి అవుతాడు. ఉదాహరణకు తోడాలలో బిడ్డ పుట్టే స్థలానికిబయట యే భర్త అయినా విల్లూ, అమ్మూ పెట్టవచ్చు, అతను ఆ బిడ్డకూ, మరొక పురుషుడు అదే కర్మను ఆచరించేవరకూ పుట్టే యితర బిడ్డలకూ తండ్రిగా పరిగణింపబడతాడు.

ఆ విధంగా, కుటుంబ ఆస్తిని నిలుపుకోడానికి, కుటుంబ సంఘీభావాన్ని కాపాడుకోవడానికి కొన్ని సమాజాలలో బహు భర్తృత్వం అమలులో వుంది.

### బృంద వివాహం (Group Marriage)

ఇది మరొకరకమైన వివాహం. పలువురు పురుషులు పలువురు స్త్రీలను పెండ్లాడే యీ పద్ధతి అన్నింటికంటె మొదటి వివాహరూపమని తొలి రచయితలు సిద్ధాంతీకరించినారు. ఇది బహు భర్తృత్వంకంటె అరుదుగా వుంది. బ్రెజిల్‌లోని కైంగాంగులలో యిది అక్కడ అక్కడ కనిపిస్తుంది.

వివాహం యేదో ఒక రూపంలో మానవ సమాజంలో సర్వత్రా వుంది. ఒకే ఒక మినహాయింపు దక్షిణ భారతదేశంలోని నాయర్లలో వుంది. ఖచ్చితమైన అర్థంలో వివాహమనేది కనీసం

BRAOU

గతంలో,వాళ్ళలోలేదు. వివాహ కర్మ జరిగిన తర్వాత మూడు రోజులకు పెండ్లికొడుకు భార్యను వదిలిపెట్టి పోయేవాడు. యే పురుషులతోనైనా కామ సంబంధాలు పెట్టుకునే స్వేచ్ఛ ఆ స్త్రీకి వుండేది. కానీ ఆమెకు పుట్టే పిల్లలకు మొదటి భర్తే తండ్రిగాపరిగణింపబడేవాడు. పిల్లలను తల్లి సోదరులు సంరక్షించేవాళ్ళు. వివాహం సార్వత్రికమైనదనే నియమానికి యిది మినహాయింపు గనుక ఈ ఉదాహరణ యిచ్చినాము. కానీ, నాయర్లలో కూడా ఈ ఆచారం వేగంగా తగ్గిపోతున్నది. కనుక, వివాహం దాదాపు సార్వత్రికమైందని మనం చెప్పవచ్చును. (వివాహాల రకాల చర్చల నుండి కుటుంబాల రకాలకు పోదాం. కుటుంబం కూడా వివాహాల రకాలమీదా, యితర నిర్ణాయకాంశాలమీదా ఆధారపడి వుంది).

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

5. వివాహాలలోవివిధ రకాలేవి?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 23.8 కుటుంబాల రకాలు

కుటుంబాల రకాలు సభ్యులకూర్పు మీద, అధికారం మీద, వంశానుక్రమం మీద నివాస స్థల నియమాలమీద, బంధుత్వం మీద, వివాహపురకాల మీద ఆధారపడతాయి.

### 23.8.1 సభ్యుల కూర్పు మీద ఆధారపడి

సభ్యుల కూర్పును ఆధారంగా చేసుకొని కుటుంబాన్ని కేంద్రిక కుటుంబం, విస్తృత కుటుంబం, సంయుక్త కుటుంబం అని మూడురకాలుగా విభజింపవచ్చు.

**కేంద్రిక కుటుంబం** (Nuclear Family)

కేంద్రక కుటుంబం సార్వత్రికమైన సామాజిక బృందం. మర్డాక్ అన్నట్లు, యీనాడు అమలులో ఉన్న యేకైక కుటుంబ రూపంగాగానీ, మరింత సంక్లిష్టమైన కుటుంబ రూపాలు యేర్పడడానికి ప్రాతి పదిక అయిన మేలిక యేకంగాగానీ, యిది మనకు తెలిసిన ప్రతి సమూహంలోనూ విలక్షణమైన, బాగా ఉపయోగకరమైన బృందంగా వుంది. కేంద్రక కుటుంబం భార్యాభర్తలతోనూ, పిల్లతోనూ కూర్చబడిన చిన్న బృందం. ఆస్తి హక్కుల్లో ప్రతిఫలించే వ్యష్టివాదపు; పెరుగుదలా; వ్యక్తిగత సంతోషమూ, స్వీయ సాఫల్యమూ అనే సార్వత్రిక సాంఘిక భావాలూ; భౌగోళిక, సామాజిక చలనశీలతా- యీ అన్నిటి ఫలితంగా యీ రకంకుటుంబం ఏర్పడింది. కేంద్రిక కుటుంబంయొక్క దృఢత్వం యెక్కువగా భార్యాభర్తల మధ్యగల ప్రణయాకర్షణమీదా, సాహచర్యం మీదా, తల్లిదండ్రులకూ పిల్లకూ మధ్యగల ప్రేమబంధం మీదా ఆధారపడుతుంది. అయితే పిల్లలు పెరిగేకొద్దీ యీ బంధం బలహీనపడవచ్చు. వాళ్ళకు వివాహాలైనప్పుడు వాళ్ళు వేరు కుటుంబాలు పెట్టుకోవచ్చు.

దీని ఫలితంగా కుటుంబం మళ్ళీ రెండు రకాలుగా వుండవచ్చు. వ్యక్తి పుట్టే కుటుంబం మొదటిది దానిలో ఆ వ్యక్తీ, ఆ వ్యక్తియొక్క తల్లిదండ్రులూ, అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్ళూ వుంటారు. రెండవది వివాహానంతరం వ్యక్తి యేర్పరచుకొనే సంతానోత్పాదక కుటుంబం, దానిలో వ్యక్తీ, ఆ వ్యక్తిని పెండ్లాడిన మరొక వ్యక్తీ, ఆ యిద్దరి సంతానమూ వుంటారు.

**విస్తృత కుటుంబం** (Extended Family)

విస్తృత కుటుంబంలో రెండుగానీ, యింకా యెక్కువగానీ కేంద్రక కుటుంబాలు వుంటాయి. యీ కేంద్రక కుటుంబాలు పితృసంతాన సంబంధాన్ని విస్తృతపరచడం ద్వారా అనుబంధింపబడి వుంటాయి. అంటే తల్లిదండ్రుల కేంద్రక కుటుంబానికి పెండ్లైన పిల్లల కేంద్రక కుటుంబాలు కలయుటం ద్వారా.

BRAOU

**సమష్టి కుటుంబం (Joint Family)**

సమష్టి కుటుంబం కూడా ఒక విధమైన విస్తృత కుటుంబమే, అయితే యింకా పెద్దది. దానిలో పలువురు అన్నదమ్ముల కుటుంబాలూ, వాళ్ళ పిల్లల కుటుంబాలూ చేరి వుంటాయి. అందరికీ సమష్టి నివాసమూ, సమష్టి పొయ్యీ, సమష్టి ఆస్తి, సమష్టి కుటుంబ దేవతారాధనా మొదలైనవి వుంటాయి. సాధారణంగా ఒక యింట్లో నివసిస్తూ, ఒక పొయ్యిమీద వండిన తిండితింటూ, సమష్టి ఆస్తి కలిగి, సమష్టి కుటుంబ దేవతారాధనలో పాల్గొంటూ, నిర్దిష్ట రకానికి చెందిన బంధువులుగా పరస్పర బాంధవ్యంగల మనుషుల బృందమని సంయుక్త కుటుంబాన్ని కార్వే (Karve) నిర్వచించారు. ఈరకం కుటుంబాలు క్షీణిస్తూ, కేంద్రక కుటుంబాలకు స్థానం యిస్తున్నాయి.

## 23.8.2 అధికారం మీద ఆధారపడింది

మరొక కుటుంబ వర్గీకరణ అధికారం మీద ఆధారపడింది- అనగా కుటుంబాన్ని నియంత్రించేదీ, కుటుంబం మీద పెత్తనం చేసేదీ యెవరు అనేదానిమీద ఆధారపడింది. అలాంటి ఒక కుటుంబం పితృస్వామిక కుటుంబం దానిలో అధికారం పురుష సభ్యుల చేతుల్లో వుంటుంది. అధికారమంతా పురుషులలో అందరికంటె పెద్దవాడు నిర్వహిస్తాడు. స్త్రీలలో అందరికంటె పెద్దది అధికారం నిర్వహించే కుటుంబం మాతృస్వామిక కుటుంబం. మాతృస్వామిక కుటుంబంలో స్త్రీయొక్క సోదరులలో పెద్దవాడు కూడా ఆమె పిల్లల సంరక్షణ బాధ్యత వహిస్తూ, అధికారం చెలాయించవచ్చు. మొత్తం మీద ప్రపంచమంతటా వున్నవి పితృస్వామిక కుటుంబాలు.

## 23.8.3 వంశానుక్రమం మీద ఆధారపడింది

వంశానుక్రమాన్ని బట్టి కుటుంబం పితృవంశీయంగాగానీ, మాతృ వంశీయంగాగానీ వుంటుంది. వంశానుక్రమం తండ్రిద్వారా జరిగితే అది పితృ వంశీయం, తల్లిద్వారా జరిగితే అది మాతృ వంశీయం. భారతదేశంలో ఖాసీ అనే జాతివాళ్ళు మాతృ వంశీయులు. కానీ, సాధారణంగా కుటుంబాలు పితృ వంశీయమైనవి. ఆ కుటుంబాలవాళ్ళు తండ్రియొక్క వంశనామం స్వీకరించి తండ్రి వంశంయొక్క సంతతిగా పరిగణింపబడతారు. వంశానుక్రమం వ్యక్తిని నిర్దిష్ట బంధువులకు అనుబంధించే సాంస్కృతిక నియమం.

## 23.8.4 నివాస స్థలం మీద ఆధారపడింది

నివాస స్థలాన్నిబట్టి కుటుంబం పతిస్థానికంగానూ వుండవచ్చు. పత్నీ స్థానికంగానూ వుండవచ్చు. వివాహం తర్వాత పెండ్లికూతురు పెండ్లికొడుకుతోనూ, అతని తల్లిదండ్రులతోనూ కలిసి జీవించడానికిపోతే, అది పతి స్థానిక కుటుంబం, అలా కాక, పెండ్లికొడుకు పెండ్లి కూతురుతోనూ, ఆమె తల్లిదండ్రులతోనూ కలిసి జీవించడానికి పోతే, అది పత్నీ స్థానిక కుటుంబం.

పితృస్వామిక కుటుంబాలు సాధారణంగా పితృవంశీయంగానూ, పతిస్థానికంగానూ ఉంటాయి. మాతృస్వామిక కుటుంబాలు సాధారణంగా మాతృవంశీయంగానూ, పత్నీ స్థానికంగానూ వుంటాయి.

## 23.8.5 బంధుత్వం మీద ఆధారపడింది

లింటన్ చెప్పినట్లు కుటుంబ వివాహ ప్రాతిపదికమీద (రక్తేతర బంధుత్వం మీద) గానీ, రక్త బంధుత్వంమీదగానీ నిర్మింపబడవచ్చు. రక్త బంధుత్వపు కుటుంబంలో రక్త బంధువుల కేంద్రకమూ, దానిచుట్టూ వాళ్ళ వివాహ భాగస్తుల అంచూ వుంటాయి. అన్నదమ్ములూ, అక్కా చెల్లెళ్లూ ఆ కుటుంబంలో కేంద్రకంగా వుంటారు. నాయర్ కుటుంబం రక్తబంధుత్వపు కుటుంబానికి అచ్చమైన ఉదాహరణంగా వుండేది. దీనికి భిన్నంగా, వివాహపుకుటుంబంలో భార్యాభర్తలూ, వాళ్ళపిల్లలూ కేంద్రకంగా వుంటూ, బంధువులు అంచుగా చుట్టూ వుంటారు.

BRAOU

### 23.8.6 వివాహపు రకంమీద ఆధారపడింది

మళ్ళీ, వివాహపు రకాన్నిబట్టి, కుటుంబం దంపతి కుటుంబంగానూ వుండవచ్చు. బహు వివాహ కుటుంబంగానూ వుండవచ్చు. కుటుంబంలో ఒక పురుషుడూ, పలువురు భార్యలూ వుంటే అది బహుభార్యత్వ కుటుంబం. దానికి భిన్నంగా, ఒక స్త్రీ పలువురుభర్తలూ వుంటే, అది బహు భర్తృత్వ కుటుంబం. కుటుంబంలో శాంతి, సామరస్యాల స్థాపనకు అవసరమైన అధికారం యెవరి చేతుల్లో వుంది అనేదాన్నిబట్టి, ఈ రకాల కుటుంబాలలో ఒక్కొక్క దాని నిర్మాణం ఒక్కొక్క విధంగా వుంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

6. కుటుంబాలను అధికారం మీద ఆధారపడి యెన్ని రకాలుగా విభజించవచ్చును?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

## 23.9 నివాస స్థల నియమాలు

కుటుంబం గురించి సరైన అవగాహన కావాలంటే, నివాస స్థల నియమాలను అర్థం చేసుకోవడం అవసరం. కనుక యీ భాగంలో, అమలులో వున్న కొన్ని నివాసస్థల నియమాలను చర్చిద్దాం. మనం పైన చర్చించినట్లు, వావి వరుసల నిషేధం, అనగా నిర్దిష్ట బంధువుల మధ్య కామ సంబంధాలు కూడవని నిషేధం, అత్యంత సార్వత్రికమైన సమాజ నియమాలలో ఒకటి. వావి వరుసల నిషేధపు పర్యవసానంగా, వివాహ భాగస్తులలో కనీసం యెవరో ఒకరు తాను పుట్టిన యిల్లు వదిలి మరొక యింటికి పోవాలి. (నాయర్ కుటుంబం మొక్కటే దీనికి మినహాయింపు). భార్యాభర్తలు యెక్కడ నివసించవలసిందీ నిర్ణయించే పద్ధతిని నివాసస్థల నియమమంటారు.

మౌలిక నివాస స్థల నియమాలు అయిదు ఉన్నాయి.

### 23.9.1 పతిస్థానిక నివాసం

పతిస్థానిక నివాసమంటే, వివాహానంతరం వధూవరులు వరుని తల్లితండ్రులతో కలిసి తమ నివాసం నెలకొల్పుకోవాలనే నియమం. అంటే వరుడు తన స్థలం వదలడు. అతను వధువును తన వెంట తెచ్చుకుంటాడు. యీ పద్ధతి భారతదేశంలో సాధారణం.

### 23.9.2 పత్నీ స్థానిక నివాసం

పత్నీ స్థానిక నివాసమంటే వివాహమైన జంట పెండ్లి కూతురు తల్లిదండ్రులతో కలిసి జీవించాలనే నియమం. యీ పద్ధతి గణ సమాజాలలో యెక్కువగా అమలులో వుంది. అస్సాంలోని గారోలూ, ఖాసీలూ యీ పద్ధతిని అనుసరిస్తారు.

### 23.9.3 ద్వంద్వ స్థానిక నివాసం

ఈ నియమం ప్రకారం పెండ్లయిన జంట వరుని తల్లిదండ్రులతోగానీ, వధువు తల్లిదండ్రులతో గానీ కలిసి తమ నివాసం ఏర్పరచుకోవచ్చు. ఆర్థిక కారణాలవల్ల కొత్త దంపతులను ఒక బృందం పోషించలేనట్టి సమాజాలలో యీ పద్ధతి కనిపిస్తుంది.

BRAOU

### 23.9.4 మాతుల స్థానిక నివాసం

ఈ నియమం ప్రకారం వధూవరుల వరుని మేనమామతో కలిసి జీవించడానికి పోతారు. ఇది మెలనీసియాలోని దోబువాన్ జాతిలో కనిపిస్తుంది. ఆ జాతిలోని నియమం ప్రకారం వధూవరులు ఒక సంవత్సరం వధువు తల్లిదండ్రుల యింట్లోనూ, ఒక సంవత్సరం వరుని మేనమామ యింట్లోనూ మార్చి మార్చి నివసించాలి. ఇది పత్నీ స్థానిక నివాసాల సమ్మేళనం.

### 23.9.5 నూతన స్థానిక నివాసం

వధూవరులు విడిగా తమ సొంత నివాసం నెలకొల్పుకోడానికి సమాజ నియమాలు అనుమతించి నప్పుడు, దాన్ని నూతన స్థానిక నివాసమంటారు. ఇది అత్యధిక భాగం అమెరికా కుటుంబాలలోనూ, యీనాడు పలు భారతీయ కుటుంబాలలోనూ కనిపిస్తుంది.

సాధారణంగా అన్ని సమాజాలలోనూ కొత్త దంపతులు నియమాలను అనుసరిస్తారని అనుకోవచ్చు. కానీ, నిర్ణీత పద్ధతి నుండి వైదొలగడం అరుదుగా లేదు. భారతదేశంలో పతి స్థానిక నివాసం మామూలు పద్ధతి అయినప్పటికీ, ఒకోసారి పత్నీ స్థానిక నివాసమూ, అంతకంటే తరచుగా నూతన స్థానిక నివాసమూ కనిపిస్తాయి.

స్త్రీలు భూముల సొంతదారులుగా వుంటూ వ్యవసాయపు పనిలో ప్రాముఖ్యపు పాత్ర వహించే టట్టిసుస్థిర వ్యవసాయ సమాజాలలో పత్నీ స్థానికం నివాసం యెక్కువగా కనిపిస్తుంది. వేట, యుద్ధం లాంటి వాటిలోలాగ పురుషుల పెత్తనం ముఖ్యమైనట్టి సమాజాలలో పతి స్థానిక నివాసం యెక్కువగా అమలులో వుంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

7. నివాస స్థల నియమాలేమిటి?

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

## 23.10 బంధుత్వపు రకాలు

ఇంతకు ముందు బంధుత్వపు అర్థాన్ని చర్చించినాం. ఇప్పుడు బంధుత్వానికి చెందిన కొన్ని అంశాలను చర్చిద్దాం. మొదట బంధుత్వపు రకాలను చర్చిద్దాం. రెండు రకాల బంధుత్వపు బంధాలు సర్వత్రా గుర్తింపబడినాయి. ఒకటి రక్త బంధుత్వమూ, మరొకటివైవాహిక బంధుత్వమూ.

### 23.10.1 రక్త బంధు బృందం

రక్త బంధు బృందంలోని సభ్యులు రక్త బంధుత్వపు బంధాలచేత పరస్పరం అనుబంధింపబడి వుంటారు. అంటే, రక్త బంధుత్వం ద్వారా వాళ్లు ఒకరికొకరు బంధువులౌతారు. అందు వల్ల, కుటుంబంలో, వివాహం ద్వారా బయటి నుండి కుటుంబంలోకి తేబడిన సభ్యులు తప్ప, తక్కిన వాళ్ళందరూ రక్త బంధువులు, ఆ విధంగా, భార్య బయటి సభ్యురాలు అవుతుంది. గానీ రక్త బంధు వుగాదు; యెందుకంటే, వావి వరుసల నిషేధం రక్త బంధువుల వివాహం జరగకుండా నివారిస్తుంది. భార్య వైవాహిక బంధు బృందమనే రెండవ రకం బంధుత్వానికి చెందుతుంది.



BRAOU

## 23.10.2 వైవాహిక బంధు బృందం

వివహం ద్వారా వైవాహిక బంధుత్వం కలుగుతుంది. ఒక వ్యక్తి వివాహమాడినప్పుడు, అది యిద్దరు సభ్యుల సంయోగం మాత్రమేగాక, అంతకంటే యెక్కువగా అది రెండు కుటుంబాల సంయోగం. అందువల్ల ఒకవివాహం జరిగిన వెంటనే రెండు కుటుంబాలనూ లంకించే బంధుత్వాల మొత్తం గొలుసు ఒకటి సృష్టింపబడుతుంది. పైన చెప్పినట్లు, వివాహ భాగస్తుల యెంపికకు గొప్ప ప్రాముఖ్యం వుంది; యెందుకంటే, అదిరెండు కుటుంబాలనూ, వాటి బంధువులనూ లంకించి దగ్గరకు తెస్తుంది.

## 23.11 వంశానుక్రమం

వంశానుక్రమమనేది ఒక వ్యక్తి పుట్టిన వెంటనే ఆ వ్యక్తిని నిర్దిష్ట బంధు బృందంతో అనుబంధించే సాంస్కృతిక నియమం. కేంద్రక కుటుంబంలోపల వివాహం జరగకుండా భావి వరుసల నిషేదం నివారిస్తుంది. గనుక తల్లికీ, తండ్రికీ ఒకే బంధువులు వుండరు. శిశువు తన తల్లిదండ్రులిద్దరి బంధువులతోనూ అనుబంధింపబడితే బంధువుల సంఖ్య పెరిగి, మితిమీరిన పరిమాణానికి చేరుతుంది అందువల్ల, బంధు బృందపు పరిమాణాన్ని తగ్గించడం అవసరమనిపిస్తుంది. దీనిని సాధించడానికి తల్లిదండ్రుల బంధు బృందాల సభ్యులలో కొందరిని తొలగించవలసివుంది. యీ పని చేయడానికి, మర్డాక్ ప్రకారం, మూడు ప్రధాన మార్గాలున్నాయి. అవి మూడు ప్రాథమిక వంశానుక్రమ నియమాలౌతాయి.

### 23.11.1 పితృ వంశానుక్రమం

ఈ వంశానుక్రమ నియమంలో తల్లి బంధు బృందం విసర్జింపబడి, శిశువు తన తండ్రియొక్క రక్త బంధు బృందానికి మాత్రమే అనుబంధింపబడుతుంది.

### 23.11.2 మాతృవంశానుక్రమం

ఇక్కడ తండ్రి బంధు బృందం తొలగింపబడి, శిశువు తల్లి బంధు బృందానికి అనుబంధింపబడుతుంది.

### 23.11.3 ద్వంద్వ వంశానుక్రమం

బంధువుల సంఖ్యను తగ్గించేటందుకు యీ నియమం తండ్రియొక్క బంధు బృందపు సభ్యులను కొందరినీ తల్లియొక్క బంధు బృందపు సభ్యులను కొందరినీ తొలగించి, ఉభయ పార్శ్వాలనుండి ఎంచుకోబడిన సభ్యుల బృందంతో శిశువును అనుబంధిస్తుంది. ఒకోసారి కొన్ని సమాజాలు రెండు వంశానుక్రమ నియమాలనూ కలిపి పితృవంశానుక్రమాన్నీ, మాతృ వంశానుక్రమాన్నీ మార్చిమార్చి ఉపయోగిస్తాయి. ఉదాహరణకు, బ్రెజిల్‌లోని అనినాయె జాతిలో స్త్రీలకు మాతృ వంశానుక్రమమూ, పురుషులకు పితృ వంశానుక్రమమూ వర్తిస్తాయి.

పితృవంశానుక్రమమూ, మాతృ వంశానుక్రమమూ మార్చిమార్చి కాక రెండింటినీ కలిపివర్తింపజేస్తే, దాన్ని ద్వంద్వ వంశానుక్రమమంటారు. ఈ సందర్భంలో వ్యక్తి ఒకే సమయంలో తండ్రియొక్క పితృవంశీయ బంధువర్గంతోనూ, తల్లియొక్క మాతృ వంశీయ బంధువర్గంలోనూ అనుబంధింపబడతాడు.

ద్వంద్వ వంశానుక్రమమూ, సాంకేతికంగా సాజాత్యులనబడుతూ వాడుకలో బంధువులనబడే బంధు వర్గాలు వుండడమూ- యివి రెండూ దరహం మీద యీనాటి సమాజానికి లక్షణాలుగా ఉన్నాయి. నీవు మీ తల్లియొక్కా, తండ్రియొక్కా దగ్గరి బంధువులను నీ బంధువులుగా పరిగణిస్తూ నీవాళ్ళనుగా చూస్తూ వుండాలి. ఉదాహరణకు మీ పితామహుడూ, మాతామహుడూ యిద్దరూ నీకు సమాన ప్రాముఖ్యంకలిగి, సమాన సన్నిహితంగా వుండవచ్చు. అలాగే మీ తండ్రి సోదరుడూ, తల్లిసోదరుడూ, అలాగే మరి కొందరూ వుండవచ్చు. వాళ్ళ బంధుత్వపు పేర్లు వేరువేరుగా వుండవచ్చు. కానీ ద్వంద్వ వంశానుక్రమ నియమంద్వారా వాళ్ళు నీకు అనుబంధింపబడి వుంటారు.

BRAOU

తరువాత వంశాన్ని (Lineage) చర్చిద్దాం. వంశమనేది యేదో ఒక యేక వంశానుక్రమ నియమంచేత ఉత్పన్నమైన రక్త బంధు బృందం. తమ పరస్పర బంధుత్వాన్ని నిర్దిష్ట వృక్షపు అంకెల పరంపరద్వారా వాస్తవంగా నిరూపించగలవాళ్లు మాత్రమే దానిలో చేరుతారు.

ఒక యేక వంశానుక్రమ బంధు బృందపు సభ్యులు తమ పరస్పర బంధుత్వాన్ని వాస్తవంగా నిరూపించజాలక, తామందరూ ఒక వాస్తవ పూర్వీకునియొక్క, లేదా కల్పితపూర్వీకునియొక్క సంతతికి చెందినట్లు అంగీకరించడం మాత్రమే జరిగితే, ఆ బృందాన్ని గోత్రమంటారు. గోత్రంలో పలు వంశాలు వుంటాయి.

రెండు గోత్రాలుగానీ, యింకా యెక్కువ గానీ కేవలం ఆనవాయితీగా యేక వంశానుక్రమ బంధుత్వాన్ని గుర్తిస్తే, అలా యేర్పడిన బృందాన్ని గోత్ర కూటమి అంటారు.

ఒకసమాజంలో రెండు గోత్ర కూటమ్ములు మాత్రమే వుండి, ప్రతి వ్యక్తీ యేదో ఒక దానిలో సభ్యుడైతే, ఆ ద్విధా విభజనను ద్విశాఖ అంటారు.

వివిధ యేక వంశానుక్రమ బృందాలను ఇక్కడ మనం వివరంగా చర్చించడం లేదు. వాటిని గురించి మీరు సామాజిక మానవ శాస్త్రంలో తెలుసుకుంటారు. కానీ, ఆ పదాలతో మీకు పరిచయం కావాలిగనుక, అవి యిక్కడ ప్రస్తావించబడినాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

8. వంశానుక్రమం అంటే ఏమిటి?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

9. ద్వంద్వ వంశానుక్రమము అంటే ఏమిటి?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 23.12 బంధుత్వ స్థాయి

ప్రతి వ్యక్తి తన కుటుంబంలోని వివిధ సభ్యులతో ఒక బంధుత్వ బంధాల పరంపర ద్వారా బంధింపబడి వుంటాడు. ఈ బంధాల ద్వారా వ్యక్తికి కొందరు సభ్యులు దగ్గరి బంధువులుగానూ, ఇతరులు దూరపు బంధువులుగానూ పరిగణింపబడతారు.

### 23.12.1 ప్రథమ బంధువులు

పైన చెప్పినట్లు ప్రతి వ్యక్తీ తన మామూలు జీవితకాలంలో మొదట తాను పుట్టిన జన్మ కుటుంబానికీ, తరువాత తన వివాహానంతరం తాను నెలకొల్పే సంతానోత్పాదక కుటుంబానికి చెందుతారు. ఈ రెండుకుటుంబాలకు చెందిన సభ్యులందరినీ ప్రథమ బంధువు అంటారు. అంటే ఒక వ్యక్తి తన జన్మ కుటుంబంలోని తల్లి, తండ్రి, అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్ళూ, తన సంతానోత్పాదక

కుటుంబంలోని భార్యా (లేక భర్తా), పిల్లలూ ప్రథమ బంధువులౌతారు. అందువల్ల ఆ వ్యక్తి యీ బంధువులు అతి సన్నిహిత బంధువులౌతారు.

### 23.12.2 ద్వితీయ బంధువులు

వ్యక్తియొక్క యీ ప్రథమ బంధువులలో ప్రతివొకరికీ సహజంగా సొంత ప్రథమ బంధువు ఉంటారు. వాళ్లు ఆ వ్యక్తి ద్వితీయ బంధువులౌతారు. అంటే, యే వ్యక్తికైనా తన తండ్రిప్రథమ బంధువైతే, ఆ తండ్రికి అతని తండ్రి ప్రథమ బంధువౌతాడు; అప్పుడు మొదటి వ్యక్తికి తన తండ్రి తండ్రి ద్వితీయ బంధువౌతాడు. ఆ విధంగా, ఏ వ్యక్తికైనా అతని తల్లి సోదరుడూ, తండ్రిసోదరీ, భార్య తండ్రీ, కొడుకు భార్యా అందరూ ద్వితీయ బంధువులౌతారు.

### 23.12.3 తృతీయ బంధువులు

మూడవ వర్గానికి చెందిన బంధువులను తృతీయ బంధువులంటారు. వీళ్లు వ్యక్తియొక్క ద్వితీయ బంధువుల ప్రథమ బంధువులు. ఉదాహరణకు ఒక వ్యక్తికి అతని మాతామహుడూ పితామహుడూ ద్వితీయ బంధువులౌతారు. ఆ ద్వితీయ బంధువుల సోదరులు తృతీయ బంధువులౌతారు.

ఈ విధంగా, బంధుత్వ బంధాలను పలు స్థాయులదాకా గుర్తించవచ్చు. అయితే, యితర వర్గాలకు చెందిన బంధువులందరూ మామూలుగా దూరపు బంధువులనే పేరుకిందకి వస్తారు.

బంధుత్వ బంధాల ఫలితంగా బంధువుల మధ్యా సాంస్కృతిక రూపంగల బంధుత్వాల సముదాయం ఏర్పడుతుంది. నిర్దిష్ట బంధువులను పిలవడానికి బంధు వాచకాలు వాడుకలోకి వస్తాయి. యీ బంధు వాచకాలు (బంధుత్వాన్ని సూచించే పదాలు) తరచుగా బంధువులపట్ల మనకుగల వైఖరిని ప్రతిబింబిస్తాయి. ఉదాహణకు, కొన్ని సమాజాలలో తండ్రి సోదరునికీ, తల్లి సోదరి భర్తకూ ఒకేమాట (చిన్నాయన, పెదనాయన) వాడుతారు. ఆ ఇద్దరిపట్లా ఒకే విధమైన గౌరవమున్నట్లు యిది తెలుపుతుంది.

## 23.13 బంధుత్వపు ఆచారాలు

బంధువుల మధ్యగల కొన్ని ప్రవర్తన నమూనాలను యిక్కడ ప్రస్తావించాలి. వీటిని మామూలుగా బంధుత్వపు ఆచారాలనే మాటలకింద వర్గీకరిస్తారు. సాధారణ బంధుత్వపు ఆచారాలలో గౌరవ సంబంధాలు, వర్జ్య సంబంధాలూ, పరిహాసపు సంబంధాలూ వున్నాయి. గౌరవ సంబంధాలంటే నిర్దిష్ట బంధువులపట్ల గౌరవం చూపడం, కుటుంబంలోని పెద్దవాళ్ళ సమక్షంలో వ్యక్తిప్రవర్తించే తీరులో- పెద్దవాళ్ళువచ్చినప్పుడు లేచి నిలబడడంలాంటి చర్యలలో- యీ గౌరవం ప్రతిబింబిస్తుంది. వర్జ్య సంబంధాలంటే అత్తా అల్లుళ్ళ మధ్యా, మామా కోడళ్ళ మధ్యా, యింకా అలాంటి నిర్దిష్ట బంధువులమధ్యా అన్ని రకాల సంబంధాలనూ వర్జించడం ఈ ప్రవర్తన నమూనాకు సామాజిక శాస్త్రజ్ఞులు పలు కారణాలు చెప్తారు. ఒక్క కారణమేమిటంటే కుటుంబంలో శాంతిని కాపాడుకోవడానికి అధ్యక్ష సాధనం. కుటుంబంలోని యితర సభ్యులతో ఆమె సంబంధాలను పరిమిత పరిస్తే, కుటుంబం మీద ఆమెద్వారాపడే బయటి ప్రభావం తగ్గిపోతుంది.

పరిహాసపు సంబంధాలు సమానతా భావంవల్లా, అన్యోన్యతా భావంవల్లా బంధువుల మధ్య కలిగే అతి చనువును సూచిస్తాయి. పురుషుడూ, అతని భార్య చెల్లెలూ లాంటి నిర్దిష్ట రకాల బంధువుల మధ్య యీ సంబంధాలు కనిపిస్తాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

10\. బంధువులు ఎన్ని రకాలుగా ఉంటారు?

..........................................................................................

..........................................................................................

.......................................................................................

.......................................................................................

## 23.14 సారాంశం

ఈ భాగంలో వివాహం, కుటుంబం, బంధుత్వం అర్థం నిర్వచనాన్ని తెలుసుకున్నాం. ఒక సామాజిక వ్యవస్థగా వివాహం సమాజంలో అనాదిగావుంది. యీనాటి సమాజంలో అది మొత్తంమీద సర్వత్రా వుంది. కుటుంబమనేది సమాజ నిర్మాణంలో మౌలికమైన గుంపుగా పరిగణింపబడుతున్నది. ప్రపంచమంతటా అన్ని సమాజాలలోనూ కుటుంబం ఏదో ఒక రూపంలో కనిపిస్తుంది. బంధుత్వమనేది వాస్తవికమైన రక్త బాంధవ్యం మీదగానీ కల్పితమైన రక్త బాంధవ్యం మీదగానీ ఆధారపడిన సామాజిక సంబంధం.

## 23.15 పదకోశం

| | | |
|---|---|---|
| వివాహం | : | వివాహమంటే స్త్రీ పురుషుల మధ్య సంతానం కలిగిన తరువాత దాకా నిలిచే దాదాపు చిరస్థాయి అయిన సంయోగం |
| కుటుంబం | : | కుటుంబమనేది భార్యాభర్తల కామ సంబంధానికి సంస్థా రూప మిచ్చే జీవశాస్త్రీయ యూనిట్. అది సమాజంలోని అత్యంత స్వల్పమైన అత్యంత సన్నిహితమైన బృందంగా పరిగణింపబడు తున్నది |
| బంధుత్వం | : | బంధుత్వమనేది వాస్తవమైన రక్తబాంధవ్యం మీదగానీ, కల్పితమైన రక్త బాంధవ్యం మీదగానీ ఆధారపడిన సామాజిక సంబంధం. |

## 23.16 చదవదగిన గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. HarryM. Johnson | : | A Systematic introduction |
| 2. Kapadia | : | Marriage & Family in India |
| 3. Jon. M. Shepard | : | Sociology |
| 4. W. E. Moore | : | Family |
| 5. William F. Kenkel | : | Society in Introduction |
| 6. R. N. Sharma | : | Introduction Sociology |


BRAOU

## 23.17 నమూనా పరీక్ష ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. వివాహాన్ని నిర్వచించి, దానిలోని వివిధ రకాలను వివరించండి
2. కుటుంబాన్ని నిర్వచించి దానిలోని వివిధ రకాలను వివరించండి
3. బంధుత్వాన్ని నిర్వచించి దానిలోని వివిధ రకాలను వివరించండి

**II. ఈ కింది ప్రశ్నలకు15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. వివాహం నియమాలేమిటి?

# భాగం-24 : వివాహం, కుటుంబం, బంధుత్వం లక్షణాలు, విధులు

## విషయక్రమం


24.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
24.1 పరిచయం
24.2 వివాహ లక్షణాలు, విధులు
24.3 కుటుంబ లక్షణాలు, విధులు
24.4 బంధుత్వం
24.5 సారాంశం
24.6 పదకోశం
24.7 చదవదగిన గ్రంథాలు
24.8 నమూనా ప్రశ్నలు


## 24.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వివాహం, కుటుంబం, బంధుత్వం లక్షణాలను, విధులను చర్చించడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం. ఈ భాగం చదివిన తరువాత మీరు

- వివాహం, కుటుంబం, బంధుత్వ లక్షణాలను చర్చించగలరు
- వివాహం, కుటుంబం, బంధుత్వ విధులను వివరించగలరు

B R A O U

## 24.1 పరిచయం

ఇంతకు ముందు భాగంలో ఒక బలీయమైన సాంఘిక వ్యవస్థగా వివాహం గురించి విస్తృతంగా చర్చించాం. వివాహం ద్వారా పురుషునికి, స్త్రీకి మధ్యగల సంబంధం సాంఘికంగా గుర్తించ బడుతున్నది. వివాహం అనేది ఒక లాంఛనాన్ని, సామాజికామోదాలు (Social Sanctions) గల ఒక కలియికను, యీ సంబంధం పెట్టుకోబోయేవారికి సమాజంపట్ల వుండే కర్తవ్యాలకు ఒక గుర్తింపును సూచిస్తుంది. మాలినోస్కి (Malinowski) చెప్పినట్లుగా మానవుల్లో వివాహం ఎప్పుడూ సమాజిక రీతుల్లో (Mores)నే వుంది. గతంలోను, విశ్వవ్యాప్తంగానూ కూడా ప్రతి మానవ సమాజమూ వివాహం సమాజ సంక్షేమానికి ప్రధానమైందిగా పరిగణించింది.

## 24.2 వివాహం లక్షణాలు, విధులు

1. వివాహం విశ్వజనీనం
2. కుటుంబ రూపకల్పనకు వివాహం మూలాధారం
3. వివాహం ఒక వినూత్న సామాజిక అనుసంధానం కల్పిస్తుంది
4. వ్యక్తుల లైంగిక వాంఛ వివాహంద్వారా క్రమబద్ధమౌతుంది
5. వివాహం తలిదండ్రులపై తమ పిల్లల్ని పెంచి పెద్ద చేయాల్సిన బాధ్యతను నిర్దేశిస్తుంది
6. వివాహం ఒక శిశువును సమాజంలో ఒక నిర్దిష్టస్థానంలో నిలుపుతుంది

## వివాహం విశ్వజనీనం

మానవ చరిత్ర అంత పురాతనమైంది యీ వివాహ వ్యవస్థ. అయితే గత పాఠంలో చర్చించినట్లుగా ఆదిమవాసులలో స్వైరితము (Promiscuity) విరివిగా ఉంటే వుండవచ్చు. గాని, క్రమక్రమంగా యిది పైదొలగి వివాహ వ్యవస్థకు దారితీసింది. స్త్రీ, పురుషులమధ్య కలయికకు వివాహం ఆవశ్యక వ్యవస్థగా ఒకసారి చిరస్థానం పొందిన తరువాత, యిది ప్రపంచ వ్యాప్తంగా సమాజాలలో కొనసాగుతూ వచ్చింది.

## కుటుంబ రూపకల్పనకు వివాహం మూలాధారం

వివాహ వ్యవస్థ ద్వారానే కుటుంబం ఏర్పడింది. వైవాహిక సంఘటనకు భిన్నంగా కలిసి వుంటున్న స్త్రీ, పురుషుల జంట సాంఘికంగా నిందితులై, అటువంటి కలయికవల్ల జన్మించిన వారిపిల్లలు సాంఘికంగా, చట్టబద్ధంగా తిరస్కారానికి గురయ్యారు. ఇందువల్ల, కుటుంబ వ్యవస్థకు, వివాహం తంతు ఆవశ్యకత విధిగా మారింది. ఈ మూలాధారం లేకుంటే కుటుంబం ఏర్పడదు.

## వివాహం ఒక వినూత్న సామాజిక అనుసంధానం కల్పిస్తుంది

అలాగే రెండు కుటుంబ సమూహాల విలీనంవల్ల, లేదా చేరువకావడం వల్ల వివాహం ఒక కొత్త సాంఘికబంధంగా చెలామణీ అవుతుంది. కుటుంబంలో ఒక సభ్యునికి, అంతకంటే ఉన్నత సామాజిక అంతస్తు కలిగిన కుటుంబంలోని వ్యక్తితో వైవాహిక బంధం ఏర్పడితే, ఆ కుటుంబం సమాజంలో అంతస్తును పెంపొందించుకునే వీలుంది. కుటుంబం పెద్దలే వివాహాలను కుదిర్చే భారత దేశంవంటి దేశాల్లో, సాధారణంగా కుటుంబ పూర్వరంగాన్ని, రెండుకుటుంబాల అంతస్తును పరిగణనలోకి తీసు కుంటారు. అంతేకాకుండా, వివాహం తంతు ముగిసిన తరువాత రెండు కుటుంబాలు (చిన్న చిన్న వివాదాలు మినహా) పరస్పరం సన్నిహితమౌతాయి. అందుచేత, వివాహం అనేది పెళ్ళి చేసుకున్న ఇరువురు వ్యక్తుల మధ్య బంధం కావడంతోబాటుగా, వారి కుటుంబాల మధ్య సైతం ఒక బంధం అవుతుంది. అందువల్ల, యిది సాంఘిక సమైక్యతను పటిష్టం చేస్తుంది.

## వ్యక్తుల లైంగిక వాంఛ వివాహంద్వారా క్రమబద్ధమౌతుంది

వ్యక్తుల మధ్య లైంగిక వాంఛ వివాహం ద్వారానే క్రమబద్ధమౌతుంది. ఇంతకు ముందే ప్రస్తా వించినట్లుగా, అగమ్యగమనాన్ని (Incest) నివారించేందుకుగాను ప్రతి సమాజం వివాహమాడే స్త్రీ పురుషుల ఎంపిక విషయంలో కొన్ని అదుపులు చేస్తుంది. వివాహమాడే స్త్రీ పురుషుల ఎంపిక విషయంలో యిలా అదుపులు చేయకుంటే సంభవించే గందరగోళం, అస్తవ్యస్త స్థితి యీ వివాహంతో నివారింపబడతాయి. వివాహాతీత అక్రమ సంబంధాలను,వివాహేత్పూర్వక లైంగిక సంబం ధాలను సమాజం నిరశిస్తుంది. వ్యక్తులు తమ లైంగిక వాంఛను తీర్చుకొడానికి వివాహం కొన్ని హక్కులను సంక్రమింపజేస్తుంది.

## వివాహం తల్లిదండ్రులపై తమ పిల్లల్ని పెంచి పెద్ద చేయాల్సిన బాధ్యతను నిర్దేశిస్తుంది

తమపిల్లల్ని పెంచి పోషించాల్సిన బాధ్యతను కూడా తల్లిదండ్రులకు వివాహం నిర్దేశిస్తుంది. తల్లిదండ్రులు వహించాల్సిన పాత్రను, వారి కర్తవ్యాలను ఇది నిర్వహిస్తుంది. పురుషుడి లైంగిక వాంఛ సంతృప్తి పరచుకొనే సంతానోత్పత్తికి సాధారణంగా వివాహం జరుపుతారు. ఇంటిపేరు నిలబెట్టడానికి, కుటుంబానికి గల ఆస్తిని సంతరించుకొనడానికి వారసుడు జన్మిస్తే, అది ఆనందం కలిగించే సంఘ టనే మరి. హిందూ సమాజంలో పుత్ర సంతానం అత్యంతావశ్యకంగా పరిగణిస్తారు. ముస్లింలలో సంతానోత్పత్తిని ప్రతి ఒక్క వ్యక్తియొక్క విధిగా పరిగణిస్తారు. ఈ కారణం చేతనే, ఒక పురుషుడు ఒకే సమయంలో ఒకరికంటె ఎక్కువ మంది స్త్రీలను వివాహం చేసుకొనడానికి అనుమతినిస్తారు.

వివాహం పుట్టిన బిడ్డకు సమాజంలో సుస్థిర స్థానాన్నిస్తుంది; యీ సుస్థిరస్థానం ఆ శిశువుకు ఇతర సాంఘిక సంబంధాలన్నింటినీ నిర్ణయిస్తుంది. మాలినోస్కి (Malinowski) మాటల్లో, వివాహం

BRAOU

అనేది తల్లిదండ్రులు కావడానికి లైసెన్స్‌వంటిది. ప్రతి శిశువుకు ఒక సామాజిక పిత వుండాలనీ, అతడా శిశువుకు సంరక్షకుడుగావుండాలనే విశ్వజనీన సాంఘిక నియమాన్ని ఇది వ్యక్తంచేస్తుంది. ఒకానొక కుటుంబ సభ్యులైన తల్లిదండ్రులకు పుట్టడం వల్ల ఒక శిశువుకు ఒక ప్రత్యేక సాంఘిక అంతస్తు అపాదించడం జరుగుతుంది.

అందువల్లనే, ప్రతి సమాజంలోను ఒక ప్రత్యేక రూపంలో వివాహం జరుగుతుంది. వివాహ సందర్భంగా సాధారణంగా ఒక సాంఘిక, లేదా మతపరమైన తతంగంగాని, ఒక చట్టబద్ధమైన ఒప్పందం గాని, లేక యీ రెండుగాని జరుగుతాయి. ఒక సమాజానికి మరొక సమాజానికి ఆచారాలు మారుతుంటాయి. గాని, ఏ సమాజం వివాహాన్ని క్రమబద్ధం చేయకుండా వదలివేయదు. జాన్సన్ (Johnson) చెప్పినట్లుగా పిల్లల్ని సక్రమంగా సంరక్షణ చేసి, సక్రమంగా సుశిక్షితుల్ని చేయటం; ఏ వ్యక్తులు, ఎలాంటి పరిస్థితుల్లో, ఏ పద్ధతిలో వివాహబంధం నెలకొల్పుకుంటున్నారనే విషయానికి సంబంధించి ఎల్లప్పుడు కట్టుబాట్లు వుండటం; వారి సంబంధాన్ని ఎలా (అసలంటూ జరిగితే) రద్దుపరచుకుంటున్నారు. ఏ షరతులకు లోబడి రద్దు చేసుకుంటున్నారు అనే విషయంలో కట్టుబాట్లు వుండటం ఎంతో అవసరం. ఒక సమాజంలో యీ కట్టుబాట్ల సమగ్ర స్వరూపమే వివాహ వ్యవస్థ.

ఈ విధంగా వివాహం అనేది కుటుంబాన్ని నెలకొల్పే ఒక మౌలిక సాంఘిక వ్యవస్థ అవుతోంది. వివాహం లేకుంటే కుటుంబం ఏర్పడదు. అందువల్ల, వివాహ వ్యవస్థ ద్వారా ఒక పురుషుడు ఒక స్త్రీ తమ మధ్య లైంగిక సంబంధాన్ని ఏర్పరచుకోవడం వల్లనే ఒక కుటుంబం ఏర్పడుతోందనవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. వివాహం లక్షణాలేవి?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 24.3 కుటుంబం లక్షణాలు, విధులు

BRAOU

ప్రతి కుటుంబానికి ఒక పేరు వుంటుంది; సుప్రతిష్ఠితమైన వంశానుక్రమగతి వుంటుంది. క్రిందటి పాఠంలో సూచించినట్లుగా, కుటుంబంయొక్క తొలి వంశనామ పేరునుబట్టి కుటుంబం స్వీకరించిన వంశానుక్రమం ఆధారంగా అది పురుషుడి నుండి వచ్చినదా, స్త్రీ నుండి వచ్చినదా అనే విషయాన్ని గ్రహించవచ్చు.

మళ్ళీ ప్రతి కుటుంబానికి ఏదో ఒక నిర్ణీత ఆవాసస్థలం (Habitation) వుంటుంది. ఆవశ్యకత విధులను నిర్వర్తించడానికిగాను ప్రతి కుటుంబానికి ఒక యిల్లు వుండాలి.

కుటుంబంలో ఉత్పన్నమయ్యే మౌలికావసరాలన్నింటినీ తీర్చడానికి ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధమైన ఆర్థిక సదుపాయం కల్పించబడి వుంటుంది.

అందుచేత, కుటుంబం విశ్వజనీనమైనదిగా పరిగణించబడింది. ప్రతి సమాజంలోను, ప్రతి తరంలోను అది ఉంది.

ఇతర సామాజిక సమూహాలన్నింటికి కుటుంబం కేంద్రకం (Nuclear)గా వుంటు, పరిమాణంలో పరిమితంగా వుంటుంది. ఇది అతి చిన్న బంధుత్వ సమూహంగా పరిగణించబడుతున్నది. ఇరువురు వ్యక్తులు పెళ్ళి చేసుకొన్నప్పుడు ఇదిప్రారంభమై,యీ కలయికవల్ల పిల్లలు జన్మించి, పెరిగిపెద్దవారై, వివాహాలు చేసుకొని, వారిప్రత్యేక కుటుంబాలు ఏర్పరచుకొన్నప్పుడు ఇది మార్పు చెందవచ్చు.

సాంఘికాచారాలు, సంప్రదాయాలు, నిషాళిత నియమాలు, వివాహంయొక్క తరహా ననుసరించి, వాటిపై ఆధారపడి ఒక సమాజానికి, మరొక సమాజానికి కుటుంబ తరహా మారుతూంటుంది. కుటుంబ తరహాలను గురించిన వివరాలు క్రిందటి పాఠంలో చర్చించడం జరిగింది. ఎల్లెడలాకుటుంబాల తరహాలలో ఒకదాని మౌలిక లక్షణాలు, విధులు ఒకే విధంగా వుంటాయి. కొన్ని విధులు నిర్వర్తింపబడే తీరులో కొన్ని భేదాలు వుండవచ్చునుగాని, ఆవశ్యకత, అవసరాలు ఒకేలా వుంటాయి.

కుటుంబం అనేక ప్రధాన విధులను నిర్వర్తిస్తుంది. వాటిలో జైవిక (Biological) విధి అత్యంత ప్రధానమైనదిగా గుర్తించబడింది. మానవ పునరుత్పత్తిని కొనసాగించేందుకు గాను, కుటుంబంలో భార్యాభర్తల లైంగిక సంబంధం అత్యంతావశ్యకం.

కుటుంబ విధులను వివిధ సామాజిక శాస్త్రజ్ఞులు విభిన్న మార్గాల్లో వర్గీకరించారు. కె. డేవిస్ (K. Davis) కుటుంబం ప్రధాన సామాజిక విధులు పునరుత్పత్తి, సంరక్షణ, స్థానంకల్పన, పిన్నల సామాజీకీకరణ అని వర్గీకరించాడు. ఆగ్బర్న్ (Ogburn) నిమికోఫ్ (Nimkoff) కుటుంబ విధులను ఆరు అంశాల్లో వర్గీకరించారు; అవి 1) మమతా, 2) ఆర్థికం, 3) మనోల్లాసం, 4) సంరక్షణ, 5) మతపరం, 6) విద్యా విషయకం. మమతా సంబంధమైన విధి ఒక కుటుంబ సభ్యుల నడుమ సానుభూతి పూర్వకమైన అవగాహనతోకూడి, వ్యక్తికి భద్రతాభావం కల్పిస్తుంది.

కుటుంబంలో, భార్యాభర్తలు కొన్ని బాధ్యతలను ఆపాదించుకొని, పని విభజించుకొంటారు. సాంప్రదాయక కాలం నుండి పురుషుడు కుటుంబం ఆర్థిక అవసరాలు తీర్చేందుకు కృషి చేస్తుండగా స్త్రీ కుటుంబం యితర అవసరాలను గురించి శ్రద్ధ వహిస్తున్నది. తమను తాము సంరక్షించుకొన లేని కుటుంబ సభ్యుల్ని కుటుంబం సంరక్షిస్తుంది. కుటుంబ సభ్యులకు మనోల్లాసాన్ని కల్పిస్తూ, భావపూర్వకంగా పరిరక్షిస్తుంది.

మతపరమైన ఆరాధనకు కుటుంబం కేంద్రంగా వుంటున్నది. మతపరమైన విధి ఒక కుటుంబానికి, మరొక కుటుంబానికి మారుతుంది. కానీ, కుటుంబ సంస్కృతిని ఒక తరం నుండి మరొక తరానికి ప్రసరింపజేసే విషయంలో అన్ని కుటుంబాలు ఒకే విధంగా మాధ్యమంగా వ్యవహరిస్తాయి. కుటుంబం శిశువును సామాజీకరణం చేసి, సమాజంలో ఒక పరిపూర్ణ స్థాయి సభ్యుడిగా సుశిక్షితుణ్ణి చేస్తుంది.

ఆమెకైవర్ (MacIver) కుటుంబం విధుల్ని ఆవశ్య, అనావశ్యక విధులుగా విభజించాడు. ఆవశ్యక విధులు మూడు. 1) లైంగికావసరాల స్థిర సంతృప్తి, 2) పిల్లల ఉత్పత్తి, పెంపకం,3) గృహ కల్పన. అనావశ్యక విధులలో మతపరమైన, విద్యా విషయకమైన, ఆర్థికపరమైన, మనోల్లాసయుతమైన, తదితర విధులున్నాయి.

ఈ విధంగా, ఏ తరహాకు చెందిన కుటుంబమైనా పైన తెలిపిన విధులను నిర్వర్తిస్తుంది. ఐతే, ఆధునిక కాలంలో, కుటుంబ విధులలో కొన్నిటిని బాహిర సంస్థలు చేపట్టాయి. ఉదాహరణకి, మనోల్లాసకరమైన, విద్యా విషయకమైన విధుల్ని క్లబ్బులు, పాఠశాలలు వంటి బాహిర సంస్థలు చేపట్టాయి.

ఆధునిక కాలంలో (ముఖ్యంగా పాశ్చాత్య సమాజాలలోని, ఏక రక్త బంధుత్వ కుటుంబం (Consanguinous Family) అదృశ్యమై దీని స్థానాన్ని దాంపత్య కుటుంబం ఆక్రమించింది.

తొలినాటి పారిశ్రామికీకరణకు పూర్వ నగరాలలో, విస్తరించబడ్డ కుటుంబాలు ప్రధానంగా ఉన్నత తరగతులలో కొనసాగేవి. కానీ, పారిశ్రామికీకరణ అభివృద్ధికావటంతో, భారతదేశం, చైనావంటి వ్యావసాయిక సమాజాలలో సైతం చిన్న స్వతంత్ర కుటుంబం సర్వసాధారణమైంది.

పారిశ్రామికీకరణ, పట్టణ వాతావరణం విస్తరించడంతో, ఉత్పత్తి విధానం మార్పుకులోనై, కుటుంబం యొక్క విధులు అధిక సంఖ్యలో భారీ సంస్థలకు బదిలీ అయ్యాయి.



BRAOU

ఈ మార్పులవల్ల సంభవించిన ప్రధాన విఘటన, కుటుంబం పరిణామం చిన్నది కావటం ఇంతకు ముందుకంటే, కుటుంబం యిప్పుడు వివాహిత దంపతులు చుట్టూతా మరింత సన్నిహితంగా నిర్వహింపబడుతోంది. కుటుంబ ఆర్థికావసరాలకోసం బంధువుల చేయూత ఇప్పుడు ఆవశ్యం కానందున యింట్లో బంధువులుండే అవసరం కూడా తీరిపోయింది.

ఐతే, ఆగ్బర్న్ (Ogburn) చెప్పినట్లుగా, గృహం పరిమాణంలో యీ తారతమ్యం వల్ల విస్తరింపబడ్డ కుటుంబానికి, తాతముత్తాతలు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు, యితర కుటుంబ సభ్యులువున్న విస్తృత కుటుంబ సమూహం ప్రాధాన్యం సన్నగిల్లిందనడం సరికాదు. బంధుత్వం యిప్పటికీ ప్రాధాన్యం కలిగి ఉన్నదనడానికి సాక్ష్యాధారాలున్నాయి.

కుటుంబ విధులలో యిటీవలి మరొక పరిణామం జనన నియంత్రణ ఆచరించడంవల్ల సంరక్షణ విధిలో తగ్గుదల, పిల్లల పెంపకంలో కాలం వ్యయం చేయటం గణనీయంగా తగ్గిపోయింది. అమెరికా కుటుంబాలను అధ్యయనం చేయటంవల్ల అమెరికాలో పట్టణ కుటుంబాల్లో సుమారు 50 శాతం మందికి ఇంట్లో నివశించే పిల్లలు లేరని తేలింది. (Ogburn Nimkoff 501: 1964) ఆర్థిక విధులు తగ్గించుకొనేందుకు, అనేక ఆర్థిక విధులను ఆర్థికేతర సంస్థలకు బదిలీ చేయుటం జరిగింది. విద్యావిషయక, మతపర, మనోల్లాస, సంరక్షణ విధులలో సైతం యిలానే జరిగింది. అధిక సంఖ్యలో పాఠశాలలు, చర్చిలు, మనోల్లాస సంస్థలు మొదలైనవి దీనిని ధ్రువపరుస్తున్నాయి. ఫలితంగా, యీనాటి అనేక కుటుంబాల మధ్య ప్రధాన కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయతను కల్పించడం.

ఐతే చాలా విధులను బాహిర సంస్థలకు బదిలీ చేసినప్పటికీ, కుటుంబం గతంలో నిర్వర్తించే విధులు వేటినీ ప్రస్తుతం నిర్వర్తించడం లేదని మనం అనలేం. ఉదాహరణకి, రేడియో, దూరదర్శిని, వీడియో, మొదలైనవి మరింత శక్తివంతంగా విద్యావిషయక, మనోల్లాసపరమైన కుటుంబ విధులను తిరిగి తీసుకురాగలవు.

ఆ విధంగా, వ్యక్తికి కుటుంబ ప్రాధాన్యతను కాదనలేం. ఎన్ని మార్పులు సంభవించినా, ఒక వ్యక్తికి గతంలోను, ప్రస్తుతం ఎల్లప్పుడూ కూడా కుటుంబం అత్యంత ప్రధానమైనదే. వ్యక్తికి జీవితంలో మరొక మౌలిక సంస్థ బంధుత్వం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

2. కుటుంబం విధులేమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 24.4 బంధుత్వం

ఇంతకు ముందే ప్రస్తావించినట్లుగా, వ్యక్తికి తన కుటుంబంతో బాటుగా బంధు సమూహం కూడా ప్రధానమైంది. తన కుటుంబంలోసభ్యులుగాని బయటి బంధువుల ప్రాధాన్యత సన్నగిల్లుతున్నదని మనం అంటున్నప్పటికీ, ఒక వ్యక్తికి బంధు సమూహం ప్రధాన్యతను పూర్తిగా తొలగించడంగాని, కించపరచడం గానీ చేయలేం.

అగమ్యయ గమననిషేధం (Incest Taboo) వల్ల భార్యా భర్తలు ఒకే బంధు సమూహానికి చెంది వుండకూడదు. ఏక రక్త బంధుత్వం కలిగిన సభ్యులు అందరూ, రక్త సంబంధీకులైనందున, ముఖ్యంగా అవసరసమయాల్లో యీ బంధం సభ్యులను ఏకం చేస్తుంది.

B R A O U

మన కుటుంబ విధులను చర్చించే సందర్భంలో యింతకు ముందు ప్రస్తావించబడినట్లుగా, కుటుంబం ఉత్పత్తి, వినియోగం పంపిణీ యూనిట్ అయినందున బంధువర్గ సభ్యులపాత్ర యీ విషయంలోచాలా గణనీయమైంది. కుటుంబం తన విధులను నిర్వర్తించేందుకు అన్ని తరహాలకు చెందిన బంధువులు వుండటం ఎంతో అవసరం. ఐతే, పాఠశాల వంటి బాహిర సంస్థలకు బదిలీ చేసిన విద్యా విషయక విధులవంటి కొన్ని విధులు సన్నగిల్లినప్పటికీ, ఒక శిశువు తొలి సంవత్సరాలు విశేషించి పూర్తిగాకుటుంబంలోనే గడిచేందున, ఆ శిశువు పెరిగినప్పటికీ కుటుంబం సంరక్షణ, మార్గదర్శకత్వం కొనసాగుతూనే వుంటాయి. అదే విధంగా, అనేక మనోల్లాసకర సంస్థలు తలెత్తినప్పటికీ, కుటుంబం తన సభ్యులకు ఉపశమనాన్ని, కాలక్షేపాన్ని కల్పిస్తూనే వుంటుంది. ముఖ్యంగా సభ్యుల మధ్య సంబంధాలు సజావుగా ఉన్న కుటుంబాలలో, కుటుంబ సభ్యులు తమ దైనందిన చర్యలను, అభిప్రాయాల్ని పరస్పరం వెళ్ళబుచ్చుకుంటుండడం కాలక్షేపానికి ప్రధాన వనరుగా రుజువౌతుంది.

చివరిగా, కుటుంబం చాలా యథాపూర్వకమైన నమ్రమైన సంస్థ అని రుజువైనట్లు మనం చెప్పాల్సి వుంది. స్వరూపంలోను, విధులలోను విప్లవాత్మకమైన మార్పు వచ్చి నప్పటికీ, అన్ని గుర్తింపబడ్డ సమాజాల్లోను కుటుంబం తన ఉనికిని కొనసాగిస్తూనే ఉన్నది. ఆగ్బర్న్, నిమికోఫ్ చెప్పినట్లుగా, మమత కోసం అల్లార్చడం, పిల్లలను సాకాల్సిన అవసరం నిస్సందేహంగా కుటుంబాన్ని సమగ్రశక్తివంతమైన సహనం కలిగిన సామాజిక సంస్థగా చేశాయి.

కుటుంబం ఒక ఆర్థిక సంస్థగా వుండేదల్లా ఆ స్థాయినుండి దిగజారడం ఫలితంగా అనేక సామాజిక విధులను కోల్పోవడం ఒక ప్రధానమైన సంఘటన. ఈ సాంఘిక విధులు కుటుంబంలో నుండి పూర్తిగా వైదొలగిపోలేదు. కానీ, సరిపోల్చి చూస్తే, కొంతవరకు సన్నగిల్లాయి. వైవాహిక సుఖం, పిల్లల పెంపకం కుటుంబంయొక్క ముఖ్య విధులుగా గోచరిస్తాయి.

కుటుంబం వర్తనంపై సాంకేతిక వికాసం దీర్ఘకాలిక ప్రభావాన్ని కలిగి వుండవచ్చు. స్వాతంత్ర్యం పెరుగుదల, వ్యక్తులలో వైయక్తిక ప్రభావం పెరిగిన ఫలితంగా కుటుంబ తరహాలో మార్పు రావడంతో, బంధువర్గ సభ్యుల ప్రాధాన్యత కొంత తగ్గవచ్చు.

కాని వ్యక్తికి బంధుత్వం అప్రధానమైందని మనం చెప్పలేం. అవసర సమయాలలో వ్యక్తి ఆధార పడే రక్షణ సమీప బంధు సమూహంగా బంధుత్వ సభ్యులు అందుబాటులో వుంటారు. కొన్ని సందర్భాలలో, అతడి బంధువులు లేకుండా వ్యక్తి ముందడుగు వేయులేడు. ఒక వ్యక్తి సమస్యలు మొత్తం సమూహానికి సమస్యలుగా పరిగణించే నిరాడంబర సమాజాలలో ముఖ్యంగా యిది వర్తిస్తుంది. ఉదాహరణకి, గిరిజన సమాజాలలో ఒక వ్యక్తికి అన్యాయం జరిగితే, లేదా, దెబ్బలు తగిలితే, అతడి బంధుసమూహం అంతా, అతడికి అపకారం చేసిన వ్యక్తిపైనే గాకుండా, కుటుంబం, ఇతర బంధువర్గ సభ్యులపై సైతం దాడి చేసి పగతీర్చుకొంటారు. ఒక వ్యక్తి తప్పు చేసినట్లయితే, దీని ప్రభావం మొత్తం సమూహంపై పడేందున, ఆ తప్పు భర్తీ చేయలేనంతటి తీరనినష్టం కలిగించినట్లయితే, ఆ సమూహానికి యింకా నష్టం కలుగకుండా నివారించేందుకుగాను ఆ వ్యక్తిని ఆ సమూహం నుండి మటుమాయం చేయడం కూడా జరుగుతుంది. అందువల్ల, సాధారణ ప్రమాణాలకు, బంధువర్గ సభ్యులు నిర్దేశించిన ప్రమాణాలకు కట్టుబడి వుండడం ప్రతివ్యక్తికి అత్యంతావశ్యకంగా పరిగణిస్తారు.

వివాహ ఫలితంగా సంబంధం కలిగిన సభ్యులను కూడా ఒకరి బంధువర్గ సభ్యులుగా వ్యవహరిస్తారు. రెండు సమూహాలు విలీనమైనట్లుగా పరిగణించబడి మరింతగా సామాజిక సమైక్యతకు దోహదపడుతుంది. రెండు సమూహాలు వాటి సభ్యులకు పరస్పర సహాయం, భద్రత కల్పిస్తాయి.

చిన్నచిన్న కుటుంబాలధికం కావటంతో, బంధు సమూహ ప్రాధాన్యం తగ్గిపోతున్నదని ఎవరైనా అపోహ చెందవచ్చు. ఇంతకు ముందు భాగంలో చెప్పినట్లుగా, ఒకరి బంధువర్గ సభ్యులపట్ల సామీప్య భావం తగ్గిపోయినందున, బంధువులపట్ల శ్రద్ధ చూపడంకూడా కరువౌతుంది. కాని యీ ధోరణి చిన్నచిన్న కుటుంబాలు నెలకొనడానికి, బంధుపాత్రను లేదా, ప్రాధాన్యతను విస్మరించడానికే ప్రబలు



BRAOU

తోందనడం సబబుకాదు. ఒకరు అనని తరహాల సమస్యలకు తన బంధువులపై ఆధారపడటాన్ని కొనసాగించడం లేదని అవచ్చు. కాని, అవసర సమయాలలో బంధువుల వైపుకు మళ్ళి, వారికి సముచిత ప్రాధాన్యం యివ్వడం తప్పనిసరి అవుతుంది.

## 24.5 సారాంశం

ఈ భాగంలో వివాహం, కుటుంబం, బంధుత్వం విధులను తెలుసుకున్నాం. గతంలోను, విశ్వవ్యాప్తం గానూ కూడా ప్రతి మానవ సమాజం వివాహం సమాజ సంక్షేమానికి ప్రధానమైందిగా పరిగణించింది. వివాహ వ్యవస్థ ద్వారానే కుటుంబం ఏర్పడింది. వ్యక్తుల మధ్య లైంగిక వాంఛ వివాహం ద్వారానే క్రమబద్ధమౌతుంది. కుటుంబం కూడా అనేక ప్రధాన విధులను నిర్వర్తిస్తుంది. ప్రస్తుతం కొన్ని కుటుంబం విధులు బాహిర సంస్థలు నిర్వర్తిస్తున్నాయి. వ్యక్తికి తన కుటుంబంతోబాటుగా బంధు సమూహం కూడా ప్రధానమైంది.

## 24.6 పదకోశం

| | | |
|---|---|---|
| వివాహం | : | వివాహమంటే స్త్రీ పురుషుల మధ్యసంతానం కలిగిన తరువాతి దాకా నిలిచే దాదాపు చిరస్థాయి అయిన సంయోగం |
| కుటుంబం | : | కుటుంబమనేది భార్యాభర్తల కామ సంబంధానికి సంస్కారూపమిచ్చే జీవశాస్త్రీయ యూనిట్. అది సమాజంలోని అత్యంత స్వల్పమైన, అత్యంత సన్నిహితమైన బృందంగా పరగణింపబడుతున్నది. |
| బంధుత్వం | : | బంధుత్వమనేది వాస్తవికమైన రక్త బాంధవ్యం మీదగానీ, కల్పితమైన రక్త బాంధవ్యం మీదగానీ ఆధారపడిన సామాజిక సంబంధం |

## 24.7 చదవదగిన గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Harry M. Johnson | : | A Systematic Introduction |
| 2. Kapadia | : | Marriage & Family in India |
| 3. Jon. M. Shepard | : | Sociology |
| 4. W. E. Moore | : | Family |
| 5. William F. Kenkel | : | Society in Action-Introduction to Sociology |
| 6. R. N. Sharma | : | Indtroduction to Sociology |


## 24.8 నమూనా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయుండి

1. వివాహం లక్షణాలను, విధులను చర్చించండి
2. కుటుంబ లక్షణాలను, విధులను చర్చించండి
3. బంధుత్వ లక్షణాలను, విధులను చర్చించండి

BRAOU

BRAOU

# భాగం-25 : సాంకేతిక ఆర్థిక కృషి, ఆర్థికరంగ తరహాలు

విషయక్రమం


25.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

25.1 పరిచయం

25.2 ఆర్థిక వ్యవస్థల అర్థం

25.2.1 ఉత్పత్తి

25.2.2 పంపిణీ

25.2.3 వినియోగం

25.3 సాంకేతికత

25.4 సాంకేతికత యొక్క సామాజిక పరిణామం

25.4.1 శ్రమశక్తి విభజనపై సాంకేతిక పరిణామం

25.4.2 భావ ప్రకటనపై సాంకేతిక పరిణామం

25.4.3 వృత్తి వ్యవస్థపై సాంకేతిక పరిణామం

25.4.4 సాంకేతికతవల్ల స్వయంచలనాల వికాసం

25.4.5 సామాజిక వ్యవస్థలపై సాంకేతికత పరిణామం

25.5 శ్రమశక్తి విభజన

25.5.1 శ్రమశక్తి విభజనపై డుర్ఖీమ్ భావన

25.5.2 శ్రమశక్తి విభజనపై కార్ల్‌మార్క్స్ భావన

25.6 ఆర్థిక చర్య

25.7 ఆర్థిక రీతులు

25.7.1 ఆదిమ, జనసామాన్య ఆర్థిక వ్యవస్థ

25.7.2 భూస్వామ్య ఆర్థిక వ్యవస్థ

25.7.3 పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ

25.7.4 సోషలిజం

25.7.5 కమ్యూనిజం

25.7.6 పారిశ్రామిక ఆర్థిక విధానం

25.8 సారాంశం

25.9 పదకోశం

25.10 చదవదగిన గ్రంథాలు

25.11 నమూనా ప్రశ్నలు


BRAOU

## 25.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఆర్థిక వ్యవస్థలగురించి, ఆర్థిక వ్యవస్థలలో ఒక భాగంగా సాంకేతికత ప్రాధాన్యత, వివిధ రకాల ఆర్థిక వ్యవస్థలను పరిచయం చేయడం ఈ భాగంయొక్క ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- ఆర్థిక వ్యవస్థ అర్థాన్ని వివరించగలరు
- సాంకేతికత అర్థాన్ని వివరించగలరు
- సాంకేతికత ప్రాముఖ్యతను వివరించగలరు
- సాంకేతికతయొక్క సామాజిక పరిణామాలను వివరించగలరు

## 25.1 పరిచయం

ఈ భాగంలో ఆర్థిక వ్యవస్థల అర్థాన్ని సాంకేతికత, దాని పరిణామాలను, గురించి తెలుసుకుందాం. వివిధ రకాల ఆర్థిక వ్యవస్థలను గురించి కూడా తెలుసుకుందాం.

## 25.2 ఆర్థిక వ్యవస్థల అర్థం

ఇందులో సాంఘిక సంస్థలలో భాగాలుగా ఆర్థిక సంస్థల గురించి చర్చించి, వాటిని విశ్లేషించడం జరిగింది. డ్రెస్లర్ (Drassler) మాటల్లో ఆర్థిక సంస్థ అంటే, సమాజంలో వస్తువులు, సేవల ఉత్పత్తి, పంపిణీ, వినియోగానికి సూటిగా సంబంధించి సాంస్కృతిక వ్యవస్థ (1969-718). సంఘంలోని సభ్యులు మనుగడ సాగించేందుకు స్వయంపోషణకు వీలు కల్పించడం ఆర్థిక సంస్థ ప్రథమ కర్తవ్యం. ఆర్థిక వ్యవస్థ నిర్మాణం ఉత్పత్తి పంపిణీ, వినియోగం ప్రకార్యాలమీద ఆధారపడి వుంటుంది.

### 25.2.1 ఉత్పత్తి (Production)

ఉత్పత్తికి భూ పెట్టుబడి శ్రమశక్తి అవసరం. భూమి అంటే భౌతిక ప్రదేశంతో బాటుగా లభ్యమయ్యే చేపలు, అడవులు, ఖనిజాలు, జలశక్తి వంటి వనరులన్నీ చేరి ఉన్నాయి. ఆ సమాజంపై ఆధారపడిన ద్రవ్య నిధులు, పనిముట్లు, భవనాలు, యంత్ర పరికరాలు సైతంచేరి వుండవచ్చు. పారిశ్రామిక సమాజంలో ఔత్సాహిక పారిశ్రామికుడికి పెట్టుబడి విస్తృతమై వుంటుంది; ఇతరసమాజాల్లోనైతే, ఇది కొద్దిపాటి సూక్ష్మ పనిముట్లలోనే వుంటుంది. శ్రమశక్తి అంటే అర్థం, వస్తూత్పత్తికి, సేవలకు ఆవశ్యకమైన భౌతిక, మానసిక మానవ శక్తి అన్నమాట.

### 25.2.2 పంపిణీ (Distribution)

వినియోగదారుని చేరేందుకు వస్తువులు, సేవలకు ఒక పంపిణీ వ్యవస్థ ఉండాలి. పంపిణీ ఏవో కొన్ని వినిమయ సాధనాలు అత్యవసరం. ద్రవ్యానికి అంతగా ప్రాధాన్యత లేని సాంప్రదాయిక సమాజాల్లోవస్తువులను వస్తువులతో వినిమయం చేసుకొనేవారు. ఉదాహరణకి, ఒక రైతు బియ్యాన్ని పప్పులతోనో, అటువంటి మరొక వస్తువుతోనో వినిమయం చేసుకొనే వాడు. ధనం చెలామణిలో లేని అనేక నిరాడంబరమైన సమాజాలలో వస్తు మార్పిడి విధానం (Barter System) కనుగొనబడింది. ప్రస్తుతం సమకాలీన సమాజాల్లో వినిమయానికి ధనం ఒక్కటే సాధనం.

### 25.2.3 వినియోగం (Consumption)

ఒక క్రమబద్ధమైన ఆర్థిక వ్యవస్థ కోసం వస్తువులు, సేవల ఉత్పత్తికి, వినియోగానికి మధ్య సమతుల్యత అవసరం. అత్యున్నతంగా అభివృద్ధి చెందిన సమాజంలో వస్తువులు, పెట్టుబడి కొంత

సంచయనంగాక తప్పదుగాని తీవ్ర అసమస్థితి ఆర్థిక వ్యవస్థను భంగపరిచి, ధరలు పడిపోవడానికి, నిరుద్యోగ సమస్య సృష్టికి, ఆర్థిక మాంద్యానికి కారణభూతమౌతుంది.

అందువల్ల ఏ సమాజంలోనైనా మెకీ (MACKEE) చెప్పినట్లుగా, సామాజిక లక్ష్యాల పరంగా ఆర్థిక వ్యవస్థను రెండు దృక్కోణాల్లో పరిశీలించవలసి వుంది: 1) ఆ సమాజంయొక్క విధులు కొన్ని సాధించడానికి ఒక సంక్లిష్ట ప్రక్రియగాను; 2) సమాజంయొక్క ఆర్థికేతర ప్రక్రియలతో పూర్తిగా అంతర్లీనమైన సామాజిక ప్రక్రియగాను వస్తువుల ఉత్పత్తి పంపిణీ, వినియమం, వినియోగానికి సంబంధించిన యీ కార్యకలాపాలతో ఆర్థిక శాస్త్రజ్ఞుడికి ప్రమేయం వుంటుంది.

ఈ విధంగా, ఆహారం, కట్టుబట్టలు, నివాసం వంటి మనిషి మనుగడకు అత్యవసరమైన సామగ్రిని సాధించుకొనేందుకు ఏ మానవులకైనా ఏదో సాధనం వుండాలి. అందుచేతనే అన్ని మానవ సమాజాలలోను, ప్రాథమిక జీవితావసరాల కల్పనకు క్రియాశీలకంగా వ్యవహరించే సామాజిక వ్యవస్థ వుంటుంది. ఆర్థిక చర్యలకోసం పాత్రలు, ప్రమాణాలు, సాంఘిక సంబంధాలు పరస్పరం వ్యవహరిస్తాయి.

ఉత్పాదకతా ప్రక్రియల ఫలితంగా ఒక కృషి వ్యవస్థ ఏర్పడి శ్రమ విభజనకు, వృత్తుల విధానానికి దోహదం చేస్తుంది. కుటుంబంలోను, కర్మాగారం మొ. వాటిలో కృషిని సహజంగా సామూహికంగా చేస్తుంటారు. సమకాలీన సాంకేతిక వ్యవస్థ శ్రమ విభజనను నిర్దేశించి, సామాజిక యూనిట్ల తరహాను, పరిమాణాన్ని నిశ్చయిస్తుంది. అప్పటికిగల సామాజిక- సాంస్కృతిక జీవన స్థితి (విలువలతోసహా) కృషి వ్యవస్థీకృతమయ్యే మార్గంపై ప్రభావం చూపుతుంది.

సమూహంయొక్క సమష్టి కృషివల్ల వచ్చిన ఉత్పత్తులపై ప్రతి ఒక్క వ్యక్తి వాంఛలను పంపిణీ ప్రక్రియలు నిర్ణయిస్తారు. లభ్యమయ్యే వస్తువుల కొరత మూలంగా పంపిణీ ఎల్లప్పుడూ అసమానంగానే వుంటుంది. అందుచేత వస్తువుల పంపిణీ ఎల్లప్పుడూ అధికారం పంపిణీ మీదా ఆధారపడి వుంటుంది.

ఆర్థిక శాస్త్రజ్ఞులు తరచుగా వినియోగాన్ని గురించి మాట్లాడుతుంటారు. సామాజిక శాస్త్రజ్ఞులు మాత్రం ఉత్పాదక విధితోనే ప్రమేయం కలిగి వుంటారు.

ఏదేమైనా, ఆర్థిక చర్యలు సమాజంలో ప్రాథమికమైనవని చెప్పవచ్చును. జీవన భృతికి ఏదో ఒకమార్గం అన్వేషించడంలోనే మనిషి తన సమయంలో చాలా భాగం వెచ్చిస్తాడు. మనిషి శ్రమ జీవన ప్రవృత్తిని ఆర్థిక సంస్థలు నిర్ణయిస్తాయి.

ఆర్థిక సంస్థలు యితర సంస్థలతో సన్నిహితంగా అల్లుకొనిపోయి వుంటాయి. వాణిజ్యం వికసించక ముందు, తయారీ పారిశ్రామికీకరణకు దారి తీయడానికి ముందు, పట్టణ వాతావరణం ప్రబలకముందు ఆర్థిక ఉత్పత్తికి కుటుంబమే ఒక ప్రధాన సంస్థగా వుండేది.

ఇంతకు ముందే ప్రస్తావించినట్లుగా, ఏ సమాజంలోనైనా సాంకేతిక ఆర్థిక వ్యవస్థను నిర్ణయిస్తుంది. అందువల్ల మనం ఆర్థిక సంస్థలయొక్క తదితర అంశాలను గురించి చర్చించే ముందు ఆర్థిక సంస్థలమీద సాంకేతిక ప్రభావాన్ని గురించి తెలుసుకోవాల్సివుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. ఆర్థిక వ్యవస్థ అంటే ఏమిటి?.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

B R A O U

2. ఆర్థిక వ్యవస్థ కర్తవ్యం ఏమిటి?

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

## 25.3 సాంకేతికత

శ్రమ విభజనలో సాంకేతిక ప్రాధాన్యతను, సామాజిక తారతమ్యాలు ఏర్పడటంలో శ్రమ విభజన ప్రభావాన్ని సామాజిక మేధావులు గుర్తించారు. సమాజంలో మార్పు తీసుకువచ్చే విప్లవానికి దారితీసే అంతిమ సంఘర్షణకు ఆకరమైన సామాజిక తరగతులను రూపొందించిన శ్రమ విభజనను తీర్చి దిద్దడంలో సాంకేతిక వికాసం కీలకమైందిగా కార్ల్‌మార్క్స్ (Karl Marx) ఉద్ఘాటించాడు. సామాజిక జీవనం కోసం సాంకేతిక ప్రాధాన్యతపై థోర్‌స్టీన్ వెబ్లన్ ( Thorstien Vebblen) కూడా శ్రద్ధ వహించాడు. వెబ్లన్ (Vebblen) లాభాలు ఆర్జించే పెట్టుబడి విధానం మౌలికంగా వివేచనారహితమైన ప్రవృత్తి విధానమని నిర్వచించి, ఆధునిక శాస్త్రీయ సాంకేతికజ్ఞతవల్ల ఉన్నతమైన యుక్తాయుక్త వివేచనా మనస్తత్వం సకాలంలో వివేచనా రాహిత్యానికి బదులుగా నెలకొనాలని నొక్కిచెప్పాడు. ఆధునిక ప్రపంచం యుక్తాయుక్త వివేచన పెంపొందించుకొంటుందనే ఆశాభావాన్ని వెలిబుచ్చాడు.

సాంప్రదాయక సమాజాలలో సామాన్యంగా శ్రమ విభజనను నిర్ణయించేవి వయస్సు, లింగభేదం, సాంఘిక స్థాయి. కొన్ని సమయాలలో ప్రతిభ తారతమ్యాలు, ఆయా వ్యక్తులకు కేటాయింపబడ్డ పనితో కుటుంబంలోనే హెచ్చుగా పని జరుగుతుండేది. ఇల్లు నివాసస్థలమే గాకుండా పనిచేసే ప్రదేశంగా కూడా వ్యవహరింపబడేది.

ఏదేమైనా పారిశ్రామిక సాంకేతిక ప్రవేశంవల్ల సాంప్రదాయకపద్ధతి కూకటి వ్రేళ్ళతో మార్పుచెంది, దాని చుట్టూతా పని వ్యవస్థీకృతమైంది. చేతివృత్తులవారు, పల్లీయుల గృహాలలోనుండి పనితొలగింపబడి, ఒక కేంద్రీయ ప్రదేశంలో అధికంగా సంక్లిష్టమైన యంత్ర సామగ్రితోబాటుగా వ్యవస్థీకృతమై, కర్మాగారం వెలిసింది. బంధుత్వపు వంశపారంపర్య హక్కుగానీ, కుటీర వృత్తుల్లో యజమానియొక్క పరస్పర సహాయకసంస్థ ప్రాతిపదికగాగల అధికారంగానే చెలామణీ కాలేదు. సాంకేతిక విధానం యొక్క పాత్రత, ఒక పెట్టుబడిదారీ విపణిలో సరఫరా, గిరాకీల, ఆకర్తృక ((Impersonal) ప్రక్రియ- అనే రెండు విద్యుక్త ధర్మాల చుట్టూ యుక్త వివేచనాబద్ధమైన నియంత్రణా విధానంగా పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం వ్యవస్థీకృతమైంది. ఆధునిక యంత్రసామగ్రి ప్రతిభావంతంగా ఉపయోగించడానికి మనుషులెలా జట్లు జట్లుగా విడివడుతారో అలా పని సంబంధాలు తీర్చిద్దిదబడసాగాయి. సరఫరా, గిరాకీ సూత్రాలు ఆకర్తృకంగా వేతనాలను నిర్ణయించాము. ఉద్యోగం యిచ్చిన యజమాని అధికారం అత్యున్నతమైంది.

## 25.4 సాంకేతికతయొక్క సామాజిక పర్యవసానాలు

పారిశ్రామికీకరణతోబాటుగా, వినూత్న, సంక్లిష్ట యంత్రసామగ్రి ప్రవేశంతో పనిలో సామాజిక పునర్వ్యవస్థీకరణ సంభవించింది. అతి సూక్ష్మస్థాయి నుండి అత్యున్నత ఉత్పాదక సాంకేతిక ఫలితంగా వచ్చిన ఎన్నో సామాజిక పర్యవసానాలముందు సాంకేతికతసైతం అప్రధానమైపోయింది. సమాజంలో అంతర్భాగమైన సాంకేతికత దానినుండి విడివడలేదు; ఉత్పాదకత మీద గల సామాజిక విలువ, దానిని నడుపుతూన్న సామాజిక శిక్షణా ప్రతిభ, దానిని సృష్టించిన పరిజ్ఞానం సాంకేతికతను సమాజం నుండి విడివడకుండా బంధిస్తున్నాయి.

### 25.4.1 శ్రమశక్తి విభజనపై సాంకేతికత పరిణామాలు

ఆధునిక సాంకేతికతయొక్క సామాజిక పర్యవసానాల్లో అతి ప్రధానమైన శ్రమశక్తి విభజనపై దీని ప్రభావం అని చెప్పవచ్చు. సాంకేతికత అనగానే పనిలో ప్రత్యేకత స్ఫురిస్తుంది. తొలి రోజుల్లో వృత్తి కళాకారుడే స్వయంగా, అతి నెమ్మదిగా తన చేతులమీదుగా మొత్తం పని అంతా నిర్వర్తించి మొత్తం ఉత్పత్తిని లేదా ఆ వస్తువును చేసేవాడు. కాని సాంకేతికతకు ప్రత్యేక ప్రతిభ అవసరంగనుక, పనిలో ప్రతిఒక్క భాగాన్ని, అందులో పరిజ్ఞానం వున్న వ్యక్తిచేస్తాడు. అందువల్ల అంతిమ ఉత్పత్తిలో ఏదో ఒక్క చిన్నభాగానికి ప్రతి వ్యక్తీ బాధ్యుడౌతాడన్న మాట.

### 25.4.2 భావప్రకటనపై సాంకేతిక పరిణామం

పనిప్రదేశంలోని అన్యోన్య చర్యలు, భావ ప్రకటన విధానం మీదకూడా సాంకేతికత ప్రభావం వుంటుంది. యంత్ర పరికరాలు ఎంతెంత దూరంగా, లేదా ఎంత సమీపంగా వున్నాయి అనే విషయంపై యిది ఆధారపడి వుంటుంది యంత్రాలను నడిపే పనివారుతతిమ్మా పనివారినుండి విడి వడిపోయి వుండవచ్చు; లేదా వారుసాధ్యమైనంతగా ఎక్కువ మందితో కలిసి కూడా వుండవచ్చు. ఇది చిన్న సమూహాలుగా ఏర్పడేందుకు దోహదం చేయవచ్చు; అవరోధం కల్గించవచ్చు. చిన్నచిన్న బృందాలను ఏర్పాటు చేయటం, అనియత ప్రవర్తనా నియమావళి వుండటం ఏ సంస్థలోనైనా ఉత్పాదకతపై తప్పకుండా ప్రభావం చూపిస్తుందని పారిశ్రామిక సంస్థలలో నిర్వహించిన అనేక ప్రయోగాలవల్ల ఋజువైంది.

### 25.4.3 వృత్తి వ్యవస్థపై సాంకేతిక పరిణామం

సాంకేతిక వృత్తి పరమైన వ్యవస్థను రూపొందించి తీర్చిదిద్దుతుంది. సాంకేతికతలో వచ్చిన ప్రతి పరిణామం వృత్తులకు మెరుగులుదిద్ది, కొన్నింటిని తొలగించి, మరికొన్నింటిని కొత్తగా సృజిస్తుంది. తొలి పారిశ్రామికీకరణ సాంకేతిక ప్రతిభ కల్గిన వృత్తులలో కొన్ని చిన్న సమూహాలను, ప్రతిభతో నిమిత్తం లేని వాటిని అసంఖ్యాకంగానూ సృష్టించింది. సాంకేతిక పరిణామాలవల్ల ముమ్మర ఉత్పత్తిలో అధికాధికంగా అసంపూర్తి ప్రతిభగల వృత్తులు సృష్టించబడ్డాయి.

### 25.4.4 సాంకేతికత వల్ల స్వయంచలనాల వికాసం

సాంకేతికతవల్ల కొట్టొచ్చినట్లు దృశ్యమైన మరో పర్యవసానం స్వయంచలనాల (Automation) వికాసం. స్వయంచలనం అంటే, మానవశక్తికి బదులుగా యంత్రాల వాడకం. అంటే దీని అర్థం అత్యంత అధునాతన యాంత్రికీకరణం అని మాత్రం కాదు. మనిషి చేతులతో తాకకుండానే పునరుత్పత్తి ప్రక్రియలో కొన్నిభాగాలు యంత్ర సహాయంతో అవి ఒకచోటినుండి మరొకచోటికి కదలడం మూలంగా జరుగుతుంటాయి; రెండవది, ప్రతిస్పందన ప్రక్రియద్వారా స్వయం నియంత్రణ జరిగి, నిర్ణయాలను చేయడానికి అనువైన సమాచారాన్ని యంత్రాలే అందజేస్తాయి.

స్వయంచలనపద్ధతి మూలకంగా కార్మికులు తొలగింపబడటం వల్ల యిది తరచు వివాదాస్పదమౌతున్నది. అంతకు ముందు అనేక ఉద్యోగాలను కల్పించిన యంత్రాలు నడిపే స్థానాలనేకం స్వయం చలనపద్ధతిలో ఎత్తివేయబడతాయి. స్వయం చలన పద్ధతిలో అల్పస్థాయి ప్రతిభలకు అవకాశం సన్నగిల్లి అధిక సాంకేతిక ప్రతిభగలవారి అవసరం పెరుగుతుంది. ఈ స్వయంచలనం ఫలితంగా కర్మాగారంలో ప్రతిభాపాటవం లేనివారికి, అల్పస్థాయి ప్రతిభగల వారికి బదులుగా సాంకేతికజ్ఞులు వచ్చిచేరుతారు. అంతేగాకుండా, శారీరకంగా శ్రమించే కార్మికుల సంఖ్యను యిది చాలా మటుకు తగ్గించివేస్తుంది.

స్వయంచలన పద్ధతివల్ల ఉత్పన్నమైన మరో ప్రధాన పర్యవసానం ఏమంటే తోటిపనివారిలో పరస్పర అన్యోన్య చర్యలు బాగాతగ్గిపోవటం. స్వయంభావిత కృషిలో తోటిపనివారితో అన్యోన్య చర్యల బదులుగా, తనపై పర్యవేక్షకులతో అన్యోన్య చర్యలు అవరమౌతాయి. స్వయంచలన పద్ధతి ఫలితంగా ప్రవర్తనను క్రమబద్ధం చేసి, పని సామర్థ్యాన్ని నియంత్రించే ప్రాథమిక బృందానికి ప్రాధాన్యత

B R A O U

తగ్గిపోతుంది. అంతేగాక యంత్రాలు యాంత్రికంగా గాని, యంత్రింపబడటంవల్ల శ్రామిక బృందాలు పారిశ్రామికోత్పత్తిపై నియంత్రణను కోల్పోతారు. ఈ అంశాలన్నీ కలసి ఆర్థిక సంస్థల మౌలిక విధి విధానాన్ని పని తీరుతెన్నులను సమూలంగా మార్చివేసాయి.

## 25.4.5 సమాజిక వ్యవస్థలపై సాంకేతిక పరిణామం

సాంకేతికతవల్ల కలిగిన ప్రభావాలను యితర పెద్దపెద్ద సామాజిక సంస్థలలో సైతం చూడవచ్చు. ఉదాహరణకి ఆధునిక సాంకేతిక కుటుంబ వ్యవస్థను, సంబంధాలను అనేక విధాలుగా మార్చివేసింది. మొట్టమొదటి దీనివల్ల ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమైంది. అంతేగాకుండా కర్మాగారాల్లోనూ, కార్యాలయాల్లోను స్త్రీలు ఉద్యోగినులు కావటంతో కుటుంబంలో నిర్వర్తించాల్సిన విధులు ప్రభావానికి లోనయ్యాయి. కుటుంబ విధులపై చెప్పిన పాఠంలో మీకీ విషయం వివరించబడింది. వ్యక్తుల ప్రవర్తనను నియంత్రించేదిగా కుటుంబం వహించే పాత్ర కూడా కుటుంబ సభ్యులలో వ్యక్తిత్వ భావం పెరగడంతో తగ్గిపోసాగింది. అంతకు ముందు కుటుంబ పెద్దలు ఏర్పాటు చేస్తూవచ్చిన పెళ్ళిళ్ల స్వయం ఇష్టాఇష్టాల ప్రాతిపదికగా ఆయా వ్యక్తులే ఇప్పుడు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. ఇది పరోక్షంగా సాంకేతిక ప్రభావమే; వివిధ ప్రచార సాధనాలద్వారా విచ్ఛిన్న సమాజాల నడుమ సన్నిహిత సంపర్కం పెరగడంతో సాంకేతికంగా ఈ ప్రభావం కలిగింది. ఇతర సమాజాల్లోని వ్యక్తుల జీవన విధానం బహిర్గతమై ప్రజలు కొన్ని సామాజిక విలువల విషయంలో వారి ప్రవర్తనా సరళిని మార్చుకోవడానికి వీలు కలిగింది.

ఇంతకుముందే ప్రస్తావించినట్లుగా ఆర్థిక ప్రకార్యమైన పరిశ్రమ ఇళ్ళల్లోంచి సంగ్రహించబడి, కర్మాగారాలు, స్టోర్స్, బ్యాంకులవంటి అనేక వినూత్న తరహా ఆర్థిక వ్యవస్థలు వెలిశాయి.

పారిశ్రామికీకరణ మూలంగా ప్రజలు అధికసంఖ్యలో పట్టణాలకు వలస పోవటం ఎక్కువై, శీఘ్రగతిన పట్టణ వాతావరణం పెరుగుదలకు దోహదమైంది.ఇందువల్ల జనాభా ముమ్మరమై, పారిశుధ్యంకొరవడి గృహ వసతి సమస్య ఉత్పన్నమైంది; లాభదాయకమైన ఉపాధి కొరవడి, నేరప్రవృత్తి, వ్యభిచారం వంటి విపరీతమైన పోకడలకు దారి తీసింది.

పారిశ్రామిక సమాజాల్లో పారిశ్రామిక ప్రమాదాలు అధికంగా వుంటూ మృత్యుప్రమాదం హెచ్చు కావడంతో, కర్మాగారాలలో విపరీతంగా పెరిగిన యాంత్రికీకరణ ఫలితంగా మృతుల సంఖ్య ఎక్కువైంది.

సాంకేతిక ప్రభావం ప్రభుత్వంమీద కూడా పడింది. అధిక సంఖ్యలో కుటుంబ విధులు ప్రభుత్వానికి బదిలీ అయ్యాయి. ప్రభుత్వ కర్తవ్యాల సంఖ్య అధికాధికమై, సాంకేతిక ఫలితంగానే సమాజ సంక్షేమవ్యవస్థా భావం చోటు చేసుకుంది. కర్మాగారాల్లో పనివారికి అనేక ప్రోత్సాహాలు కల్పించబడి, ప్రభుత్వం వారికి అనేక సంక్షేమ చర్యలను విస్తరించింది.

ఇంకా పారిశ్రామికీకరణ ఆవిర్భావం మూలకంగా సంఘ సమైక్యతవల్ల ప్రగాఢమైన భావం చోటు చేసుకుంది. ఆర్థిక వ్యవస్థను విశ్లేషించడంవల్ల, సంఘర్షణ, సమస్యలు పారిశ్రామిక సమాజంలో సమైక్యత ప్రధానంగా ముందుకు వచ్చాయి. పారిశ్రామిక సమాజాలలో వాటిల్లిన అత్యంత కీలకమైన వివాదాలు శ్రామికులకు, వారి యజమాన్యానికి మధ్య ఉత్పన్నమౌతున్నవే అని చెప్పాలి. పారిశ్రామిక సంఘటిత శక్తిగా రూపొందడానికి యూనియన్లుగా వ్యవస్థీకృతం కావడంతో ఇది ఒక్కొక్క సమయంలో కార్మిక ప్రాతిపదికగల రాజకీయ పక్షాలకు దారి తీస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

**3.** సాంకేతికతయొక్క సామాజిక పర్యవసానాలేమిటి?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 25.5 (శ్రమవిభజన Division of Labour)

### 25.5.1 శ్రమశక్తి విభజనపై డూర్ఖీమ్ భావన

మానవ సమాజం సమైక్యతకు శ్రమవిభజనకు సంబంధం ఉన్నదనేది నిర్వివాదాంశం. సాంప్రదాయిక సమాజాలలో శ్రమవిభజన అత్యంత స్వల్పంగా ఉండి, ప్రధానంగా లింగ భేదం, వయస్సు ప్రాతిపదికగానే జరుగుతుండేది. (19వ శతాబ్దపు చివరి కాలంలోను, 20వశతాబ్దపు తొలి కాలంలో ప్రఖ్యాతివహించిన ఫ్రెంచ్ సమాజ శాస్త్రజ్ఞుడు (Durkheim) శ్రమవిభజన విషయకంగా గణనీయమైన చర్చలులేవ దీశాడు. సాధర్మ్యతా సమాజం (Homogeneous Society)లో నిర్మిత పూర్వకంగా సారూప్య బంధుత్వ యూనిట్లు వుండేవని, శ్రమవిభజన విషయకంగా ఏ ఒక్కరైనా, మరొకరి బదులు ప్రత్యామ్నాయంగా వ్యవహరించేవారని డూర్ఖీమ్ ఉద్ఘాటించారు. మౌలిక విలువలలో సమష్టిగాపాలుపంచుకొంటూ, యీ సాధర్మ్యత సంఘ సమైక్యతకు దోహదకారి అయింది.

నవీన సమాజంలో, డుర్ఖీమ్‌ను అనుసరించి, శ్రమ విభజన అత్యున్నత స్థాయిన విభిన్నత్వం సంతరించుకొన్న సమూహాలను సృష్టించింది; ఇవి ఆర్థిక, రాజకీయ అభిరుచుల పరంగాను, విధులలో ప్రత్యేకతల విషయంగాను, విలువలలో, పోకడలలో వైధర్మ్యత (Heterogeneity) విషయకంగాను ఆవిర్భంచాయి. అటువంటి విద్యుక్త పూర్వకంగా విభిన్నమైన సమాజంలో సంఘ సమైక్యత ఒకసమస్యగా నిలిచినా అటువంటి సమాజాలలో ఉన్నత స్థాయిలో పరస్పరాధార ధోరణి ప్రస్ఫుటమౌతుంది. శ్రమ విభజనలో సామాజిక విధులనువిశ్లేషించే సందర్భంగా నవీన సమాజాలలో సాంఘికంగా కలసికట్టుతనానికి సమైక్యతకు శ్రమవిభజన ఏ విధంగా ప్రధానవనరుగా వుంటున్నదో డుర్ఖీమ్ స్పష్టం చేశారు. రెండు తరహాల సమైక్యతలను ఆయన వివరించాడు. ఒకటి యాంత్రికమైనది. రెండు వ్యవసాయ సంబంధితమైంది. (Organic) ఆదిమ సమాజాలలోను శ్రమవిభజన లోపించడం వల్ల, లేదా అది స్వల్పంగా వుండటాన్ని, వ్యక్తుల మానసిక, నైతిక సాధర్మ్యత ప్రాతిపదికగా యాంత్రిక సమైక్యతకు దారి తీసింది. విపరీతంగా శ్రమవిభజన కల్గినప్పుడు, పనిలో ప్రత్యేకతలకు దోహదపడి,వ్యక్తుల మానసిక, నైతిక సాధర్మ్యత అదృశ్యమౌతుంది. దీని ఫలితంగా, వ్యవస్థాపూర్వక (Organic) సమైక్యత ఆవిర్భవిస్తుంది. ఈ విధానంలో, సంబంధాలలో సామీప్యం సన్నగిల్లి, వ్యక్తిగతం కానటువంటి, సర్వసామాన్యఅభిరుచుల ప్రాతిపదికగా ఏర్పడ్డ సంబంధాలకు పరస్పరం లోనవుతారు.

కానీ ఇంతకు ముందే చర్చించినట్లుగా, డుర్ఖీమ్, ఆధునిక పారిశ్రామిక సమాజాలలో సామాజికంగా కలిసి గట్టుతనానికి దోహదకారిగా కంటే శ్రమ విభజన అది లోపించడానికే దారి తీస్తుందని తీర్మానించాడు.ఆయన రెండు విపరీతమైన అసాధారణమైన తరహాలను, క్రమబద్ధంకాని (Anomie) బలవంతంగా ఒత్తిడివల్ల కలిగిన (Forced) శ్రమవిభజనను సూచించాడు. క్రమబద్ధంకాని శ్రమవిభజన పనిలో అత్యంత విపరీత ప్రత్యేక స్థాయిలో ఆవిర్భవించి, వారి ప్రత్యేకతలలో వ్యక్తులు సుమారుగా విడివడి వుంటారు. శ్రమకు,పెట్టుబడికీ మధ్య విభజనస్థితిని ఇది సూచిస్తుంది. రెండవ తరహా శ్రమ విభజనలో వ్యక్తులు వారి వృత్తులనుస్వేచ్ఛగా యెంచుకొనే అవకాశం లేకుండా, వారిపై అవి బలవంతంగా రుద్దబడతాయి. ఇది సంఘర్షణకు దారి తీస్తుంది. ఈ అసాధారణ శ్రమ విభజన వృత్తిపరమైన సంఘాలతోను, సంస్థలతోను చర్చలకోసం విధానాల అభివృద్ధి ద్వారాను, పెట్టుబడికి, శ్రమకు మధ్య పరస్పర చర్చలద్వారా క్రమబద్ధమైన, సుదీర్ఘమైన సంపర్కంతో తొలగించవచ్చునని డూర్ఖీమ్ సూచించాడు. అనేక పాశ్చాత్య పారిశ్రామిక సమాజాలలోను, డూర్ఖీమ్ మన సమాజంలోను

BRAOU

కూడా దుర్ఖీమ్ సూచనలు అమలు చేయబడ్డాయి. ఫలితంగా, అనైక్యతా ధోరణి తొలగినప్పటికీ కూడా, యిది సాంఘిక- ఆర్థిక నిర్మితి ఉనికికి ప్రమాదకరంగానే వుంటుంది.

## 25.5.2 శ్రమశక్తి విభజనపై కార్ల్‌మార్క్స్ భావన

శ్రమవిభజనపట్ల కార్ల్‌మార్క్స్ Karl Marx) అభిప్రాయాలు కూడా చాలా ప్రధానమైనవి. కార్ల్ మార్క్స్‌ననుసరించి, ఒక దేశంలో శ్రమ విభజన ప్రథమంగా వ్యవసాయక శ్రామికులనుండి పారిశ్రామిక, వాణిజ్య శ్రామికులను వేరుచేస్తూ ఆ విధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను వేరువరిచి, అభిరుచుల్లో వైరుధ్యానికి దోహదం చేస్తుంది. ఇదింకా వికసనం పొంది, పారిశ్రామిక శ్రామికులనుండి వాణిజ్య శ్రామికులను చీలదీస్తుంది. అదే సమయంలో ఈ వివిధ శాఖలలో శ్రమవిభజన ఫలితంగా, నిర్దిష్టశ్రామికతరహాలలో సహకరించుకొంటున్న వ్యక్తుల మధ్య అనేక విభజనలు జరుగుతాయి. శ్రమవిభజనలోని వివిధ దశల అభివృద్ధి వివిధ తరహాల యాజమాన్యానికి దారి తీస్తుందని కార్ల్‌మార్క్స్ అభిప్రాయం. శ్రమ విభజనలో ప్రస్తుతం ఉన్నదశ వ్యక్తులకు ఒకరితో ఒకరికిగల సంబంధాలను ఉత్పత్తి సాధానాలు, శ్రామిక ఉత్పత్తి విషయంగా నిర్ణయిస్తుంది. ఈ విధంగా కార్ల్‌మార్క్స్ విభిన్న సాంఘిక- ఆర్థిక విధానాల వికసనంలో శ్రమ విభజన వహించే కీలకపాత్రను విశ్లేషించి, సమాజ నిర్మాణానికి ఎలా దోహదకారి అవుతుందో వివరించాడు.

ఆధునిక పెట్టుబడిదారీ సమాజాలలో శ్రమ విభజన యితర సామాజిక విఘటనలకు దారి తీస్తున్నది. ఇది మనిషి ఉత్పత్తి ప్రతిభను పెంపొందించి, ఫలితంగా, వ్యక్తులకు అధికవిరామాన్ని కల్పిస్తూనే మరోవంక ఉత్పత్తియ్యే వస్తువుల పరిమాణం పెరగడానికి దోహదపడింది. ఐతే, పెట్టుబడిదారి విధానంలో శ్రమ విభజన మానవత్వ లక్షణాలు నశింపజేసే, ( Dehumanising) ప్రభావాన్ని కల్గిస్తుంది. ఇది వేర్పాటు ( Alienation) ధోరణిని తెచ్చిపెట్టింది. ప్రత్యేకతవల్ల మనిషి తనను తాను ప్రక్రియలకు దాసుడుగా చేసుకుంటూ, తన తత్వానికి భిన్నంగా వుంటాడు. పాలించే ఔత్సాహికులు ప్రతి విషయాన్ని నిర్ణయిస్తే, శ్రామికుడు తాను చేస్తున్న పనిని కూడా నియంత్రించలేకుండా పోతాడు. అందుచేతనే కార్ల్‌మార్క్స్ చెప్పినట్లుగా, శ్రామికుడికి పని బాహిరమైపోయింది. అతడు తన పనిలో తనను తాను సంతృప్తి పరచుకోలేడు. అతడు ఒక్క విరామ సమయంలో మాత్రమే సంతృప్తిగా వుంటాడుగాని, పనిలో నిస్పృహలకు లోనౌతాడు. అతడి పని స్వచ్ఛందంకాదు, అతడిపై రుద్దబడిన బలవంతపు శ్రమ.

మన దేశంలో శ్రమవిభజన వర్ధమాన దేశాల్లో మాదిరిగా విస్తరించనప్పటికీ, శీఘ్ర పారిశ్రామికీకరణ అదే విధమైన సమస్యలకు దారి తీస్తున్నది. మన సమాజంలో, శ్రమ విభజన కులవ్యవస్థపై ప్రభావం చూపుతున్న దృష్ట్యా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకొంది.

ఉత్పత్తియొక్క సాంకేతిక మెరుకువల్లో మార్పుల మూలంగా అనేక వినూత్న పారిశ్రామిక వృత్తులు తలెత్తాయి. కాని గతంలో వలె యివి కొత్త కులాలను సృష్టించలేదు. మన సాంఘిక జీవనంలో కులతత్వం యిప్పటికీ ప్రబలమై ఉన్నప్పటికీ, కుల విభజనలు క్రమేణా వైదొలగివాటి స్థానంలోకి కార్మిక సంఘాలు, వర్గ విభజనలు ప్రవేశిస్తున్నాయి. ప్రత్యేకతా పరిజ్ఞాన ప్రాతిపదికగా శ్రమ విభజన కుల వ్యవస్థను వైదొలగించి, సామాజిక కలిసి కట్టుతన్నాన్ని తీసుక వచ్చేందుకు ఒక శక్తిగా ఆ స్థానం ఆక్రమిస్తున్నది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

4. శ్రమ విభజన రూపాలేమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................



B R A O U

## 25.6 ఆర్థిక చర్య

సామాజిక శాస్త్రజ్ఞులు నిరాడంబర సమాజాలను అధ్యయనం చేసే సందర్భాలలో తరచు, ఒక ఆర్థిక చర్యనే అధ్యయనం చేశారు. ఒక మతపరమైన, రాజకీయపరమైన చర్యకు మధ్య వైవిధ్యాన్ని స్పష్టంగా తెలుపలేదు. ఆదిమ ఆర్థిక వ్యవస్థల అధ్యయనంలో మాలినోస్కి (Malinowski) మొట్ట మొదటివాడు. తాను అధ్యయనం చేసిన మలేనేషియన్ గిరిజనుల్లో ఆర్థిక ప్రక్రియ సమాజంయొక్క సాంఘిక జీవనంతో సంపూర్తిగా అల్లుకుపోయి వుండటాన్ని తాను కనుగొన్నానని అన్నారు. కృషి వ్యవస్థలో బంధుత్వం ప్రబలమైన విషయం: బంధుత్వం ప్రాతిపదికగా సాముదాయక శ్రమ అక్కడ వుంది. ఉదాహరణకి, ఒక తెడ్లపడవ తయారీలో సహాయానికి, ఆధునిక పరిశ్రమలో అనుసరించే విధానాలకు సారూప్యం లేదు. అది ఆర్థిక లక్ష్యాలుగానీ, వేతనాల చెల్లింపులుకానీ లేని సాముదాయక వ్యాపారం. మంత్రవిద్య సమాకలన (Integrative) శక్తిని కల్పించగా, వృత్తి పనితనంలో మానసికమైన విశ్వాసం తెడ్లపడవ నిర్మాణానికి పురికొల్పింది.

ఆర్థిక తత్వానికి, సామాజిక నిర్మితిలోని యితర అంశాలకు మధ్య సంబంధం యొక్క విశ్లేషణ సామాజిక ప్రక్రియలతోను, యితర సంస్థల విలువలతోను అల్పసంబంధం కలిగిన, ప్రత్యేక సంస్థాగత ఏర్పాట్లుగా, ఆర్థిక సమూహాలుగా విడివడుతూండే ఆర్థిక ప్రక్రియల యొక్క అధికమౌతున్న భిన్నత్వం దిశగా ఆధునిక ధోరణి మళ్ళుతున్నదనే వాస్తవంపై ఆధారపడి వుంటుంది. సాంప్రదాయక సమాజాలలో ఆర్థికపరమైన దృక్పథం యితర విలువలను కించపరిచే ఆర్థిక ప్రయోజనాల అన్వేషణకు అనుమతించదు. ఇది ఆర్థిక చర్యలను మతపరమైన ప్రవృత్తికి, కుటుంబ వ్యవహారాలకు మరింత సన్నిహితంగా చేస్తుంది. ఆధునిక సమాజాలలో, అందువల్లనే, ఆర్థిక చర్య చాలా ఎక్కువగా విభిన్నత్వాన్ని సంతరించుకొన్నదని భావిస్తారు. ఇది ద్రవ్య వినిమయ వ్యవస్థతోను, విఫణి నిర్వహించే ధరల సరళితోను, ఒక విస్తృత పరపతి విధానం అమలు చేస్తుంది. ఈ సూత్రాలు యీ స్థితిగతులన్నీ వున్న సాంప్రదాయక సమాజాలన్నింటికి వర్తించవు. ఆధునిక కాలాల్లో ఆర్థిక చర్య అత్యధికంగా వేరుగా పరిణమించి ప్రత్యేకత సంతరించుకొన్నప్పటికి కూడా, ఇందులో ఆర్థిక చర్య నిర్వహింపబడే అనేక సామాజిక యూనిట్లు ఉన్నప్పటికీ, ( ఉదాహరణకి కర్మాగారాలు, బ్యాంకులు) ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా వివిధ ఆర్థికేతర సంస్థలలో, చర్యలతో పైన వేసుకొని వుంది. తిరిగి, వాటి ప్రభావానికిలోనైంది.

## 25.7 ఆర్థిక రీతులు

ఆర్థిక రీతుల వర్గీకరణ సంక్లిష్టమైంది. ఇంత వరకు మానవత గతించిన నాలుగు తరహాల ఆర్థిక వ్యవస్థలను తెలుపవచ్చు: అవి 1) ఆదిమ, జన సామాన్య సంబంధితం 2) భూస్వామ్య వ్యవస్థ 3) పెట్టుబడిదారీ వ్యవస్థ 4) సోషలిస్టు వ్యవస్థ

### 25.7.1 ఆదిమ, జనసామాన్య ఆర్థిక వ్యవస్థ

ఆదిమానవుల కాలాలలో మనిషి ఆహారం కోసం అన్వేషిస్తూ, తనకు లభించింది సేకరిస్తూ ఆకలి తీర్చుకొనేవాడు. ఆహార సేకరణకు జంతువుల వేటకై చిన్న అయుధాలు కనుగొనబడ్డాయి. పశువుల్ని యిళ్ళల్లో పెంచుకోసాగాడు. లైంగికపరమైన శ్రమ విభజన జరిగేది. సమూహ ఆస్తిని సొంతం చేసుకొనేది. ప్రతి వస్తువూ ఉమ్మడి ఆస్తిగా పరిగణించబడేది.

దీనికి తోడు వ్యవసాయం అభివృద్ధి చెంది సాగుకోసం కొత్తపనిముట్లు కనుగొన్నారు. 18వ శతాబ్దం వరకు మానవులకు వ్యవసాయమే ముఖ్య వృత్తిగా వుంటూ వచ్చింది. పారిశ్రామిక విప్లవం, భారీ ఎత్తున పనిముట్ల తయారీ ఫలితంగా ఒక కొత్త తరహా వ్యవసాయం ఆవిర్భవించింది. స్వతంత్ర యాజమాన్యంలో భూమి క్షేత్రాలుగా విభజింపబడడం సామాన్యమైపోయింది.

### 25.7.2 భూస్వామ్య ఆర్థిక వ్యవస్థ

క్షేత్రస్వామ్యం లేదా భూస్వామ్య వ్యవస్థ యూరోపులో వుండేది. స్వామిత్వపు క్షేత్రం (Manor) పేరిట ఫ్యూడల్ దొరల ఏలుబడి కింద విస్తృతంగా సాగుకు లాయకీ అయిన భూమి వుండేది. బానిసలుగానీ, లేదా స్వతంత్రులుగానీ కౌల్దార్లు సాగుచేసేవారు. భూమి సాగుచేసే వారున్న స్వయం సమృద్ధమైన క్షేత్రం ఇది. భృతికి అవసరమైనదంతా ఇంటి వద్దనే ఉత్పత్తి అయి, ఏదైనా మిగులు ఉత్పత్తులు వాణిజ్యానికి, వినిమయానికి పంపేవారు. కూలీలు తమ సమయంలో కొంత భాగాన్ని దొరగారి/క్షేత్రాలు సాగుచేయటంలో వెచ్చించడం కానీ, వారి ఉత్పత్తులకు కొంత భాగం అయనకివ్వడం గాని చేసేవారు.

పట్టణాలు ప్రబలడం వల్ల యీ బానిసలు స్వేచ్ఛ పొంది, అక్కడికి పోయి తలదాచుకొనేవారు. ఈ విధంగా భూస్వామ్య విధానం తొలగి సామూహిక విధానానికి (Guild system)కి తావిచ్చింది.

గిల్డులు కార్మిక సంఘాల, వృత్తిపరమైన సంస్థల, పరస్పర ప్రయోజన సంఘాల కలయికగా వుంటూ, ఉత్పత్తి చేసే వస్తువుల నాణ్యతను, పరిమాణాన్ని క్రమబద్ధం చేయడమే గాకుండా, వాటి ధరలను, వినియోగించే పనిముట్లను సైతం క్రమబద్ధం చేస్తుండేవి ప్రజలంతా సమానమని భావించే సాంప్రదాయికమైన స్వయం- నిర్దేశిత ఆర్థిక వ్యవస్థలో వారుసామరస్యపూర్వకంగా నిర్వర్తించేవారు. గిల్డులు వాటి సభ్యులయొక్క ఆర్థిక ప్రయోజనాలతో సంబంధం కలిగి వుంటూనే, సామాజిక రాజకీయ, మతపరమైన విధులను సైతం నిర్వర్తించేవి.

గిల్డు విధానం చిద్రమైపోవడంతో, గృహ విధానం (Putting out system or domestic system) పేరిట ఒక విధమైన పెట్టుబడిదారీకి- పూర్వ వ్యవస్థ తలెత్తింది. గిల్డు వ్యవస్థలో వలెనే ఉత్పత్తి మెళుకులు వుండేవి కాని గిల్డు నిర్మితి ఉండేదికాదు. తండ్రి లేక యజమాని ఆధ్వర్యంలో కుటుంబం, సాధారణంగా ఇతర సభ్యుల సాయంతో ముడి సరుకులపై పని చేసి, ఉత్పత్తి చేసిన వస్తువులను వినియోగదార్లకు అమ్మేవారు. శ్రామికుడు తన యిచ్ఛానుసారంగా, పరిస్థితులకు తగ్గట్టుగా మసులుకుంటూ స్వేచ్ఛగా వుండేవాడు. కాని జీవనం కోసం అధిక శ్రమకు లోనుకావాల్సి వచ్చేది.

జనాభా పెరుగుదల, వస్తువుల గిరాకీ పెరగడం కారణంగా, యంత్రశక్తి వినియోగం, సంపద కేంద్రీకరణ ప్రాతిపదికగాగల కర్మాగార విధానం రూపుదిద్దుకొంది.

కర్మాగార విధానం ఆవిర్భవించి అది అధునాతన ఆర్థిక విధానాలైన- పెట్టుబడిదారీ వ్యవస్థకు పోషలిజానికి దారి తీసింది.

### 25.1.3 పెట్టుబడిదారీ వ్యవస్థ

పెట్టుబడిదారీ వ్యవస్థ 18వ శతాబ్దంలో పుట్టుకొచ్చింది. సంపద ఒక వ్యక్తియొక్క ప్రయివేటు ఆస్తి, అంతేగాని వ్యవస్థదికాదు. ప్రజలందరిదీ కాదు అనే తత్వంపై ఆధారపడి వుంటుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ తన శక్తియుక్తులు, సామర్థ్యం, మూలంగా ఎక్కువ ఆస్తిని ఆర్జించడానికి తన ఆస్తిని మదుపుచేసే వ్యక్తి పెట్టుబడిదారు.

సంపూర్ణంగా వికసితమైన వ్యవస్థలో పెట్టుబడిదారీ విధానం అత్యున్నత శ్రేణి ప్రత్యేకత, శ్రమ విభజన, విస్తృత ద్రవ్య వినియోగం లక్షణాలకు ఆకరమై వుంటుంది.

పెట్టుబడిదారీ విధానం పోటీవల్ల వికసిస్తుంది. ఇద్దరు ఉత్పత్తిదార్లు వారు కూలీలకేం చెల్లించారు, వస్తూత్పత్తులేమిటనే విషయమై అదుపు చేయబడకుండా మార్కెట్లలో పోటీకి అనుమతింపబడినట్లయితే, ఆ పారిశ్రామిక వేత్తలతోబాటుగా వినియోగదారు కూడా లబ్ధి పొందుతాడు. వినియోగదారు సాధ్యమైనంత ఉత్తమ నాణ్యతగల వస్తువును అతి తక్కువ ధరకు పొందగలుగుతాడు; ఎందుచేతనంటే, ప్రతి ఉత్పత్తిదారుతనతో పోటీ చేసే వానికంటే తక్కువ ధరకు అదే సరుకును అమ్మజూపుతాడు.



B R A O U

సిడ్నీవెబ్ (Sidney webb) నిర్వచనాన్నమసరించి పెట్టుబడిదారీ విధానం ఒక సమాజంయొక్క జనాభాలో ఒక చిన్నభాగం సామాజికపరమైన భూమి, యంత్రసామగ్రి, శ్రమశక్తి నిర్వాహణను స్వంతం చేసుకొని, నియంత్రించే ఒకానొక ఆర్థిక విధానం; ఉత్పత్తి సాధనాలు స్వాధీనంలో లేని శ్రామికులు అంతా వేతనాలు ఆర్జించేవారుగా వుంటారు.

సంబంధిత సామాజిక సంస్థలలో కూడా పెట్టుబడిదారీ విధానం పెద్ద మార్పులను తీసుకువచ్చింది. కుటుంబ విధులలో, పట్టణాభివృద్ధి మార్పుల ఫలితంగా సంభవించిన సంబంధిత పరిణామాలు, సమస్యలు పెట్టుబడిదారీ విధానం వల్ల వాటిల్లిన విపుటనలే. సమాజంరెండు ప్రధాన తరగతులుగా విభజించబడింది- పెట్టుబడిదార్లు, శ్రామికులు ఈ ఇరువర్గాలు ఎల్లప్పుడు సంఘర్షణకు లోనౌతున్నారు. ఈ సంఘర్షణ శాసనపరమైన, పాలనాపరమైన క్రమబద్ధీకరణ ద్వారా వాణిజ్య నియంత్రణకు దారితీసి, సంపద అధికారంలో అసమానతలు తగ్గాలనే ధోరణి ప్రబలింది.

## 25.7.4 సోషలిజం

ఉత్పత్తి సాధనాలు ప్రభుత్వ యాజమాన్యంలో వుండటంపై ఆధారపడినది సోషలిజం. ప్రయివేటు యాజమాన్యాన్ని అనుమతిస్తారు. సంక్షేమానికి విఘాతం కల్గించనంత వరకు, సాధారణ వ్యక్తిగత పారిశ్రామికులు సంపదను ఆర్జించి, ప్రయివేటు ఆస్తి స్వంతం చేసుకొని, లాభాలకోసం అమ్ముకొనడానికి అనుమతిస్తారు.

సమాజానికి ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వం వ్యవస్థ యొక్క ఉత్పాదక వనరులను రైలు రోడ్డు, బొగ్గు, ఉక్కువంటి ప్రజోపయోగంతోబాటుగా కీలకమైన పరిశ్రమలను స్వాధీనం చేసుకొంటుంది. వాటిలో ప్రయివేట్ పెట్టుబడిపెట్టి, ప్రయివేట్ పారిశ్రామికులు వాటిని నడపడానికి అనుమతి లభిస్తుంది. అయితే, వీటన్నిటినీ ప్రజలందరి ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే నడుపుతుంది. క్రమక్రమంగా ప్రజోపయోగ సర్వీసులన్నింటినీ పూర్తిగా జాతీయం చేసివేస్తారు. మరే మాత్రం ప్రయివేటు పెట్టుబడులు వుండవు. వాటిని ప్రభుత్వమే నియంత్రించి నిర్వహిస్తుంది.

సోషలిస్టు మేధావులు ఉత్పత్తి లాభార్జనకు గాకుండా వినియోగం కోసం జరగాలని సాధారణంగా వాదిస్తారు. ప్రభుత్వం కూడా, తగిన సమయంలో పన్ను విధింపు అధికారం వినియోగించి, వారసత్వపు సంపదను, ఉన్నతాదాయాలని తగ్గించి సోషలిస్టు వ్యవస్థ రూపకల్పనకు చర్యలు తీసుకోగలదు. సాంఘిక భద్రతా ప్రయోజనాలు, సంక్షేమ సేవలు పన్నుల వల్ల వచ్చే ఆదాయాలతో చేపట్టి, జాతీయ సంపద పునర్ పంపిణీకి, నిమ్న జాతుల శ్రేయస్సుకు కృషి చేయటం జరుగుతుంది.

ఈ విధంగా సోషలిజం కింద అవధుల్లేని ప్రయివేట్ ఆస్తి అనుమతించబడదు. ఏ యితర పెట్టుబడిదారీ విధానంలో కంటే అధికంగా ప్రయివేట్ పరిశ్రమలు క్రమబద్ధం చేయబడతాయి. సంపద కూడబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ, శాంతియుత విప్లవం ద్వారా క్రమేణా లక్ష్యాలసాధనకు కృషిచేయటం జరుగుతుంది.

## 25.7.5 కమ్యూనిజం

కార్ల్‌మార్క్స్ ప్రబోధించిన కమ్యూనిజం శ్రామికులంతా విప్లవం ద్వారా పెట్టుబడిదారీ విధానాన్ని విధ్వంసం చేసి, పరిశ్రమల్లో పనిముట్లను స్వాధీనం చేసుకొని, ప్రజలందరిదీ సంపద అనే ప్రతిపాదన ఆధారంగా ఏర్పడ్డ ఆర్థిక వ్యవస్థ నిర్మించే ఒక శాస్త్రీయ ఆధారభూతమైన కార్యక్రమం సోషలిజం కింద ప్రయివేటు ఆస్తిరద్దు విషయంలో వుండే క్రమ క్రమేణీ అనే ముద్ర ఇందులో వుండదు. ప్రజల తరవున ప్రభుత్వం ఆస్తినంతటినీ స్వాధీనం చేసుకొని, నియంత్రిస్తుంది. అందరిసంక్షేమానికి ఆదాయాన్ని ఎంత ఉత్తమరీతిలో పంపిణీ చేయవచ్చును అనే విషయాన్ని నిర్ధారిస్తుంది. దోపిడీ వర్గాలు, దోపిడీకి గురయ్యే వర్గాలు గాకుండా ఒకే వర్గం ఉంటుంది.

అయితే పరిశుద్ధమైన కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థ అనేది ఏదీలేదో; మరీ నిరాడంబరమైన చిన్న సమాజాల్లో మినహా సోవియెట్ యూనియన్‌లో కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థ వున్నదంటారు. గాని అది

BRAOU

కార్ల్ మార్క్స్ ప్రబోధించినదికాదు. సోవియెట్ యూనియన్‌లో వున్న ఆర్థిక వ్యవస్థలో కమ్యూనిజం, సోషలిజం, పెట్టుబడిదారీ మూడు ఉన్నాయి.

### 25.7.6 పారిశ్రామిక ఆర్థిక విధానం

కొన్ని సమాజాలలో, ముఖ్యంగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఒక పారిశ్రామిక ఆర్థిక విధానం పెంపొందే అంశంపై ఎంతో ప్రాధాన్యత ఆపాదించారు. 19వ శతాబ్దంలో ఒక విస్తృత పారిశ్రామికీకరణ కార్యక్రమం చేపట్టిన ఫలితంగా, భారీగా ఉత్పత్తి, విస్తృతంగా వృత్తిపరమైన ప్రత్యేకతలు, స్వయం చలనవిధానం ప్రబలాయి. ప్రజలంతా తమకు వస్తువులు, సేవలు ఉండితీరాలని భావించినందున అంత విస్తృత స్థాయిలో పారిశ్రామికీకరణ జరిగింది; అప్పటికి కొన్ని సమాజాలలో వున్న విలువలు కూడా పారిశ్రామికీకరణ ప్రబలమైన పాత్ర వహించడానికి దోహదబడ్డాయి.

ఈవిధంగా ఆధునిక ప్రపంచంలో యీ పెద్ద ఆర్థికతరహాలు స్థాపించబడ్డాయి. తరువాత పాఠంలో మనం ఒక పెద్ద ఆర్థిక సంస్థగా ఆస్తిని గురించి చర్చిద్దాం.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

5. పెట్టుబడిదారి వ్యవస్థ అంటే ఏమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 25.8 సారాంశం

ఈ భాగంలో మన ఆర్థిక వ్యవస్థ, వివిధ రకాల ఆర్థిక వ్యవస్థల గురించి తెలుసుకున్నాం. సాంకేతికత, దాని సామాజిక పరిణామాలను గురించి కూడా తెలుసుకున్నాం.

## 25.9 పదకోశం

ఆర్థిక వ్యవస్థ : సమాజంలో వస్తువుల, సేవల ఉత్పత్తి, పంపిణీ, వినియోగానికి సూటిగా సంబంధించిన సాంస్కృతిక వ్యవస్థ

స్వయం చలనం : స్వయం చలనం అంటే, మానవశక్తికి బదులుగా యంత్రాలను వాడటం. అంటే దీని అర్థం అత్యంత అధునాతన యాంత్రికీకరణం అని మాత్రంకాదు. మనిషి చేతులతో తాకకుండానే పునరుత్పత్తి ప్రక్రియలో కొన్ని భాగాలు యంత్ర సహాయంతో అవి ఒక చోటి నుండి మరొక చోటికి కదలడం మూలంగా జరుగుతుంటాయి. రెండవది ప్రతిస్పందన ప్రక్రియ ద్వారా స్వయం నియంత్రణ జరిగి నిర్ణయాలను చేయడానికి అనువైన సమాచారాన్ని యంత్రాలే అందజేస్తాయి.

## 25.10 చదవదగిన గ్రంథాలు


1. Kingsley Davis : Human Society
2. Harry M. Johnson : A Systematic Sociology
3. MacIver and Page : Society
4. Neil J. Smelser : Economic Institutions


## 25.11 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ఆర్థిక సంస్థల అర్థం, స్వభావం గురించి చర్చించండి
2. సాంకేతిజ్ఞతఅర్థం, ప్రాధాన్యత వివరించండి
3. సాంకేతిజ్ఞతయొక్క సాంఘిక పర్యవసానాలను వివరించండి
4. శ్రమవిభజన అంటే ఏమిటి? దీని ప్రాధాన్యతను వివరించండి
5. శ్రమ విభజనపట్ల దుర్ఖీమ్, కార్ల్‌మార్క్స్‌ల అభిప్రాయాలగురించి చర్చించండి

**II. ఈ కింద ప్రశ్నలకు15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. పెట్టుబడిదారీ విధానం
2. సోషలిజం
3. కమ్యూనిజం
4. పారిశ్రామిక వ్యవస్థ

BRAOU

# భాగం-26 : ఒక సంస్థగా ఆస్తి, వారసత్వపు తరహాలు

విషయక్రమం


26.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

26.1 పరిచయం

26.2 ఆస్తి-అర్థం

26.3 ఆస్తి పరిణామం (Evolution)

26.4 ఆస్తిహక్కుల స్వభావం

26.5 ఆస్తిలో రకాలు

26.6 ఆస్తికి హేతుపూర్వకాధారం

26.7 వారసత్వం

26.7.1 వారసత్వ రకాలు (మితాక్షర, దయాభాగ)

26.8 సారాంశం

26.9 పదకోశం

26.10 చదవదగిన గ్రంథాలు

26.11 నమూనా ప్రశ్నలు


## 26.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఆస్తి వ్యవస్థకు, వారసత్వపు తరహాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సమాజంలో ఆర్థిక నిర్మాణం గురించి చర్చించడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- ఆస్తి అర్థాన్ని చెప్పగలరు
- ఆస్తిహక్కుల లక్షణాలను చర్చించగలరు
- ఆస్తిలో రకాలను వివరించగలరు
- ఆస్తికి హేతుపూర్వకాధారాన్ని వివరించగలరు
- వారసత్వాన్ని నిర్వచించగలరు
- వారసత్వ రకాలను వివరించగలరు

## 26.1 పరిచయం

ఇంతకు ముందు భాగాల్లో మనం ఆర్థిక సంస్థ, వివిధ రకాల ఆర్థిక సంస్థల గురించి తెలుసుకున్నాం. ఈ భాగంలో ఆస్తి వ్యవస్థకు, వారసత్వపు తరహాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సమాజంలో ఆర్థిక నిర్మాణం గురించి తెలుసుకుందాం.

## 26.2 ఆస్తి-అర్థం

ఆర్థిక సంస్థల్ని అధ్యయనం చేసేందుకు ఆస్తిపట్ల అవగాహన మూలాధారం వనరులు అపరిమితంగా వుండి, పుష్కలంగా లభిస్తే యాజమాన్యం సమస్య పరిశీలన అనవసరం గనుక వనరుల కొరతమీదే ఆస్తి ఆధారపడి వుంటుంది. సర్వసామాన్యంగా ఆస్తి వస్తుపూర్వకమని- భూమి లేక, వస్తువులు అనే దురభిప్రాయం ప్రబలి వుంది. కానీ, వాస్తవానికి ఇది భౌతిక వస్తువులపై ఒకరి హక్కును సూచిస్తుంది. కొన్నిసార్లు ఆస్తి అంటే మనిషికి వస్తువులపైగల నియంత్రణ, సమాజం గుర్తించిన నియంత్రణపరంగా, యించుమించు శాశ్వతమైనదిగా, ప్రత్యేకమైనదిగా భావింపబడుతున్నది. అందుచేత, వస్తువులపైనా, వనరులపైనా యీ హక్కు కట్టుబాట్లు, ఆచారాలకు బద్ధమై ఉన్న సమాజంలో విలువ విధానంగా ప్రతిష్టితమై, ఆ సమాజంలో వస్తువులు, వనరులు సద్వినియోగమయ్యేదెలా అనేభావం సంస్థాగతమైందని అనవచ్చును. అందువల్ల, ఆస్తి అనే యోచనలో అత్యంతావశ్యకమైన అంశమేమంటే, ఒకానొక వ్యక్తికి లేదా వ్యక్తులకు కొన్ని పరిమితులకు లోబడి, యితరుల జోక్యానికి అవకాశం లేకుండా, గుర్తింపు పొందిన, వస్తువులపైన గల నియంత్రణాధికారం ఉన్నది. ఈ విధంగా ఆస్తి సొంతం చేసుకున్న వస్తుసంపదనుగాకుండా, యాజమాన్యానికి రూపకల్పన చేసిన హక్కుల్ని సూచిస్తుంది. సంప్రదాయంలో వేళ్ళూని, చట్టంచేత సంరక్షింపబడుతున్నదిగనుక యిది సాంఘికం అయింది. సమాజంలో వ్యవహారంలో వున్న ఆస్తి నిర్వచనం, యీ సందర్భంగా, సమాజ వ్యవస్థను సమూహ సాంస్కృతిక అనుభవాలను ప్రతిబింబిస్తుంది.

## 26.3 ఆస్తి పరిణామం

ఆస్తి అభివృద్ధిలో ప్రధానదశలు ఎత్తిచూపడానికి అనేకమంది గ్రంథకర్తలు ప్రయత్నం చేశారు. కార్ల్‌మార్క్స్,ఆయన సహచరులు ఆస్తి పరిణామంలో మూడు ప్రధాన దశలను సూచించారు. తొలుత అన్ని వస్తువుల్నీ పొంది, సమష్టిగా పంచుకొనే వర్గరహిత సమాజంవుండేది. దీనిని "ఆదిమ కమ్యూనిజం" (Primitive Communism) అంటున్నారు. ఇది వివిధ రీతులైన భిన్న భిన్న వర్గాలకు మళ్ళీ, ఉత్పత్తిద్వారా వ్యక్తిపరమైన ప్రయివేటు యాజమాన్యానికి దారితీసింది. ఇది తిరిగి మళ్ళీ ఒక ఉన్నతస్థాయి వర్గరహిత సమాజానికి చేరుకొంటుంది.

BRAOU

హాబ్‌హౌస్ (Hobhouse) కూడా మూడు దశలను వర్ణించాడు. తొలుత అతి తక్కువ సామా జిక వైవిధ్యం, అసమానత ఉండేది; ఉత్పత్తి సాధనాలన్నీ ఉమ్మడి యాజమాన్యం ఉండేవి. లేదా సముదాయమే వీటిని నియంత్రించేది. రెండవదశలో, సంపద పెరిగి, సమాజంలో వైవిధ్యం వచ్చి, పేద, ధనికవర్గాలు ఏర్పడి, ఉత్పత్తి సాధనాల వ్యక్తిగత యాజమాన్యం ప్రబలమైంది. చివరిదశలో ఉన్న పారిశ్రామిక వ్యవస్థ, సమానత్వం, స్వేచ్ఛ, సాముదాయక నియంత్రణ కలగవలసి వుండవచ్చునని ఆయన సూచించాడు. ఆ విధంగా హాబ్‌హౌస్ పథకం మార్క్సిస్టు వర్గీకరణను సన్నిహితంగా అనుసరిస్తునది.

సాధారణంగా, వ్యవసాయం, తయారీ, వాణిజ్యం అభివృద్ధి చెంది, వ్యక్తిపరమైన లేదా, సమష్టి ఉత్పత్తి యాజమాన్యం అమల్లోనికి వచ్చింది. కాని యింకా కొన్ని సమాజాలలో సార్వజనిక యాజమాన్యం కొనసాగుతున్నది. ఉదాహరణకి, సముదాయమే సాగు నియంత్రణ సాగిస్తూ, వివాదాల పరిష్కారంలో కొన్ని హక్కుల నియంత్రణను అమలు చేసే భూస్వామ్య ఐరోపాకు చెందిన క్షేత్రస్వామ్య విధానాన్ని పేర్కొనవచ్చు. మరొక ఉదాహరణ, దక్షిణ భారతదేశంలో నీలగిరి కొండల్లో నివసించే తోడాలు. వారిలో కొన్ని తరహాల ఆస్తిని తెగ ఆధీనంలో వుంచుకొంటుంది. ఆస్తి యాజ మాన్యం మూడు ప్రధాన సూత్రాలపై ఆధారపడి వుంటుంది. మొదటిది- దుస్తులు, ఆభరణాలు, తనకు మాత్రమే ప్రత్యేకించి హక్కులున్న, తనకు యిచ్చవచ్చినప్పుడు తెగనమ్ముకోగలిగిన తదితర గృహోపకరణ పరికరాలు; రెండవది కుటుంబ యాజమాన్యంలో బర్రెలు (తోడాలకిదే జీవనాధారం) మూడవది తెగ తన యాజమాన్యంలో వుంచుకొనే పాడి పశువుల కొట్టాలు, భూమి ప్రధాన గ్రామాలు.

ప్రతిసభ్యుడు తన వర్గం యాజమాన్యంలోని భూమిపై పశువుల్ని మేపుకొని, గ్రామాల్లో నివశిస్తూ, కర్మకాండలకు, మతపరమైన ఉత్సవాలకు పాడి పశువుల కొట్టాలను వినియోగించే హక్కు కలిగి వుంటాడు. ఈ విధంగా, వ్యక్తిపరమైన యాజమాన్యం బాగా అభివృద్ధి చెందిన చోట్ల కూడా కొంత సాముదాయక నియంత్రణ మిగిలి వుంది. ఐతే, పెట్టుబడిదారీ విధానమే అధికారం కోసం ఆస్తి పెంచుకోవాలని, అపరిమితంగా వ్యక్తిగతమైన సంపదను సమీకరించుకోవాలని ప్రేరేపించింది. ఇటీవలి కాలంలో, ఆర్థిక వనరులు కలిగిన వ్యక్తిపరమైన యజమానులపై సాముదాయక ఆంక్షలు తిరిగి విధించాలని ప్రయత్నాలు జరుగుతున్నవి. సహకార విధానాలు, ప్రభుత్వ యాజమాన్యరూపంలో సమష్టి తరహాల ఆస్తి విస్తరణ కూడా జరుగుతున్నవి. భారతదేశంలో, సమాజంలో వ్యక్తిపరమైన యాజమాన్యం, పబ్లిక్ యాజమాన్యంరెండూ తారసిల్లుతాయి. కాని వ్యక్తిపరమైన యాజమాన్యానిదే పై చేయి. సోవియెట్ యూనియన్‌లో ఆస్తి విధానాలకంటె విలక్షణంగా వుంటుంది. సమాజంలో ఆర్థిక వనరుల విషయంలో పబ్లిక్ తరహా, సమష్టి తరహా యాజమాన్యాలు రెండూ వున్నా, పబ్లిక్ రంగమే కీలకపాత్ర వహిస్తోంది.

ఈ విధంగా ఆస్తి యాజమాన్యం విషయంలో విభిన్న సమాజాల్లో వివిధ విధానాలు వున్నాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. ఆస్తి అంటే ఏమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 26.4 ఆస్తిహక్కుల స్వభావం

ఈ సంస్థకే విశేషమైన ప్రత్యేకతగా నిలిచే కొన్ని లక్షణాలు ఆస్తి హక్కుల విషయంలో కానవస్తాయి. కింగ్స్లీ డేవిస్ (Kingsley Davis) యీ లక్షణాలనిలా అభివర్ణించాడు:

1) ఆస్తి హక్కులు బదిలీ కావచ్చు. ఒక తరం నుండి మరొక తరానికి ఆస్తి విక్రయించవచ్చును లేదా సంక్రమించవచ్చును. ఈ సందర్భంగా ఒక వ్యక్తినుండి మరొక వ్యక్తికి ఆస్తిహక్కు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొన్ని కేసులలో ఆస్తి విక్రయంపై కొన్ని ఆంక్షలు విధించవచ్చు. కొన్ని సమూహాలకి యీ ఆంక్షలు వర్తిస్తాయి. ఉదాహరణకి, అస్సాంలో నివశించే ఖాసీలలో చిట్టచివరి కుమార్తెకు ఆస్తి మొత్తం సంక్రమిస్తుంది; ఆమె యీ ఆస్తి అంతటికీ సంరక్షకురాలు; కాని ఏ విధంగాను ఆస్తిని ఆమె విక్రయించే వీలులేదు. అదే ప్రాంతానికి చెందిన గారో జాతివారిలో తల్లిదండ్రులు ఎంపిక చేసిన ఎవరో ఒక కుమార్తెకు ఆస్తి సంక్రమిస్తుంది; ఆస్తిని ఆమె భర్త నియంత్రించాలి. అతడా ఆస్తిని ఏ విధంగాను అమ్మరాదు. వదులుకొనే వీలు లేదు. ఈ విధంగా వ్యక్తిగతంగా సభ్యులెవరూసమూహానికి చెందిన ఆస్తిని అమ్మే వీలులేదు. ఐతే సమూహంలో ఒక తరానికి ఆ తరువాత తరానికి మధ్య ఆస్తి చేతులు మారటానికి ఈ అమ్మరాదనే ఆంక్ష వర్తించదు. ఏ కేసుకు సంబంధించి అయినా, ఆస్తి దృక్తపథం విక్రయంపై లేదా, సంక్రమించడంపై కొన్ని ఆంక్షలకు లోబడి బదిలీ చేయవచ్చనే విషయాన్ని సూచిస్తుంది.

2) ఆస్తి హక్కులకు సంబంధించి యాజమాన్యానికి, ఒక వస్తువును కలిగి ఉండడానికి మధ్య ఒక ప్రధానమైన తేడా వుంది. ఒక వ్యక్తికి ఒక వస్తువు సొంతమై వుండవచ్చు. కాని వాస్తవానికి దానినతడు వినియోగించలేకపోవచ్చు. అనుభవించలేకపోవచ్చు. మరొక వ్యక్తి, ఆ వస్తువును కాజేయవచ్చు లేదా అడిగితీసుకొనవచ్చు. ఒక యజమాని అనుమతితో వినియోగించి అనుభవించవచ్చు; అతడి నుండి

భవనం ఒక వ్యక్తి పేరిట ఉన్నా, మరెవరో వ్యక్తి (అద్దెవాసి) కొంత మూల్యం చెల్లిస్తూ అందులో నివసిస్తూ వుండవచ్చు.

3. ఆస్తియొక్క మూడవ లక్షణం దాని అధికారానికి చెందిన అంశం. ఒక సామాజిక సంస్థవలె, ఆస్తి ఆయా వస్తువులపైనే కాకుండా వ్యక్తులమీద కూడా అధికారాన్ని కలుగజేస్తుంది. ఆస్తిగలిగి ఉన్న యజమానులు, అది లేనివారిని నియంత్రించడానికి ఒక సాధనం.

ఆస్తిహక్కులు సమాజంలో అంతరంగికంగా సమష్టి ఒప్పందానికి లోబడి, అధికారవు, సాహిత్యపు చట్టబద్ధమైన రీతులచే కొమ్ము కాయబడుతూన్న ప్రమాణాత్మకమైన నిర్వచనాలు. కొరతబడ్డ వనరులపై హక్కుల గురించి సమష్టి ఒప్పందాలుండటంవల్లనే ప్రధానంగా ఆస్తి వుంటున్నది. వ్యక్తులకు అటువంటి హక్కులను కేటాయించే ప్రయివేటు ఆస్తికి కూడా యిది వర్తిస్తుంది. ఐతే వ్యవస్థలో ఉన్న చట్టాలు అటువంటి హక్కులను పరిరక్షించి అమలు చేయటంవల్లనే ప్రధానంగా ఒక వ్యక్తికి ప్రయివేటు ఆస్తి హక్కులుంటున్నాయి.

సాంఘికంగా నిర్వచింపబడి అమలు చేయబడే ఒక హక్కుల విధానం గనుకనే ప్రధానంగా ఆస్తి హక్కులు ఎల్లప్పుడూ పరిమితమైనవిగా వుంటున్నాయి. యజమానికి తన ఆస్తిని తానెంచుకున్న రీతిలో ఎల్లప్పుడూ ఏదీ చేయలేకపోవచ్చు. ఆస్తి నైతిక వినియోగాన్ని క్రమబద్ధం చేసే చట్టాలు ఎల్లప్పుడూ వుంటాయి; ఆధునిక కాలంలో ప్రయివేటు యజమానులపై అనేక ఆంక్షలు విధించబడ్డాయి; అవి ప్రయివేటు యజమాని అనుభవిస్తున్న వస్తువు హక్కుపై కొన్ని ఆంక్షలను వర్తింపజేసే అగ్ని మరియు ఆరోగ్య క్రమబద్ధతలు, భద్రతా సంబంధమైన క్రమబద్ధతలు భారీ రహదార్ల నిర్మాణానికిగాను భవనాలను స్వాధీనం చేసుకొనేవిధంగా, నియంత్రిత, నిర్దిష్ట పరిస్థితుల్లో ఆస్తిని పబ్లిక్ వినియోగానికి స్వాధీనం చేసుకొనేందుకు కూడావీలువుంది. ఆస్తికి యజమానులు పన్నులను కూడా చెల్లించాల్సి వుంటుంది; లేకుంటే ఆస్తిహక్కులు వదులుకోవాల్సివుంటుంది.

## 26.5 ఆస్తి రకాలు

ఆస్తి హక్కులలో ప్రయివేటు ఆస్తి కూడా ఒకటి; ప్రయివేటు యాజమాన్యం గరిష్ఠ స్థాయిన చెలామణీ ఉన్న సమాజాలలోకూడా తదితర యాజమాన్యపు రీతులు తప్పవు.

ఇంతకుముందే ప్రస్తావించినట్లుగా సాంప్రదాయక సమాజాలలో ఆస్తి విషయంలోసామాజిక భావమే ఎల్లప్పుడూ వుంటూ వచ్చింది. ఉదాహరణకి దున్నుకొనడానికిగాని, వేటాడేందుకుగాని భూమి మొత్తం సమూహానికి చెందిన భూమిగానే పరిగణించేవారు. పబ్లిక్ యాజమాన్యం అంటే రాజకీయ సమష్టి తత్వం, వ్యవస్థ లేదా వ్యవస్థలోని ఒక భాగం పేరిట ఆస్తి హక్కులు వుంచడం అని అర్థం. ఉత్పత్తి సాధనాల సామాజీకరణమే సోషలిజానికి మూలాధారం. మార్క్సిస్టు తరహా సోషలిజంలో యిది కీలకమైన సూత్రం. మార్క్సిస్టు దృక్పథంలో రెండు భావాలు వ్యక్తమయ్యాయి. మొదటిది, ఆస్తిహక్కు రెండు వర్గాలను సృష్టించింది- ఆస్తి సొంతం చేసుకొన్నవారు, ఆస్తి లేనివారు; ఆస్తులున్నవారికే అధికారం ప్రాప్తించింది. ఏ మానవ సమాజంలోనైనా, అది వ్యావసాయకమైనా, పారిశ్రామికమైనా, మానవుడి బ్రతుకు తెరువుకోసం అవసరమైన కొరవడి ఉన్న వనరుల నియంత్రణ ఎల్లప్పుడూ ఒక శక్తివంతమైన సాంఘికవర్గాన్ని సృష్టించింది. రెండవ భాగం యేమంటే, యాజమాన్యంఅంటే, వాస్తవ నియంత్రణ, అమలు అని అర్థం. 19వ శతాబ్దంలో యిది పాక్షికంగా యథార్థమైనా, 20వ శతాబ్దంలో ముఖ్యంగా సహకార వ్యవస్థ తలెత్తడంతో యీ భావానికి తావు లేకుండా పోయింది.

మదుపు చేసేందుకు పెట్టుబడుల సమీకరణ కోసం న్యాయసంస్థ సంప్రదాయం ఒక గణనీయమైన సాధనాన్ని సృష్టించింది; ఏదో కొద్దిమంది సామర్థ్యంపైనే ఆధారపడకుండా యిది అనేకమందిని సమీకరించేందుకు అనుమతించింది. ఐతే యిందుకు పర్యవసానం, ఆ వెంటనే ప్రభావం చూపకున్నప్పటికీ, కొద్దికాలం తరువాత పరిశ్రమ నియంత్రణ అమలు తీరుతెన్నుల నుండి యాజమాన్యం విడివడి పోయింది. ఉద్యోగులకు ఆదేశాలిచ్చి, వారి పనిని పర్యవేక్షిస్తూ, సంస్థలో మౌలికవిధాన నిర్ణయాలు

కూడా చేసే మేనేజిమెంట్ స్వయంగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఆధునిక కాలంలో సంభవించిన గణనీయమైన పరిణామాల్లో పేర్కొనదగ్గది మరొకటుంది. ప్రయివేటు ఆస్తిపట్ల ప్రస్తుతం ప్రబలి ఉన్న దృక్పథాన్ని అనుసరించి ఏమాత్రం న్యాయబద్ధంకాని విధాన నిర్ణయాధికారాన్ని వినియోగించే వృత్తిపరమైన మేనేజిమెంట్ ఆవిర్భావం.

ఆస్తిహక్కులు వినియోగించి తీరాలని అర్థం కాదు. ఆస్తిని ఇతరులు ఋణంగా స్వీకరించవచ్చు. అద్దెకు తీసుకోవచ్చు; కౌలుకు పొంది లేదా ఇతరత్రా వినియోగించవచ్చు. అధునాతన సంస్థలో యాజమాన్యం, నియంత్రణ వేరువేరు కావడంవల్ల ఆస్తిహక్కుల మౌలిక ప్రాధాన్యత మారింది.

వాస్తవానికి వేరుప్రక్రియలు గాకుండా, సమాజంలో సమకాలీన రాజకీయ సిద్ధాంతానికి ప్రతీకగా గణనీయమైన సైద్ధాంతిక, రాజకీయ విధులు పారిశ్రామిక విధానంలో యాజమాన్యానికి ఉన్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో స్టాక్ హోల్డరు తనను తాను ఒక పెట్టుబడి పెట్టేవ్యక్తిగా అభివర్ణించు కుంటాడుగాని యజమానినని చెప్పుకోడు. అలాగే సోవియెట్ యూనియన్‌లో ఉత్పత్తిసాధనాల పబ్లిక్ యాజమాన్యంకూడా, ప్రభుత్వం చేతిలో అసలు నియంత్రణ వుండకుండా, కమ్యూనిస్టుపార్టీ చేతుల్లో వుంటుంది.

19వ శతాబ్దంలో సోషలిజం సవాలు పెట్టుబడి మరియు శ్రమసమ్మిత విధానంలో ప్రతిష్ఠితమైందికాని, 20వ శతాబ్దంలో యాజమాన్యానికీ, శ్రామికవర్గానికి తారతమ్యంలో ఇది వుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

2. ఆస్తిహక్కు అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 26.6 ఆస్తికి హేతుపూర్వకాధారం (The Rationale of Property)

ప్రయివేటు ఆస్తి సంస్థను అనేకవిధాల సమర్థించడం, ఖండించడం జరిగింది. ప్రయివేటు ఆస్తిని సమర్థించిన తొలివారులో జాన్ లాక్ (John Locke) ఒకరు. ఆస్తి మనిషికి సహజసిద్ధమని ఆయన వాదించాడు. ఆయన వాదాన్ననుసరించి, ప్రకృతి వ్యవస్థలో అన్నీ సర్వసాధారణమే; ఏ మనిషికీ ఇతరులపై ఆధిపత్యపు హక్కు ప్రత్యేకించి లేదు. ప్రకృతి సహజంగా ప్రతి మనిషి తనకుతానే సర్వం సహాధికారి, అంతకు మించిన అధిపత్యం ఏదీ లేదు; కాని అతడు తన శ్రమను ఏ వస్తువుకైనా వినియోగించి పాటుపడితే, అతడు ప్రత్యేక ఆస్తిని పొందగలుగుతాడు. ఈ విధంగా లాక్‌ననుసరించి, ప్రయివేటు ఆస్తిహక్కు కింద మనిషి తనవ్యక్తిత్వాన్ని ఉత్పన్నమయిన వస్తువులలోకి విస్తరింపజేస్తు న్నాడన్నమాట. జీవనానికి, స్వేచ్ఛకు హక్కు వున్న విధంగానే, ఒక వ్యక్తికి ఆస్తిహక్కు సైతం మౌలికమైన, విడదీయరాని హక్కు. ఏ వ్యక్తి, ఏ ప్రభుత్వమూ యీ హక్కును ఉల్లంఘించడం సరైందికాదు. వ్యక్తివాదానికి మూల స్తంభాలలో ఒకటైన సహజ సిద్ధంగా ఆస్తిహక్కు సిద్ధాంతం ఇటువంటిది. అందువల్లనే వ్యక్తివాదులు, మనిషి హేతుపూర్వకమైన ఉనికికి ఆస్తి అత్యవసరమని వాదిస్తారు. వ్యక్తిపరమైన శక్తి సామర్థ్యాలు స్వేచ్ఛగా వర్తించడం అవసరం.

కానీ యితరులు కొందరు ఆస్తిహక్కు సహజసిద్ధం కాదని వాదిస్తారు. ఆస్తిహక్కుతో సహా సర్వ హక్కులు వికసనంయొక్క ఒకానొక దశలో సమాజం బహూకరించినవే, వాటిని సమాజం ద్వారానే చెల్లుబాటు చేసుకోవాల్సి వుంది. మనిషి సమాజంలో ఒక అంతర్భాగం. సమాజానికి వ్యతిరిక్తంగా



BRAOU

అనుల్లంఘనీయమైన హక్కులేవీ సంతరించుకోలేదు. అందుచేత, ఆస్తిహక్కు వ్యవస్థపట్ల ఒకరివిధి నిర్వర్తించడంతో సంబంధం కల్గి వుంటుంది.

సహజ హక్కుల సిద్ధాంతానికి వ్యతిరేకంగా ప్రౌధాన్ (Proudhan) ఆస్తిని ఒక కార్యంగా అభివర్ణించాడు. ప్రౌధాన్ అభిప్రాయం స్వయం వ్యతిరిక్తంగా ఉంది. ఆస్తిహక్కు గుర్తింపబడకుంటే, దొంగతనానికి అవకాశమే వుండదుకదా! అంతేగాకుండా, సామాజిక వ్యవస్థపై ఆధారపడ్డ, అందులో అంతర్భాగమైనా ఆస్తి సర్వస్వం స్వాభావికంగా సామాజికమైందనే సంగతిని గుర్తించడంలో ప్రౌధాన్ విఫలుడయ్యాడు.

హాబ్‌హౌస్ ఆస్తి అభివృద్ధిపట్ల వెలిబుచ్చిన అభిప్రాయంలో, అన్ని సమాజాలలోను కొంత వ్యక్తి పరమైన ప్రయివేటు ఆస్తి వుందనీ, కాని చాలావరకు ఆదిమ సమాజాలతో ప్రధానమైన ఆర్థిక వనరులు ఒక తెగకు, వర్గానికి, సమూహానికి (వేటాడే ప్రాంతం, పచ్చిక బయళ్ళు మొ.) సామాజికపరమైనవే అనే విషయాన్ని వివరించాడు. అధికంగా అభివృద్ధి చెందిన వ్యావసాయక సమాజాలలో ప్రయివేటు యాజమాన్యం ప్రబలమైంది.

లోయీ (Lowie) కూడా యిదే అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. ఆదిమ సంతతి వారందరిలోనూ, బహుమతులు, ఆయుధాలు, దుస్తులు, ఆభరణాలు, గృహోపయుక్తమైన పనిముట్లు వంటి వ్యక్తిగత విషయాల్లో ప్రయివేటు ఆస్తి వుండేది. ఉత్పత్తి సాధనాలకు సంబంధించినంత వరకు వేటగాండ్రలోను, ఆహారం సేకరించే వారిలోను భూమి తెగకు సంబంధించిన ఆస్తి వ్యవసాయదారులలోను, ఆదిమ జాతుల్లోను తరచు వ్యక్తిగత ఆస్తి కనిపిస్తుంది. భూమి తెగ స్వాధీనమే అయినా పశువులను విడివిడిగా కలిగి వుండేవారు.

సాధారణంగా, చాలా సమాజాలలో ఉమ్మడి కుటుంబపు సర్వస్వామ్యం అగుపిస్తుంది. సోవియెట్ యూనియన్‌లోని సోషలిస్టు సమాజంలో కూడా వ్యక్తిపరమైన ప్రయివేటు ఆస్తి హక్కును సాధారణంగా గుర్తించారు. అందువల్ల, ఆదిమజాతి ప్రజలలో ఉత్పత్తి సాధనాల ఉమ్మడి స్వామ్యం సామాన్యమే అయినప్పటికీ కమ్యూనిజం అని చెప్పబడేదీ కూడా వ్యక్తిపరమైన ఆస్తిహక్కు లేకుండా వుండదని మనం అనవచ్చును; ఈనాడు సోవియెట్ యూనియన్‌లో జరుగుతున్నదిదే. పెట్టుబడిదారీ సమాజాలలో ప్రయివేటు ఆస్తి హక్కులను వ్యవస్థ క్రమబద్ధం చేస్తుంది.

ఈ విధంగా ఆస్తిని రద్దు చేయటం సాధ్యంకాదని కింగ్‌స్లీ డేవిస్ (Kingsley Davis) ప్రకటించాడు. సమానత్వం ప్రాతిపదికగాగల కమ్యూనిస్టు సమాజం కూడా వ్యక్తిపరమైన ఆస్తిహక్కును గుర్తించాల్సిందే. ఉత్పాదకతా సాంకేతికజ్ఞతలో ఏ ఒక్కరికి ప్రయివేటు యాజమాన్యపు హక్కులు లేకుండా సమాజంలో ఆవశ్యక విధులన్నింటినీ నిర్వర్తింపవచ్చుననే సత్యాన్ని సోవియెట్ యూనియన్ రుజువు చేస్తుంది. అందుచేత, సర్వసాధారణంగా ఆస్తి మనిషికి సహజ సిద్ధమైంది కాదు, దొంగిలించింది కాదు.

ఇతర సామాజిక శాస్త్రజ్ఞులు మనిషి చేసే పనికి ప్రోత్సాహకం అవసరమని వాదిస్తారు. ఆస్తి పొందడానికి అధికారం యిటువంటి ఒక ప్రోత్సాహకాన్ని కల్పిస్తుంది. సమాజం మేలు మనసులో పెట్టుకొని పని చేసేందుకు యిది తోడ్పడుతుంది. ఇది సర్వకాలిక సత్యంకాదు. కాబట్టి ఈ వాదం సంపూర్ణంగా ఆమోదయోగ్యం కాదు.

వ్యక్తికి అతడు చేసిన కృషికి ప్రతిఫలంగా ఆస్తి వస్తుందనే విషయంపై ఆధారపడి ఆస్తి హక్కు ఎల్లప్పుడూ సమర్థింపబడుతున్నది. అయితే ఈ నైతిక వాదాన్ని సమర్థించేవారు యితర విషయాలను పరిగణనలోనికి తీసుకోలేదు. నిరంతరం అవిశ్రాంతంగా పాటుబడుతున్న లక్షలాదిమంది ఎప్పటికీ లక్షాధికార్లెందుకు కాలేదో వీరువివరించలేపోయారు. అప్పుడు మాత్రమే ఆస్తి సామర్థ్యానికి ప్రతిఫలం కాగలుగుతుంది.

నైతికంగా, ఒక స్వేచ్ఛాయుతమైన, ప్రయోజనాత్మకమైన, జీవితానికి భౌతికపరమైన స్థితిగతులను కల్పించడం ఆస్తి విధి. ఐతే ఆచరణ రూపంలో పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థతో సహా ఆర్థికవ్యవస్థలన్నీ

BRAOU

ఈ లక్ష్యసాధనలో విఫలమయ్యాయి. శ్రామిక జనులకు సంబంధించినంత వరకు ప్రాథమిక సామాజిక విధులైన భద్రత, శాశ్వతత్వం కల్పించడంలో ఆస్తి లక్ష్యాన్ని సాధించలేదని చెప్పాలి. అందుచేత ప్రస్తుత ఆర్థికవ్యవస్థ కూడా సమర్థనీయం కాదు, కొద్దిమంది వ్యక్తులే ఆస్తిని కలిగి వుండడంతో, యితరుల అవసరాలు తీరడానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అవరోధం కలుగుతుంది.

ప్రస్తుతం ఉన్న ఆస్తి విధానాలుచాలామంది వ్యక్తులకు తాము సంపూర్ణ జీవితం గడిపేందుకు అనువైన గుణగణాలు అమలుచేసుకోకుండా అవరోధం కల్పిస్తున్న దృష్ట్యా మనోవిజ్ఞానపరంగా అసమగ్రంగా ఉన్నాయి. తమ ఆస్తిహక్కులు సామాజిక విలువలతో పొంతనలేకుండా వుండికేవలం ఆడంబరాలైన సామగ్రినిసొంతం చేసుకొని ఎల్లప్పుడూ విరామాన్ని ఆశించే వరాన్నభుక్కులైన ఒక వర్గాన్ని సృష్టిస్తున్నందున యిది నైతికంగా కూడా అసమగ్రమైనదే. దీని ప్రక్రియలననుసరించి జీవించేవారికి స్వేచ్ఛాయుతమైన, భద్రతకలిగిన, ప్రయోజనకరమైన జీవనానికి అనువైన స్థితిగతులను అందించడానికి సంపదను పంపిణీ చేయటంలో విఫలమైనందున ఇది సాంఘికంగాను, ఆర్థికంగాను కూడా అసమగ్రమైంది.

ఐతే ఆస్తిని రద్దు చేయాలని మాత్రం దీని భావం కాదు. వ్యక్తిగత కృషికి పర్యవసానంగా లభించినప్పుడు మాత్రమే ఆస్తి హక్కు సమర్థనీయమైందని కొందరు మేధావులు ఉగ్గడిస్తున్నారు. అంటే ఆస్తి స్వయంకృషివల్ల సాధించబడాలన్న మాట; ప్రతి ఒక్కరికీ యీ విధమైన కృషిచేసుకొనేందుకు సమమైన, సముచితమైన అవకాశాలిచ్చే విధంగా నిర్వహింపబడాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

3. ప్రయివేటు ఆస్తి అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 26.7 వారసత్వం

ఆస్తి ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించడమే వారసత్వం; ఈ ప్రక్రియ తరచుగా సంక్లిష్టమైన సంస్థాగత నిబంధనలతో ముడివడి వుంటుంది.

### 26.7.1 వారసత్వం రకాలు

హిందూ ఉమ్మడి కుటుంబంలో అత్యంత విస్తృతమైన, సంక్లిష్టమైన వారసత్వ విధానపు నిబంధనలు మనకు గోచరిస్తాయి. హిందూ ఉమ్మడి కుటుంబంలో వివిధ సభ్యుల వారసత్వానికి, ఆస్తిహక్కులకు సంబంధించి ఎలా ఆచరణ నిర్ణయం జరగాలి అనే విషయమై ఇరువురు తమ వ్యాఖ్యానాలు అందించారు. వారు ఆంధ్రప్రదేశ్ నుండి విజ్ఞానేశ్వర్, భోపాల్ నుండి జీమూతవాహన. బ్రిటిష్‌వారు రూపొందించిన హిందూ శాసనం ఈ ఇద్దరు గ్రంథకర్తల రచనలు, వారివిమర్శకుల, అనుచరుల రచనలపై ఆధారపడి జరిగింది. యాజ్ఞవల్క్యస్మృతిపై విజ్ఞానేశ్వర్ రాసిన వ్యాఖ్యానం "మితాక్షర"మని పిలువబడుతోంది.

స్మృతులన్నిటిలోను వారసత్వంపై విభాగం వుంది. మితాక్షర, యాజ్ఞవల్క్యస్మృతికి అనుసరణమైనా యితర స్మృతుల నుండి కూడా కొన్ని ముఖ్య ప్రామాణిక విషయాలను ఉటంకించింది. జీమూతవాహన కేవలం వారసత్వంగురించి మాత్రమే రాశారు. ఆయనకు ప్రామాణీకృత గ్రంథం

మనుస్మృతి. ఆయన ఇతర స్మృతులను కూడా ఉటంకించాడు. బెంగాల్‌లోను, తూర్పు బీహార్‌లోని ఆయన రచించిన దయాభాగ (వారసత్వపు ఆస్తి విభజన) ఒక ప్రామాణిక గ్రంథం కొన్ని చిన్నచిన్న ప్రాంతీయమైన మార్పులతో తతిమ్మా భారతదేశంలో అంతా మితాక్షరను ప్రమాణంగా స్వీకరించారు.

స్మృతులలో వివిధ తరహాల ఆస్తి గురించి ప్రస్తావనవుంది. (అ) ఆర్జించిగాని, పాండిత్యం వల్ల పొందిన బహుమతులు (భూమి, గోవులు, నగదు) వల్లగాని ఒకరు సంపాదించిన ఆస్తి, (ఆ) దాయాదుల ఆస్తి. ఈ ఆస్తిని పురుషులే సొంతం చేసుకొనే వారు. కొన్ని సందర్భాలలో మహిళలు భూమి సంబంధిత ఆస్తిపై ఆసక్తి చూపేవారు. కాని ఆస్తిని స్వంతం చేసుకొనే వారుకారు. దుస్తులు, నగదు, బహుమతులు వంటి వివాహ సమయంలో వచ్చిన ఆస్తి వారి స్వంతం అయ్యేది. ఆమె ఆ ఆస్తిని కుమార్తెకు యివ్వగలిగేది. పురుషుడు తన భార్యకు కానుకగా యిచ్చినదల్లా, ఆమె ఆస్తిఅయ్యేది. ఐతే వారసత్వపు ఆస్తికి సంబంధించిన కానుకలివ్వడంపై ఆంక్ష వుండేది.

జీమూత వాహన సూత్రాన్ననుసరించి వారసత్వపు ఆస్తి హక్కు, ఆ ఆస్తిగల వ్యక్తి మరణానంతరమే ప్రాప్తించాలి. అంటే యజమాని మరణించినప్పుడు ఆస్తి విభజన జరిపేందుకు సముచిత సమయం అన్నమాట.

ఇందుకు భిన్నంగా విజ్ఞానేశ్వర్ పుట్టుకతో యాజమాన్యపు సిద్ధాంతాన్ని సమర్థించాడు- అంటే వంశ పారంపర్యపు ఆస్తి ఒక పురుషుడి, అతడి వంశీయులకి సమష్టిగా చెందేది- వారు సహభాగస్వాములు, ఆస్తికి సహ యజమానులు. సహభాగస్వాములు ఏ సమయంలో విభజన జరగాలని యిచ్ఛగిస్తే, అదే ఆస్తి విభజనకు తగిన సమయం.

ఈ విధంగా దయా- భాగ విధానంలో ఒక పురుషుడు మరణించినప్పుడు అతడి పేరిట గల ఆస్తిని, అతడి కుమారులందరికీ, సరిసమానంగా పంచేవారు. సోదరులతోబాటుగా సమష్టిగా ఆస్తి కలిగి వుంటే, సోదరుల ఆస్తిని అలా వదిలి, (అతడికి వచ్చే ఒక సమభాగం) అతడి భాగాన్ని అతడి కుమారులకుసమంగా పంచి యిచ్చేవారు. మితాక్షర విధానంలో ఆస్తి విభజన దయాభాగ విధానంలో మాదిరిగానే జరిగేది. ఒక పురుషుడి కుమారులకు సమభాగాలు యిచ్చేవారు. ఐతే ఏ సమయంలోనైనా ఆస్తి విభజన జరగవచ్చు.

వారసత్వపుసమస్య విషయంలో, మరణించిన వ్యక్తియొక్క ఆస్తి అతడికి అత్యధిక ఆత్మీయ ప్రయోజనాన్ని తెచ్చిపెట్టిన వ్యక్తికి వెళ్తుందని అంటాడు జీమూతవాహన. హిందూ ధర్మశాస్త్రరీత్యా నిర్దేశించిన కొన్ని దినాలలో ఆ వ్యక్తికి పిండ ప్రధానం చేసినప్పుడు ఆ మరణించి ఒక వ్యక్తికి ప్రయోజనం చేకూరుతుంది. పిండప్రదానం చేసినవారిని, స్వీకరించినవారిని సపిండ్యులని పిలిచేవారు. వారసత్వపు సిద్ధాంతం మరే యితర విషయంకంటే ఏక రక్తబంధుత్వం మీదనే ఆధారపడి వుందని అంటాడు. విజ్ఞానేశ్వర్.

భారతదేశంలో నేడు కుటుంబ ఆస్తి కుమారులకు సమానంగా పంచబడుతోంది. వారసత్వపు నిబంధనలు హిందూవారసత్వపు చట్టం అనుసరించి ఉన్నాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

4. వారసత్వం అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

BRAOU

## 26.8 సారాంశం

ఈ భాగంలో మనం ఆస్తి అర్థాన్ని, స్వభావాన్ని గురించి తెలుసుకున్నాం. ఆస్తి సొంతం చేసుకున్న వస్తు సంపదనుకాకుండా, యాజమాన్యానికి రూపకల్పన చేసిన హక్కుల్ని సూచిస్తుంది. ఆస్తి ఒక తరం నుండి మరొక తరానికి, సంక్రమించడమే వారసత్వం. ఈ ప్రక్రియ తరచుగా సంక్లిష్టమైన సంస్థాగత నిబంధనలతో ముడిపడి వుంటుంది. దయాభాగ, మితాక్షర అనే రెండు విధాలైన వారసత్వపు ఆస్తి విభజన నియమాలుభారతదేశంలో ఉన్నాయి. నేడు కుటుంబం ఆస్తి కుమారులకు సమానంగా పంచబడుతోంది. వారసత్వపు నిబంధనలు హిందూ వారసత్వపు చట్టం అనుసరించి ఉన్నాయి.

## 26.9 పదకోశం

ఆస్తి : ఆస్తి సొంతం చేసుకున్న వస్తు సంపదను గాకుండా, యాజమాన్యానికి రూపకల్పన చేసిన హక్కుల్ని సూచిస్తుంది.

ఆస్తిహక్కులు : ఆస్తిహక్కులు సమాజంలో అంతరంగికంగా సంతుష్టి ఒప్పందానికి లోబడి, అధికారపు, సాహిత్యపు చట్టబద్ధమైన రీతులలో కొమ్ము కాయబడుతున్న ప్రమాణాత్మకమైన నిర్వచనాలు

వారసత్వం : ఆస్తి ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించడమే వారసత్వం

## 26.10 చదవదగిన గ్రంథాలు


1. Kingsley Davis : Human Society
2. L.T. Hobhouse : Social Development
3. R.H. Lowie : Primitive Society
4. L.T. Hobhouse : "The Historical Evolution of Property in fact and in Idea" in Property, its Duties and Rights.
5. Prabhu P.N. : Hindu Social Organization


BRAOU

## 26.11 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ఆస్తి అంటే ఏమిటి? ఆస్తి పరిణామం గురించి చర్చించండి.
2. వారసత్వం అంటే ఏమిటి? దయాభాగ, మితాక్షర వారసత్వపు రకాలను వివరించండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ఏదైనా ఒక ఆస్తి రకాన్ని గురించి చర్చించండి
2. ఆస్తిహక్కుల ఉనికి ఏ విధంగా సమర్థనీయం?

# ఖండం 11: రాజకీయ వ్యవస్థలు

భాగం 27: రాజకీయ వ్యవస్థ, సమాజ వ్యవస్థ రీతులు

భాగం 28: రాజకీయ సాంఘిక ప్రాతిపదిక

BRAOU

BRAOU

# భాగం-27 : రాజకీయ వ్యవస్థ, సమాజం - వ్యవస్థ ప్రకార్యాలు/విధులు

విషయక్రమం


27.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
27.1 పరిచయం
27.2 వ్యవస్థ- అర్థం
27.3 వ్యవస్థ- నిర్వచనం
27.4 వ్యవస్థ అంశాలు
27.5 వ్యవస్థ, సమాజం
27.6 వ్యవస్థ విధులు/ప్రకార్యాలు
27.7 వ్యవస్థ- రకాలు
27.7.1 సంఘసేవా వ్యవస్థలు
27.7.2 ఉత్పత్తి వ్యవస్థలు
27.7.3 యుద్ధ వ్యవస్థలు
27.8 ప్రభుత్వం అర్థం
27.9 ప్రభుత్వం రకాలు
27.9.1 రాచరికం
27.9.2 ప్రజాస్వామ్యం
27.9.3 నియంతృత్వం
27.10 సారాంశం
27.11 పదకోశం
27.12 చదవదగిన గ్రంథాలు
27.13 నమూనా ప్రశ్నలు


## 27.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

రాజకీయ వ్యవస్థ అర్థం, విధులు, వివిధ రకాలు, ప్రభుత్వం, రకాలను పరిచయం చేయటం ఈ భాగం ముఖ్య ఉద్దేశం

ఈ భాగం చదివిన తరువాత మీరు

- రాజకీయ వ్యవస్థ అర్థాన్ని వివరించగలరు
- రాజకీయ వ్యవస్థ, సమాజం మధ్యగల భేదాలను చర్చించగలరు
- రాజకీయ వ్యవస్థ ప్రకార్యాలను/విధులను చర్చించగలరు
- వివిధ రకాల రాజకీయ వ్యవస్థలను వివరించగలరు
- వివిధ రకాల ప్రభుత్వాలను వివరించగలరు

B R A O U

## 27.1 పరిచయం

అంతిమ అధికారం కలిగి ఉన్న సంస్థల ద్వారా ఒక విచక్షణా పరిధికి లోబడి అధికారం సంతరించుకొనడానికి, అమలు చేయడానికి నియత పద్ధతులను నెలకొల్పే సమాజం ఒక సాంస్కృతిక ఉప - విధానమే రాజకీయ సంస్థ. ఈ విధంగా రాజకీయ సంస్థలు సమాజంలోని అధికార పంపిణీకి సంబంధించి వ్యవహరిస్తాయి. ఒక విశిష్ట తరహా సంఘమైన వ్యవస్థ అధికారం యొక్క సామాజిక పంపిణీ పథకంలో కీలకమైన స్థానం ఆక్రమించి, సామాజిక నియంత్రణలోని ముఖ్యమైన సంస్థలలో ఒకటిగా వ్యవహరిస్తుంది.

## 27.2 వ్యవస్థ - అర్థం

మాక్స్ వెబర్ (Max Weber)ను అనుసరించి, వ్యవస్థ అంటే చట్టబద్ధమైన హింస ప్రయోగంలో ఏకస్వామ్యాన్ని సాధికారికంగా సంతరించుకొనే, మరే ఇతర పద్ధతిలోను నిర్వచించలేని ఒక సంఘం. దీని మూలావిర్భావం విషయకంగా, ప్రభుత్వంలో కేంద్రీకృత అధికారం నుండి వ్యవస్థ ఉద్భవిస్తుంది. యుద్ధం కేంద్రీకృత అధికారాన్ని, వ్యవస్థను రెండింటినీ సృష్టిస్తుందని కొందరు పండితులు ఉద్ఘాటించారు. అత్యధిక సంఖ్యాకుల క్రమశిక్షణ, విధేయత యుద్ధంగా అత్యవసరం, అల్పసంఖ్యాకుల చేతిలో అధికారాన్ని, నాయకత్వాన్ని దత్తం చేస్తుంది. నవీన వ్యవస్థలన్నీ, జయించడంవల్లనే లేదా విజయం కోసం ప్రతిఘటన వల్లనే తలెత్తాయని చెప్పవచ్చు. ఆధునిక దేశాలన్నీ, రాజ్యం సరిహద్దులు, ఎప్పటికప్పుడు అంతరంగికంగాను, వాటి అన్నివైపులా సంభవించే పరిణామాలు యుద్ధం వల్లనో లేదా యుద్ధ ప్రమాదంవల్లనో వచ్చినవే.

సమాజంలో క్రమతను పరిరక్షించడంతో వ్యవస్థ ప్రమేయం కలిగి వుంటుంది. వ్యవస్థగాక యితర సంస్థలు కూడా సమాజంలో క్రమబద్ధతతో, ఉదాహరణకి కుటుంబం, పాఠశాలలు, మతపరమైన సంస్థలు వంటివాటి క్రమవిధానంతో ప్రమేయం కలిగి వుంటుంది. ఒక ప్రభుత్వం ద్వారా వ్యవస్థ సమాజంలో క్రమ విధానాన్ని పరిరక్షిస్తుంది. ఒక చిత్రించబడ్డ ప్రాదేశిక ప్రాంతంలో ఒక వ్యవస్థీకృత ప్రభుత్వంలో వ్యవస్థ నిర్దిష్ట స్వరూపాన్ని సంతరించుకొనడానికి ముందు, ప్రభుత్వం అనేక రూపాలను కల్గి వుంటుంది. సమాజ శాస్త్రజ్ఞులు వ్యవస్థకు అనేక నిర్వచనాలు యిచ్చారు.

B R A O U

## 27.3 వ్యవస్థా నిర్వచనం

ఓగ్ బర్న్ (Ogburn) ఒక నిర్దిష్ట ప్రాదేశికపై ఒక సర్వోత్కృష్ట ప్రభుత్వం ద్వారా పలుకుబడి చేసే ఒక సంస్థే వ్యవస్థ.

లాస్కీ (Laski) వ్యవస్థను ప్రభుత్వంగాను, అన్ని యితర సాంఘిక సంస్థలపై ఆధిపత్యాన్ని వహించే నిర్ణీత భౌతిక ప్రాంతంలోని ఉపాంగాలుగాను విభజింపబడిన ఒక ప్రాదేశిక సమాజంగా నిర్వచించాడు.

ఒక నిర్దిష్ట ప్రదేశంలో ఒకసమాజంలోని దండనాధికార నియంత్రణను అమలు చేసే అధికారం కల్గిన సంస్థగాకూడా వ్యవస్థనునిర్వచించారు.

## 27.4 వ్యవస్థ అంశాలు

వ్యవస్థలో జనాభా, ప్రదేశం, ప్రభుత్వం, సర్వస్వామ్యం అనే నాలుగు అంశాలున్నాయి.

**జనాభా** (Population)

జనాభా వ్యవస్థకుప్రాతిపదికగా వుంటుంది. మనిషి ఒంటరిగా జీవించలేడు. అతడు తోటి సహచరులతో కలిసిమెలిసి జీవిస్తాడు, అలా కలిసి మనుగడ సాగించే ప్రజల లక్షణాలు, వారిసంఖ్య వ్యవస్థ ప్రకృతిని నిర్ణయిస్తాయి.

**ప్రాదేశికత** (Territory)

పాలనాధికార పరిధిని నిర్ణయించి ఒక నిర్దిష్ట ప్రదేశంలో వ్యవస్థవుంటుంది.

**ప్రభుత్వం** (Government)

వ్యవస్థ తన విధులను నిర్వర్తించే యంత్రాంగాన్ని కలిగి ఉన్నది ప్రభుత్వం. ప్రభుత్వంలో ప్రజలంతా, వ్యవస్థ కార్యవ్యవహారాలను క్రమబద్ధం చేసే విధి ఉన్న శాఖలన్నీ ఒక భాగమే.

**సర్వస్వామ్యం** (Sovereignty)

సర్వస్వామ్యం వ్యవస్థకు అత్యంత మౌలిక లక్షణం. ఇది సర్వోత్కృష్టమైన ఆధిపత్యం. వ్యవస్థ ఆధిపత్యానికి ప్రజలంతా తల ఒగ్గి వుండాలి. ఈ లక్షణం వల్లనే, తదితర సంస్థలన్నిటికీ వ్యవస్థ భిన్నంగా వుంది.

ఈ విధంగా వ్యవస్థలో సమాజంలో ఒకానొక నిర్దిష్టమైన, ప్రత్యేక సంస్థ. కాని వ్యక్తి సభ్యుడుగా వున్నటువంటి సంస్థ ఒక్క వ్యవస్థ మాత్రమే కాదు. అతడు చర్చి, ఒక కార్మిక సంఘం ఒక రాజకీయపక్షం, విద్యా సంస్థవంటి వ్యవస్థలో ఉన్న తదితర సంస్థల్లో కూడా సభ్యుడుగా వుండి వుండవచ్చు. వ్యవస్థనుండి యీ సంస్థలన్నింటికి వాటి నియమనిబంధనలు వుండి, వాటి సభ్యులపై నియంత్రణను అమలుచేస్తాయి. మానవులు సంఘ జీవులుగా అనేక సాంఘిక చర్యలు నిర్వర్తిస్తారు. అంటే వ్యవస్థ సమాజంలోని ఒక సంస్థ; అంతేగాని మొత్తం సమాజం కాదు. ఐతే వ్యవస్థ ప్రత్యేక లక్షణాలు, ప్రత్యేక సాధనాలు, ప్రత్యేక ఆధారాలు కలిగి ఉన్న ఒక ప్రత్యేక సంఘంగా వుంటుంది. ఒకానొకసమాజంలో సమష్టి జీవనాన్ని నిర్వహించే ఒక విధానమే వ్యవస్థ. చట్టబద్ధమైన ఒడంబడికలలో షరతులను, వ్యక్తులు, యితర సంస్థలు మనుగడసాగించే విధానాన్ని యిది నిర్వచిస్తుంది. సర్వోత్కృష్టమైన దండనాధికారాలు వుండి దీని శాసనాలను ఉల్లంఘించినవారిని శిక్షించే అధికారం కల్గి వుంటుంది. అంటే వ్యవస్థ దాని ఉత్తర్వులను, చట్టాలను దాని పాలనాధికార పరిధిలో ఉన్న ప్రజల అందరిపైనా ప్రయోగించే అధికారాన్ని కల్గి వుంటుంది.

ఈ విధంగా వ్యవస్థ అంటే ఒక ప్రదేశంలో నివశిస్తున్న ప్రజలయొక్క, ఒక సర్వస్వామ్య ప్రభుత్వం కింద నివశిస్తున్న ప్రజల సంఘంగా మనం పేర్కొనవచ్చు.

వ్యవస్థలో సభ్యత్వం అనివార్యం. ఒక దేశంలో నివశిస్తున్న ప్రజలంతా దీని సభ్యులే. ప్రతిఒక్క వ్యక్తి వ్యవస్థలో సభ్యుడై వుండాలి; ఏ ఒక్క వ్యక్తిఒక్క వ్యవస్థకు మించి మరెందులోను సభ్యత్వం కలిగి ఉండకూడదు. ప్రతి వ్యక్తి తన ప్రాథమిక అవసరాలను తీర్చుకొనడానికిగాను వ్యవస్థ ఒక సభ్యుడుగా వుండితీరాలి.

వ్యవస్థ దాని సభ్యులపై దండనాధికారం కలిగి వుంటుంది గనుక, తదితర సంస్థలన్నిటి పైనా ఉత్కృష్టాధిపత్యం కలిగి వుంటుంది. వ్యవస్థ మాత్రమే ఒక సభ్యునిపై బలాత్కరించి, దాని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శిక్ష అమలుచేయగలుగుతుంది.

వ్యవస్థ యీ విధంగా సామాజిక నియంత్రణ సంస్థగా ఉండి, ఒకసమూహంలోని సభ్యులందరి నడుమా సంబంధాలను క్రమబద్ధం చేసే అధికారం కల్గి ఉన్నందున, కుటుంబం, చర్చి వంటి తదితర నియంత్రణాధికారాలు కల్గిన సంస్థలకు భిన్నంగా వుంటున్నది. ప్రాథమికంగా, ఒక జాతిగా రూపొందే దీని సభ్యులను తదితర సారూప్య రాజకీయ సంస్థల అతిక్రమణ బారి నుండి సంరక్షించేందుకు దీని సరిహద్దులకు లోబడి, క్రమబద్ధంగా ఏలేందుకు రూపుదాల్చిన ఒక సర్వస్వామ్య రాజకీయ సంస్థగా ఇది వుంటుంది.

వ్యవస్థను సామాజిక శాస్త్రజ్ఞులు మానవుడు రూపొందించిన సాధనంగా పేర్కొంటారు. అంతేగాని హెగెల్ (Hegel) వంటి కొందరు తత్వవేత్తలు భావించినట్లుగా, వ్యవస్థ ఒక సంపూర్ణ స్వతంత్ర సత్యంగాను, భువిపై దైవవర్తనగాను, ఒక అతీతశక్తిగా మాత్రం దీన్ని భావించరు. ఏమైనా మనం



BRAOU

వ్యవస్థ ఎలా ఆవిర్భవించింది అనే విషయాన్ని నిర్దిష్టంగా పేర్కొనలేం. అందువల్ల వ్యవస్థ మూలం విషయంలో కొన్ని సాధారణతలను మాత్రమే చేయగలం. సాధారణంగా బంధుత్వం, మతం, యుద్ధం, రాజకీయ అవగాహన వ్యవస్థ వికసనానికి తోడ్పడతాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. వ్యవస్థ అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. వ్యవస్థ అంశాలేమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 27.5 వ్యవస్థ, సమాజం

అరిస్టాటిల్ వంటి తొలి తత్వజ్ఞులు వ్యవస్థకి, సమాజానికి మధ్య తారతమ్యాన్ని చూపలేదు. పరిమాణంలో చిన్నదైన గ్రీకు నగరంవంటి వ్యవస్థలవట్ల ఇది కొంతవరకు వాస్తవమైనదిగా పరిగణించవచ్చు. ఈ నగర వ్యవస్థలలో మానవుల సంపూర్ణ చర్యలున్నాయి. వారు ఎదుర్కొనే సమస్యలు అంత ఉధృతమైనవి కానందున వాటిని సులభంగా చేపట్టగలిగారనవచ్చు.

ఈనాటి సమాజపు సంక్లిష్ట స్వభావం వల్ల, వ్యవస్థ రాజకీయంగా వ్యవస్థీకృతమైన సంఘమైనందువల్ల ఈనాడు ఏమైనా మనం సమాజాన్ని వ్యవస్థతో సమలీనం చేయలేము. ఇది అన్ని అంశాలలోను సమాజంకంటే విభిన్నమైంది. ఇందులో ప్రప్రథమమైనది వ్యవస్థ. వ్యవస్థీకృతం కావడానికి చాలా ముందుగానే సమాజం ఉనికి కలదనే వాస్తవం వ్యవస్థీకృతమైగాని, అవ్యవస్థితంగాగాని ఉండే సమాజంవలె కాకుండా, వ్యవస్థ ఒక క్రమ పద్ధతిలో నిర్వహించబడుతుంటుంది. సమాజంలో నియంత్రణ ఆచారాలవంటి అనియత పద్ధతుల్లో పాటింపబడుతుండగా, వ్యవస్థ తన అధికారాన్ని శాసనాలద్వారా అమలు చేస్తూ, దీని చట్టాలు అమలు చేయటంలో కఠినంగా వుండగలదు. వ్యవస్థ ప్రాదేశికంగా పరిమితమై, ఒక పరిమిత విస్తీర్ణంలో మాత్రమే తన అధికారాన్ని అమలుచేయగలుగుతుంది. అయితే సమాజానికి ఒక నిర్ణీత ప్రాదేశిక పరిమితి ఏదీ లేనందున, జాతీయ సరిహద్దులను సైతం దాటిపోయి వ్యవహరించగలుగుతుంది.

మానవ జీవితం అంతటితో సమాజానికి ప్రమేయం వుండగా, ప్రభుత్వం ద్వారా వాటికవి వ్యక్తమయ్యే ఆయా వ్యవహారాలతోను, సామాజిక సంబంధాలతోను మాత్రమే వ్యవస్థకు సంబంధం ఉంటుంది.

## 27.6 వ్యవస్థ విధులు

వ్యవస్థ విధుల విషయంలో ఎంతో వివాదం ఉంది. అవి ఒక వ్యవస్థకు, మరొక వ్యవస్థకు ఒక కాలానికి, మరొక కాలానికి మారుతుంటాయి. వ్యవస్థ విధులను గురించిన అభిప్రాయాలు సైతం ఎంతగానో మారుతుంటాయి. పరస్పర భిన్నాభిప్రాయాలుగా, మనకు వైయుక్తిక సిద్ధాంతాలు, సామాజికపరమైన సిద్ధాంతాలు వెలిసి, వాటి నడుమ, సర్వసామాన్య సంక్షేమం పెంపొందించేందుకు వ్యవస్థ క్రమబద్ధత్వం, సకాలాత్మక చర్యకు గణనీయమైన స్థాయిలో ఆమోదించే అభిప్రాయం ఉంది.

వైయుక్తిక సిద్ధాంతాన్ననుసరించి వ్యవస్థ ఒకేఒక సక్రమ విధి ఏమంటే వ్యక్తులు స్వతంత్రంగా అత్యున్నత స్థాయి జీవన సంపూర్ణత్వాన్ని సాధించేందుకు వీలుగా ఒక విశ్వజనీన విధానాన్ని నెలకొల్పి, పరిరక్షించడం. అన్ని సంస్థలలోకెల్లా ఒక్క వ్యవస్థ మాత్రమే ప్రజావ్యవస్థ పరిరక్షణకు సముచితమైంది. వ్యవస్థ ఇంతకు మించి వర్తించలేదు. వ్యవస్థ యింతకు మించి సర్వసామాన్యమైన మేలుకోసం చర్య తీసుకుంటే అది వ్యక్తి స్వేచ్ఛను నిబద్ధంచేసినట్లే.

కాని వ్యవస్థ ఒక్క క్రమ విధానాన్ని నెలకొల్పడంతో మాత్రమే సంతుష్టి చెందివుండలేదు. మనుషులు ఏది న్యాయమైనదిగా పరిగణిస్తున్నారో దానిని క్రమ విధానం వక్కాణించవలసి ఉంది. అయితే, వ్యక్తులు, సమూహాలు న్యాయం పట్ల వారి దృక్పథాలలో భిన్నత్వం వ్యక్తం చేస్తారు. వ్యవస్థ పరిరక్షిస్తూ, పెట్టుబడిదారుల ఆస్తి హక్కులతో ప్రమేయం పెట్టుకొనకుంటేనే న్యాయం జరిగినట్లని వ్యక్తులు విశ్వసిస్తారు. వ్యక్తిగత స్వామ్యం సమాజంలోని ఆర్థిక వనరుల నియంత్రణ వ్యవస్థ ద్వారాగాని, ప్రభుత్వ స్వామ్యంద్వారాగాని ఉంటూ, వాటిని వినియోగించి ఉత్పత్తి ప్రాతిపదికగా ప్రయివేటు ప్రయోజనాలుగాక సామాజిక అవసరాలు ఉన్నప్పుడు మాత్రమే సమాజం న్యాయంమీద ఆధారపడి ఉన్నట్లుగా సోషలిస్టులు భావిస్తారు.

ఐతే, పెట్టుబడిదారీ సమాజాలలో సర్వత్రా ఉన్న అభిప్రాయం ప్రకారం వైయుక్తికతకు, సోషలిజానికి నడుమ ఒక మధ్యేమార్గాన్ని అవలంబించి వ్యవస్థ ప్రమేయం కనిష్ఠ స్థాయికి, గరిష్ఠ స్థాయికి మధ్యగా ఉండాలని ప్రయత్నం జరుగుతున్నది. ఇది ప్రయివేటు ఆస్తిహక్కు విలువలో దృఢంగా విశ్వాసం ఉంచి, సమాజంయొక్క ఆర్థిక వనరుల నియంత్రణను నమ్ముతూ సర్వ సామాన్యమైన మేలుకోసం వ్యవస్థకలుగజేసుకొనడం, క్రమబద్ధం చేయుటం అవసరమైనదని గుర్తించింది. ఈ అభిప్రాయాన్ననుసరించి, వ్యవస్థ స్వామ్యంగాని, వ్యాపార నిర్వహణగాని ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో భద్రంగా విడిచిపెట్టినప్పుడు లేదా వ్యవస్థ పటిష్టంగా నిర్వహించగలిగినప్పుడు మాత్రమే వాటికి న్యాయం జరుగుతుంది. పెట్టుబడిదారీ విధానం కింద విస్తృతమైన ఆర్థిక, సాంకేతిక పరిణామాలు ఒక్క వ్యవస్థ మాత్రమే పరిష్కరించగలిగిన అసంఖ్యాకమైన సమస్యల్ని సృష్టించాయి. దీనిఫలితంగా, ఆధునిక ప్రపంచంలోని వ్యవస్థలన్నీ వాటి విధుల సంఖ్యను పెంచుకుంటూ వస్తున్నాయి. అసంఖ్యాకమైన చర్యలకు సంబంధించిన ఈ విధుల్ని విస్తృతంగా మూడు సముదాయాలుగా వర్గీకరించవచ్చు- సంఘసేవ, ఉత్పత్తి, యుద్ధం.

BRAOU

## 27.7 వ్యవస్థ రకాలు

ఈ మూడు విధుల ప్రాతిపదికగా ఓగ్బర్న్ (Ogburn), నిమ్‌కాఫ్ (Nimkoff) మూడు తరహాల వ్యవస్థలను వర్గీకరించారు- సంఘ సేవా వ్యవస్థలు, ఉత్పత్తి వ్యవస్థలు, యుద్ధ వ్యవస్థలు.

### 27.7.1 సంఘ సేవ వ్యవస్థలు

సంఘ సేవా వ్యవస్థ వ్యాధిగ్రస్తులకు, నిరుద్యోగులకు, వయోవృద్ధులకు అనాథలకు ఆర్థిక సహాయం అందజేస్తుంది. ప్రజలకు ఒక కనీస జీవన ప్రమాణాన్ని అందించే హామీ ఇచ్చి, స్థాయీకృత పన్నుల విధింపుద్వారా ఆదాయంయొక్క పరిమిత పునర్‌పంపిణీ చేసేందుకు ఇది ప్రయత్నిస్తుంది. కానీ ఇది ప్రయివేటు ప్రోత్సాహితుల ప్రోత్సాహకాలు తొలగించబడని విధంగా మాత్రమే చర్యలను చేపడుతుంది.

మరో వైపు వ్యాపారానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ప్రభుత్వం వ్యాధిగ్రస్తులకు, నిరుద్యోగులకు, వయోవృద్ధులకు సహాయం అందించడమే కాకుండా వ్యాపార సంస్థలకు కూడా ఆర్థికసహాయం అందిస్తుంది.మన రాజ్యాంగం ఒక ప్రక్క ఆదేశిక సూత్రాలతో వ్యవహరిస్తూనే, జీవనభృతికి సముచిత మార్గాలు కల్పించాలనీ, సర్వజనుల మేలుకోసం వర్తించేవిధంగా సహజ వనరుల పంపిణీ జరగాలని, శ్రామిక హక్కులను, విద్యను, నిరుద్యోగం, వృద్ధాప్యం, అంగవైకల్యం వంటివిషయాలలో పౌర సహాయాన్ని కల్పించాలని నిర్దేశిస్తున్నది.

### 27.7.2 ఉత్పత్తి వ్యవస్థలు

సోవియెట్ యూనియన్‌లో ప్రయివేటు వ్యాపార సంస్థలుండే వీలు లేదు. సోవియెట్ వ్యవస్థ ఉత్పత్తి సాంకేతికతను దత్తంచేసుకుంది. ఆర్థిక వస్తువుల ఉత్పత్తి పంపిణీలను ప్రభుత్వమే నేరుగా నియంత్రిస్తుంది. మన దేశంలో మిశ్రమ ఆర్థికవ్యవస్థ ఉన్నది; ప్రయివేటు స్వామిత్వం, ప్రభుత్వ స్వామ్యం జంటగా వుంటూ, ప్రయివేటు యాజమాన్యానికి ప్రాధాన్యత లభిస్తున్నది.

### 27.7.3 యుద్ధ వ్యవస్థలు

ఒగ్బర్న్, నిమ్‌కాఫ్ (Ogburn & Nimkoff) ననుసరించి, యుద్ధ వ్యవస్థకు మూడు లక్షణాలున్నాయి: అవి 1) కార్యనిర్వాహక శాఖ విధుల విస్తృతంగా విస్తరణ; 2) శీఘ్రగతిన చర్యలు; 3) ఐక్యత. యుద్ధం దిగ్విజయంగా నిర్వహించాలంటే ఎంతో అధికార కేంద్రీకరణ, ఐక్యత అత్యంత అవశ్యకమైనవి. ఫలితంగా యుద్ధ సమయాల్లో ప్రభుత్వం మొత్తం సాంఘిక జీవనాన్ని ఆక్రమిస్తుంది. శాంతి సమయాల్లో సైతం యుద్ధ సన్నాహానికి చర్యలు చురుగ్గా చేపడుతూ, సాంఘిక జీవనంపై ప్రభుత్వపు ఆక్రమిత నియంత్రణ సన్నగిల్లకుండా ఉంటుంది. యుద్ధ సన్నాహానికి అధికార కేంద్రీకరణ, ఐక్యతఅవసరం కనుక, బహిర్గతంగా వెల్లడించడం, చర్చవంటి కొన్ని ప్రజాస్వామ్య ప్రక్రియలు నిరాకరించాల్సి వుంటుందనేది నిర్వివాదాంశం. ఇటువంటి వ్యవస్థలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, పశ్చిమ జర్మనీలలోవలె మిలటరీ పరిశ్రమల సముదాయం శక్తిని విస్తృతపరిచి, స్వేచ్ఛాయుతమైన ప్రజాస్వామిక సమాజానికి, అంతర్జాతీయ జనజీవనానికి తీవ్ర విఘాతం కల్గిస్తుందనేది సుస్పష్టం.ఈ విధంగా రాజకీయ సంస్థలు సమాజంలో పంపిణీలో ప్రమేయం పెట్టుకుంటాయి. ఒక విభిన్న రీతికి చెందిన సంస్థగా వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఉంటుంది.

మెకైవర్ (MacIver), పేజ్ (Page) వ్యవస్థ విధులను ఈ దిగువ విధంగా వర్గీకరించారు:

1. వ్యవస్థకు విలక్షణమైన విధులు- క్రమబద్ధత పరిరక్షణ, న్యాయం సమకూర్చడం, చెలామణిలో ఉన్న కొన్ని ఆస్తిహక్కుల విధానాన్ననుసరించి ఆస్తుల పరిరక్షణ.

2. సహజవనరుల సంరక్షణ, ఏకస్వామ్య నియంత్రణ, ఉద్యానవనాలు, క్రీడా మైదానాలు, మ్యూజియం, పాఠశాలలు వంటి పౌర సదుపాయాల నిర్వహణలో సహా వ్యవస్థ వేటికైతే ఉత్తమంగా అనుసరింపబడిందో ఆ విధులు.

3. వేటికైతే వ్యవస్థ అధమంగా- అనుసరింపబడిందో ఆ విధులు. ఇవి స్థితిగతులననుసరించి మారుతుంటాయి. సాధారణంగా మొత్తం సామాజికావసరాలకు వినియోగపడని విధులవి. ఈ కోవకు చెందేవి మతం, సారస్వత, కళాసంబంధ ఉత్పత్తి, సాంస్కృతిక ఉత్పత్తుల మదింపు.

4. ప్రజాభిప్రాయాలను నియంత్రించడం, నైతికను క్రమబద్ధం చేయుటం వంటి ఏ విధులను వ్యవస్థ నిర్వర్తించలేదో అవి.

మీ అవగాహనను పరీక్షించుకోండి-

3. వ్యవస్థ విధులేమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

4. వివిధ రకాల వ్యవస్థల ఉదాహరణలిమ్ము.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 27.9 ప్రభుత్వం-అర్థం

ఈ విధంగా ప్రభుత్వంలో ఏ అధికారం ఎవరికి దత్తం చేయాలో రాజకీయ సంస్థ నిర్ణయిస్తుంది. వ్యవస్థలో ప్రధాన ఏజెన్సీ ఏదో, ఎప్పుడు ఎలా దానికి అధికారం అప్పగించాలో కూడా నిర్ణయిస్తుంది. ఇలా నియోగింపబడ్డ వ్యక్తులే ప్రభుత్వం; ఈ విధంగా వారు మొత్తం సమాజానికి ఏజంట్లు.

### 27.9.1 రాచరికం (Monarchy)

ప్రభుత్వ నిర్మాణానికి ప్రాతిపదిక ఒక విధమైన ప్రవర్తనను ఆదేశించే అధికారం, ప్రభుత్వాదేశాలను అనుసరించనివారిని శిక్షించే అధికారం క్రమతను పరిరక్షించాలంటే, చట్టబద్ధమైన పరవర్తనను పాటింపజేసే అధికారం ప్రభుత్వానికే ఉండాలి. అందుచేత సూత్రరీత్యా, అధికార వినియోగంలో ఏకస్వామ్యం అవలంబిస్తుంది. ప్రభుత్వం భౌగోళిక సరిహద్దులకు పరిమితమై, దాని అధికార విచక్షణాపరిధి ఆ హద్దులకులోబడి ఉంటుంది. అనాదికాలం నుంచి కూడా, అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రాదేశిక విచేచనాపరిధి ఒక పెద్ద సమస్యగానే ఉంది. తరచు ఇది దేశాల మధ్య సంఘర్షణకు పురిగొల్పుతుంది. రాచరికం (Monarchy) విధానాలు అనేకం ఉన్నాయి.

రాచరికం నిరంకుశంగా లేదా రాజ్యాంగబద్ధంగానైనా ఉండవచ్చు. నిరంకుశ చక్రవర్తి చట్టం సంపూర్ణత్వానికి కట్టుబడిపాలిస్తాడు. పూర్వం ఈ వ్యవస్థ స్థాపింపబడింది. రాజ్యాంగబద్ధమైన నియంత ఒక చట్టబద్ధమైన డాక్యుమెంటువల్ల అతడికి దత్తమైన అధికార రీత్యా పాలిస్తాడు. బ్రిటన్‌లో మాదిరిగా పార్లమెంటరీ అవరోధాలకులోబడి అధికారం చెలాయించవచ్చు. వారసత్వ సిద్ధాంతం ఆధారంగారాచరిక వ్యవస్థ ఆవిర్భవించింది.

### 27.9.2 ప్రజాస్వామ్యం (Democracy)

ప్రజల అభీష్టానుసారం ప్రభుత్వం ఏర్పాటు చేసే రాజకీయ సంస్థ ప్రజాస్వామ్యం. అనేక విధాలైన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు చెలామణిలో ఉన్నాయి. చిన్న గిరిజన సమాజాల్లో సభ్యులంతా సమావేశమై సమస్యకు సంబంధించిన అంశంగురించి సమష్టిగా చర్చిస్తారు. సంక్లిష్ట సమాజంలోప్రభుత్వం ప్రతి ఒక్క సమస్యపైప్రజలు నేరుగా [illegible] చేయుటంద్వారా గాకుండా; ప్రజాప్రాతినిధ్యంద్వారా నిర్వహించాల్సి వుంది. ఎన్నికైన ప్రతినిధులు ప్రజల తరఫున వ్యవహరించే అధికారం కలిగి ఉంటారు. భారత దేశంతో సహా ప్రపంచంలో అనేక సమాజాలు ఈ తరహా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాయి.

## 27.9.3 నియంతృత్వం (Dictatorship)

ఒక వ్యక్తిగాని, వ్యక్తులయొక్క ఒక చిన్న సమూహంగాని ప్రభుత్వాధికారాలన్నీ ప్రయోగించే రాజకీయ వ్యవస్థ నియంతృత్వం. సమగ్ర రాచరిక వ్యవస్థలో మాదిరిగానే, సూత్రరీత్యా ఒక నియంతకు ప్రజామోదాన్ని మనస్సులోపెట్టుకొనాల్సిన పనిలేదు. నిరంకుశ లేదా, రాజ్యాంగబద్ధమైన చక్రవర్తి వలె గాకుండా, బంధుత్వ ప్రాతిపదికతో నిమిత్తం లేకుండానే నియంత అధికారంలోకి వచ్చే వీలుంది. ప్రజలనుండి అధికారం అప్పగించబడగా స్వీకరించాల్సిన అగత్యం కూడా నియంతకు లేదు. అతడు సహజంగా అధికారం చేజిక్కించుకొని ఏవిధమైన ప్రజాస్వామ్య సంస్థలున్నా వాటిని విచ్ఛిన్నం చేస్తాడు.

ప్రభుత్వ రకాలన్నీ కూడా ఈ విధంగా అధికారంపైనే స్థాపించబడ్డాయి. ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం పటిష్ఠంగా పని చేయాలంటే రాజకీయంగా పోటీ ఉండితీరాలి. ఇందుకోసం నియంత్రణ అమలు చేసే ఒకే సమూహం కాకుండా, కొన్ని విభిన్న రాజకీయ సమూహాలు అవసరమౌతాయి. పార్టీ వ్యవస్థ ఉండటం వల్లనే ఇది సాధ్యపడుతుంది.

సామాజికాధికారాన్ని సంతరించుకొనడానికి ఆవిర్భవించ అత్యంత హేతుబద్ధమైన సంస్థ రాజకీయ పార్టీ. అధికారం సంస్థాగతమై, సమాజంయొక్క మౌలిక నిర్మాణాలలో అంతర్లీనమై ఉన్న మౌలిక విలువల నిర్వహణకు సాధ్యమైన పరిధులలో సంఘర్షణలను అదుపు చేయటంద్వారా సమాజంలోని సామాజిక న్యాయం పరిరక్షణకు రాజకీయ సంస్థలు ప్రమాణబద్ధమైన (Normative) ఆమోదాన్ని కలిగి ఉంటాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

5. రాజరికమంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 27.10 సారాంశం

ఈ భాగంలో మనం వ్యవస్థ గురించి తెలుసుకున్నాం. ఒక విశిష్ట తరహా సంఘమైన వ్యవస్థ అధికారం సామాజిక పంపిణీ పథకంలోకీలకమైన స్థానం ఆక్రమించి సామాజిక నియంత్రణలోని ముఖ్యమైన సంస్థలలో ఒకటిగా వ్యవహరిస్తుంది. వ్యవస్థలో జనాభా, ప్రాదేశికత, ప్రభుత్వం, సర్వస్వామ్యం అనే నాలుగు విభాగాలున్నాయి.

## 27.11 పదకోశం

| | |
|---|---|
| రాజకీయ సంస్థ | : అంతిమ అధికారం కలిగి ఉన్న సంస్థల ద్వారా ఒక విచక్షణాపరిధికి లోబడి అధికారం సంతరించుకొనడానికి, అమలు చేయడానికి నియత పద్ధతులను నెలకొల్పే సమాజం ఒక సాంస్కృతిక ఉప విధానమే రాజకీయ సంస్థ |
| వ్యవస్థ | : వ్యవస్థ అంటే చట్టబద్ధమై హింస ప్రయోగంలో ఏకస్వామ్యాన్ని సాధికారికంగా సంతరించుకొనే, మరే యితర పద్ధతిలోను నిర్వచించలేని ఒక సంఘం |

## 27.12 చదవదగిన గ్రంథాలు


1. Harry M. Johnson : A Systamatic Sociology
2. MacIver & Page : Society
3. Kingsley Davis : Society


## 27.13 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయుండి.**

1. వ్యవస్థ విధులను వివరించండి
2. వివిధ రకాల ప్రభుత్వాలను వివరించండి
3. వ్యవస్థ అంటే ఏమిటి? వ్యవస్థకు, సమాజానికి మధ్యగల సంబంధాన్ని గురించి చర్చించండి

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయుండి.**

1. యుద్ధ వ్యవస్థ అంటే ఏమిటి?
2. రాచరికం, నియంతృత్వం మధ్య తేడాలను రాయుండి

BRAOU

# భాగం-28 : రాజకీయాల సాంఘిక ప్రాతిపదిక

విషయక్రమం


28.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

28.1 పరిచయం

28.2 అధికారం, న్యాయసమ్మతి అనే భావాలు

28.3 రాజకీయ అధికారపు పంపకానికి సంబంధించిన సిద్ధాంతాలు

28.3.1 క్రియా నిర్వహణ సిద్ధాంతం

28.3.2 మార్క్స్ సిద్ధాంతం

28.3.3 శ్రేష్ఠవర్గ సిద్ధాంతం

28.3.4 బహుళతా సిద్ధాంతం

28.4 రాజకీయ ప్రక్రియకు, సమాజ సంస్థాత్మక, నిర్మాణాత్మక అంశాలకు మధ్యగల సంబంధం

28.4.1 ఆర్థికాభివృద్ధి, రాజకీయ వ్యవస్థ

28.4.2 విద్య, రాజకీయ ప్రక్రియ

28.4.3 వర్గం, రాజకీయాలు

28.4.4 కులం, రాజకీయాలు

28.4.5 ప్రాంతము, రాజకీయాలు

28.4.6 స్వప్రయోజన బృందాలు, రాజకీయాలు

28.5 సారాంశం

28.6 పదకోశం

28.7 చదవదగిన గ్రంథాలు

28.8 నమూనా ప్రశ్నలు


B R A O U

## 28.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

అధికారం, న్యాయ సమ్మతి అనే భావాలను, రాజకీయ అధికారపు పంపకానికి సంబంధించిన సిద్ధాంతాలను పరిచయం చేయటం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- అధికారాన్ని నిర్వచించవచ్చు
- రాజకీయ అధికారపు పంపకానికి సంబంధించిన సిద్ధాంతాలను వివరించగలరు

## 28.1 పరిచయం

సమాజానికి, రాజ్య వ్యవస్థకూ మధ్యగల సంబంధాన్ని రెండు విధాలుగా పరిశీలించవచ్చు: 1) రాజకీయ సంస్థలు, సమాజ నిర్మాణాలను ఎలా ప్రభావితం చేశాయి అనేది ఒకటి. ఉదాహరణకు, ఒక జాతి యొక్క రాజ్యరూపం (ప్రజాస్వామిక రూపం లేదా నిరంకుశ రూపం) వనరుల పంపకాన్ని

సమాజంయొక్క సాంఘిక వర్గీకరణ పద్ధతిని ప్రభావితం చేస్తుంది. 2) సమాజ నిర్మాణం రాజ్య రూపాన్ని, రాజకీయ పార్టీల వ్యవస్థీకరణను, పని తీరును ఎలా ప్రభావితం చేస్తుందనేది రెండవది. రాజ్యానికి, సమాజానికి రాజ్యపాలనకు మధ్యగల సంబంధాలను గత పాఠంలోచర్చించినాము. సమాజ నిర్మాణానికి చెందిన అంశాలు రాజకీయాలను, రాజకీయ పార్టీలను, ప్రజల రాజకీయ ప్రవర్తనను, లేదా ప్రజలు వోట్లు వేసే వైఖరినీ యెలా ప్రభావితం చేసేది ఈ భాగంలో చర్చిద్దాం. అనేకమంది సమాజ శాస్త్రజ్ఞుల దృష్టిలో, రాజకీయ సమాజ శాస్త్రమంటే అత్యంత విస్తృతార్థంలో అధికారం గురించిన అధ్యయనం: రాజకీయాలు అధికారానికి సంబంధించినవే. ఈ దృష్టితో చూస్తే, అధికార భేదాలుగల ఏ సాంఘిక సంబంధమైనా రాజకీయంగా వుంటుంది; అధికారంలో భేదాలు ఉన్నప్పుడు రాజకీయాలు వుంటాయి. అధికారమనేది రాజకీయాలలో అంత ముఖ్యమైన మౌలికమైన భావంగనుక, అధికారమనే భావాన్ని కొంత వివరంగా చర్చిద్దాం.

## 28.2 అధికారం, న్యాయసమ్మతి అనే భావాలు

అధికారాన్ని "వ్యతిరేకత ఉన్నప్పటికీ తన అభీష్టాలను నెరవేర్చుకునే సామర్థ్యం" అని నిర్వచించ వచ్చు. ఆ అధికారం న్యాయసమ్మతమైనదిగా పరిగణింపబడినప్పుడు అది అంగీకృత అధికారమౌతుంది. అంగీకృత అధికారానికి మూడు మూలాధారాలు ఉన్నట్లు మాక్స్‌వెబర్ గుర్తించినాడు. 1) సాంప్రదాయికమైంది, 2) హేతు, శాసనసబద్ధమైంది, 3) ఆకర్షణగతమైంది. సాంప్రదాయక అంగీకృతాధికారమంటే రాజుల విషయంలోలాగా అధికారంలో ఉన్నవాళ్ళ అధికారాన్ని సంప్రదాయం బలపరుస్తుందిగనుక, వాళ్ళకు ప్రజలు విధేయులుగా ఉంటారు. హేతు, శాసనసబద్ధమైన అంగీకృతాధికారమంటే, అధికారంలో ఉన్న వాళ్ళు అధికార స్థానంలోకి వచ్చినపద్ధతి ఉచితమైనదిగా ఆమోదింపబడినందువల్ల ప్రజలువాళ్ళకు విధేయులుగా ఉంటారు. ఆకర్షణగతమైన అంగీకృతాధికారమంటే నాయకులలో కొన్ని విశిష్టమైన గుణాలు ఉన్నట్లు పాలితులు గుర్తించి, అతని నాయకత్వాన్ని అంగీకరిస్తారు. ఈ మూడు మార్గాలలో దేనిద్వారానైనా రాజకీయ వ్యవస్థలు న్యాయసమ్మతిని పొందవచ్చు.

సాంప్రదాయిక అంగీకృతాధికారంమీద ఆధారపడిన రాచరికాలు సంప్రదాయంమీద ప్రజల విశ్వాసం సడలినప్పుడు తమ న్యాయసమ్మతిని కోల్పోవచ్చు. రాచరికాలు హేతు, శాసనసబద్ధ ప్రభుత్వాల చేతగానీ, ఆకర్షక నాయకులచేతగాని తొలగింపబడిన ఘటనలు ఇటీవలి ప్రపంచ రాజకీయ చరిత్రలో కొన్ని జరిగాయి. ప్రజాస్వామిక ప్రభుత్వాలు హేతు, శాసనబద్ధ అంగీకృతాధికారంమీద ఆధారపడతాయి. అలాంటి ప్రభుత్వాలు అధిపతులకు ఆకర్షణ ఉండవచ్చు; అవివాళ్ళ చర్యలకు, విధానాలకు మరింత న్యాయసమ్మతిని చేకూరుస్తుంది. ఆ సమాజాలు విప్లవాలకు లోనవుతున్నాయి. విప్లవానంతర సమాజాలకు ఆకర్షక నాయకత్వం విలక్షణ గుణంగా వుంటుంది. అంగీకృతాధికారపు ఈ మూడు మూలాధారాలలో ఏదీ లేని ప్రభుత్వాలు ప్రజలను సమాజాలను అదుపులో పెట్టడానికి బలప్రయోగంమీద ఆధారపడలసి వుంటుంది; అందువల్ల అది సమాజానికి స్థిరత్వాన్ని సమకూర్చలేదు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. అధికారం అంటే ఏమిటి?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

BRAOU

## 28.3 రాజకీయ అధికారపు పంపకానికి సంబంధించిన సిద్ధాంతాలు

సమాజంలోని ప్రముఖ బృందాల అవసరాలు, ఆశలు తీర్చడంద్వారా చిరస్థాయి అయిన న్యాయ సమ్మతిని సాధించవచ్చు. ప్రజాస్వామ్యాలలో పాలకులు ఏ మేరకు తమ అధికారాన్ని పాలితుల ప్రయోజనాలకొరకు వినియోగిస్తారు, అధికారం ఏమేరకు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరింపబడి వుంటుంది, లేదా వివిధ ప్రజావిభాగాలమధ్య పంపకమై వుంటుంది అనే విషయాలమీద సమాజ శాస్త్రజ్ఞులలో ఏకాభిప్రాయం లేదు. సామాజిక బృందాల మధ్యఅధికారపు పంపకం రాజకీయాలలో ముఖ్యమైన అంశం కాబట్టి, దానికి సంబంధించిన సిద్ధాంతాలను చర్చిద్దాం.

### 28.3.1 క్రియా నిర్వహణ సిద్ధాంతం

క్రియా నిర్వహణ దృక్పథం సమాజ వ్యవస్థను గురించి కొన్ని ఊహలు చేస్తుంది. సమాజ వ్యవస్థలో సమష్టిగా అంగీకరింపబడిన విలువల మీద ఆధారడతాయి; రాజకీయ వ్యవస్థ సమాజ లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తుంది. ఈ లక్ష్యాలు సమాజ సభ్యులందరికి చెందినవి కనుక, వీటిని సాధించడానికి అధికారం ఉపయోగడుతుంది. సమష్టి లక్ష్యాలు, సమర్థవంతంగా సాధించడానికి అధికార భేదాలు అవసరం. అంతిమ అధికారం సభ్యుల చేతుల్లో వుంది గనుక, నాయకులు లక్ష్యాలు సాధించలేకపోతే, సభ్యులు వాళ్ళను త్రోసిపుచ్చుతారు. ఈ దృక్పథం అమిత సరళంగా ఉందని, అధికారం పెత్తందారీ బృందాల ప్రయోజనాలకోసం వినియోగింపబడే పలు సందర్భాలను ఇది గమనించడంలేదని, దీనిమీద విమర్శలు ఉన్నాయి.

### 28.3.2 మార్క్స్ సిద్ధాంతం

ఈ సిద్ధాంతం క్రియా నిర్వహణ సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకమైనది. దీని ప్రకారం, వర్గీకృత సమాజాలన్నిటిలోనూ ఉత్పత్తిసాధనాల మీద అదుపుగల అల్పసంఖ్యాక వర్గం తన చేతుల్లో అధికారం పెట్టుకొని, దాన్ని స్వప్రయోజనాలకోసం వినియోగించుకుంటుంది. ఈ ప్రక్రియలో క్రిందివర్గాలు దోపిడీ చేయబడి అణగదొక్కబడతాయి. అల్పసంఖ్యాకులుపయోగించే అధికారం న్యాయసమ్మతి లేనిది. తేటతెల్లంగా దానిలో బలప్రయోగం ఇమిడి వుంది. పాలకవర్గపు భావజాలం ఆ వర్గానికిలాభదాయకమైన అన్ని సంస్థల ఉనికిని సమర్థిస్తుంది. అన్ని రకాల ఆర్థిక, రాజకీయ, సాంఘిక అసమానతలూ ప్రకృతి సిద్ధమైనవి అని అంటూ, వాటిని సమర్థించడానికి పాలకవర్గం మతాన్ని సాయం తెచ్చుకుంటుంది. సమాజ పరిణామంలో, పాలకవర్గానికి పీడితవర్గానికి మధ్య వర్గపోరాటం అనివార్యమయ్యే సమయం ఒకటి వస్తుంది. కార్మిక వర్గ విజయంతో ఆ పోరాటం ముగుస్తుంది. అప్పుడు అధికారంసమానంగా పంపకం అవుతుందని మార్క్స్ సిద్ధాంతం చెపుతుంది.

BRAOU

### 28.3.3 శ్రేష్ఠవర్గ సిద్ధాంతం

ఈ సిద్ధాంతంలో మూడు శాఖలు ఉన్నాయి: 1) వి. పరేటో, జి. మోస్కాల లాక్షణిక శ్రేష్ఠవర్గ సిద్ధాంతం, 2) అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వర్తిస్తుందని, సి. రిచ్ మిల్స్, ఫ్లాయిడ్ హంటర్లు ప్రతిపాదించిన శ్రేష్ఠ వర్గ సిద్ధాంతం, 3) కమ్యూనిస్టు సమాజాలకు వర్తిస్తుందనే శ్రేష్ఠవర్గ సిద్ధాంతం.

ఎ. లాక్షణిక శ్రేష్ఠవర్గ సిద్ధాంతం: పరేటో, మోస్కాలు కమ్యూనిస్టు రాజ్యం ఊహాస్వర్గమనీ, సమతా సమాజం భ్రమ అని వాదిస్తూ, మార్క్సియన్ సిద్ధాంతాన్ని తిరస్కరిస్తారు. ఆర్థిక, రాజకీయ నిర్మాణాలలోని భేదాలతో నిమిత్తం లేకుండా, రాజ్యాలను శ్రేష్ఠవర్గ- ఉన్నతమైన వ్యక్తిగత గుణాలూ, లక్షణాలూగల అల్పసంఖ్యాక వ్యక్తుల చిన్నబృందం పాలిస్తుంది. ఒక శ్రేష్ఠ వర్గంపోయి, ఆ స్థానంలోకి మరొక శ్రేష్ఠవర్గం రావచ్చు (దీన్ని 'శ్రేష్ఠవర్గాల ప్రసరణ' అంటారు) కానీ శ్రేష్ఠవర్గ పాలన అనివార్యమైంది. అధిక సంఖ్యాకులుగా వుండి శక్తిహీనులైన ప్రజలకు సంబంధించిన సకల

ముఖ్య నిర్ణయాలనూ ఆ వర్గమే చేస్తుంది. యీ సిద్ధాంతం దృష్టిలో ప్రజాస్వామ్యాలకూ, నియంతృత్వాలకూ, కమ్యూనిస్టు రాజ్యాలకూ ఫ్యూడల్ రాచరికాలకూ మధ్య పెద్ద భేదంలేదు.

బి. రిట్ మిల్స్ చెప్పే శ్రేష్ఠవర్గ సిద్ధాంతం: పాలకశ్రేష్ఠ వర్గంలోని వ్యక్తుల మానసిక లక్షణాలనుకాక, అమెరికా సమాజం గురించి తాను చేసిన అధ్యయనాన్ని ఆధారం చేసుకొని రైట్ మిల్స్ ఒక శ్రేష్ఠ వర్గ సిద్ధాంతం ప్రతిపాదించినాడు. మిల్స్ ప్రకారం, అమెరికా సమాజంలోని మూడు ముఖ్యమైన సంస్థలలో- ప్రముఖ కార్పొరేషన్లు (కంపెనీలు), మిలటరీ, కేంద్ర ప్రభుత్వం అనేవాటిలో- ఉన్నత స్థానాలలో వున్నవాళ్ళ సంఖ్యలో కొద్దిమందే అయినప్పటికీ, ఒకే విధమైన ప్రయోజనాలు కలిగి వుంటారు. "సుస్థిరమైన సంస్థలను అదుపు చేసే సాపేక్షంగా కొద్దిమంది వ్యక్తులుగల స్వల్ప బృందం చేతుల్లో నిర్ణాయక అధికారం వుంటుంది. జాతి మీద, లేదా సమాజం మీద నిర్ణాయకమైన అదుపు సాధించేటందుకు ప్రతి వ్యక్తి తన ప్రభావాన్ని యితరుల ప్రభావాలతో కలపడం ద్వారా యేర్పడే అధికారం సంయోగం నుండి యీ చిన్న బృందంలోని సభ్యత్వం యేర్పడుతుంది" అని మిల్స్ వాదిస్తాడు. యీ పాలక అల్పసంఖ్యాకులను మిల్స్ 'అధికారపు శ్రేష్ఠ వర్గం' అంటాడు. వ్యాపారస్తులూ, మిలటరీవాళ్ళూ రాజకీయవాదుల అవసరాలు తీర్చగా, రాజకీయవాదులు ఆ శ్రేష్ఠవర్గాల అవసరాలు తీరుస్తారు. యిటీవలి కాలంలో కేంద్ర (ఫెడరల్) ప్రభుత్వం రాష్ట్రాల స్వపరిపాలనాధికారాన్ని తగ్గించి, రాజకీయ అధికార కేంద్రీకరణకు దారి కల్పించింది. రాష్ట్ర నియంత్రిత మిలటరీపోయి, దాని స్థానంలో కేంద్ర నియంత్రిత మిలటరీ వ్యవస్థ వచ్చింది. ఈ విధంగా నిర్ణయాలు చేసే అధికారం కేంద్రీకృతమైంది. దాని పర్యవసానంగా, జవాబుదారీ లేకుండా కనీవినీ ఎరుగనంత అధికారంగల యీ శ్రేష్ఠవర్గం అమెరికా సమాజంమీద పెత్తనం చేస్తున్నది నిర్ణయాలు చేసే ప్రక్రియలో సమాజంయొక్క ప్రయోజనాలను నిర్లక్ష్యం చేసే విషయంలో డెమొక్రాట్లకూ, రిపబ్లికన్లకూ మధ్య యేమీ భేదం లేదని మిల్స్ అంటాడు.

సి. శ్రేష్ఠవర్గ సిద్ధాంతం, కమ్యూనిస్టు సమాజాలు: కమ్యూనిస్టు సమాజాలలో రాజకీయ, సైనిక అధికారం చిన్న బృందం (శ్రేష్ఠవర్గం) చేతుల్లో వుందని బాడమోర్, అరన్‌లాంటి కొందరు సమాజ శాస్త్రజ్ఞులు వాదించినారు. కార్మికవర్గపు అండదండలతో అధికారంలోకి వచ్చిన బృందం ప్రధానంగా సమీకృతమైన అల్పసంఖ్యాక బృందంగా ఉన్న కారణం చేత అధికారంలో కొనసాగుతూ, అసమీకృతులైన అధిక సంఖ్యాకులను దోపిడీ చేస్తున్నదని వాళ్ళవాదం. ఈ సిద్ధాంతాన్ని వ్యతిరేకించే డేవిడ్‌లేన్ శ్రేష్ఠవర్గ పాలనకు దోపిడీ చేసే స్వభావం లేదనీ, అధికారం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాలేదనీ, నిర్ణయాలు చేసే ప్రక్రియలో శాస్త్రజ్ఞులూ, యితర మేధావులూ కీలకమైన పాత్ర నిర్వహిస్తారనీ వాదిస్తాడు.

BRAOU

## 28.3.4 బహుళతా సిద్ధాంతం

మార్క్స్ సిద్ధాంతం, శ్రేష్ఠవర్గ సిద్ధాంతం అధికారం అల్పసంఖ్యాకుల చేతుల్లో కేంద్రీకరింపబడి వుంటుందని బహుళతా సిద్ధాంతం వాదిస్తుంది. ఆధునిక పారిశ్రామిక జాతులు అనేక వృత్తి బృందాలుగా విభజింపబడి ఉన్నాయి; ఆ బృందాలు తమ ప్రయోజనాలు వెల్లడించడానికి బలమైన సంస్థలు కలిగి, నిర్ణయాలు చేసే ప్రక్రియలో గొప్ప ప్రభావం నెరపుతాయి. దీనిలో సమాజపు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు గనుక, ఆ విధంగా అధికారం పంపకమౌతుంది. కనుక అది ఒక వర్గపు ప్రయోజనాలచేత నడపబడదు. అనేకరకాల స్వప్రయోజన బృందాల పరస్పర వ్యతిరేక ప్రయోజనాలను సమన్వయపరచే లక్ష్యంచేత నడపబడుతుంది.

బహుళతావాదాన్ని విమర్శించేవాళ్లు యీ విషయాలు యెత్తిచూపుతారు: 1) పెట్టుబడిదారీ, "స్వేచ్ఛా' ' సమాజాలలోని ప్రభుత్వాలు మౌలిక ఆర్థిక నిర్మాణాన్ని మార్చడానికి యెన్నడూ ప్రయత్నించకుండా, అధిక సంఖ్యాకుల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేసినాయి, 2) యీ దేశాలలోని ప్రజాభిప్రాయం అధిక సంఖ్యాకుల వాస్తవ ప్రయోజనాలను వ్యక్తం చేయకుండా, "కుహనా చైతన్యా' 'న్ని ప్రతిబింబిస్తుంది. 3) విధాన నిర్ణయం కార్మికుల, అనుభోక్తల ప్రయోజనాలచేత కాక, యెక్కువగా పెట్టుబడిదార్ల ప్రయోజనాలచేత ప్రభావితమౌతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

2. అధికారపు పంపకానికి సంబంధించిన సిద్ధాంతాలేవి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 28.4 రాజకీయ ప్రక్రియలకు సమాజ సంస్థాత్మక, నిర్మాణాత్మక అంశాలకు మధ్యగల సంబంధం

వివిధ సమాజాలలో అధికారం పంపకమయ్యే పద్ధతులను వివరించడానికి ప్రయత్నించిన వివిధ సిద్ధాంతాలను పైన చర్చించినాము. యిప్పుడు, సమాజ నిర్మాణానికి చెందిన వివిధ అంశాలు, రాజకీయేతర సంస్థలూ రాజకీయ సంస్థలకు చెందిన వివిధ పార్శ్వాలను యెలా ప్రభావితం చేసేదీ చర్చిద్దాం. ఈ విభాగంలో రాజకీయ ప్రక్రియలకు ఎ) ఆర్థికాభివృద్ధితోనూ, బి) విద్యతోనూ, సి) వర్గంతోను, డి) మతంతోనూ, ఇ) కులంతోనూ, ఎఫ్) ప్రాంతంతోనూ, జి) స్వప్రయోజన బృందాలతోనూగల సంబంధాలను చర్చిద్దాం.

### 28.4.1 ఆర్థికాభివృద్ధి, రాజకీయ వ్యవస్థలు

ఏ రాజకీయ వ్యవస్థయొక్క, లేదా ప్రభుత్వంయొక్క స్థిరత్వమైన దానికి యేమేరకు న్యాయసమ్మతి వుంది అనే దానిమీద ఆధారపడుతుంది. రాజకీయ వ్యవస్థకైనా, ప్రభుత్వానికైనాగల న్యాయసమ్మతికి అత్యంత ముఖ్యమైన ప్రాతిపదిక యేదంటే, ఆ రాజకీయ వ్యవస్థ కింద, లేదా ఆ ప్రభుత్వం కింద జాతి సాధించిన ఆర్థికాభివృద్ధి, ప్రజాస్వామ్యం ప్రజల యేకాభిప్రాయం మీద ఆధారపడుతుందిగనుక, నిరంకుశత్వాలకంటె ప్రజాస్వామ్యానికి న్యాయసమ్మతి ఎంతో యెక్కువ ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలో ఆ వ్యవస్థ ఫలదాయకత్వమే, దానితోపాటు ప్రభుత్వ నిర్వాహకమూ జాతి ఆర్థిక నిర్వాహకాన్నిబట్టి ఆర్థికాభివృద్ధిని బట్టీ తరచుగా అంచనా వేయబడతాయి. ఆర్థికాభివృద్ధిస్థాయికి, ప్రజాస్వామ్యానికీ, ప్రజాస్వామిక రాజకీయ వ్యవస్థల ఉనికికి మధ్య గాఢమైన సంబంధం ఉన్నట్లు పలుపరిశీలనలు వెల్లడించినాయి. అంతేకాక, పశ్చిమ యూరప్‌లోను, ఉత్తర అమెరికాలోను ఉన్నట్లు, ఆర్థికంగా అభివృద్ధిచెందిన కొన్ని దేశాలలో పోటీపడేరాజకీయ పార్టీల వ్యవస్థ ఉంది. మరొకవైపున, హీన ఆర్థికాభివృద్ధిగల దేశాలలో సాంప్రదాయిక నియంతృత్వాలుగానీ, ఆధునిక నియంతృత్వాలుగానీ ఉన్నాయని యస్.యమ్. లిప్సెట్ నిరూపించినాడు. పలు దక్షిణ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలూ ఉదాహరణలుగా ఉన్నాయి.

ప్రజాస్వామ్యంలో పాలక పార్టీ నిర్వాహకం ఆర్థికవ్యవస్థలోని వివిధ అంశాలనుబట్టి- ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, జీవితపు నాణ్యం, జీవన వ్యయం వగైరాలనుబట్టి అంచనా వేయబడుతుంది. అనేక ప్రజాస్వామిక దేశాలలో, యెన్నికలలో ప్రజలు అసమర్థ రాజకీయ పార్టీలను ఓడించి, మరొక రాజకీయపార్టీని యెన్నుకొని, దాని ఆర్థిక నిర్వాహకం మెరుగుగా వుంటుందని ఆశిస్తారు.

### 28.4.2 విద్యా, రాజకీయ ప్రక్రియలు

ప్రజాస్వామ్యమనేది ప్రజాభాగస్వామ్యపు ప్రభుత్వ వ్యవస్థ. ఎన్నికలు, కీలక సమస్యలమీద బహిరంగ చర్చలు, ప్రజాభిప్రాయ సేకరణలాంటి రాజకీయ ప్రక్రియలలో ప్రజలు ఎక్కువగా పాల్గొనడం మీద ప్రజాస్వామ్యపు ఫలదాయకత్వం ఆధారపడుతుంది. రాజకీయ ప్రక్రియలలో ప్రజలు ఫలవంతంగా.

BRAOU

చురుకుగా పాల్గొనడానికి వేరుల విద్యాస్థాయి ఉన్నతంగా వుండడం ముఖ్యమైన అవసరం. దేశంలో అక్షరాస్యత ఎక్కువగా ఉండేకొద్దీ, ఆ దేశంలో పోటీపడే పార్టీల వ్యవస్థ ఉండే అవకాశం యెక్కువగా వుంటుంది. ఏ పార్టీనైనా అధికారంలోకి యెన్నుకునే విషయంలో హేతుబద్ధంగా వ్యవహరించడానికి విద్య తోడ్పడుతుందని అనుకుంటారు. ఉన్నతవిద్యాస్థాయిలు తరచుగా ప్రజాతంత్ర విలువలపట్ల మరింత నిబద్ధతకూ, భిన్నాభిప్రాయులపట్లా, ప్రజాతీయ అల్ప సంఖ్యాకులపట్లా సహనానికి దారి తీస్తాయని కొన్ని పరిశీలనలు వెల్లడించినాయి. అయినా, విద్యకు రాజకీయ వ్యవస్థమీదా, ప్రక్రియలమీదా స్వతంత్ర ప్రభావం లేదు. ఉదాహరణకు, హీన అక్షరాస్యతా స్థాయిగల భారతదేశంలో ప్రజాస్వామ్యం బతకడమేకాక, వేర్లూనగా, అదే అక్షరాస్యతా స్థాయిగల అనేక యితర దేశాలలో ప్రజాస్వామ్యం బలహీనంగానైనా ఉంది. లేదా వివిధ రకాల నియంతృత్వాలచేత తొలగింపబడింది. పాశ్చాత్య ప్రజాతంత్రదేశాలలో ఉన్నత విద్యాస్థాయిలు గల వ్యక్తులు సోషలిస్టు, కమ్యూనిస్టు రాజకీయ సిద్ధాంతాలకు, పార్టీలకు తక్కువ అనుకూలంగా ఉండగా, ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికాలలో కొత్తగా ఆవిర్భవిస్తున్న జాతులలో ఉన్నత విద్యావంతులు వామపక్ష, తీవ్రవాద సామాజికార్థిక, రాజకీయ సిద్ధాంతాలకూ, విధానాలకూ అత్యంత బలీయమైన మద్దతుదార్లుగా ఉన్నారు.

## 28.4.3 వర్గం, రాజకీయాలు

వర్గాల దృష్ట్యా చూస్తే, బహుశా సోషలిస్టు దేశాలు తప్ప, యితర దేశాలు - ప్రజాస్వామిక దేశాలూ, సైనిక నియంతృత్వ దేశాలూ- యెక్కువగా విభజితమై ఉన్నాయి. రాజకీయ భాగస్వామ్యపు స్థాయి ఎక్కువగా ప్రజలవర్గ నేపథ్యంమీదా, ప్రజాతంత్ర విలువలపట్ల గల గౌరవ విశ్వాసాల మీదా ఆధారపడుతుంది. వ్యక్తియొక్క వర్గస్థానం ఎంత ఉన్నతంగా ఉంటే అంత యెక్కువగా వుంటుంది. అతని రాజకీయ భాగస్వామ్యపుస్థాయి. ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తులు రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడానికి - ముఖ్యంగా రాజకీయ పదవుల కొరకు జరిగే ఎన్నికలలో పోటీ చేయడానికి - ఎక్కువ అభిముఖంగా ఉంటారు. యెందుకంటే, 1) రాజకీయ ప్రక్రియలనూ యంత్రాంగాలనూ బాగా అర్థం చేసుకోడానికి తోడ్పడే ఉన్నత విద్యాస్థాయి కలిగి వుండడానికి వాళ్ళకు అవకాశం ఉంది. కాబట్టి 2) అనేక ప్రజాతంత్ర దేశాలలో యెన్నికలకు గొప్ప ఆర్థిక వనరులు అవసరం గనుకా, 3) రాజకీయాలలో పాల్గొన్నందుకు ప్రతిఫలాలు లభించే అవకాశం వాళ్ళకు యెక్కువగా వుంటుంది కాబట్టి.

అలాగే, వోట్లు వేసే వైఖరి కూడా వ్యక్తుల సామాజిక వర్గ స్థానం మీద ఆధారపడుతుంది. అభివృద్ధి చెందిన ప్రతి దేశంలోనూ మొత్తంమీద కింది వర్గాలు వామపక్ష భావజాలమూ (ideology) కార్యక్రమాలూగల పార్టీలకు వోట్లువేస్తాయనీ, అధిక ఆదాయపు బృందాలు ప్రైవేటు ఆస్తి వ్యవస్థనూ, యధాస్థితివాద (మితవాద) భావజాలాలను సమర్థించే పార్టీలకు వోట్లు వేస్తాయనీ లిప్సెట్ వాదిస్తాడు. అయితే పాశ్చాత్య ప్రజాతంత్ర దేశాలలో వివిధ రాజకీయపార్టీలకు ప్రైవేటు ఆస్తి వ్యవస్థను గురించి దాదాపు ఒకే విధమైన అభిప్రాయాలు వున్నాయనీ, అందువల్ల భావజాలం విషయంలోనూ, కార్యక్రమాల విషయంలోనూ ఆ పార్టీలమధ్యగల భేదాలుఅతి స్వల్పమైనవనీ పలువురు సమాజ శాస్త్రజ్ఞులు వాదించినారు. భారతదేశంలో కులం, మతం, ఆర్థిక సమస్యలూ లాంటి అంశాలు వోట్లువేసే వైఖరిని ప్రభావితం చేస్తాయని పరిశీలనలు వెల్లడిస్తున్నాయి.

## 28.4.4 కులం, రాజకీయాలు

భారతదేశపు రాజకీయాలలో కులం ఒక ముఖ్యమైన స్థానం ఆక్రమించింది. కులం, రాజకీయాలు ఒకదానినొకటి యెక్కువగా ప్రభావితం చేస్తాయి. రాజకీయ పార్టీలలో వివిధ కులాలకు చెందినవాళ్లు వుంటారు గనుక, తరచుగా పార్టీలు పూర్తిగా కులం మీద ఆధారపడవు. కానీ, ఒకోసారి ఒక వ్యక్తి కులం ఆ నియోజకవర్గంలో ప్రబలంగా ఉన్నందువల్ల అతను గెలవడం జరుగుతుంది. పంచాయత్ రాజ్ రావడంతో కులానికి కొత్త ఆయుష్షు లభించిందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఒకోసారి అధికారం కొరకు కులాల మధ్య తీవ్రమైన పోటీ జరగడం కూడా కనిపిస్తుంది.

BR AOU

భారతదేశంలోని రాజకీయ ప్రక్రియలను పరీక్షించడానికి యం.యస్. శ్రీనివాస్ 'ప్రాబల్యపు కులం' అనే భావాన్ని ప్రవేశపెట్టినాడు. ప్రాబల్యపు కులమంటే కుల వ్యవస్థలో సముచితమైనంత ఉన్నత స్థానం కలిగి, సంఖ్యలో అధికంగా వుండి, స్థానిక స్థాయిలోనూ, ప్రాంతీయ స్థాయిలోనూ తనసంఖ్యకు తగినంతకంటే ఎక్కువ రాజకీయ అధికారంగల కులం. కులం- ముఖ్యంగా వెనుకబడిన కులాలలోనూ, హరిజన కులాలలోనూ వివిధ రకాల రాజకీయ ఆచరణకు సమీకరణ బిందువు అయింది. భారత రాజ్యవ్యవస్థలో అది యెంతగా పాతుకొని వుందంటే, రాజకీయ పార్టీలలో అత్యధిక భాగం గణనీయమైన మేరకు ఎన్నికలలో తమ అభ్యర్థులను కుల ప్రాతిపదిక మీద మంత్రిపదవుల పంపకం జరుగుతున్న మాట కూడా నిజమే. పలు కుల బృందాలు ముఖ్యమైన రాజకీయ క్రియలు నిర్వహించే సంఘాలుగా సమీకృతమై ఉన్నాయి. ఇటీవలి కాలంలో అలాంటి సంఘాలు అఖిలభారత స్థాయిలో కూడా యేర్పడడంతో అక్కడ ఉపకుల భేదాలు, ప్రాంతీయ భాషాభేదాలూ విస్మరించబడుతున్నాయి. అవిస్వప్రయోజన బృందాలుగా తయారయినాయి.

పైన చెప్పినట్లు యే ప్రముఖ రాజకీయపార్టీని కేవలం ఒకే కులం బలపరచడం లేదు. కాని, కొన్ని కులాలు యితర కులాలకంటె ఎక్కువగా నిర్దిష్ట రాజకీయ పార్టీలను బలపరచడం కనిపిస్తుంది. యీ ధోరణులలో కొన్ని తాత్కాలికమైనవై, కొంతకాలం తర్వాత మారవచ్చు.

భారతదేశంలో ప్రధానంగా శూద్రకులాల ప్రయోజనాలను కాపాడడానికి కొన్ని రాజకీయపార్టీలు పుట్టినాయి. ఉదాహరణకు దక్షిణ భారతదేశంలోని జస్టిస్‌పార్టీ, ద్రావిడ మున్నేట్రకజగం బ్రాహ్మణ వ్యతిరేక భావజాలంలో యేర్పడింది. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాకు లభించే అండదండలు హరిజన కులాలనుండి వస్తున్నాయి. ఈ విధంగా భారతదేశంలో పలు సందర్భాలలో రాజకీయ పార్టీల వ్యవస్థీకరణకు కులం ఆధారమైంది.

## 28.4.5 ప్రాంతం, రాజకీయాలు

సంస్కృతి, ఆర్థికాభివృద్ధి మొదలైన విషయాలలో వివిధ ప్రాంతాల మధ్యగల భేదాలు వనరులలో యింకా ఎక్కువ కేటాయింపులూ, ప్రత్యేక రాష్ట్రం మొదలైనవి డిమాండ్ చేసే రాజకీయపార్టీలు, ఉద్యమాలూ పుట్టడానికి కారణమైనాయి. మహారాష్ట్రలో శివసేన ఉద్యమమూ, విదర్భ ఉద్యమమూ, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ఉద్యమమూ, జైఆంధ్ర ఉద్యమమూ యిక్కడ ఉదాహరణంగా యివ్వవచ్చు. కానీ ఈ ఉద్యమాలు రాజకీయ పార్టీల రూపం ధరించినా, ధరించకపోయినా, కొద్దికాలంపాటు వీటికి ప్రజల అండదండలు లభించినాయి.

రెండు ముఖ్యమైన ధోరణులను దేశంలోని యిటీవలి రాజకీయ సన్నివేశం వెల్లడిస్తున్నది. 1) ఒకముఖ్యమైన రాజకీయశక్తిగా ప్రాంతీయపార్టీల ఆవిర్భావం, 2) కొన్ని రాజకీయపార్టీలకు గల ప్రజా దరణ క్షీణించి, కొన్ని రాష్ట్రాలకు పరిమితం కావడం. ఈ రెండు ధోరణులకూ గాఢమైనపరస్పర సంబంధం వుంది.

## 28.4.6 స్వప్రయోజన బృందాలు, రాజకీయాలు

'స్వేచ్ఛా' సమాజం ముఖ్యమైన లక్షణాలలో ఒకటి యేమిటంటే, స్వప్రయోజన బృందాలు యేర్ప డడం, పని చేయటం, అల్ప సంఖ్యాక శ్రేష్ఠవర్గం రాజకీయ ప్రాబల్యాన్ని అరికట్టడంలో స్వప్రయోజన బృందాల పాత్రను ఈ పాఠంలో పైన చర్చించాము. ట్రేడ్ యూనియన్లూ (కార్మిక సంఘాలు), భిన్నరకాల సమాజ కేంద్రిత సంఘాలూలాంటి వివిధ వృత్తి సంఘాలుగా ఆధునిక సమాజాలూ, ఆధునికమౌతున్న సమాజాలూ విభజితమైనాయి. మత బృందాలు కొన్ని సాంఘిక, మత సౌకర్యాల కోసం ప్రభుత్వాలతో బేరమాడుతాయి. కాబట్టి, అవి కూడా ఒకోసారి స్వప్రయోజన బృందాలుగా యేర్పడి, తమకు లాభదాయకమైన విధానాల కొరకు రాజకీయ పార్టీలమీదా, ప్రభుత్వాలమీదా ఒత్తిడి తెస్తాయి. ప్రజాస్వామిక వ్యవస్థలో, రాజకీయాపార్టీలు అనుసరించే ( అనుసరిస్తున్నామని చెప్పుకునే) భావజాలం యేదైనప్పటికీ అవి స్వప్రయోజన బృందాల డిమాండ్లను తీర్చక తప్పదు.

## 28.5 సారాంశం

ఈ భాగంలో సమాజం, రాజకీయాల మధ్య ఉన్న సంబంధాన్ని గురించి తెలుసుకున్నాం. రాజకీయ సమాజశాస్త్రమంటే అత్యంత విస్తృతార్థంలో అధికారం గురించిన అధ్యయనం. రాజకీయాలు అధికారానికి సంబంధించినవే. వ్యతిరేకత వున్నప్పటికీ తన అభీష్టాలను నెరవేర్చుకొనే సామర్థ్య, అధికారం. ఆ అధికారం న్యాయసమ్మతమైందిగా పరిగణింపబడినప్పుడు అది అంగీకృత అధికారమౌతుంది. సాంప్రదాయకమైంది, హేతు, శాసనసబద్ధమైందీ, ఆకర్షణగతమైంది అనేవి అధికారానికి మూలాధారాలు. రాజకీయ వ్యవస్థ న్యాయసమ్మతిని సాంప్రదాయక అధికారంవల్లగానీ, హేతు, శాసనబద్ధమైన అధికారంవల్లగానీ, ఆకర్షణగతమైన అధికారంవల్లగాని న్యాయసమ్మతి పొందుతుంది. ఈ భాగంలో రాజకీయ ప్రక్రియకూ, సమాజ సంస్థాత్మక, నిర్మాణాత్మక అంశాలకూ మధ్యగల సంబంధాన్ని గురించి కూడా తెలుసుకున్నాం.

## 28.6 పదకోశం

ప్రాబల్యపుకులం : ప్రాబల్యపు కులమంటే కుల వ్యవస్థలో సముచితమైనంత ఉన్నత స్థానం కలిగి, సంఖ్యలో అధికంగా వుండి, స్థానిక స్థాయిలోనూ, ప్రాంతీయ స్థాయిలోనూ తన సంఖ్యకు తగినంతకంటే ఎక్కువ రాజకీయ అధికారంగల కులం.

## 28.7 చదవదగిన గ్రంథాలు

1. MacIver and Page : Society
2. Kingsley Davis : Society
3. Ogburn and Nimkoff : Fundementals of Sociology
4. Harry M. Johnson : Introduction to Sociology

## 28.8 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి**

1. రాజకీయ సంస్థల అర్థం, ప్రాధాన్యత వివరించండి
2. వ్యవస్థ అంటే ఏమిటి? వ్యవస్థకు, సమాజానికి మధ్యగల సంబంధం గురించి చర్చించండి
3. అధికారానికి, న్యాయసమ్మతికి మధ్యగల సంబంధాన్ని చర్చించండి
4. బహుళతా సిద్ధాంతాన్ని స్థూలంగా వర్ణించండి
5. కులానికి, రాజకీయాలకు మధ్యగల సంబంధం వివరించండి

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి**

1. వివిధ తరహాల ప్రభుత్వాల్ని గురించి చర్చించండి
2. వ్యవస్థ అంశాలు
3. ఆర్థికాభివృద్ధి, రాజకీయ వ్యవస్థలకూ మధ్యగల సంబంధాన్ని వివరించండి
4. మతానికి, రాజకీయాలకూ మధ్యగల సంబంధం ఏమిటి?
5. వర్గం రాజకీయాలను ఎలా ప్రభావితం చేస్తుంది?

BRAOU

# ఖండం 12: విద్య, మత వ్యవస్థ

భాగం 29: మత లక్షణాలు, రూపాలు, విధులు

భాగం 30: విద్యాసంస్థల విధులు

BRAOU

BRAOU

# భాగం-29 : మత లక్షణాలు, రూపాలూ, విధులు

విషయక్రమం


29.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

29.1 పరిచయం

29.2 మతం నిర్వచనాలు

29.2.1 మతంలోని అంశాలు

29.3 మత వ్యవస్థలు

29.4 మతం లక్షణాలు

29.4.1 ఒక బృంద విషయంగా మతం

29.4.2 పవిత్ర, అభౌతిక విషయాలపట్ల దాని ఆసక్తి

29.4.3 దానిలో కొన్ని విశ్వాసాల సముదాయం వుంటుంది.

29.4.4 దానిలో కొన్ని ఆచారాల సముదాయం వుంటుంది

29.4.5 మతంలో యిమిడి వున్న నైతిక నియమాలు

29.4.6 అది కేవలం హృదయానుభూతులకు సంబంధించిన విషయం

29.5 మత రూపాలు

29.5.1 మూఢ విశ్వాసం

29.5.2 సర్వాత్మవాదం

29.5.3 మంత్రవిద్య

29.5.4 మతానికి మంత్రవిద్యకు, మధ్యగల భేదం

29.5.5 మంత్ర విద్య, విజ్ఞానశాస్త్రం

29.5.6 టోటమ్ మతం

29.5.7 సంకేతారాధన

29.6 మతానికున్న సామాజిక విధులు

29.6.1 సామాజిక సంఘటనకు మతం ఒక సాధనం

29.6.2 సంఘర్షణ శాస్త్రంగా మతం

29.6.3 ఆత్మీయ అనుభవాల అర్థం

29.6.4 ఓదార్పు కల్పించేదిగా మతం

29.6.5 మతం, అజ్ఞాతం

29.6.6 సామాజిక నియంత్రణా సాధనంగా మతం

29.6.7 ప్రమాణబద్ధంగా బలపర్చే విధి

29.6.8 సౌందర్యతత్వపరమైన వ్యక్తీకరణకు ఉత్తేజం

29.6.9 సామాజిక సంక్షేమానికి ఆధారం

29.6.10 నైతిక విలువలను బలపర్చడం

29.7 సారాంశం

29.8 పదకోశం

29.9 చదవదగిన గ్రంథాలు

29.10 నమూనా ప్రశ్నలు


BRAOU

## 29.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఈ భాగం ముఖ్య ఉద్దేశం సమాజ శాస్త్రదృక్పథం నుండి మతాల అర్థాన్ని చర్చించడం, మత వ్యవస్థల వివిధ లక్షణాలను, రూపాలను, విధులను చర్చించడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- మతాన్ని నిర్వచించగలరు
- మత ముఖ్య లక్షణాలను చర్చించగలరు
- మత ముఖ్య విధులను వివరించగలరు
- మత వివిధ రూపాలను వివరించగలరు

## 29.1 పరిచయం

మతం ఒక ముఖ్యమైన సామాజిక వ్యవస్థ, ఈ ఖండికలో మనం మతం యొక్క అర్థాన్ని, లక్షణాలను, రూపాలను, విధులను గురించి తెలుసుకుంటాం.

## 29.2 మత నిర్వచనాలు

మతానికి అందరికీ సంతృప్తినివ్వగల సమగ్రమైన నిర్వచనం యిచ్చే విషయంలో పండితుల మధ్య ఏకాభిప్రాయం లేదు. ఎందుకంటే, మతానికి చారిత్రాకాభివృద్ధి విషయంలోనూ వైవిధ్యం వుంది, సాంస్కృతికంగాన వైవిధ్యం వుంది. చాలామంది తమ మతమే అసలైన మతమనీ, తక్కిన మతాలన్నీ మతాలు కావనో, అంధ విశ్వాసాలనో,మత వ్యతిరేకాలలోనో అనుకుంటారు. తమ మతం ఇతర మతాలన్నిటికంటే గొప్పదని కూడా వాళ్ళు అనుకుంటారు. మతాన్ని వస్త్వాశ్రయంగా నిర్వచించడంలో గల కష్టాన్ని హారీ యం. జాన్సన్ వ్యక్తం చేసినాడు. ఆయనయిలా చెప్పినాడు; "మతాలు సిద్ధాంతంలోనూ, ఆచరణలోనూ యెంత ఎక్కువగా విభేదిస్తాయంటే, వాటిని వస్త్వాశ్రయంగా వర్ణించడం యెంత కష్టమంటే, మతానికిచ్చే ఏ నిర్వచనమైనా విధిగా అరకొరగా ఉన్నట్లు కనిపిస్తుంది" అందువల్ల, సామాజిక విషయజ్ఞులు తమ అవగాహననుబట్టి మతానికి యిచ్చిన నిర్వచనాలు చాలా వున్నాయి. దీని దృష్ట్యా మతాన్ని అర్థం చేసుకోవడానికి మనం కొన్ని నిర్వచనాలను పరిశీలిద్దాం. ఎమిల్ డుర్ఖీమ్ (Emile Durkheim) 'మత జీవితపు ప్రాథమిక రూపాలు' అనే తన గ్రంథంలో మతంఅనే మాటకు ప్రయోజనకరమైన నిర్వచనం యిచ్చినాడు. అతని నిర్వచనం ప్రకారం, ప్రపంచంలోని సకల విషయాలలోనూ- ఆలోచనలకూ, మాటలకు, క్రియలకు, వస్తువులకు- పవిత్రమైనవీ, పవిత్రం కానివీ అనే పరస్పర వ్యతిరేకమైన రెండు వర్గాలుగా విభజించడం మీద మతం ఆధారపడి వుంది. పవిత్రమైనవి వేరుగావుంచబడి, నిషేధింపబడతాయి. పవిత్రం కానివంటే కేవలం మామూలు విషయాలు. ఒక సమాజంలో పవిత్రమైన వస్తువుగా పరిగణింపబడేది మరొకసమాజంలో మామూలు వస్తువుగా ఉండవచ్చు. పవిత్రత అనేది వస్తువులో వుండదు. నిర్దిష్ట సమాజంయొక్క విలువలలో వుంటుంది. డూర్ఖీమ్ నిర్వచనం పై బేధంమీద ఆధారడింది. అతని నిర్వచనం యిది:

" మతం అనేది పవిత్ర విషయాలకు సంబంధించిన ఈ విశ్వాసాలూ, ఆచారాలూ వాటిని పాటించేవాళ్ళనందరినీ మతసంస్థ అనే యేకైక నైతిక సమాజంగా ఐక్యపరుస్తాయో, ఆ విశ్వాసాల, ఆచారాల సమైక్య సమాహారం."

జేమ్స్ జి. ఫ్రేజర్ (James G. Frazer) ప్రకారం "ప్రకృతి గతినీ, మానవ జీవితగతినీ నియంత్రించి, నడిపించే మానవాతీత శక్తులు వున్నాయనుకొని, వాటిని నమ్మడం మతం " షెప్పర్డ్ (Shephard) - ఓడమ్ (Odum) బ్రూటన్ (Bruton) అనేవాళ్ళ అభిప్రాయం ప్రకారం, మతం అనేది అంతిమ అర్థంకొరకు జరిగే మానవ ఆన్వేషణకు సంబంధించిన ప్రవర్తనను నడిపించే నియమాల వ్యవస్థ.

అంతిమ అర్థంపట్ల శ్రద్ధ - జీవితం, మరణం, వివరించడానికి కష్టమైన యితర ఘటనల అర్థం కోసం అన్వేషణ-మత ప్రవర్తనలో మౌలిక యితివృత్తంగా వుంది. "మతం అంటే అలౌకిక స్థాయికిచెందిన జీవులకుగానీ, శక్తులకు గానీ, స్థలాలకు గానీ, యితర పదార్థాలకు గానీ సంబంధించిన విశ్వాసాల, ఆచారాల దాదాపు సుసంక్తమైన వ్యవస్థ " అని హారి యం. జాన్సన్ (Harry. M. Johnson) పరిగణించాడు.

## 29.2.1 మతం లోని అంశాలు

పై నిర్వచానాలతో సహా, మతానికిగల వివిధ నిర్వచనాలను పరిశీలిస్తే, కొన్ని అంశాలు ప్రతి మతంలోనూ వున్నట్లు అర్థమౌతుంది. ఆ అంశాలను చర్చిద్దాం.

వస్తువులకూ, భావనలకూ, ఒకోసారి మనుషులకూ, జంతువులకూ కూడా పవిత్రతను అపాదించే మానవ ధోరణినుండి ఉద్భవించినవే మతాలలో అత్యధికభాగం. పవిత్రతను సృష్టించడమూ, గుర్తించడమూ ప్రపంచ మతాల స్థాపనకు ప్రేరణగా వుంది. పవిత్రమైనదిగా పరిగణింపబడేదేదైనా దాన్ని నమ్మేవాళ్ళ మనస్సులలో గౌరవస్థానం పొందుతుంది. అది గొప్ప గౌరవాన్ని గానీ, భయాన్ని గానీ కలిగిస్తుంది. ప్రయోజనం దృష్ట్యాచూసినా హేతువాద దృష్ట్యా చూసిన పవిత్రమైంది తర్కబద్ధమైంది కాదు. అది మానసిక స్థితినీ, అనుభూతినీ కలిగిస్తుంది. అది తర్కానికి అతీతమైందిగా పరిగణింపబడుతుంది.

అన్ని మతాలలోనూ విశ్వాసాలకు బాహ్యచిహ్నాలైన మతకర్మలు (మతసంబంధమైన ఆచారాలు) వున్నాయి. పితృదేవతలకు ఆహారం సమర్పించడం, వర్షం కొరకు నృత్యంచేయడం, పండుకునే ముందు మౌనంగా ప్రార్థించడం - యివి మతకర్మలకు ఉదాహరణలు. మతకర్మలోనే ఏదో శక్తి వుందనీ, అదీ నిర్దిష్ట ఫలితాలు యిస్తుందనీ నమ్మవచ్చు. మతకర్మలు గౌరవము, భయము కలిగించడానికి ఉద్దేశింపబడినాయి. మానవ బృందాలలో ఐక్యతను పెంపొందించడానికి అవి ఉపయోగించబడతాయి.

మతాలలో అత్యధిక భాగానికి గల విశ్వాసాల వ్యవస్థలు మత ప్రవర్తనకూ, మత అనుభూతులకూ పునాదిని సమకూరుస్తాయి గనుక అవి ముఖ్యమైనవిగా పరిగణింపబడతాయి. ప్రవర్తన ఆ మత విశ్వాసాలను గురుతరమైనవిగా పరిగణిస్తుంది.

## 29.3 మతవ్యవస్థలు

అన్ని మతాలలోనూ ఒక వ్యవస్థ వుంటుంది. అది మతం అనుస్యూతిని (నిరంతరాయతను) పెంపొందించడానికి ఉద్దేశింపబడింది. మత వ్యవస్థ రూపం ఒక సమాజంలో వున్నట్లు మరొక సమాజంలో వుండదనీ, ఒక సమాజం లోపలనే వేరువేరుగా వుండవచ్చుననీ గమనించాలి. సామాజిక శాస్త్రజ్ఞులు మతనిర్మాణాలలోని రకాలను యిలా గుర్తించినారు. మత సంస్థ (చర్చి), డినామినేషన్, మత శాఖ, (వెబర్, షెప్‌వర్డ్,ఓడమ్,బ్రూటన్‌ల అభిప్రాయంలో మత సంస్థ, మత శాఖ పూజా విధానం అనేవి మూడు మౌలిక రకాల మతసంస్థ స్థిరమైన, సువ్యవస్థమైన మత బృందంగా నిర్మించబడింది. అది సమాజం వ్యవస్థీకృత కేంద్ర మతంగా, లేక మతాలుగా కూడా నిర్మించబడింది. అది సమాజం వ్యవస్థీకృత కేంద్ర మతంగా, లేక మతాలుగా కూడా నిర్మించబడింది. అ సమాజం చిన్న ఆదిమ సమాజమైనా సరే, ఆధునిక పారిశ్రామిక జాతి ఐనా సరే.

ఎక్లీజియాకూ, (Eclesia), డినామినేషన్ (Denomination)కూ మధ్యగల ప్రముఖ భేదం ఆ రెండింటికీ సమాజం రాజకీయం నిర్మాణంతో గల సంబంధం మీద ఆధారపడి వుంటుంది. రాజకీయ, మత వ్యవస్థలు గాఢంగా సమైక్యమైన సమాజాలలో వుండే మత నిర్మాణం ఎక్లీజియా రూపంలో వుంటుంది. మతం, రాజ్యం, వేరు వేరుగా వున్న సమాజాలలో డినామినేషన్ వుంటుంది. ఎక్లీజియా భావం మధ్యయుగాల యూరోపియన్, క్రైస్తవ చర్చి నమూనాల మీద యేర్పడింది. అది ఆదర్శకరం. మధ్యయుగాల యూరప్ యొక్క రోమన్ కాథలిక్ చర్చి ఆ రకానికి అత్యంత సన్నిహితమైనది. ఎక్లీజియా అనేది సమాజంలోని సభ్యులనందరినీ, లేదా దాదాపు అందరినీ ఆవరించే విశాలమైన మత

నిర్మాణం. అది యధాస్థితిని సమర్థిస్తూ, లౌకిక అధికారులతో పొత్తు కలిగివుంటుంది. దాని సంస్థా నిర్మాణం జాతీయంగానైనా వుండవచ్చు. అంతర్జాతీయంగానైనా వుండవచ్చు. అది రాజకీయ అధికార్ల సహకారంతో యావత్తు ప్రజలమీదా పెత్తనం చేయడానికి ప్రయత్నిస్తుంది. డినామినేషన్ అనేది యేకీకృతంగా, కేంద్రీకృతంగా, కొంతవరకు పెద్దదిగా వుంటుంది. అది ఎక్లీజియాకూ, మతశాఖ (సెక్ట్) కూ మధ్యస్థంగా వుంటుంది. ఎక్లీజియాకు భిన్నంగా, అది దేశం మీద పెత్తనం చేయడానికీ గుత్తాధిపత్యం వహించడానికీ ప్రయత్నం చేయదు. మత సంస్థకూ, డినామినేషన్ మధ్యగల భేదం యేమిటంటే, ఒక డినామినేషన్ కూ, అదే మతసంస్థలోని యితర డినామినేషన్లకూ మధ్య సిద్ధాంత విభేదాలు వుంటాయి.

మతసంస్థా, డినామినేషనూ, రెండూ మత శాఖకంటే భిన్నమైనవి. మతశాఖ చిన్నదిగా, గుళ్ళుగా, సాపేక్షంగా నిర్మాణ రహితంగా వుంటుంది. దాని విశ్వాసాల వ్యవస్థ, మతగ్రంథాలకు అదియిచ్చే వ్యాఖ్యానం మీద ఆధారపడివుంటుంది. ఆవ్యాఖ్యానం యితర మత నిర్మాణాల వ్యాఖ్యానంకంటె భిన్నంగా వుంటుంది. ముఖ్యంగా ఆ మతశాఖయే పెద్ద మత నిర్మాణం నుండి చీలిందో ఆ పెద్ద మతనిర్మాణం వ్యాఖ్యానంకంటె భిన్నంగా వుంటుంది.

పూజా విధానమనేది చిన్న, అరుదైన, దాదాపు రూపరహితమైన మతనిర్మాణం. అది తాత్కా లికమైనది. పూజావిధానం మతసంస్థకు ఆవలి కొసన వుంటుంది. అది జనాంతికంగా, ఒక కుటుంబానికిగానీ, చాలచిన్న బృందానికిగానీ పరిమితమై వుండవచ్చు. పూజావిధానం యొక్క విశ్వా సాలు సాధారణంగా స్థిరపడిన మతసంస్థలకూ, మతశాఖలకూ, విరుద్ధంగా వుంటాయి. అది తన సభ్యులకు మాత్రమే పరిమితమైందిగానూ, తరుచు నిగూఢంగానూ, ఎక్కువ మతకర్మలు కలదిగాను వుంటుంది. పూజావిధానం తరుచుగా పట్టణాలలో కనిపిస్తుంది. పట్టణజీవిత పర్యవసానాలై ఒంటరితనానికీ, నిస్పృహకూ గురైనవాళ్ళను అది ఆకర్షిస్తుంది.

ఆకర్షణశక్తి నిత్యకృత్యం కావడంద్వారా మతశాఖలూ, పూజావిధానాలూ స్థిరపడిన మతశాఖలు గానూ, డినామినేషన్లుగానూ, మత సంస్థలుగాకూడానూ మారవచ్చునంటారు. మాక్స్ వెబర్ ప్రకారం, ఆకర్షణశక్తి నిత్యకృత్యం కావడమంటే మత నాయకత్వం ఆకర్షణ శక్తిగల కొద్దిమంది వ్యక్తులనుండి అధికార స్థానాలలోవున్న చాలామంది వ్యక్తులకు మారే ప్రక్రియ.

B R A O U

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

1. మతాన్ని నిర్వచించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 29.4 మత లక్షణాలు

ఈ క్రిందివి మతంయొక్క ముఖ్యమైన లక్షణాలు.

### 29.4.1 ఒక బృంద విషయంగా మతం

మతం ఒక బృందవిషయమనే ఉద్ఘాటన అది చెప్పేదాన్ని బట్టీ ముఖ్యమైందే. అది వదలి పెట్టినదాన్ని బట్టి ముఖ్యమైందే. అది వదలిపెట్టింది వైయుక్తిక అంశాన్ని నిశ్చయంగా మతం అనేక విధాలుగా వైయుక్తికమైన విషయం. మతంలో వ్యక్తిగత అనుభూతులూ, ఆలోచనలూ యిమిడి

వున్నాయి. లేదా మతం కేవలం వ్యక్తిగత విశ్వాసాలకు సంబంధించిన విషయమైనంత మేరకు, లేదా తమకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛ వ్యక్తులకు వున్నంతమేరకు.

## 29.4.2 పవిత్ర, అభౌతిక విషయాలపట్ల దాని అసక్తి

మతేతరమైన సాంఘిక సంస్థలన్నీ లౌకికరంగంలో పనిచేస్తాయి. నిత్యజీవితపు రంగంలో, ఉదాహరణకు క్రయవిక్రయాలు, వివాహాలు, విడాకులు, జననాలు (కుటుంబానికి సంబంధించినవి), శాసనాలు, విద్య - యివన్నీ లౌకికరంగానికి సంబంధించినవి. మతరంగం పవిత్రమైనది. రుడాల్ఫ్ ఓటో దాన్ని 'పవిత్రం' అన్నాడు. మతానికి సర్వత్రాగల ఒకధోరణి ఏమిటంటే, నిర్దిష్ట వస్తువులపట్లా, జీవులపట్లా సన్నివేశాలపట్ల ఆశ్చర్యం, భక్తి, గౌరవము, వ్యక్తంచేయడం, అలాంటివాటిని మామూలు లౌకికమైన వాటినుండి వేరుచేయడం.

## 29.4.3 మతంలో కొన్ని విశ్వాసాల సముదాయం వుంటుంది.

ఈ లక్షణం పవిత్రత, అలౌకికత్వం విస్తరణే. యెందుకంటే, యీ ఘటనలనూ, అనుభవాలనూ సమర్థించే ప్రయత్నంలో మతబృందాలు వివరణలను అభివృద్ధిచేస్తాయి. తార్కిక సమర్థనలను కల్పిస్తాయి. వాస్తవాలను ఆవిష్కరిస్తాయి. కాలక్రమాన యివి విశ్వాసాల సముదాయంగా వ్యవస్థీకరింపబడతాయి.

ప్రతి పెద్దమతానికీ ఒక పవిత్ర గ్రంథం వుంది. బృందం విశ్వాసాలను అది వెల్లడిస్తుంది లేదా కనీసం ఆ విశ్వాసాలను నిర్ణయించడానికి ప్రాతిపదికను సమకూరుస్తుంది. అంతేకాక, అలాంటి "అధికారిక" లేదా మౌలిక రచనలలోని విశ్వాసాలకు తోడుగా ప్రతి మతానికి మరికొన్ని విశ్వాసాలు కూడా వుంటాయి.

వ్యక్తికి సంబంధించినంత వరకు, బృందం విశ్వాసాలు ఖచ్చితంగా బృందంచేత ప్రతిష్ఠించబడిన, లేదా అంగీకరింపబడిన నియమాల కిందికి వస్తాయి. మరొక విధంగా చెప్పాలంటే, బృందంలోని సభ్యులు ఎలా ప్రవర్తించవలసిందీ మాత్రమేకాక, దేన్ని విశ్వసించవలసిందీ కూడా నియమాలు నిర్దేశిస్తాయి. బృందంయొక్క విశ్వాసాలు నిర్దిష్టంగా పవిత్రమైన వాటికీ అలౌకికమైన వాటిని సంబంధించినవి.

B R A O U

## 29.4.4 మతంలో కొన్ని ఆచారాల సముదాయం వుంటుంది.

ఏ మతానికైనాగల అత్యంత స్పష్టమైన క్రియలలో ఒకటి ఏమిటంటే, మత కర్మలనూ, మత విశ్వాసాలనుండి ఉత్పన్నమయ్యే అనేక యితర కార్యకలాపాలనూ నిర్వహించడం. మత కర్మలు విశ్వాసాలు బాహ్య, సంకేతాత్మక వ్యక్తీకరణలు - పితృ దేవతలకు ఆహారం అర్పించడం లాగ. యేనిర్దిష్ట చర్యలోనైనా స్వతహాగా మతపరమైనదేదీ లేదని గ్రహించడం ముఖ్యం. చర్య, లేదా ఆచారం మతపరమైనదని బృందం నిర్వచించినప్పుడు మాత్రమే అది అలా అవుతుంది.

## 29.4.5 మతంలో నైతిక నియమాలు యిమిడి వున్నాయి.

ఇది అత్యంత తరచుగా ఉటంకించబడే మత లక్షణం. తన అనుయాయులు సర్వత్రా, సర్వదా, సందర్భాలలోనూ నియమిత పద్ధతులలో ప్రవర్తించేటట్లు చేయడానికి మతం వాళ్ళమీద ఉద్దేశ పూర్వకంగా ప్రభావం నెరపుతుంది. తన నైతిక వ్యవస్థకు 'ఉన్నత' ఆధారం, లేదా జన్మస్థానం వుందని చెప్పుకొనేది మతం ఒక్కటే.

## 29.4.6 మతం కేవలం హృదయానుభూతులకు సంబంధించిన విషయం.

మతసారం మేధలోనూ లేదనీ, నీతిశాస్త్రంలో ప్రతిబింబించేటట్టి ప్రవర్తన రంగంలోనూ లేదనీ, అది అనుభూతుల రంగంలో వుందనీ అనేక మేధావులు వాదిస్తారు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

2. మత లక్షణాలను పేర్కొనండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 29.5 మత రూపాలు

మత భావాన్ని అర్థం చేసుకోడానికి మత భిన్న రూపాలు ఈ కింద చర్చింప బడినాయి.

### 29.5.1 మూఢ విశ్వాసం

అలౌకిక శక్తులూ, శకునాలు, జోస్యం, మంత్రశక్తి వగైరాల మీద అజ్ఞానపు, నిర్హేతుక విశ్వాసమే మూఢ విశ్వాసం. అది అబద్ధమని ప్రత్యక్షంగా రుజువు చేసే వాస్తవాలు వున్నప్పటికీ అది సత్యమని చాలామంది నమ్ముతారు. ఉదాహరణకు, ఫలానా "అదృష్టపు"పెన్నుతోరాస్తే పరీక్షలో నెగ్గుతామని కొందరు విద్యార్థులు నమ్ముతారు. అలాగే, స్త్రీని అత్తగారింటికి పంపడానికి శనివారం మంచిదినం కాదని నమ్ముతారు. హిందుమతంలో యిలాంటి మూఢ విశ్వాసాలు చాలా వున్నాయి.

### 29.5.2 సర్వాత్మ వాదం

టైలర్ ప్రకారం, అది ఆత్మ అనేది వుందని నమ్మడం, అందువల్లనే దానికి సర్వాత్మవాదమనే పేరు వచ్చింది. అతని అభిప్రాయంలో, సర్వాత్మవాదం మానవుని మొట్టమొదటి మతరూపం. అన్ని వస్తువులలోనూ - ప్రాణం వున్న వాటిలోనూ, లేని వాటిలోనూ, ఆత్మ అనేది శాశ్వతంగా గానీ, తాత్కాలికంగా గానీ వుంటుందని ఈ వాదం చెపుతుంది. ఆత్మ అనే భావం మొదట మతాన్ని ఉత్పన్నం చేసింది. వస్తువులలో ఉండే ఆత్మలకు వస్తువులకంటే భిన్నమైన అస్తిత్వం ఉన్నట్లు భావించబడింది. మరొక విధంగా చెప్పాలంటే, ప్రతి జీవి శరీరంలోనూ భౌతికాతీతమైన దేదో వుందని ఆ వాదం ప్రతిపాదిస్తుంది. సకల కార్యకలాపాలకూ యీ ఆత్మలే కారణమని తరుచుగా నమ్ముతారు. మానవుల జీవితాల మీద అధికారం గల యితర ఆత్మలు వున్నాయనే నమ్మకం కూడా వుంది. ప్రకృతిలోని వస్తువులలో వుండే ఆత్మలకూ, ఆత్మల ప్రపంచంలో వుండే ఆత్మలకూ పూజలు చేయవచ్చు, లేదా వాటిపట్ల భయమో, గౌరవమో ప్రదర్శించవచ్చు. సర్వాత్మవాదంలో ప్రాణభూతమైన అంశం ఆత్మ. ఆత్మ స్థల, కాలాలకు లోబడకుండా సంచరిస్తుంది. ఆ విధంగా, చచ్చినవాళ్ల ఆత్మలు వుంటాయని అది నమ్ముతుంది.

BRAOU

### 29.5.3 మంత్రవిద్య

నిర్దిష్ట చర్యలను నిర్వహిస్తే మనం కోరిన ఫలితాలు పొందవచ్చుననే నమ్మకంతో ఆ కర్మలను నిర్వహించడం ద్వారా భౌతిక శక్తులను గానీ, అ భౌతిక శక్తులను గానీ ఉపయోగించుకునే సంవిధానాన్ని మంత్రవిద్య అంటారు. ఒక కర్మను నిర్దిష్టంగా నిర్వహిస్తే, లేదా ఒక సూత్రం నిర్దిష్టంగా కదిలితే, కోరిన ఫలితం కలిగితీరాలనే ఊహయిక్కడుంది.

మతం, మంత్రవిద్యా రెండూ పరిస్థితులను మలచుకోడానికి యేర్పడిన సంవిధానాలు. మనిషికి సంక్షోభ పరిస్థితులలో తోడ్పడడమూ అతని ఉద్రిక్తతలను తొలగించడమూ వాటి లక్ష్యం. యీ రెండు వైఖరులు కలిసి వున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, మంత్రవిద్యా వైఖరి మత వైఖరికంటె పూర్వపుది. ఆదిమ సమాజాలలో మంత్రవిద్య ఎక్కువ వ్యవస్థీకృతంగా వుంటుంది. మంత్రవేత్తకు ప్రత్యేకమైన

స్థాయి వుంటుంది. అలాంటి సమాజాలలో మంత్రవేత్త పాత్ర మత నిపుణుని పాత్రకంటే, వైద్య నిపుణుని పాత్రకంటే యెల్లప్పుడూ భిన్నంగా వుండదు. మానవుని అత్యవసర సమస్యలను మతం, శాస్త్ర విజ్ఞానం పరిష్కరించలేనప్పుడు, మంత్రవిద్య ప్రత్యామ్నాయ సాధనంగా ముందుకు రావచ్చు.

**మంత్రం విద్య లోని రకాలు**

ఫ్రేజర్ ప్రకారం, మంత్రవిద్యా సూత్రాలు యీ నియమాలమీద ఆధారపడినాయి. (1) అలాంటిది అలాంటిదాన్ని ఉత్పన్నం చేస్తుంది. (2) ఒకసారి సంపర్కం కలిగితే ఎల్లప్పుడూ సంపర్కం వుంటుంది. మహిమలు ప్రకృతి నియమాలై నట్టుగా నమ్మబడినాయి. మొదటిదానికి సాధర్మ్య నియమం అని ఫ్రేజర్ పేరుపెట్టినాడు దీనికి సమఫలితాత్మక మంత్రవిద్యతోనూ, అనుకరణాత్మక మంత్రవిద్యతోనూ సంబంధం వుంది. రెండు వస్తువులు ఒకప్పుడు పరస్పర సంబంధం కలిగివున్నా, ఒక దానిలాగ ఒకటి వున్నా, ఒక వస్తువుమీద, లేదా ఒక సన్నివేశంలో చేసిన మంత్ర చర్యకు రెండవ వస్తువుమీద, లేదా రెండవ సన్నివేశంలో ప్రభావం వుంటుందనే నమ్మకం మీద సానుభూతి మంత్రవిద్య ఆధారపడివుంది. ఈ మంత్రవిద్యలో సాంక్రామిక మంత్రవిద్యా, అనుకరణాత్మక మంత్రవిద్యా చేరివున్నాయి. ఫ్రేజర్ అన్నిరకాల మంత్రవిద్యనూ సానుభూతి మంత్రవిద్య అన్నాడు. యెందుకంటే, కారణానికి, ఫలితానికీ, మధ్య సానుభూతి వుందనే సూత్రంమీద అవి ఆధారపడినట్లు అతను పరిగణించినాడు. బొమ్మను కాల్చడం అనుకరణాత్మక మంత్రవిద్యయొక్క మరొక రూపం ఒక మనిషి బొమ్మను కాల్చినప్పుడు ఆ మనిషి అలాంటి అవస్థకు గురౌతాడని నమ్మబడుతుంది.

రెండవ నియమాన్ని ఫ్రేజర్ (Frazer) సంపర్క నియమం అన్నాడు. దానికి సంబంధించిన మంత్ర విద్యను సాంక్రామిక మంత్రవిద్య అన్నాడు. యిది సానుభూతి మంత్రవిద్యలో ఒక రకం. వస్తువులకు (లేదా ప్రవర్తన రూపాలకు) ఒకసారి పరస్పర సంబంధంగానీ, సంపర్కం గానీ వుంటే అది ఆ తరువాత కూడా కొనసాగుతుందనే నమ్మకం మీద యిది ఆధారపడివుంది. ఒక వస్తువుమీద చేసే మంత్రచర్య యొక్క ప్రభావం ఆ వస్తువుతో అంతకుమునుపు సంబంధం కలిగివుండిన మరొక వస్తువుమీద పడుతుందని నమ్మబడుతుంది. ఉదాహరణకు, ఒక మనిషికి చెందిన వెంట్రుకల మీద మంత్రచర్య జరిపితే, ఆ మనిషికి హాని కలుగుతుందని నమ్ముతారు. మంత్రవిద్య లోని రకాలు:

**దుష్ట మంత్రవిద్య (Black Magic) లోని రకాలు.**

దురుద్దేశంతో చేసే మంత్ర చర్యలను - యితరులకు వినాశం గానీ, హాని గానీ కలిగించే ఉద్దేశంతో చేసేవాటిని - దుష్ట మంత్రవిద్య అంటారు. అది ద్వేషంతో కూడినదీ, సంఘ వ్యతిరేకమైనదీ. దాన్ని సమాజం ఖండిస్తుంది. దాన్ని ఆచరించేవాళ్లను చట్టం ప్రకారం శిక్షించవచ్చు.

**శిష్ట మంత్రవిద్య (White Magic)**

యిది సత్ఫలితాల నిచ్చేది. ఇది వ్యక్తికీ, ఒకోసారి మొత్తం సమాజానికీ లాభం కలిగిస్తుంది. రోగం నయం చేయడానికీ, ఒక ప్రయత్నంలో విజయం పొందడానికీ, వర్షం కురిపించడానికీ, ఎక్కువ పంట పండడానికీ, జనాన్ని దుష్టశక్తులనుండి కాపాడడానికీ, ఒకే మనిషిని దురదృష్టం నుండి రక్షించడానికి శిష్ట మంత్రవిద్యను ఆచరించవచ్చు. దీన్ని సమాజం ఆమోదిస్తుంది, ప్రోత్సహిస్తుంది.

## 29.5.4 మతానికీ, మంత్రవిద్యకూ మధ్యగల భేదం

సంక్షోభం నుండి బయటపడేటందుకు మతం, మంత్రవిద్యా రెండు మార్గాలైనప్పటికీ, వాటి వైఖరిలో సున్నితమైన భేదాలున్నాయి. రెండింటి మధ్య మౌలికభేదం యేమిటంటే, నిర్బంధానికీ, అణకువకూ మధ్యగలదే. మతవైఖరిలో మనిషి ప్రార్థనతో, పూజలతో అతీత శక్తులను సమీపిస్తాడు. మంత్రవిద్యా వైఖరిలో మనిషి అతీతశక్తులు తనకు సేవచేసేటట్లు నిర్బంధించడానికి ప్రయత్నిస్తాడు.

మరొక భేదం యేమిటంటే, మతం బహిరంగమైనది, సాముదాయిక స్వభావం గలది. మంత్రవిద్య రహస్యమైనది. పురోహితుడూ, మంత్రవేత్తా యిద్దరూ భౌతిక ప్రపంచానికీ, అభౌతిక ప్రపంచానికీ

B R A O U

మధ్య మధ్యవర్తులుగా పనిచేస్తారు. మంత్రవిద్యకు భయపడతారు, మతాన్ని గౌరవిస్తారు. మంత్ర విద్య అపకారకమైంది, మతం ఉపకారకమైంది.

మతం, మంత్రవిద్య-యీ రెండింటినిండా ప్రపంచ రహస్యం వుంది. మతం ఆత్మలనూ, దేవతలనూ ఆధారం చేసుకొని పరిశోధన చేస్తుంది. మంత్రవిద్య బలాన్ని ఆధారం చేసుకొని పరిశోధన చేస్తుంది. మంత్రవేత్త పాత్రా పురోహితుని పాత్రా తరచుగా ఒకే వ్యక్తిలో మిళితమై వుంటాయి.

మంత్ర విద్యలోనూ, మతంలోనూ ఆచరించే కర్మకు సాంప్రదాయకమైన పద్ధతి వుంటుంది. ఆ పద్ధతిని ఖచ్చితంగా అనుసరించాలి, లేకపోతే ఆ కర్మకు ఫలితం వుండదు. మాటలలో కొంచెం మార్పు జరిగినా, మంత్ర సూత్రం మతపరమైన ప్రార్థనగా మారిపోవచ్చు.

## 29.5.5 మంత్రవిద్య విజ్ఞానశాస్త్రం

మంత్ర విద్యను ఫ్రేజర్ కుహనాశాస్త్ర విజ్ఞానమన్నాడు. యెందుకంటే విజ్ఞానశాస్త్రంలాగే అది కార్యకారణ క్రమంమీద ఆధారపడివుంది. కానీ విజ్ఞానశాస్త్రం కార్యకారణ సంబంధాలు తర్కబద్ధం గానూ, ప్రయోగంలో రుజువు చేయదగినవిగానూ ఉంటాయి. మంత్రవిద్య కార్యకారణ సంబంధాల గురించిన తప్పు ఊహలమీద ఆధారపడుతుంది. ఫ్రేజర్ అభిప్రాయంలో, మంత్ర విద్య అసత్యం కనుక నిష్ఫలమైంది. అది సత్యం, ఫలవంతం అయితే అది యిక మంత్రవిద్యగా వుండదు. విజ్ఞానశాస్త్రమౌతుంది.

విజ్ఞానశాస్త్రం భౌతిక ప్రపంచంతో వ్యవహరించగా, మంత్రవిద్య అభౌతిక ప్రపంచంతో వ్యవహరిస్తుంది. విజ్ఞానశాస్త్రం భౌతికకారణాలు మాత్రమే వున్నాయని ఊహించగా, మంత్రవిద్య రహస్యకారకాలు వున్నాయని ఊహిస్తుంది. విజ్ఞానశాస్త్రం పరిశీలన, ప్రయోగం, సరిచూడడం చేసినతర్వాత ఫలితాలను నిర్ణయిస్తుంది.

మంత్రవిద్య సంవిధానంలో ప్రయోగమనేదీ, సరిచూడడమనేదీ లేనేలేవు. లేక మరింత శక్తిపరుడైన మంత్రవేత్త మంత్రచర్యను యెదుర్కోడానికిగానీ, అనిచెప్తారు. అయితే విజ్ఞానశాస్త్రం వైఫల్యాలు జ్ఞానలోపంవల్ల జరుగుతాయి; యితోధిక పరిశోధనద్వారా వాటిని సరిదిద్దవచ్చు.

BRAOU

## 29.5.6 టోటెమ్ మతం (Totemism)

ఇది గిరిజనులలో కనిపించే ప్రాథమిక మతరూపాలలో ఒకటి. టోటెమ్ అనేది ఒక గణంతోగానీ, ఒక వంశంతోగానీ, యితర సామాజిక బృందంతోగానీ ప్రత్యేక సంబంధం కలిగివున్నట్లు పరిగణింపడే ఒకవర్గం వస్తువులకు-సాధారణంగా ఒకజాతి జంతువులకు (ఒకోసారి ఒకజాతి చెట్లకూ, నిర్జీవ వస్తువులకూ వర్తిస్తుంది. ఉదాహరణకు ఒక తండా ఒక టోటెమ్‌తో సంబంధం కలిగివుంటుంది. సహజంగానే ఆ తండా దాన్ని భక్తిభావంతో చూస్తుంది. ఆ తండా ఆ టోటెమ్ పేరుపెట్టుకొని, దానికి ప్రార్థనలు చేస్తుంది. ఆ తండా సభ్యులు తాము దానిసంతతి అని గట్టిగా నమ్ముతారు. వాళ్లు తమ యిండ్ల వాకిళ్ళమీద దాని బొమ్మలు చెక్కుతారు. వాళ్ళు ఆ టోటెమ్‌ను చంపరు, తినరు; దానికి వాస్తవంగాలేని అభౌతిక అర్థాన్ని ఆపాదిస్తారు.

## 29.5.7 సంకేతారాధన (Fetishism)

ఒక మనిషి ఒక వస్తువును కలిగివున్నా, ఉపయోగించినా ఆవస్తువు అతను కోరిన ఫలితాలు యిస్తుందని నమ్మినప్పుడు, ఆ వస్తువును సంకేతం అంటారు. యీ సంకేతాలు తరచుగా సర్వాత్మవాదంతో సంబంధం కలిగివుంటాయి. యీ సంకేతాలను ఆరాధించే మతాన్ని సంకేతారాధన అంటారు. అసాధారణంగా కనిపించే ఆకునుగానీ, రాతినిగానీ-దానికి రహస్యశక్తులున్నాయనే నమ్మకంతో-ఆరాధించవచ్చు. లిపి పుట్టకమునుపు వుండే జనంలో యీమతం బాగా వ్యాప్తిగా వుంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

3. సర్వాత్మవాదం అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

4. కుహనాశాస్త్ర విజ్ఞానమంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 29.6 మతానికున్న సామాజిక విధులు

సమాజానికి సంబంధించి మతానికున్న విధులు చారిత్రాత్మకంగా చూసినప్పుడు చాలా ముఖ్యమైనవి. కొందరి అభిప్రాయం ప్రకారం మతం సామాజిక సంఘటనకు చాలా తోడ్పడింది. కొంతమంది సమాజంలోని అసమానతలకు మతం కారణమని వాదిస్తారు. నిజానికి ఆస్తిని పంచటంలో అసమానతల్ని మతం సమర్థించింది. కాని మానవ సంక్షేమానికి వ్యక్తి మానసిక శాంతికి అది తోడ్పడిందనే విషయాన్ని మరవలేం. మతానికి సమాజం పట్ల, వ్యక్తి పట్ల ఉన్న విధులు వొక ప్రశ్నార్థకమై సామాజిక శాస్త్రవేత్తల్ని, మానవ శాస్త్రవేత్తల్ని ఉత్తేజపరుస్తునే ఉంది. కింద పేర్కొన్నవన్నీ మతానికున్న సాధారణ విధులు.

B R A O U

### 29.6.1 సామాజిక సంఘటనకు మతం ఒక సాధనం

సామాజిక సంఘటనకు, సామాజిక నియంత్రణకు ఒక సాధనమనే వాదాన్ని ఎమిలి దుర్క్ హైమ్ ప్రారంభించారు. మతానికి ఉత్సవాది ఆచారకాండలకు సంబంధించిన నాలుగు ప్రధాన సామాజిక విధులను ఆయన గుర్తించారు. అవి 1) క్రమశిక్షణకు, సన్నాహాలకు తోడ్పడే విధుల్ని నిర్వర్తించేదిగా మతం సహాయపడుతుంది. అంటే ఆచారకాండలుసామాజిక జీవితానికి తోడ్పడే స్వయం క్రమశిక్షణను విధిస్తాయి. 2) ఉత్సవాది ఆచారకాండలు ఒక సంఘటనాత్మక విధిని నిర్వహిస్తాయ. అంటే అది ప్రజల్ని ఒకదగ్గరికి చేర్చడం, వారిమధ్య సామాన్యమయిన అనుబంధాలను దృఢతరం చేయడం, సామాజిక ఏకీకరణను ఉత్తేజపరచడం చేస్తాయి. కొన్ని పనులను కలిపి పదేపదే చేయుటంవల్ల ఆ సమూహంలోని సభ్యుల మధ్య అనుబంధాలు బలపడుతాయి. 3) పునఃచైతన్యకారకంగానూ మతం సహాయపడుతుంది. అంటే అది సమూహ సభ్యులను గతానికి కలిపి వుంచుతుంది. ఈ రకమైన స్పృహ ప్రజలను పుత్తేజితులుగా ఉత్ప్రేరితులుగా చేసి ముందుకు సాగేట్లుచేస్తుంది. 4) మతం ఉల్లాసవంతమైన విధులను కూడా నిర్వర్తిస్తుంది. సుసంగతమైన సామాజిక వ్యక్తి జీవితానికి సంబంధించిన ఉల్లాసభావనల వ్యవస్థాపనకు మతం తోడ్పడుతుంది. సమూహాల యేవైన కష్టాల్ని, వైఫల్యాన్ని, సంపదకి సంబంధించి నష్టాల్ని, స్థిరత్వానికి సంబంధించి ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు యీ విధమైన విధినిర్వహణలో మతం సహాయపడుతుంది.

అమెరికాకు చెందిన టాల్కాట్ పార్సన్ (Talcott parsons) అనే సామాజిక శాస్త్రవేత్త మతం అన్నది సామాజిక సంఘటనను అభివృద్ధిపరిచేదిగా ఉంటుందనే దుర్క్ హైమ్ వాదాన్ని ఖండిస్తూ సమకాలీన ప్రపంచం రానురాను సంఘటితపడటం తగ్గుతూ చాలా వైయక్తికపరమైందిగా తయారవు

తుండడమే అందుకు కారణంగా చెప్పారు. సంప్రదాయిక సమాజంలోలానే సమకాలీన సమాజంలోనూ మతం సామాజిక నియంత్రణకు ఉపయోగపడుతున్నట్లు పార్సన్ భావించారు. సామాజిక నియంత్రణ అన్నది సమకాలీన సమాజంలో సామాజిక సంఘటన ద్వారా కాకుండా వ్యక్తిద్వారా వ్యక్తికున్న నైతికబాధ్యత ద్వారానే జరుగుతోంది.

## 29.6.2 సంఘర్షణ శాస్త్రంగా మతం

మతం అన్నది సంఘటనకే కాకుండా సంఘర్షణకు కూడా మూలం. యూరపులో క్రైస్తవ మతం చరిత్రా, ఆసియాలో ఇతర మతాల చరిత్రా దానికి ప్రమాణాలు. మత యుద్ధాలు క్రూరమైనవి, రక్తపాతయుతమైనవి. ఎందుకంటే మతంపట్ల నిబద్ధత సంఘర్షణలకు దారితీస్తుంది. కొన్ని సందర్భాల్లో ఆ సంఘర్షణల్లో మనుషులు చనిపోవచ్చు కూడా. సమాజంలో మత విభేదాలు తరచూ ఉద్రిక్తతలను సంఘర్షణలను సృష్టిస్తాయి. అది సమాజ మొత్తానికి సంఘటనకు కాకుండా, ముక్కలకింద విడిపోవ డానికి తోడ్పడతాయి. భారతదేశంలో మతపరమైన దొమ్మీలు, వివిధ మత సమూహాలు సంఘర్షణలను సృష్టించటానికి ఎట్లాతోడ్పడతాయో చెప్పటానికి మంచి ఉదాహరణలు.

## 29.6.3 ఆత్మీయ అనుభవాల అర్థం

మతం ఆత్మీయమైన అనుభవాలకు అర్థాన్ని సమకూరుస్తుంది. అది వివిధ సందర్భాల్లో అర్థాన్ని కల్పిస్తుంది. మతం జీవితానికి, క్లిష్ట పరిస్థితుల్లో అర్థాన్ని కల్పిస్తుందని, ధనాంశాత్మక ప్రయోజనాన్ని కల్పిస్తుందని పార్సన్ అభిప్రాయపడ్డారు. దుర్క్ హైమ్ అభిప్రాయంలో మతం అన్నది మరణ వియోగాల సందర్భాల్లో ఓదార్పును కలగజేసే సాధనం. చివరిసత్యమైన మానవ మరణానికి సాంస్కృతికపరమైన అర్థాన్ని యిచ్చేవిధానం.

మతం, మానవులు వివిధాలైన ఉద్రేకాత్మక క్లిష్ట పరిస్థితుల్లో; మరణ, వియోగాల్లో ; వైఫల్యాల్లో ; అనిశ్చిత విషయాల్లో ఉన్నప్పుడు అందులోంచి తేరుకునేందుకు సహాయపడుతుంది. మతం మానవుని సమస్యలను అనంతతత్వ సంబంధ ఆలోచనా దృక్పథంలో ఉంచి సాపేక్షీకరించడానికి ప్రయత్నం చేస్తుంది. సంఘటనలను దేవుని ఇచ్చకు సంబంధించినవిగా చిత్రించడం, హేతుబద్ధంకాని సంఘటనలను సమాధానాలను సమకూర్చడం చేస్తుంది.

## 29.6.4 ఓదార్పు కల్పించేదిగా మతం

మతం ఏమీలేని వారిని, ఆకలిగొన్న వారిని, కోపగ్రస్తులను ఓదారుస్తుంది. మార్క్స్ (Marx) ప్రకారం 'మతం ప్రజలకు నల్లమందు'. మరణానంతర ఉత్తమ జీవితాన్ని వాగ్దానం చేయడం ద్వారా సామాజిక అసంతృప్తిని అది తగ్గిస్తుంది.

## 29.6.5 మతం, అజ్ఞాతం

కొంత మంది సామాజిక శాస్త్రజ్ఞుల, అభిప్రాయం ప్రకారం అజ్ఞాతాలైన పుట్టుక, చావు, కలలు, ప్రాకృతికమైన రుతువులూ, అగ్నిపర్వతాలు, ఉప్పెనలూ మొదలైన వాటికి ప్రతిస్పందనే మతం. ఇతర సామాజిక సంస్థల నిర్మాణ చట్రం లోపలే ఈ రహస్యాల వివరణ లభించదు.

మనస్తత్వ సంబంధ వివరణల ప్రకారం మానవులు మతపరమైన ఆచారాలు, కార్యకలాపాల ద్వారా తమ ఉద్రిక్తల నుంచి విముక్తులవుతుంటారు. జీవితంలోని అభద్రతా భావనవల్ల మానవులు మతంపై గుడ్డి నమ్మకాన్ని పెంచుకుంటారు. సమస్యలు ఉత్పన్నమైనపుడు వారు మతం వైపు మళ్లుతారు. ఉద్రిక్తల నుండి తపనల నుండి వారు విముక్తులవుతూ ఉంటారు.

జీవకోటి అనివార్య అంతాలకు, మరణాలకు మానవుల్ని మానసికంగా మతం సిద్ధపరుస్తుంది. మతంలో మరణానికి ఉన్న అర్థం, మరణానంతర జీవితభావనకు సంబంధించిన నమ్మకాలు మానవులు సర్దుకుని బతికే వీలును కలగజేస్తాయి. మరణం అన్నది నూతన ఉత్తమ జీవితానికి ఆరంభమని,

BRAOU

ప్రాపంచిక బాధల నుండి, బరువుల నుండి చనిపోయిన వారికి విముక్తి లభిస్తుందని, కర్మయోగం ద్వారా నిర్యాణం పొందేందుకు మరణం ఒక మెట్టు అని, ఆత్మల అనంత యానాల నుండి విముక్తిని యిస్తుందని, అది శేషవారసుల దుఃఖాన్ని ఉపశమింప చేస్తుందనీ మతం నిర్ధారణగా నొక్కి చెబుతుంది. క్రైస్తవులు మరణం గురించిన వర్తమానం యిచ్చేప్పుడు దేవుడిని చేరుకున్నారు. అని చెపుతారు. చనిపోయిన వ్యక్తి ధన్యుడనే భావన తీవ్రతను తగ్గిస్తుంది.

## 29.6.6 సామాజిక నియంత్రణ సాధనంగా మతం

మత విశ్వాసపరుల ప్రవర్తనను మతవిశ్వాసాలు ప్రభావితం చేస్తాయి. పాల్ హెచ్. లాండిస్ ( Paul.H. landis) వ్యక్తుల ప్రవర్తనను నియంత్రించడంతో మతంనిర్వహించే పాత్రను నొక్కిచెప్పారు. సామాజికశాస్త్ర దృక్పథంలో మతానికి, మానవ సంస్కృతిలో అది చూపే సామాజిక నియంత్రణ ప్రభావాలవల్ల చాలా ప్రాముఖ్యత ఉంది. మానవుని అంతరంగిక జీవితానికి, జీవితం మీద, విశ్వం మీద అతను ఆపాదించుకునే నియంత్రణకు సంబంధించినంత వరకు, మనిషి ప్రవర్తనను చెప్పకోదగిన మేరకు నియతి చేసే సామర్థ్యాలను మతం కలిగి ఉంది. మార్క్స్ చాలాకాలం క్రితమే మతం ప్రజలకు నల్లమందు అని వివరించారు. ఆవిధంగా మతం యథాస్థితి నిలుపుదలకు ఆధారంగా ఉంటూ, సమాజం, దాని సాంప్రదాయాలను కల్లోలపరిచే వారి మీద దైవఆగ్రహం అనే సాధనాన్ని ప్రయోగిస్తూ ముఖ్యమైన విధిని నిర్వహిస్తుంది. రక్షకభటుని పాత్రను అది నిర్వహిస్తుంది.

## 29.6.7 ప్రమాణబద్ధంగా బలపర్చే విధి (Normative Reinforcement)

సమాజానికి సంబంధించి మతం ఒక బలపరిచే సాధనంగా ఉపయోగపడుతుంది. సమాజంలో ప్రమాణాలను, విలువలను బోధించటం, నొక్కిచెప్పటం ఉదాహరణకి, బైబిల్‌లో ఉన్న నీవు అక్రమసంబంధ జనితులయిన పిల్లలను చంపటం కాని, దొంగిలిచటం కాని చేయకు అన్న వాక్యం లాంటివి కూడా సామాజీకీకరణకు ఒక సాధనంగా ఉపయోగపడవచ్చునీ భావించవచ్చు. మతం నువ్వు చేయదగినవి, నువ్వు చేయరానివి లాంటి వాటిద్వారా సామాజికంగా బలపరిచే భావనలో ప్రజలను సామాజీకరించడమే కాకుండా అప్పుడప్పుడు ఆ ప్రమాణాలను యింకా ముందుకు తీసుకు వెళ్ళవచ్చు. ఉదాహరణను హత్యకు వ్యతిరేకంగా కొన్ని సామాజిక ప్రమాణాలున్నాయి. పొరుగువాడికి ఏదోరూపంలో హాని చేయాలనే తలపు వచ్చేవరకూ సాధారణ పరిస్థితుల్లో ఒకరి మతం ఈ ప్రమాణాలు ఏ విధమైన నియంత్రణా ప్రభావాన్ని చూపలేవు. సమాజంలో స్థిరత్వాన్ని, స్థిమితత్వాన్ని నెలకొల్పేదృక్పథంతో మత సంస్థలు కొన్ని విధాలైన విలువలను ప్రచారం చేస్తాయి. ఉదాహరణకు "నీ పొరుగు వాడిని ప్రేమించు", "నిన్ను హీనంగా వుపయోగించుకొనే వారికి, హింసించే వారికి మంచి చేయి" లాంటివి మానవ స్వభావ అవగాహనకు ఓర్పుకు తోడ్పడేవి.

BRAOU

## 29.6.8 సౌందర్య తత్వపరమైన వ్యక్తీకరణకు ఉత్తేజం

సమాజాలకు సౌందర్య తత్వ పరిధుల్లో మతం మరో రకమైన విధిని నిర్వహిస్తుంది. సౌందర్య తత్వం మతానికి సంబంధించిన పూర్తి రంగం కాదు. కాని, గొప్ప వాస్తుశిల్ప చిహ్నాలు, సంగీత రచనలు, శిల్ప చిత్రకళా రూపాలు మతానికి సంబంధించిన యితివృత్తాలనూ, వస్తువులనూ కలిగి వుండడం మనం గమనింపవచ్చు. సౌందర్య తత్వ పరమైన వ్యక్తీకరణకు మతం ఉత్తేజకారకంగా మనం చెప్పకోక తప్పదు.

## 29.6.9 సామాజిక సంక్షేమానికి ఆధారం

మనకు తెలియని కాలాలనుంచి మత సమూహాలు అవసరాల్లో వున్నవారిని ఆదుకునే తత్వాన్ని మనుష్యుల్లో ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. ఉదాహరణకు 19వ శతాబ్దంలో అనాథ శరణాలయాలను, చెవిటివారికి, మూగవారికి, మానసిక వైకల్యం కలవారికి పాఠశాలలూ, యింకా అలాంటి సంక్షేమాత్మక, సేవాపరాయణ సంస్థల స్థాపనలో మతసమూహాలు ముందుశ్రేణిలో వున్నాయి.

### 29.6.10 నైతిక విలువలను బలపర్చడం

మతం మానవుల నైతికస్థాయులను ఏర్పరచి, వారు వాటిని అనుసరించాలని ఆశిస్తుంది. మతం మానవ సమూహం. ఇది 'చెయ్యదగిన' 'చెయ్యదగని' వాటిని నిర్దేశిస్తుంది. నైతిక విలువలు మత వ్యవస్థల్లో అంతర్భాగం. హిందూ మతంలో నైతిక విలువలు సమాజంలోని విలువల ప్రమాణాలతో పొందిక కలిగి ఉండే విధంగా ప్రయుక్తమవుతున్నాయి.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

5. మతం ముఖ్య విధులేమిటి.

.....................................................................................................................................

.....................................................................................................................................

.....................................................................................................................................

.....................................................................................................................................

## 29.7 సారాంశం

ఈ భాగంలో మనం సమాజంలోని ముఖ్యమైన మతవ్యవస్థ గురించి తెలుసుకున్నాం. మతం అనేది పవిత్ర విషయాలకు సంబంధించిన విశ్వాసాలూ, ఆచారాలూ, వాటిని పాటించే వాళ్ళనందరినీ మత సంస్థ అనే యేకైక, నైతిక సమాజంగా ఐక్యపరుస్తాయో, ఆ విశ్వాసాల, ఆచారాల సమైక్య సమాహారం. అన్ని మతాలకీనూ ఒక వ్యవస్థవుంటుంది. అది మత నిరంతరాయతను పెంపొందిచడానికి ఉద్దేశింపబడింది. మత సంస్థ, మత శాఖ, పూజా విధానం అనేవి మూడు మౌలిక రకాల మతసంస్థలు. ఎక్లీజియా, డినామినేషన్ అనేవి మత సంస్థలోని ఉపరకాలు. మూఢ విశ్వాసం, సర్వాత్మవాదం, మంత్రవిద్య, టోటెమ్ మతం, సంకేతారాధన ముఖ్యమైన మత రూపాలు. సమాజానికి సంబంధించి మతానికున్న విధులు. చారిత్రాత్మకంగా చూసినప్పుడు చాలా ముఖ్యమైనవి కొందరి అభిప్రాయం ప్రకారం మతం సామాజిక సంఘటనకు చాలా తోడ్పడింది.

## 29.8 పదకోశం

టోటెమ్ : టోటెమ్ అనేది ఒక గణంతోగానీ, ఒక వంశంతోగానీ, యితర సామాజిక బృందంతోగానీ ప్రత్యేక సంబంధం కలిగివున్నట్లు పరిగణింపబడే ఒక వర్గం వస్తువులకు సాధారణంగా ఒకజాతి జంతువులకు, చెట్లకు, నిర్జీవ వస్తువులకు వర్తిస్తుంది.

సంకేతం : ఒక మనిషి ఒక వస్తువును కలిగివున్నా, ఉపయోగించినా ఆ వస్తువు అతను కోరిన ఫలితాలు యిస్తుందని నమ్మినప్పుడు ఆ వస్తువును సంకేతం అంటారు.

## 29.9 చదవదగిన గ్రంథాలు


1. Emile Durkheim : Elementary forms of Religion.
2. Hoebel : Social Anthropology.
3. Frazer : Social Anthropology.
4. Harry.M. Johnson : Introduction to Sociology.


B R A O U

## 29.10 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయుండి.**

1.మతాన్ని నిర్వచించి, దాని ముఖ్య లక్షణాలను చర్చించండి.

2.ఏమిలీ దుర్ఖీమ్ ప్రకారం మత ముఖ్య లక్షణాలేవి.

3.మతం సమాజ ఐకత్యానికి సాధనం వివరించండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయుండి.**

1.సర్వాత్మవాదం అంటే ఏమిటి.

2.మూఢ విశ్వాసం అంటే ఏమిటి.

3.మతం యొక్క వివిధ రూపాలేమిటి.

BRAOU

# భాగం-30 : విద్యాసంస్థల విధులు

## విషయుక్రమం

30.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
30.1 పరిచయం
30.2 భారతదేశంలో భిన్న చారిత్రకదశల్లో విద్యావిధులు
30.3 విద్యకున్న సార్వజనీన విధులు
30.3.1 యువతను సాంఘికీకరించడం
30.3.2 సంప్రదాయపరమైంది
30.3.3 సంస్కృతి లేదా సామాజిక వారసత్వ పరిరక్షణ
30.3.4 శిక్షణ కేటాయింపు
30.3.5 సామాజిక మార్పు
30.3.6 విద్య-సామాజిక గమనశీలత
30.4 సారాంశం
30.5 పదకోశం
30.6 చదవదగిన గ్రంథాలు
30.7 నమూనా ప్రశ్నలు

## 30.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

విద్యా సంస్థల విధులను పరిచయం చేయడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం

ఈ భాగం చదివిన తరువాత మీరు

- భారతదేశంలోని విద్యాసంస్థల విధులను వివరించగలరు.
- విద్యకున్న సార్వజనీన విధులను వివరించగలరు.

## 30.1 పరిచయం

అనేక సాంఘిక సంస్థల కూర్పే సమాజం. విద్యా సంస్థలన్నవి అలాంటి సాంఘిక సంస్థల్లో ఒక భాగం. విద్యా సంస్థలకు ఇతర సాంఘిక సంస్థలకు సన్నిహిత సంబంధాలున్నాయి. సమకాలీన ప్రపంచంలో విద్యాసంస్థలు సామాజిక ప్రయోజనానికి కీలక సాధనాలుగా పరిగణింపబడుతున్నాయి. ప్రపంచంలోని ప్రభుత్వాలన్నీ విద్యాసంస్థల విధానాన్ని రూపొందించడమే కాకుండా వాటికి ఆర్థిక వనరుల్ని కూడా ధారాళంగా సమకూరుస్తున్నాయి. ఇవి ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధితో ముడిపడి వున్నాయి. కాబట్టి విద్య అన్నది ఆధునిక సమాజంలోని కేంద్రీకృత కార్యకలాపాల్లో ఒకటి. ప్రజల్ని విద్యావంతుల్ని చేయటమనేది ఆధునిక సమాజం నిర్వర్తించే కార్యాల్లో ముఖ్యమైంది. కాబట్టి సామాజికశాస్త్రంలో విద్యను ఒక సాంఘిక సంస్థగా పరిగణించి అధ్యయనం చేయటం అవసరమైంది.

## 30.2 భారతదేశంలో భిన్న చారిత్రక దశల్లో విద్యావిధులు

అన్ని కులాలకి అన్ని సమాజాలకి సంబంధించిన విద్యాసంస్థల ముఖ్య విధుల పట్టిక తయారు చేయటం కష్టమని చాలామంది సామాజిక శాస్త్ర రచయితలు పేర్కొన్నారు. విద్యా సంస్థల ముఖ్య విధులు సమాజానికి మరో సమాజానికి, కాలానికి మరో కాలానికి మారుతూవుంటాయని దీని అర్థం. ఉదాహరణకు, సంప్రదాయకమైన అక్షరాస్యతకు పూర్వపు సమాజాల్లో విద్యాభ్యాసం ప్రధానంగా కుటుంబంలోనే జరుగుతుండేది. ఇప్పటి అర్థంలో మనకున్నట్లు క్రమబద్ధమైన ఉపాధ్యాయులు అప్పుడు లేరు. పెద్దలు, యువకులకు స్వాలంబనకు తర్ఫీదు యివ్వటంలో భాగంగానే విద్యాభ్యాసం కూడా ఉండేది. అక్షరాస్యత అన్నది పారిశ్రమిక పూర్వ నగరాల్లో అభివృద్ధి పొందిన నైపుణ్యయమే అనడంలో సందేహం లేదు. కానీ, పూజారులు, శిష్టులు, పరిపాలకులు, వర్తకుల వంటి ప్రత్యేక సమూహాలకు సంబంధించిన విశేషాధికారంగా అక్షరాస్యత పరిణమించింది. అధిక సంఖ్యాకులైన రైతులు నిరక్షరాశ్యులుగానే వుండి పోయారు. కానీ ఆధునిక పారిశ్రామిక సమాజం అతివ్యాప్తమైన నిరక్షరాస్యతతో ఏ విధమైన విధుల్నీ నిర్వహించలేదు. సంప్రదాయక సమాజాల అవసరాలకన్నా ఆధునిక ప్రపంచ అవసరాలు చాలా భిన్నమైనవి కావటమే అందుకు కారణం. ఈనాడు మనం సంస్థా పూర్వకమైన ఉన్నతస్థాయి విద్యావ్యవస్థను కలిగిఉన్నాం. ప్రభుత్వ కార్యాలయాల్ని, పరిశ్రమల్ని నిర్వహించటానికి మనకు సుశిక్షితులైన ప్రజలు అవసరం. విజ్ఞానశాస్త్ర అభివృద్ధి ప్రత్యేకంగా రూపొందింపబడ్డ వైద్య, ఇంజనీరింగ్, సాంకేతిక శాస్త్రాలకు సంబంధించిన విద్యా సంస్థల స్థాపనకు దారితీసింది.

భారతదేశంలో భిన్న చారిత్రకదశల్లో విద్యా విధుల్ని మనం యిప్పుడు పరిశీలిద్దాం. ఉదాహరణకు, ప్రాచీన భారతీయ జీవితం, రాజకీయ, ఆర్థిక అవసరాలకన్నా మతంవల్ల ఎక్కువగా ప్రభావితమైంది. అది జీవన్ముక్తికి అనంతతత్వానికి సాధనంగా వాడబడేది. ప్రాచీన భారతదేశంలో బుద్ధిని విజ్ఞాన సాధనంగా సుశిక్షితంచేయటం, 'ధర్మా'న్ని నిర్వర్తించటం విద్య లక్ష్యంగా వుండేది. ముస్లింపాలిత భారతదేశంలో విద్యావ్యవస్థ ముస్లీముల మత ధార్మిక గ్రంథమైన ఖురాన్‌లో చెప్పబడిన జీవితానికి సంబంధించిన ఆదర్శాలు, లక్ష్యాలకు కట్టుబడివుండేది. ఇస్లామీయ విద్య మహ్మద్ ప్రవచించిన దేవుని (అల్లా) భావనమంచి పుట్టింది. బ్రిటిషువారి కాలంలో భారతదేశంలో విద్య బ్రిటిషు ఉద్యోగి స్వామ్యం తక్షణావసరాలను తీర్చేందుకు ఉద్దేశించబడింది. సామాజిక పరిణామాన్ని సాధించేందుకుగానీ, ప్రజా సమూహాలను విద్యావంతులను చేయుటకుగానీ పనికివచ్చే సాధనంగా విద్య పరిగణింపబడలేదు. ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధితో ముడిపడిందిగా విద్యను తీసుకోవటం జరగలేదు. బ్రిటిషువారి కాలంలో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అన్ని తరగతుల ప్రజలకూ తెరిచివుంచబడినట్లు కనిపించినా, విద్యా సంస్థలన్నీ దాదాపు పట్టణ కేంద్రాల్లో నెలకొని వుండటంవల్ల అంతకుమునుపే విద్యావంతులైన కొన్నికులాలూ, వర్గాలూ, క్రైస్తవులూ యెక్కువ ప్రయోజనం పొందారు. తక్కిన ప్రజలు యీ అవకాశాల నుంచి పొందిందేమీలేదు.

## 30.3 విద్యకున్న సార్వజనీన విధులు

ఇప్పుడు మనం విద్యాసంస్థల సాధారణ విధుల గురించి తెలుసుకుందాం.

### 30.3.1 సాంఘికీకరించడం

విద్యకున్న మొట్టమొదటి సాధారణవిధి యువతను సాంఘికీకరించడం. విద్యాసంస్థలు సాంఘికీకరణక్రమంలో ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తాయి. విద్య అన్నది నియంత్రణా క్రమం. దీనినుంచి మనిషి ప్రవర్తనలో మార్పులు కలుగుతాయి. ఇది విజ్ఞానంలో, నైపుణ్యంలో అభివృద్ధికి మాత్రమేగాక మూర్తిమత్వ అభివృద్ధికి కూడా దారితీస్తుంది. సాంస్కృతిక వారసత్వాన్ని శిశువుకు అందజేయుటమనే ముఖ్యకార్యాన్ని విద్య నిర్వర్తించటం మూలానే మూర్తిమత్వ అభివృద్ధి సాధ్యమవుతోంది. పాఠశాల అన్నది విద్యకున్న ప్రత్యేకమైన నియుత సాధనం. అక్కడే శిశువు తన మూర్తిమత్వాన్ని పెంపొందించు

BRAOU

కుంటాడు. సామాజికంగా అపేక్షనీయమైన విజ్ఞానాన్ని, నిపుణతల్ని, అనుభవాల్ని యివ్వడం ద్వారా యిది సామాజికీకరణ దోహదంచేస్తుంది. ఇది సామూహిక జీవితాన్ని కల్పించడమే కాక సామాజిక విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తుంది. పాఠశాలలో వున్నప్పుడు శిశువు బాహ్యమైన నియంత్రణలైన క్రమశిక్షణ, చట్టాలూ, నియమాలూ యింకా అపేక్షనీయమైన ఇతరాలూ అంగీకరించటం నేర్చుకుంటుంది. ఇవి ఆ శిశువు మూర్తిమత్వంలో భాగంగామారి, అంతరిక నియంత్రణలుగా రూపొందుతాయి. ఆవిధంగా యివి సామాజిక విషయాల్లో వ్యక్తి పాల్గొనగలిగేట్లు చేస్తాయి. విద్యాసంస్థలు వ్యక్తులను ప్రాథమికమైన చొరవా, సమస్యలను స్వతంత్రంగా ఎదుర్కొగలిగిన సామర్థ్యమూ కలవారిగా కూడా తయారుచేస్తాయి.

## 30.3.2 సంప్రదాయపరమైంది

విద్యకున్న రెండవ సాధారణవిధి సంప్రదాయపరమైంది. సంప్రాదాయవాదంఅనే పదం కొన్నిసార్లు అగౌరవమైన భావంలో కూడా వాడుతుంటారు. జార్జ్ ఎ. థియొడర్సన్, అకిల్లెస్ జి. థియొడర్సన్ ప్రకారం-సంప్రధాయవాదం అన్నది సామాజిక మార్పును వ్యతిరేకించే ఆదర్శపూర్వకమైన విధానం, ప్రత్యేకించి సంప్రదాయమైన, సాంస్కృతికమైన విలువలు, విధానాలకు సంబంధించని మార్పులను వ్యతిరేకించే విధానం. గత సంప్రదాయ వారసత్వ రూపాల జ్ఞానం పెంపుదల, పురో భావనలపై ఆధారపడిన క్రియల విలువల, న్యాయోచిత సమర్థనను చేసే విధానం. సంప్రదాయవాదం అన్నది యధాస్థితి నిర్వహణకు అంటే ప్రస్తుతం ఆచరణలోవున్న విషయాల క్రమం నిర్వహణకు తప్పనిసరిగా సహాయం చేస్తుంది. కానీ సంప్రదాయ వాదులుకూడా కొన్ని సమయాల్లో వర్తమానంలోని కొన్ని అంశాలకు సంబంధించినట్లే గతంలోని కొన్ని అంశాలపట్లకూడా అసంతృప్తిని పొందవచ్చు. మార్పును, నూత్న కల్పనలను వాంఛించవచ్చు. కొన్ని సందర్భాల్లో వారు యీవిధంగా ఉదారవాదులకన్నా తీసిపోకుండా ప్రవర్తించవచ్చు. సంప్రదాయవాదం అన్నది ప్రగతి నిరోధక వాద వ్యవస్థకు, ప్రగతిశీల వ్యవస్థకు కూడా సమానంగా వర్తిస్తుంది.

## 30.3.3 సంస్కృతి లేదా సామాజిక వారసత్వ పరిరక్షణ

విద్యకున్న ముఖ్యకార్యాల్లో సంస్కృతి లేదా సామాజిక వారసత్వాల పరిరక్షణ, యువతరానికీ వాటిని సంక్రమింపచేయడం కూడా వుంది. ఆవిధంగా విద్య అన్నది కొంత వరకు సాంప్రదాయకమైన శక్తి. విద్య అన్నది మార్పును వ్యతిరేకిస్తుందని దాని అర్థంకాదు. పాఠశాలలు కొంతమేరకు సమాజం విలువలు, ప్రమాణాలు, విశ్వాసాలు, భావానుబంధాలు, విజ్ఞానం, నైపుణ్యతలు, వైఖరులూ మొదలైన వాటిని ఒక తరంనుంచి మరొకతరానికి అందించటానికి బాధ్యత వహిస్తాయి.అందువల్ల యువతరం సమాజ స్థిరత్వానికి, పరిరక్షణకు వుపకరించగలుగుతారు. ఇది ఒక నిరంతరమైన కొనసాగింపు క్రమం. ఈ క్రమంలో యిది సమకాలిక సాంస్కృతిక వైఖరులను కొనసాగించేట్లు చేస్తుంది. వీటినుంచి మార్గాంతరణలను నిరుత్సాహపరుస్తుంది.

ఏ సంస్కృతీ జన్మసిద్ధమైంది కాదు. ప్రతి కొత్త తరానికి అది బోధించాల్సివుంటుంది. సంప్రదాయకమైన, పారిశ్రామిక పూర్వస్థితిలోవున్న సమాజాలలో సంస్కృతి, సాపేక్షంగా, భేదాత్మకంకానిదిగా, మార్పు లేనిదిగా వుంటుంది. ఈ సమాజాలలో సంస్కృతిని అందించే కార్యక్రమం పాఠశాలలవంటి సంస్థల ద్వారా కాకుండా కుటుంబంద్వారా సాధించబడుతుంది. సమూహానికి సంబంధించిన సంస్కృతి లోకి చొరవతీసుకునే విధంగా యువతను ప్రేరేపించడంలో కుటుంబం చాలా వుపయోగపడుతుంది. కాని ప్రస్తుతం సంస్కృతి చాలా సంకీర్ణంగానూ, విభిన్నంగానూ తయారుకావటంవల్ల కుటుంబం సంస్కృతిని యువతరానికి అందజేసే సాధనంగా వుపయోగపడటంలేదు.

కాబట్టి ఒక తరంనుంచి మరొకతరానికి సంస్కృతీ ప్రసారం అన్నది ప్రస్తుతం చాలా సమస్యాత్మకమైంది. దీని ఫలితంగా సంస్థాగతమైన సంస్కృతీప్రసారం (అంటే పాఠశాలల ద్వారా) అన్నది చాలా అవసరమైంది. నియత విద్య పరిధి చాలా విశాలం అయ్యింది. ఈ మౌలికక్రమంలో మనం యువతరానికి సంప్రదాయక సమాజంలోని సంస్థలైన కుటుంబం, మతం, ప్రభుత్వం, ఆర్థిక వ్యవస్థ మొదలైన వాటిని ప్రేమించటం, గౌరవించడం నేర్పుతాము. ఇందులో సాధారణ అంశాలైన భాషలు,

BRAOU

గణితం, శాస్త్రం మొదలైనవి మాత్రమే కాక, గృహశాస్త్ర, వైద్య, వ్యాయామ విద్యలు, పౌరత్వంలో శిక్షణ, వృత్తిపరమైనవాటికి ప్రాథమిక సన్నాహాలు మొదలైనవి ఉంటాయి. పాఠ్య ప్రణాళికలు వాటి సహ కార్యకలాపాలు అన్నీ, పిల్లలు తమకు తాము హేతుపూర్వకంగా విమర్శించే విలువకట్టే విజ్ఞానం ఏర్పరచుకోకముందే, అయా మౌలిక సంస్థలో అనుబంధం ఏర్పర్చుకునేలా రూపకల్పన చేయబడుతాయి. పాఠశాలలు వివిధ సాంస్కృతిక కార్యకలాపాలైన పాటలు, నాటకాలు, నాట్యాలు మొదలైన వాటిద్వారా కర్తవ్యనిష్టకి సంబంధించిన వ్యక్తీకరణను ప్రోత్సహిస్తాయి. ఉదాహరణకు పాఠశాలలో రోజువారీ కార్యకలాపాలు జాతీయ గీతాన్ని ఆలాపించడంతో, జాతీయ పతాకానికి అభివాదం చేయటంతో, జాతీయ ప్రతిజ్ఞ తీసుకోవటంతో ప్రారంభమవుతాయి. శిశువు కర్తవ్యపాలనం అన్నదాన్ని జ్ఞానాత్మకంగా కాకుండా; భావాత్మకంగా అర్థం చేసుకోవటానికి యీ రోజువారీ కార్యక్రమం తోడ్పడుతుంది. ఈ అభ్యాస క్రమంలో పిల్లలు సుస్థాపితమైన సంస్థలను గౌరవించటం మాత్రమే కాకుండా ఆ సంస్థలు ఏ విలువలపై నిర్మించబడ్డాయో ఆ విలువల్ని గౌరవించటంకూడా నేర్చుకుంటారు. ఫ్రెడరిక్ ఎల్కిమ్,, జెరాలర్ హామ్‌డెడ్ (1972)లో ప్రకారం బాల్యదశలోనే వ్యక్తులు సామాజికీకరణకు సులభంగా లోనవుతారు. పాఠశాలలు పాఠ్య ప్రణాళికద్వారా కొన్ని విలువలను అంటే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, మతరహిత వాదం, సమానత్వం, వ్యక్తిగత ఆస్తి, శాంతి భద్రతలూ, వ్యక్తివాదం, సంప్రదాయ కుటుంబం మొదలైనవాటిని అలవరచుకునేట్లు చేయటానికి ప్రయత్నాలు కావిస్తాయి. పై కార్యాలు చేయటంద్వారా పాఠశాలలు సామాజిక నియంత్రణా సాధనాలుగానూ తోడ్పడుతున్నాయి.

### 30.3.4 శిక్షణ-కేటాయింపు

సమకాలిక ప్రపంచంలో విద్యకున్న మరో ముఖ్యవిధి ఏమిటంటే వివిధ స్థానాలకు సంబంధించి వ్యక్తులకు శిక్షణ యివ్వటం, కేటాయింపు కల్పించటం. విద్యాసంబంధ చిహ్నాలు ఉన్నత హోదాకు సంకేతాలు మాత్రమే కాకుండా అది అత్యున్నత పారితోషికం కలిగిన వృత్తులకు సంబంధించినవన్నది అందరికీ తెలిసిన సత్యం. విద్యాచిహ్నాలకు,వృత్తిపరమైన స్థానాలకు సంబంధం వుండడానికి కారణం వుంది. విద్యాసంస్థలు ఉద్యోగ నిర్వహణలకు అవసరమైన జ్ఞానసంబంధమైన, సాంకేతికమైన, వృత్తి పరమైన, నైపుణ్యతలను బోధించడమే అందుకు కారణం. వీటన్నిటితోబాటు విద్యాసంస్థలు ప్రాధికారం పట్ల వినయాన్ని, సమయపాలనను, తన పనిపట్ల తనకున్న బాధ్యతను కూడా బోధిస్తాయి. ఇది కార్మికులను వారివారి వృత్తులకు, జీవన వ్యాసంగాలకు బద్ధులయి వుండేట్లు చేస్తుంది. విద్యకు వృత్తికీవున్న సంబంధం విద్యాసంస్థల విధుల్లో మరో ముఖ్యవిధిని ఎత్తిచూపుతుంది. ఆ విధి ఏమిటంటే విద్యాసంస్థలు సమాజంలో వివిధస్థానాలకు వ్యక్తులను ఎన్నిక చేసుకోవటంలో, కేటాయించటంలో ముఖ్యపాత్రను వహించటం.

### 30.3.5 సామాజిక మార్పు

ఇంతకుముందు ప్రస్తావించినట్లే విద్యాసంస్థలు సంప్రదాయకమైనవేకాకుండా సామాజిక మార్పును కూడా తేగలవు. ఇది మన విద్యాసంస్థలకు సంబంధించిన ముఖ్యమైన విధి. 'విద్య అన్నది సామాజిక మార్పుకోసం' అనేదే నేడు సర్వత్రా ప్రాచుర్యం పొందుతున్న నినాదం. నిరంతరమైన పరిశోధనల మూలంగా విద్యాసంస్థలు నూతన విజ్ఞానాన్ని సృష్టిస్తాయి, విస్తరిస్తాయి. ఈ మార్గంలో ప్రభుత్వాలు, పరిశ్రమలు, తదితరసంస్థలు విశ్వవిద్యాలయాల ద్వారా ప్రసిద్ధ పరిశోధనా సంస్థల ద్వారా పరిశోధనను ప్రోత్సహిస్తాయి. ప్రస్తుతం చాలా వందలకోట్లు వ్యయం పరిశోధనపై జరుగుతోంది. మనం పరిశోధనాభివృద్ధి శాఖలులేని పెద్దతరహా పరిశ్రమలను ఈనాడు వూహించలేము. కొత్తగా సృష్టించబడిన విజ్ఞానం వృత్తిపరమైన జర్నల్సు ద్వారా, మేగజైన్స్ ద్వారా, వార్తాపత్రికల ద్వారా తదితర సామూహిక ప్రసార సాధనాల ద్వారా విస్తరిస్తోంది. ఈ సంస్థలు నూత్న విజ్ఞాన విస్తరణకు మాత్రమేకాక సామాజిక మార్పును సులభతరం చేసే విలువల వైఖరుల వివిధ ప్రాపంచిక దృక్పథాల వ్యాప్తికి కూడా ఉపయోగపడుతాయి. కొత్త సమాచారాన్ని, భావాలను విస్తరించటానికి విద్య వుపయోగపడడమన్నది నిరూపితమైన అంశం. ఉదాహరణకు అమెరికాలో వేగవంతమైన పారిశ్రామికీకరణ, ఆధునికీకరణ దశలో విద్యను, కొత్త విలువలను అంటే కార్యసాధన, పోటీ మొదలైనవాటిని; కొత్త అలవాట్లను అంటే ఆర్థిక అభివృద్ధిని సులువుచేసే పొదుపు, సమయపాలన మొదలైన వాటిని బోధించటానికి ఉపయోగించటం



B R A O U

జరిగింది. శాస్త్రీయ ఆలోచన ప్రాబల్యం హెచ్చయినపుడల్లా మత, తాంత్రిక వ్యవస్థలను దుర్బలంచేసే ప్రవృత్తి కనిపిస్తుంది. శాస్త్రీయ దృక్పథం సంప్రదాయక విలువలపట్ల, నమ్మకాలపట్ల, విద్యచూపే యీ రకమైన ప్రభావం సామాజిక మార్పుకు విద్య దోహదంచేసే పద్ధతుల్లో ముఖ్యమైంది.

పారలిన్స్, పారలిన్స్ (1978)ల అభిప్రాయప్రకారం సాంప్రదాయిక సంస్థలమీద విమర్శనాత్మక విశ్లేషణను విద్య పెంపొందిస్తుంది. చాలాదేశాల్లో ప్రత్యేకించి పశ్చిమదేశాల్లో ఉన్నతవిద్య ముఖ్యంగా సంస్థలపైన, విలువలపైన తరచూ తీవ్రతరమైన విమర్శనాత్మక విశ్లేషణకు వీలుకల్పిస్తూ వుంటుంది. ఉన్నతవిద్య ప్రభావానికి సంబంధించిన ముఖ్యఅంశం సాంప్రదాయిక సంస్థలపట్ల సంశయాత్మక వైఖరిని, సామాజిక, రాజకీయ వైఖరుల్లో ఉదారతను కలగజేయుటం.

### 30.3.6 విద్య - సామాజిక గమనశీలత

కొన్ని సందర్భాలలో విద్యాసంస్థలు శిష్టవర్గానికి సంబంధించిన అభివృద్ధికి కారణాలుగా వుంటాయి. త్వరిత ఆధునికీకరణ పరిస్థితుల్లో యిది ఎక్కువగా సంభవిస్తుంది. ఉదాహరణకు భారతదేశంలో విద్యావ్యాప్తి అన్నది షెడ్యూల్డు కులాలవారికి అభ్యున్నతిని సాధించేందుకు, శిష్టవర్గానికున్న హోదాను అనుభవించేందుకూ సహాయపడింది. భారతదేశం స్వాతంత్ర్యం పొందినతరువాత పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అన్ని వర్గాల ప్రజలకూ (కులాలకు నిమిత్తంలేకుండా) అందుబాటులోకొచ్చాయి. వారందరూ శాస్త్రీయ, సాంకేతిక నైపుణ్యాల్ని సంపాదించుకోగలిగారు. చాలామంది ఆధునిక వృత్తుల్లో చేరడంజరిగింది. సంప్రదాయ వ్యవస్థలో కొన్ని వర్గాల గుత్తాధిపత్యంలో ఇదిసాధ్యమనేదికాదు. ఈక్రొత్త విద్యావంతుల వర్గం అభివృద్ధి ఎంతో త్వరితమైంది. మన ఆర్థికవ్యవస్థ వీరందరికీ ఉద్యోగావకాశాలు కల్పించే పరిస్థితిలోలేదు. కాబట్టి సమకాలీన భారతదేశంలోవున్న అశాంతికి యీ విద్యావంతుల వర్గమే కారణంకావచ్చు. ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు తరచూ విప్లవాత్మక ఉద్రిక్తతలకు కేంద్రాలుగా ఉండడాన్ని యీ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవచ్చు. విద్యార్థులు సాధారణంగా శక్తివంతులుగా, చొరవ తీసుకునేవారుగానూ వుంటారు కాబట్టి, వర్తమాన వ్యవస్థపట్ల తరచూ విమర్శనాత్మకంగా ఉంటారు.

## 30.4 సారాంశం

ఒక్క మాటలో చెప్పాలంటే విద్యకున్న సాధారణ విధులు యువతను సామాజికీకరించటానికి, సంస్కృతిని ఒక తరం నుంచి మరొకతరానికి ప్రసారం చేయటానికి సహాయపడేవిగా వుంటాయి. సామాజిక నియంత్రణకు సాధనాలుగా కూడా అవి వుపయోగిస్తాయి. పోటీయుతమైన, ప్రేరణాత్మక కార్యశక్తి అభివృద్ధికూడా విద్యకున్న విధులలోనే చేరుతుంది. సమాజంలోనే వివిధ స్థానాలకు వ్యక్తులను ఎన్నిక చేయుటంలో, కేటాయించటంలో అవి—బాధ్యతను వహిస్తాయి. విద్యాసంస్థలు సామాజిక మార్పుకు కూడా దోహదం చేస్తాయి. ఉన్నత విద్యాభ్యాసానికి సంబంధించిన కొన్ని సంస్థలు ఓ పక్క సృజనాత్మక కార్యకలాపాలకు కేంద్రాలుగానూ పనిచేస్తాయి. విద్యా సంస్థలు నూత్న శిష్టవర్గాభివృద్ధికీ, సామాజిక చలత్వాభివృద్ధికీ బాధ్యత వహిస్తుంటాయి. విద్యసంప్రదాయిక సంస్థలపట్ల, విలువలపట్ల విమర్శనాత్మక విశ్లేషణకు దోహదం చేస్తుంది. ఆ విధంగా ఆ విద్యా సంస్థలు విప్లవకేంద్రాలుగా తయారవుతాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి.**

1. విద్యాసంస్థలు సామాజిక మార్పును ఏట్లాతెస్తాయి ?

.............................................................................................

.............................................................................................

.............................................................................................

.............................................................................................

## 30.5 చదవదగిన గ్రంథాలు

| | | |
|---|---|---|
| Shepard | : | Sociology |
| Brinkerkoff White | : | Sociology |

## 30.6 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. సాంఘికీకరణ ప్రక్రియకు విద్య ఎలా దోహదం చేస్తుంది.
2. విద్యకున్న సాధారణ విధులేవిటో వివరించండి.
3. భారతదేశంలో భిన్న చారిత్రక దశల్లో విద్యా విధులేమిటి.
4. విద్యకున్న సార్వజనీన విధులేమిటి.
5. విద్య సామాజిక గమనశీలతకు ఎట్లా తోడ్పడుతుందో రాయండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 10 పంక్తులలో జవాబు రాయండి.**

1. సంప్రదాయపరమైంది అనే భావనను వివరించండి.
2. విద్యకు, సాంఘిక గతిశీలతకు మధ్యగల సంబంధాన్ని వివరించండి.

B R A O U

BRAOU

# ఖండం 13 : సామాజిక నియంత్రణ

భాగం 31 : సామాజిక నియంత్రణ నిర్వచనం, సాధనాలు.

B R A O U

BRAOU

# భాగం-31 : సామాజిక నియంత్రణ - అర్థం, నిర్వచనం, సాధనాలు

విషయక్రమం


31.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

31.1 పరిచయం

31.2 సామాజిక నియంత్రణ అర్థం

31.3 సామాజిక నియంత్రణ నిర్వచనం

31.4 సామాజిక నియంత్రణ, స్వయం నియంత్రణ

31.5 సాంఘికీకరణ, సామాజిక నియంత్రణ

31.6 సామాజిక నియంత్రణ విధానాలు

31.7 సామాజిక నియంత్రణ సాధనాలు

31.7.1 బృంద నియంత్రణ

31.7.2 వ్యవస్థా నియంత్రణ

31.7.3 కళా, సాహిత్యం

31.7.4 నాయకత్వం

31.7.5 ప్రజాభిప్రాయం

31.7.6 ప్రచారం

31.7.7 మతం

31.7.8 విద్య

31.8 సారాంశం

31.9 పదకోశం

31.10 చదవదగిన గ్రంథాలు

31.11 నమూనా ప్రశ్నలు


## 31.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

సామాజిక నియంత్రణ భావనను పరిచయం చేయడం, సామాజిక నియంత్రణ విధానాలను, సాధనాలను చర్చించడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం. ఈ భాగం చదివిన తరువాత మీరు

- సామాజిక నియంత్రణ అర్థాన్ని వివరించగలరు.
- సామాజిక నియంత్రణ, స్వయం నియంత్రణ మధ్య భేదాన్ని వివరించగలరు.
- సాంఘికీకరణ, సామాజిక నియంత్రణ మధ్య సంబంధాన్ని వివరించ గలరు.
- సామాజిక నియంత్రణ విధానాలను, సాధనాలను వివరించ గలరు.

BRAOU

## 31.1 పరిచయం

కిందటి భాగాల్లో మనం వివిధ సంస్థల గురించి వాటి విధులను గురించి తెలుసుకున్నాం. ఈ భాగంలో పామాజిక నియంత్రణ గురించి తెలుసుకుందాం. ప్రతి సమాజం తన సభ్యుల ప్రవర్తనను వివిధ యంత్రాంగాల ద్వారా నియంత్రించటానికి ప్రయత్నిస్తుంది. సమాజంలో శాంతిని కొనసాగించేందుకు సామాజిక నియంత్రణ అవసరం. ఈ నియంత్రణ లేకుంటే సమాజం అరణ్యంలాగా మారుతుంది.

## 31.2 సామాజిక నియంత్రణ

సమాజంలో నివసించే అత్యధికసంఖ్యాక ప్రజలు కొన్ని లిఖిత, అలిఖిత నియమాలను (ప్రమా ణాలను) ఏర్పరచుకొని ఆమోదించినపుడే సమాజంలో శాంతి అన్నది నెలకొని ఉంటుంది. ప్రజలు యీ సామాజిక ప్రమాణాలను ప్రాథమిక సామాజీకరణ తొలి సంవత్సరాల్లో ఆంతరికపరుస్తారు. మరోరకంగా చెప్పాలంటే క్రికెటు ఆటగాళ్ల బృందం ఆట నియమాలను రూఢిపర్చుకుని అంగీకరించే విధంగానే ప్రజలు సామాజిక జీవిత నియమాలను ఖాయపరచాల్సి వుంటుంది. క్రికెటు ఆటగాడు ఎలా బంతి విసరాలో నిర్ణయించవచ్చు. కానీ అది ఆట నియమాలకు అనుగుణంగానే ఉండాలి. ఆ విధంగా సామాజిక ప్రమాణాలకు కట్టుబడి ఉండటం అన్నది సామాన్యమైన వ్యవహారం. ఇది సామాజిక జీవితంలో స్థిమితత్వాన్ని కాంతిని చేకూరుస్తుంది. ఉదాహరణకు పాలు అమ్మేవ్యక్తి పాలను ప్రతిరోజూ ఇంచుమించుగా ఒక నిర్ణీతసమయంలో అందజేస్తాడన్నది మనందరికీ తెలిసిన విషయం. స్థానిక రైలు మనంవున్న స్టేషనుకు యించుమించు ఒకే సమయంలో మనల్ని తీసుకువెళ్ల టానికి వస్తుందన్న విషయమూ మనకు తెలుసు. విద్యార్థులు తరగతిలో ఉపాధ్యాయుడు రాగానే లేచి నుంచుంటారు. ఇవన్నీ జీవితానికి సంబంధించిన నియమాల (ప్రమాణాల) నిబద్ధతకు ఉదాహరణలు. సమాజంలో కొంతమంది ఎందుకు యీ ప్రమాణాలను కొన్నిటిని అనుపాలించరన్నది ముఖ్యంగా వేసుకోవాల్సిన ప్రశ్న. వారిని మార్గాంతరకులు అంటారు. మార్గాంతరణం అన్నపదం ప్రవర్తనలో విస్తృతభాగాన్ని అల్పమైన వాటినుంచి అతి తీవ్రమైన వాటివరకు సూచిస్తుంది. ప్రవర్తన కింద సాధారణమైన పార్టీలో, విందులో టీషర్ట్సు, జీన్స్ ధరించటం, పరీక్షలో మోసగించటం మొదలైనవి; తీవ్రమైన ప్రవర్తన కింద బ్యాంకును దోచుకోవటం, ఎవరినన్నా చంపటం మొదలైనవి వస్తాయి.

సామాజీకరణ క్రమంలో వ్యక్తులు సామాజిక ప్రమాణాలను ఆమోదించేట్లు బద్ధులయ్యేట్లు ప్రోత్స హింపబడుతారు. అంటే ప్రమాణాల నుండి మార్గాంతరణం పొందకుండా ఉండటం. కాని మార్గాంతరం చెందేవారు ప్రమాణాలను ఆమోదించేట్లు ఒత్తిడికి లోనుచేయబడుతారు. సామాజిక నియంత్రణ ప్రధాన ఉద్దేశం సమాజం ఆశించిన వాటికి ప్రమాణాలకు అనుబద్ధత చేకూర్చడం.

ప్రతి సమాజం దాని సభ్యులు ఒక ప్రత్యేక పద్ధతిలో ప్రవర్తించాలని కోరుకుంటుంది. అది ఏది మంచో, ఏది చెడో చెప్పటమేకాకుండా ఏది చెయ్యాలో ఏది చెయ్యకూడదో కూడా చెబుతుంది. ఆమోదించబడిన సామాజిక ప్రమాణాలకు అనుబద్ధత కల్పించటానికి వ్యక్తులమీద, సమూహాల మీద, ప్రభుత్వం లేదా యితర సమూహాల ప్రతినిధుల మీద, యింకా యితరుల మీద సామాజిక నియంత్రణ ప్రభావాన్ని ఒత్తిడిని చూపుతుంది. సమూహా లేదా సమాజ స్థిరత్వానికి సున్నితమైన విధినిర్వాహణలకు యిది చాలా అవసరం. సాపేక్షమైన స్థిరత్వాన్ని, సమతౌల్యాన్ని సమాజంలో కొనసాగించేందుకు సామాజిక నియంత్రణ తోడ్పడుతుంది. సమాజంలో శాంతిని కాపాడ్డంలో యిదొక మార్గం.

## 31.3 సామాజిక నియంత్రణ-నిర్వచనం

కింద పేర్కొన్నది కొన్ని ముఖ్యమైన సామాజిక నియంత్రణకున్న నిర్వచనాలు. సామాజిక నియంత్రణ అనేపదం సామాజికశాస్త్రవేత్తలు చాలా విస్తృతార్థంలోవాడుతున్నారు. ఆగ్‌బర్న్, నిమ్‌కాఫ్‌ల (Ogburn & Nimkoff) ప్రకారం సమాజంలో శాంతిని, వ్యవస్థిత నియమాలను నిర్వహించటానికి

BRAOU

సమాజం ఉపయోగించే ఒత్తిడుల తరహాలే సామాజిక నియంత్రణ. అదేవిధంగా కార్ల్‌మాన్‌హిమ్ (Karl Marnheim) రెండువిధాలైన సామాజిక నియంత్రణలను శాంతులను నొక్కిచెప్పారు. ఆయన ప్రకారం సమాజం ఒక క్రమాన్ని కొనసాగించేందుకు అనువుగా మానవ ప్రవర్తనను ప్రభావితంచేసే ప్రయత్నంలో, ఉపయోగించే కొన్ని పద్ధతుల సారాంశమే సామాజిక నియంత్రణ. మేకైవర్ (MacIver) ప్రకారం సమస్త సామాజిక క్రమం సందర్భ సమన్వయానికి, దానంతటదే నిర్వహించుకోటానికి, ఉపయుక్తమయ్యే ఒక విధానం సామాజిక నియంత్రణ.

ఇ.ఏ. రోస్ (E.A. Ross) ప్రకారం సామాజిక నియంత్రణ ఒక సాధనాల వ్యవస్థ, అక్కడ సమాజం తన సభ్యుల్ని ఆమోదింపబడిన ప్రవర్తనాస్థాయులకు బద్ధులుగా ఉండేట్లు చూస్తుంది. కింబల్ యంగ్ (Kimball Young) సామాజిక నియంత్రణను ఒక సమాజం మరొక సమూహం మీద గానీ లేదా సమూహం దాని సభ్యులపైగాని, కొంతమంది వ్యక్తులు యితరులపైగాని క్రీడకు సంబంధించిన నిర్దేశిత నియమాలను, బలప్రయోగం, బలగం, అవరోధం, సలహో - ద్వారా అమలు పరచడం అని నిర్వచించారు.

**మీ అవగాహనను పరీక్షించుకొండి.**

1. సామాజిక నియంత్రణను నిర్వచించండి.

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

## 31.4 సామాజిక నియంత్రణ, స్వయం నియంత్రణ

సామాజిక క్రమం గురించిన అధ్యాయంలో చర్చించిన విధంగానే వ్యక్తులు అమల్లో వున్న సామాజిక ప్రమాణాలనూ విలువలనూ అంతరిక పరచుకుంటారు, అవి వారి ప్రమాణాలుగా విలువలుగా మారుతాయి. దానిఫలితంగా వ్యక్తులు వాటిని పాటించనప్పుడల్లా అపరాధభావనకు లోనవుతారు. ఈ విధంగా వ్యక్తులు తమ ప్రవర్తనపై నియంత్రణను నిర్వహిస్తారు. దీనినే స్వయంనియంత్రణ అంటారు. అంతరిక పరచబడిన సామాజిక నియంత్రణగానూ దీనిని అంటారు. సామాజిక ప్రమాణాల నిబద్ధతకు సంబంధించిన స్వయంనియంత్రణ యితరుల ప్రతిపాదనలవల్ల అపేక్షింపబడిందికాదు; కాని, వ్యక్తి స్వయంగా ఆ ప్రమాణాలు విలువైనవి, సక్రమమైనవి అని భావించటంవల్ల మాత్రమే అని చెప్పకోవాలి. సమాజం తన సభ్యులందరి నుంచి ఆపేక్షించే ప్రవర్తనా స్థాయులకు నిబద్ధులుగా ఉండేట్లు పర్యవేక్షించడమో పరిరక్షించడమో చేయలేదు కాబట్టి యిలాంటి స్వయంనియంత్రణ అవసరం. ఈ స్థాయిలకు యించుమించూ యాంత్రికంగానూ, యిచ్ఛాపూర్వకంగానూ వ్యక్తులు నిబద్ధులౌతారు. ఆ విధంగా మనం మనపైనే సమాజం ఉపయోగించుకునే బలమైన సామాజిక నియంత్రణ సాధనంగా మారుతాయి. ఇంతకుముందు చెప్పినట్లుగానే యిది సామాజీకరణ ఫలితం. సామాజిక నియంత్రణకు, స్వయంనియంత్రణకు లేదా ఏమిటంటే సామాజిక నియంత్రణ బాహ్యమైంది; స్వయం నియంత్రణ అంతరికమైంది.

## 31.5 సాంఘికీకరణ

సాంఘికీకరణలో సామాజిక నియంత్రణ ఒకభాగం. అవి రెండూచాలా సన్నిహిత పరస్పర సంబంధం కలిగినవి. సామాజికీకరణ సాధనాలయిన కుటుంబం పాఠశాల, సమస్థాయి సముదాయం, రాజ్యాం, సామూహిక ప్రసారసాధనాలు లాంటివి సామాజిక నియంత్రణకు కూడా సాధనాలుగా ఉంటాయి. సామాజీకీకరణ క్రమం అన్నది సమాజం అంతటా ఒకే పద్ధతిలో లేదన్నవిషయం మనం యిక్కడ

BRAOU

## 31.10 చదవదగిన గ్రంథాలు

| | | |
|---|---|---|
| E. A. Ross | : | Sociology |
| Roncek | : | Social Control |
| Sharma | : | Introductory Sociology |
| Kingsley Davis | : | Society |

## 31.11 నమూనా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సామాజిక నియంత్రణ అవసరమా? చర్చించండి.
2. సామాజిక నియంత్రణ ఆత్మ నియంత్రణ కంటె ఎలా భిన్నం?
3. యే యంత్రాంగాల ద్వారా సామాజిక నియంత్రణ ప్రయోగింపబడుతుంది?
4. బృంద నియంత్రణనూ, వ్యవస్థా నియంత్రణనూ చర్చించి, వాటి మధ్య గల భేదం తెలపండి.
5. వ్యక్తుల ప్రవర్తనను కళా, సాహిత్యం, యెలా ప్రభావితం చేస్తాయి?
6. సామాజిక నియంత్రణ సాధనాల మీద వ్యాసం రాయండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సామాజిక నియంత్రణ అంటే యేమిటి?
2. ప్రజాభిప్రాయం సామాజిక నియంత్రణ సాధనంగా ఎలా పనిచేసేది వివరించండి.
3. నియంత్రణను ప్రచారం ప్రయోగించే పద్ధతిలోనే విద్య ప్రయోగిస్తుందా?
4. మతబోధలు మానవుని ప్రవర్తనను ఎలా ప్రభావితం చేస్తాయి?
5. సామాజిక నియంత్రణకు అర్థం
6. బృంద నియంత్రణ
7. స్థానగత నాయకత్వం
8. విద్య

B R A O U

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## హైదరాబాదు

## కోర్సు : సమాజశాస్త్రం సూత్రాలు

### పాఠ్యప్రణాళిక

**ఖండం 1 : సామాజిక దృక్పథం**

భాగం 1 : సమాజ శాస్త్ర నిర్వచనం, స్వభావం, పరిధి.

భాగం 2 : సమాజశాస్త్రం-ఇతర శాస్త్రాలతో సంబంధం.

భాగం 3 : సమాజశాస్త్రమూలం, అభివృద్ధి.

**ఖండం 2 : శాస్త్రంగా సామాజిక శాస్త్రం**

భాగం 4 : శాస్త్రీయ పద్ధతి స్వభావం.

భాగం 5 : దత్తాంశ సేకరణ పద్ధతులు, సాంప్లింగ్ ప్రక్రియ

**ఖండం 3 : సమాజం, సామాజిక పరస్పర చర్యలు**

భాగం 6 : మానవ సమాజం స్వరూపం-మానవ, మానవేతర సమాజాల మధ్య భేదాలు.

భాగం 7 : సమాజ వ్యవస్థ-సామాజిక సూత్రాలు, విలువలు, అంతస్తులు, సంస్థలు, సంస్థీకరణ ప్రక్రియ.

భాగం 8 : సాంఘిక సంబంధాలు, వార్తాప్రసారం, ప్రతీకాత్మక పరస్పర చర్యల స్వభావం.

భాగం 9 : పరస్పర చర్యల్లో రకాలు-అనుబంధమైన, అసంబంధమైన ప్రక్రియలు.

**ఖండం 4 : సాంఘిక సమూహాలు**

భాగం 10 : సాంఘిక సమూహాల నిర్వచనం, విధులు

భాగం 11 : సమూహాలు-ప్రధాన సమూహాల వర్గీకరణ

**ఖండం 5 : సమాజం**

భాగం 12 : సంఘం నిర్వచనం, లక్షణాలు

భాగం 13 : సంఘం రకాలు-గిరిజన (జానపద), గ్రామీణ

భాగం 14 : పట్టణ సంఘం

**ఖండం 6 : సాంఘికీకరణ**

భాగం 15 : సాంఘికీకరణ ప్రక్రియ, మూర్తిమత్వం రూపకల్పనలో సమాజం, వ్యక్తి

భాగం 16 : సాంఘికీకరణ సిద్ధాంతాలు

భాగం 17 : సాంఘికీకరణ సంస్థలు (ఏజెన్సీలు)

**ఖండం 7 : హోదా, అంతస్తు.**

భాగం 18 : అంతస్తు, హోదా, ఆరోపించిన, సాధించిన అంతస్తు, సమాజిక స్తరీకరణ-దాని లక్ష్యాలు

**ఖండం 8 : వర్గం, హోదా, అధికారం**

భాగం 19 :సంస్థాన వ్యవస్థ-సామాన్య లక్షణాలు

BRAOU

భాగం 20 : సాంఘిక వర్గాలు, జీవితావకాశాలు, జీవన సరళులు

భాగం 21 : కుల వ్యవస్థ-వర్ణం, జాతి

భాగం 22 : సామాజిక గతిశీలత అర్థం, వివిధ రకాలు, కారణాలు.

**ఖండం 9 : కుటుంబం**

భాగం 23 : వివాహం, కుటుంబం, బంధుత్వం, లక్షణాలు, వివధులు

భాగం 24 : వివాహం, కుటుంబం, బంధుత్వం - విధులు

**ఖండం 10 : ఆర్థిక వ్యవస్థలు**

భాగం 25 : సాంకేతిక శాస్త్రం, ఆర్థిక కార్యాకలాపము, ఆర్థిక వ్యవస్థరకాలు

భాగం 26 : వ్యవస్థగా ఆస్తి, రకాలు, పిత్రార్జితము.

**ఖండం 11 : రాజకీయ వ్యవస్థలు**

భాగం 27 : రాజకీయ వ్యవస్థ, సమాజం, సమాజ వ్యవస్థ రూపాలు

భాగం 28 : రాజకీయాల సాంఘిక ప్రాతిపదిక

**ఖండం 12 : విద్య, మత వ్యవస్థ**

భాగం 29 : మత లక్షణాలు, రూపాలు, విధులు

భాగం 30 : విద్యాసంస్థలు విధులు

**ఖండం 13 : సామాజిక నియంత్రణ**

భాగం 31 : సామాజిక నియంత్రణ అర్థం నిర్వచనం, సాధనాలు.

BRAOU

# Dr. B.R. Ambedkar Open University

Faculty of Social Science

Second Year (3 Year Degree Course) Examination

**Model Question Paper**

సమాజశాస్త్రం

Course 1 - సమాజశాస్త్ర సూత్రాలు

Time : 3 hours

Max Marks 100

**Section-A**

**I. కింది ఎనిమిదింటిలో ఏవేని నాలుగు ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు లిమ్ము.**

ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

1. సమాజ శాస్త్రమును నిర్వచించి, దాని స్వభావాన్ని, పరిధిని చర్చించుము.
2. మానవ సమాజాన్ని నిర్వచించి దాని లక్షణాలను చర్చించుము.
3. దత్తాంశ సేకరణలో ఇంటర్వ్యూ పద్ధతి ప్రయోజనాలనూ పరిమితులను చర్చించండి.
4. శాస్త్రీయ పద్ధతి స్వభావాన్ని చర్చించండి.
5. మతము యొక్క లక్షణాలను, విధులను చర్చించండి.
6. రాజకీయ సంస్థను నిర్వచించి దాని ప్రధాన విధులను చర్చించండి.
7. సాంఘికీకరణ సిద్ధాంతాలను చర్చించుము.
8. కులవ్యవస్థయొక్క లక్షణాలను చర్చించండి.

**Section-B**

**II. కింది వానిలో ఏ ఐదింటికైనను 15 పంక్తులలో జవాబు రాయుండి.**

1. సామాజిక సంఘర్షణ యొక్క విధులేవి.
2. సామాజిక నియంత్రణ సంస్థగా మతము యొక్క పాత్రను చర్చించుము.
3. ప్రతీకాత్మక పరస్పర చర్యల స్వభావాన్ని గురించి చర్చించండి.
4. మానవ సమాజ ప్రధాన లక్షణాలేవి?
5. సాంఘికీకరణ ప్రక్రియలో కుటుంబము నిర్వహించే పాత్రను వివరింపుము.
6. ప్రాథమిక సామాజిక సమూహాన్ని నిర్వచించి సమాజములో దాని విధులను గురించి చర్చించుము.
7. సామాజిక ప్రమాణాలు ఏ విధంగా సమాజ మనుగడకు తోడ్పడతాయి?
8. సముదాయము యొక్క లక్షణాలేమిటి?
9. సామాజిక వ్యవస్థలను నిర్వచించి, సంస్థీకరణ పద్ధతులను వివరించండి.
10. గిరిజన, గ్రామీణ సమూహాల లక్షణాలను పేర్కొనండి.

BRAOU

BRAOU

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

బి.ఏ/బి.కాం/బి.యస్సి రెండవ సంవత్సరం

సమాజశాస్త్రం

## కోర్సు 1 : సమాజశాస్త్ర సూత్రాలు

### అభ్యాసం : 1

N.B.

1. మీరు పుస్తకాలలో నుండి ఉన్నది ఉన్నట్లుగా రాయకూడదు.
2. సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంతవాక్యాలలో రాయండి.
3. ఒక వేళ ఏ గ్రంథం నుండైనా చూసి రాయవలసి వస్తే అందుకు సంబంధించిన ఆధారాలను పేర్కొనండి.
4. అభ్యాసాలు రాయడానికి మీ స్వంతకాగితాలను ఉపయోగించండి.
5. మీరు వ్రాసే జవాబుపై పరీక్షకులు సూచనలివ్వడానికి తగినంత మార్జిన్‌ను (స్థలాన్ని) వదలండి.
6. ఈ అభ్యాసాన్ని పూర్తిగా రాయడానికి రెండు గంటల కంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

I. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. సమాజ శాస్త్రమును నిర్వచించి దాని స్వభావమును పరిశీలింపుము.
2. సామాజిక దృగ్విషయ స్వభావమును పరిశీలింపుము.
3. సమాజ శాస్త్రా విర్భావము, అభివృద్ధిపై ఒక వ్యాసము వ్రాయుము.

BRAOU

II. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. సామాజిక పరస్పరచర్య మౌలిక పూర్వాపేక్షితాలు ఏవి?
2. సమాజ శాస్త్రమునకు, ఆర్థిక శాస్త్రమునకు మధ్యగల సంబంధమును పరిశీలింపుము.
3. మానవ, జంతు సమాజముల మధ్య గల భేదము లేవి?

BRAOU

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

బి.ఏ/బి.కాం/బి.యస్‌సి రెండవ సంవత్సరం

సమాజశాస్త్రం

## కోర్సు 1 : సమాజశాస్త్ర సూత్రాలు

అభ్యాసం : 2

N.B.

1. మీరు పుస్తకాలలో నుండి ఉన్నది ఉన్నట్లుగా రాయకూడదు.
2. సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంతవాక్యాలలో రాయండి.
3. ఒక వేళ ఏ గ్రంథం నుండైనా చూసి రాయవలసి వస్తే అందుకు సంబంధించిన ఆధారాలను పేర్కొనండి.
4. అభ్యాసాలు రాయడానికి మీ స్వంతకాగితాలను ఉపయోగించండి.
5. మీరు వ్రాసే జవాబుపై పరీక్షకులు సూచనలివ్వడానికి తగినంత మార్జిన్‌ను (స్థలాన్ని) వదలండి.
6. ఈ అభ్యాసాన్ని పూర్తిగా రాయడానికి రెండు గంటల కంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

**I. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. సిగ్మండ్ ఫ్రాయిడ్ యొక్క సాంఘికీకరణ సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలింపుము.
2. పరస్పర చర్య యొక్క వివిధ రూపాలను వివరించండి.
3. సామాజిక స్తరీకరణ యొక్క లక్షణములను వివరించండి.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. గ్రామీణ సముదాయము యొక్క లక్షణములను వివరింపుము.
2. పూర్వాదాన సాంఘికీకరణను వివరింపుము.
3. అధోగతిశీలతను నిర్వచించి మూడు ఉదాహరణలిమ్ము.

ఇక్కడ కత్తిరించవలెను

BRAOU

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

బి.ఏ/బి.కాం/బి.యస్సి రెండవ సంవత్సరం

సమాజశాస్త్రం

## కోర్సు 1 : సమాజశాస్త్ర సూత్రాలు

అభ్యాసం : 3

N.B.

1. మీరు పుస్తకాలలో నుండి ఉన్నది ఉన్నట్లుగా రాయకూడదు.
2. సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంతవాక్యాలలో రాయండి.
3. ఒక వేళ ఏ గ్రంథం నుండైనా చూసి రాయవలసి వస్తే అందుకు సంబంధించిన ఆధారాలను పేర్కొనండి.
4. అభ్యాసాలు రాయడానికి మీ స్వంతకాగితాలను ఉపయోగించండి.
5. మీరు వ్రాసే జవాబుపై పరీక్షకులు సూచనలివ్వడానికి తగినంత మార్జిన్‌ను (స్థలాన్ని) వదలండి.
6. ఈ అభ్యాసాన్ని పూర్తిగా రాయడానికి రెండు గంటల కంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

BRAOU

**I. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. కుటుంబమును నిర్వచించుము. గతమూడు దశాబ్దాలుగా కుటుంబ సంస్థలో ఏర్పడుతున్న మార్పులను గురించి చర్చించుము.
2. ప్రయివేటు ఆస్తి సంస్థ యొక్క లక్షణాలేవి.
3. మతము యొక్క విధులను వివరింపుము.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. వివాహము యొక్క విధులేవి?
2. ఆస్తివారసత్వమనగా నేమి?
3. అంతర్వివాహము, బహిర్వివాహముల మధ్యగల భేదా లేవి?

BRAOU